# టి. దేవేందర్ గౌడ్
# శాసనసభ ప్రసంగాలు

**(2004-2009)**

**Part - II**

**దేవేంద్ర ఫౌండేషన్**
8-2-50, రోడ్ నెంబర్ 7, బంజారాహిల్స్,
హైదరాబాద్ - 500034,
తెలంగాణ రాష్ట్రం

**Selected Assembly Speeches of**
**Sri T. Devender Goud 2004-2009 (Part -2)**

**First Edition:**
December 2015

**Copies:** 3000

**Price:** ₹200/-

Published by:
**Devendra Foundation**
8-2-503,Road No. 7,
Banjara Hills, Hyderabad.
Pin:500034
Telangana, India

**Design & Layout:**
Visishta Graphics

**Printed at:**
Naren Communications
Uppal, Hyderabad

“తమ ప్రవర్తనతో, ప్రసంగాలతో చట్టసభల
ఔన్నత్యాన్ని పెంచి ఆదర్శప్రాయంగా
నిలిచిన మహానుభావులకు
ఈ పుస్తకం అంకితం ”

# నా మాట ...

మూడున్నర దశాబ్దాలు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉండడమే కాకుండా ఎక్కువ కాలం అధికారంలో కొనసాగే అవకాశం కలిగింది నాకు. జడ్పీ చైర్మన్‌గా 5 సంవత్సరాలు, రాష్ట్ర కేబినెట్ మంత్రిగా పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి పరిపాలనలో భాగస్వామిని కాగలిగాను. ఆ సమయంలో ప్రజల ఆర్థిక, సామాజికాభివృద్ధికి దోహదం చేసే పలు కీలక విధానపర నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అలాగే పరిపాలనా సౌలభ్యానికి, శాంతి భద్రతల పరిరక్షణ కోసం సంబంధిత మంత్రిగా అనేక సంస్కరణల్ని ప్రవేశపెట్టి, పరిపాలనా విధానాలలో గుణాత్మక మార్పులకు దోహదం చేయడం జరిగింది. ముఖ్యంగా అభివృద్ధి ఫలాలకు ఆమడ దూరంలో వుండిన బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేందుకు, అభివృద్ధి పరిధిలోకి ఆయా వర్గాలను తెచ్చేందుకు నావంతు కృషి చేశాను. పాలనలో ప్రజాస్వామికీకరణ, వికేంద్రీకరణకు ప్రాధాన్యం ఇచ్చాను. ఆ విధంగా అధికారంలో కొనసాగినన్నాళ్లు సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిరంతరం చిత్తశుద్ధితో పాటుపడ్డాను.

ఈ కృషి అంతా ఒక ఎత్తయితే, నా రాజకీయ జీవితంలో ప్రతిపక్ష సభ్యుడిగా 2004 అసెంబ్లీ (12వ శాసనసభ)లో పోషించిన పాత్ర మరొక ఎత్తు. నా రాజకీయ జీవితంలో అత్యంత క్లిష్టమైన దశ బహుశా అదేనేమో! 2004 అసెంబ్లీ ఎన్నికలకు ముందు దాదాపు 10 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో కొనసాగింది. ఆ సమయంలో రాష్ట్రంలో కొన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా, అవాంతరాలు ఏర్పడినా కీలక రంగాల్లో అనూహ్యమైన అభివృద్ధి జరిగింది. అయితే ఆ సమయంలో రెండో దశ ఆర్థిక సంస్కరణల అమలువల్ల కొన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ విధానాలను జీర్ణించుకోలేక పోయారు. దానికి తోడు రాష్ట్రంలో ఏర్పడిన కొన్ని ప్రత్యేక రాజకీయ పరిస్థితుల కారణంగా తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఓడిపోయి కేవలం 46 మంది శాసనసభ్యులతో ప్రతిపక్షంలో కూర్చోవలసి వచ్చింది. ఆ దశలో పాలక పక్షం.. తమకు ఎదురేలేదన్న రీతిలో ప్రధాన ప్రతిపక్షాన్ని అవమానపర్చడం, చిన్న బుచ్చడం, వివక్ష ప్రదర్శించడం వంటి కవ్వింపు చర్యలకు పాల్పడింది. అంతే కాకుండా, బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని విస్మరించి తాము ఏర్పర్చుకొన్న సొంత ప్రాధాన్యతలు అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రతిపక్షంగా పేదల గొంతుకగా మారి, వారి ఆవేదన, అలజడి, అసంతృప్తులను వినిపించడానికి ప్రతి వేదికను సద్వినియోగం

చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా, ప్రజా స్వామ్యంలో అత్యున్నత వేదిక అయిన 'అసెంబ్లీ' లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అవినీతి కార్యక్రమాలను ఎత్తి చూపుతూ రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కులను పరిరక్షించడానికి ధర్మబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా రాజీలేని పోరాటం చేయడం నాకెంతో సంతృప్తి కలిగించే విషయం.

అసెంబ్లీలో ప్రతిపక్ష ఉపనాయకుడిగా ఉన్నన్నాళ్లూ ఒక్క క్షణాన్ని కూడా వృధా పర్చలేదు. సభాకార్యకలాపాల ప్రారంభంలో వచ్చే వాయిదా తీర్మానం మొదలుకొని ప్రశ్నోత్తరాలు, జీరో అవర్, కాలింగ్ అటెన్షన్, షార్ట్ డిస్కషన్, బిల్స్ ఇంట్రడక్షన్ ఇలా అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన్నాను. అనేక సందర్భాలలో మైక్ దొరకడం కష్టం అయింది. దొరికినా, ఎక్కువ సమయం లభించని పరిస్థితి. అయినా ప్రతి నిమిషాన్ని ప్రజా సమస్యలపై చర్చించడానికే ప్రయత్నించాను. ఆ క్రమంలో, అధికారపార్టీ సభ్యుల నుంచి అనేక మాటలు పడాల్సి వచ్చింది. ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా కొన్ని సంఘటనలు జరిగాయి. వాటిని నేను వ్యక్తిగతంగా తీసుకోలేదు. ఎవ్వరిపట్లా ద్వేష భావం పెంచుకోలేదు. సహనంతో, సంయమనంతో, సమయస్ఫూర్తితో ప్రజాశ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వాటినన్నింటినీ భరించాను.

పార్టీల పరంగా భిన్నాభిప్రాయలు ఉన్నప్పటికీ క్షణికావేశంలో భావోద్వేగాలతో కొన్నిసార్లు పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకొన్నప్పటికీ, అన్ని పార్టీలకు చెందిన సభ్యులు నా పట్ల గౌరవం, అభిమానం చూపడాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను.

ముఖ్యమంత్రి, మంత్రులు సైతం నేను లేవనెత్తిన ఆయా అంశాల్లో సహేతుకతను గుర్తించి అన్ని సందర్భాలలో కాకపోయినా కొన్నిసార్లు వాస్తవాల్ని స్వీకరించి తదనుగుణంగా విధానపరమైన నిర్ణయాలలో మార్పులు చేసుకొన్నారు. బలహీనవర్గాల సంక్షేమానికి సంబంధించి నిధుల కేటాయింపులలో అన్యాయాల్ని నిలదీసినప్పుడు ప్రభుత్వపరంగా సానుకూలత వ్యక్తం అవడం నాకు తృప్తినిచ్చే అంశాల్లో ఒకటి. చట్టాల్ని రూపొందించడానికి సంబంధిత 'బిల్స్' కొన్నింటిని ఆమోదం కొరకు అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు నా అనుభవంలో వున్న విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాను. భవిష్యత్తులో ఏరకమైన ఇబ్బందులొస్తాయో చెప్పినప్పుడు ప్రభుత్వం సానుకూలతతో వాటిని పరిగణనలోకి తీసుకొన్న సందర్భాలు ఉన్నాయి.

నిజం చెప్పాలంటే 12వ శాసనసభలో నేను ప్రస్తావించని అంశమే లేదంటే అతిశయోక్తికాదు. సంక్షేమ హాస్టళ్లలోని దుర్భర పరిస్థితులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, మైనార్టీలకు రిజర్వేషన్లు, రైతాంగ సమస్యలు, సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతి, కృష్ణా, గోదావరి జలాల వినియోగం, అంతర్రాష్ట్ర జల వివాదాలు, 610 జీవో, తెలంగాణ ప్రాంత సమస్యలు, ఔటర్ రింగ్ రోడ్డు అవకతవకలు, భూముల కేటాయింపుల్లో అక్రమాలు మొదలైనవి కొన్ని ఉదాహరణలు. ఇలా అన్ని వర్గాల ప్రజలకు జరిగిన అన్యాయాలను సభలో ప్రస్తావించాను. ప్రభుత్వాన్ని నిలదీశాను. చివరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కొందరు దారుణంగా చంపబడితే, ఆ హత్యలపై కూడా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసి ప్రజల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

ప్రతిపక్ష సభ్యుడిగా ఉన్న ఆ దశలో ప్రభుత్వం నుంచి తగిన సమాచారం లభించడం కష్టమైంది. ఆ నేపథ్యంలో పార్టీపరంగా, వ్యక్తిగతంగా సమాచార సేకరణ చేసుకొని, దానిని అధ్యయనం చేస్తూ.. అవసరమైన సందర్భాలలో ఆయా రంగాలకు చెందిన నిష్ణాతుల్ని కలవడం, కొందర్ని పిలిపించుకొని చర్చించుకోవడం ఇలా ఎంతో హోంవర్క్ చేయడం జరిగింది. ఎన్నడూ అసెంబ్లీకి అరకొర సమాచారంతో వెళ్లలేదు. సమగ్ర సమాచారంతో దాదాపుగా ప్రతి అంశంపైన సాధికారితతో మాట్లాడానని భావిస్తాను. అలాగే ఎంతటి ఉద్విగ్న పరిస్థితుల్లో కూడా లక్ష్మణ రేఖ దాట లేదు. శాసనసభ ఔన్నత్యాన్ని, సంప్రదాయాలను కాపాడడంలో ఎప్పుడూ ముందున్నాను. ఆ సమయంలో ప్రతిపక్షాల కృషికి తోడుగా మీడియా కూడా తగిన విధంగా స్పందించింది.

ఆ విధంగా నేను 12వ శాసనసభలో ప్రతిపక్ష సభ్యుడిగా ఉన్నప్పుడు అసెంబ్లీలో చేసిన ప్రసంగాలలో కొన్ని విలువైన అంశాలు ఉన్నాయని వాటిని సంకలన పరిచి పుస్తక రూపంలో తెచ్చినట్లయితే ఒక రికార్డుగా ఉండటమే కాకుండా భావితరాల వారికి ఉపయోగ పడతాయని కొందరు మిత్రులు సలహా ఇచ్చారు. వారి సూచన మేరకు కొన్ని ప్రసంగాలను సంకలనం చేసి పుస్తక రూపంలో మీ ముందుకు తెస్తున్నాము. వివిధ సందర్భాలలో సభలో చేసిన ప్రసంగాలను పాఠకుల సౌలభ్యం కోసం సబ్జెక్టు వారీగా ఒక చోటుకు తేవడం జరిగింది. పార్ట్-1, పార్ట్-2 గా ప్రచురిస్తున్న ఈ నా ప్రసంగాలు ఏ కొద్ది మందికైనా ఉపయోగపడితే సంతోషిస్తాను. ఈ పుస్తక ప్రచురణలో సహకరించిన మిత్రులందరికీ పేరుపేరున కృతజ్ఞతలు, అభినందనలు.

దేవేందర్

(టి. దేవేందర్ గౌడ్)

8. భూముల క్రమబద్ధీకరణ ( 20-12-2005) 169

9. ల్యాండ్ ఎక్విజిషన్ (31-8- 2006) 170

10. బలహీన వర్గాల ఇళ్ళ నిర్మాణం (6-11- 2007) 177

11. హైదరాబాద్ పొల్యూషన్‌పై (10-3- 2005) 180

12. డీ -లిమిటేషన్ (14-3-2005) 182

13. హైదరాబాద్ మెట్రో ( 17-3-2005) 183

14. నగర పారిశుధ్యం (26-7-2004) 185

15. భూ సేకరణ, కాందిశీకుల భూములు ( 30-8-2006) 187

16. నగరంలో నీటి సమస్య.(14-3- 2007) 197

17. జి.హెచ్.ఎం.సి. పని తీరు (20-7- 2007) 199

18. హెచ్..ఎం.డి.ఏ. పరిధి విస్తరణ ( 26-3-2008) 202

19. పత్రికా స్వేచ్ఛ. (13-11-2007) 208

20. ఎన్నికైన సందర్భంగా స్పీకర్‌కు అభినందన ( 1-6-2004) 212

21. శాసనమండలి పునరుద్ధరణ (8-7-2004) 214

22. ఆర్.టి.సి. పరిరక్షణ (8-10-2005) 216

23. మైనార్టీలకు అందని పథకాలు (9-12-2005) 218

24. ఎం.పి.హెచ్.ఎస్ డేటా (15-12-2005) 220

25. తెలుగుకు ప్రాచీన భాష హోదా కల్పన (22-2-2006) 222

26. విద్యుత్ కోతలు - ఇబ్బందులు ( 24-2-2006) 224

27. వరదల ముంపు (21-8-2006) 226

28. విద్యా కమిటీలు (19-12-2006) 228

29. పొల్యూషన్ సమస్య. (15-2-2007) 230

30. ప్రజా పంపిణీ వ్యవస్థ తీరు తెన్నులు (21-8-2006) 231

31. ఫైరింగ్ రేంజి ఏర్పాటు వివాదం (24-3-2007) 232

32. బాసరలో ఐఐటీకై డిమాండ్.( 28-3-2007) 235

33. అక్రమ మైనింగ్ (23-7-2007) 236

34. డిప్యూటీ స్పీకర్‌కు అభినందన (25-7-2007) 239

35. వివిధ ప్రజా సమస్యలు - చర్చ(26-7-2007) 241

36. ఎరువుల లభ్యత సమస్య(16-2-2008) 246

37. రోడ్ల నిర్మాణం (29-2-2008) 248

38. టిఆర్ఎస్ సభ్యుల రాజీనామాలు (4-3-2008) 250

39. శంషాబాద్ డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్‌టిఆర్ పేరు (14-3-2008) 255

40. భూముల కేటాయింపుల్లోఎపి.ఐ.ఐ.సి పాత్ర (25-3-2008) 259

41. ఐడిపిఎల్ కార్మికులకు ఇండ్ల పట్టాల కేటాయింపు ( 28-3-2008) 261

# సాగునీటి రంగం - ప్రాజెక్టులు - సమస్యలు

2004లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అతిపెద్ద పథకం 'జలయజ్ఞం'. ఐదేళ్ళ వ్యవధిలో 46 వేల కోట్ల వ్యయంతో 26 ప్రాజెక్టులు చేపట్టింది. ఆ తర్వాత ప్రాజెక్టుల సంఖ్య పెరిగింది. వ్యయం అంచనా లక్ష కోట్లు దాటింది. ఆ నేపథ్యంలో 'జలయజ్ఞం'పై వాడివేడి చర్చలు జరిగాయి. కృష్ణా, గోదావరి నదీ జలాలపై ఏర్పడిన వివాదాలు, పొరుగు రాష్ట్రాల అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంతో రాష్ట్రానికి ఏర్పడిన ముప్పు.. ఇలా సాగునీటి రంగానికి సంబంధించి అసెంబ్లీలో వాదోపవాదాలు, ప్రసంగాలు సుదీర్ఘంగా జరిగాయి.

మానవాభివృద్ధికి మౌలిక సదుపాయాలు అత్యంత కీలకం.

# సాగునీటి ప్రాజెక్టుల్లో అవకతవకలు

15-12-2004

అధ్యక్షా, మాకు ముఖ్యమంత్రిగారి సమాధానం వినాలనే ఇంట్రస్ట్ ఉంది. సమయం గం. 1.30 అయింది. ఇంత వరకూ ఎవరు మాట్లాడినా దానిలో మేము రెయిజ్ చేసిన ఏ ఒక్క అంశానికీ కూడా ప్రస్తావన లేదు. అసలు చిత్తశుద్ధి ఉన్నట్లే లేదు. ఏదో చెప్పి వెళ్లిపోవాలని చూస్తున్నారు అనే డౌట్ ఉంది. మంత్రిగారు కానీ ముఖ్యమంత్రిగారు కానీ నేను రెయిజ్ చేసిన వాటికి జవాబు చెప్పే ప్రయత్నం కూడా చెయ్యడం లేదు. మేము చాలా క్లారిఫికేషన్స్ అడిగాము.

అధ్యక్షా, నిన్న డిబేట్‌లో కూడా చాలా సమయం తీసుకున్నాము. మేము నిన్న డిబేట్ చేసేటప్పుడు చాలా స్పష్టంగా ఈ సభకు, ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి ఇక్కడున్న వారిని స్పెసిఫిక్‌గా కొన్ని క్వశ్చన్స్ వేసాము. ఒకసారి if you recall my entire debate, నిన్న జరిగిన ప్రొసీడింగ్స్ చూసినట్లయితే నేను ఎక్కడైనా మాటలలో, ఏదైనా సరే, ఆ ఫ్లోలో ఒకటి రెండు అసందర్భంగా చెప్పి ఉండొచ్చు కాని, నేను అన్నీ కూడా ఫండమెంటల్‌గా కొన్ని ఇష్యూస్ రెయిజ్ చేసాను. ఈనాడు ఖచ్చితంగా గవర్నమెంట్ వాటికి జవాబు చెప్పాలి. అథర్ ఇష్యూస్ తీసుకొచ్చి జవాబు లేకుండా చేయకూడదని నిన్న స్పెసిఫిక్‌గా చెప్పాను. నిన్న నేను చెప్పేటప్పుడు మూడు నాలుగు పార్ట్‌లలో డిబేట్‌లో పార్టిసిపేట్ చేస్తూ అడిగాను. ఒకటి నేను ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ గురించి అడిగాను. ఇంతవరకూ మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు ఫైనాన్షియల్ టై అప్స్ గురించి ఏ ఒక్క విషయం కూడా సభకు తెలియజేయలేదు. పారామీటర్స్ చెప్పాను, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎట్లా ఇస్తాయి, మీరు ఏ విధంగా చేయబోతున్నరో స్పష్టం చేయాలని కోరాను. బ్యాంకు అయితే చెక్ పట్టుకొని రెడీగా ఉందని అంటున్నారు. రకరకాలుగా మాట్లాడుతున్నారు. తప్ప దానిని ఇంతవరకు ఏడు నెలలు అయ్యింది, చిత్తశుద్ధితో మంత్రిగారు

చెప్పారు, ముఖ్యమంత్రి గారు ప్రమాణస్వీకారం చేసిన మొదటి రోజు నుండే మొత్తం దీనిపైన రెవ్యూ చేస్తామని అన్నారు. దీనిపైన స్పష్టంగా ఒక విధానంతో ముందుకు పోతున్న ఒక వ్యక్తి ఏడు నెలలు అయ్యింది. కాని ఇంతవరకు ఫైనాన్షియల్ టై అప్స్ గురించి స్పెసిఫిక్‌గా ఆన్సర్ లేదు. మీకు సిన్సియారిటీ ఉందని చెబుతున్నారు. ప్రాజెక్టులతో క్లియరెన్స్ లేకుండా ఫైనాన్స్ రాదు. ఇదేదో అమాయకంగా మాట్లాడిన వారమవుతాము, వింటున్న వాళ్లంచరూ కూడా తెలిసో తెలియకో చప్పట్లు కొడుతున్నారు క్లియరెన్స్ లేనిదే financial institutions will not bear any permission. (అంతరాయం)

అధ్యక్షా, కనుక దీనిపైన ఈ ఏడు నెలల కాలం లోపల మీరు ఎన్ని ప్రాజెక్టులకు క్లియరెన్స్ తీసుకురావాడానికి, ఫండమెంటల్‌గా ఇన్‌ఫర్మేషన్ పంపించడానికి ప్రయత్నం చేశారు?

సార్, నాకు తెలుసు. ప్రాజెక్టులకు క్లియరెన్స్ లేకుండా స్టేట్ బడ్జెట్‌లో అవకాశం ఉన్న సంగతి నాకు తెలుసు. Without clearance also స్టేట్ బడ్జెట్ నుండి మనం తీసుకునే అవకాశం ఉంది. తెలుగు గంగ, ఎస్.ఎల్.బి.సి. ఈ విధంగా చాలా ప్రాజెక్టులు మనం టేకప్ చేసాము. ఇప్పుడు మీకు లిమిటేషన్ ఉందని చెబుతున్నాను. మీ యొక్క స్టేట్ బడ్జెట్‌లో there is a limitation మీరేమో వాల్వ్ స్ప్రెడ్ చేస్తున్నారు. 47 వేల కోట్లు కాదు if you go through it 70 వేల కోట్లయినా ఈ ప్రాజెక్టులు కంప్లీట్ కావు. ఇదంతా స్ప్రెడ్ చేస్తున్నారు. ఫైనాన్షియల్ మెసప్ అవుతుంది. ఈ విషయాన్ని స్పష్టం చెయ్యండి. ప్రాజెక్టుల క్లియరెన్సుకు ఏడు నెలలుగా మీరు చేసిన ప్రయత్నం ఏమిటి? What is the stage of project clearance? ప్రాజెక్ట్ క్లియరెన్స్‌కు ఏదో ఢిల్లీలో ఉన్న వ్యక్తిని అపాయింట్ చేసామంటే కాదు. ఇక్కడ ఫైనాన్షియల్‌గా దానికి లక్షా తొంభై ఆరు ప్రొసీజర్స్ ఉంటాయి. ఇంటర్ స్టేట్స్ ఉంటాయి, ఒక స్టేట్ వాళ్లు ఇంకొక స్టేట్‌కి వెళ్లి కలెక్షన్ చెయ్యాలి. అందుకు మీరు తీసుకున్న ఎఫర్ట్స్ ఏమిటి? మనకు కాంట్రాక్ట్ సిస్టమ్ మీద చాలా స్పష్టంగా ఈ యొక్క ఇ.పి.సి. సిస్టమ్స్ మీద క్వశ్చన్ చేసాను. ఇ.పి.సి. సిస్టమ్ మూలంగా ఈ రాష్ట్రం చాలా నష్టపోతుంది. ఈ సిస్టమ్‌లో విపరీతంగా ప్రాజెక్టుల కాస్ట్ పెంచారు. మీరు అనవసరంగా ప్రాజెక్టులకు ఇ.పి.సి.లో పిలుస్తున్నారు, కాలువలకు ఇ.పి.సి.లు అంటున్నారు. దాని మీద క్లారిఫికేషన్ ఇవ్వమని చెప్పాను. ఫ్లడ్ ఫ్లో కెనాల్ లోపల క్యాటగిరీ 1లో పిలిచిన కాంట్రాక్ట్‌లో 5 శాతం ఎక్సెస్ ఇచ్చారు. అదే క్యాటగిరీ 2లో చాలా కాంపిటీషన్ ఉంది కాబట్టి 30-40% లెస్ వచ్చింది. ఒక కాంట్రాక్ట్ ఒకే టైప్ అయి పిలిచినటువంటి దాంట్లో ఇంత వేరియేషన్ ఉంది. క్యాటగిరీ 1లో జరిగినటువంటి అవకతవకలను సరి చేయవలసిన బాధ్యత మనపై ఉంది.

ఏదయితే ఇంత మంది కాంట్రాక్టర్లు రింగ్ కావడానికి అవకాశం ఇచ్చారో, దానికి కలుగచేసిన అవకాశాన్ని తొలగించి, గ్లోబల్ టెండర్స్ పిలవాలని సజెస్ట్ చేశాము. అదే విధంగా క్రొత్త వారికి అవకాశం ఇవ్వాలి. కండిషన్స్ ఇర్రేషనల్‌గా ఉన్నాయి. కండిషనాలిటీస్ సక్రమంగా లేవు. కొద్ది మంది కాంట్రాక్టర్లు వ్రాసి ఇచ్చిన కండిషన్స్‌ను ఇక్కడ పెట్టారు. దాని మీద జవాబు చెప్పాలని. అడిగాము. క్లారిఫై చెయ్యాలని అడుగుతున్నాము. ఊరికే మాట్లాడి బయటకు పోవడం కాదు. ఒక ఇంపార్టెన్స్ ఉంది. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. " నాకు చదవడం అలవాటు లేదు, నాకు ఆఫీసర్స్ పెద్దగా తెలియరు. 1981లో ఏదో కొద్ది కాలం

మంత్రి పదవిలో ఉన్నాను, అప్పుడు కూడా తెలియదు" అంటూ వారి అనుభవం చెప్పారు. మా భయం అదే అధ్యక్షా, సీరియస్‌గా వారు ఎఫర్ట్స్ పెట్టడం లేదు. ఇంటర్ లింకింగ్ ఆఫ్ రివర్స్ గురించి మాట్లాడుతున్నారు. ఒక వైపున ఇదే హౌస్‌లో అన్నారు. మీ రికార్డ్ కోసం మళ్లీ వాడుతున్నాను. వారు చేసే తొందరపాటు నిర్ణయాలు ఎటువంటివో చూడండి. **ఇంటర్ లింకేజ్ ఆఫ్ రివర్స్‌కు ప్లాన్ చేస్తున్నారు. సైంటిఫిక్ మెథడాలజీ లేదు. పద్ధతి లేకుండా చేస్తున్నారు. నాగార్జునసాగర్ కూడా ఒకనాటికి నిజాంసాగర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా అవుతుంది.** ఈరోజున ఫ్లోలో, గ్రావిటీలో వస్తున్న వాటర్‌తో మూడు, నాలుగు జిల్లాలలో వ్యవసాయం చేస్తున్నారు. అదంతా రేపు చాలా కన్‌ఫ్యూజన్‌లో పడుతుంది. తెలంగాణా బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో పరిస్థితి చూస్తే, ఈరోజు గోదావరి మీద ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారు. వారంతా టి.ఆర్.ఎస్. వారితో సహా చప్పట్లు కొడుతున్నారు. ఒకటే వారిని అడుగుతున్నాను. ఇన్ని ప్రాజెక్టులు కడుతున్నారే. ఎన్ని ప్రాజెక్టులు? ఎల్లంపల్లి డ్యామ్‌కు ఎన్.టి.పి.సి. వారు డబ్బు ఇస్తారు కనుక బ్రిడ్జి మాత్రం కట్టి చేతులు దులుపుకుంటారు. కాలువలు లేవు. ఇంత మంది ఆఫీసర్స్ కూర్చున్నారే. డ్యామ్ లేని పోలవరానికి కాలువలు త్రవ్విస్తున్నారు. డ్యామ్ కట్టిన ఎల్లంపల్లికి కాలువల కోసం ఎందుకు ప్రపోజ్ చెయ్యలేదు? సూటిగా అడుగుతున్నాను. దీని వల్ల ఇమీడియెట్‌గా వచ్చేదేం లేదు. దేవాదుల కేవలం 5 టి.ఎం.సి.ల తప్ప ఇంకో 50 టి.ఎం.సి.ల గురించి మాట్లాడడం లేదు. ఎల్లంపల్లిలో ఎంటైర్ ఏరియాలో ఒక్క ఎకరం కూడా రాదు. దేవాదుల 5 టి.ఎం.సి. తప్ప రాదు. క్రిందకు పోతే దుమ్ముగూడెం డైవర్షన్ స్కీము గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు. 200 టి.ఎం.సి.లు తీసుకుపోయి డైవర్షన్ చేస్తామంటారు. నేషనల్ గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఒక రివర్‌లో షిఫ్ట్ చేసేటప్పుడు ఆ క్యాచ్‌మెంట్ ఏరియాలో గల ప్రదేశానికి మినిమం 60 శాతం వాటర్ కవరేజ్ ఇచ్చిన తరువాతే డైవర్షన్ చెయ్యాలని ఉంది. గైడ్‌లైన్స్ ఉన్నాయి. మొండిగా ఇప్పటికీ వాదన చేస్తున్నారు. తీసుకుపోతామంటున్నారు. 5 లిఫ్ట్స్ వేసి, దుమ్ముగూడెం లిఫ్ట్ ఇరిగేషన్‌ని డైవర్షన్ చేసే కంటే కూడా మరొక 5,6 లిఫ్ట్స్ వేసి (అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం) మూడు గంటల పాటు ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు మాట్లాడారు. ఏ ఒక్క దానికయినా సమాధానం చెప్పారా? గవర్నర్ అడ్రస్ మీద మాట్లాడినట్లు చెప్పారు. ఎల్ అండ్ టి గురించి, హైటెక్ గురించి చెప్పారు. కానీ అసలు సంగతి చూడాలి. ప్రాజెక్టుల మీద డిబేట్ అయితే దాని గురించి చెప్పకుండా, ఒక్క మాట మాట్లాడకుండా, అవకతవకల గురించి మాట్లాడకుండా ఏదో చెప్పారు. మేము ఏం అడిగాము? ఫైల్స్ పెట్టమని అడుగుతున్నాము. మంత్రిగారు ఒప్పుకున్నారు. ట్రాన్స్‌పరెంట్‌గా ఉన్నామని అంటున్నారు. ఇంత ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్ అయితే ఫైల్స్ పెడితే మేము చింపుకుపోతామా, పారిపోతామా? మీ ముందు పెట్టవచ్చు కదా? ఎన్నో అవకతవకలు జరిగాయి. వీరంతా కూడా క్వాలిఫై లేని వారిని క్వాలిఫికేషన్‌కు తెచ్చారు. దొంగ సర్టిఫికేట్ పెట్టారు. మేము ప్రూవ్ చేస్తాము. ఎస్టిమేట్స్ అన్నీ కూడా అడిగాము. ప్రాజెక్ట్ కాస్ట్, ఎస్టిమేషన్ పెంచారు. (ఇంటరప్షన్స్) స్పీకర్ గారి ముందు ఫైల్స్ పెట్టమని అంటున్నాము. న్యాయం జరగాలంటే మీ ముందు పెట్టాలని కోరుతున్నాము. ప్రభుత్వానికి భయం ఎందుకు? (అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం) వీటి మీద కరెక్ట్‌గా ఆన్సర్ చెయ్యాలి. అది కాకుండా "మీరు ఇట్లా చేశారు" అంటూ పాత ముచ్చట్లు ఎందుకు? పాత కథలు ఎందుకు చెప్పవలసి వస్తోంది అనేది తెలియచేయాలి. గవర్నమెంట్ నుంచి స్పెసిఫిక్‌గా మా డిమాండ్స్‌కు రిప్లయ్ రావాలి.

# కృష్ణా జలాలపై చర్చ

**27-7-2004**

స్పీకర్ సార్, అఖిల పక్షం మీటింగ్ జరిగింది. ఢిల్లీకి వెళ్లడం ప్రైమ్‌మినిస్టరు గారిని కలిసి రెక్వెస్ట్ చేశాము. వారు కర్నాటక గవర్నమెంట్‌తో మాట్లాడుతామన్నారు. ఈ రోజు కూడా ఒక్క చుక్క నీరు వదలడానికి లేదని కర్నాటక ముఖ్యమంత్రిగారు చెప్పారు. మా ఆందోళన ఏమిటంటే అక్కడున్న పరిస్థితులలో అసలు క్రింది వరకు నీరు వచ్చే పరిస్థితి లేదు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. దీనిపై సమగ్రంగా చర్చ జరపాలని మా ఆందోళన. మొసలి కన్నీరు అంటున్నారు. వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఊరూరికి తిరిగి, కర్నూలు నుండి కృష్ణా బ్యారేజి వరకు ఏ విధంగా రాజకీయం చేశారో, ఏ విధంగా నీళ్ల రాజకీయం చేశారో, ఎవరు మొసలి కన్నీరు కార్చారో, కృష్ణా జలాలను మొదటిసారిగా ఈ రాష్ట్రంలో పూర్తిగా ప్రాంతాల వారీగా రాజకీయం చేసిన చరిత్ర మొన్నటి ఎన్నికలలో ఉంది.

అటువంటి వాళ్లు, ఈ రోజున మా గురించి మాట్లాడే నైతిక హక్కు ఈ ముఖ్యమంత్రి గారికి లేదు. ఇంకెవరైనా మాట్లాడవచ్చు కాని వారికి ఏ మాత్రం లేదు. కృష్ణా జలాల తోటి రాజకీయం చేస్తున్నారని అన్నారు. అటువంటి మాటలు మాట్లాడే హక్కు వారికి లేదు.

Sir, one point. రూల్స్ గురించి మాకు తెలియక కాదు. దీనిలో ఒక సబ్జెక్ట్ మీద ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన తరువాత అదే సెషన్‌లో అదే సబ్జెక్ట్ పైన ఎలా చెయ్యడానికి వీలు లేదు. దీని మీద మీరు ఎప్పుడూ ఎలా చెయ్యలేదు. It is totally a different situation. మన డెలిగేషన్ Consisting of the Hon'ble Chief Minister and the Hon'ble Leader of

the Opposition ఇంతమంది ఢిల్లీకి వెళ్లారు. We expected. తప్పనిసరిగా ఏదో పరిణామం జరుగుతుందని చెప్పి అటువంటి హోప్స్ కూడా ఇచ్చారు.

ఫైనల్‌గా మేము అదే రోజు చెప్పాం. మీరు ప్రధానమంత్రితో బాటు సోనియా గాంధీ గారిని కూడా కలవండి, వారి interference అవసరం, ఎందుకంటే ఎలాగూ మీరు ప్రతి విషయంలో ఆమె బొమ్మలే వేసుకుంటున్నారు, బస్సులపైనా, వాటిపైనా అడ్వర్టయిజ్ చేసుకుంటున్నారు కనుక, స్టేట్ ఇంట్రస్ట్‌కు సంబంధించిన విషయం కాబట్టి దయచేసి వారిని కలిసి ఆమె interference కోరండని చెప్పాం. ఈనాటి పరిస్థితిని చూస్తే, కర్ణాటక వాళ్లు ఏమంటున్నారంటే మేము ఒక్క చుక్క వదలమని చెబుతున్నారు. ఇప్పుడు దేవుని మీద భారం వదిలేసి వర్షం వస్తే సమస్యలు పోతాయి, మనకు అక్కర్లేదనుకుంటే అది మంచి పద్ధతి కాదు. మేము రిక్వెస్ట్ చేసేదేమంటే, We want a short discussion on that, so that we will give some suggestions to the Government. ఫైనల్‌గా మనం కృష్ణా వాటర్‌కు సంబంధించి ఒక పర్మనెంట్ సొల్యూషన్ కనుక్కోవాలి, అడ్‌హాకిజమ్ పనికి రాదు. దానికోసం షార్ట్ డిస్కషన్ పెట్టాలని కోరుతున్నాం. ఈ రోజైనా, రేపైనా సరే డిస్కషన్ ఎలా చేయమని కోరుతున్నాం.

అధ్యక్షా, మధ్యాహ్నం 1.30 లకు ప్రారంభమయింది. చాలా తర్జనభర్జనలు అయిన తరువాత మేము కూడా ఇక్కడ నుండి అబ్జర్వ్ చేస్తున్నాము. టెక్నికల్, మిగతా విషయాలు అయిన తరువాత మొత్తం చర్చ అంతా ఒక లెటరు చుట్టూ పరిభ్రమించింది. మేము అనుకున్నాము డిబేట్ అయిన తరువాత ` the Hon'ble Minister would say that letter is false. ఈనాడు టెక్నికాలిటీ ఎంతవరకు వచ్చింది. అంటే ఫోర్జరీగా ఎవరి సంతకం అయినా తీసుకోవడానికి వీలుంది. ఆ విధంగా వచ్చింది కనుక ఫోర్జరీ లెటరు అని టైంలో చెప్పాము, ఇప్పుడు కూడా చెబుతున్నాము. అదే లెటరు తెచ్చి పొలిటిసైజ్ చేస్తున్నారు అని చెప్పాము. వారి ప్రభుత్వం ఉంది. న్యాచురల్‌గా ఈ డిబేట్ ఈ రోజు ఇచ్చింది ఇంకెవరో కాదు. కాంగ్రెస్‌పార్టీ సభ్యులే ఇచ్చారు. ప్రభుత్వం వారిదే ఉంది. వాళ్లు కొన్ని విషయాలు చెప్పదలచుకున్నారు, ప్రభుత్వం సిబిసిఐడికి ఇచ్చామని చెప్పారు. నాకు అర్థం కానిది గవర్నమెంట్ మీ చేతిలో ఉంది, ఒక ఎంక్వయిరీకి ఆర్డరు ఇచ్చారు. ఆ విషయంపై డిబేట్ చేయాల్సిన అవసరం ఏమిటి? ఇంతసేపు సభాసమయం వృధా చేసిన తరువాత ఫైనల్‌గా ప్రభుత్వానికి కొత్త విషయం ఏమి తెలిసిందో నాకు అర్థం కావడంలేదు. డిబేట్ ఎందుకు తెచ్చారో అర్థం కావడం లేదు. ఇప్పటికీ గౌరవ మంత్రిగారిని ఒకటే కోరుతున్నాను. ఏదన్నా లెటరు ఒరిజినల్ వస్తే ఏదన్నా ఎంక్వయిరీ ఏజెన్సీ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు రిఫర్ చేస్తారు. కరక్టా కాదా అనే నిర్ధారణకు ఎక్స్‌పర్ట్స్‌ను పంపుతారు. ఒరిజినల్ లెటరు ఉంటే తప్ప ఏ ఏజెన్సీకి వేసినా, ఫాల్స్ అనేది తేలుతుంది తప్ప ఇంకొకటి కాదని నేను చెప్పదలచుకున్నాను. ఇది కాకపోతే మెరిట్స్, డీ మెరిట్స్‌కు వెళ్లడంలేదు. మీరు చాలా మాట్లాడుతున్నారు. You can decide now. Nobody is stopping you. మేము మిమ్ములను ఆపలేము. ఆపే అవసరం లేదు. ఏమి చేయదలచుకున్నారో చేయండి. క్యాబినెట్ సబ్ కమిటీ వేశారు. పిపిఎస్ రెవ్యూ చేస్తున్నారు అన్నారు. ఆ విధంగా చేసి, రేట్లు తగ్గించగలిగితే మేమంతా

సంతోషిస్తాము. అందులో ఏ మాత్రం వెనక్కుపోయి, ఈ ప్రాజెక్టులో కూడా మీరు ధరోగా చేసుకోండి, ఇందులో ఏ మాత్రం బెనిఫిట్ అయినా మేము సంతోషిస్తాము. ఎలిగేషన్స్ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం మీ చేతిలోకి వచ్చి రెండున్నర మాసాలయింది. అన్ని ఛానల్స్ నుండి ఇన్ఫర్మేషన్ తెప్పించుకోవడానికి అవకాశం ఉంది. ఆ రోజు చేసిన డిబేట్, ఈ రోజు మొత్తం రెండున్నర గంటలు చేసిన డిబేట్‌లో ఏ విధమైన కొత్త విషయాలు గమనించారో నాకు అర్థం కాలేదు. ఇంకెవరికయినా అర్థం అయివుంటే నేను వారికి శెల్యూట్ చేస్తాను. కొత్త విషయాలు వస్తే తప్పనిసరిగా అంగీకరించేవాడిని. ప్రభుత్వం మీ చేతికి వచ్చి మీరు ఎలిగేషన్ చేసిన వ్యక్తులు మీరు ఇక్కడ వుండి ఇంత డిబేట్ చేసిన తరువాత, మేము ఎంక్వయిరీ చేస్తున్నామని ఏ ఎంక్వయిరీ అయినా మీరు చేయడానికి అధికారం ఉంది కనుక సిబిఐ వేయవచ్చు. దానికి సభ పర్మిషన్ అవసరం లేదు. సభ్యుల అనుమతి అవసరం లేదు. ఎలాంటి ఎంక్వయిరీకయినా రూల్స్ పర్మిట్ చేస్తాయి. అటువంటి అవకాశం మీకు ఉంది. ఈ సభలో పెట్టి డిబేట్ చేసి తద్వారా లబ్ధి పొందాలని వాళ్లు అనుకుంటున్నారు. ఇప్పటికి 12 ఎంక్వయిరీలు వేశారు. ఇది 13వ ఎంక్వయిరీ, ఇంకా 30,40 వేసినా, కక్ష సాధింపులు చేయండి, అపోజిషన్ అందరినీ జైలులో పెట్టి మమ్ములను రాష్ట్రంలో లేకుండా చేద్దామని అనుకుంటే మీ ఇష్టం. ప్రజలు ఉన్నారు. ఎవరి అప్రోచ్ ఏ విధంగా ఉంది, ఎవరు ఏమిటి, కొత్త ప్రభుత్వం వస్తే ఏమి చేయదలచుకున్నారు. ఆ విషయాలు తెలుసుకోవాలని ప్రజలు ఉన్నారు. చాలా విషయాలు మీరు చెప్పారు. ఈ సభలో గత రెండున్నర నెలల కాలంగా కొత్తవి చెప్పలేదు. ఎలక్షన్లలో చెప్పారు. నమ్మించారు. వోట్లు వేయించుకున్నారు. గెలిచారు. అధికారం మీ చేతుల్లోకి వచ్చిన తరువాత ఇంకా తృప్తి పడకుండా రకరకాల కొత్త కొత్త ఎలిగేషన్స్ తేవాలని ప్రయత్నం చేస్తున్నారు. పొలిటికల్‌గా లాభం వస్తుందని మీరు ఏవిధంగా అనుకుంటున్నారో దానివలన నష్టం వస్తుంది. ప్రజలు అసహ్యించుకుంటారు. వ్యక్తిగత కక్షలకు అలవాటు పడ్డ ప్రభుత్వ, వ్యక్తుల సముదాయం కనిపిస్తుంది తప్ప కొత్త విషయం కనిపించడంలేదు. నేను మొదటే ఎందుకు మాట్లాడలేదు అంటే ఏదన్నా ఉంటే ఒరిజినల్స్ తెస్తారు. లేకపోతే జరిగేది జరుగుతుందని అనుకున్నాము కొత్త విషయాలు చెబుతారు, దాని మూలంగా మాట్లాడవచ్చు అనుకున్నాము ఇందులో ఏ కొత్త విషయం లేకుండా మీ నోటి దురుసుతనం ప్రదర్శించాలని చేస్తున్న ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదు. దీనిపై నేను చాలా గట్టిగా ఈ ప్రభుత్వ ధోరణిని, ఏదైతే మీకు న్యాయంగా పరిపాలన చేయడానికి అవకాశం ఇచ్చారో, మంచిపనులు చేయడానికి, మాకంటే ఉత్తమమైన పరిపాలన చేయమని అధికారం ఇచ్చి కూర్చోబడితే ఈ శాసనసభలో ఏ ఒక్క కొత్త విషయం లేకుండా, ఇలాంటి కార్యక్రమాలు ప్రతిరోజు తెచ్చి మీరు సంతోషపడడం, మీలో ఉన్న కక్ష, ద్వేషాన్ని ఈ విధంగా ప్రదర్శించడానికి చేస్తున్న ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదు. I am really sorry about this.

# సాగునీటి ప్రాజెక్టులపై చర్చ

14-12-2004

చరిత్రలో ఎప్పుడైనా సరే ప్రాజెక్టులకు ఏ క్లియరెన్స్ లేకుండా ఏ రాష్ట్రంలో, ఏ దేశంలో ఇచ్చారో తెలియచేయాలని కోరుతున్నాను. ఏ ఏజన్సీ అయినా ఆల్ క్లియరెన్సెస్ లేకుండా ఇచ్చిందేమో తెలియచేయాలి. ఆ తరువాత విషయం ఇంటర్నల్ ఫైనాన్సెస్. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాగాని, వారి ఏజన్సీస్‌గాని, లేక బ్యాంకులు గాని, ఇవన్నీ ఎటువంటి అనుమతులు లేకుండా బ్యాంకులు, ఎల్.ఐ.సి. మొదలగు సంస్థలు ఎటువంటి క్లియరెన్స్ లేకుండా ఏవిధంగా ఆర్థిక సహాయం చేయగలరో తెలియచేయాలని కోరుతున్నాను. బాండ్స్ ద్వారా నిధులు సేకరిస్తామని అంటున్నారు. ఈ మధ్యకాలంలో నేను జైరామ్ రమేష్‌గారి స్టేట్‌మెంట్ చూశాను. గౌరవ ముఖ్యమంత్రిగారు, మిగిలినవారు మాట్లాడుతూ తాము బాండ్స్ రెయిజ్ చేస్తామని చెప్పారు. అధ్యక్షా, బాండ్స్ రెయిజ్ చేయాలంటే దానికి కొన్ని పారామీటర్స్ ఉన్నాయి. మేము కూడా బాండ్స్ రెయిజ్ చేయడానికి ఎటెంప్ట్ చేశాము. ఎంత కష్టపడ్డా రూ. 400 కోట్ల కంటే ఎక్కువ రాలేదు. అది కూడా ఎప్పుడు వచ్చింది? There is a thing called rating. AAA+ ఉన్నప్పుడే రూ. 400 కంటే ఎక్కువ మొబిలైజ్ చేయలేక పోయాము. అటువంటి బాండ్స్‌కు లిమిటేషన్ ఉన్నది. Beyond certain things, you can't go. దీనిని కూడా అర్థం చేసుకుంటారని, ఆలోచన చేస్తారని భావిస్తున్నాను.

ఇవన్నీ దృష్టిలో పెట్టుకోకుండా, ఎటువంటి క్లియెరెన్స్‌లు లేకుండా మేము ఎక్కడినుండైనా తీసుకువస్తామని మీరు ఏదైతే మాట్లాడుతున్నారో ఏ విధంగా తెస్తారు? సంవత్సరానికి మనం రూ. 9,000 నుండి రూ. 10,000 కోట్లు ఖర్చుపెట్టాలి. ఇందుకుగాను ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 4000 కోట్లు మాత్రమే పెట్టారు. నేను మంత్రిగారి స్టేట్‌మెంట్ చదివాను. దాంట్లో వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి మూడురెట్లు ఎక్కువ పెడతామని ఏదో ఒక మాట చెప్పారు. ఆయన

చూశారో, చూడలేదో లేక మరెవరు వ్రాసి ఇచ్చారేమోగాని మూడు రెట్లంటే మరో రెండు నెలల్లో ఇదే సభలో బడ్జెట్‌పై మాట్లాడబోతున్నాము. అంటే మంత్రిగారు దాదాపు రూ. 10,000 కోట్లుగాని, రూ. 15,000 కోట్లుగాని వచ్చే బడ్జెట్‌లో పెట్టబోతున్నామని చెబుతున్నారు. అది ఏ విధంగా చేయగలుగుతారో, అది ఏవిధంగా సాధ్యమో రెండు నెలల తరువాత ఇదే సభలో మాట్లాడదాము. మనకు ఈనాడు ఉన్న బడ్జెట్ ఎంత, ఎంత వరకు ఎడిషనల్‌గా ప్రొవైడ్ చేయగలుగుతారు, ఉన్న లిమిటేషన్స్ ఏమిటి అనేవి తెలియకుండా మాట్లాడుతున్నారు. ఆ విషయాలు స్పష్టం చేయాలని కోరుతున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏజన్సీస్, అదర్ ఏజన్సీస్ నుండి ఫైనాన్సెస్ మీరు తీసుకోదలస్తే అందుకు గవర్నమెంట్ గ్యారంటీ కావాలి.

ఈనాడు ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌కే కాకుండా హౌసింగ్‌కు, మరి ఏ ఇతర కార్యక్రమానికైనా ఆర్థిక సహాయం పొందాలంటే గవర్నమెంట్ గ్యారంటీ కావాలి. ఈరోజు మీరు మాట్లాడారు. రూ.500 కోట్లు ఆర్.ఐ.డి.ఎఫ్. నుండి గాని మరి ఏ ఇతర సంస్థల నుండి గాని తీసుకు వస్తున్నామన్నారు. దానికి కూడా గవర్నమెంట్ గ్యారంటీ కావాలి. గవర్నమెంట్ గ్యారంటీకి ఏదైనా లిమిటేషన్ ఉన్నదా? లిమిటేషన్ ఉన్నది. అన్‌ఫార్చ్యునేట్‌గా మొన్న జరిగిన పార్లమెంట్ మెంబర్స్ సమావేశం వరకు ముఖ్యమంత్రిగారికి ఈ విషయం తెలుసో లేక తెలియదో అనే విషయం రీసెంట్‌గా నేను పేపర్లో చూశాను. There is something called a limitation to guarantee. 3% జి.ఎస్.డి.పి.కంటే ఎక్కువగా వెళ్లి మీరు ఇష్టానుసారంగా బ్యాంక్ గ్యారంటీ తెచ్చుకోగలరా? ఆ విషయం కూడా చెప్పాలి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి నేరుగా తీసుకు వస్తామని అంటున్నారు. ఇంతవరకు స్పెసిఫిక్‌గా ఒక్క రూపాయికైనా కేంద్ర ప్రభుత్వం నుండి మీరు ప్రామిస్ తీసుకోగలిగారా? They themselves are in a problem. వారు కూడా 1.5% జి.ఎస్.డి.పి.కి మించి ఎక్కడ నుండి ఫైనాన్సెస్ తెస్తారో వివరణ ఇవ్వాలి.

ఫైనాన్సెస్ టై అప్ లేకుండా, ఫైనాన్సెస్ ఎక్కడనుండి తెస్తారో తెలియకుండా అగమ్యగోచరంగా టెండర్స్ పిలుస్తున్నారు. ఒకవేళ ప్రాజెక్ట్స్ గురించి ఎఫర్ట్స్ పెడితే అది వేరే సంగతి. 7, 8 నెలలు అవుతున్నది. ఏ ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా ఇంతవరకు ఈ ప్రభుత్వం టై అప్ చేసుకోలేదు. ఫైనాన్సెస్ ఎక్కడ నుండి వస్తాయో తెలుసుకోకుండా అగమ్యగోచరంగా, ఆదరాబాదరాగా టెండర్స్ ఈనాడు పిలవటమే కాకుండా పిలిచిన వారందరికీ కూడా టెండర్స్ అవార్డ్ చేస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసమో తెలియచేయాలి. దీని వెనకాల ఏమేమి ఉన్నదో మీరు ఆలోచించాలి. ఈ రోజు మీరు కాంట్రాక్ట్స్ అవార్డ్ చేస్తున్నారు. అడ్వాన్సెస్ ఇచ్చేస్తున్నారు. అధ్యక్షా, మనం ప్రాజెక్టులు ఆకాశంలో కడతామా? ప్రాజెక్టులు భూమి మీదే కడతాము. ఇంత వరకు ల్యాండ్ ఎక్విజిషన్ జరగలేదు. ల్యాండ్ ఎక్విజిషన్ లేకుండా, ల్యాండ్ ఓనర్ మీకు ల్యాండ్ హేండోవర్ చేయకుండా, కాంట్రాక్టర్‌కు ఆ ల్యాండ్ ఇవ్వకుండా అడ్వాన్స్‌లు ఇచ్చిన తరువాత మీరు ప్రాజెక్టులు కడతామంటే సాధ్యమా? ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ల్యాండ్ ఎక్విజిషన్ విషయంలో గతంలో మనమెన్ని బాధలుపడ్డామో తెలిసిన విషయమే. అక్కడి రైతాంగం, అక్కడ ఉన్న నాయకులు, అక్కడ ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుంటే ఈ ల్యాండ్ ఎక్విజిషన్ అంత సులభమా?

ఎన్నిసార్లు ల్యాండ్ ఎక్విజిషన్‌కు ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్స్ పెట్టినా ఎంతవరకు మనం సక్సెస్‌ఫుల్‌గా చేసుకోగలిగాము? ఈ విషయంలో మనకు ఒక చరిత్ర లేదా? ఈ రోజు క్రొత్తగా ప్రాజెక్టులు కడుతున్నామా? ల్యాండ్ ఎక్విజిషన్ పరిపూర్ణంగా చేయకుండానే ఈ రోజు కాంట్రాక్ట్స్, అడ్వాన్సెస్ ఇచ్చేశాము. రేపు వారు ఆర్బిట్రేషన్‌కు వెళతారు. అయ్యా, ఈనాడు ప్రభుత్వం మాకు ల్యాండ్ హేండోవర్ చేయలేదు, అందువల్ల మేము కంప్లీట్ చేయలేకపోయాము. నాకు ఇచ్చిన 5% అడ్వాన్సెస్ కూడా ఖర్చుల క్రిందే పోయాయంటే మీరు సమాధానం చెబుతారా? ఏమాత్రం క్లారిటీలేకుండా ఈ ప్రాజెక్టులను చేపడుతున్నారనేది మా అభియోగం మాత్రమే కాదు సత్యం కూడా. ఇక్కడ మనం శాసనసభలో కూర్చుని నువ్వెంత, నేనెంత అనుకోవటం కాదు. నేను దొంగ, నువ్వు దొంగ అనుకోవటం కాదు. ఇంతపెద్ద వ్యవహారం చేసినప్పుడు బేసిక్ ఫండమెంటల్స్ గురించి మాట్లాడుకుంటున్నామా అనేది నా యొక్క ఉద్దేశ్యం. దానిని మీరు క్లారిఫై చేయాలి.

అధ్యక్షా, మన డిపార్ట్‌మెంట్‌కు ఒక చరిత్ర ఉన్నది. At the most Rs. 1500 crores Rs. 2000 crores వర్క్స్ మాత్రమే వీరు చేయగలరు. ఎట్టి పరిస్థితుల్లో ఇది రూ. 3,000 కోట్లకు మించదు. మనకు ఉన్న మెషినరీ ఆవిధంగా ఉన్నది. కాని మీరు ఇచ్చిన విధానం ప్రకారం ఈ రోజు రూ. 10,000 కోట్లకు మించి ఖర్చుచేయాలి. 6, 7 నెలలు అయిపోయింది. మీకు ఇంకా ఉన్నది నాలుగున్నర సంవత్సరాలు మాత్రమే. ఒకవేళ మీరనుకున్నట్లు సహాయం వచ్చి డబ్బు అందినప్పటికీ ఈ ప్రాజెక్టులను మీరు అనుకున్న సమయం లోపల కంప్లీట్ చేయగలరా? మనకున్న మిషనరీ ఆ పని చేయగలదా? దీనికి జవాబు చెప్పాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఫైనాన్సెస్ ఒకవైపు ప్రాబ్లమ్‌గా ఉంటే గౌరవ ముఖ్యమంత్రిగారు చేస్తున్న స్టేట్‌మెంట్స్, వారు క్రియేట్ చేస్తున్న గందరగోళ పరిస్థితి మరోలా ఉంది. దానివల్ల చాలా ప్రాంతాలలో అనేక రకాలైన ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈనాడు కృష్ణానది తీసుకుంటే మనకు ఉన్న బచావత్ అవార్డ్ ప్రకారం 811 టి.ఎం.సి.లు మనం వాడుకోవాలి. అయితే 1100 టి.ఎం.సి.ల వరకు వెళ్లిపోయాము. మనకు ఉన్న ప్రాజెక్ట్స్ కానీయండి, ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు కానీయండి, మరే ఇతర ప్రాజెక్టుల్ని కలుపుకుంటే 1100 టి.ఎం.సి.ల వరకు మనం వెళ్లిపోయాము. ఎక్కడకు వెళ్లినా మనం ఎనౌన్స్ చేసుకుంటూ ముందుకు పోతున్నాము.

వాటర్ ఎవైలబిలిటిపైన కూడా మీరు జవాబు చెప్పాలి. వాటర్ ఎవైలబిలిటి ఎట్లా తీసుకు వస్తారో చెప్పలేదు. **కృష్ణానది పైన మీరు తీసుకు వస్తున్న ప్రాజెక్ట్స్ మూలంగా కృష్ణా జలాలను ఆల్రెడీ ఉపయోగించుకుంటున్న ఆయకట్టులో గందరగోళ పరిస్థితి ఏర్పడుతున్నదనే సంగతి మీరు గుర్తించాలి.** మీరు చేస్తున్న విధానాల వల్ల ఈనాడు నిజాంసాగర్‌కు ఏ గతి పట్టిందో అదే గతి నాగార్జునసాగర్ క్రింద ఉన్న కృష్ణా డెల్టాకు కూడా పడుతుంది. మన ఇష్టానుసారంగా ఎటుపడితే అటువైపు విషయాన్ని మళ్లిస్తున్నాము. దీనిలో మీరు ఆలోచించవలసిన విషయం ఉన్నది. మనం ఎడిషనల్‌గా ఏమి ఎఫర్ట్స్ పెడుతున్నాము? ఒకవైపు మరలా కమిటి కూర్చోబోతున్నది.

దానిపైన రేపు సిట్టింగ్స్ జరగబోతున్నాయి. మన వాదనను ఏవిధంగా దాంట్లో విన్పించబోతున్నాము? నా సలహా ఏమంటే మనకు ఉన్న బచావత్ అవార్డ్‌ను దృష్టిలో పెట్టుకుని రేపు వచ్చే డిస్ట్రిబ్యూషన్‌లో కూడా అవుటాఫ్ సెటిల్‌మెంట్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. రాజకీయంగా కర్ణాటక, మహారాష్ట్రలలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నది. రాజకీయంగా సెటిల్‌మెంట్ చేసుకోవటమే మనకు శ్రేయస్కరం తప్ప మనం అనవసరంగా ఇతర విషయాలలోకి వెళ్లినట్లయితే లేనిపోని సమస్యలు వస్తాయి. రెండవ ప్రధానమైన విషయం ఏమంటే గోదావరి నదిలో ఈనాడు వాటర్ ఉన్నది. 1480 టి.ఎం.సి.ల వాటర్ ఎవైలబిలిటి ఉన్నది. దాంట్లో ఆల్‌రెడీ 740 టి.ఎం.సి.ల నీటిని ఎగ్జిస్టింగ్ ప్రాజెక్ట్స్ క్రింద వాడుకుంటున్నాము. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కానీయండి, అదే విధంగా గోదావరి డెల్టా కానీయండి, ఇతర ప్రాజెక్ట్‌లు కానీయండి, వీటన్నింటి క్రింద 740 టి.ఎం.సి.లు వాడుకుంటున్నాము.

ఇక మిగతా అన్నీ కూడా ఈ రోజు ఆన్ గోయింగ్ ప్రాజెక్టులకు 115 టి.యం.సి.లు మనకు ఇంకా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు మనం ఈనాడు పెట్టుకున్నాము. రిమెయినింగ్ మనకు వున్నటువంటి 600 టి.యం.సి.లు వున్నామో, ఏవైతే మనం ఈ 600 టి.యం.సి.లు ప్రతి ప్రాజెక్టు వారీగా కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎల్లంపల్లి కానివ్వండి, గోదావరి లిఫ్ట్ కానివ్వండి, ఆ తరువాత ఇచ్చంపల్లి గానివ్వండి, మనకు వచ్చేటటువంటి పోలవరం గాని, దుమ్ముగూడెం కానివ్వండి ఈ విధంగా అన్నీ కూడా మనం ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకున్నాము. ఆవిధంగా ప్రాజెక్టులన్నీ చేపట్టాలనే దృఢ సంకల్పముతో మనం వున్నాము. ఇటువంటి సందర్భములో ఇటువంటి కొత్త ఆలోచన ఈ ప్రభుత్వానికి వచ్చింది. దుమ్ముగూడెం నుండి మనం 200 టి.యం.సి.లు మేము కృష్ణాకు తీసుకు వెళతాము. ఇక్కడి దుమ్ముగూడెం నుండి టోటల్ 200 టియంసిల వాటర్, 198 టి.యం.సి.లు అని రాశారు. బాటా కంపెనీ వారిలా రాశారు. ఎందుకంటే 200 టియంసిలు కాదని 198 టి.యం.సి.లకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చేశారు. ఆరున్నర వేల కోట్ల రూపాయలు అవుతుందని అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. దుమ్ముగూడెం హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టు ద్వారా ఖమ్మంలో కొద్ది ప్రాంతానికి సాగునీటిని ఇవ్వాలని మా ప్రభుత్వం భావించింది. ఈనాడు కొత్తగా ఎప్పుడూ, ఎవరికీ రాని ఆలోచన ఎలా వచ్చిందో ఒకసారి ఆలోచన చేయండి. దుమ్ముగూడెం నుండి మొత్తం డైవర్షన్ స్కీం తీసుకొని పోయి ఐదు లిఫ్ట్‌లు అధ్యక్షా, ఇక్కడ చాలామంది మంత్రులు వున్నారు. ఏ విధంగా ఈనాడు ఈ యొక్క ప్రాంతాల గురించి మాట్లాడే మంత్రులు వున్నారు. వీరు రిపోర్టును ఎంతవరకు చదివారో నాకు తెలియదు గాని దుమ్ముగూడెం డైవర్షన్ స్కీం గురించి 200 టి.యం.సి.ల గోదావరి నీళ్లను తీసుకొని వెళ్లి ఐదు లిఫ్ట్‌ల తరువాత నాగార్జునసాగర్ నీళ్లను తీసుకొని పోయి టేల్‌పాండ్‌లో వేసి అక్కడి నుండి లిఫ్ట్ చేసి నాగార్జునసాగర్‌కి తెస్తామని చెప్పి ఒక బృహత్తర ఆలోచన రాజశేఖర్‌రెడ్డి గారికి వచ్చింది అంటే మరి ఈ 200 టి.యం.సి.లు మీరు ఎక్కడి నుండి మలిపిన తరువాత ఏ ప్రాజెక్టు మీరు ఇందులో కట్ చేయదలచుకున్నారు? తెలంగాణాలో ఏడు జిల్లాలు వున్నాయి. అదే విధంగా గోదావరి బెల్ట్ లోపల మొత్తం క్యాచ్‌మెంట్ ఏరియా 77 వేల హెక్టార్ల క్యాచ్‌మెంట్ ఏరియాలో గోదావరిలో 63 వేల హెక్టారులు తెలంగాణాలోని ఏడు జిల్లాలలో ఈ క్యాచ్‌మెంట్

ఏరియా వుంది. 84% of Godavari catchment area in Andhra Pradesh belonged to seven districts of Telangana. ఈ డిస్ట్రిక్ట్స్‌లలో కొన్ని ప్రాజెక్టుల కోసం మనం అన్నీ కూడా ఏర్పాటు చేసి పెడితే ఈనాడు ఏ ప్రాజెక్టును డ్రాప్ చేసి 200 టి.ఎం.సి.ల వాటర్‌ను మీరు కృష్ణా డెల్టాకు మార్చదలచుకున్నారో జవాబు చెప్పాలని కూడా తెలియజేస్తున్నాను. ఈనాడు వున్న మంత్రులలో టిఆర్‌యస్ పార్టీకి చెందిన మంత్రులు చాలా మంది వున్నారు. నా తెలంగాణా, నా తెలంగాణా అని చెప్పే మహానుభావులు మంత్రివర్గంలో వుండి ఈ యొక్క దుమ్ముగూడెం ఎట్లా శాంక్షన్ చేశారో మీరు కూడా జవాబు చెప్పవలసిన అవసరం వుంది. తమరు తెలియ జేయ వలసినదేమిటంటే ఏ ప్రాజెక్టును మీరు డ్రాప్ చేసి మీరు ఈ 200 టి.ఎం.సి.లను మీరు అక్కడ కన్‌వర్ట్ చేయదలచుకున్నారు. నిజంగా మీరు ఆ ప్రాంతానికి సాగర్ నుండి, కృష్ణా నుండి, ఒకవేళ గోదావరి నుండి కృష్ణాకు తీసుకు వెళితే ఆల్రెడీ మనకు వున్న బచావత్ ట్రిబ్యునల్ లోపట క్లియర్‌కట్ అవార్డ్‌లో వుంది. ఎప్పుడైతే 80 టి.ఎం.సి.లు మనం పోలవరం కట్టిన తరువాత మీరు కృష్ణాకు డైవర్ట్ చేస్తామన్నారో అదే టైంలో చాలా క్లియర్ కట్‌గా అవార్డ్‌లో చెప్పారు. 45,35 ప్రకారంగా ఖచ్చితంగా మనకు అక్కడ పోతుంది. 30 టి.ఎం.సి.ల వాటర్ ఆటోమాటిక్‌గా వెళ్లిపోతుంది. మీరు కాదు, రేపు మరలా ఏదైనా అవార్డ్‌లో చూడ బోతున్నారు. మరలా ఎప్పుడైతే గోదావరి నుండి 200 టి.ఎం.సి.ల కృష్ణాకు ఒకవేళ మార్చినట్లయితే ఇంకొక 100 టి.ఎం.సి.ల వాటర్ అక్కడ అప్పర్ ఏరియాలో ఇవ్వవలసిన పరిస్థితులు మనకు ఏర్పరచబడినట్లయతే మనకు వున్న ప్రాజెక్టుల పరిస్థితి ఏమి కావాలి? శ్రీశైలం తరువాత క్రింది ప్రాంతానికి అసలు నీళ్లు వస్తాయా? ఒకసారి మీరు ఆలోచన చేశారా? మీరు ఆలోచన చేయాలని చెప్పి తెలియచేస్తున్నాను. ఖచ్చితంగా ఇటువంటిది జరిగినట్లయితే నాగార్జునసాగర్, నిజాంసాగర్‌లాగా అది ఎండిపోయే పరిస్థితిని ఈ ప్రాజెక్టు తెస్తుంది. ఎప్పుడైతే గ్రావిటీ మీద వున్నటువంటి నీళ్ల మీద ఆధారపడిన ఏడు జిల్లాలలో, కృష్ణా క్రింద ఆధారపడి వున్న రైతాంగం పరిస్థితి అగమ్య గోచరంగా తయారౌతుంది. ఒక్కొక్క దగ్గర నాలుగు లిఫ్ట్‌లు, ఐదు లిఫ్ట్‌లు వేసిన తరువాత ఒక్క టియంసి ద్వారా నాగార్జునసాగర్‌లో వేస్తామని చెప్పేదానికి ఎవరు చర్చించారు, ఎవరిని అడిగారు, ఏ ఎక్స్‌పర్ట్‌ను అడిగారు? ఏ సీతాపతిరావునో, మీ శర్మనో, వారు మహామేధావులా? ఇంతకు ముందు అడుగుతున్నారు. మీరే పెట్టారు సీతాపతిని, మీరే పెట్టారు పురుషోత్తమరావునని చెప్పి. అవును, మేమే పెట్టాము సీతాపతిరావుని. కాని అతనికి లిమిటేషన్స్ వున్నాయి. ఆ రోజులలో ఎస్టిమేట్స్‌ను చెక్ చేయడం తప్ప ఈ విధంగా విచ్చలవిడిగా మేము వదిలిపెట్టలేదు. ఈనాడు మీ ప్రభుత్వం వదిలిపెట్టింది. ఆయన చేసిందే వేదం. ఆయనే కాంట్రాక్టర్లతో మాట్లాడడం, ఆయనే టెండర్లు ఫైల్ చేయడం, ఈ విధంగా ఇష్టానుసారంగా చేస్తున్నటువంటి అధికారిని, అతని ఆలోచన ప్రభుత్వ ఆలోచనగా తీసుకుంటున్నటువంటి అధికారిని ఇక్కడ పెట్టుకొని అతను చెప్పింది ఆడింది ఆటగా, పాడింది పాటగా మీ ప్రభుత్వం చేస్తుంది. ముందు ఆ సంగతిని తేల్చమని మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను. చెప్పండి సార్, వాళ్లను మాట్లాడమని చెప్పండి సార్.

నేను అనవసరంగా వెంకటరెడ్డి గారు గురించి మాట్లాడదలచుకోలేదు. అతనికి వున్న

లిమిటేషన్స్ అతనికి వున్నాయి. పాపం అతని బాధ అతనికి వుంది. అందరికీ తెలిసిందే ఆ బాధ. అందువలన అతని గురించి ఎక్కువ మాట్లాడదలచుకోలేదు. ఆఫీసర్లతో ఎంత దగ్గరగా వుంటే అంత మంచిది అతనికి, అందుకోసం ఏమైనా మాట్లాడుకోవచ్చు. సూటిగా నేను ఒక ప్రశ్న వేయదలచుకున్నాను. మార్నింగ్ వైజాగ్ డెయిరీ గురించి వీళ్లందరూ గోల పెట్టారు. ఎవరు ఆ డెయిరీకి పర్మిషన్ ఇచ్చారు. రిటైర్డ్ అయిన వాళ్లను ఎట్లా పెట్టుకుంటారు, ఇప్పుడు సీతాపతి రావుని ఎట్లా పెట్టుకున్నారు? జీవో వున్నప్పుడు రిటైర్డ్ అయిన ఆఫీసరుని ముఖ్యమంత్రి గారు ఎట్లా కంటిన్యూ చేస్తున్నారు? మీరు అందరినీ తీసేసారు. దేశంలో వున్న ప్రతి ఒక్కరినీ తీసివేసి, అతని ఒక్కడిని మాత్రం ముఖ్యమంత్రిగారు పెట్టుకున్నారు. ఎందుకు పెట్టుకున్నారు?

అధ్యక్షా, నేను గౌరవ ముఖ్యమంత్రి గారి నోటితో వినదలచుకున్నాను. అతని దగ్గర ఉన్న బ్రహ్మాండమైన క్వాలిఫికేషన్స్ ఏమిటో కాని, మీరు మొత్తం డిపార్టుమెంట్‌తో సహా హేండోవర్ చేసి, కాంట్రాక్టర్లను సెలెక్ట్ చేయడానికి, టెండర్లు ఫైనలైజ్ చేయడానికి, గైడ్‌లైన్స్ ప్రిపరేషన్ చేయడానికి, ఈ ప్రాజెక్టులకు ఇటునుండి అటు, అటు నుండి ఇటు ఇష్టానుసారంగా మాట్లాడడానికి Today, I can challenge this Government. ఈ డిపార్టుమెంట్ మొత్తం కాంట్రాక్టర్లల చేతిలో వెళ్లిపోయింది. వాళ్లే డిసైడ్ చేసి, వాళ్లే మాట్లాడి ఏ జీవో కావాలంటే ఆ జీవో మీరు చేస్తున్నారు. దీనికి మధ్యవర్తి సీతాపతి అని మీరు మరచిపోవద్దు. ఇటువంటి వ్యక్తి ఎక్కడైనా సరే ఈ విధమైన గందరగోళం సృష్టించి రాష్ట్ర భవిష్యత్తును అంధకారం చేస్తున్నారో, ఏ విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారో, ఇటువంటి వ్యక్తిని వేరే దేశంలో అయితే ఉరి తీసేవారని తెలియజేస్తున్నాను. అంత ఘోరమైన వ్యక్తిని పెట్టుకుని ఇంకా మీరు సపోర్ట్ చేసే పరిస్థితిలో ఉన్నారు. చెప్పదలచుకుంటే ఇంకా చాలా ఉన్నాయి. I want to go on record. లిమిటేషన్ ఉంది. There is a time limitation, otherwise I can quote many things. అతను చేస్తున్న చాలా వండర్స్ మీకు తెలియజేస్తాను. (అంతరాయం)

అధ్యక్షా, నా వాదన నాకు ఉంది. నేను అన్యాయంగా, ఇదేదో వట్టిగా ఇక్కడ మాట్లాడడానికి రాలేదు. You go through it. టెండర్ల వ్యవహారంలో గాని, ఈ యొక్క గందరగోళాల విషయాలలో ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద నేను పెద్ద ఎక్కువగా పోలేదు. ఎందుకంటే ఏదో అవుతుంది, ఏదో జరుగుతుంది. రోజు, రోజుకు ఏమి జరుగుతుందో నా ఆర్గ్యుమెంట్‌లో చెప్పినట్లుగా ఈ ప్రాజెక్టులు చేయగలుగుతారా? The Government is not just limited to a person. The Government belongs to every body.

అధ్యక్షా, ప్రభుత్వంగా మనం ఇది చేయగలుగుతామా అని ఒకసారి ఆలోచించాలి. మనకు కొన్ని లిమిటేషన్స్ ఉన్నాయి. నేను అన్నీ కూడా టోటల్‌గా కన్విన్స్ అయిన తరువాత మీ ముందు పెడుతున్నాను. **టెండర్స్‌లో జరిగిన కార్యక్రమాలలో కొన్ని మౌళికమైన విషయాలు మీ ముందు పెట్టదలచుకున్నాను. రాజకీయంగా శాసనసభలో చాలా మంది చాలా మాట్లాడుతాము. కాని ఫండమెంటల్‌గా కొన్ని విషయాల మీద జవాబు చెప్పవలసిన అవసరం ఉంటుంది.**

గవర్నమెంట్ ఎగ్జిక్యూట్ చేయబోతుంది. కనుక వీటి పైన జవాబు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను నొక్కి చెబుతున్నాను. ఈనాడు ప్రాజెక్టుల విషయానికొస్తే, టెండర్స్ వ్యవహారానికి వచ్చినట్లయితే, దీంట్లో మనం కొద్దిగా ఆలోచన చెయ్యాలి. చాలా మంది పెద్దలు, చాలా మంది మిత్రులు రకరకాల విషయాలు మాట్లాడారు. కొంతమంది మమ్మల్ని విమర్శించడానికి చాలా సమయం తీసుకున్నారు. మీరు ఏమి చేశారన్నారే తప్ప ఇప్పుడు జరుగుతున్నటువంటి ఈ టోటల్ వ్యవహారం ఏదైతే ఉందో, దానిని లోతుగా విశ్లేషణ చేసినట్లయితే, నేను పొద్దున నుండి ఇక్కడే కూర్చున్నాను, చాలా మంది మాట్లాడారు, అవన్నీ వింటూ కూర్చున్నాను. ఏపి స్పీకర్ ఏమి మాట్లాడాడో నేను విన్నాను. చాలా లోతుగా వెళ్లి ఈ విషయాన్ని గ్రహిస్తారనే నమ్మకం ఉంది. మనం పొలిటికల్ లైన్స్ తీసుకున్నాము. మీరు ఒక లైన్ తీసుకున్నారు, మేము ఒక లైన్ తీసుకున్నాము, మధ్యలో ఉన్న మిత్ర పక్షం ఒక లైన్ తీసుకుంది, పొలిటికల్ లైన్స్ లోనే వెళ్లిపోయాం మన అందరం కూడా. చాలా మందికి ఇక్కడికి వచ్చే అవకాశం లేదు కనుక, వారికి చాలా అనుమానాలు ఉన్నాయి. వాటిని నివృత్తి చేయవలసిన అవసరం ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈనాడు హోల్ థింగ్ అంతా కూడా ఇ.పి.సి. సిస్టమ్ క్రింద ఎంటైర్ కాంట్రాక్ట్ ఇచ్చామని అంటున్నారు. దేశంలో ఏ ఒక్క గవర్నమెంట్ ఇన్ని ప్రాజెక్టులు ఎక్కడా తీసుకోలేదు. For the first time, we are attempting it. ఇ.పి.సి. క్లియర్ కట్‌గా ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్. ఏదైనా ఒక ప్రాజెక్టు చేపట్టినప్పుడు టోటల్ ఇంజనీరింగ్, నా దగ్గర కావలసిన సామర్థ్యం లేదనప్పుడు, వరల్డ్ వైడ్‌గా ఆలోచించి కొన్ని లిమిటెడ్ ప్రాజెక్టులకు ఇచ్చారు. ఎలాంటి ప్రాజెక్టులకి ఇస్తారనే దాని మీద మనం ఆలోచించాలి. మీ డిపార్ట్‌మెంట్‌లో నాలెడ్జ్ లేకపోతే, టెక్నాలజీ లేకపోతే ఒక కొత్త టెక్నాలజీ ఈనాడు వచ్చింది. దేవాదుల కానివ్వండి, ఇవన్నీ చాలా పెద్ద ఎత్తున లిఫ్ట్ చెయ్యాలి. మీ దగ్గర టెక్నాలజీ లేకపోవచ్చు, మెషినరీ లేకపోవచ్చు, మీకంటే బాగా ఆలోచన చేసే అనేక రకాలైన టెక్నాలజీలు బయట వచ్చాయి. ప్రపంచంలో అనేక విధాలుగా అందుబాటులోకి వచ్చాయి. అలాంటప్పుడు వాళ్లకు అవకాశం ఇవ్వాలని, ఇలాంటి స్పెషలైజ్డ్ ప్రాజెక్టుల కోసం ఈ ఇ.పి.సి.ని కనుకున్నారు. ఆ స్పెషలైజ్డ్ ప్రాజెక్టులకే ఈనాడు ఇస్తున్నారు. ఇ.పి.సిలో ఇచ్చినటువంటి కాంట్రాక్ట్‌లలో టోటల్‌గా వాళ్లే ఎస్టిమేట్ వేసుకుంటారు, టోటల్ ఇంజనీరింగ్ చేస్తారు, డిజైన్ చేస్తారు ఇవన్నీ చేసిన తరువాత కావలసిన ఎక్విప్‌మెంట్ ప్రొక్యూర్ చేసుకుంటారు, తరువాత కన్స్ట్రక్షన్ చేస్తారు. That is called E.P.C. మనం ఈనాడు ఇచ్చినటువంటి ప్రాజెక్టులను ఒకసారి ఆలోచించాలి. ప్రీ క్వాలిఫికేషన్‌లో ఏమి అనుభవం ఉంది. అనుభవం ఉన్న వ్యక్తికి, లేని వ్యక్తికి కొంత వ్యత్యాసం ఉండాలి. అనుభవం లేని వ్యక్తి ఒక వేళ ప్రాజెక్టులు తీసుకున్నట్లయితే అతను కంప్లీట్ చేయజాలడు కనుక ఖచ్చితంగా ఏదో ఒక క్వాలిఫైడ్, అనుభవం ఉన్నటువంటి వ్యక్తులను సెలక్ట్‌చెయ్యాలని, ప్రీ క్వాలిఫికేషన్ తెచ్చామని అంటున్నారు. ఓ.కె. అంతవరకు మేము ఒప్పుకుంటాము. ఆ అనుభవం ఉన్న వ్యక్తులను పిలిచినప్పుడు, మీకు ఉన్నటువంటి 30 ప్రాజెక్టులున్నాయే, అవి ఒకే టైప్‌లో ఉన్నాయా? కనీసం దీనినంతా డివైడ్ చెయ్యాలి. ప్రాజెక్టులంటున్నాము, కాలువలు ఉన్నాయి, డ్యామ్స్ ఉన్నాయి అదే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్స్ ఉన్నాయి, పెద్ద పెద్ద లిఫ్ట్లు పెట్టాము, బ్రహ్మాండమైన లిఫ్ట్లు పెట్టాము.

ఆ విధంగా మనకున్నటువంటి అక్విటెన్సెస్ ఉన్నాయి. వీటికి కూడా రకరకాల వర్క్స్ ఉన్నాయి. ఈనాడు మీరైమైనా ఎక్సర్‌సైజ్ చేసారా? నేను అన్నట్లుగా ప్రి క్వాలిఫికేషన్ ఉన్నప్పుడు కాలువలు త్రవ్వడానికి కాలువల ఎక్స్‌పీరియన్స్ అడుగుతాము, డామ్స్ కట్టే వాళ్లను డామ్స్‌లో ఎక్స్‌పీరియన్స్ అడుగుతాము, లిఫ్ట్ ఇరిగేషన్‌లో పెద్ద పెద్ద పైపులు వేయాలి కనుక అనుభవం ఉన్న వ్యక్తులను తీసుకొని ఆ విధంగా మనం బ్యాచ్ క్రింద తయారు చేస్తాము. వీళ్లు ఏమి చేశారు? కాలువలు త్రవ్వే వాళ్లను, లిఫ్ట్ ఇరిగేషన్ చేసే వాళ్లను ఎవరైనా ఫరవాలేదు, 400 కోట్లు టర్నోవర్ చేయగలిగితే అందరూ రండి అన్నారు. ఆ విధంగా వీళ్లందరూ ఏ వర్కో ఏమిటో తెలియకుండా వచ్చారు. 30 ప్రాజెక్టులు ఉన్నాయి మాకు, 400 కోట్ల టర్నోవర్ ఉన్న వ్యక్తులు రండి అంటే కాలువలు త్రవ్వే వాళ్లు వచ్చారు, ప్రాజెక్టులు కట్టే వాళ్లు వచ్చారు, లిఫ్ట్ ఇరిగేషన్ చేసే వాళ్లు వచ్చారు, రోడ్లు వేసే వాళ్లు వచ్చారు. ఈ మహానుభావులంతా వచ్చారు. మాకు 400 కోట్లు ఉంటే చాలంటే వీళ్లు వచ్చారు. కాలువలు త్రవ్వే వాళ్లు లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకున్నారు, లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకుంటే వీళ్ళకు ఏ అనుభవం ఉంటుంది, ఏ అనుభవాన్ని మీరు పరిగణనలోకి తీసుకున్నారో చెప్పాలని కోరుతున్నాను. మీరు ఎందుకు బైఫర్కేట్ చేయలేకపోయారు? ఏ పనికి తగ్గట్లుగా ఆ పనికి మీరు డివైడ్ చెయ్యకుండా, ఆ డివిజన్‌లో నా దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్‌కి లిఫ్ట్లు ఉన్నాయి, ఈ లిఫ్ట్లలో ఎవరికైతే అనుభవం ఉందో వారు చెయ్యాలి తప్ప, ఎవరైనా సరే వచ్చి అప్లై చేసుకోమంటే, మీ దగ్గరకు వచ్చి అప్లికేషన్స్ ఇచ్చారు. అప్పుడు ఎలాంటి కండిషన్స్ పెట్టారంటే, వంద కోట్లకు పైగా ఉన్న వాళ్లు ఎవరైనా సరే, ఒక బ్యాచ్ క్రింద పెట్టారు. ఐదు వందలు కాని, వెయ్యి కాని, ఐదు వేలు కాని ఎవరైనా సరే వంద కోట్లు దాటిపోతే మీరందరూ ఒక బ్యాచ్ క్రింద క్యాటగిరీ 1 అన్నారు. వంద కోట్లు బిలో ఉంటే క్యాటగిరీ 2 అన్నారు. క్యాటగిరీ 1ని పిలిచారు. ఆ క్యాటగిరీ 1లోని గుంపు అంతటనీ ఏ మాత్రం కూడా స్పెషలైజేషన్ లేకుండా, మీరు దీనిని ఏ విధంగా ప్రి క్వాలిఫికేషన్ అంటారు? ఏ క్వాలిఫికేషన్‌తో వీళ్లను తీసుకొచ్చారు. డాక్టర్స్‌ని తీసుకొచ్చి పశువుల డాక్టర్స్ అంటారు, పశువుల డాక్టర్స్‌ని తీసుకొచ్చి డాక్టర్స్ అన్నట్లుగా ఏ విధంగా ప్రీ క్వాలిఫికేషన్ అంటారో జవాబు చెప్పాలని కోరుతున్నాను.

అధ్యక్షా, క్లియర్ కట్‌గా ఇంటర్నేషనల్‌గా ఇ.పి.సి.లో ఒక అండర్‌స్టాండింగ్ ఉంది. గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఇంజనీరింగ్ యొక్క గైడ్ లైన్స్ ఉన్నాయి. ఇ.పి.సి. ఎప్పుడూ భూమిలో అండర్ గ్రౌండ్‌గా ఉన్న వర్క్స్‌ను మీరు చేపట్టొద్దని, ఎందుకంటే భూమిలో ఏముందో ఎవరికి తెలియదు. రాయి ఉండొచ్చు, మట్టి ఉండొచ్చు, ఏదైనా ఉండొచ్చు కనుక తెలియని దాని మీద మీరు ఏ విధంగా ఇ.పి.సి.ని పిలుస్తారు? మీ దగ్గర ఎస్టిమేట్స్ లేవు, మీరు దీని మీద లోతుగా వెళ్లిన పరిస్థితి లేదు. కాలువ త్రవ్వుతుంటే ఏముందో తెలియదు అలాంటి దానికి మీరు ఇ.పి.సి. పెడితే చెర్లో బర్రెలను కూర్చోబెట్టి కొమ్ములకు బేరం పెట్టారంట! చెర్లో బర్రెలను కూర్చోబెట్టి వాటి కొమ్ములను చూపించి, కొమ్ములు బాగున్నాయి ఇది ఇన్ని పాలిస్తాది, అన్ని పాలిస్తుంది అని చెప్పి బేరం పెట్టినట్లుగా భూమిలో ఏముందో తెలియకుండా టెండర్స్ ఇవ్వాలని చెప్పి కోరారు. ప్రీ క్వాలిఫైడ్ అని వచ్చిన వ్యక్తులకు మీరు ఎన్ని రోజులు టైం ఇచ్చారు. ఎవరైనా సరే, ఆరేడు

రోజులలో తీసుకుపోయి ఒక నెలలో టోటల్‌గా టెండర్ వెయ్యాలని చెప్పారు. జనార్థనరెడ్డి గారు చెప్పినట్లు ముప్పై ప్రాజెక్టులు మీరు చేస్తున్నారు. మీ ప్రాజెక్టులన్నీ పెద్ద ప్రాజెక్టులు, అన్నీ ఇంపార్టెంట్ ప్రాజెక్టులు. మీ దగ్గర 9 మందిని మీరు వెరిఫై చేసిన తరువాత కనీసం వాళ్లు వెళ్లి ఆ 30 ఏరియాలలో తిరగాలి కదా! టెండర్స్ వేసేవాడు దేనికి టెండర్స్ వేస్తున్నాడో వెళ్లి చూసుకోవాలి కదా! ఒక కాలువకు టెండర్ వేసేటప్పుడు కాలువలో నీళ్లు లేకుండొచ్చు, టెండర్ వేసేటప్పుడు రాయి ఉందో, మట్టి ఉందో, చూసుకొని టెండర్ వెయ్యాలి కదా! ఎవరైనా డ్రిల్ వేసిన తరువాత ఆ డ్రిల్లింగ్ ల్యాండ్ ఉన్న చోట డ్రిల్ చేసి ఒక అవగాహనకి వస్తారు కదా! These are the normal practices. Which anybody can do it. కాని ఎంత మంది కాంట్రాక్టర్‌లు ఆ ప్రాంతానికి వెళ్లి ఇది చూసుకునే సమయాన్ని మీరు ఇచ్చారు? ఎంత మంది వెళ్లారు? మీరు ఒక హోటల్‌లో కూర్చొని పత్రికలలో వచ్చింది. మీరందరూ కూడా గ్రూపులుగా ఏర్పడి నీకు రెండు ప్రాజెక్టులు, నీకు రెండు ప్రాజెక్టులని. ప్రపంచంలో ఎక్కడైనా ఏ ప్రభుత్వమైనా సరే పనుల్ని కాంట్రాక్టర్లకు ఎందుకిస్తుంది. Why contractors? నేను చేయజాలను ప్రభుత్వ పరంగా, నా దగ్గర మెషినరీ లేదు, నా దగ్గర వ్యవస్థ లేదు కనుక కాంట్రాక్టర్‌కి ఇస్తాము. ఇచ్చినప్పుడు ప్రిన్సిపల్ ఏమిటి? ఎవరు తక్కువకు అనుకున్న క్వాలిటీ ప్రకారం ప్రాజెక్టు చేస్తారో, వాళ్లకు ఇవ్వాలి. That is the basic fundamental principle of the contract. ఇది ప్రిన్సిపల్. కనుక అలాంటప్పుడు పోటీని మనం క్రియేట్ చేసుకొని నువ్వు ఏ విధంగా ప్రాజెక్టులను కడతావో ఆలోచించి ఇవ్వాలి 30 ప్రాజెక్టులు ఇంపార్టెంట్ వే. 40-50 వర్క్సుకి 51 బిడ్స్‌కి, 7 ప్యాకేజీలకు 9 మంది కాంట్రాక్టర్లను సెలక్ట్ చేశారు. పని చేయిస్తున్నారు. ఇది కాంపిటీషన్ అంటామో లేక పంచుకొని తినుడు అంటామో! మీరే చెప్పాలి.

అధ్యక్షా, మూడు రోజుల క్రితం నర్మదా వ్యాలీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఒక అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారు. లోయర్ నర్మదా ప్రాజెక్ట్ గురించి మహారాష్ట్ర గవర్నమెంట్ వారు ఇచ్చారు. సిమిలర్ వర్క్, ఇలాంటి పరిస్థితులలో వాళ్లు ఏమి చేశారో చూడండి. ఏ విధంగా కేర్ తీసుకున్నారో ఒకసారి చూడండి. అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారు. గ్లోబల్ టెండర్స్ ఇచ్చారు, గ్లోబల్ టెండర్స్ కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కాంట్రాక్టర్లకే ఇచ్చారు. ఇన్ని వేల కోట్ల రూపాయలతో చేస్తుంటే, భారతదేశంలో, ప్రపంచంలో ఉన్న వాడు చాలా మోటార్లు పెట్టాలి. టెక్నికాలిటీస్‌కి సంబంధించినటువంటి ప్రాజెక్టులు ఉన్నాయి. ఎవరు కాంట్రాక్ట్ చేస్తే మనకెందుకు? నువ్వు కాంట్రాక్ట్ చేస్తే, నీ బంధువు కాంట్రాక్ట్ చేస్తే ప్రాజెక్ట్ మంచిగా ఉంటుందా? బయట వాళ్లు చేస్తే ప్రాజెక్టు బాగుండదా? కనుక ఎంతమందిని నువ్వు ఇన్‌వైట్ చేసి ఎంత కాంపిటీషన్‌ను క్రియేట్ చేస్తే ఆ విధమైన కాంపిటీషన్‌లో మనకు లెస్‌కు టెండర్స్ వస్తాయి. పనులు బాగా జరుగుతాయి అనే అనుభవం మనకు తెలియదా? 70 రోజులు ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ఇచ్చిన తరువాత కాంట్రాక్టర్‌కు సఫిషియంట్ టైం ఇచ్చారు. వాళ్లు వెళ్లిన తరువాత మీరు ప్రాజెక్ట్ అంతా వెరిఫై చేసుకోండి, ఎస్టిమేట్స్ అన్ని చూసుకోమన్నారు, కోట్ చేయమన్నారు. ఆ తరువాత వాళ్లు ఫైనలైజేషన్‌కి ఒక నెల తీసుకుంటామన్నారు. ఇక్కడేమో మీరు మొత్తం 9 మంది కాంట్రాక్టర్స్‌కి అవార్డ్ చేసి రెండు రోజులలో ఆగమేఘాల మీద మొత్తం అందరికీ అవార్డ్ చేస్తామన్నారు.

సీతాపతిగారి గురించి హిస్టరీ క్రియేట్ చేసారు. ఎక్కడైనా చరిత్రలో సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఇచ్చిన దానిపైన చేస్తామా! ఏదైనా అవార్డ్ చేస్తే వాళ్ల యొక్క ఏరియాకి వెళ్లిన తరువాత అగ్రిమెంట్ చేసుకుంటారు. ఇక్కడేమో ఒక ఎస్.ఇ. ఇచ్చిన రికమండేషన్స్ మీద, కనీసం హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌టమెంట్ చూడకుండా మీరు కాంట్రాక్ట్ అవార్ట్ ఆగమేఘాల మీద చేసి పడేస్తున్నారే, ఇంక ఇ.పి.సి. ఏమిటి? ఒక డ్యామ్ ఎట్లా ఉండాలి, ఒక ప్రాజెక్ట్ ఎట్లా ఉండాలి? ఎస్టిమేట్స్ అతను వేసుకుంటాడు, కరెక్ట్‌గా వేస్తాడా లేదా, అనుకున్న డిజైన్ ప్రకారం ఉందా లేదా, ఇవన్నీ వెరిఫై చేయకూడదా? రెండు రోజులలో ఇన్ని ప్రాజెక్టులను వెరిఫై చేసే తెలివితేటలు మీకుంటే, బ్రహ్మను మించిన తెలివి మీకుంటే మీరు ఏమి చేస్తారో మాకు అర్థం కావడం లేదు. ఈనాడు పోలవరంను తీసుకుందాము, రైట్ వే మెయిన్ కెనాల్‌ను తీసుకుందాము. I am giving one example. (అంతరాయం)

అధ్యక్షా, నేను మాట్లాడే దాంట్లో each and every point రాసుకోమనండి. రాసుకొని జవాబు చెప్పమనండి. అంతే కాని, మధ్యలో ఏదో చెప్పి డిస్ట్రబ్ చేసి కూర్చుండ పెట్టి ఇది ఇంతటితో ఆగిపోతుందనుకుంటే చాలా పొరపాటు. ఈనాడు నేను ఒకటే అడుగుతున్నాను. మహా తెలివి పరులున్నారు. మీ ఆఫీసర్స్ ఉన్నారే, మీరందరూ బుర్రపెట్టి ఆలోచన చేసారే! ఈనాడు ఒక కెనాల్ ఉంది. పోలవరం రైట్ మెయిన్ కెనాల్ తీసుకుందాము. ఏడు ఫీట్లు వేశారు. ఇ.పి.సి.లో టెండర్ పిలిచారు. అన్నింటికీ ఇ.పి.సి అన్నారు. అయితే, ఇ.పి.సి.లో కాంట్రాక్టరే డిజైన్ చేసుకోవాలి, కాంట్రాక్టరే తన యొక్క కారీయింగ్ కెపాసిటీ వీళ్లు చెప్పారు. 15 వేలు, 16 వేల క్యూసెక్కులు అంటున్నారు. 70 వేల క్యూసెక్కులంటున్నారు, పదిహేను, పదహారు వేల క్యూసెక్కుల నీళ్లు పోవడానికి కాలువ త్రవ్వమని చెప్పారు. ఏడు మంది ఆ కాలువను తీసుకున్నారు. ఏడు డిజైన్లు ఇస్తే, కాలువ పరిస్థితి ఏమి కావాలి? ఒకరు విడ్త్ ఎక్కువ ఇవ్వొచ్చు, ఒకరు డెప్త్ ఎక్కువ ఇవ్వొచ్చు దానికి ఆ విధంగా ఇస్తే, మీ యొక్క పరిస్థితి ఏమి కావాలి? వాళ్లే డిజైన్ చేసుకోవాలి, వాళ్లే ఎస్టిమేట్స్ వేసుకోవాలి. ఈ యొక్క కాంట్రాక్ట్స్ ప్రకారంగా ఆ విధంగా ఇచ్చినట్లయితే ఈ కాలువ పరిస్థితి ఏమి కావాలి? లేదు, మేము కరెక్ట్‌గా చూసి ఇస్తామంటారు, చూసి ఇస్తే, ఎందుకు వాళ్లకు ఇ.పి.సి.లో ఇవ్వాలి. ఎస్టిమేట్స్ డిజైన్ మీ దగ్గర ఉన్నట్లయితే మీరు వాళ్లకు ఇదే కాంట్రాక్ట్‌తో స్వంత డిజైన్ అని చెప్పి 12% ఇస్తున్నారు. 12% You are giving for that purpose. 12 శాతం ఎందుకు ఇస్తున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. ఆ విధంగా మీ ఇష్టానుసారంగా చేసుకుంటూ, కాంట్రాక్టర్స్‌ను పిలిస్తే రాత్రికి రాత్రే వీళ్ల దగ్గరకు వచ్చి డిపార్ట్‌మెంట్‌లో ఉన్నట్టి ఆ యొక్క so called ఎస్టిమేట్స్ అన్ని తీసుకొని దానిని బేస్ చేసుకొని టెండర్స్ ఇచ్చారు, తప్ప వీళ్లు ఎవరు సర్వే చేస్తారు? చెప్పండి లక్ష్మయ్య గారూ, ఏ కాలువకు వెళ్లి మీ యొక్క కాంట్రాక్టర్ సర్వే చేసి ఈ విధంగా కావాలి అని చెప్పిన కాంట్రాక్టర్ ఎవరు? ఈనాడు వాళ్లు ఇచ్చినటువంటి టెండర్స్‌ను బట్టి చేసుకుంటూ పోతే (అంతరాయం)

అధ్యక్షా, సభ ద్వారా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ముఖ్యమంత్రి గారికి రేపు ఖచ్చితంగా Whole day ఇవ్వండి. పాపం మంత్రి గారు ఏమి చేస్తారు? ఆయన సంగతి నాకు తెలుసు.

మీరు ఇవ్వండి. మేము అబ్జక్ట్ చేయ్యము. 5 గంటలు కాదు 5 రోజులు ఇవ్వండి, జవాబు చెప్పమనండి. మేము అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి తప్ప, ఎదో గంగేచ, యమునేచ అని చెప్పి తప్పించుకునే విధంగా, రాక్షసులు, కొమ్ములు పెట్టుకున్నారు, దుర్మార్గులు అని ఈ విధంగా మాట్లాడొద్దండి. సరుకు లేని వారు ఈ విధంగా మాట్లాడుతారు. ఫండమెంటల్‌గా నేను కొన్ని ఇష్యూస్ రెయిజ్ చేసాను. వాటికి జవాబులు చెప్పాలి. ఈనాడు మీరు పవిత్రులో, అపవిత్రులో (అంతరాయం) ఒకటి కాదు, రెండు కాదు సార్, 200 టి.ఎం.సి. ల వాటర్ దుమ్ముగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ డైవర్షన్ స్కీము మీరు ఏదైతే చెబుతున్నారో, ఈరోజు ఎక్కడయినా సరే నేషనల్ వాటర్ పాలసీ గానీ, ఎక్కడయినా మీకు తెలియంది కాదు. అది ఏ క్యాచ్‌మెంట్‌లో ఉందో, ఎక్కడి నుండి వాటర్ మార్చి డైవర్ట్ చేయదలచుకున్నారో ముందు ఆ క్యాచ్‌మెంట్ ఏరియాలో ఉన్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలి. 60 శాతం వాటర్ ఆ పరీవాహక ప్రాంతానికి ఇచ్చిన తరువాత ఆది ఫ్లడ్ వాటర్ గానీ, ఎస్యూర్డ్ వాటర్ గానీ డైవర్ట్ చేయాలనే విషయం ముఖ్యమంత్రిగారికి తెలియకపోతే నేను ఏమీ చేయజాలను. ఒకవైపు **7 జిల్లాల్లో త్రాగడానికి నీళ్లు లేవని, వ్యవసాయానికి నీళ్లు లేవని, ఉన్న గోదావరిపైన ఆశతో, ఈనాడు వస్తుంది, రేపు వస్తుంది అని ఆశలు పెట్టుకుని చూస్తున్న జనానికి నీళ్లు ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారికి ఆలోచన రాదు** గానీ దుమ్ముగూడెం డైవర్ట్ చేసి నీళ్లు తీసుకుని పోతానని బ్రహ్మాండమైన ఆలోచన చేస్తున్నాను అని అంటున్నారంటే నర్సింహారెడ్డిగారూ, దీనికి ముందు సమాధానం చెప్పండి. దేవాదులకు 5 టి.ఎం.సి. ప్రాజెక్టులలో ఏ క్రైటీరియా పెట్టారు? రెండు సంవత్సరాలు. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు తీసుకుని పోయి 5 సంవత్సరాలలో పెడతారా? దాదాపు ఒక స్టేజికి తీసుకుని పోయిన దానిని అందులో పెడతారా? దేవాదుల 5 టి.ఎం.సి. ప్రాక్టికల్‌గా మేము అది ఎక్స్‌పర్‌మెంటల్‌గా చేయదలచుకున్నప్పుడు 5 టిఎంసి దేవాదుల, 150 టిఎంసి ప్రాణహిత నుండి డైవర్ట్ చేసి ఎల్లంపల్లిలో కలిపి అక్కడనుండి తీసుకుపోడానికి అవకాశం ఉంది. దీనిని స్టడీ చేయడానికి అవకాశం లేదా? వెనుకబడిన ప్రాంతాలకు నీళ్లు ఇవ్వడానికి ఓపిక లేదు if it is flood water, give it to this area first. ఈ ఫ్లడ్ వాటర్ ఈ ప్రాంతానికి ఇవ్వకుండా తీసుకుని ఫ్లడ్ వాటర్ అని చెప్పి ఎస్యూర్డ్ వాటర్ తీసుకుని పోదలచుకున్నపుడు నాగార్జునసాగర్ ఎట్లా ఇస్తారు? ఆ నీళ్లు తీసుకుని పోయి ఇదే వాటర్ ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నారు. నరసింహా రెడ్డిగారు ఏదో మాట్లాడుతున్నారు, ఆయనను ఒకసారి మాట్లాడమనండి. ఆయన సంగతి చెబుతాను.

అధ్యక్షా, ఈ డెసిషన్ మూలంగా నర్సింహారెడ్డిగారు మిగతా వాళ్లు ఏదో మాట్లాడుతున్నారు, వాళ్లకు ఈ విషయాలు సరిగా తెలుసో తెలియదో, చదివారో చదవలేదో ఈ డైవర్షన్ గురించి కానీ, నర్సింహారెడ్డిగారూ, మీరు తెలంగాణా గురించి మాట్లాడుతున్నారు కదా? ఈ 200 టి.ఎం.సి. ప్రాజెక్టు సంగతి ఎట్లా తీసుకుపోతున్నారో 5 నిముషాలు దాని గురించి చెప్పండి. నేను మాట్లాడకుండా వెళ్లిపోతాను. నువ్వు చెప్పిన తరువాత నేను చెబుతాను.

ఒక సామెత ఉంది అధ్యక్షా, కుక్క ఎప్పుడయితే ఒక బొక్క నములుతూ ఉంటుంది.

దవడ కొట్టుకుపోయి రక్తం కారుతున్నా ఆ బొక్కను అదేవిధంగా నములుతూ భ్రమలో ఉంటుంది. రక్తం బొక్కనుండే వస్తుందని ఆనందపడుతుంది. ఈ రోజు మీ పరిస్థితి ఆ రకంగానే ఉంది. పదవులకు ఆశపడి వస్తున్న ప్రమాదం ఏమిటో, రాష్ట్రంలో ఏమి జరుగుతుందో ఆ ప్రమాదం తెలుసుకోకుండా ఆనందపడుతున్నారు. మీరొక దిక్కు, మీ నాయకుడు ఒక దిక్కు, అదె వచ్చె ఇదె వచ్చె తెలంగాణా అని. ఈ రోజు వెనుకబడిన ప్రాంతాలు మునుగుతున్నాయి, కృష్ణా, గోదావరి మునుగుతుంది. అది వదిలిపెట్టి ఓహో అని అరుస్తారేమిటి అధ్యక్షా?

మొత్తం ఇపిసిలో ఎప్పుడయినా సరే మేము మాట్లాడినప్పుడు ఈ ఇపిసిని మేమే ఇన్వెంట్ చేసినట్లు, ఇపిసి చేశారు కనుక మేము మొత్తం ఇదే చేయదలచుకున్నాము అని మాట్లాడుతున్నారు. ఒకటే డైరెక్ట్‌గా ఈ ప్రభుత్వాన్ని అడగదలచుకున్నాను. దేవాదుల మేము చేసినదానికి మీరు మిగతా ప్రాజెక్టులకు దేవాదుల సిస్టంలోనే మీ ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉందా అని అడగదలచుకున్నాను. Similar condition. గ్లోబల్ టెండర్‌కు వెళ్లి వెబ్‌సైట్‌లో పెట్టాము. ఎస్టిమేట్ చేయించాము. తరువాత సఫిషియెంట్ టైం ఇచ్చి టెండర్లు కాల్‌ఫర్ చేశాము. 17 మంది అప్లయి చేసుకుంటే షార్ట్‌లిస్ట్ చేశాము. మీరు మీ దగ్గర ప్రాజెక్టు ఎస్టిమేట్ ఉంటే ఇదే ఇపిసిలు ఏదైతే మాట్లాడుతున్నారో కనీసం కాలువలకు టెండర్లు పిలిచి ఇపిసిలు ఇచ్చారా? వాటి పరిస్థితి ఆలోచించండి. I have the proof. ఈనాడు మీరు మాట్లాడుతున్నారు. మీ దగ్గర ఏమీ జరగలేదు అని. ఎంత గందరగోళం చేశారు అనేదానికి ఉదాహరణ పోలవరం రైట్ బ్యాంక్ కెనాల్. ఒరిజినల్ ఎస్టిమేట్ కాస్ట్ రూ. 161 కోట్లకు టెండర్లు వేశారు. 14. 80 కిలోమీటరు నుండి 38.19 అని చెప్పి వేశారు. దానికి రూ. 161 కోట్లు ఎస్టిమేట్ వేసి ఒరిజినల్ సోకాల్డ్ లైవ్ ఎస్టిమేట్ అంటున్నారో ఆ ఎస్టిమేట్స్ మీ దగ్గర పెట్టుకుని టెండర్స్ కాల్ చేసినపుడు మొత్తం రూ 236 కోట్లకు టెండరు వచ్చింది. వీళ్లకు అనిపించింది 5 శాతం ఎందుకు ఇవ్వాలి అని. ఇపిసికి సంబంధించి వరల్డ్ బ్యాంకులో నిధులు తీసుకున్నపుడు మా గవర్నమెంట్ మీద ఒక విమర్శ వచ్చింది, 150 శాతం ఎక్సెస్ ఇచ్చామని వచ్చినపుడు ఎపి - II లో ఎక్స్‌ట్రా వచ్చిందని ఆ సిస్టంను డిస్‌మ్యాంటిల్ చేశాము. టెండర్లలో మార్పులు చేర్పులు చేసి అనేకమైన ఛేంజస్ అందులో తెచ్చాము. ఇపిసిలు వేసిన కంట్రాక్టరు ఎంత ఎక్సెస్ వేశారో తెలియదు. ఎందుకంటే కంట్రాక్టరు ఆయనే ఎస్టిమేట్ వేయాలి. ఆయన ఎస్టిమేట్ వేసిన దానిపై ఆయన కోట్ చేస్తారు.

అధ్యక్షా, వారు పూర్తిగా అర్థం చేసుకోలేకపోతే, నేనేమి చేయజాలను. నేను మొదటి నుండి కూడా క్వశ్చన్ రెయిజ్ చేస్తున్నది ఒక్కటే. పోలవరం రైట్ కెనాల్ నుండి గోదావరి నీటిని కృష్ణా నదికి డైవర్ట్ చేయడానికి మీరు ఆల్‌రెడీ స్కీమ్ ప్రకటించారు. అదే విధంగా మరో 200 టిఎంసిలు నీటిని అయిదు లిఫ్టుల తరువాత తీసుకొని పోయి, టెయిల్‌పాండ్‌లో వేసి, అక్కడి నుండి నాగార్జున సాగర్‌లోకి వేస్తామని ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. ఈ విధంగా మొత్తం 280 టిఎంసిల గోదావరి నీటిని కృష్ణాలోకి డైవర్ట్ చేసిన తరువాత, రేపు వచ్చే అవార్డు లోపల మనం ఖచ్చితంగా 100 నుండి 150 టిఎంసిల వాటర్ కృష్ణా నదిలో తక్కువ అయితే, రేపొద్దున

అస్యూర్డ్ వాటర్ విషయంలో సమస్య రావచ్చు. ఈరోజున అస్యూర్డ్ వాటర్‌తో హాయిగా కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. కాని మీరు చేస్తున్న ఈ పని వల్ల రేపు ఏమవుతుందో ఆలోచించారా? అప్పుడు చరిత్రలో ఏ విధంగా మిగిలిపోతారో ఆలోచించారా? మొత్తం ఎండిపోయిన పనులు చేసిన పెద్ద మనుషులుగా అవుతారా? టెయిల్‌ఎండ్ ప్రాంతాల్లో ఎన్ని విధాలుగా ఇది సమస్యలు సృష్టిస్తుందో మీకు ఇప్పుడు అర్థం కాకపోయినా, రేపు అయినా అర్థం చేసుకుంటారు.

అధ్యక్షా, ఒక ఎగ్జాంపుల్ చెప్పదలచుకున్నాను. ఈ టెండర్ల వ్యవహారం ఏ విధంగా జరిగింది అంటే, 161 కోట్ల రూపాయలకు ఎస్టిమేట్ అంటే, 236 కోట్ల రూపాయలకు ఎప్పుడయితే టెండర్లు వేశారో, ఆ టెండర్లు విప్పిన వెంటనే 236 కోట్ల రూ.లు కనపడగానే, మనం 5 పర్సెంట్ ఎక్సెస్ ఇవ్వగానే ఇంత వచ్చింది, ఇది ఎక్కడ బయట పడుతుందో అని చెప్పి, రాత్రికి రాత్రి ఆ ఇంజనీర్లను పిలిచి, ఎస్టిమేట్స్‌ను రూ. 225 కోట్లకు బూస్ట్ చేసిన మాట వాస్తవమా కాదా? నా దగ్గర రికార్డు ఉంది మీకు చూపిస్తాను. మొత్తం కాలువ యొక్క క్లాసిఫికేషన్ ఛేంజ్ చేశారు. మట్టి ఉన్న దానిని, రాయి ఉందని చూపించి, మొత్తం ఎస్టిమేట్స్‌ను మార్చిన మహానుభావులు, మీరు వెరిఫై చేయకుండానే, రెండు రోజుల్లో అన్ని టెండర్లు వెరిఫై చేశారా సార్? ఇ.పి.సి.లో మీరు డిజైన్ వెరిఫై చేయలేదా? ఉదాహరణకు చెపుతాను, నేను ఒక చిన్న ఇల్లు కాని గుడిసె కాని కట్టుకోవాలనుకుంటే, కంట్రాక్టరును పిలిచి నాకు రెండు రూముల గది, ఒక బాత్‌రూమ్ కట్టించమని చెపుతాము. కట్టిన తరువాత ఆ రెండు గదులకు పది గజాలు వేశాడా, మూడు గజాలు వేశాడా, రెండు గజాలు వేశాడా అని వెరిఫై చేస్తామా లేదా? రెండు రూములు ఉన్నాయి కదా అని అది గుడిసెలాగా ఉన్నా మనం డబ్బులు ఇస్తామా? నీకు ఏ రకంగా గదులు కావాలో చెప్పి చేయించుకుంటావా లేదా? అది కూడా వెరిఫై చేయకుండా రెండే రెండు రోజుల్లో మీరు అవార్డు చేసిన సంగతి కరెక్టు కాదని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఆ విధంగా ఆగమేఘాల మీద ఇంజనీర్లను పిలిచి, మొత్తం ఎస్టిమేట్స్ ఛేంజ్ చేసిన సందర్భంలో వాటన్నింటిని ప్రూవ్ చేస్తాను. అందుకే చెపుతున్నాను, బయటి రాష్ట్రాలకు చెందిన అయిదు మంది టెక్నికల్ పర్సన్స్‌తో టెక్నికల్ ఎవాల్యుయేషన్ చేసేందుకు ఇంజనీర్లతో ఒక టీమ్ వేయండి, వెరిఫై చేద్దాం, మీరు ఇచ్చిన ప్రాజెక్టులు, మీరు ఇచ్చిన కాంట్రాక్టులు ఖచ్చితంగా మనం ఒకసారి ఎస్టిమేట్స్ వెరిఫై చేయమని చెప్పండి. చేసి దాంట్లో ఏమైనా లోపాలు ఉన్నాయా లేదా చూడండి. ఏ లోపం లేకుండా అన్ని ఎస్టిమేట్స్ కరెక్టు అంటే, నేను ఈ సభ నుండి రిజైన్ చేసి వెళ్లిపోతాను. మీ ముఖ్యమంత్రి కూడా ఆ విధంగా చేస్తారేమో చెప్పండి. ఖచ్చితంగా చెపుతున్నాను అధ్యక్షా, ఈనాడు పోలవరం గురించి మాట్లాడుతున్నారు, ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి మాట్లాడుతున్నారు. ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి ఇక్కడ గౌరవ సభ్యులు మాట్లాడుతూ, 11 కోట్ల రూ.లు ఇచ్చారని చూపుతున్నారు. అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలోని పెద్దవాగు దగ్గర 60 కోట్ల రూ.లతో ఒక మేజర్ స్ట్రక్చర్ కట్టడానికి అవసరం పడితే, దానిని తీసుకొని వచ్చి ఇందులో కలిపి అధికారులు మీకు చూపుతున్నారు. కిలోమీటర్‌కు 11 కోట్ల రూ.లుగా వేసారంటే దానిని ఎట్లా నమ్ముతారు? ఆలోచన చేయండి. పోనీ మేమే తప్పుడు ఇన్‌ఫర్మేషన్ ఇస్తున్నాము, నువ్వే కరెక్టు అనుకుందాము,

ఈ రోజే జరిగిన విషయాన్ని మీకు చెప్పదలచుకున్నాను. క్యాటగిరి 1లో మీరు ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు టెండర్లు పిలిచారు. క్యాటగిరి 2 లో కూడా ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు టెండర్లు పిలిచారు. అదే పని, అదే డిజైన్, అదే కాలువ. ఒక కాలువకేమో 5 పర్సెంట్ ఎక్సెస్ ఇస్తారా, పోటీ లేని దగ్గర, ఇంకొక కాలవకు క్యాటగిరిలో 2 లో అదే పని, అదే డిజైన్, ఎక్కడయితే పోటీ వచ్చిందో అక్కడ 21 పర్సెంట్ లెస్ వచ్చింది. దీనికేమి జవాబు చెపుతారు? మీరు రింగ్‌గా ఫార్మ్ కావడానికి అవకాశం ఇచ్చి, కంట్రాక్టర్లందరినీ ఒక దగ్గరకు చేర్చి, ఏయే కాంట్రాక్టులు ఎవరెవరు తీసుకోవాలో మీరే డిసైడ్ చేసి, దానిని మళ్లీ సబ్ కాంట్రాక్టులుగా ఎవరికి ఇవ్వాలో మీరే రికమెండ్ చేసి, క్యాటగిరి 1 లో తీసుకున్న కాంట్రాక్టర్లు 30 శాతం డబ్బులు తీసుకుని ఈరోజున ఇంట్లో కూర్చొని సబ్ కాంట్రాక్టుకు ఇస్తుంటే, కళ్లప్పగించి చూస్తూ ఉండాలా? ఒకసారి ఆలోచించమని తెలియచేస్తున్నాను. ఇది వాస్తవామా కాదా అని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. ఇక్కడ ఇదే సభలోని కొంత మంది కాంట్రాక్టర్ల దగ్గరకు వెళ్లి సబ్ కాంట్రాక్టులు తీసుకుంటున్నారా లేదా? నేను నోటీసు ఇవ్వలేదు కాబట్టి వారి పేర్లు చెప్పడం లేదు. వాళ్ల దగ్గరకు వెళ్లి 20,30 శాతం కమీషన్లు ఇచ్చి, సబ్ కాంట్రాక్టుకు తీసుకుని పనులు చేయడానికి మీరు సిద్ధపడుతున్నారా లేదా? అది వాస్తవమా కాదా? కనుకనే తెలుగుదేశం పార్టీగా చెపుతున్నది, ఖచ్చితంగా ఇందులో 1300 కోట్ల రూ.లు మిస్‌యూజ్ జరిగింది. నేను బేస్ లేకుండా మాట్లాడటం లేదు. ఆ విధంగా క్యాటగిరి 2 లోపల ఏవయితే టెండర్లు 21 పర్సెంట్ లెస్‌కు వచ్చిందో, క్యాటగిరి 1లో 5 పర్సెంట్ ఎక్సెస్ ఇచ్చారో, ఆ డిఫరెన్సు గురించే మేము ఈనాడు ఖచ్చితంగా చెపుతున్నాము. ఈ 5 వేల కోట్ల రూ.ల పనుల్లోనే ఇంత గందరగోళం జరిగితే, ఇక ఆ 46 వేల కోట్ల రూ.ల పనుల్లో ఎంత జరుగుతుందో? మీరు ఈ రోజున పనులు అప్పగించకుండానే అడ్వాన్సులు ఇచ్చేస్తున్నారు. వాళ్లను ఉసిగొల్పుతున్నారు. వాస్తవానికి కాంట్రాక్టర్లకు పని ఏమిటో తెలియదు, భూమి ఎక్కడ ఉందో తెలియదు, ఏ పనిచేయాలో ఇప్పటి వరకు తెలియదు. కాని మీరు మాత్రం అడ్వాన్సులు ఇచ్చేస్తున్నారు. మొబిలైజేషన్ ఫండ్స్ కింద 5 పర్సెంట్ ఇచ్చేస్తున్నారు, రేపు మెషినరీకి అని మరో 5 పర్సెంట్ ఎక్సెస్ ఇస్తారు. అధ్యక్షా, రోశయ్యగారు నాకు చెప్పాలి ఎంత ఖర్చు అయింది. ఇప్పటి వరకు కేటాయించిన రూ 4 వేల కోట్ల రూ.ల బడ్జెట్‌లో నాకు తెలిసి రెండు వేల కోట్ల రూ.లు మాత్రమే ఇప్పటి వరకు ఖర్చు అయింది. ( కాదు వేయి కోట్ల రూ.లే అని తెలుగుదేశం పార్టీకి చెందిన కొంత మంది సభ్యులు అన్నారు)

మా వాళ్లు వేయి కోట్లే అంటున్నారు. **నా దగ్గర మెషినరీ లేదు, నాదగ్గర ఫైనాన్స్ డిపార్టుమెంట్ లేదు. నాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం వేయి నుండి రెండు వేల కోట్ల రూ.లు ఖర్చు అయింది. మిగిలిన డబ్బులు ఏమయ్యాయి**? మీరు వేసిన ఎత్తుగడల్లా, 46 వేల కోట్ల రూ.లకు పరుగెత్తి వెళ్లి మీరు టెండర్లను ఫైనలైజ్ చేసేసి, ఈ మిగిలిన రెండు వేల కోట్ల రూ.ల్లో 5 పర్సెంట్ చొప్పున తలా ఇంత పంచేసుకుని, ఇక తరువాత ఏమి చేయదలచుకున్నారు? మీరు అనుకున్న పనులు అవుతాయి అని అనుకుంటున్నారా? ఒక కాంట్రాక్టరేమో బావి తవ్వుతాడు, ఇంకొక కాంట్రాక్టరు సిమెంట్ తీసుకొని వచ్చి వేస్తాడు. కాని దానికి కావలసిన ఫండ్స్ అరేంజ్‌మెంట్స్

లేవు. కాని మీరు ఇక్కడ మాత్రం అడ్వాన్సులు ఇవ్వడానికి పరుగెత్తికెళ్లి ఇచ్చేస్తున్నారు. ఈనాడు మీరు ఏదో అనుకుంటున్నారు, హైకోర్టు మమ్మల్ని తప్పు పట్టలేదు, మేము చాలా బాగా చేశామని చెప్పింది అని హైకోర్టు ఆర్డర్‌ను అడ్డం పెట్టుకుని మాట్లాడుతున్నారు. ఆ జడ్జిమెంట్‌కు రాంగ్ ఇంటర్‌ప్రిటేషన్స్ ఇస్తున్నారు. దానిని మీ దృష్టికి తీసుకుని రాదలిచాను

సార్, ఒక ఇంపార్టెంట్ ప్రాంతాన్ని తీసుకుని, ఆ ప్రాంతానికి ఒక నాలుగైదు ప్రాజెక్టులు తీసుకోమనండి. దాని ప్రకారం టెండర్లు పిలిచి, అవార్డు చేసే విధంగా ఒక సిస్టమేటిక్‌గా పనులు అప్పగిస్తూ, ముందుకు వెళ్లమని చెపుతున్నాము. మేమేమి ప్రాజెక్టులను ఆపమని, ప్రాజెక్టులను కట్టవద్దని చెప్పడం లేదు. Be systematic., First of all, నువ్వు విపరీతమైన వడ్డీ రేట్లకు డబ్బులు తెస్తున్నావు. అయితే తెస్తున్న ఆ డబ్బులన్నింటిని నీళ్లు లేని దగ్గర ప్రాజెక్టులు కట్టడానికి ఖర్చు పెడుతున్నారు. ఆ విధంగా ప్రాజెక్టులు వచ్చిన తరువాత, నీరు లేక అవన్నీ non-performing assets గా తయారయ్యే ప్రమాదం ఒకవైపు ఉంది, రెండవ వైపు మీరు తెచ్చిన డబ్బు విషయంలో కనీసం కేర్ అయినా తీసుకోవాలి కదా! కనీస జాగ్రత్తలు అయినా తీసుకొని వడ్డీకి తెచ్చిన ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెట్టమని మా యొక్క ఆర్గ్యుమెంట్.

అధ్యక్షా, ఈనాడు జడ్జిమెంటు గురించి వాళ్లేదో మాట్లాడుతున్నారు. జడ్జిమెంటులో క్లియర్‌కట్‌గా operative పోర్షన్ చదువుతాను. The judgment is very clear. We are of the view that the action of the respondent in waiving the essential prequalification conditions in favour of seven bidders qualifying them as pre qualified tenders is wholly arbitrary, irrational, discriminatory and suffering from malice of law. And for that reason, the selection of seven bidders to be placed on the select list of short list prequalified tenders is bad in law. This is the judgment given by the High Court. అయితే హైకోర్టు ఈ జడ్జిమెంటు ఇచ్చాక అప్పుడు అక్కడ ఆర్గ్యుమెంటు జరుగుతున్నపుడు ఆల్రెడీ మేము ఆత్రపడి కొందరికి టెండర్లు ఇచ్చామని, కాంట్రాక్టులు ఆల్రెడీ అవార్డు చేశామని, ఈ పరిస్థితి ఏమిటని అడగటం జరిగింది. Nothing doing మీరు ఇవ్వడానికి అవకాశం లేదు, అని మొదట్లో హైకోర్టువారు చెప్పారు.

తరువాత మా జనార్దనరెడ్డిగారు చెప్పారు. ఆయన స్టయిల్లో నేను చెప్పలేను గాని, చాలా స్పష్టంగా వారు అర్థం అయ్యేలా చెప్పారు. ఆగమేఘాల మీద వీళ్లు అనుకున్నారు, ఎవరొస్తారులే చూద్దాం అనుకున్నారు. ఇంత మంచి బ్రహ్మాండమైన అవకాశం ప్రపంచంలో ఏ ఏరియాలో ఉంటుంది? కూర్చున్న చోటే కాగితం ఇచ్చి, నాకు అనుభవం ఉంది అని ఆ కాగితం వేస్తే, 30 శాతం మిగిలే పని. వెయ్యి కోట్ల పని చేస్తే 300 కోట్లు హాయిగా కూర్చున్న చోటే, ఏ పనీ చేయకుండానే వచ్చేస్తుంది. అందువల్ల చాలా మంది వచ్చేశారు. 16 మంది దిగారు. ఏదో జరుగుతోంది ఇందులో. మాకు కూడా ఇస్తారు అని అనుకున్నారో లేదో వచ్చేశారు. 7 రోజుల టైము ఇస్తే ఎవడు వస్తాడు అనుకున్నారు. కాని ఎప్పుడయితే టైము దొరికిందో చాలా మంది వచ్చేశారు. ఎప్పుడైతే ఎక్కువ మంది వచ్చేశారో ఇమీడియెట్‌గా ఆ కాంట్రాక్టర్లను ముందుకు

తోశారు కోర్టుకు పొండి, మేము మీకు అవార్డు చేసిన పరిస్థితి చెప్పండి అని. వాళ్లేం చెబుతారు? ఏమయినా పనులు మొదలు పెట్టేశాము, మొబిలైజేషను చేసుకున్నాం, ఖర్చులు అయిపోయాయి అని. కోర్టు జడ్జిమెంటు ఇచ్చి అవార్డు చేసి, 15-20 రోజులు కూడా కాలేదు. ఇంకా భూమికి కూడా పోలేదు. పోలవరం పోలేదు, పోచంపల్లీ పోలేదు. పనులు స్టార్ట్ అయిపోయాయి, అయ్యా, మేము నష్టపోయాము అని అంటే పాపం నష్టపోతున్నారని వాళ్లను వదలివేసి, కొత్త వారికి అందరికి అవకాశం ఇవ్వాలని అన్నారు. దీనికి ఎంత ఇంటర్‌ప్రెటేషన్ చేశారని? కోర్టు మాకు ఫేవరబుల్‌గా చెప్పిందని, మేము చెప్పింది కరెక్టు అయిందని చెప్పారు. ఎప్పుడూ కూడా కోర్టులు వాళ్ల సబ్జెక్టు మేటర్ ఎంత వరకో అంత వరకే పరిమితం అవుతాయి. వీళ్లు మిస్‌లీడ్ చేశారు. ప్రీక్వాలిఫికేషన్ సబ్జెక్టు ఒకటే కోర్టు ముందుకు వెళ్లింది. దీని మీదనే వాళ్లు జడ్జిమెంటు ఇచ్చారు.

వీళ్ల అడ్వకేట్ జనరల్ ఏం చేస్తున్నారా టైములో? అయ్యా, 16 మంది ఎక్స్‌ట్రా వచ్చినపుడు ఆ యొక్క బాధ్యత ముఖ్యమంత్రిగా ఉన్నవాళ్లు, ప్రభుత్వంలో ఉన్న వాళ్లు ఇంకా ఎక్కువ మంది వస్తే, పోటీ ఎక్కువ అయితే, ఆల్‌రెడీ కేటగిరీ-2 టెండర్సు కాల్‌ఫర్ చేశాం అప్పటికే, 20 నుంచి 40 శాతం లెస్ వచ్చాయి. కనుక ఎక్కువ పోటీ వస్తుంది కాబట్టి దీనిలో తక్కువ రావడానికి అవకాశం ఉంటుందని తెలిసి కూడా దానిని ప్రొటెక్టు చేసి వుంటే, ఈ పరిస్థితి వచ్చేది కాదు. మీ అడ్వకేట్ జనరల్ బ్రహ్మాండంగా ఉంటారు. సి.ఎం. గారి దగ్గరకు ఉరికి వచ్చి, స్వీట్సు తీసుకుంటూ, సంతోషపడిపోతూ వుంటారు. ఇది ఎవరి కోసం పని చేస్తున్న గవర్నమెంటు? కాంట్రాక్టర్ల కోసం పని చేస్తున్న గవర్నమెంటా? ప్రజా ధనాన్ని కాపాడవలసిన గవర్నమెంటు ఇలా బాధ్యతా రాహిత్యంగా ఉంటే ఎలా?

Sir, this House is entitled to know. ఇక్కడ ఈ హౌసుకు అడ్వకేట్ జనరల్ గారిని పిలిపించండి. Tomorrow you call him. ఆయన కోసం కూడా ఇక్కడ సీటు ఉంటుంది. జవాబు రేపు చెబుతామంటున్నారు కాబట్టి tomorrow you can summon him. The Hon'ble Speaker can summon the Advocate General. He got the seat also. ఈ ధర్మసభలో అడ్వకేట్ జనరల్ గారిని పిలిపించండి. We would like to know about his opinion in this case. You summon the Advocate General.

కనుక అధ్యక్షా, **మేము ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఖచ్చితంగా ఈ ప్రభుత్వాన్ని మేము ఒకటే కోరాము. మీ యొక్క ఫైల్సు అన్నీ చూస్తామని అన్నాం. ఇది ఏమైనా తప్పా? ఒక రెస్పాన్సిబుల్ అపోజిషన్ పార్టీగా మేము అడిగాము.** ఇంత పెద్ద వ్యవహారం జరుగుతోంది. చూపించండి అన్నాము. దాని మీద మాట్లాడలేదు. తరువాత ఛాలెంజి చేసి అన్నారు. ఎక్కడంటే అక్కడ, ఎప్పుడంటే అప్పుడు రెడీ అన్నారు. మేము చూపిస్తాము అన్నారు. మేము రెడీ అన్నాము. ప్రెస్ క్లబ్‌కు వస్తారా, జూబ్లీ హాలులో కూర్చుందామా, ఫైల్స్ చూద్దాము అన్నాము. అంతలోనే లేదు లేదు nothing doing కోర్టులో ఉంది, రేపు అసెంబ్లీలో మాట్లాడదాం అన్నారు.

ఈ రోజు అసెంబ్లీలో డిబేట్ అవుతోంది. ఇన్ని అనుమానాలు మీ ముందు పెట్టాము.

ఈ రోజు కూడా రిక్వెస్టు చేస్తున్నాము. Let the Government place the files before you. దీనికి ఈ హౌసు క్లోజ్ అయ్యే ముందు మీ ముందు ఫైల్స్ పెట్టమని చెప్పండి. అందరు ఫ్లోర్ లీడర్లు కూర్చుందాము. మేము ఒక్కరమే కాదు. మా ఎలిగేషనల్లా క్లియర్‌కట్‌గా ఇన్‌ఫర్మేషనుతో మాట్లాడుతున్నాము. మీ వాళ్లందరూ దొంగ లెక్కలు వేశారు. మీ వాళ్లందరూ రాంగ్ ఎస్టిమేట్స్ వేశారు. ఇష్టానుసారంగా బిహేవ్ చేశారు. టెండర్సులో మొత్తం గోల్‌మాల్ జరిగిందనే విషయం మీ ముందు మేము ప్రూవ్ చేస్తాము. ఇందులో తప్పేముంది? రూ. 46 వేల కోట్లకు సంబంధించిన కాంట్రాక్టు వివరాలు ఈ హౌసు ముందు పెట్టడంలో తప్పేముందో ఆలోచించండి. మేము చెబుతున్నాము. ఎన్నోసార్లు మనం ఫైల్సు పెట్టాము. ఆ విధంగా ఫైనలైజ్ చేసినవన్నీ మీ ఛాంబరులో పెట్టమని కోరుతున్నాము. ఈనాడు టెక్నికల్ ఎక్స్‌పర్టులతో ఒక కమిటీ కానిస్టిట్యూట్ చేయమని చెబుతున్నాం. మొత్తం వ్యవహారంలో ఏ ప్రాజెక్టు అయినప్పటికీ ఎస్టిమేట్ వేయిద్దాము. ఛాలెంజి చేస్తున్నాము. ఈ రోజు నిజంగా ఎస్టిమేట్సులో పొరబాటు జరిగింది టెండర్సు రీకాల్ చేస్తే వెయ్యి కోట్ల రూపాయలకు తక్కువ కాకపోతే నేను ఈ సభ నుంచి రిజైన్ చేస్తాను. మీ ముఖ్యమంత్రి గారు రిజైన్ చేస్తారేమో అడగండి. From the TDP, we will take the responsibility. వెయ్యి కోట్ల రూపాయలు ఖచ్చితంగా ఎక్కువ కూడా కాదు, just two months లో ప్రొసీజర్ అంతా కూడా మనం అనుకున్న పద్ధతిలో ఎస్టాబ్లిష్డ్ ప్రొసీజర్ ప్రకారం వెడదాం. గ్లోబల్ టెండర్సు పిలుద్దాం. ఆ విధంగా పిలిచాక వెయ్యి కోట్ల రూపాయలు తగ్గకపోతే మేము రాజకీయంగా వెళ్లిపోతాము. Let the Chief Minister accept the challenge. ఈ విషయాలపై స్పష్టమైన జవాబు ఇవ్వాలి. ఏదో తప్పించుకుపోయే విధానంలో మాట్లాడే పద్ధతిని అవలంభించవద్దని తెలియజేసుకుంటూ, అందుకే మేము అడిగాము, సుప్రీం కోర్టుకు వెడదామని. పోతే పోయాయి, 20 కోట్లు. కాని ఈ కాంట్రాక్టులో వెయ్యి కోట్లు మిగులుతాయి. దాని కోసం ముందు చర్య తీసుకోవాలని, దానికి డిమాండు చేస్తూ, అన్నిటికీ జవాబు చెప్పాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

# కృష్ణా, గోదావరి, జలాలు

23-3-2005

Before asking any supplementary to the answer given by the Hon'ble Minister, I want to register my protest on behalf of my party. Kindly give me one minute time.

ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఒక అపోజిషన్ పార్టీని ' మీరు ఫెయిల్ అయ్యారు, మీకు ట్యూషన్లు చెబుతానని' చెప్పిన తరువాత ఒక్క నిమిషం మా అభిప్రాయం చెప్పుకోడానికి మాకు మైకు దొరకలేదు. మేము చాలా బాధ పడుతున్నాము. ఎందుకంటే ఒక మేజర్ అపోజిషన్ పార్టీని పట్టుకుని 'మీరు ఫెయిల్ అయ్యారు, మీకు ట్యూషన్లు చెబుతానని ' ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ఈ 9 నెలల్లో ఇంత దరిద్రంగా, ఈ విధంగా ఫెయిల్ అయిపోయిన గవర్నమెంట్‌ను ఎవరూ చూడలేదు. మా అభిప్రాయాలు మాకున్నాయి.

ఇంత ఇర్రెస్పాన్సిబుల్‌గా పనిచేస్తున్న ప్రభుత్వం, ఏ విధంగా ముఖ్యమంత్రిగారు ఇర్రెస్పాన్సిబుల్‌గా బిహేవ్ చేస్తున్నారో, ఏ విధంగా అపోజిషన్ పార్టీని ఇన్‌సల్ట్ చేయడానికి ప్రయత్నం చేసారో మనం చూస్తున్నాము. This is most unfair on his part. ఇది ఆయన స్థాయికి తగినది కాదు. వ్యక్తి ఎవరైనా పరవాలేదు కాని, ఆయన ఈ రాష్ట్రానికి బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి.

ఇక ప్రశ్నకు సంబంధించి, తమరికి ఒక రిక్వెస్ట్ చేసాము. గతంలో కూడా రిక్వెస్ట్ చేసాము. దీని మీద ఒక లెటర్ కూడా ఇచ్చాము.

It is a postponed question and it is a very important question relating to water availability in the state.

ఎందుకంటే మేజర్ ప్రాజెక్ట్స్ టేకప్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్స్ టేకప్ చేస్తున్నపుడు కృష్ణా నదిలో, గోదావరి బేసిన్‌లో వాటర్ అవైలబిలిటీపై క్వశ్చన్ వేసాము. అప్పుడు సింగిల్ సప్లిమెంటరీ వస్తుందంటే దానిని పోస్ట్‌పోన్ చేయమని రిక్వెస్ట్ చేస్తే అది ఇప్పుడు వచ్చింది. అదే విధంగా ఈ ఆన్సర్ చూడగానే మేము ఒక లెటర్ కూడా ఇచ్చాము. మేము అడిగిన క్వశ్చన్ చూడండి.

"(a) Whether it is a fact that availability of water in Godavari and Krishna rivers has decreased considerably;

(b) If so, the quantum of water available as per the current estimates;

(c) The quantum of water proposed to be allotted to those projects, which are going to be constructed"

We are very specific about it. I have raised a specific question to the Hon'ble Minister.

కాని వారు మాత్రం దానికి సంబంధించి ఆన్సర్ ఇవ్వలేదు. అయినా వారి దగ్గర సమాచారం వున్నట్లయితే నేను స్పష్టంగా అడగదలచుకున్నాను. కృష్ణాలో 811 టి.ఎం.సి.ల నీరు బచావత్ అవార్డ్ ప్రకారం ఇచ్చారు. ఆ 811 టి.ఎం.సి.లు మనం కంప్లీట్‌గా వాడుకున్నాము. అదే కాకుండా ఇంకా మనకు సర్‌ప్లస్ వాటర్ వాడుకోవడానికి హక్కుంది కాబట్టి అందులో 450 టి.ఎం.సి.లకు సంబంధించి ప్రాజక్టలను టేకప్ చేసాము. మీరూ చేసారు, మేమూ చేసాము. అందులో కొన్ని ప్రపోజ్డ్ ప్రాజెక్టలు వున్నాయి, కొన్ని ఆన్‌గోయింగ్ ప్రాజెక్టలు వున్నాయి. అయితే ఆ 450 టి.ఎం.సి.ల రిమెయినింగ్ వాటర్‌కు సంబంధించిన ఎలొకేషన్ విషయంలో మీరు చేస్తున్న ప్రయత్నమేమిటి? ఇది కృష్ణా వాటర్స్‌కు సంబంధించిన విషయం.

గోదావరిలో 1480 టి.ఎం.సి.ల ఎలొకేటెడ్ వాటర్ వుంది. ఈ వాటర్‌లో రమారమి 700 టి.ఎం.సి.లకు పైన ఈ రోజు మనం వాడుకుంటున్నాము. మిగిలిన నీటికి సంబంధించి ఆన్‌గోయింగ్ ప్రాజెక్టలకు, పోలవరం ప్రాజెక్ట్, ఇంకా ప్రపోజ్డ్ ప్రాజెక్ట్, – ఇవన్నీ కలుపుకుంటే, 1480 టి.ఎం.సి.ల నీరు ఎలొకేట్ అయి వుంది కాబట్టి మనం ఎలొకేట్ చేసిన ప్రకారం మీరు ప్రాజక్టలను తీసుకోవాలనుకుంటున్నారా? లేకపోతే, దానికి తగినట్లుగా దుమ్ముగూడెం నుంచి 198 టి.ఎం.సి.లు డైవర్ట్ చేస్తామని, పోలవరం నుంచి 80 టి.ఎం.సి.లు డైవర్ట్ చేస్తామని మీరు ప్రకటనలు చేస్తున్నారు.

ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లాలో ఒక ప్రకటన చేసారు. ' కృష్ణా బేసిన్ నుంచి కె.సి. కెనాల్‌కు నీరు తీసుకెళతాము, తుంగభద్ర నుంచి వాటర్ మళ్లించాలనుకుంటున్నాము'

అని అతి కీలకమైన పాలసీ స్టేట్‌మెంట్స్‌కు సంబంధించి వారు సభ వెలుపల ప్రకటన చేసారు.

కాబట్టి ఓవరాల్‌గా వారిని స్పెసిఫిక్‌గా అడిగాను. ప్రాజెక్ట్ వరకూ ఎలోకేటెడ్ వాటర్ ఎంత ఉంది? ఆ ప్రాజెక్ట్‌కి వారి వద్ద ఎలోకేటెడ్ వాటర్ సమాచారం లేకుంటే, మా దగ్గర ఉంది. కావాలంటే మేము చెబుతాము. ఆ విధంగా ఎలోకేట్ ఉంటే, ముఖ్యమంత్రిగారు ఎక్కడికి వెళ్లినా స్వయంగా ప్రకటన చేస్తున్నారు. డిపార్ట్‌మెంట్‌వారు మూడు రోజులకు ఒక కొత్త ప్రపోజల్ ఏదో పెడుతున్నారు. వాటర్ మీద వీరి పాలసీ ఏమిటి?

Is there any proposal before the Government for re allocating?

ఏమైనా రీఎలోకేషన్ చేయడానికి ప్రపోజల్ ఉందా?

This is the most important question. Kindly let him answer. If he is not having proper answer... కనీసం ఒక షార్ట్ డిస్కషన్, ఎస్.ఎన్.క్యూని వినియోగించుకొని దయచేసి ఏదైనా రేపో, ఎల్లుండో పోస్ట్ చేసి దీని మీద స్పెసిఫిక్ ఆన్సర్ ప్రభుత్వంతో ఇప్పించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇది రాష్ట్రానికి సంబంధించింది. అతి కీలకమైన ప్రశ్న కాబట్టి చెబుతున్నాను.

అధ్యక్షా, తమరు బహుశా, మంత్రిగారి సమాధానం వినకపోవచ్చు లెజిస్లేటివ్ ఆఫైర్స్ మినిస్టర్ ఉన్నారు. మధ్య మధ్యలో క్లారిఫికేషన్స్ చాలా ఇస్తూ ఉంటారు. ప్రశ్నలో నిర్మించబోయే ప్రాజెక్టులకు కేటాయించదలచిన నీటి పరిమాణం ఎంత అని క్లారిటి ఉంటుందని తెలుగులో చదువుతున్నాను. దానికి జవాబు ప్రాపర్‌గా రాలేదు. ఏదో రకంగా మాట్లాడి తప్పించుకుంటారు. నిన్న ఒక లెటర్ కూడా వ్రాసాము.

Kindly get prepared answer from the Minister.

ఆ విధంగా చెప్పకుండా, అప్పుడు కోర్ట్‌లో వేశారు, ఇప్పుడు కోర్ట్‌లో వేశారు. ట్రిబ్యునల్ కాన్స్టిట్యూట్ చేశారు. ట్రిబ్యునల్ కాన్స్టిట్యూట్ చేసినప్పుడు మనం ఇవన్నీ మాట్లాడవద్దనే ధోరణిలో మాట్లాడారు. ట్రిబ్యునల్ కాన్స్టిట్యూట్ అయిందని తెలుసు కదా. గోదావరి వాటర్‌ని కృష్ణాకి మళ్లిస్తాము, ఆ ప్రాజెక్టులు అంతవరకూ మారుస్తామని ఉత్తర్వులు ఇష్యూ చేస్తూ ఉన్నారు. నావద్ద కె.డబ్ల్యు.టి. అవార్డ్ క్లియర్‌కట్‌గా ఉంది. బచావత్ అవార్డ్‌లో క్లియర్‌కట్‌గా ఏమి వ్రాశారో తెలియదా? ప్రభుత్వంలో ఏమి జరుగుతుందో వారికి తెలియదా? కావాలంటే ఆపరేషనల్ పోర్షన్ ఆఫ్‌ది ఆర్డర్ చదువుతాను.

In the event of augmentation of water of the Krishna river by the diversion of water from any other river, no State shall be debarred from claiming before any Authority of Tribunal even before 31st March, 2000. That it is entitled to a grater share in the water of the river Krishna on account of such

augmentation nor should any State be debarred from disputing such a claim.

ఎవరైనా, ఏ బేసిన్ నుండైనా కృష్ణా బేసిన్‌కి ఎటువంటి నీరు మళ్లించినా, ఖచ్చితంగా పైన ఉన్న స్టేట్‌కి ఆటోమేటిక్‌గా హక్కు వస్తుందని ట్రిబ్యునల్‌లో చెప్పారు. అప్పుడున్న ముఖ్యమంత్రులు చెన్నారెడ్డిగారు, దేవరాజ్‌అర్స్‌గారు సంతకాలు పెట్టి ఆ రోజు డిక్లేర్ చేశారు. ట్రిబ్యునల్ అవార్డ్ వచ్చిన తరువాత ముఖ్యమంత్రి శాసనసభలో చర్చించి, ఎక్స్‌పర్ట్స్‌తో, లీగల్ ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడారు. ఏమి జరిగిందో తెలియదా? పబ్లిక్ మీటింగ్‌లలో ఫాల్స్ పాలసీ స్టేట్‌మెంట్స్, ప్రకటనలు చేసుకుంటూ ఉన్నారు. అక్కడ కూడా మాట్లాడడానికి వీలు లేదు. ట్రిబ్యునల్ కాన్‌స్టిట్యూట్ అయిందని ముఖ్యమంత్రికి తెలియదా? మేము ఈ రోజు క్వాంటిటి అడుగుతున్నాము. మా భయం ఏమంటే, వీరు ప్రాజెక్టులు తీసుకువస్తే ఆల్రెడీ ఉన్న ప్రాజెక్ట్స్ ఎలొకేషన్స్ కూడా మారుతోంది. ఎక్స్‌ట్రాక్ట్ చేస్తున్నారు. నిజమా, కాదా? **ఉన్న గోదావరి నీరు డైవర్ట్ చేస్తామంటున్నారు. అయితే మా పరిస్థితి ఏమిటి? బాక్‌వర్డ్ ఏరియాస్ పరిస్థితి ఏమిటి? ఏమి చెబుతున్నారో తెలియదా? పోలవరం తీసుకుంటున్నారు. మేము సపోర్ట్ చేస్తున్నాము. మంచి ప్రాజెక్ట్. వయబుల్ ప్రాజెక్ట్. 325 టియంసికి కడుతున్నారు. మరి తెలంగాణా మాట ఏమిటి?** యల్లంపల్లి 637 టియంసి ప్రపోజ్ చేశారు. సిఎల్‌సి సక్రమంగా లేదు. ఈనాడు నీరు ఉన్న చోట ప్రాజెక్ట్ లేదు. ప్రాజెక్ట్ ఉన్న చోట నీరు లేదు. ఆ విధంగా కడుతున్నారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ వారు గోదావరి వాటర్ యుటిలైజేషన్‌పై సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఎమ్.ఎల్.ఏ.లందర్నీ పిలిచి చాలా స్పెసిఫిక్‌గా ఎక్స్‌ప్లెయిన్ చేశారు. ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకువచ్చారు. మీ ద్వారా ప్రభుత్వానికి ఆ నివేదిక ఇస్తాను. ఈ ప్రాజెక్టుని యింప్లిమెంట్ చేయాలి. వెనుకబడిన ప్రాంతాలకు గోదావరి జలాలను తీసుకు వెళ్లాలి. ఈ ప్రాతిపదికత ప్రాంతములో పూర్తిగా ఎలకేట్ చేయడం, వాటర్ కంప్లీట్ అయ్యే వరకు ఈ ప్రాంతంలోని ఒక్క చుక్క నీరు కూడా వేరే ప్రాంతాలకు తీసుకువెళ్లడానికి వీల్లేదు.

అధ్యక్షా, ప్రాజెక్టుల వారీగా డీటెయిల్స్ అడిగాము.

But he has not furnished the details.

గోదావరి గురించి చెపుతున్నారు. కృష్ణా బేసిన్‌కి సంబంధించి ట్రిబ్యునల్ కాన్‌స్టిట్యూట్ అయింది. గోదావరి షేర్‌లో 1480 టి.ఎమ్.సి.వాటర్ ఎలకేట్ అయిన దాంట్లో మన స్టేట్ కూడా ఉంది. 1480 టి.ఎమ్.సి.ల నీటిని వాడుకోలేదు. ఏ ప్రాజెక్టుకి ఏ విధంగా వాడుకోవాలి, మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడే స్పష్టంగా ఫైనల్ చేశాము. ఈనాడు తెలంగాణా ప్రాంతంలో 778 టి.ఎమ్.సి.లు, కోస్టల్ ఏరియాలకు 600 టి.ఎమ్.సి.లు Including ఇప్పుడు ఉన్న పోలవరం కూడా కోరుకొంటున్నాము. దీంట్లో 670 టి.ఎమ్.సి.ల దాకా పెట్టుకోవాలని యునానిమిటి ఉంది. ఇచ్చంపల్లి డ్రాప్ చేశారు. దీని గురించి మాట్లాడడం లేదు. 85 టి.ఎమ్.సి.ల సంగతి తెలియడం లేదు. పైన ఉన్న ప్రాజెక్టు ఎల్లంపల్లి గురించి ఇప్పుడే మంత్రి గారు మాట్లాడారు.

ఎల్లంపల్లి, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్, దుమ్ముగూడెం ఈ మూడూ కలిసి 700 టి.ఎమ్.సి.లని స్పష్టంగా చూపిస్తున్నాము. దీని పేరు చెప్పుకొని ఎలకేటెడ్ వాటర్‌ని డైవర్ట్ చేస్తున్నారు. ఇది దుర్మార్గమని, ఈ విధంగా చేయవద్దని చెప్పాను. ప్రాజెక్టుల వారీగా స్పెసిఫిక్‌గా చెప్పాను. 1480 టి.ఎమ్.సి.ల నీటిని ఖచ్చితంగా without discussing with anybody ఎలకేషన్ చేయడానికి వీలులేదు. ఎలా చేస్తారో చెప్పాలి. ఈ ప్రభుత్వ పాలసీని స్పష్టంగా చెప్పాలి. రాత్రికి రాత్రే జి.ఓ.లు జారీ చేస్తున్నారు. అలా కాకుండా, గోదావరి పైన ఏ పరీవాహక ప్రాంతమైనా, ఎలకేటెడ్ వాటర్, ఇది అయిపోయిన తరువాతే సర్‌ప్లస్ వాటర్ గురించి మాట్లాడాలి. ఎలకేటెడ్ వాటర్ ఉపయోగించుకుంటే ప్రాజెక్టులు కట్టకుండా మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ, ట్రిబ్యునల్ ఉంది కాబట్టి మాట్లాడవద్దని చెప్పారు. ఎందుకు ఆందోళన చేస్తున్నారో ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. దీనిపై క్లారిఫికేషన్ ఇవ్వండి. దీనిపైన మీరు పిలవండి, మేము మాట్లాడతాము, నాకు తెలిసినంత వరకు నేరుగా వాటర్ అవైలబిలిటీ లేదు. అనంతపూర్‌లో ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, పి.ఎ.బి.ఆర్.కి 5 టి.ఎమ్.సి.ల నీరు ఇస్తామని చెప్పారు. ఎప్పటి నుండి ఇస్తారో తెలియదు. గోదావరి జలాలు, కృష్ణా డెల్టాకి, గోదావరి జలాలు నాగార్జునసాగర్ ఆయకట్టుకి డైవర్ట్ చేసి, వీలైనంత వరకు కృష్ణా నీటిని శ్రీశైలం ద్వారా దక్షిణ తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు మరియు ముఖ్యంగా కె.సి. కెనాల్ ప్రాజెక్టులకు ఇచ్చి అక్కడ వదిలే నీళ్లను ప్రస్తుతం తుంగభద్రకి. ఇది ఎంత పెద్ద స్టేట్‌మెంట్ అంటే.. మేజర్ పాలసీ స్టేట్‌మెంట్.

# కృష్ణా జలాల విడుదల

19-7-2004

అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన అంశం. దీనిలో భిన్నాభిప్రాయం లేదు. కృష్ణా పరీవాహక ప్రాంతంలో వున్న రైతాంగమంతా చాలా ఆందోళనతో వున్నారు. మంత్రిగారు కంఫర్టబుల్ లెవెల్స్ వచ్చిన తరువాత యిస్తామని అంటున్నారు. ఎక్కడెక్కడ ఏ లెవెల్స్ అనేది వారు క్లారిఫై చేస్తే బాగుంటుంది. శ్రీశైలంలో, సాగర్‌లో ప్రాజెక్ట్ లెవెల్స్ వేరు వేరుగా వున్నాయి. ఏ లెవెల్ వరకు నీరు వచ్చిన తరువాత వాటర్ రిలీజ్ చేస్తారు? మా సభ్యుడు చెప్పినట్లు ఆ పై నుండి వాటర్ వస్తే ఈ సమస్యకు పరిష్కారం ఏర్పడుతుంది. ఆల్‌మట్టిలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నీటి నిల్వలు ఎక్కువగా వున్నాయి. వారు నారాయణపూర్‌కు ఆల్‌రెడీ నీరు రిలీజ్ చేయడం మొదలుపెట్టారు. హౌస్‌లో అన్ని రాజకీయ పార్టీలు కలిసి యునానిమస్‌గా తీర్మానం చేయవలసిన అవసరం వున్నది. మేము పేపర్ల ద్వారా చూశాము. గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఆల్‌పార్టీ డెలిగేషన్ వెళ్లాలని ఆలోచన చేస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. దానికి మేము సహకరిస్తాము. యునానిమస్‌గా తీర్మానం చేసి, కేంద్రంపై ఒత్తిడి తీసుకొని వచ్చి తద్వారా కర్నాటక ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి నీరు రిలీజ్ చేయించుకోవలసి వున్నది. కేంద్రంలో, కర్నాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలే వున్నాయి. సోనియా గాంధీ, ఇతరులు నెగోషియేట్ చేస్తే యిదేమీ పెద్ద సమస్య కాదు. కర్నాటక వారు వాటర్ రిలీజ్ చేసే విధంగా ఒక తీర్మానం మనం ఖచ్చితంగా చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రోశయ్యగారు, ఇతర మంత్రులు సభలోనే వున్నారు. ఇది ఇంపార్టెంట్ ఇష్యూ అయినందున ఒక తీర్మానం పెడితే బాగుంటుందని కోరుతున్నాను.

సార్ నేను రెండు అంశాలు అడిగాను. ఒకటి మీరు ఏదయితే లెవల్స్ గురించి చెప్పారో, దాని మీద వెంకటరెడ్డిగారు అడిగారు. సేఫ్టీ లెవల్స్ అంటే ఎంత అని అడిగితే దాని గురించి మంత్రిగారు జవాబు చెప్పారు. అధ్యక్షా, అదే విధంగా తీర్మానం ఒకటి ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నాము. ఎందుకంటే కంప్లీట్‌గా ప్రెజర్ బిల్డప్ చేస్తే తప్ప పని అయ్యేటట్లుగా లేదు. ఈ విషయం యొక్క సీరియస్‌నెస్ తెలియడానికి వెంటనే ఒక తీర్మానం పెట్టమని అడిగితే, దాని గురించి మంత్రిగారు ఏమీ చెప్పలేదు. రెండవది, వారు ఒకటి చెప్పారు. మేము ఏదో రాజకీయం చేస్తున్నామని. అధ్యక్షా, కృష్ణా వాటర్‌పైన గతంలో మీరు అపోజిషన్‌లో ఉండి, ఏ విధంగా రాజకీయం చేశారో మొత్తం రాష్ట్ర ప్రజలందరూ చూశారు. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధానాన్ని అవలంభించి ఆందోళనలు చేశారు. అయితే ఈ ఇష్యూ యొక్క సీరియస్‌నెస్‌ను దృష్టిలో పెట్టుకునే నేను పొలిటికల్‌గా ఇందాక మాట్లాడలేదు. కాని మినిస్టర్‌గారు మాట్లాడుతూ మేము రాజకీయం చేస్తున్నట్లుగా అన్నారు. నేను ఒక సజెషన్ మాత్రమే ఇచ్చాను. కేంద్రంలోనూ, కర్ణాటకలోనూ, ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లోనూ మూడు కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రభుత్వాలే కాబట్టి మీరు ఖచ్చితంగా కొంత ప్రెజర్ తెచ్చినట్లయితే ఇది సాధ్యమవుతుంది, లేకపోతే అసాధ్యం, కాబట్టి మీరు ఆలోచించండనే ఉదేశ్యంతో నేను చెప్పానే తప్ప ఆల్మట్టి ఎత్తు పెంచడానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారు అనే దాని గురించి చెప్పలేదు. చాలాసార్లు దీని విషయమై సభలో చర్చ జరిగింది. గతంలో ఈ విషయమై మేము కొంత సఫలమై, ఆపడానికి ప్రయత్నం చేశాము. చేయవలసినవన్నీ చేశాము. ఈ రోజున ఉన్న పరిస్థితుల్లో మనకు వాటర్ కావాలి. ఆల్మట్టిలో గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం నీటి నిల్వలు బాగానే ఉన్నాయి. ఆల్‌రెడీ వారు నారాయణపూర్‌కు రిలీజ్ చేస్తున్నారు. ఆ విధంగా చేసి, ఆల్మట్టిలో వాటర్ లెవల్ తక్కువగా ఉందనే ఇంప్రెషన్ కలుగచేయడానికి ప్రయత్నం జరుగుతున్నది. కనుక దయచేసి మనం ఒక తీర్మానం చేయాలి. మీరు ఆల్‌పార్టీ డెలిగేషన్ అన్నారు, దానిని మేము Welcome చేస్తున్నాము. అందులో భాగంగా మనం సోనియాగాంధీగారిని కలవాలి, అట్లాగే కర్ణాటక ప్రభుత్వం మీద ఖచ్చితంగా ఒత్తిడి తీసుకుని వచ్చి, రైతాంగాన్ని ఆదుకోవాలని చెప్పి కోరుతున్నాను. దీని మీద మీరు స్పెసిఫిక్‌గా జవాబు చెప్పాలి. అయితే మీరు రాజకీయం చేసినట్లుగా మేము రాజకీయం చేయదలచుకోలేదు. మీరు చాలాసార్లు చాలా రాజకీయాలు చేశారు.

అధ్యక్షా, మంత్రి గారు కర్ణాటకకు వెళ్లారు. చర్చలు జరిపారు. వాటర్ రిలీజ్ చేస్తారని వార్తలు వచ్చాయి. రెండు రోజుల్లో మళ్లీ లేదని, కుదరదని వార్తలు వచ్చాయి. ఢిల్లీకి వెళ్లడానికి, ప్రధాన మంత్రిని అపాయింట్‌మెంట్ కోసం అడిగామని అంటున్నారు. **రైతాంగం లక్షలాది మంది ఇబ్బందులు పడుతున్నారు. త్రాగడానికి నీళ్లు లేక ఆందోళన జరుగుతోంది. ఈ పరిస్థితులలో ప్రధానమంత్రి ఎపాయింట్‌మెంటు తీసుకోలేని ప్రభుత్వమా? ఏం ప్రభుత్వం ఇది?** కనీసం ప్రధానమంత్రి ఎపాయింట్‌మెంటు తీసుకోలేకపోతున్నామని అంటే, ఎంత సీరియస్‌నెస్ ఉందో? They are not even getting the appointment of the Prime MInister. They have to find a way out to solve the issue. మా ఉద్దేశం ఎంత సీరియస్‌నెస్ ఫీల్డులో ఉందో దానిని ఫీల్ కావడం లేదు ప్రభుత్వం. కనీసం ఆల్‌పార్టీ డెలిగేషను ఎన్నడు తీసుకుపోతున్నారో

కూడా చెప్పలేని పరిస్థితిలో ఉంది ప్రభుత్వం. తీర్మానం ఎందుకంటే, సఫీషియెంట్ వాటర్ వారికి ఉంది. రోశయ్య గారు చెప్పారు. కావేరి ఇష్యూలో సుప్రీం కోర్టు వివిధ సందర్భాలలో ఎక్కడైతే సఫీషియెంట్ వాటర్ లెవెల్సు ఉన్నాయో వారి కింద డౌన్ స్ట్రీమ్‌లో ఇబ్బంది ఉండకూడదని కామెంట్సు ఉన్నాయి. మా ఉద్దేశం సఫీషియెంట్ వాటర్ ఆల్మట్టిలో గత సంవత్సరం కంటే ఎక్కువ ఉంది. ఆల్‌రెడీ నారాయణపూర్‌కు రిలీజ్ చేస్తున్నారు. ఖచ్చితంగా వారు వాటర్ మనకు రిలీజ్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రెషర్ చేయడానికి తీర్మానం పెట్టాలి. సీరియస్‌నెస్ కోసం తీర్మానం పెట్టాలని ప్రపోజ్ చేస్తున్నాము. ఖచ్చితంగా ఎట్టి పరిస్థితులలో ప్రధానమంత్రిగారిని గాని, సోనియాగాంధీ గారిని, మిగతా లీడర్సును కలవడానికి ఖచ్చితంగా ప్రయత్నం చేయాలి. ఎపాయింట్‌మెంటు కూడా తీసుకోలేకపోవడం సిగ్గు చేటు. Let them take appointment and inform us about the date and time. ఆ పరిస్థితులలో ఎప్పుడు ఎక్కడ కలవాలో డిసైడ్ చేసుకుని వెళ్లేవాళ్లం. కనీసం ఎపాయింట్‌మెంటు కోసం మీరు ఇమీడియెట్‌గా ట్రై చేయాలి. తీర్మానం చేయాలని ఇన్‌సిస్ట్ చేస్తున్నాము.

# ఎల్లంపల్లి పై చర్చ

29-7-2004

అధ్యక్షా, ఎల్లంపల్లి ప్రాజెక్టు అంటే ఇదేమైనా గంట కథనా! It requires lot of problems. ఎల్లంపల్లి ఈనాడు రెడీగా ఉందని రాయి పెట్టారు. ఎల్లంపల్లి తీసుకురావడానికి మేము ఎంత వర్క్ అవుట్ చేశాము. దాని గురించి క్లియర్‌కట్‌గా ప్లెయిన్ షీట్ మీద మీకు పెట్టి ఇచ్చాం. ఎల్లంపల్లి మీద ఎన్నో సర్వేలు చేశాం, చాలా ప్రాబ్లమ్స్ ఫేస్ చేసి దానిని తీసుకొచ్చాం. దానిపై ఎన్.టి.పి.సి. అన్ని కూడా ప్రతి నెగోషియేషన్స్ పూర్తి చేసి రెడీగా చేశాము. దానిపై అవైలబుల్ అఫ్ వాటర్ గురించి మళ్లీ ఒకసారి వెరీఫై చేయండి అంటే అది చేయడానికి కొంత డిలే అయ్యింది. మాకు ఉన్నటువంటి ఫైనాన్షియల్ లిమిటేషన్స్ గురించి ఎంత చెప్పినా వినకుండా ఈరోజు వీళ్లు చాలా మాట్లాడుతున్నారు. పిండి ఎంత ఉంటే రొట్టె అంత అవుతుంది. ఆ విధంగా బడ్జెట్‌లో మాకు ఉన్నటువంటి ప్రయారిటీస్ మాకున్నాయి. ఆ విధంగా మేము ఇరిగేషన్‌కి పెట్టాం, మూడు వేల కోట్లు గత సంవత్సరం ఇరిగేషన్‌కి పెట్టి సీరియస్‌గా ట్రై చేసినా స్పెండ్ చేయలేకపోయాం. మీరు చెప్పిన ప్రకారంగా 46 వేల కోట్లంటే 50 వేల కోట్లు. ప్రతి సంవత్సరం పది వేల కోట్లు ఖర్చు పెట్టాలి. బడ్జెట్‌లో 4 వేల కోట్లు కేటాయించామని రోశయ్యగారు చూపించారు. మళ్లీ ముఖ్యమంత్రి గారు నిన్న ఇంకా రెండు వేల కోట్లు యాడ్ చేసుకోమన్నారు. ఫస్ట్ ఇయరే ఈ విధంగా చేస్తే మీరు అంటున్న ముప్పై ప్రాజెక్టులు ఎన్ని వేల కోట్లు పెడితే కంప్లీట్ అవుతాయి? పది వేల కోట్లు ఖర్చు పెట్టదలచుకుంటే దీనికి తగ్గ యంత్రాంగం ఏది? దానికోసం దృష్టి కేంద్రీకరించాలి. నలుగురు ఏ.ఇ. లను నలుగురు ఇ.ఇలను తెచ్చి కంప్లీట్ చేస్తామన్నారు. అదంతా కూడా వాళ్లను చేయమని చెప్పండి, నాకు అభ్యంతరం లేదు. You, kindly lift that water. గోదావరి వాటర్‌ను లిఫ్ట్ చేయండి. లిఫ్ట్ చేసి ఈ ప్రాంతాన్ని కంప్లీట్‌గా సస్యశ్యామలం చేయడానికి ప్రయత్నించండి. విషయాన్ని స్టడీ చేయండి. శ్రీశైలంలో తీసుకెళ్లి ఎక్కడో పడేస్తామంటున్నారు.

మీరు తీసుకెళ్లి పడేయడానికి ఎక్కడైనా అవకాశాం ఉందా? I am not a technical expert. లాట్ అఫ్ టెక్నికాలిటీస్ మనకు అందుబాటులో ఉన్నాయి. బ్రహ్మాండమైన టెక్నాలజీ మనకు అందుబాటులోకి వచ్చింది. ఆ విధంగా స్టడీ చేయండి. పులిచింతల స్టార్ట్ చేయించారు. అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్ ఇచ్చామని చెబుతున్నారు. దానికి మాకు అభ్యంతరం లేదు. అక్కడ కూడా అవసరం ఉంది. కృష్ణా డెల్టాకి వాటర్ తీసుకెళ్తామంటున్నారు. ఎక్కడైతే బేసిన్ ఛేంజ్ అవుతుందో ఇమ్మీడియేట్‌గా పులిచింతల స్టార్ట్ చేసి సి.డబ్ల్యు.సి క్లియరెన్స్ వచ్చిన రోజే 35 టి.యం.సి.ల కృష్ణా వాటర్ పోతుందన్న సంగతి మీరేమైనా ఆలోచించారా? 80 టి.యం.సి. అఫ్ వాటర్ పోతుంది, ఆటోమేటిక్‌గా అవతలి వాళ్లకు రైట్ వస్తుంది. 35టి.యం.సి. అఫ్ వాటర్ మహారాష్ట్రకి, కర్నాటకకి ఆటోమేటిక్‌గా రైట్ వస్తుంది. కృష్ణాలో నీళ్లు లేవు. మీరేమో ఇక్కడ స్టార్ట్ చేస్తామంటున్నారు. అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్ ఇచ్చామంటున్నారు. ప్రాజెక్టు అయినా కంప్లీట్ చేసుంటే, పోతే పోయింది 35 టి.యం.సి.లు అనుకోవచ్చు. ఆ ప్రాజెక్టు కడతారో, కట్టరో! పోలవరం కట్టడానికి పదివేల కోట్లు కావాలి. అది కంప్లీట్ కాకముందే, పునాది వేసిన ఫస్ట్ రోజే 35 టి.యం.సి.ల వాటర్ పోతుందని మీరు ఆలోచించారా? దానిపైన మీ ఆలోచన ఏమిటి? కృష్ణాలో నీళ్లు లేవంటే పది ప్రాజెక్టులు కన్సీవ్ చేస్తామంటున్నారు. మీరు తొందర పడుతున్నారని నేను పదే పదే చెబుతున్నాను. You are going to create NPA in the State. దీనిపైన మీరు ఎక్స్‌పర్ట్స్‌ని కూర్చోబెట్టండి. వాటర్ ఎంత అవైలబుల్‌గా ఉంది, ఎక్కడ నుండి తీసుకెళ్లాలి, ఏ విధంగా తీసుకెళ్లాలి దానిపై సమగ్రమైన ప్రణాళిక చేసి ముందుకు పోండి తప్ప మీ ఇష్టానుసారంగా డబ్బుని ఖర్చు పెడితే, ఈనాడున్నటువంటి యాభైవేల కోట్ల అప్పుతో మరొక యాభైకోట్లు మీరు తెస్తామంటున్నారు. మొత్తం లక్ష అవుతుంది. ఇప్పటికీ 8 వేల కోట్లు ఇంట్రస్ట్ మనం పే చేస్తున్నాం. రేపు 16వేల కోట్ల ఇంట్రస్ట్ పే చేసే పరిస్థితి వస్తుందని మీరు మరచిపోవద్దు. దానికి తగ్గట్లుగా మంచి అసెట్స్‌ను మీరు క్రియేట్ చెయ్యాలి. ఆనాడు మేము తీసుకొచ్చాం. పవర్ సెక్టార్‌కి ఖర్చు పెట్టాం. అదే విధంగా హ్యూమన్ రిసోర్స్ పైన, ఎడ్యుకేషన్ పైన పది వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఆ విధంగా సమగ్రంగా ముందుకు వెళ్లాం. మీ దగ్గర సమగ్ర ప్రణాళికలు కనిపించడం లేదు. తొందరపడకుండా ఒకసారి మీరు ఆలోచించాలి. అప్రాప్రియేషన్ బిల్ పాస్ చేయమని రోశయ్య గారు ఇప్పుడే ఇంట్రొడ్యూస్ చేశారు. మేమందరం కూడా సీరియస్‌గా డిస్కస్ చేసుకున్నాం. బిల్ పాస్ చెయ్యొద్దంటే మాత్రం మీరు ఊరుకుంటారా! ఖచ్చితంగా పాస్ అవుతుంది. మెజారిటీ కూడా ఉంది. నేను ఒక్క విషయం అడగదలచుకున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా ఉండి ఉంటే బాగుండేది. ముఖ్యమంత్రి గారు లేరు, రోశయ్య గారు ఉన్నారు, వారు కూడా బాగా చూసుకుంటారు. ఈ అప్రాప్రియేషన్ ఎన్ని రోజులకు పెడుతున్నారు? ఎందుకంటే అవతల మీకు మిత్ర పక్షం ఉంది. వాళ్లేమో డిసెంబర్ కల్లా తెలంగాణా వస్తుందని అంటున్నారు. మరి ముఖ్యమంత్రిగారి పరిస్థితి ఏమిటి? అప్రాప్రియేషన్ అడుగుతున్నటువంటి రోశయ్యగారి పరిస్థితి ఏమిటి? నాగ్‌పూర్ దాకా వచ్చేసింది తెలంగాణా అని వారు మాట్లాడుతున్నారు. ఈ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఇప్పటితో ముగిసిపోతుంది. వచ్చేది తెలంగాణా శాసనసభ కనుక వచ్చే సీట్లలో ఎవరు ఉంటారో, ఎవరు ఉండరో మరి! ఎన్ని రోజులకి అప్రాప్రియేషన్ పాస్ చేస్తున్నారని రోశయ్య

గారిని అడుగుతున్నాను. మాకు ఇక్కడ ఒక కన్‌ఫ్యూజన్ ఉంది. టి.ఆర్.ఎస్. వాళ్లొచ్చి ఇక్కడ చేరారు. వాళ్ల పరిస్థితి ఒకసారి ఆలోచించాలి. తెలంగాణా ప్రాంతం అన్ని విధాలా దోపిడీలకు, ఇబ్బందులకు గురైన ప్రాంతం, పేదరికం ఈ ప్రాంతంలో ఉంది. దీంట్లో ఏ మాత్రం రెండవ అభిప్రాయం లేదు. దానికి మేము చిత్తశుద్ధితో ప్రయత్నం చేశాం. సాధ్యమైనంతవరకు మాకు అందుబాటులో ఉన్న వనరులను ఇక్కడ ఎక్కువ ఖర్చు పెట్టాం. కావాలంటే రికార్డ్స్ తీసుకొని చూడండి. ఎవరైనా పాయింట్ అవుట్ చేస్తే మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాను. అవైలబుల్ ఫండ్స్‌లో మ్యాక్సిమమ్ ఈ ప్రాంతానికి కేటాయించే ప్రయత్నం చేశాం. ఆ విధంగా చేసి చాలా విధాలుగా ముందుకు తీసుకెళ్లాం. ఈనాడు టి.ఆర్.ఎస్. వాళ్లు మీతో కలిసారు. అనేక విషయాలు కూడా వాళ్లు మాట్లాడారు. అనేక విషయాలలో ఎన్నో సందర్భాలలో వాళ్ల నాయకుడు కూడా మాట్లాడాడు. ఆయన మాట్లాడింది నా దగ్గర రెడీగా ఉంది. ప్రతి విషయంలో కూడా అనేక క్వశ్చన్స్ వేశారు. నీటి పంపకం మీద కూడా మాట్లాడారు, ఏ విధంగా జరగాలి అని అన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంచుతామన్నారు. ఇక్కడికి వచ్చేసరికి ఎట్టి పరిస్థితులలో ప్రాజెక్టులేవి కూడా చేపట్టడానికి వీలు లేదని చెప్పారు. కృష్ణాలో మాకు పంచేది మాకు పంచే వరకు మాట్లాడేది లేదన్నారు. మా మంత్రులు లేకుండా క్యాబినెట్ పెట్టొదంటే ముఖ్యమంత్రి గారు ఆపేశారు. వాళ్లేమో పద్యాలు చెబుతున్నారు. వాళ్లు ఈనాడు 6 మంది మంత్రులున్నారు. ఈ ప్రాంతంలో దురదృష్టం కాకపోతే ఒకసారి ఆలోచించండి. ఇక్కడ ఉన్నటువంటి ట్రెడిషన్స్, ప్రాక్టీసెస్ ప్రకారంగా మంత్రి పవర్‌లో ఉంటే ఆ జిల్లాలకు ఎక్కువ నిధులు వస్తాయి, యంత్రాంగాన్ని సమగ్రంగా పని చేయించగల్గుతాడు. ఆవిధంగా ఎఫెక్టివ్‌నెస్‌వల్ల మంత్రుల మూలంగా ఆయా ప్రాంతాలకు లాభం చేకూరుతాయి. కాంగ్రెస్ వారు తంటాలు పడి ఈనాడు 13, 15 రోజులకు క్యాబినెట్ ఏర్పాటు చేసుకుంటున్నారు. కే.సి.ఆర్. మాట్లాడుతూ మేము లిస్ట్ ఇచ్చే దాకా క్యాబినెట్ గురించి మాట్లాడొద్దంటే వీళ్లు ఆగిపోయారు. పాపం రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడే అవకాశం లేదు. కే.సి.ఆర్. వెళ్లి ఢిల్లీలో కూర్చున్నారు. ఆవిధంగా మాట్లాడి మంత్రి పదవులను తీసుకున్నారు. 6మంత్రి పదవులు దక్కించుకున్నారు. మేము ఒక అధికారిని అడిగితే ఆయన ఏమంటున్నాడంటే, వాళ్లు చెబితే మేము వినే పరిస్థితే లేదు, దిక్కున్న చోట చెప్పుకో అని అంటున్నారు. ఈ విధంగా వాళ్ల పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. వాళ్లు చెబితే వినే నాధుడు లేదు. వాళ్లు అనాధల్లాగ ఇక్కడా చెప్పలేక, అక్కడా చెప్పలేక గాలిలో ఊగిసలాడుతుంటే తెలంగాణాకి ఏమి న్యాయం చేస్తారు?(అంతరాయం) వాళ్ల నాయకుడు సత్యన్నారాయణరెడ్డి గారు పద్యాలు చెబుతున్నారు. మేము ఈరోజు(అంతరాయం) మేము మాట్లాడిన తరువాత మీరు చెప్పండి.(అంతరాయం)

# ప్రాజెక్టుల పనులు

**4-10-2005**

సార్, వుయ్ వాంట్ టు ప్రొటెస్ట్. స్పీకర్ సార్, తమరు కూడా కొంత ఆలోచించాలి. మేము మెంబర్స్‌గా స్పెసిఫిక్‌గా ఒక క్వశ్చన్ వేశాం, క్వశ్చన్ చాలా స్పష్టంగా వుంది, అందులో ఎటువంటి యాంటిగ్విటీ లేదు. ప్రాజెక్టులన్నీ కూడా ప్రీ క్వాలిఫికేషన్ అనే కండీషనాలిటీ మీద సెలక్షన్ చేశారు. ఈ కండీషనాలిటీస్, ఈ ప్రీక్వాలిఫికేషన్ అనేది లేకపోతే వందలాది మంది ఇందులో పార్టిసిపేట్ చేసేలా బాగా పోటీ వచ్చేది, ప్రాజెక్టుల కాస్ట్ బాగా తగ్గేదని జగమెరిగిన సత్యం. కాని మీరేమి చేశారు. మొదట్లో ప్రాజెక్టుల టెండర్లు పిలవకముందే ప్రీ క్వాలిఫికేషన్ అన్నది ఒకటి పెట్టి షార్ట్‌లిస్ట్ చేశారు. ఇందులో కొన్ని కండీషనాలిటీస్‌ను స్పెసిఫిక్‌గా చెప్పారు. మాకు ఐదు సంవత్సరాలలో రూ. 400 కోట్ల టర్నోవర్, రూ. 100 కోట్ల వర్క్ యట్ ఎ స్ట్రెచ్ చేసి వుండాలని చెప్పారు. సిమిలర్ వర్క్ చేసి ఉండాలని చెప్పారు. మేము ప్రత్యేకంగా చెబుతున్నదేమంటే, ఈ సంస్థ కండీషనాలిటీస్‌ను ఫుల్‌ఫిల్ చేయలేదు, ఈ సంస్థ రోడ్డు వర్క్ మాత్రమే చేసింది, అది కూడా కంప్లీట్‌గా రూ. 100 కోట్ల వర్క్ చేయలేదు. రోడ్డు వర్క్ చేసిన సంస్థకు, ఈ కండీషనాలిటీస్‌ను ఫుల్‌ఫిల్ చేయనటువంటి ఈ సంస్థకు ఎల్లంపల్లి లాంటి(అంతరాయం) సార్, నేను మీ దృష్టిని ఆకర్షించడానికి, మేము ఎందుకు ఆందోళన చెందుతున్నామో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. నేనెవ్వరినీ ఇంకా విమర్శించలేదు. క్వశ్చన్ చాలా క్లియర్‌గా ఉంది. కండీషనాలిటీస్‌ను ఈ సంస్థ ఫుల్‌ఫిల్ చేయలేదు, గ్యారంటీగా చేయలేదన్నది మా ఆర్గ్యుమెంట్. అతను చేసిన వర్క్ ఏదైతే ఉందో దానికి సంబంధించిన పేపర్ కూడా మేము మీకు ఇచ్చాం. కండీషనాలిటీస్‌ను ఫుల్‌ఫిల్ చేసినట్లుగా ప్రభుత్వం దగ్గర సమాచారం ఉంటే ఆ కాగితాన్ని ఇక్కడ పెట్టమని అడగడం లేదు, కనీసం సమాచారం చెప్పమంటున్నాం. అవునండీ,

ఇతను రూ. 400 కోట్ల వర్క్ చేశారు, ఈ కండీషనాలిటీస్‌ను ఫుల్‌ఫిల్ చేశారు గనుక మేము అతనికి ప్రీక్వాలిఫికేషన్‌లో ఎలిజిబిలిటీ ఇచ్చామని చెప్పమనండి. This is the only question we are asking. We are not asking any thing more. దానికి సమాధానం చెప్పమంటే, మేము శాటిస్‌ఫై అయ్యాం అంటున్నారు. ఎలా శ్యాటిస్‌ఫై అయ్యారో చెప్పమనండి. దానికి మంత్రిగారు అసలు సమాధానమే ఇవ్వడం లేదు. Let him answer first. ఏ వర్క్ చేశాడు, ఎక్కడ క్వాలిఫై అయ్యాడో చెప్పండి. మీరు ఇష్టానుసారంగా ప్రాజెక్టుల పనులు ఇచ్చారు, ఈ రేట్ల విషయంలో మీరు పొరపాట్లు చేశారు.

ఫైల్స్ అడిగితే పెట్టడం లేదు, మొండి వాదన చేస్తున్నారు. ఈ సంస్థ ఏ పని చేస్తే ఏ విధంగా క్వాలిఫై అయిందో చెప్పమనండి. మీరు ఏ విధంగా శ్యాటిస్‌ఫై అయ్యారో మీ దగ్గర వున్న సమాచారాన్ని చదివి వినిపించమని అడుగుతున్నాం. రెండు నిముషాలలో అయిపోతుంది, let him tell.

అధ్యక్షా, ముందు ప్రశ్న పై మేము ప్రొటెస్ట్ చేస్తాము.

అధ్యక్షా, క్వశ్చన్ మాత్రం చాలా క్లియర్‌గా వేశాము. ప్రభుత్వం దగ్గర సమాధానం ఉన్నా వాళ్లు దాచిపెడుతున్నారు. దీంట్లో అనుమానం లేదు, ఈరోజు రెండు ఇంపార్టెంట్ ప్రీ క్వాలిఫికేషన్స్ ఉన్నాయి. ఒకటి సిమిలర్ వర్క్ అతను చేసి ఉండాలి, చేసాడా, చెయ్యలేదా? వంద కోట్ల వర్క్ చేసి ఉండాలి. మంత్రి గారు చెప్పడం లేదు. నాలుగొందల కోట్ల టర్నోవర్ ఉండాలి, ఏ టర్నోవర్ చేసాడో చెప్పమంటే, మంత్రి గారు చెప్పడం లేదు. ఇతను ముప్పై అయిదు కోట్లకు సంబంధించిన రోడ్ వర్క్ చేసాడు, ఈ వ్యక్తికి ఆరు వందల కోట్ల రూపాయల ప్రాజెక్ట్ ఇచ్చారు. ఒకటి బ్యారేజ్ ఇచ్చారు. అదే విధంగా 120 కోట్ల రూపాయల ఎస్కలేషన్ ఇచ్చారు. ఎల్లంపల్లి బ్యారేజ్ ఆయన కడితే ఏ విధంగా ఉంటుందో తరువాత మాట్లాడుదాము. అపోజిషన్‌లో ఉన్నప్పుడు అంతా ఇన్‌ఫర్మేషన్ మనం గేదర్ చెయ్యజాలము. లిమిటేషన్స్ మనకు ఉంటాయి. ఉన్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ఒక సంస్థ గురించి మేము స్పష్టంగా అడిగాము. ప్రీ క్వాలిఫికేషన్‌లో ఈ వర్క్ చేసామని చెప్పవచ్చు కదా! మా దగ్గర సమాచారం ఉంది అంటున్నారు కాని(అంతరాయం).

అన్ని విషయాలు వెరిఫై చెయ్యాలి. ఏ ఇన్‌ఫర్మేషన్‌ని ఆధారంగా చేసుకొని టెండర్స్ పిలిచారని మా వాదన. దానికి సంబంధించిన విషయం చెప్పమని చెబుతున్నాము. వంద కోట్ల రూపాయల ప్రాజెక్టులన్ని కూడా రింగ్ ఏర్పాటు చేసుకొని, ప్రీ క్వాలిఫికేషన్ పేరుతో.. (అంతరాయం).

మేము ఛాలెంజ్ చేస్తున్నాము. హౌస్ కమిటీ వెయ్యమనండి. Not only this one, క్యాటగిరి 1, క్యాటగిరి 2లో ఇచ్చినటువంటి సర్టిఫికేట్స్‌లో కూడా దొంగ సర్టిఫికేట్స్ ఇచ్చారు. ఇన్ని చెప్పినా కూడా ప్రభుత్వం మొండి వైఖరితో ఉన్నందున, సమాచారం చెప్పకుండా, కనీసం మీ ముందైనా చూస్తామని అంగీకరించకుండా, అన్ని రాజకీయ పార్టీలు కూడా కోరిన తరువాత కూడా, ఈ ప్రభుత్వం అవినీతి, అక్రమాలను పెంచి పోషిస్తున్న సంధర్భంగా మేము ప్రొటెస్ట్

చేస్తున్నాము.

ప్యానల్ స్పీకర్ సార్, ఈరోజు హౌస్‌లో అతి కీలకమైన చర్చ జరుగుతోంది. మనకందరికీ తెలుసు, నీరు చాలా ముఖ్యమైన ప్రకృతి వనరు. రాష్ట్రంలోనే కాదు, దేశంలో, ప్రపంచవ్యాప్తంగా కూడా ఈరోజు నీటి అవసరం గురించి చాలా ఆందోళనలు జరుగుతున్నాయి. అందుబాటులో ఉన్న ప్రతి చుక్క నీటిని కూడా సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజలకు ఉపాధి కల్పించడంలో గాని, మన యొక్క అవసరాలు తీర్చడంలో గాని చాలా జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవలసిన అవసరముందనే వాస్తవాన్ని ప్రభుత్వాలు గ్రహించడమే గాకుండా ప్రతి ఒక్కరూ కూడా డిమాండ్ చేస్తున్న పరిస్థితి ఉంది.

మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు ప్రధానమైనవి కృష్ణా జలాలు. మన రాష్ట్రంలో ఈ కృష్ణా జలాలను ఆధారంగా చేసుకుని ఆరు జిల్లాలలో 35 లక్షల ఎకరాల ఆయకట్టును మనం ఆల్‌రెడీ డెవలప్ చేసుకున్నాం. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం మనకు ఎలోకేట్ అయిన 811 టిఎంసిల నీటిని కంప్లీట్‌గా వాడుకోవడం జరిగింది. 2000 సంవత్సరంలో అవార్డు ప్రకారం మనకు ఇచ్చే నికర జలాల కోసం కావలసిన ప్రాజెక్టులు కొన్ని మనం నిర్మాణం చేసుకున్నాం, ఇంకా కొన్ని నిర్మాణంలో ఉన్నాయి. కాంటెంప్లేటెడ్‌గా ఇవన్నీ కూడా జరుగుతున్నాయి. అవి రమారమి 300 టిఎంసిలకు పైగా వున్నాయని తెలియజేస్తున్నాను. ఈ విధంగా మనం ఒకవైపు కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నాం. ఎగ్జిస్టింగ్ ఆయకట్టుకు, స్టెబిలైజ్డ్ ఆయకట్టుకు ఏవిధంగా నీరు అందించాలి, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు ఏవిధంగా నీరు తీసుకరావాలన్నది మన ముందున్న సమస్యలు. వీటిని పరిష్కారం చేయడానికి ఒకవైపు చర్చ జరుగుతోంది. ఇంకొక వైపు బ్రజేష్‌కుమార్ నేతృత్వంలో కొత్త కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పడింది. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా జీ.ఓ. 170ను ఇష్యూ చేయడం జరిగింది. రూ.1253 కోట్ల అంచనాతో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ యొక్క 12 వేల క్యూసెక్కుల సామర్థ్యాన్ని 40వేల క్యూసెక్కులకు పెంచడానికి హడావుడిగా ప్రభుత్వం ఈ జీ.ఓ. జారీ చేసింది. 28.2.2005 నాడు ఛీఫ్ ఇంజినీర్ తుంగభద్ర ప్రాజెక్ట్సు,కడప నుంచి ప్రపోజల్ వస్తే, 13.3.2005 నాడు జీ.ఓ. నెం.170 ను జారీ చేశారు, అంటే కేవలం 23 రోజుల్లోనే హడావుడిగా కంప్లీట్‌గా జీ.ఓ. ను జారీ చేయడం జరిగింది. ఈ విషయం ఎంత మంది కేబినేట్ కొలీగ్స్‌కు తెలుసో నాకు తెలియదు గాని 23 రోజుల్లోనే చాలా వివాదాస్పదమైన జీ.ఓ. ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఈ విధంగా జీ.ఓ. ను జారీ చేస్తూ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ యొక్క సామర్థ్యాన్ని 40 వేల క్యూసెక్కులకు పెంచినట్లయితే దాని పరిణామాలు ఏవిధంగా ఉంటాయనే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించినట్లు నాకు ఎక్కడా కనిపించడం లేదు. ఏదో రకంగా ముఖ్యమంత్రిగారు తన సొంత జిల్లాకు నీరు తీసుకుపోవాలనే ఆతృత కనబడుతోందే తప్ప కృష్ణా వాటర్ పై ఆధారపడిన జిల్లాల పరిస్థితి ఏమిటి? ఏవిధంగా ఈరోజు వాటర్ తీసుకుపోతున్నారు, ప్రాక్టికాలిటీలో గత అనుభవాలు నిజంగా ఏమి చెబుతున్నాయి? గతంలో జరిగిన సంఘటనలు ఏమి చెబుతున్నాయి? ఎప్పుడైనా సరే ప్రజా నాయకులు దేనికి కూడా సమస్యలతో పునాదులు వేయకూడదు. సమస్యలు పరిష్కారం

అయ్యేలా చూడాలే తప్ప సమస్యలను ఇంకా జటిలం చేసి ప్రాంతాల మధ్య వివాదాలు సృష్టించి, ఒకరినొకరు కొట్టుకునే విధంగా అనేక సమస్యలకు బీజం వేశారు ఈ జీ.ఓ. జారీ చేయడం వల్ల దీని వల్ల క్రింద నీళ్లు లేని పరిస్థితి. పైన వచ్చే నీటిని డైవర్ట్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కనీసం ప్రతిపక్షాలనైనా పిలవాలి, దానిపై సమగ్ర చర్చ జరపాలి, తర్వాత నిర్ణయం జరగాలి గాని, హడావుడిగా నిర్ణయం తీసుకుని ఈరోజు ఎంతో ఆందోళన కలిగించే అంశాన్ని ఈ గౌరవ ముఖ్యమంత్రిగారు మన ముందు పెట్టారని తమరి ద్వారా స్పష్టంగా తెలియజేస్తున్నాను.

ఈనాడు శ్రీశైలంలో ఎఫ్‌ఆర్ఎల్ లెవెల్ 885, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌లో 841 బెడ్ లెవెల్స్ ఉన్నాయి. ఈ రోజు 885 వరకు అక్కడి నుండి రాకముందే కంప్లీట్‌గా వాటర్ తీసుకువెళ్లడానికి అవకాశం ఉంది. అంతేకాదు, మొన్ననే వాళ్ల ఎమ్.పి.గారు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా బలవంతంగా గవర్నమెంట్ ఆర్డర్ కోసం వెయిట్ చేయలేదు. అగ్రిమెంట్ లేకుండానే తూములు లేపేశారు. ఈ గవర్నమెంట్ వచ్చాక ఈ సంఘటన జరిగింది. పరిస్థితి ఈ విధంగా ఉంటే ఫ్లడ్ వాటర్‌ను తీసుకువెళతామని జీ.ఓ.లో మెన్షన్ చేసినట్లుగా తీసుకువెళ్లడానికి ప్రాక్టికల్‌గా ఎంతవరకు సాధ్యమవుతుంది? కృష్ణ రివర్‌లో ఈరోజు అందుబాటులో ఉన్న వాటర్ ఎంత అనేది ఆలోచన చేయండి. ఆల్మట్టి రాకముందు మహారాష్ట్రలో కృష్ణ వ్యాలీ డెవలప్‌మెంట్ అథారిటీని క్రియేట్ చేసుకున్నారు. అక్కడ కూడా అందుబాటులో ఉన్న నీటిని వాడుకోవాలని తీసుకువచ్చారు. కర్నాటకలో ఆల్మట్టి కట్టారు. కృష్ణలో 1998లో వచ్చిన వరదల తరువాత ఈ సంవత్సరం వచ్చిన ఫ్లడ్ తప్ప ఎప్పుడైనా వచ్చిందా? ఈ మధ్య ఏడెనిమిది సంవత్సరాలుగా మిగులు జలాలు ఎన్ని ఉన్నాయి? దానికి సంబంధించిన స్టాటిస్టిక్స్ అంతా మా దగ్గర ఉంది. గత రెండు సంవత్సరాల నుండి 150 టిఎమ్‌సి వాటర్ కూడా రాక, కృష్ణలో ఉండే నీరు ఒక పంటకు కూడా చాలని పరిస్థితి ఏర్పడింది. సర్‌ప్లస్ ఫ్లడ్ వాటర్ ఉందని, మేము తీసుకు వెళతామని, మీకు అభ్యంతరమేమిటని నోట్ ఇచ్చారు. ఫ్లడ్ వాటర్ ఎంత అందుబాటులో ఉంది. (అంతరాయం)

మాకు కాంగ్రెస్ పార్టీలాగ జిల్లాకు ఒక పాలసీ, మనిషికి ఒక పాలసీ లేదు. వాళ్లు గతంలో ఎన్నో విధాలుగా కృష్ణా బ్యారేజి మీద ఒక ఉద్యమం, రాయలసీమలో ఒక ఉద్యమం, మహబూబ్‌నగర్‌లో ఒక ఉద్యమం, నల్గొండలో ఒక ఉద్యమం ఈ విధంగా పూటకు ఒకటి మాట్లాడి, వారు చేసినట్టుగా మేము చేయము. మేము ఖచ్చితంగా ఒక మాట మీద ఉంటాము. ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని ప్రాంతాలు అభివృద్ధి సాధించేలా అన్ని ప్రాంతాలలో సమాన న్యాయం జరగాలనే దృక్పథంతో ముందుకు పోతున్నాము. మీలాగా పూటకు ఒక మాట, మనిషికి ఒక మాట మాట్లాడే తత్వం కాదు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నాము. మిగులు జలాలు ఎంత ఉన్నాయి? వాటి మీద అవగాహన ఉందా? **మిగులు జలాల పేరుతో వచ్చిన వరదను చూపించి భవిష్యత్తులో వచ్చే నీటిని తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నారు. మేము ప్రాజెక్టులకు అడ్డమని, వాళ్లే ప్రాజెక్టులు కట్టడానికి కంకణం కట్టుకొని ముందుకు వెళు తున్నట్టుగా వారు ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి ఒక్క నీటి చుక్కను వాడాలనేది మా ఉద్దేశ్యము.**

దానికి ఒక ప్రణాళిక, నిధులు ఉండాలి. ప్రయోజనకరమైన ప్రాజెక్టులు కంప్లీట్ చేస్తామని అంటున్నారు. ఇప్పటికే పదహారు నెలలు అయిపోయింది. ఇప్పటికి ఎన్ని ప్రాజెక్టులు ఎంతవరకు చేశారో చర్చ పెడదాము. అవన్నీ ఏ దశకు వచ్చాయి? రెండు సంవత్సరాలు కావస్తోంది. మిగిలిన మూడు సంవత్సరాలలో ఏమి చేయబోతున్నారు? శాసన సభలో చర్చ చేయడానికి సమయం ఉంది, అప్పుడు చర్చించుదాము. దాన్ని డైవర్ట్ చేయడం నాకు ఇష్టం లేదు. మిగులు జలాలున్నాయని ఏవిధంగా నిర్ధారణకు వచ్చారని మంత్రిగారిని అడుగుతున్నాను. వాటీజ్ ది బేస్ ఫర్ యు? ఏమి చేయదలచుకున్నారు? ట్రిబ్యునల్ ఆల్రెడీ కాన్స్టిట్యూట్ అయింది. మీ వాదన వినిపించబోతున్నారా? గౌరవ ముఖ్యమంత్రిగారు మన ముందు ఎప్పుడు మాట్లాడినా కొన్ని విషయాలు చెబుతున్నారు. శ్రీశైలం వాటర్ అంతా కడప, రాయలసీమకు తీసుకుపోతామని చెప్పారు. ఆ విషయం పబ్లిక్ మీటింగ్లో కూడా చెప్పారని పేపర్లో చదివాము. కృష్ణ వాటర్ను శ్రీశైలానికి తీసుకువెళతామని, మిగతా కృష్ణా డెల్టా కోసం, నాగార్జున సాగర్కు కావలసిన నీరు గోదావరి నుండి, దుమ్ముగూడెం నుండి తీసుకువస్తానని చాలా స్పష్టంగా చెప్పారు. అది పార్టీలో మీరంతా మాట్లాడుకొని చెప్పారా? లేక వ్యక్తిగత అభిప్రాయమా? ఆ విషయం క్లారిఫై చేయవలసిన అవసరమున్నది. కృష్ణ అస్యూర్డ్ వాటర్, గ్రావిటీ పైన వస్తున్న జలాలను ఎగ్జిస్టింగ్ ఆయకట్టు 35 లక్షల ఎకరాలకు యిస్తారా? ప్రతి ఒక సంవత్సరం 35 లక్షల ఎకరాల ఆయకట్టు వరకు తీసుకువచ్చారు. మిగులు జలాలను గోదావరి దుమ్ముగూడెం ద్వారా తీసుకువచ్చి కంప్లీట్ గా టెయిల్ పాండ్లో తీసుకువచ్చి అక్కడి నుండి సాగర్ డామ్లో వేసి, ఆ విధంగా నీళ్లు ఇవ్వబోతున్నామని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇదే శాసన సభలో, బయట కూడా చెప్పారు. **అస్యూర్డ్ వాటర్ కావలసిన ప్రాంతాలకు గోదావరి ఫ్లడ్ వాటర్ ఇస్తామని అంటున్నారు. గోదావరి లోపల ఈ రోజున్న అస్యూర్డ్ వాటర్ కంప్లీట్గా ఏ విధంగా వినియోగించదలచుకున్నారు? ఆ ప్రాంతాల పరిస్థితి ఏమిటి? 8 తెలంగాణా జిల్లాలలో నీళ్లు లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు.** గోదావరి నీళ్లు ఎప్పటికైనా వస్తాయని వారు అనుకుంటున్నారు. వెనుకబడ్డ ప్రాంతం 80 శాతం క్యాచ్మెంట్ ఉన్న ప్రాంతానికి ఉన్నటువంటి జలాలను ప్రాజెక్టు వారీగా ఎలకేషన్ చేశాము. ప్రతి ప్రాజెక్టుకు టోటల్గా మనకున్న 1480 టిఎమ్సిలో జిడబ్ల్యుడిసిలో ఇచ్చిన వాటర్ ప్రకారం ఎస్ఆర్ఎస్పి స్టేజ్-1 మరియు 2, ఎల్లంపల్లి, దేవాదుల, పోలవరంకు టోటల్గా ఎలకేషన్ అయింది. ఆ రోజు ప్రాజెక్టు మాత్రం చేపట్టడం జరగలేదు. వాటిని వదిలి పెట్టి ఫ్లడ్ వాటర్ గురించి చెబుతున్నారు. అది తీసుకువచ్చి నాగార్జున సాగర్లో వేసి సాగర్ ఆయకట్టును రక్షిస్తానని ముఖ్యమంత్రి గారు ప్రకటన చేస్తున్నారు. ఈజ్ ఇట్ ఎ పాలసీ? మీరు మొత్తం పాలసీ గురించి ఆలోచన చేశారా? లేక వ్యక్తిగతంగా వారి అభిప్రాయాలు చెబుతున్నారా? ఇటువంటి వివాదాస్పదమైన జీ.ఓ. 23 రోజులలో ఇచ్చారు. అంటే ప్రాణహిత కోసం ఇదే హౌస్లో చర్చ జరిగింది. ప్రాణహిత వల్ల 8 జిల్లాలకు లాభం జరుగుతుందని చెప్పి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ వాళ్లు సమగ్రమైన విచారణ చేసి ఇన్వెస్టిగేషన్ చేసి రిపోర్టు తయారు చేసి స్పీకర్గారి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి ఇచ్చినప్పుడు మీరు అనౌన్స్ చేశారు. ముఖ్యమంత్రిగారు ఇది చాలా మంచి ప్రాజెక్ట్ అని చెప్పారు. మా జిల్లాకు వచ్చినప్పుడు కూడా చెప్పారు. నేను చేవెళ్లకు నీళ్లు తీసుకువస్తానని అన్నారు.

మళ్లీ అందరమూ గొడవ చేస్తే, కనీసం ఇన్‌వెస్టిగేషన్ అయినా చేయాలని గొడవ చేస్తే దానిని నూట అరవైకి మార్చారు. ఆ విధంగా ఇన్‌వెస్టిగేషన్ చేసిన తరువాత ఒక జీవోను ఇవ్వడం జరిగింది. ఇన్ని అవస్థలు ఈ ప్రాంతంలో పడుతూ వుంటే మీరు మాత్రం పోతిరెడ్డిపాడుకు రాత్రికి రాత్రే, పదమూడు రోజుల లోనే కంప్లీట్‌గా జీవోలు ఇచ్చి, వర్క్స్ చేసే దానికి మీరు నడుం బిగించారంటే మీ విచక్షణ ఏమిటి? మీరు సమగ్రంగా ఆలోచన చేస్తున్నారా? ఒక్క ప్రాంతవాసిగా, ఒక్క కడప జిల్లాకే మీరు ముఖ్యమంత్రిగా వున్నట్టు మీరు ఏ విధంగా బిహేవ్ చేస్తున్నారు? ఇది ఎంతవరకు సమంజసము? మీ ప్రవర్తన ఏ విధంగా వుందో మీరు ఒకసారి చూడండి. గోదావరి నుండి తీసుకున్న ప్రాజెక్టులలో ఏది కూడా ఇంతవరకూ సక్రమంగా నడవడం లేదు. మొత్తం పైన గతంలో మేము స్టార్ట్ చేసిన ఒక్క ఫ్లడ్ ఫ్లో కెనాల్ తప్ప. ఇంతవరకూ మీరు ఏ ప్రాజెక్టులు స్టార్ట్ చేశారు? ఎల్లంపల్లి సంగతి ముఖ్యమంత్రిగారు ఈరోజు ఉదయం అన్నారు. దొంగ కాంట్రాక్టర్లు వారు. అటువంటి వ్యక్తులను తీసుకువచ్చి ఈనాడు ఎల్లంపల్లి బ్యారేజి ఇచ్చారు. ఆ బ్యారేజీ కడతారా? ఏమి కడతారు? రోజుకు ఒక డిజైన్ మారుస్తూ, ఇంతవరకు వారు ఏలాంటి పనులు చేయకుండా అడ్వాన్స్‌లు కొట్టేశారు. కాంట్రాక్టర్లందరికీ మీరు అడ్వాన్స్‌లు ఇచ్చారు. డబ్బులు పుష్కలంగా వున్నాయి. ఒక్కొక్కరికి ఒక్కొక్క మునిసిపాలిటీని అప్పచెప్పారు. ఏ విధమైన కార్యక్రమాలు చేశారో మనమంతా కూడా చూశాము. మునిసిపాలిటీలలోనే మొత్తం తేలిపోయింది. అనుకోవడం బాగుండదు. మీకు రేపు తెలుస్తుంది.

అధ్యక్షా, దయచేసి నేను గౌరవ శాసన సభ్యులకు ఒక అప్పీల్ చేస్తున్నాను. మొత్తం మీద ఇది ఏదో చిన్న విషయంగా కొట్టివేయలేము. మునిసిపల్ ఎలక్షన్స్ అయిపోయినాయి. నువ్వు దొంగ, నేను దొంగ అని మాట్లాడడం కాదు. ఈ రాష్ట్రంలోని భవిష్యత్ తరాల వారు ఒకరితో ఒకరు కొట్లాడుకొని చచ్చే విధంగా వుండకూడదు. రాష్ట్రములోని ఆరు జిల్లాలైన మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, గుంటూరు, కృష్ణా, ప్రకాశం ఈ జిల్లాలన్నింటిలో కూడా అక్కడ వున్న వెస్ట్ గోదావరిలోని కొంత భాగంను కలిపి, మొత్తం మీద ఇన్ని జిల్లాలకు సంబంధించిన లక్షలాది మంది రైతాంగమునకు సంబంధించిన వారంతా ఏమి నిర్ణయం తీసుకుంటామో అని మన వైపు చూస్తున్నారు. ఈనాడు మనం పోతిరెడ్డిపాడు వాటర్‌ను డైవర్ట్ చేసుకొని, అంటే ఒక నదిలోని నలభై వేల క్యూసెక్‌ల నీటిని డైవర్ట్ చేయడమంటే 40,000 cusecs water is not a small quantity ఈ విషయమును మీరు అర్థం చేసుకోవాలి. 40,000 క్యూసెక్కుల నీటిని డైవర్ట్ చేసి 841 బెడ్ లెవల్‌లో వున్న పోతిరెడ్డిపాడును పెంచి 885 యఫ్‌ఆర్‌యల్ లెవల్‌లో వున్న శ్రీశైలం వరకు తీసుకు వెళ్లడం అంటే, అది అసలు నిండనిస్తారా? ఎప్పుడు శ్రీశైలం నిండాలి? ఆ తరువాత సాగర్‌లోకి నీళ్లు ఎప్పుడు రావాలి? కృష్ణా డెల్టాకు గాని, మిగతా ఆయకట్టు ప్రాంతాలకు గాని ఎప్పుడు నీళ్లు వెళ్లాలి? ఇటువంటి పరిస్థితిని కలుగజేస్తున్న ఈ ప్రభుత్వాన్ని మీరు అడగవలసిన అవసరం వుంది. మీరు పార్టీలో చర్చించుకోండి. మీరు ఓపెన్ మైండ్‌తో ఈ విషయం గురించి ఆలోచన చేసుకోవాలి. ఒక వ్యక్తి అభిప్రాయం మొత్తం రాష్ట్ర అభిప్రాయం కాకూడదనేది నా ఉద్దేశ్యము. వ్యక్తి యొక్క స్వార్థం మొత్తం రాష్ట్ర ప్రజానీకం పైన రుద్దడానికి చేసే ప్రయత్నం తీరని అన్యాయం. ఈ అన్యాయమును ఎదుర్కోవలసిన అవసరం వుందని చెప్పి

తెలియజేస్తున్నాను. ఒకవేళ సర్‌ప్లస్ వాటర్ వున్నట్లయితే మాకు అభ్యంతరము లేదు. We have no objection. అది కూడా చాలా వెనుకబడిన ప్రాంతము. రాయలసీమలో కూడా అనేక రకాలైన ఇబ్బందులు వున్నాయి. ఇవన్నీ పోవలసిన అవసరమున్నది. గతంలో మా నాయకుడైన యన్.టి. రామరావు గారు తెలుగుగంగ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. మీరు సమగ్రంగా ఆలోచన చేయమని మేము డిమాండ్ చేస్తున్నాము. మీరు వెంటనే జీవోను రద్దు చేయండి. జీవోను రద్దు చేసి పొలిటికల్ పార్టీలు అన్నింటినీ పిలవండి. ఎక్స్‌పర్ట్సును పిలవండి. There is a policy. నేషనల్ వాటర్ పాలసీ వుంది. అదే విధంగా అనేక సంస్థలు వున్నాయి. ఇండిపెండెంట్ ఏజెన్సీలు వున్నాయి. ఆ ఏజెన్సీలతో సమగ్రంగా ఒకసారి చర్చించండి. విచారణ చేయండి. టైం బౌండ్ ప్రోగ్రాంలను పెట్టండి. వంద రోజులు పెడతారా? ముప్పయి రోజులు పెడతారా? ఆరు నెలలు పెడతారా? మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. ఎవరికీ అభ్యంతరమూ వుండవలసిన అవసరం లేదు. ఆ విధంగా కాకుండా మీరు స్వార్థపూరితంగా ఒకే ఒక జిల్లాకు, నా ప్రాంతానికి తీసుకుపోవాలనే ఉద్దేశ్యముతో, స్వార్థబుద్ధితో చేసినటువంటి ఆలోచన తప్ప ఇది టెక్నాలజీ తోగాని. టెక్నికాలిటీస్‌తో గాని, ఎటువంటి పాలసీ మ్యాటర్‌తో సంబంధము లేకుండా ఈ విధంగా జీవోలు ఇచ్చినందువలన మీరు ఖచ్చితంగా దీనిని రద్దు చెయ్యాలని మేము డిమాండ్ చేస్తున్నాము. దీని పైన ఆల్ పార్టీ మీటింగ్ పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాము. అదే విధంగా ఏ ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తి చేయదలచుకున్నారు? వెనుకబడిన ప్రాంతాల యొక్క పరిస్థితి ఏమిటి? గోదావరి పైన ఇంతకు ముందు నేను అడిగిన దానికి స్పష్టమైన జవాబు చెప్పాలని ముఖ్యమంత్రి గారిని మేము డిమాండ్ చేస్తున్నాము. గోదావరి, కృష్ణా వాటర్స్‌కు సంబంధించి మీరు ఏమి చెబుతున్నారు? క్రింద నున్నటువంటి నాగార్జునసాగర్‌కు, కృష్ణా డెల్టాకు గోదావరి ఆయకట్టు నీళ్లు తెస్తామని చెబుతున్నారు. ఆ నీళ్లు ఎక్కడివని అడిగితే, అవి గోదావరి సర్‌ప్లస్ వాటర్ అని చెబుతున్నారు. మిగతా జిల్లాలకు ఇవ్వవలసిన ఆయకట్టుకు, గోదావరి సర్‌ప్లస్ వాటర్ ఇస్తామని చెబుతున్నారు. గోదావరి సర్‌ప్లస్ వాటర్ తీసుకువస్తే గోదావరి పరీవాహక ప్రాంతాల యొక్క పరిస్థితి ఏమి కావాలి? అసలు చేపడతారా, చేపట్టరా? చేపట్టదలచుకుంటే ఏ విధంగా చేపట్టదలచుకున్నారు? ఆ నీటి వినియోగం పైన వున్నటువంటి పాలసీలను ఏ విధంగా మార్చివేయదలచుకున్నారు? ఈ విషయాల పైన సభ్యులకు జవాబు చెప్పమని మేము కోరుతున్నాము. ఈనాడు దుమ్ముగూడెం నుండి 150 టి.యం.సి.ల వాటర్ తీసుకుపోవడానికి ఏదైతే ప్రణాళికను తయారు చేస్తున్నారో, ఎట్టి పరిస్థితులలో కూడా దాన్ని ఒప్పుకొనే పరిస్థితి లేదు. మేము ఖచ్చితంగా అపోజ్ చేస్తామని తెలియజేస్తున్నాము. మొదటగా క్యాచ్‌మెంట్ ఏరియా లోపల, బ్యాక్‌వర్డ్ ఏరియా లోపల వున్నటువంటి ప్రాజెక్టులు చేపట్టండి. ఆ తరువాత ఎక్సెస్ వాటర్ వున్నట్లయితే ఎటు తీసుకుపోయినా మాకు అభ్యంతరము లేదు. దాని పైన ఒక సమగ్రమైన ప్రణాళిక, సమగ్రమైన పాలసీ వుండాలి. దీని పైన చర్చ జరగాలి. ఆ విధంగా మనం ముందుకు నడవాలి తప్ప ఈ విధంగా జీవోలు ఇవ్వడానికి వీలులేదని మీకు తెలియజేస్తున్నాను. నోట్‌లో ఇచ్చిన విధంగా సిద్ధేశ్వరం దగ్గర మరొక ప్రాజెక్టును ప్లాన్ చేస్తున్నామని అన్నారు. ఆ సంగతి ఏమిటి? అది ఎక్కడ చేయదలచుకున్నారు? ఏ విధంగా చేయదలచుకున్నారు?

ఎటు తీయదలచుకున్నారు? ఆ నీళ్లు ఎక్కడికి తీసుకుపోదలచుకున్నారు? ఈ విషయాలన్నింటినీ స్పష్టంగా శాసనసభకు, రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయవలసిన అవసరం వుంది ఒక వ్యక్తి యొక్క స్వార్థం, ఒక వ్యక్తి యొక్క తొందరపాటు, ముందు చూపు లేకపోవడం ఈ రాష్ట్రానికి ఒక శాపంగా మారకూడదు. ప్రాజెక్టుల పేరుతో వారికి పోలవరం చూపెడుతున్నారు. ఇంకొకరికి పులిచింతల చూపెడుతున్నారు. పోలవరానికి ఇంతవరకూ సరైనది ఏమున్నది, ఎట్లా జరుగుతుందో మనకు తెలియదు. రకరకాలైన ప్రాజెక్టులను చూపెడుతూ ప్రాణహిత అని మాకు చెబుతున్నారు. మా జిల్లాకు వచ్చినప్పుడు ప్రాణహిత వస్తుంది, చేవెళ్ల మొత్తం నీళ్లేనీళ్లు అని చెబుతున్నారు. నీళ్లు ఎప్పుడు వస్తాయో అని అందరూ ఎదురు చూస్తున్నారు. ఈ విధంగా జిల్లాకు ఒక మాట మాట్లాడుతూ, జిల్లాకు ఒక రకంగా మాట్లాడుతూ అందరినీ కూడా ఈ విధంగా మభ్య పెట్టి, పోతిరెడ్డిపాడుకు సంబంధించిన జీవో ఇచ్చి, వాటర్‌ను కడపకు తీసుకువెళ్లే ప్రయత్నం పూర్తిగా అసమంజసం, అసంబద్ధం. ఇది ఎట్టి పరిస్థితులలో కూడా న్యాయబద్ధమైనది కాదు. స్వార్థపూరితమైన నిర్ణయం అవుతుంది తప్ప ప్రజలు హర్షించే నిర్ణయం కాదని మీకందరికీ తెలియజేసుకుంటున్నాను. అన్ని ప్రాంతాలు కూడా సమగ్రంగా అభివృద్ధిని సాధించాలి. అన్ని ప్రాంతాలకూ సమానమైన న్యాయం జరగాలి. అదే విధంగా వున్నటువంటి పరిస్థితులను మన ఇష్టానుసారంగా మార్చకుండా వుండాలనేది మా అభిప్రాయం. We are demanding. ఈరోజున ఇక్కడ జీవోను రద్దు పరచాలి. ఆ తరువాత ఆల్ పార్టీ మీటింగ్ పెట్టండి. తరువాత మీరు ఎక్స్‌పర్ట్స్‌ను పిలిపించండి. వారితో నిర్ధారణ చేయండి. కావాలంటే టైం బౌండ్ ప్రోగ్రాంను పెట్టండి. ఆ విధంగా మీ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలని చెప్పి డిమాండ్ చేస్తూ, మాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

# ప్రాణహిత, ఎల్లంపల్లి ప్రాజెక్టుల నిర్మాణం

06-10-2005

స్పీకర్ సార్, ఇది ముఖ్యంగా ఆదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాలకు సంబంధించిన అతి కీలకమైన ప్రాజెక్టు. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. అధ్యక్షా, డిసెంబరుకల్లా ప్రాణహిత, ఎల్లంపల్లి లింక్ ప్రాజెక్టు పూర్తి చేసి రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల వరకు నీళ్లు తీసుకుని రావడం జరుగుతుంది, డిసెంబరులో ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు ప్రారంభించడం జరుగుతుందని గౌ. ముఖ్యమంత్రిగారు ఒకసారి కాదు, రెండుసార్లు కాదు అనేక సందర్భాల్లో ప్రకటనలు చేసి ఉన్నారు. మెదక్ జిల్లాకు వెళ్లినపుడు చెప్పారు, మా జిల్లాకు రెండుసార్లు వచ్చినపుడు రెండూసార్లు చెప్పారు. కరీంనగర్‌కు వెళ్లినపుడు చెప్పారు. స్పెసిఫిక్‌గా దీనిపైన టోటల్ నాలెడ్జ్‌తో వారు చెపుతూ వచ్చారు. Institution of Engineers సంస్థకు చెందిన ఇంజనీర్లు ఈ ప్రాజెక్టు most viable project అని కూడా రిపోర్టు ఇచ్చారు. ఈ ప్రాజెక్టు మూలంగా వెనుకబడిన ప్రాంతాల్లోని జిల్లాలకు 160 టిఎంసిల నీటిని పొందే అవకాశం ఉంది. కనుక ఈ ప్రాజెక్టును టేకప్ చేయడానికి ఫీజిబిలిటి రిపోర్టును కూడా గత శాసనసభ సమావేశాల్లో మీ ద్వారా గవర్నమెంట్‌కు సమర్పించడం జరిగింది. అయితే ఈ రోజు చూస్తే, నేను నా ప్రశ్నలో క్లియర్‌గా అడిగాను. రంగారెడ్డి జిల్లాలో సాగునీరు, త్రాగునీటి అవసరాల్ని తీర్చడానికి గోదావరి జలాల మళ్లింపు పథకం కింద 2004 డిసెంబరు నాటికి ప్రాణహిత, ఎల్లంపల్లి ప్రాజెక్టుల నిర్మాణపు పనులను ప్రారంభించడానికి ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చిన విషయం వాస్తవమేనా అని. దానికి మంత్రిగారు, 2004, డిసెంబరు నాటికి శ్రీపాదసాగర్ ప్రాజెక్టు (వైబిపి) నిర్మాణాన్ని మాత్రమే ప్రారంభించగలమని గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు అని జవాబు చెప్పారు. అంటే మేము ఎల్లంపల్లి తప్ప మిగతాప్రాజెక్టును తీసుకునే ప్రపోజల్ కూడా లేదు, డిస్కస్ చేయలేదు అని చెపుతున్నారు.

ఆ ప్రపోజల్ కూడా లేదన్నట్లుగా మంత్రిగారు జవాబు ద్వారా తెలుస్తోంది. దానికి తగ్గట్లుగా ఈరోజే పత్రికల్లో వచ్చింది ఏమిటంటే, ప్రాణహిత, ఎల్లంపల్లి లింక్ కెనాల్ గాని, దుమ్ముగూడెం గాని తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన ప్రాజెక్టులన్నింటిని మేము సెంట్రల్ గవర్నమెంట్‌కు సెంట్రల్ అసిస్టెన్స్ కోసం అని చెప్పి ప్రత్యేక ప్యాకేజ్ గురించి అక్కడకు పంపించి వేశామని చెప్పినట్లుగా వచ్చింది. కనుక దానిని గౌ. ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది. ఇది చాలా ఇంపార్టెంట్ ప్రాజెక్టు. ప్రాణహిత వద్ద తప్ప గోదావరి జలాలను అప్‌ల్యాండ్ ఏరియాలకు నీళ్లు తీసుకుని వెళ్లే వేరే పాయింట్ ఎక్కడా లేదు. దీని మీద అనేక సెమినార్లు జరిగాయి. అనేక మంది ఇంజనీర్లు కూర్చొన్నారు. ఫైనల్‌గా ఈ లింకేజ్‌ను ఎల్లంపల్లిలో కలిపి, ఎల్లంపల్లి ద్వారా మొత్తం లిఫ్ట్ చేస్తే తప్ప ఈ యొక్క ప్రాంతానికి విముక్తి లేదనే విషయాన్ని అందరూ నిర్ధారణకు వచ్చి, ప్రభుత్వ పరంగా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. ఇన్‌వెస్టిగేషన్ చేయాలంటే మొదట 50 టిఎంసిలకే ఇచ్చారు అధ్యక్షా. ఆ తరువాత ఆల్ పార్టీస్ వెళ్లి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని రావడం, మంత్రిగారికి చెప్పడం, అవన్నీ చేసిన, లేదూ వారు ప్రామిస్ చేసినట్లుగా 160 టిఎంసిల కొరకు ఇన్‌వెస్టిగేషన్ చేయాలని చెప్పి ఒక జీ.ఓ. ఇచ్చారు. కనుక నేను మంత్రిగారిని ఇప్పుడు అడుగుతున్నాను ఇన్‌వెస్టిగేషన్ యొక్క ప్రస్తుత స్టేజ్ ఏమిటి? గౌ ముఖ్యమంత్రిగారు పదిసార్లు ప్రకటించారు. నేను కావాలంటే పేపర్ కట్టింగ్స్ మీకు ప్రజంట్ చేస్తాను. కనుక వారు ఇచ్చిన హామి ప్రకారం మీరు డిసెంబరులో పనులు స్టార్ట్ చేస్తామన్నారు. ఇన్‌వెస్టిగేషన్ ఎంత వరకు వచ్చింది? దానిపైన ఎప్పటిలోగా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తారు? ఎప్పటిలోగా టెండర్సు కాల్‌ఫర్ చేస్తారో తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, నిన్న మీరు చూసారు. **గోదావరి పైన డిబేట్ జరిగింది. గోదావరిలో ఉన్నటువంటి వాటర్ పైన, ముఖ్యంగా వెనుకబడ్డ ప్రాంతాలలో చేపడుతున్న ప్రాజెక్టులేమిటి? ఏ ప్రాజెక్టులలో వాటర్ ఉంది? ఇన్ని జిల్లాలకు వాటర్ వస్తుందని ఉందా?** ఎక్సెప్ట్ ఎల్లంపల్లి మీరు ఏదీ చేపట్టడం లేదు. మేము ఏదైనా మాట్లాడితే ప్రాంతీయ తత్వం గురించి మాట్లాడుతున్నారు, పదవులు పోయాయి కాబట్టి మాట్లాడుతున్నారు అనే ధోరణితో వాళ్లు ఉన్నారు. 320 టి.యం.సిలకు సంబంధించి పోలవరం ప్రాజెక్ట్ అక్కడ స్టార్ట్ అయ్యింది. ప్రాజెక్ట్ కాకముందే కాలువలు త్రవ్వుతున్నారు. ప్రాణహిత గురించి ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి. ఇది జీవన్మరణ సమస్య. ఈ ప్రాంతానికి ఈ నీరు కూడా రాకపోతే వేరే అవకాశమే లేదు. అటువంటి ప్రాజెక్టును చేపడతామని, డిసెంబర్‌లో పనులు చేస్తామని మాట ఇచ్చారు. ఆ విధంగా లేదు. ఇప్పుడేమో ఎల్లంపల్లికి మాత్రమే అని ముఖ్యమంత్రి గారు చెప్పారని వారు చెపుతున్నారు. It is very important project.

నలభై నుండి యాభై వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులన్నీ టేకప్ చేసి ఈ ప్రాంతానికి వచ్చే సరికి సెంట్రల్ ప్యాకేజ్ క్రింద పడేస్తామని చెబుతున్నారు. అన్నీ పేపర్లలో కూడా వచ్చాయి. అసలు ఈ ప్రాజెక్టులు ఎప్పటిలోగా టేకప్ చేస్తారు? అసలు పరిస్థితి ఏమిటి? ఇది వదిలిపెట్టేసి, ఉన్న నీళ్లను లిఫ్ట్ ద్వారా తీసుకెళ్లి, గోదావరి నుండి కృష్ణా లో కలుపుతామంటారు, అసలు పరిస్థితి ఏమిటి? ఎప్పటి లోగా చేస్తారు? పదే పదే చెబుతూ వచ్చారు. ముఖ్యమంత్రి గారు

రియాక్ట్ కావాలని చెబుతున్నాను.

స్పీకర్ సార్, ఒక విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి తేదలచుకున్నాను. ఒకటి, ఎవరైనా ఈ ప్రాంతం గురించి మాట్లాడితే, ఇంతకు ముందు మీరేం చేశారని, పదవులు లేనపుడు ఈ విధంగా మాట్లాడుతున్నారని చెప్పడం దారుణం.

రెండవది, మా పీరియడ్‌లో లెక్కలతో సహా చెబుతాము. ఖర్చు చేసిన ప్రతి రూపాయిలో తెలంగాణాకు ఒక్క పైసా ఎక్కువ పెట్టామే గాని, తక్కువ పెట్టామని అంటే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటాను. I am challenging. 9 సంవత్సరాల కాలంలో చేసిన ఖర్చులో తెలంగాణా ప్రాంతానికి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన ఖర్చులన్నీ ఫైనాన్సు మినిస్టరు గారి వద్ద ఫిగర్సు ఉన్నాయి. అందులో తెలంగాణాకు రావలసిన దానిలో ఒక్క పర్సంట్ తక్కువ వచ్చినా నేను శాశ్వతంగా రాజకీయాలనుంచి తప్పుకుంటాను. ముఖ్యమంత్రి గారిని నిరూపించమనండి. కాకపోతే మీ ప్రాధాన్యతలు ఒకటి, మా ప్రాధాన్యతలు ఒకటి. మీ ప్రాధాన్యత ప్రకారం మీరు ఇరిగేషను ప్రాజక్టులు తీసుకుంటున్నారు. ఈ ప్రాధాన్యతలలో అన్యాయం జరుగుతోందని, ఆ కోణంలో చెబుతున్నాను. అది ఖచ్చితంగా నిరూపిస్తాను. ముఖ్యమంత్రి గారిని రిక్వెస్టు చేస్తున్నాను. మీరు చెప్పిన, ఇచ్చిన ఫిగర్సు ప్రాజెక్టు వారీగా చెప్పమని డిమాండు చేస్తున్నాను. ప్రాంతాల వారీగా ప్రాజెక్టు డీటెయిల్సు ఇవ్వమనండి. ఎన్ని ప్రాజెక్టులు ప్రారంభించారు? ఎన్నిటికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్సు ఇచ్చారు. ఎన్ని వర్కు ఆన్‌గోయింగ్ జరుగుతున్నాయి? ఎంత ఖర్చు చేశారో చెప్పమని పదే పదే అడుగుతున్నాను. ఏవో కాగితాలు తీసి చెప్పేసి కూర్చుంటున్నారు. ముఖ్యమంత్రి గారే చెప్పారు.

# గోదావరి జలాలు

09-12-2005

అధ్యక్షా, గోదావరి వాటర్‌పైన రెండు జల విద్యుత్ ప్రాజెక్టులు తీసుకోవడానికి అవకాశం ఉందని మేము అధికారంలో ఉన్నప్పుడు గోదావరి వాటర్ యుటిలైజేషన్ ఆథారిటీ స్పెసిఫిక్‌గా ఐడెంటికేషన్ చేయడం జరిగింది. ఏరియాస్ ఐడెంట్‌ఫై చేసి ఇన్‌వెస్టిగేషన్స్ స్టార్ట్ చేయడం జరిగింది. దుమ్ముగూడెం, సింగరెడ్డిపల్లిలో హైడ్రో ప్రాజెక్టులు కడితే 700 మెగావాట్లు పైన జల విద్యుత్ వచ్చే అవకాశం ఉందని చాలా స్పష్టంగా అధికారులు చెప్పడం జరిగింది. దుమ్ముగూడెం పైన టోటల్‌గా సర్వే చేయడం జరిగింది. దీనిపైన డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయడం జరిగింది. డిపిఆర్ తయారు చేయాలంటే ఎంత టైమ్ పడుతుందో అందరికీ తెలుసు. దాని ప్రకారం 352 మెగావాట్సు, ఎకరం రూ.3165 కోట్లతో మనం జల విద్యుత్ ప్రాజెక్టు దుమ్ముగూడెంలో తీసుకోవడానికి అవకాశం ఉంది. దానికి సంబంధించి ఆస్ట్రియన్ గవర్నమెంట్ ఎయిడ్ వస్తుందంటే ఆరోజు ఆ గవర్నమెంట్ నెగోషియేషన్ చేసింది. ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత స్టిల్ టుడే ఏ ఒక్క ప్రోగ్రెస్ జరగలేదు. డిపిఆర్ కంప్లీట్ అయిన తరువాత ఎనీ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్, జపనీస్ సంస్థ వారు, అనేక సంస్థల వారు ఎయిడ్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. జవాబులో మినిస్టరుగారు ఇన్ ప్రిన్సిపుల్ క్లియరెన్సు వచ్చిన తరువాత దుమ్ముగూడెం పవర్ ప్రాజెక్టు కడతామని అంటున్నారు. ఈ రోజు రాష్ట్రంలో చేపడుతున్న 26 ఇరిగేషన్ ప్రాజెక్టులలో మూడు ప్రాజెక్టులకు తప్ప వేటికి క్లియరెన్సులు లేవు. అయినప్పటికి ఆ ప్రాజెక్టులను ఎలా చేపడుతున్నారు? వీటిని ఎందుకు చేపట్టడం లేదు? గోదావరి ప్రాజెక్టును ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? ఏదైనా అంటే ప్రాంతీయ తత్వం, అంటున్నారు. Is it not the negligence on the part of the Government? రెండు ప్రాజెక్టులకు 700 మెగావాట్స్,

200 పర్ డే అంటే మామూలు విషయమా?

మీకు అసలు ప్రాజెక్టు చేపట్టకూడదని ఉంటే దానికి మా వద్ద జవాబు లేదు. టోటల్‌గా ఇది హైడ్రోపవర్ జనరేషన్. గోదావరిలో ఈ పాయింట్‌లో నీరు పుష్కలంగా ఉంది. రెగ్యులర్ పవర్ జనరేషన్‌కు అవకాశం ఉంది. డిపిఆర్‌లో వయబిలిటీ కాకుండా ఫైనాన్సు చేస్తామని ఇన్‌స్టిట్యూషన్సు ముందుకు వచ్చాయి. you find out from your APGENCO, వారు చేపట్టకపోతే మేము చేపడుతామని చెప్పింది. అది వయబుల్ ప్రాజెక్టు అని చెప్పింది. గోదావరి పైన మిగతా మెట్ట ప్రాంతాలకు లిఫ్ట్ తప్ప వేరే అవకాశం లేదు. ఏదైనా అంటే రాజకీయం అంటారు. డిపిఆర్ ప్రిపేర్ అయి నాలుగు సంవత్సరాలు అయింది. దీనికి సంబంధించి కమిటీ వేశారు. దాని గురించి మాట్లాడడం లేదు. ఆస్ట్రియన్ గవర్నమెంట్ ఎపిఇటి సంస్థ ద్వారా ఇచ్చిన దానికి కృష్ణా ప్రాజెక్టు కమీషనర్ హరిష్‌కుమార్ అధ్యక్షతన స్టడీ చేయమన్నారు. ఇంకొకరిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను స్టడీ చేయమన్నారు. కాగితాలన్నీ అటూ ఇటూ పంచిపెట్టారు. ఒకరు మూడు వేలు అంటున్నారు. లేదు అంతకంటే తక్కువ అంటున్నారు. ఇన్‌స్టిట్యూషన్స్ మేము చేపడతామని అంటున్నారు. ప్రయివేటు వారు మేము చేపడుతామని అంటున్నారు. ఇన్ని విధాలుగా అవకాశాలుంటే అసలు చేపట్టకూడదనే ఇంటెన్షన్ ఉందా? టైమ్ లేకనా? ఇవి రెండు నీటితో తయారు చేసే హైడెల్ ప్రాజెక్టులు ఎవరైనా వదిలిపెడతారా? బ్యాక్‌వర్డ్ ఏరియాలో తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. ఈయన మంచి మిత్రులు అంటున్నారు. నేను 700 మెగావాట్సు అన్నారు. వారు 500 మెగావాట్సు అన్నారు. వాటిని ఎప్పుడు చేపడుతున్నారో చెప్పమనండి. లాస్ట్ ఐదు సంవత్సరాలలో ఐడెంటిపై చేయడానికి ఇన్ని సంవత్సరాలు పడుతుందా? (అంతరాయం)

డిపిఆర్ ప్రిపేర్ అయింది. మాకున్న లేటెస్ట్ ఇన్‌ఫర్మేషన్ ప్రకారం పోలవరం హైట్ మూలంగా బాక్ వాటర్ రావడంతో దీని కెపాసిటీ తగ్గించి ఇది వయబుల్ కాదని చెప్పడానికి చూస్తున్నారని తెలిసింది. అది ఎంతవరకు కరక్ట్? ఈ రెండు ప్రాజెక్టులను ఎప్పటిలోగా చేపడుతున్నారు? లిఫ్ట్ కావాలి కనుక ఈ రెండింటిని టోటల్‌గా ఇరిగేషన్ దానిలో ప్రొటెక్ట్ చేసి వచ్చే పవర్‌ను లిఫ్ట్‌కు వాడాలని సంకల్పించాము. ఆ పద్ధతిలో కొనసాగుతున్నారా? జెన్‌కో ద్వారా చేపడుతారా? లేదా ప్రయివేటు వారికి ఇచ్చే ఆలోచన ఉందా? ఎప్పటిలోగా ఈ రెండు ప్రాజెక్టులు చేపడుతారో తెలపాలని కోరుతున్నాను.

# లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు

15-12-2005

అధ్యక్షా, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతానికి నీరు రావడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు విషయంలో మేము కొన్ని పనులు చేశాము. ప్రభుత్వం ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని అనుకొంటున్నందుకు హర్షిస్తున్నాము. ఐదు వేల క్యూసెక్కుల నీరు రావడానికి ఒరిజినల్‌గా కన్సీవ్ చేసింది ఉందా? లేదా? నేను రాజకీయం చేయడం లేదు. straightaway, I am putting this question to the Minister. స్పెసిఫికేషన్స్ కాకుండా.. సభలో వచ్చే ముఖ్యమైన అంశాలపై మా టి.డి.ఎల్.పి.లో కూర్చొని బ్రీఫింగ్ తీసుకొంటాము. We are not technical experts. కాబట్టి, నిన్న టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌తో రెండు గంటలు కూర్చొని చర్చించాము. అక్కడ వారు డాక్యుమెంట్ ఒకటి చెపుతున్నారు. టెండర్ స్పెసిఫికేషన్ ఒకటి చెపుతున్నారు, ఎగ్జిక్యూషన్ ఒక విధంగా చేస్తున్నారు. నాలుగు వందల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు బెనిఫిట్ అవుతోంది. The entire project నే దెబ్బతీస్తున్నారు. లాంగ్‌రన్‌లో ప్రాజెక్టు దెబ్బతింటుదని మమ్మల్ని కన్విన్స్ చేశారు. టైమ్ లేదు కాబట్టి ఆ విషయాలన్ని చెప్పలేకపోతున్నాను. ప్రాజెక్టు ఆన్ గోయింగ్ పనులు జరగాలని నేను కోరుకొంటున్నాను. ఈ కాంట్రాక్టర్ల కక్కుర్తి కోసం, వారి కమీషన్స్ కోసం, వారు దోచుకు తినడానికి, ఈ సిస్టమ్‌లో ఉన్న వీక్‌నెసెస్ వాడుకోడానికి, కొంత మంది అధికారుల సహాయంతో అటువంటి పనులు చేస్తున్నారన్నది వాస్తవం. ప్రజాప్రతినిధులకు ఎవరు సహకరిస్తున్నారన్న సంగతి జిల్లాలో, రాష్ట్రంలో కోడై కూస్తున్నది. మూడు వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులో, టెక్నికాలిటీస్‌ని అడ్డం పెట్టుకొని బహిరంగంగా అన్యాయాలు జరుగుతున్నాయి. కాబట్టి మీ సమక్షంలో ఫైల్స్ పెట్టమనండి. రికార్డెడ్ ఎవిడెన్సెస్‌తో సహా మేము ప్రూవ్ చేస్తాము. ముఖ్యమంత్రి గారు సాటిస్‌ఫై అయితే, ఏమి జరుగుతోంది అనే విషయం కూడా వారు తెలుసుకోవచ్చు. ఎన్నో సంవత్సరాలుగా వెనుకబడిన ప్రాంతానికి నీరు అందించడానికి రూపొందించిన ప్రాజెక్టుని కాంట్రాక్టర్ల కక్కుర్తితో పాడు చేస్తున్నారు. ఫైల్స్ స్పీకర్‌వద్ద పెట్టమనండి.

16-12-2005

# దేవాదుల ప్రాజెక్టు

స్పీకర్‌సార్, నాలుగు జిల్లాలకు బెనిఫిట్ అయ్యే ప్రాజెక్టు ఇది. మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టు వర్క్స్ కూడా స్టార్ట్ చేయడం జరిగింది. వారు వచ్చిన తరువాత కూడా దానిని కంటిన్యూ చేసి, రెండు సంవత్సరాల లోపల పూర్తి చేసే ప్రాజెక్టుల లిస్టులో పెట్టారు. కాని ఈ ప్రాజెక్టు పనుల ప్రోగ్రెస్‌ను ఒకసారి చూస్తే, ఇంతవరకు 35 శాతం పనులు కూడా జరగలేదు. 135 కి.మీ. పైప్‌లైన్ల లేయింగ్ జరగవలసి ఉండగా, 53 కి.మీ. కూడా సరిగా జరగలేదు. అదే విధంగా పనులు లోపభూయిష్టంగా జరుగుతున్నాయంటూ నాణ్యత విషయంలో అనేక ఆరోపణలు వస్తున్నాయి. పైప్‌లైన్లను కూడా సరిగా టెస్టు చేయకుండా వేస్తున్నారని పత్రికల్లోనూ, అదే విధంగా ముఖ్యమంత్రిగారి పర్యటన సందర్భంగా కూడా ప్రస్తావనకు వచ్చింది. అదే విధంగా మినిస్టర్‌గారిని అడుగుతున్నాను. 50 టిఎంసిల నీటిని అందించే విధంగా మొదట్లో దీనిని ప్లాన్ చేయడం జరిగింది. ఆ విధంగా ఫేజ్ 1, ఫేజ్ 2 తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఇప్పుడు ఫేజ్ 1 వర్క్స్ మాత్రమే జరుపుతున్నారు. ఫేజ్ 2 వర్క్స్‌ను మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఫేజ్ 1, ఫేజ్ 2 మొత్తం కలుపుకుని పదకొండున్నర టిఎంసిలకే నీటిని కుదిస్తున్నారు. ఆ విధంగా 50 టిఎంసిల నీటిని మీరు కుదించడం జరుగుతున్నది. ఒరిజినల్‌గా కన్సీవ్ చేసినట్లుగా 50 టిఎంసిల కంటే ఎందుకు కుదిస్తున్నారు? అక్కడ నీరు పుష్కలంగా ఉంది. మరో 50 టిఎంసిల నీటిని తీసుకోవడానికి మీరు కన్‌ఫైన్ అయి ఉన్నారా? తగ్గిస్తే ఏ కారణం చేత తగ్గిస్తున్నారు? జరుగుతున్న పనుల్లో కూడా నాణ్యత విషయమై ఆరోపణలున్నాయి. టైమ్ లేదు కాబట్టి నేను ఆ డిటెయిల్స్‌లోకి పోవడం లేదు. టెక్నికల్ డిటెయిల్స్ చాలా అందులో ఉన్నాయి. వాటి మీద ఏమి చర్యలు తీసుకుంటునారు? ప్రాజెక్టును అనుకున్న విధంగా as it is గా రెండు సంవత్సరాల కాలంలో పూర్తి చేయడానికి మీరు ఇంకా ఏమి చర్యలు తీసుక పోబోతున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

# శ్రీపాదసాగర్ ప్రాజెక్టు (ఎల్లంపల్లి)

**2-3-2006**

అధ్యక్షా, మా క్వొశ్చన్‌ను ఫైనాన్స్ మంత్రిగారు కూడా వింటే బాగుంటుంది. ఎందుకంటే నిన్న మేము చూశాము. బ్రహ్మాండంగా 10 వేల కోట్ల రూపాయలు ఇచ్చినాము అపర భగీరధులు అని చెప్పారు. ఈ 10 వేల కోట్లు రూపాయలు ఎటుపోతున్నాయి? ఈ యొక్క శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్సు ఫేజ్ 2 లోపల టెండర్స్ కాల్ చేసి వాళ్లు 14వ తారీఖున టెండర్స్ రిసీవ్ చేసుకున్నారు. ఇంటర్నల్ బెంచి మార్కు అని చెప్పి దానికి మొత్తం 1344 కోట్ల రూపాయలు ఇంటర్నల్ బెంచి మార్క్ క్రింద ఇంటర్‌నెట్‌లో పెట్టినారు. ఇంకా ఇంటర్‌నెట్‌లో టెండరు ఫారాలు ఏ విధంగా వున్నాయి? ఇంటర్నల్ బెంచి మార్క్‌కు సంబందించి పర్టిక్యులర్స్ 1344 కోట్ల రూపాయలు కూడా ఉన్నది. దానిపైన టోటల్ డీటెయిల్స్ ఇచ్చారు. ఏ వర్క్‌లో ఏ విధంగా ఈ యొక్క 1344 కోట్ల రూపాయలు వచ్చింది చెప్పారు, చెప్పిన తరువాత మళ్లీ వెంటనే దానిని ఛేంజ్ చేశారు. దానికి కారణం ఏమిటి అంటే 17వ తారీఖు నాడు ఇ.ఇ., ఎస్.ఇ.కి లెటరు వ్రాస్తూ ఈ విధంగా సి.ఇ.గారు నాతో మాట్లాడినారు టెలిఫోన్‌లో 4.30 గంటలకు మాట్లాడినారని టైమ్ కూడా మెన్షన్ చేశారు. ఐబిఎం ఎస్టిమేట్ కాస్ట్‌లో వాళ్లు 1737 కోట్ల రూపాయలకు పెంచమని చెప్పారని ఆ విధంగా మీరు పెట్టాలని చెప్పి వాళ్లు ఒక లెటరు రాస్తారు. 18వ తారీఖునాడు వెంటనే దానిని 1344 కోట్ల రూపాయలు ఉన్న ఎస్టిమేటెడ్ కాస్ట్‌లో అదే వర్క్, అదే పనికి 1737 కోట్ల రూపాయలు ఉన్నట్లుగా దానిని సవరించారు. సవరించేసి టెండర్స్ ఓపెన్ చేశారు. టెండర్స్ ఓపెన్ చేసి ఆ టెండర్స్ యాక్సెప్టు చేసి 1737 కోట్ల రూపాయలకి యాక్సెప్టు చేసుకుంటూ 31వ తారీఖున వెంటనే అగ్రిమెంటుకు ఎంటర్ అయిపోయినారు. మరునాడు 42 కోట్లరూపాయలు అడ్వాన్సు కూడా ఇచ్చివేశారు. ఈనాడు మేము అన్ని చాలా

జాగ్రత్తగా చేస్తున్నాము, చాలా బ్రహ్మాండంగా చేస్తున్నామని చెబుతూవుంటే ఒకేఒక టెండరులో 3 రోజుల్లో 381 కోట్ల రూపాయలకు పెంచివేసి మరి ఏ విధంగా ఇచ్చినారో మంత్రిగారు మనకు చెప్పాలని చెప్పి నేను రిక్వెస్టు చేస్తున్నాను. మినిష్టర్ రిప్లయి చూస్తే ఒక విషయం చెప్పారు. లాస్టు వర్డు ఏమి అన్నారు అంటే There is no increase in the internal bench mark. తమరి దగ్గర వున్నది. ఇన్‌క్రీజ్ లేదు అని అంటూ మీరు నెట్‌లో పెట్టిన దానికి అది కూడా సి.ఇ.గారు రాసినటువంటి ఒక లెటరు కాపీ మా దగ్గర వున్నది. దానిని ఎట్లా ఇన్‌క్రీజ్ చేయమని చెప్పారో వారు చెప్పినారు. వెంటనే మరునాడు దానిని 1737 కోట్ల రూపాయలు క్రింద మార్చి వేసినారు. ఈవెన్ టెండర్స్ యాక్సెప్టు చేసేసి అంటే దీని ప్రకారంగా స్పష్టంగా అర్థం అవుతుంది ఏమంటే ఎవరైతే కాంట్రాక్టరుగారు వాళ్లు ఏవిధంగా అయితే ఎస్టిమేట్ కోడ్ వాళ్లు టెండరులో చేస్తారో, వాళ్లు వీళ్ళకు కాపి పంపించినారు. మీ యొక్క ఇంటర్నల్ బెంచిమార్క్‌ను ఇదే పద్ధతిలో పెట్టుకోండి అంటూ వాళ్లు కాపీ పంపించారు. తరువాత దాని ప్రకారం ఇంటర్నల్ బెంచి మార్క్ చేసి మళ్లీ రేపు ఏదన్నా క్వొశ్చన్ వేస్తారు, ఏదైనా గొడవ అయిపోతుందని చెప్పి ఇంటర్నల్ బెంచి మార్క్ ఒకే ఒక రాత్రి (అంతరాయం) ఓ.కే. మీరు చెప్పండి. జవాబు చెప్పిన తరువాత ఎట్లా సమర్థించుకుంటారో?

మినిస్టర్‌గారు ఒక విషయం చెబుతున్నారు. మొత్తం ఆయకట్టు 1,36,000 ఎకరాలనుండి 2 లక్షల ఎకరాలకు పబ్లిక్‌నుండి రిప్రజెంటేషన్స్ వచ్చినందుకు మార్చటం వలన ఆ కెపాసిటి పెంచటం వలన ఈనాడు ఈ బిడ్స్ మార్చటం జరిగిందని చెప్పటానికి ప్రయత్నం చేస్తున్నారు. దీనిని పెట్టేప్పుడే 2 లక్షల ఎకరాలను స్పష్టంగా మెన్షన్ చేశారు. రెండవ విషయం ఏమంటే రూ.1344 కోట్లకు సంబంధించి మినిస్టర్‌గారు ఏమి చెబుతున్నారంటే మాయొక్క ఎస్.ఇ.గారు తప్పుగా ఎంటర్‌చేశారు, రూ. 1700 కోట్లకు బదులుగా రూ. 1300 కోట్లు అని పెట్టారని చెబుతున్నారు. అధ్యక్షా, ఒకవేళ టైపింగ్ మిస్టేక్, తొందరపాటు వల్ల ఫిగర్ మార్చబడి ఉంటే దాన్ని మేము కూడా అర్థంచేసుకోగలిగేవారము. రూ. 1344 కోట్లు మొదట్లో వీరు ఎస్టిమేట్ కాస్ట్‌గా పెట్టారో దానికి డీటెయిలింగ్ కూడా ఇచ్చారు. ఏ వర్క్‌కు ఎంత అవుతుంది, పంప్ హౌస్‌కు ఎంత, మిసిలేనియస్‌కు ఎంత, క్రాస్ డోర్స్‌కు ఎంత, ఎక్స్‌కవేషన్‌కు ఎంత, సైట్ క్లియరెన్స్‌కు ఎంత అనే డీటెయిల్స్ చెబుతూ టోటల్‌గా రూ. 1344 కోట్లని ఇచ్చారు. డీటెయిల్స్ లేకుండా ఫిగర్స్ తప్పుపడి ఉంటే ఇదేదో పొరపాటున ఫిగర్స్ తప్పుపడ్డాయని చెప్పటానికి వీలుంటుంది. ఆవిధంగా కాకుండా ఇంత డీటెయిల్డ్‌గా ఎస్టిమేట్స్ అన్నీ ఉన్నాయి. ఇంటర్నల్ బెంచ్ మార్క్‌కు కావలసిన ఎస్టిమేట్స్ చాలా డీటెయిల్డ్‌గా ఉన్నాయి. 2 లక్షల ఎకరాలకు సంబంధించిన ఎస్టిమేట్ ఇది. దానిని మరలా మార్చిన తరువాత డీటెయిలింగ్ మరలా ఇచ్చారు. రూ. 1757 కోట్లకు మార్చినప్పుడు ఆ డీటెయిలింగ్ కూడా ఇచ్చారు. దానికి, దీనికి డిఫరెన్షియేషన్ కూడా నేను చూపిస్తాను. వారేమి చెబుతున్నారటే పంప్‌హౌస్‌కు అక్కడ రూ. 17 కోట్లు ఉంటే ఇక్కడకు వచ్చేసరికి రూ. 40 కోట్లకు మార్చారు. అక్కడ ఉన్న హెడ్స్‌వారీగా అన్నింటినీ మార్చారు. వీరేమో అసలు రూ. 1344 కోట్లు టెండర్ ఇచ్చేప్పుడు మా ఎస్.ఇ.గారు పొరపాటున వేశారని అంటున్నారు. రూ. 1344 కోట్లకు ఎట్లా నిర్ణయానికి వచ్చారనే పర్టిక్యులర్స్ అన్నీ డీటెయిల్డ్‌గా

ఇక్కడ ఉంటే అదే పర్టిక్యులర్స్‌ను రూ. 1700 కోట్లకు మార్చేప్పుడు ఈచ్ హెడ్‌వారీగా, ఒకసారి నాలా క్లియరెన్స్‌కు, రోడ్లు వేయటానికి అక్కడ రూ.10 కోట్లు ఉంటే రూ.16 కోట్లు వేశారు. అదే విధంగా సైట్ డెవలప్‌మెంట్ కోసం రూ. 141 కోట్లు వేశారు. ఈ విధంగా ఇంత డీటెయిల్డ్‌గా ఇచ్చి, మీరు రూ. 1300 కోట్లకు ఇచ్చేప్పుడు డీటెయిల్డ్‌గా ప్రతి వర్క్‌కు ఎంత అనే డీటెయిల్స్ ఇచ్చి ఇప్పుడు పొరపాటు అయిపోయింది, అదేదో పొరపాటున వేశారు, దానిని సవరిస్తున్నామని చెప్పటం ఏవిధంగా సబబు? పట్టపగలు దోపిడిచేస్తూ రూ. 391 కోట్లు తేడా చూపిస్తున్నారంటే అసలు డిపార్ట్‌మెంట్‌ను వీరు నడుపుతున్నారా, కాంట్రాక్టర్స్ ఎంత కోట్ చేయదలచుకుంటే అంత కోట్ చేసుకుని ఆ డాక్యుమెంట్స్‌ను వీరికి పంపిస్తే ఇంటర్నల్ బెంచ్ మార్క్‌ను ఆ డాక్యుమెంట్స్‌కు అనుగుణంగా మార్చుకుంటున్న మహానుభావులు దీనిని సమర్ధించుకోవటానికి ప్రయత్నం చేస్తూ అదేదో పొరపాటైందని అంటున్నారు. పొరపాటు ఎట్లా అవుతుంది? మొత్తం కరస్పాండెన్స్‌కు సంబంధించిన ప్రూఫ్స్ ఉన్నాయి. పొరపాటు కావటానికి ఇంత డీటెయిల్డ్‌గా ఎస్టిమేట్స్ నెట్‌లో పెట్టారు. డీటెయిల్డ్ ఎస్టిమేట్స్‌లో చాలా ఐటమ్స్ ఉన్నాయి. కాలువలు, పంప్ హౌస్‌లు, సైట్ క్లియరెన్స్‌లు ఉన్నాయి. ఏదో ఒకచోట, సైట్ క్లియరెన్స్‌వద్దో, పంప్ హౌస్‌వద్దో రూ. 10 కోట్లు లేక రూ. 20 కోట్లు డిఫరెన్స్ పొరపాటున వచ్చిందంటే మనం ఒప్పుకోవచ్చు. కాని ఇక్కడ **డీటెయిల్స్ ఇచ్చిన తరువాత కూడా రాత్రికి రాత్రే మార్చి రూ. 400 కోట్లు పెంచి ఈరోజు పొరపాటు అయిపోయింది, దానిని సరిగా చూసుకోకుండా వేశారు, పొరపాటు చేసిన వ్యక్తి మీద, ఎస్.ఇ. మీద యాక్షన్ తీసుకున్నామంటున్నారు.** రూ. 400 కోట్లు మిగిలించారా? ఆఫీసర్‌మీద యాక్షన్ తీసుకుంటారు, పట్టపగలు దోపిడి చేయటం కాదా?

అధ్యక్షా, గౌరవ సభ్యులు అందరూ వింటున్నారు, వారేమంటున్నారంటే, మేము ఏకరేజ్ పెంచాము కనుక ఎస్టిమేట్స్ మారాయి, పొరపాటు జరిగిందని చెబుతున్నారు. ఏకరేజ్ తక్కువ వున్నప్పుడు కోట్ చేశారని చెబుతున్నారు. ఇంటర్నెట్‌లో పెట్టినటువంటి టెండర్ డాక్యుమెంట్స్ అధ్యక్షా శ్రీపాదసాగర్ స్టేజ్ టు మరియు స్టేజ్ వన్ వీటికి సంబంధించిన డాక్యుమెంట్స్ "టు ఇరిగేట్ టూ ల్యాక్ ఏకర్స్ అప్‌ల్యాండ్ ఏరియా ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్" తరువాత సార్ క్లియర్‌గా ఈ రు. 1344 కోట్లు రెండు లక్షల ఎకరాలను ఇరిగేట్ చేయడానికి టెండర్ అనేది క్లియర్‌గా ఇందులో మెన్షన్ వుంది. ఇది తప్పా? చెప్పమనండి. మళ్లీ రెండు లక్షల ఎకరాలకు రు. 1757 కోట్లకు మార్చినప్పుడు అప్పుడు అదే సేమ్ స్కీమ్ కోసమని చెప్పి "టు ఇరిగేట్ టు ల్యాక్ ఏకర్స్ ఇన్ అప్‌ల్యాండ్ ఏరియాస్ ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్" అని చెప్పారు. ఇది ఎట్లా అధ్యక్షా? మీకు తెలియకుండా ఎట్లా సాధ్యమవుతుంది? ఒకవేళ మీరు లక్షా 36 వేల ఎకరాలకు బదులుగా రెండు లక్షలకు మార్చినప్పుడు ఈ కాస్ట్ పెరిగిందని చెబుతున్నారు. మరి రు. 1344 కోట్లకు ఇచ్చిన టెండర్ డాక్యుమెంట్‌లో క్లియర్ కట్‌గా రెండు లక్షల ఎకరాలకు అని చెప్పడం జరిగింది. అదే కరీంనగర్ డిస్ట్రిక్ట్‌కు చెందిన అదే ప్రాజెక్టుకు రు. 1757 కోట్లు అని పెట్టబడింది. అదే ప్రాజెక్టుకు..ఇది ఎట్లా సాధ్యం సార్?(అంతరాయం)

స్పీకర్ సర్, ఏ విధంగా మనలను తప్పుదోవ పట్టిస్తున్నారో చూడండి, వారు జవాబు

ఏమి చెబుతున్నారు అధ్యక్షా? లక్షా 36 వేల ఎకరాలకు సంబంధించి వారు జవాబులో ఏమి చెబుతున్నారంటే రు. 935 కోట్లు అంటున్నారు. ఈ లక్షా 36 వేల ఎకరాలకు సంబంధించి మనకు కావలసిన ఫెసిలిటీస్ కోసం ఖర్చుచేయడానికి రూ. 935 కోట్లకు చేశామని చెబుతున్నారు. ఇంకొక జవాబులో ఏమి చెప్పారు అధ్యక్షా? ఈ లక్షా 36 వేల ఎకరాలకు సంబంధించి దానికే రూ. 1344 కోట్లు అయిందని చెప్పి తరువాతేమో రెండు లక్షల ఎకరాలకు పెంచడం వల్ల దానిని రూ. 1757 కోట్లకు చేశామని చెప్పారు. ఈ విధంగా కాంట్రడిక్టరీగా ఒకవైపు జవాబులో చెప్పారు. ఈ రూ. 1344 కోట్లకు సంబంధించి డీటెయిలింగ్ మా దగ్గర వుందని చెప్పగానే దానిని లక్షా 36 వేల ఎకరాలకు చేశామని మాట మార్చారు. ఈరోజు ఒక లక్షా 36 వేల ఎకరాలు కాదండీ టెండర్ డాక్యుమెంట్‌లో క్లియర్‌కట్‌గా రెండు లక్షల ఎకరాలకు అని మెన్షన్ చేయబడ్డది, ఆరెండు లక్షల ఎకరాలకే రూ. 344 కోట్లు అని చెప్పి ఈచ్ వర్క్‌వైజ్ డీటెయిలింగ్ ఇచ్చారు, ఆ తరువాత ఇక్కడ కాంట్రడిక్టరీగా రూ. 1757 కోట్లకు కోట్ చేశారు కనుక ఇది చాలా ఎక్కువగా వుంది కాబట్టి బయట పడుతుందన్న ఉద్దేశంతో ఆ సి.ఇ.కి చెప్పి ఆ కాంట్రాక్టర్‌కు అనుకూలంగా ఇంటర్నల్ బెంచ్ మార్క్ మార్చేశారు. ఇది వాస్తవం అధ్యక్షా వీటికి సంబంధించిన డాక్యుమెంట్స్ అన్నీ మా దగ్గర వున్నాయి. కాదని చెప్పి వారు ఆర్గ్యుమెంట్స్ చేస్తుంటే మీరు ఏవిధంగా ఒప్పుకుంటారు? చెప్పండి సార్?

స్పీకర్ సార్, ఇది బాధ్యత గల హౌస్. రూ. 400 కోట్లు దుర్వినియోగం అయిందని మేము రుజువులతో సహా చాలా స్పెసిఫిక్‌గా చెప్పాం. ఛాలెంజింగ్‌గా చెబుతున్నాం, దానికి సంబంధించిన వివరాలను డాక్యుమెంట్స్‌తో సహా ప్రొడ్యూస్ చేస్తున్నాం.

రూ. 1344 కోట్లతో కంప్లీట్ కావలసిన ప్రాజెక్టు కాస్టను వీళ్లు రూ. 1737 కోట్లకు పెంచారు. దానికి సంబందించిన పూర్తి వివరాలు మా దగ్గర వున్నాయి. కాని రూ.1344 కోట్లేనని వీళ్లు బుకాయిస్తున్నారు. రెండు లక్షల ఎకరాలకు నీరందించేందుకు సంబంధించిన ఖర్చు రూ. 1344 కోట్లు అని మెన్షన్ చేయబడింది ఆ డాక్యుమెంటులో. ఆ డీటెయిల్స్ కూడా వున్నాయి. అదే రెండు లక్షల ఎకరాలను నీరందించడానికి అయ్యే ఖర్చును రూ.1737 కోట్లకు పెంచి, ఇమ్మీడియేట్‌గా హైదరాబాద్‌లో వీళ్లంతా మాట్లాడుకుని తర్వాత అక్కడకి ఇన్ఫర్మేషన్ ఇప్పించి, దాన్ని చూపించి ఇంటర్నల్ బెంచ్‌మార్క్‌ను మార్పించారు. టెండర్‌ను ఇమ్మీడియేట్‌గా యాక్సెప్ట్ చేయించి, రూ. 1737 కోట్లకు యాక్సెప్ట్ చేయించి రూ. 42 కోట్లు ఇమ్మీడియేట్‌గా అడ్వాన్స్ ఇచ్చారు. ఇంత బహిరంగంగా దోపిడీ జరుగుతుంటే, First of all I want to ask you one question Sir. మీరు అనేక సందర్భాలలో గవర్నమెంటు ఇచ్చిన జవాబుల విషయంలో జోక్యం చేసుకుని ఏమన్నా వుంటే క్లారిఫై చేశారు. Now are you satisfied with the reply given by the Minister? పట్టపగలే ఇంత లూటీ జరుగుతుంటే, ప్రభుత్వం ఇచ్చిన జవాబుతో మీరు సాటిస్‌ఫై అయ్యారా?

స్పీకర్ సార్, మా రిక్వెస్ట్ ఏమంటే, గవర్నమెంటు పొరపాటు చేయలేదని సమర్థించుకుంటున్నారు కదా, ఈ విషయానికి సంబంధించి జరిగిన కరస్పాండెన్స్, ఎస్టిమేట్స్

తదితర సమాచారమంతా మీ దగ్గర పెట్టమనండి. మా దగ్గర కూడా వాటికి సంబంధించిన కాగితాలు కొన్ని వున్నాయి. ఏ విధంగా కరస్పాండెన్స్ చేశారు, సిఇ ఏమి చెప్పారు, ఎస్.ఇ. ఏమి చెప్పారు, తర్వాత ఏవిధంగా మార్చారు, డాక్యుమెంట్స్‌ను తర్వాత ఏవిధంగా యాక్సెప్ట్ చేశారు తదితర సమాచారానికి సంబంధించిన రికార్డులను మీదగ్గర పెట్టమనంది, పరిశీలిద్దాం. సార్, వీళ్లు కాస్ట్ పెంచేసి ఇమ్మీడియేట్‌గా టెండర్ యాక్సెప్ట్ చేసి రూ. 42 కోట్లు అడ్వాన్స్‌గా ఇచ్చారు. ఈ సమాచారమంతా కూడా మా దగ్గర వుంది. మీ దగ్గర ఒకసారి సంబంధిత డాక్యుమెంట్స్ అన్నీ పెట్టమని చెప్పండి. ఫైనాన్స్ మినిష్టర్‌గారున్నారు, మిగతా వాళ్లంతా వున్నారు, వాళ్లను కూడా పిలవండి, రికార్డులను పరిశీలిద్దాం, వాస్తవాలు బయటకు వస్తాయి.

సార్, ఇంతకు ముందే మీరు చూశారు. నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం పాటుబడిన వ్యక్తులకు రూ. 5 కోట్లు ఇవ్వమని ప్రాధేయపడితే లేవని చెప్పారు. హాస్టళ్లలో చదువుకునే పిల్లలకు కనీసం ఒక పూట అన్నం పెట్టడానికి రూ. 20కోట్లు ఇవ్వమంటే ఏడుస్తున్నారు. అలాంటిది రూ. 400 కోట్లు ఒకే ఒక కాంట్రాక్ట్‌లో రాత్రికి రాత్రే కాజేసి ఈవిధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాన్ని మీరు కనీసం మందలించాల్సిందిపోయి ఇలా చేస్తే ఎలా సార్? ఏమి జరుగుతుందో తెలుసుకునే హక్కు మాకు లేదా? ఈ రాష్ట్ర ప్రజలకు లేదా? ఇదెవరి సొమ్ము అధ్యక్షా?

స్పీకర్ సార్, తమరిని ఇబ్బంది పెట్టాలని గాని, ఈ సభా సమయం వృథా చేయాలనే ఉద్దేశ్యం గాని మాకు లేదు. దయచేసి మా ఆవేదనను కూడా మీరు అర్థం చేసుకోవాలి. ఒక అపోజిషన్ పార్టీకి సమాచారం రావడానికి ఎన్ని ఇబ్బందులుంటాయో మీకు తెలియంది కాదు. గవర్నమెంట్ అయితే తనకు ఏ సమాచారం కావలన్నా తెప్పించుకోవచ్చు. మా దగ్గర రుజువులతో సహా సమాచారం వుంది. ఆ రుజువుల ప్రకారం రూ. 400 కోట్లను ప్రభుత్వం అవకతవలు చేసిందని డాక్యుమెంట్లతో, ఆధారాలతో మీముందుకు వచ్చాం. తమరేమన్నారంటే, డిమాండ్స్‌లో వివరంగా చర్చించవచ్చని అన్నారు. ఇంత కంటె వేరే డిస్కషన్ ఏముంటుంది సార్? అన్ని కాగితాలు ఇక్కడే వున్నాయి. వాళ్లు ఇచ్చే ఆన్సర్ ఆ విధంగానే వుంటుంది. డిమాండ్స్‌లో ప్రత్యేకంగా ఏదైనా సమాచారం వస్తుందనుకోవడం పొరపాటు. పొరపాటు చేయలేదని గవర్నమెంటు సమర్థించుకుంటోంది, పొరపాటు చేశారని మేము ఆధారాలతో సహా గట్టిగా చెబుతున్నాం. ఈనాడు మేము ప్రొటెస్ట్ చేసి కూర్చుంటే రూ. 400 కోట్లు స్వాహా చేసి తప్పించుకుంటారు. ఏదీ లేని వానికి రెండు నిముషాలు వింటే తర్వాత అయిపోతుందనే ధోరణి వారిలో వుంది. అందువల్ల దానికి ఒక కరెక్ట్ మెకానిజం వుండాలి. మా రిక్వెస్ట్ ఏమంటే, తాము పొరపాటు చేయలేదని, న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా చేశామని ప్రభుత్వం చెబుతోంది కదా, మరి అటువంటపుడు మీ దగ్గర సంబంధిత రికార్డులు పెట్టడానికి ఏమి ఇబ్బందని అడుగుతున్నాను.

# శ్రీపాదసాగర్ ప్రాజెక్టు (కొనసాగింపు)

**8-3-2006**

స్పీకర్ సార్, ఈరోజు ఒక ప్రధానమైన అంశంమీద చర్చ జరుగుతోంది. 2వ తారీఖునాడు ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు మంత్రిగారు జవాబు చెబుతున్నప్పుడు దానికి సంబంధించిన వివరాలను అడగటానికి తమరు అవకాశం ఇచ్చారు. క్లారిఫికేషన్స్ అడిగాము. మావద్ద ఉన్న సమాచారం సభముందు పెట్టాము. ప్రభుత్వమునుండి సరైన సమాధానం రాని కారణంగా గత నాలుగైదుసార్లు సభ వాయిదాపడటం, రెండు రోజులు మేము బయటకు వెళ్లటం, మమ్మల్ని బయటకు పంపటం, ఇవన్నీ చూశాము. ఈనాడు శ్రీపాదసాగర్ స్టేజ్-2, ఫేజ్-1కు సంబంధించిన టెండర్ కాంట్రాక్ట్ విషయంలో మావద్ద ఉన్న ఆధారాలన్నీ మీకు ఇచ్చాము. ఇప్పుడే మినిస్టర్‌గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారి సంతకం మాత్రం స్టేట్‌మెంట్‌లో లేదు. ముఖ్యమంత్రిగారు చూశారా లేక మంత్రిగారు చూశారా, ఎవరు ఆమోదించారు అనేది నాకు తెలియదు. దీనిపై స్టేట్‌మెంట్ ఇప్పుడు పెట్టారు, నోట్ పెట్టారు. దానిని పూర్తిగా తమరు ఒక్కసారి చదవాలి. ఒక సభ్యుని పేరు, నాయొక్క పేరు పదేపదే మెన్షన్‌చేస్తూ దానికి సంబంధించి ఎన్ని తిట్లు తిట్టాలో అన్నీ తిట్టారు. బహుశా ఒక శాసనసభ చరిత్రలో ఒక ప్రతిపక్షానికి సంబంధించిన సభ్యుని పేరు మెన్షన్‌చేస్తూ ప్రభుత్వం ఇచ్చే జవాబులో ఈవిధంగా ఇంత కోపం ప్రదర్శించిన సందర్భాలు నాకు తెలిసి లేవు. అనుభవజ్ఞులు రోశయ్యగారు ఉన్నారు, వారు చెప్పాలి.

మేము ప్రతిపక్షంలో ఉన్నాము. ప్రతిపక్షానికి సర్వాధికారాలు ఉన్నాయి. ప్రభుత్వధనం, ప్రజాధనం ఖర్చుచేసేప్పుడు ఎవరి ఇష్టానుసారం వారు ఖర్చుచేయటానికి అవకాశం లేదు, ఆవిధంగా చేయకూడదు. దానికి కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఉన్నాయి, చెక్స్ అండ్ బ్యాలెన్సెస్ ఉన్నాయి. ఒక పద్ధతి ప్రకారం ఖర్చుపెట్టాలనేందుకు మనవద్ద ప్రొసీజర్స్ ఉన్నాయి. కాని ప్రభుత్వం

అధికారం తమవద్ద చెప్పి అధికారాన్ని దుర్వినియోగం చేసి తన ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నదో అప్పుడు మా నోటీస్‌కు వచ్చిన విషయాన్ని సభముందు పెట్టటానికి, ప్రభుత్వం నుండి కూడా సరైన సమాచారం కావాలని కోరటానికి అవకాశం ఉన్నది. అది ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం యొక్క కీలకమైన పాత్ర. మేము అదే పాత్రను పోషించాము. ఆ పాత్ర పోషించినందుకు ఈ విధంగా కాంప్లిమెంట్ చేసినందుకు చాలా ధన్యవాదాలు. దానినెవరూ తప్పు పట్టటంలేదు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. కనీసం వారు చూశారా? ఒక సభ్యుని పట్టుకుని పదేపదే ప్రతి పేరాగ్రాఫ్‌లో తిట్టారు. తిట్టినా బాధలేదు. మాకు ఉన్న సమాచారం తెలిపాము. ఈయొక్క స్టేజ్-2, ఫేజ్-1లో ఇచ్చినటువంటి స్టేట్‌మెంట్ విషయానికి తరువాత వస్తాను. మన పెద్దలు చాలా అనుభవంతో చెప్పారు. తప్పుచేసిన వ్యక్తి ఆ తప్పును కప్పిపుచ్చుకోవటానికి పదేపదే తప్పులు చేస్తాడు. ఆ విధంగా గౌరవసభ్యులు ఒక్కసారి ఈ స్టేట్‌మెంట్‌ను చదివితే ప్రభుత్వం ఎంత కాంట్రడిక్టరీగా మాట్లాడుతుందో, ఒక పేరాగ్రాఫ్‌కు రెండవ పేరాగ్రాఫ్‌కు ఏవిధంగా తప్పుచేశారో తెలుస్తుంది. మేము కూడా అదే కోరుకుంటున్నాము. ఆ వాస్తవాలు తెలిసో, తెలియకో చాలా స్పష్టంగా చెప్పారు. ఆ స్టేట్‌మెంట్‌లో ఉన్న వాస్తవాలు ఏమిటో కూడా చెబుతాను. ఎల్లంపల్లి-శ్రీపాదసాగర్‌కు సంబంధించి మొదట్లో 1,36,000 ఎకరాలకు అంచనాలు వేశారు. మేము వేసిన క్వశ్చన్‌లో క్లియర్‌కట్‌గా అడిగాము. అంచనాలలో వ్యత్యాసం ఉంది, వాస్తవమా అని అడిగాము. దాని ప్రకారమే మినిష్టర్‌గారు జవాబిచ్చారు. 1,36,000 ఎకరాలకు రూ. 935 కోట్ల అంచనా విలువ అవుతుందని, లైన్ ఎస్టిమేట్ చెప్పారు. కాని తరువాత దానిని రూ. 1757 కోట్లకు మార్చామని వారు జవాబులో చెప్పారు. దానిపైన మావద్ద ఉన్న సమాచారం ఆధారంగా మేము ఒక కాగితం ఇచ్చాము. వారు 01-02-2005 నాడు 1,36,000 నుండి 2 లక్షల ఎకరాలకు పెంచాము కాబట్టి సహజంగానే అంచనాలు పెరుగుతున్నాయని పేర్కొంటూ 01-02-2005 నాడు 2 లక్షల ఎకరాలకు పెంచుతూ అమెండ్‌మెంట్ ఇచ్చారు.

ఆ విధంగా టెండర్ డాక్యుమెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. తరువాత టెండర్స్ కూడా ఇవ్వడం జరిగింది. తరువాత టెండర్స్ వేయడానికి ఆఖరు తేదీ కూడా నిర్ణయం చేశారు. డాక్యుమెంటేషన్ రు. 1366 కోట్లు అయితే 15వ తారీఖున ఓపెనింగ్ ఆఫ్ టెక్నికల్ బిడ్స్ కోసమని చెప్పి అక్కడున్న ఎస్. ఇ. గారు ల్యాండ్ అక్విజిషన్ కాస్ట్ తీసేసి ఇంటర్నెట్‌లో రూ. 1344 కోట్ల 50 లక్షలకు పెట్టారు. కన్‌ఫ్యూజన్ ఏమంటే రూ. 1366 కోట్లకు సంబంధించిన డాక్యుమెంటేషన్ వుంటే ఇంటర్నెట్‌లో మాత్రం కాస్ట్ ఆఫ్ ల్యాండ్ అక్విజిషన్ తీసేశారు కాబట్టి తీసేసిన తరువాత ఇంటర్నెట్‌లో ఎస్టిమేట్ వాల్యూ క్రింద రూ. 1344.5 కోట్లని చెప్పి పెట్టారు. ఇంటర్నల్ బెంచ్ మార్క్ క్రింద క్లియర్ కట్‌గా రెండు లక్షల ఎకరాలకు సంబంధించిన ఎస్టిమేట్ అని చెప్పి అందులో పెట్టారు. పెట్టిన తరువాత టెండర్స్ ఆల్రెడీ రిసీవ్ అయిపోయాయి కాబట్టి 14వ తారీఖునే ఫైనల్ బిడ్ కూడా ఓపెన్ చేసేముందు మళ్లీ ఇక్కడ నుంచి 17వ తారీఖున నాలుగు గంటల 30 నిమిషాలకు సి.ఇ. గారు సంబంధింత ఇ.ఇ. గారికి ఫోన్ చేసి ఇంటర్నెట్‌లో పెట్టిన కాగితం రూ.1344 కోట్లకు సంబంధించి ఏదైతే వుందో అది కరెక్ట్ కాదు. మేము తరువాత ఇంటిమేషన్ ఇస్తాము. ముందు అది తొలగించమని చెప్పినట్లుగా అతను చెప్పాడు

అధ్యక్షా, ఆ విధంగా సంబంధిత ఎస్ఇ గారి దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఇన్ రైటింగ్‌లో ఇచ్చారు నాకు. ఆ విధంగా దీనిని రూ. 1725 కోట్లకు మార్చమని చెప్పి హైదరాబాదు నుంచి ఇన్‌స్ట్రక్షన్స్ వచ్చాయి. ఆ విధంగా మార్చాలని చెప్పి సంబంధింత ఏజన్సీకి మీరు ఇంటిమేట్ చేయాలని కూడా చెప్పారు అధ్యక్షా. ఆ విధంగా ఇంటిమేషన్ పోయింది. 18వ తారీఖున ఎస్ఇ గారు సంబంధింత ఏజన్సీకి రూ. 1725 కోట్ల 50 లక్షలకు మారుస్తూ ఈ రూ. 1344 కోట్లను తీసేసి ఇది పెట్టారు అధ్యక్షా. పెట్టిన తరువాత టెండర్స్ యాక్సెప్ట్ అయ్యాయి. 30వ తారీఖున యాక్సెప్టెన్స్ లెటర్స్ ఇచ్చారు. 31 లోపల అగ్రిమెంట్ అయిపోయింది. స్టాంప్ పేపర్స్ 29వ తారీఖున కొనుకున్నారు. ఎందుకంటే వారికి తెలుసు. ఎట్లాగూ వారికే వస్తుంది కనుక స్టాంప్ పేపర్స్ అవీ ముందే కొనుక్కున్నారు. 31వ తారీఖున అగ్రిమెంట్ ఎంటర్ అయ్యారు. ఆ తరువాత అడ్వాన్స్ అని కొంత తీసుకున్నారు. అధ్యక్షా, ఆరోజు ఇచ్చిన సమాధానం ఒకసారి పరిశీలిస్తే ముఖ్యమంత్రి గారు మాట్లాడారు, మంత్రి గారు మాట్లాడారు ఆ రోజు క్వశ్చన్ అవర్‌లో వచ్చిన అనేక విషయాలు కూడా ఇందులో ప్రస్తావనకు తీసుకొచ్చారు. రూ.1366 కోట్లు అని ఏదైతే మెన్షన్ చేస్తున్నారో, ఆ డాక్యుమెంట్ రాంగ్ అని, అది పొరపాటు అని మేము ఒక లక్షా ముప్పై ఆరు వేల ఎకరాలకు అనుకుంటూ రూ.933 కోట్లు మేము ఒరిజినల్‌గా అనుకున్నాము. దానిని రెండు లక్షల ఎకరాలకు మార్చిన తరువాత రూ.1725 కోట్లు అయ్యిందే తప్ప ఈ 1366 కోట్లు అనే ఫిగర్ ఎక్కడా లేదు. అది పొరపాటున మా యొక్క ఎస్ఇ పెట్టారు. అది ఒకటే పొరపాటు జరిగింది. దానిని తొలగించామని చెబుతున్నారు. అధ్యక్షా, ఈరోజు ఒకసారి చూస్తే నాకు అర్థం అయినంతవరకు నేను మాట్లాడుతున్నాను. నాకు అర్థం అయిన దాంట్లో ఏదైనా పొరపాటు ఉందేమో అది మీరు చెబితే నేను కరెక్ట్ చేసుకుంటాను. నాకు అర్థమైన విషయాలు నేను చెబుతున్నాను. If I am wrong let them clarify. మేము మంత్రి గారికి చెప్పేదేమిటంటే, మీరు క్లారిఫై చెయ్యండి. నేను చెప్పిన దానిలో ఇది కరెక్ట్ కాదు. మీరు ఇచ్చిన దాంట్లో ఈ విధమైన తప్పులు ఉన్నాయని అనుకుంటే చెప్పండి. మీరు ఈరోజు సభలో మీరు ఇచ్చిన విషయాల గురించి కావాలంటే దానిని నేను చదివి వినిపిస్తాను. ఆ విషయాల గురించి కూడా చెబుతాను. వారు మార్చిన విధంగా రూ.1757 కోట్లు అయితే ఇందులో ల్యాండ్ అక్విజిషన్ కాస్ట్ పోగా రూ.1725 కోట్లు అవుతుంది. ఎస్.ఇ.గారు ఇచ్చిన లెటర్ కూడా నేను మీకు ఇచ్చాను. మీరు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చిన విధంగా కాగితాలు కూడా మీకు ఇచ్చాను. తరువాత అధ్యక్షా, నెక్స్ట్ డే ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ నేను ఈ సభలో జరిగిన విషయాలన్నిటి పై అధికారులను పిలిపించి వారితో మాట్లాడితే వారు ఎస్టిమేట్స్ ఎందుకు పెంచవలసి వచ్చిందో చూపెట్టారని స్పష్టంగా చెప్పారు. స్టీల్ ప్లేట్ యొక్క థిక్‌నెస్ పెరగడం, ఆయకట్టు పెరగడం వంటి మూడు నాలుగు కారణాలవల్ల ఈ విధంగా రేట్ పెరిగిందని చెప్పి ముఖ్యమంత్రి గారు శాసన సభలో చెప్పిన దానినే నేను కోట్ చేస్తున్నాను. ఆ తరువాత ఎస్.ఇ దగ్గర నుండి పర్టిక్యులర్ ప్రాజెక్టు వివరాలు తీసుకొచ్చారని చెప్పి దానికి సంబధించిన ఎస్టిమేషన్ అంటూ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ లైన్ ఎస్టిమేట్ పంపించింది. దానిని డీటెయిల్డ్‌గా ఎంక్వయిరీ చేశాము. డిపార్ట్‌మెంటు వారు వారికి సంబంధించి ఎస్టిమేట్స్ ఇచ్చారని చెప్పారు. ఇందులో ఏమాత్రం తియ్యలేనిది నేను ప్రెస్‌లో వచ్చింది కూడా

చూశాను. వార్తాపత్రికలో వచ్చింది చూశానని స్పష్టంగా ముఖ్యమంత్రి గారు చెప్పారు. అంటే, వాటికి సంబంధించిన ఫైల్స్ అన్నీ కూడా వారు వెరిఫై చేసి సంబంధిత అధికారులతో బ్రీఫింగ్ తీసుకున్నానని కూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆరోజు బ్రీఫింగ్ మీరు తీసుకొని ఉంటే సంబంధిత మంత్రిగారేమో రూ. 1344 కోట్లు అని పొరపాటున అంగీకరించామని దానిపై చర్య తీసుకుంటామని మినిస్టర్ లక్ష్మయ్య గారు ఆరోజు స్టేట్‌మెంట్ ఇచ్చినది పొరపాటని ఆయనే చెప్పారు. అదే విధంగా ఇక్కడ ఒక లెటర్ ఉంది. సభ పని చేసే 48 గంటల కథ అని ఈనాడు పేపర్‌లో వచ్చింది. దానిపైన ఎస్.ఇ గారు ప్రిన్సిపాల్ సెక్రటరీ గారికి ఒక లెటర్ రాసారు క్లారిఫికేషన్ చేస్తూ. నలభై ఎనిమిది గంటల కథలో ఈ లెటర్ ఒకసారి చదువుతాను. మీకోసం అదే విధంగా సభ్యుల కోసం, ఇవన్నీ తెలియాలి కాబట్టి " With reference to the above, I have to submit that the news published in Eenadu daily newspaper, dated 31.07.2005 are not correct and baseless. No pressures are received from the higher officers by this office. Tenders have been finalised duly following the terms and conditions of tender under E.P.C. The tender under phase 2 and 1 of Sripadasagar has been called for by this office vide tender No. 3/2004-05 for irrigating the ayacut of 1.36 lakh acres. Subsequently so many representations from local M.L.As. have been received to include extra ayacut in the phase-1 only. As such the above tenders have been cancelled and fresh tenders have been called for vide tender No. 4/2004-05, dated 19.1.2005 to cover an ayacut of two lakh acress duly considering the need of the villages based on tenders already called for and tender work was under execution of Devendula Project earlier as guided and estimated for the 1344.5 acres prepared and submitted to the C.E., G.L.I., Chinathakunta, Hanamakonda to approve and communicate administrative approvals from the Government and technical sanction from C.E., G.L.I., but the same was pending till now. The issue was at C.E's level."

Sir, this paragraph is very important. " The I.B.M. value adopted in intenet based on estimate submitted by this office, for the 1344.5 acres to the C.E. and G.L.I., but the instructions have been issued from the C.E. stating the I.B.M. value was not correct and correct I.B.M. value will be communicated. Accordingly, the. I.B.M. value which was adopted has been cancelled by this office and intimated to higher officers such as Principal Secretary, Advisor and ex-officio Secretary to the Government, Engineer-in-Chief, Major and C.E., G.L.I. and correct I.B.M. value of 1725.5 acres as suggested, was adopted in the internet." This was written by superintending Engineer to the Principal Secreatary. it is in the file.

ఈరోజు ఇచ్చినటువంటి జవాబులో, మాకు ఇప్పుడు ఇచ్చిన నోటులో, నిన్నటి నుంచి గవర్నమెంటు చెబుతున్న తీరులో రెండు విషయాలు అర్థం చేసుకోవాలి. ఒకటి 1.36 లక్షల ఎకరాలకు రూ. 935 కోట్లతో మేము లైన్ ఎస్టిమేషన్ వేశాం, ఆ తర్వాత రెండు లక్షల ఎకరాలకు దీన్ని మార్చడం మూలంగా ఇది రూ.1725.50 కోట్లు అయిందన్నది వారి వాదన. ఆవిధంగా జవాబులో చెప్పారు, ఇందులో కూడా చెప్పారు. ఈరోజు రూ. 1366 కోట్లకు ఏదైతే ఎస్టిమేషన్స్ వేశారో దాన్ని ఇంటర్నెట్‌లో పెట్టడం జరిగింది. ఆవిధంగా పెట్టడం చీఫ్ ఇంజనీర్ చూశారు, వారి సంతకం కూడా వుంది. అదే విధంగా సంబంధింత అధికారుల సంతకాలు కూడా ఉన్నాయి. ల్యాండ్ అక్విజిషన్ పోగా పెట్టినటువంటి రూ. 1344.50 కోట్ల ఫిగర్‌కు సంబంధించి అందరి సంతకాలున్నాయి. ఈ ఫిగరన్నది రాత్రికి రాత్రికి, అప్పటికప్పుడు వచ్చినటువంటి ఫిగర్ కాదు. చాలా క్లియర్‌గా రెండు లక్షల ఎకరాలకని చెప్పి (కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, రూ. 1366 కోట్లు రెండు లక్షల ఎకరాలకని ఎస్టిమేషన్ వేయబడింది. రెండు లక్షల ఎకరాలకు ఎస్టిమేట్స్ ప్రిపేర్ చేయబడ్డాయి. రెండు లక్షల ఎకరాలని ఎస్.ఇ.పదేపదే కరస్పాండెన్స్ కూడా చేశారు. వీళ్లేమో తాము చాలా తెలివైన వాళ్లమనుకుంటున్నారు. Sir, this is the original file (తన దగ్గరున్న వున్న ఫైలును గౌరవ సభాపతికి చూపిస్తూ). రూ. 1344 కోట్లకు సంబంధించి each para వారీగా వివరాలున్నాయి.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రభుత్వాన్ని ఉద్దేశించి ... షేమ్, షేమ్ అని గట్టిగా నినాదాలు చేశారు. ) నిన్న, మొన్న రాత్రంతా మీ ఆఫీసుల్లో యజ్ఞాలు చేశారు. కాగితాలు ఎవ్వరికీ దొరకకుండా ఆఫీసుల చుట్టూ తిరుగుతూ, యజ్ఞాలు చేశారు. డాక్యుమెంట్స్ లేకుండా మాట్లాడుతున్నామని అనుకుంటున్నారు వీళ్లు. రెండు లక్షల ఎకరాలకు Phase-I and II, to irrigate 2 lakh acres of ayacut in upland areas of Karimanagar. each estimate చాలా డీటెయిల్డ్‌గా వుంది.

( ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రభుత్వాన్ని ఉద్దేశించి షేమ్, షేమ్ అని గట్టిగా నినాదాలు చేశారు. ) పేరాల వారీగా ఎక్కడెక్కడ ఎంత కాస్ట్ అవుతుంది, ఈచ్ ప్రాజెక్టు క్రింద ఆయకట్టు, ఎంత కాస్ట్ అవుతోంది అన్నదానికి సంబంధించి this is the detailed estimate given by S.E. రూ. 100, 200 కాస్టింగ్‌తో సహా డీటెయిల్స్ వున్నాయి.

అధ్యక్షా, ఇక రూ. 1725 కోట్ల కథ చెబుతాను. రూ. 1344.50 కోట్ల డీటెల్డ్ ఎస్టిమేట్స్‌తో సహా అధికారులందరి సంతకాలు ఉన్నటువంటి ఎస్టిమేట్స్, గవర్నమెంటుకు పంపించిన ఎస్టిమేట్స్ వాటన్నింటినీ కూడా తొక్కిపెట్టి, అసలు 1.36 లక్షల ఎకరాలకు రూ. 1366 కోట్లని చెప్పి ఇంకొక జవాబులో ఇంకొక రకంగా చెబుతున్నారు. ఇంకొకటి ఏమి చెబుతున్నారంటే, అసలు ఎక్కడి నుంచి వచ్చిందో మాకు తెలియదు, ఎస్.ఇ. కి పిచ్చి పట్టింది, అతను eccentric person, ఎక్కడి నుంచి ఇచ్చాడో ఆ ఫిగర్ మాకు తెలియదని చెబుతున్నారు. రూ. 1725

కోట్లకు పెంచిన తర్వాత ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే, నేను ఆఫీషియల్స్‌తో బ్రీఫింగ్ తీసుకున్నాను, అక్కడ వున్నటువంటి స్టీల్ థిక్‌నెస్ పెరిగిన తర్వాత ఎస్టిమేట్స్ పెరిగాయని చెప్పారు. క్లియర్‌కట్‌గా ఇక్కడ రెండు విషయాలున్నాయి. రూ. 1725 కోట్లకు సంబంధించినటువంటి.... (కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

తప్పకుండా ఇస్తాను సార్. ప్రతి పేజీ మీద సంతకం పెట్టి ఇస్తాను. స్పీకర్‌గారికి ఇచ్చిన నాడు దాని మీద సంతకాలు లేవని వాళ్లన్నారు. వారు ఇచ్చిన స్టేటుమెంట్ల మీదే దిక్కులేదు సంతకాలకు. అయినప్పటికీ కూడా, అపోజిషన్ మెంబర్‌గా అన్ని పేపర్ల మీద సంతకం పెట్టి ఇస్తాను. ఈ రోజు ఈ రెండింటి డిఫరెన్స్ ఒకసారి చూడండి. ముఖ్యమంత్రి గారు ఏమంటున్నారంటే, కాస్ట్ పెరగడం మూలంగా ఎస్టిమేట్స్ పెరిగాయని, ఏవరేజ్ పెరిగిందని, ప్రాజెక్టుకు సంబంధించి స్టీలు, పైప్స్ థిక్‌నెస్ పెరిగాయనే మాట చెబుతున్నారు. అధ్యక్షా, ఇది మ్యాప్ (గౌరవ సభాపతికి చూపిస్తూ). రూ. 1366 కోట్ల ఎస్టిమేట్స్‌కు సంబంధించి, రెండు లక్షల ఎకరాలకు సంబంధించిన మ్యాప్ ఇది. సేమ్ మ్యాప్, మేమంతా కూడా చూశాం. పైప్స్ లెంగ్త్ ఏమైనా పెరిగిందా? విలేజెస్‌ను ఏమైనా పెంచారా? అటువంటిదేమీ లేదే. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రెండు ఎస్టిమేట్లలో కూడా సేమ్ మ్యాప్ వుంది. స్టీలు గురించి మాట్లాడారు గౌరవ ముఖ్యమంత్రిగారు. స్టీలు 16 ఎంఎం, ఎంఎస్, షీట్ త్రీ మీటర్స్, ఇంటర్నల్ డయా త్రీ మీటర్స్, అందులో అంతే వుంది, ఇందులో కూడా అంతే వుంది. రూ. 1344 కోట్లని మెన్షన్ చేస్తున్న దాంట్లో కూడా సేమ్ వుంది, అలాగే రూ. 1725 కోట్లని మెన్షన్ చేసిన దాంట్లో కూడా సేమ్ వుంది. చాలా ఇంట్రెస్ట్ పార్ట్ అందులో వుంది. 16 ట్యాంకుల గురించి అందులో మెన్షన్ చేశారు. 1.20 టిఎంసి కెపాసిటీతో మొత్తం 16 ట్యాంకులు కట్టాలని దాంట్లో ప్రపోజ్ చేశారు. 1.20 టిఎంసి చెరువు కు రూ. 8.30 కోట్లవుతుందని మొదటి దాంట్లో ఉంది. ఆయకట్టు విషయం కూడా ప్రతి చోటా మెన్షన్ చేస్తున్నారు, మొదటి దాంట్లో 1,97,500 ఎకరాలని మొదటి దాంట్లో చెప్పారు, అలాగే 1.20 కెపాటిసీ ట్యాంక్స్ అని చెప్పారు. రూ. 1725 కోట్ల ఎస్టిమేట్స్‌లో కూడా 1,97,500 ఎకరాల ఆయకట్టని, 1.20 టిఎంసి ట్యాంక్స్ అని వుంది. అయితే ఒక టిఎంసి చెరువు కట్టడానికి రూ. 86.54 కోట్లని చెప్పి రూ. 1725కోట్ల ఎస్టిమేట్స్‌లో మెన్షన్ చేశారు. Improvement of tanks కు రూ. 86.54 కోట్ల చొప్పున అవుతుందని మెన్షన్ చేశారు. అంటే ఆదరాబాదరగా రెండు రోజుల టైముంది గనుక ఇచ్చినటువంటి ఎస్టిమేట్స్‌లో అప్పటికపుడు చేసేశారు. ఇదంతా కూడా లైన్ ఎస్టిమేట్స్‌కు చెందిన కథ. ఏఏ చెరువులకు ఎంత మట్టి అవుతుంది, ఏవిధంగా చేస్తారు ఇంప్రూవ్‌మెంటని వివరంగా చెప్పిన దాంట్లో ట్యాంకుకు రూ. 8.30 కోట్లవుతుందని చెప్పారు.

ఒక టి.ఎం.సి. చెరువు కట్టడానికి రూ. 8 కోట్లు కాకపోతే రూ. 80 కోట్లు అవుతుందా? ఆత్రపడిపోయి 16 చిన్న చిన్న ట్యాంక్సుకు రూ. 86 కోట్లు ఎస్టిమేట్సు మార్చారు. ఎవరు చూస్తారు? రాజ్యం మనదే, కాగితాలు మనవే అప్పటికప్పుడు అవ్వాలి. అవతల ఉన్న ఆఫీసర్సు ఫీల్డుకు వెళ్లలేదు. కాగితాలు మార్చివేశారు. ఆ విధంగా ఎస్టిమేటు వేసి రూ.1725 కోట్లకు

తయారు చేశారు. ఇది గ్లేరింగ్‌గా ఉంది. కాస్త గ్రావిటీ కెనాల్‌కు మొదటి ఎస్టిమేట్‌లో డీటెయిల్డుగా రూ. 31.66కోట్లు ఉంది. అదే గ్రావిటీ కెనాల్‌కు అదే సేమ్‌థింగ్, కొద్దిగా కూడా మార్చకుండా రూ. 68.90 కోట్లు చేశారు. ఇదేమిటి? మేము రాంగ్ అంటారా? ఫాల్స్, ఫాబ్రికేటెడ్, మిస్‌లీడింగ్ యాజ్ ఇఫ్ అని చెబుతున్నారా? ఆ విధంగా మమ్ములను తిట్టడం జరిగింది. ఇన్ని తప్పులు డెలిబరేట్‌గా చేస్తూ, ఈ తతంగం అంతా చూస్తున్నారు. కాంట్రాక్టు సిస్టమ్ అంతా మనకు తెలుసు. మేము మొదటి నుండి ఇపిసిలో ఎలిజిబిలిటీ క్రైటీరియా పెట్టినట్లయితే కొద్దిమంది మాత్రమే కాంట్రాక్టు చేసే పద్ధతి మీరు పెట్టారు. ఇది పొరపాటు అని చెప్పాము. ఒప్పుకోలేదు. ప్రతిరోజూ పత్రికలలో చూస్తున్నాము. మేము చెప్పాము, మా ధర్మం మేము నిర్వహిస్తున్నాము. టోటల్ ఇంపాక్ట్ వారు ఇచ్చిన ఎస్టిమేట్సును ఎప్పుడైతే కాంట్రాక్టర్సు టెండర్సు వేశారో 14వ తేదీన టెండర్సు పంపిన తరువాత అప్పుడు ఎవరు చేశారు? ఇది తక్కువగా ఉంది. ఇంత ఎక్సెస్‌కు పోతున్నామని, ఇది సాధ్యమయ్యే పని కాదని, రిజెక్ట్ అయ్యే పని కాదని అధికారులు మీటింగ్ పెట్టి సి.ఇ. ద్వారా కాగితం మారిస్తే సరిపోతుందని, రూ. 1737 కోట్లకు ఇతను ఆల్రెడీ టెండర్ వేశాడు కనుక దీనిని వీళ్లు తయారు చేసి అతనికి పంపాడు. దానిని తీసి వేసి దీనిని పెట్టారు. మేము ఎక్సర్‌సైజ్ చేయలేదు. ఆదరాబాదరాగా మూడు రోజులలో చేసిన తతంగం అని కనపడుతుంటే మేము పొరపాటు చేసినట్టు మమ్ములను తిడితే ఎలా? మేము కాగితాలు క్రోనలాజికల్‌గా ఇస్తున్నాము. మీ అధికారులు చేసిందే. ఎస్.ఇ.పిచ్చోడని చెబుతున్నారు. ఇచ్చిన దానిలో అతని బిహేవియర్ బాగలేదని చెబుతున్నారు. రూ. 1735 కోట్లు చేసింది ఎస్.ఇ. ఆయన కాదా. ఆయననే సంతకం పెట్టాడు కదా. రూ. 1366 కోట్లకు పెట్టినప్పుడు తప్పు. రూ. 1725 కోట్లు చేస్తే అతను తెలివిపరుడా? తెలివి లేక పిచ్చి ఎక్కిందా? ఈ విధంగా అతనికి బ్రహ్మాండమైన జ్ఞానోదయం అయిందా? పచ్చి అబద్దాలు ఆడుతూ ఇచిన సమాచారాన్ని తప్పుదోవ పట్టించే విధంగా చేస్తున్నారు. తప్పు చేసిన వ్యక్తులు ఏ విధంగా పొరపాటును సమర్థించుకోవడానికి ఎన్ని తప్పులు చేస్తారో చూడండి. నేను ఐదు నిమిషాలలో చెబుతాను. ఇది చాలా సుదీర్ఘంగా నాలుగు రోజులుగా తర్జనభర్జన పడుతూ చేస్తున్నారు.క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఆలోచిస్తుందని సంతోషపడ్డాము. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ఉన్న ఆఫీసర్సుతో ఇదే పనిలో ఉన్నారు. బ్రహ్మాండంగా జవాబులు తయారు చేస్తున్నారని అనుకున్నాము. మార్నింగ్ సిఎల్‌పి పిలిచారు. లైట్‌గా తీసుకోలేదు. రూ. 400కోట్లకు సంబంధించిన సమస్య. శాసనసభలో మిస్‌యూజ్ జరిగిన సమస్య. జవాబులో నేను ఇంతకుముందు చెప్పినట్లు 935 అని జవాబు చెప్పారు. ఈరోజు 1లక్షా 36 వేల ఎకరాలకు మేము రూ. 1366 కోట్లు ఎస్టిమేట్ తయారుచేశామని అన్నారు. మొదట్లో 935 అని జవాబు చెప్పారు. దానిని డిబేటులో సమర్థించుకున్నారు. ఇప్పుడు దానిని రూ. 1366 కోట్లకు 1లక్షా 36 వేల ఎకరాలకు తయారు చేశామని అంటున్నారు. రూ. 1344.50 కోట్లు ఎక్కడ నుండి వచ్చిందో తెలియదు. దిస్ వాల్యూ. మెన్షన్ చేస్తున్నారు. ఇటీజ్ రిలవెంట్. చాలా ధన్యవాదాలు. ముఖ్యమంత్రిగారు తన స్టేట్‌మెంట్‌లో ఒప్పుకున్నారు. 1లక్షా 36 వేల ఎకరాలకు రూ.1366 కోట్లని ఒప్పుకున్నారు. ఎలా బోగస్ అవుతుంది? రూ.1366 కోట్లనుండి ల్యాండ్ అక్విజిషన్ కాస్ట్ తీసివేస్తే మీ యొక్క ఎస్.ఇ. పెట్టి రూ. 1344.50 కోట్లు

కాదేమో ఒకసారి చూదండి. అవును ఇటీజ్ రాంగ్ అని చెబుతున్నాను. 2 లక్షల ఎకరాలకు రూ. 1344.50 కోట్లు అని చెప్పి ఎస్.ఇ.ఇంటర్‌నెట్‌లో పెట్టారు. రూ. 1366 కోట్లు మీరు మెన్షన్ చేస్తున్నారు. 1లక్షా 36 వేల ఎకరాలకు చెప్పడం తప్పు. మీస్టేట్‌మెంట్‌లో 2 లక్షలని ఒప్పుకున్నారు. మీరు ఇచ్చిన జవాబులో 1 లక్షా 36 వేలకు 935 అని జవాబు ఇచ్చారు. దీనిని తరువాత మార్చివేసి ఎస్.ఇ.ఎక్కడి నుండి పెట్టాడో తెలియదని అంటున్నారు. రూ. 1366 కోట్లు ఇది కరెక్ట్. 1లక్షా 36 వేలకు అంటున్నారు. ఇది ఎలా సాధ్యమవుతుంది చూదండి. 1 లక్షా 36 వేలకు రూ. 935 కోట్లు అని మీరు చెప్పి 1లక్షా 36వేలు కాదని 2 లక్షలకు మాట్లాడిన తరువాత 1లక్షా 36 వేలు కాదు. 2 లక్షలకు మార్చిన ఎస్టిమేట్సు తరువాత ఈనాడు 1366లో ల్యాండ్ అక్విజిషన్ కాస్ట్ తీసి వేసి 1344 అని చెప్పి డీటెయిల్సుతో సహా ఈచ్ ఐటెమ్ వారీగా ఎస్టిమేట్సు ఉన్నాయి. ఆ ఎస్టిమేట్సును అక్కడ పెట్టాడు. అది మీరు ఖచ్చితంగా మార్చి రూ. 1725 కోట్లు చేశారు. రూ. 1725 కోట్లు ఫా ్యబ్రికేటెడ్‌గా ట్యాంక్సు మార్చారు. దానికి సంబంధించిన స్టీలు రేట్సు మార్చారు. లైన్స్ అన్నీ సేమ్ పద్ధతిలో సేమ్ ఎస్టిమేట్సులో అన్నీ మార్చి రూ. 1725 కోట్లు చేసిన సంగతి వాస్తవం కాదంటారా? క్రోనలాజికల్‌గా మేము ఇస్తున్న సమాచారం ఏ విధంగా తప్పు ఉంటుందో ప్రభుత్వ సమాధానంలో చెప్పాలి. మ్యాపింగ్ రెండింటిలో ప్రభుత్వ సమాధానంలో చెప్పాలి. మ్యాపింగ్ రెండింటిలో 366లో 2 లక్షల ఎకరాలు చాలా స్పష్టంగా చెప్పారు. రూ. 1725 కోట్లు చేసిన దానిలో 2 లక్షలు ఎకరాలు అని చెప్పే మ్యాప్స్ ఇచ్చారు. ఎస్టిమేట్సు, ఐటెమ్ వారీగా బ్రేకప్ ఇచ్చారు. కొత్తగా కనుక్కున్నారు. 1లక్షా 36వేలకు ఈ ఫిగర్ తగ్గిస్తే ఈ ఫిగర్ నుండి ప్రభుత్వానికి పంపించినం.

సమాచారం వాళ్లందరి దగ్గరా ఉంటుంది. జల యజ్ఞంలో ఆ సమాచారాన్ని ఎట్లా తగలబెట్టాలి అని చూస్తున్నారు. ఈ సమాచారం మొత్తం మా దగ్గర ఉంది. ఈచ్ పేరా, ఈచ్ పేజ్ మొత్తం ఉంది. I will sign and give it to you. ఖచ్చితంగా ఇస్తాము. Let the Government place the documents before you. దాని తరువాత డిబేట్ చేద్దాము. మేము ఇచ్చింది తప్పు అంటున్నారు, ఎక్కడెక్కడ పొరపాటు జరిగిందో, ఎక్కడ ఎస్కలేషన్ చేశారో అవన్నీ మేము ప్రూవ్ చేయడానకి సిద్ధ:గా ఉన్నాము. ఎవరిది తప్పో, ఎవరిది కరెక్టో మేము ప్రూవ్ చేస్తాము.

స్పీకర్ సార్ నేను ముగించలేదు.

అధ్యక్షా! నేను మాట్లాడేటప్పుడు మధ్యలో మినిస్టర్ గారు క్లారిఫికేషన్స్ ఇచ్చే ప్రయత్నం చేసారు. నేను కొత్తగా లేపిన విషయాన్ని మీ ముందు పెట్టాను. మినిస్టర్ గారు చెప్పిన తరువాత నేను మాట్లాడుతాను. I have not compleated my speech.

24-3-2007

# బాబ్లీ ప్రాజెక్టు..

అధ్యక్షా! ఈరోజు తమరికి తెలియనిది కాదు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు తెలంగాణా జిల్లాలలో అతి ముఖ్యమైన ప్రాజెక్టు, ఏకైక ప్రాజెక్టు కూడా. అటువంటి శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు పూర్తిగా ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడింది. అయినా ఈ ప్రాంతంలో గోదావరి పైన ఎలాంటి పెద్ద ప్రాజెక్టు తీసుకోవడం లేదు. జలయజ్ఞం పేరుతో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం సిద్ధపడింది, కానీ గోదావరికి సంబంధించినంత వరకు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండే రెండు ప్రాజెక్టులు, అవి కూడా 12 టిఎంసి లతో చేపట్టడం జరుగుతున్నది. ఒకటి - దేవాదుల ప్రాజెక్టు, మరొకటి ఎల్లంపల్లి ప్రాజెక్టు. ఈ రెండు ప్రాజెక్టులు తప్ప గోదావరి పైన వేరే ఇతర ప్రాజెక్టులను ప్రభుత్వ చేపట్టడం లేదని తెలియజేస్తున్నాను.

ఈనాడున్న శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కూడా ప్రమాదంలో పడే పరిస్థితి మన ముందున్నది. కావున దాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యతని తెలియజేస్తున్నాను. రాజకీయాలకు అతీతంగా ఆలోచించవలసిన అంశం ఇది. రాష్ట్రానికి తీరని నష్టం జరుగుతున్న అంశం ఇది. అందులో వెనకబడ్డ తెలంగాణా ప్రాంతంలో సాగునీరు, తాగునీరు, లేక అనేక జిల్లాలు బాధపడుతుంటే వున్న శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కూడా ఎండిపోయే దశకు వస్తున్నందున మనమందరమూ కూడా సీరియస్‌గా దీని గురించి ఆలోచన చేయలని రిక్వెస్ట్ చేస్తున్నాను. మొత్తం 196 టిఎంసిల కోసం నిర్మాణం చేయబడ్డ ప్రాజెక్టు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు. 112 టిఎంసి ల రిజర్వాయర్ కెపాసిటీతో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు, దురదృష్టం కొద్దీ ఈనాడు 90 టిఎంసిలకు తగ్గిపోయింది. సిల్టేషన్ వచ్చేసింది, టోటల్‌గా ప్రాజెక్టు క్రింది వరకు ఆయకట్టు డెవలప్ కాలేదు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు స్టేజీ2 తవ్వకం జరగుతోంది. ఇంతలోపే దాని కెపాసిటీ 90 టిఎంసిలకు తగ్గిపోయింది. కెపాసిటీ తగ్గిన పరిస్థితుల్లో ప్రాజెక్టుంటే, పైన మహారాష్ట్ర ప్రభుత్వం

పెద్ద ఎత్తున బాబ్లీ ప్రాజెక్టును కడుతోంది. మొత్తం పరిస్థితిని మనం ఒకసారి వెనక్కి వెళ్లి చూస్తే, గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కాలంలో విపరీతంగా ప్రాజెక్టులను టేకప్ చేసింది. జైక్వాడి తర్వాత డౌన్ స్ట్రీమ్‌లో వాళ్లకు సంబంధించిన 11 ప్రాజెక్టులు ఆల్‌రెడీ under construction లో వున్నాయి. ఈ 11 ప్రాజెక్టులు బాబ్లీ తర్వాత ఒకదానికొకటి లింకప్ చేస్తూ వాళ్లు శాంక్షన్ ఇచ్చుకున్నారు. ఆ విధంగా 60 టిఎంసి ల నీళ్లు మొత్తం కంటిన్యుయస్‌గా from Babbli to Jaikwad వరకు రివర్ అప్‌స్ట్రీములో నిలబడే పద్ధతిలో వాళ్లు ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఆ విధంగా ఒకసారి ఆ ప్రాజెకులన్నీ వస్తే ఇక శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు నీళ్లు వస్తాయని అనుకోవడం భ్రమే అవుతుంది. ఆ నీళ్లు రావు. ఇప్పటికే 90 టిఎంసిల కు తగ్గిన పరిస్థితుల్లో ఇవన్నీ రావడంతో శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులో నీళ్లు లేని పరిస్థితి ఏర్పడుతుంది. జైక్వాడి పైన వెస్ట్రన్ ఘాట్‌లో వచ్చే వాటర్‌ను ఉపయోగించుకోవడానికి వాళ్లు చిన్న చిన్న ప్రాజెక్టులు అక్కడ పెద్ద ఎత్తున చేపట్టారు. జైక్వాడి కి వచ్చిన తర్వాతే శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు నిండుతుంది గనుక అక్కడే నీరు రావడం లేదు, 60 టిఎంసిల తో 11 వివిధ ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఇక శ్రీరామ్‌సాగర్‌కు ఎక్కడి నుంచి నీళ్లు వస్తాయో ఒకసారి ఆలోచించాలని మిమ్మల్నందరినీ రిక్వెస్ట్ చేస్తున్నాను. పరిస్థితి ఈ విధంగా వుంటే, ఈనాడు మహారాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఘోరంగా, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తోంది. మొత్తం రివర్ బెడ్‌లోనే ప్రాజెక్టులను కడుతున్నారు. శ్రీరామ్‌సాగర్ ఎఫ్‌ఆర్‌ఎల్ కు వచ్చిన తర్వాత 126 కిలోమీటర్ల వరకు బ్యాక్ వాటర్ నిలబడుతుంది. 71 కిలోమీటర్లు మన రాష్ట్రంలో, 55 కిలోమీటర్లు మహారాష్ట్రలో నీరు నిలబడుతుంది. బాబ్లీ ప్రాజెక్టును టోటల్‌గా బ్యాక్ వాటర్ కడుతున్నారు. శ్రీరామ్‌సాగర్ 30 టిఎంసిల వరకు నీరు నిలబడి బాబ్లీ వరకు వెళుతుంది.ఫుల్ లెవెల్ వచ్చేసరికి 18 ఫీట్లు బాబ్లీలో వుంటుంది. రివర్ బెడ్‌లోకి వచ్చి బాబ్లీ ప్రాజెక్టును కట్టడం జరుగుతోంది. **మేము ఆరోజు ఈ ప్రాజెక్టు వస్తోందని చెప్పి మా పార్టీకి చెందిన మిత్రులందరూ ఆ బాబ్లీ సైట్ ను చూసొచ్చి, అయ్యా, మహారాష్ట్ర వాళ్లు ఆ ప్రాజెక్టును కడితే ఇంకేమైనా వుందా, ఎస్ఆర్ఎస్‌పి ఇబ్బంది వస్తుందని చెబితే ఆనాడు మంత్రిగారు స్టేటుమెంటు కూడా ఇవ్వలేదు.** వాళ్లేదో చిన్నచిన్న చెక్‌డ్యాములు కట్టుకుంటుంటే, తెలుగుదేశం పార్టీ వాళ్లు ఏదో రాజకీయం చేస్తున్నారన్నారు. వీళ్లు ఈవిధంగా మాట్లాడుతున్నారని చెప్పి మా లెజిస్లేచర్ పార్టీ తరపున మేము బస్ వేసుకుని ఎం.ఎల్.ఏ.లందరమూ బాబ్లీకి వెళ్లాం. అక్కడ మహారాష్ట్ర వాళ్లు సైట్ క్లియర్ చేస్తున్నారు. ఫోటోలు కూడా తీసుకొచ్చాం. మే 11 నాడు బాబ్లీ వరకు వెళ్లాం. అక్కడ గ్రామస్తులు గొడవ పెట్టినా మేము పెద్ద సంఖ్యలో వెళ్లాం. ఫోటోలు తీసుకుని వచ్చి 12 వ తారీఖున గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిశాం. అప్పుడు చాలా స్పష్టంగా చెప్పాం, ఇదేదో మేము రాజకీయ ఉద్దేశ్యంతో చేయడం కాదు, తెలంగాణా ప్రాంతంలో వున్న ఏకైక పెద్ద ప్రాజెక్టు ఇది, ఇది కూడా ఎండిపోతుంది, వాళ్లింకా పని స్టార్ట్ చేయలేదు, సైట్ క్లియర్ చేస్తున్నారు, ఇదిగో ఫోటోగ్రాఫ్స్ అని ముఖ్యమంత్రిగారికి సబ్‌మిట్ చేశాం, వారి దృష్టికి తీసుకెళ్లాం. అప్పుడు వారు కూడా రెస్పాండ్ అయ్యారు, నేను ఆఫీసర్స్‌ను వెంటనే పంపించి అక్కడేమి జరుగుతోందో తెలుసుకుంటాను, ప్రాజెక్టు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వారు హామీ కూడా ఇచ్చారు. ప్రాజెక్టు ఇంకా స్టార్ట్ కాలేదు, ఆగిపోతుందిలే అనుకున్నాం. కాని

ఆగలేదు. మీటింగ్స్ పెట్టారు, ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. తప్పని సరిగా ఆపుతామని చెప్పారు. ఆమేరకు మహారాష్ట్ర ప్రభుత్వం అస్యూరెన్స్ కూడా ఇచ్చింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఇక్కడికి వచ్చినపుడు కూడా-లేదు, మేము ఆ ప్రాజెక్టును కట్టమని చెప్పినట్లుగా వార్తలు చూశాం. కాని వాస్తవంగా అక్కడ ఏమి జరుగుతోందనే విషయాన్ని సభా దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

సార్, ఇవి లేటెస్ట్ ఫోటోగ్రాఫ్స్ (సభలో చూపిస్తూ). మేము వారం రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ నుంచి అక్కడికి డెలిగేషన్‌గా వెళ్లి అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను చూసి ఫోటోలు తీసుకొచ్చాం. 11 మీటర్లు హైట్ లెవల్ వుంటే ఆల్ రెడీ 8 మీటర్ల వరకు ప్రాజెక్టు కంప్లీట్ అయింది. క్రస్ట్ గేట్లు పెట్టడం కూడా మొదలుపెట్టారు. వేల మంది వర్కర్స్ రాత్రి పగలు పని చేస్తున్నారు, రెండు వందలకు పైగా వెహికిల్స్ పని చేస్తున్నాయి అక్కడ. వాళ్లు సుప్రీంకోర్టును లెక్కబెట్టరు, సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్సెస్ లేవు. ఇంటర్ స్టేట్ మీటింగ్స్‌లో, ఇద్దరు ముఖ్యమంత్రుల సమక్షంలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆనర్ చేయరు. వాళ్లు ఆవిధంగా చేస్తుంటే, మీరు ప్రభుత్వ పరంగా మీరు ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోరుతున్నాను. సుప్రీంకోర్టుకెళ్లారు, మాకు తెలిసిన సమాచారం ప్రకారం కనీసం స్టే కూడా తీసుకురాలేకపోయారు. రివర్ బెడ్‌లో కడుతున్న ప్రాజెక్టు, సిడబ్ల్యుసి క్లియరెన్స్ లేని ప్రాజెక్టు, ఇద్దరు ముఖ్యమంత్రుల సమక్షంలో, జలసంఘం సమక్షంలో ఒప్పుకున్న విషయాన్ని మీరు సుప్రీంకోర్టు దృష్టికి ఎందుకు తీసుకురాలేకపోయారు? ఎందుకు మీరు పనులను స్టాప్ చేయించడానికి స్టే కూడా తీసుకురాలేకపోయారని అడుగుతున్నాను. ఎంతో క్యాజువల్‌గా వ్యవహరించారు మీరు. క్యాజువల్‌గా మీరు చేసిన ఆర్గ్యుమెంట్స్, సబ్‌మిట్ చేసిన పేపర్లు, క్యాజువల్‌గా మీరు అడిగితే, వారేమీ మాట్లాడలేదు. ఫైనల్‌గా ఇప్పుడు మాత్రం అక్కడ పనులు జరుగుతున్నాయి. బ్యాక్ వాటర్ వల్ల ముంపునకు గురైన గ్రామాలకు మనం ఇచ్చిన కాంపెన్జేషన్ తీసుకున్నారు. మరి బ్యాక్ వాటర్‌లోనే ప్రాజెక్టును కడుతుంటే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదో తెలియజేయాలని కోరుతున్నాను. ఈరోజు గోదావరి నీళ్లు చూస్తే, ప్రాణహిత వరకు మనకు గోదావరిలో నీళ్లు లేవు. ఎందుకంటే వారక్కడ జైక్వాడి లో ప్రాజెక్టులు కట్టి కూర్చున్నారు. పైన ఈ ప్రాజెక్టులన్నీ తీసుకొస్తున్నారు. శ్రీరామ్‌సాగర్‌లోకి రావలసిన నీళ్లు రావడం లేదు. పైన ఈ ప్రాజెక్టులన్నీ వచ్చినట్లయితే మన పరిస్థితి ఏమిటో ఒకసారి తెలియజేయాలి. స్టేజీ-2 కు మనకు నీళ్లు లేవు. పరిస్థితి ఈవిధంగా వుంటే మీరు వరద కాలువను తవ్వుతున్నారు. చాలా వరకు పనులు జరుగుతున్నాయి. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకే నీళ్లు లేకుంటే వరద కాలువకు ఏవిధంగా నీళ్లు వస్తాయో చెప్పాలి. మనం ఖర్చు పెడుతున్న వేల కోట్ల రూపాయలు ఏవిధంగా ఉపయోగపడతాయో తెలియజేయాలి. మాట్లాడినప్పుడెల్లా, మేము తెలంగాణాలో ఎక్కువ ఖర్చు పెడుతున్నాం, ప్రాజెక్టులు వస్తున్నాయి కదా, డబ్బులు ఖర్చు పెడుతున్నామంటున్నారు. డబ్బు ఖర్చు అవుతోంది గానీ నీళ్లేవి? ఎక్కడి నుంచి నీళ్లు తీసుకొస్తారో చెప్పాలని కోరుతున్నాను. బాబ్లీ ప్రాజెక్టు మూలంగా శ్రీరామ్‌సాగర్‌లో ప్రాజెక్టులో నీళ్లు లేనపుడు ఇక వరద కాలువకు ఎక్కడి నుంచి నీళ్లు వస్తాయో ఒకసారి ఆలోచన చేయండి. 12 టిఎంసిలతో దేవాదుల చేపట్టారు. 12

టిఎంసిలతో ఎల్లంపల్లి చేపట్టారు. ఎల్లంపల్లి నుంచి హైదరాబాదుకు నీళ్లు తీసుకొస్తామని కొత్త ప్రపోజల్ తీసుకొచ్చి పెట్టారు. ఇప్పటికే సింగూరు నుంచి హైదరాబాదుకు నీరు తీసుకురావడం వల్ల అక్కడ వున్న మెదక్, నిజామాబాదు జిల్లాలకు నీళ్లు లేని పరిస్థితి ఏర్పడితే, ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టార్ట్ కాకముందే దాని నుంచి నీళ్లు హైదరాబాదుకు తీసుకొస్తామంటున్నారు. మొన్న ముఖ్యమంత్రిగారి సమక్షంలో జరిగిన సమావేశంలో– ఎల్లంపల్లి నుంచి కాదు, ప్రాణహిత నుంచి తీసుకొస్తున్నామని ఇంకొక కొత్తమాట చెప్పారు. అది కూడా మీరు క్లారిఫై చేయాలి. మీరు ప్రాణహిత నుంచే హైదరాబాదుకు నీరు తేదలచుకుంటే, మనకు మెయిన్ ప్రాణహిత ప్రాజెక్టులోనే హైదరాబాదుకు తాగునీరు ప్రొవిజను వుంది. నిజంగా మీరు అందులో నుంచే ఇస్తారా లేక ప్రత్యేకంగా డ్రింకింగ్ వాటర్ కోసం80 టిఎంసిలు తీసుకొస్తే మరి మెయిన్ ప్రాజెక్టు సంగతేంటి? అది కూడా వివరించాలి. మహారాష్ట్రంలో మొత్తం 11 ప్రాజెక్టులు వచ్చినట్లయితే, ఆల్‌రెడీ బాబ్లీ జరుగుతోంది, మిగతా వాటికి వాళ్లు టెండర్లు పిలిచారు, అవి కంప్లీట్ అయితే ఇక శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వుండదు. తెలంగాణా ప్రాంతం మొత్తం ఎడారి అవుతుంది. ఇప్పటికే సగం ప్రాంతం ఎడారిగా వుంది, సగం ప్రాంతంలో నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణా ప్రాంతంలో వున్న ఈ ఒక్క శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కూడా ఎండిపోయినట్లయితే మన పరిస్థితి చాలా ఘోరంగా తయారవుతుంది. ఇది మీ బాధ్యతారాహిత్యానికి ఒక నిదర్శనంగా ఉండిపోతుందని తెలియజేస్తున్నాను.

**ఇక్కడ కేంద్రంలో, మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది. పొలిటికల్ సొల్యూషన్ ఎందుకు కనుక్కోకూడదు? బ్యాక్‌వర్డ్ ఏరియాలో ఎన్నో ఇబ్బందులున్నాయి. లీగల్‌గా చర్యలు చేపట్టడం లేదు. పొలిటికల్‌గా ఎందుకు ఆపుజేయడం లేదు**? ఇది ఇంపార్టెంట్ విషయం, తొందరపడకుంటే life and death issue to this area. ప్రభుత్వం తగిన విధంగా స్పందించాలి. ఆల్ పార్టీ వెళ్లి అక్కడ కూర్చుందాం. ఇంతకంటే ప్రధానమైన సమస్య ఏముంది? ఈరోజు కొత్తగా ప్రాజెక్టులు చేపట్టారు, కాని ఉన్న ప్రాజెక్టులు ఎండిపోతున్నాయి. ఈ ప్రాంతం గురించి ఏమీ పట్టించుకోకుండా మీ ఇష్టానుసారంగా వున్నారు. కాబట్టి మీరు పట్టించుకోకపోవడం వల్ల అక్కడ పనులు జరుగుతున్నాయి. (ఫోటోగ్రాఫ్స్ చూపిస్తూ), అక్కడ ఇంకా కుప్పలు కుప్పలుగా పని జరుగుతోంది. ఈ పని కాగానే లిఫ్టు పెడతారు. బాబ్లీకి సంబంధించి ప్రాజెక్టు ఉన్నంత వరకు బ్రహ్మాండంగా నీళ్లు ఉంటాయి. లిఫ్ట్ నడుస్తూనే ఉంటుంది. 30 టి ఎమ్‌సి కి తగ్గుతోంది. అప్పుడు వాళ్లు గేట్సు వేసుకుంటారు. ఎప్పటికినీళ్లు ఉండే విధంగా వారు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మన ప్రభుత్వం ఎలా అపుతుందో చెప్పలేదు. మేము మాట్లాడుతున్నాము, ఉత్తరాలు వ్రాస్తున్నాము, ఏదో ఒక కేసు వేశాము అంటే కాదు. ఖచ్చితంగా పనులు ఆగేలా గట్టి చర్యలు తీసుకోవాలి ఏ విధంగా చేయాలో చెప్పండి. ఎట్టి పరిస్థితిలో ప్రాజెక్టు ఆపాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

28-3-2007

# జల యజ్ఞంలో ఖర్చు

అధ్యక్షా! ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జలయజ్ఞం పేరుతో, సంక్షేమ కార్యక్రమాలతో సహా ఇతర కార్యక్రమాలన్నిటినీ నిలుపుదల చేసి, సరియైన కేటాయింపులు చేయకుండా, సాగునీటి ప్రాజెక్టుల పేరుతో వేలాది కోట్ల రూపాయలను బడ్జెట్‌లో పాస్ చేస్తూ, – ఈ సంవత్సరం కూడా రూ. 13000 కోట్లు పెట్టుకోవడం జరిగింది – ఇప్పటికే రూ.14.400 కోట్లకు పైన ఖర్చు పెట్టినట్లుగా చెబుతున్నారు.

అయినా కూడా ఎక్కడా సరియైన ఆయకట్టు డెవలప్ కాలేదు. వారు చదివిన ప్రాజెక్టులు కూడా గతంలో మా ప్రభుత్వం వున్నపుడు టేకప్ చేసినవి, కంప్లీషన్‌కు దగ్గరలో వున్నటువంటి వాటిని, ఇప్పుడు కంప్లీట్ చేసి కొద్దిగా నీరు ఇచ్చి ఆయకట్టును డెవలప్ చేసినదే తప్ప, మీరు వచ్చిన తరువాత ఎక్కడా కూడా కొత్తగా చేసిందేమీ లేదు. మీరు చేసిన ఖర్చుకూ, అక్కడ వాస్తవంగా వున్న ఆయకట్టుకూ, మీరు చెప్పే మాటలకూ పొంతన లేదు.

రూ. 8000 కోట్లు మీరు తెలంగాణాలో ఖర్చు పెట్టామని అంటున్నారు. రూ.8000 కోట్లు తెలంగాణాలో ఖర్చు పెట్టినపుడు అదనంగా 8000 ఎకరాలు కూడా ఎక్కువగా సాగులోకి తీసుకురాలేదు. ఎ.ఎం.ఆర్. ప్రాజక్ట్ స్టార్ట్ చేసి, చాలా వరకూ కంప్లీట్ చేసిన ప్రాజెక్ట్. మీరు కొద్దిగా ఆయకట్టును డెవలప్ చేసారు. ఆ తరువాత వచ్చిన చిన్న చిన్న మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టలు చేసారు తప్ప ఈనాడు మీరు ఖర్చు పెడుతున్న ఖర్చులకూ, అక్కడ వున్న నీటి లభ్యతకూ ఎక్కడా పొంతన లేదు.

నీళ్లు లేని ప్రాజెక్టులకు ఏదో మీరు ఖర్చు పెట్టి, కమీషన్ల కోసం కార్యక్రమాలు చేస్తున్నారు తప్ప, ఏదో బడ్జెట్ కోసం చేయడం అన్నది తప్పు. సంవత్సరం పైన అయినా మేము ఆ రోజు పాద యాత్ర చేస్తూ వుంటే, ఇదే మంత్రి గారు ఆరోజు మొత్తంగా శుద్ధి యాత్ర మొదలు పెట్టారు. శుద్ధి యాత్ర చేస్తూ మేము నీళ్లు తెస్తూవుంటే మీరు ఎందుకు పాదయాత్ర చేస్తారని అన్నారు. ఇప్పుడు అసెంబ్లీ కంప్లీట్ అవుతున్నది. రేపు 31న అసెంబ్లీ క్లోజ్ అవుతుంది.

అప్పుడు ప్రాజెక్టు రిపోర్టు వస్తుంది. ఆ రిపోర్టులో నానా గందరగోళాలు చేస్తున్నారు. హౌస్ అయిన తర్వాత ఆ రిపోర్టు తెచ్చి, దానిలో నీళ్లు లేవనో, లేదా ఏదో రకంగా దానిలో ఒక రూపాయి కూడా బడ్జెటులో పెట్టలేదు. బడ్జెటులో ప్రాణహిత, చేవెళ్లకు ఒక్క రూపాయి కూడా పెట్టకుండా ఆ నీళ్లు ఉన్న ప్రాజెక్టు తెలంగాణాలో అది ఒక్కటే. నీళ్లు ఉన్న ప్రాజెక్టులకు కేటాయింపులు చేయకుండా పనులు మొదలు పెట్టకుండా ఎటువంటి ఇబ్బందులూ లేని even పర్మిషన్లకూ ఇబ్బందులు లేని ప్రాజెక్టులను పక్కన పెట్టి, ఈనాడు కమిషన్ల కోసం కాంట్రాక్టుల కోసం చేపట్టే కార్యక్రమాలు. ఈ కార్యక్రమాలలో అప్పే మిగిలిపోతుంది తప్ప, కాల్వలు తవ్వితే మిగిలేది అప్పే. తెలంగాణా ప్రాంతానికి నీళ్లు కాదు వచ్చేది. ఆ విధంగా ఈ ప్రభుత్వం మోసపూరితమైన కార్యక్రమానికి నిరసనను తెలియజేస్తున్నాను.

# సింగూరు జలాలు

**18-7-2007**

స్పీకర్ సర్, హైదరాబాదు సిటీకి త్రాగునీటి అవసరాల కోసం అదనంగా ఇంకొక పైపులైను వేయాలన్న ప్రతిపాదన మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు వచ్చింది. తమరు కూడా నిజామాబాదు వాస్తవ్యులే, ఆ ప్రతిపాదన తీసుకొని ఉంటే ఎట్టి పరిస్థితులలో ఆ ప్రాంతంలో నిజాంసాగర్ ఆయకట్టు అంతా పోతుంది. మెదక్ జిల్లాలో ఉన్న ఆయకట్టు కూడా పోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారు. కృష్ణావాటర్‌ను హైదరాబాదుకు సిటీకి తేవాలని కృష్ణావాటర్ పనులు చేపట్టడం జరిగింది. కృష్ణా రెండు దశల పనులు మాత్రమే అయ్యాయి. మంత్రిగారు సింగూరు నుండి ఇంకొక పైపులైను తెచ్చే ప్రతిపాదన లేదని అంటున్నారు. కాని దానిని పక్కకు లెట్టారా? లేక ఇంకెప్పుడైనా తీసుకుంటారా? కృష్ణా మూడవ ఫేజ్ వర్క్ ఎప్పటిలోగా స్టార్ట్ చేస్తారు? సింగూరు నీటిని మెదక్ జిల్లాకు ఇచ్చే ప్రయత్నం చేస్తారా?

అధ్యక్షా! సింగూరు నుండి ఫర్‌దర్‌గా ఎటువంటి డ్రాయల్స్ వుండవని మినిష్టరు గారు చెబుతున్నారు. మేము అక్కడి నుండి ఫర్‌దర్‌గా తేదలచుకోలేదు అని చెప్పారు. సంతోషం అధ్యక్షా. అయితే సింగూరు ప్రాజెక్టు మొదలుపెట్టినప్పటి నుండి ఎవరు ప్రభుత్వంలో వున్నా కృష్ణా వాటర్ రాగానే ఖచ్చితంగా సింగూరును గణపురం ఆయకట్టుకు, నిజాంసాగర్‌కు ఇవ్వడం జరుగుతుందనే విషయం మొదటి నుండీ చెబుతూ వచ్చాము. ఈ రోజు ఫేజ్–2 కూడా స్టార్ట్ అయింది. ఆనాడు షోర్ట్ లైన్ వేయాలని అనుకున్నప్పుడు, కృష్ణా వాటర్ తీసుకురావడానికి అప్పటి క్యాబినెట్ సబ్ కమిటీకి నేనే అధ్యక్షుడిగా వున్నాను. వన్ ఇయర్ లోపల కృష్ణా వాటర్‌ను హైదరాబాద్ సిటీకి

అప్పుడు తీసుకువచ్చాము. సెకండ్ ఫేజ్ స్టార్ట్ అయింది. థర్డ్ ఫేజ్ ఒకవేళ కాస్ట్ బెనిఫిట్స్ రేషియో కూడా చూసినట్లయితే గోదావరి కంటే కృష్ణా వాటర్‌ను హైదరాబాద్ సిటీకి తీసుకురావడం చాలా తక్కువ ధరలో వస్తంది comparitively with Godavari water. కాబట్టి ఫేజ్-3 వర్క్సు కూడా చేపట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఫేజ్-3ని కూడా మీరు చేపట్టాలి. హైదరాబాద్ సిటీకి త్రాగడానికి కృష్ణా వాటర్‌ను తీసుకురాకపోవడానికి కారణం ఏమిటి? కనుక ఖచ్చితంగా అది చేపట్టాలి. గోదావరి పైన ఇప్పటి వరకూ ఎటువంటి స్పష్టత లేదు.

అధ్యక్షా, మూడుసార్లు మూడు ప్రకటనలు చేశారు. ఒకసారి ఎల్లంపల్లి అన్నారు. ఎల్లంపల్లిని అసలు పురిట్లోనే చంపే ప్రయత్నం చేశారు. ఎల్లంపల్లి అసలు స్టార్ట్ కాలేదు. ఇప్పుడు సింగూరు కత ఏదైతే వుందో సేమ్ కథ ఎల్లంపల్లి విషయంలో కూడా జరగబోతుంది రేపు. సింగూరులో ఈ యొక్క హైదరాబాద్ వాటర్ పేరు పైన డెడ్ స్టోరేజ్‌లో అది అంతా నిల్వ చేయవలసిన అవసరం వుంది. సిమిలర్ అప్లికేషన్‌లో రేపు ఎల్లంపల్లిలో నీళ్లు తీసుకువస్తే సేమ్ థింగ్ ఎల్లంపల్లికి కూడా అదే పద్ధతిలో వాళ్లు అక్కడ పెడతారు. అది కూడా ఇరవై టియంసిల కెపాసిటీ వుంది అక్కడ. కనుక దానిని మేము గట్టిగా అపోజ్ చేశాము. మేము ముఖ్యమంత్రి గారికి లెటర్ కూడా రాశాము. తరువాత ఎల్లంపల్లి వద్దు,ప్రాణహిత నుండి నీళ్లు తీసుకువస్తామన్నట్లుగా ప్రకటన చేశారు. సరే, ఆ ప్రాణహిత ప్రాజెక్టు ఎంతవరకు వచ్చిందో అది సమయం వచ్చినప్పుడు మాట్లాడతాను. కాని ఇప్పుడు థర్డ్ ఫేజ్ కంపారిటివ్‌లీ మీరు ఇప్పుడు గోదావరి నుండి మూడు వందల కిలో మీటర్లు తెచ్చేకంటే ఈవెన్ ఇదే మనకు థర్డ్ ఫేజ్ లోపట ల్యాండ్ ఎక్విజిషన్ సమస్య లేదు ఇక్కడ. అదే విధంగా కాస్ట్ కూడా చూసినట్లయితే కంపారిటివ్‌లీ చాలా తక్కువ కాస్ట్‌లో వస్తుంది. కనుక **హైదరాబాద్ సిటీకి తక్కువ ధరలో నీళ్లు రావడానికి అవకాశం వున్నటువంటి థర్డ్ ఫేజ్ ఎప్పటిలోగా స్టార్ట్ చేస్తారు? అదే విధంగా సింగూరు వాటర్‌ను మెదక్ జిల్లాకు ఎప్పటిలో డెడ్ లైన్ పెట్టి, ఎప్పటిలోగా నీరు వదిలేస్తారనే విషయాన్ని తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.**

అధ్యక్షా! మంత్రి గారిని వారి ఆఫీసర్లు తప్పుదారి పట్టిస్తున్నారు. సభను తప్పుదారి పట్టిస్తున్నారు. Already there is a complete project report. జైపాల్ రెడ్డి గారు, నేను ఒక ఫంక్షన్‌లో కలిసినప్పుడు అడిగితే మేము ఏమి చెయ్యాలయ్యా, మేము డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము. మీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం కన్‌సెంట్ ఇవ్వడం లేదు ఆ థర్డ్ ఫేజ్‌కి. ప్రాజెక్టు రిపోర్టు ఇమ్మీడియట్‌గా వాళ్లు పంపిస్తే We are ready to give the amount to the State Govemnent అని చెప్పి జైపాల్ రెడ్డి గారు చెప్పారు సర్. థర్డ్ ఫేజ్ ఏమయింది అని వాళ్లను అడిగాము సార్. వీళ్లు పంపించుకుంటే రెడీగా వుంది ఇప్పుడు. ఈవెన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా డబ్బు సాయం చేయడానికి వాళ్లు సిద్ధముగా వున్నారు. థర్డ్ ఫేజ్ ఇమ్మీడియట్‌గా స్టార్ట్ చేయడానికి అవకాశం వుంది. మళ్లీ దానిని ఏదో ఒక రకంగా పక్కదారి పట్టించి, దీనిని పోస్ట్‌పోన్ చేయడం అంటే ఇదంతా పోతిరెడ్డిపాడు కోసం జరుగుతున్న వ్యవహారం సార్ ఇది

అంతా. రేపు హైదరాబాద్ సిటీకి ప్రాబ్లమ్స్ వస్తాయి. డ్రింకింగ్ వాటర్ లింక్-అప్ అయితే ప్రాబ్లం వస్తుందని చెప్పి ప్రభుత్వం కావాలని థర్డ్ ఫేజ్‌లో డ్రాప్ చేస్తున్నారు. థర్డ్ ఫేజ్‌కి అచ్చటి నుండే తీసుకోవాలి. ఆల్‌రెడీ అక్కడ ప్రాజెక్టు రిపోర్టు వుంది. కనుక దాని ప్రకారంగా ఇమ్మీడియట్‌గా థర్డ్ ఫేజ్ తీసుకోవాలి. గోదావరి, ప్రాణహిత వచ్చేసరికి దానికి it takes lot of time- వాటర్ ఇక్కడిదాకా రావాలంటే చాలా కాస్ట్‌లీ. కనుక ఇమ్మీడియెట్‌గా టేకప్ చేయాలని చెప్పి మేము డిమాండ్ చేస్తున్నాము.

స్పీకర్ సార్, మినిస్టర్ గారు హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. మూడు ఫేజులు ద్వారా కృష్ణా వాటర్ తీసుకురావాలని చెప్పి కృష్ణా వాటర్ ప్రాజెక్ట్ మొదలు పెట్టిన రోజే నిర్ణయించారు. ఇవ్వాళ కొత్తగా అప్పటికప్పుడు అనుకున్నది కాదు. మూడు ఫేజులలో కృష్ణా వాటర్‌ను హైదరాబాదుకు తీసుకురావాలని చెప్పి స్పష్టంగా ఉంటే మంత్రిగారేమో మాకు తెలియదని మాట్లాడడం చాలా బాధ్యతారాహిత్యం, పూర్తిగా తప్పుదారి పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారు. మూడవ ఫేజ్ కోసం ప్రాజెక్ట్ వీళ్ల దగ్గర ఉంది. మూడవ (అంతరాయం).

# ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు

**15-3-2008**

స్పీకర్ గారు, ఇది చాలా ప్రధానమైనటువంటి అంశం దురదృష్టమేమిటో గాని , ఇప్పుడు ఇది సింగిల్ సప్లమెంటరీలో వచ్చింది. దయచేసి తెలంగాణ జిల్లాలకు సంబంధించినటువంటి అతి పెద్ద ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టుకు సంబంధించినటువంటి ప్రాజెక్టు కనుక మంత్రిగారేమో, వాళ్ల డిపార్టుమెంటుకు సంబంధించి నిలువెత్తు ఒకొక్క పేజి పూర్తి ప్రకటనలు పేపర్స్‌లో పెద్ద పెద్ద ఫోటోలతో ప్రకటనలు వస్తున్నాయి. వారు ఇచ్చిన సమాధానమేమో, ఇంకా టెండర్ ప్రక్రియ కొనసాగుతున్నదని చెబుతున్నారు. నేను మీ ద్వారా మంత్రి గారిని రెండు, మూడు ప్రశ్నలు అడుతున్నాను, ఆ ప్రశ్నలకు దయచేసి సమాధానం ఇవ్వాలని నేను, మంత్రి గారిని అడుగుతున్నాను. 1. మొత్తం ప్రాజెక్టుకు length ఎన్ని కిలో మీటర్లు, కాలువలు, సొరంగ మార్గము ఇందులో చేయబడింది. దానిని ఎన్ని కిలోమీటర్లు చేశారు? ఈ రోజు ఎన్ని కిలోమీటర్లకు టెండర్లు పిలించారు? నాకు తెలిసి 29 కిలోమీటర్ల వరకు జరుగుతున్నది. బ్యారెజ్ కోసం ప్రపోజల్ వుందా? బ్యారేజ్ ప్రపోజల్ వుంటే మీరు ఎక్కడ కడతామని అనుకుంటున్నారు? దాని కోసం మీరు చేపట్టిన చర్యలు ఏమిటి ? బ్యారేజ్ యొక్క స్థలం మహారాష్ట్రకు, మన రాష్ట్రానికి సంబంధించిన సమస్యలు ఏమన్నా వున్నాయా? మీ దృష్టికి ఏమైన వచ్చిందా? కరస్పాండెన్స్ చేయల్సిన అవసరం వుందని, మీరు భావిస్తున్నారా? నాకు తెలిసి award ప్రకారం అవసరం లేదని అనుకుంటున్నాను. కాని, మీ అధికారులు, మీరు ఇంటర్ స్టేట్ సమస్య వుందని అంటున్నారు. అప్పుడుప్పుడు పత్రికలలో చదవుతున్నాం తప్ప మాకు ఆ విషయం కూడా క్లారిఫై చేయల్సిన అవసరం వున్నది.

ఆ విషయం ఏమిటో తెలియజేయవలసిందని మీ ద్వారా అడుగుతున్నాను. అదే విధంగా ప్రపోజ్డ్ కాలువ యొక్క క్యారీయింగ్ కెపాసిటీ ఎంత? దుమ్ముగూడెం నుంచి డైవర్సిఫికేషన్ చేస్తున్నారు. అది చాలా దుర్మార్గం, అన్యాయమైన ప్రాజెక్టు మీరు చేపట్టుతున్నారు. దానికి మీరు క్యారీయింగ్ కెపాసిటీ ఎంత పెట్టారు? ఇప్పుడు ప్రాణహిత ప్రాజెక్టు కాలువకు క్యారీయింగ్ కెపాసిటీ ఎంత పెడుతున్నారు? దాని flood days ఎంత వరకు assess చేశారు? మీరు flood days ఎంత వాటర్‌ను కాలువల ద్వారా తీసుకొని రావాలనుకుంటున్నారు? ఇంతకు ముందు ఓపెన్ క్యాటగిరిలో టెండర్లు పిలిచారు. అంతకు ముందు ప్రీ క్వాలీఫికేషన్ పెట్టి టెండర్లు పిలిచారు, ఆ టెండర్లు రద్దు చేశారు. మరల ఓపెన్ క్యాటగిరిలో టెండర్లు పిలిచారు. ఆ టెండర్ల సంగతి ఏమయింది? హైపవర్ కమిటీ మీటింగ్ వుందా? అసలు మీరు ఆ టెండర్లను తీసుకుంటున్నారా? తీసుకున్న టెండర్ల పరిస్థితి ఏమిటి? అధ్యక్షా, ఇది చెప్పిన తర్వాత ఇంకా వేరే విషయాలు అడుగుతాను. వీటి గురించి దయచేసి మంత్రి గారు చెప్పాలని, మీ ద్వారా అడుగుతున్నాను.

అధ్యక్షా! వారు ఎన్ని కిలోమీటర్లకు టెండర్లు పిలిచిన సంగతి చెప్పలేదు. మొత్తం 29 కి.మీ.కి టెండర్లు పిలిచారు. 513 కి. మీ మొత్తం పొడవు ఉంది. ఈ ప్రభుత్వానికి ఒక అలవాటు ఉంది. ఏదైనా ఒక ప్రాజెక్టు చేపట్టే ముందు ప్రపంచంలో ఎక్కడయినా చూస్తే, బ్యారేజ్ పనులు మొదలు పెట్టిన తర్వాత కాల్వలు త్రవ్వుతారు. అసలు వాటర్ ఎక్కడయితే స్టోరేజ్ కావాలో అక్కడ స్టోరేజ్ నీరు తీసుకున్న తర్వాత కాల్వల సమస్య వస్తుంది. విచిత్రమేమిటంటే, వీరు ముందు కాల్వలు త్రవ్వి తర్వాత బ్యారేజ్ గురించి ఆలోచిస్తున్నారు. కాల్వలు త్రవ్వి, బ్యారేజ్ పనులు మొదలు పెట్టడానికి వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నేను ఇంతకు ముందు ఒక ప్రశ్న అడిగాను . వీరు మహారాష్ట్ర గవర్నమెంట్‌తో కరెస్పాండెన్స్ చేశారా? దాని విషయమై ఒక్క కాగితమైనా వ్రాశారా? లేదా ఆ అవసరం లేదని వారు అనుకుంటున్నారా? అసలు ఆ అవసరం ఉందా? లేదా? సమాధానం చెప్పమనండి. మొదట బ్యారేజ్ పనులు చేయకుండా, కాల్వల పని చేయడమేమిటో నాకు అర్థం కావడం లేదు. బ్యారేజ్ నిర్మాణం మొదలు పెట్టి సైమల్‌టేనియస్‌గా కాల్వల పని చేయడమేమిటో నాకు అర్థం కావడం లేదు. బ్యారేజ్ నిర్మాణం మొదలు పెట్టి సైమల్‌టేనియస్‌గా కాల్వల త్రవ్వకాలు చేస్తున్నారంటే దానికి ఒప్పుకోవచ్చు. దాని సంగతి కూడా చెప్పాలి. 513 కి.మీ పొడవు ఉంటే 29 కి.మీ రెండు బిడ్లు పిలిచి, చేతులు దులిపేసుకుని , దాని ప్రకటనలకు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి , మీరు ప్రచారం చేసుకుంటూ ఉంటే, మేము దానిని ఖండిచవచ్చా, లేదా? దాని కోసం మేమేదో రాజకీయ లబ్దిపొందుతున్నామనీ అంటున్నారు.

అధ్యక్షా! మీకు కుడా తెలుసు. మూడు సంవత్సరాల క్రితం ఈ సభలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ తీసుకువచ్చిన రిపోర్ట్ దయచేసి ప్రభుత్వం ముందు ఉంచండని పంపడం జరిగింది. ప్రభుత్వం అంగీకరించింది. ఇది మంచి ప్రాజెక్టు, తెలంగాణాలో ఇంతకంటే వేరే ప్రాజెక్ట్ నిర్మాణానికి అవకాశం లేదు, ఈ ప్రాజెక్టును నిర్మించమని చెప్పారు . అయినా ఈ ప్రభుత్వం స్పందించలేదు. అప్పుడు మేము పాదయాత్ర కూడా చేశాం. రాష్ట్రమంతా ప్రజల వత్తిడి తీసుకురావాలని, మేము

పాదయాత్ర చేస్తుంటే, ఈ మంత్రిగారు మరియు మరో నలుగురు మంత్రులు కలసి మా వెనకాల వచ్చి శుద్ధి యాత్ర చేశారు. మేము పాపాలు చేస్తుంటే, వారు శుద్ధి చేస్తున్నట్లు, మాకు కొమ్ములు పెట్టి పోస్టర్లు అంటించి శుద్ధి యాత్ర చేశారు. వీరు రాజకీయ లబ్ధి కోసం పాదయాత్ర చేస్తున్నారని మా పైన చేసిన ఆరోపణల పేపర్ కటింగ్స్ కూడా నా దగ్గర ఉన్నాయి వాటిని కూడా మీకు చూపెడతాను, ప్రాజెక్టులు చేపట్టమని మేము చెప్పి మూడు సంవత్సరాలయింది. వారు చేపడతామని చెప్పి కూడా నిర్మాణం చేపట్టలేదు. మేము పాదయాత్ర చేసి కూడా రెండు సంవత్సరాలయింది. కానీ ఇప్పటివరకూ అతీ, గతీ లేదు. టెండర్స్ పిలిచామని చెపుతున్నారు కానీ, టెండర్స్ ఎక్కడున్నాయో తెలియదు. బ్యారేజ్ ఎక్కడ కడుతున్నారో తెలియదు. మరొకవైపు దుమ్ముగూడెం 160 టిఎమ్‌సీల నీటిని సరఫరా చేయడానికి, దుమ్ముగూడెం నుండి టేల్‌పాండ్‌కు సరఫరా చేయడానికి 24,000 క్యూసెక్కులు పెడతారా? అదే 160 టీఎమ్‌సీల నీటిని సరఫరా చేయవలసిన ప్రాణహితకు మాత్రం 20 క్యూసెక్కులుగా నిర్ణయిస్తారా? దీని విషయంలో కూడా అధికారులు సమాధానం చెప్పాలని నేను కోరుతున్నాను, **ఈ అంశం మీకు, నాకు సంబంధించినది కాదు . రాష్ట్ర ప్రజానీకానికి సంబంధించిన వ్యవహారం. వారు ఈ విషయాన్ని నవ్వులాటగా తీసుకుని, అరిచేసి, ఈ అంశాన్ని ముగిస్తామంటే కుదరదు. దయచేసి ఈ అంశాలకు సీరియస్ సమాధానం చెప్పమని కోరుతున్నాను.** ఆయన నన్ను తిట్టడం,నేను నాకు తోచిన తిట్లు ఆయనను తిట్టి, ఏదో సమాధానం చెప్పేసి వెళతామంటే కుదరదు. ఎస్.ఆర్. ఎస్.పి. పరిస్థితి ఎంత దారుణంగా తయారయ్యిందో తమరికి తెలుసు. అది రోజు రోజుకు పూడుకుపోతూ ఉంటే బాబ్లీ కూడా కడుతున్నారు. దానిని కూడా వారు ఆపలేకపోయారు. ఎస్ఆర్.ఎస్‌సి మనకు వస్తుందని నాకు నమ్మకం లేదు. ఎల్లంపల్లి సంగతి మీరు రోజూ చూస్తున్నారు. దానికి ఇంతవరకూ సరైన పనులు జరగడం లేదు. దేవాదులకు 12 టి.ఎమ్.సీ.ల నీరు ఇస్తామన్నారు.

దీనికి ఎలాంటి పర్మిషన్స్ సమస్య లేదు. నీటి సమస్య లేదు. మనకు కావలసినంత నీరు గోదావరి నదిలో ఉంది. కానీ, మనకు ఈ గతి పట్టించి, ఒక్క ప్రాజెక్టు నుండి కూడా నీరు లేకుండా, ఒక్క ఎకరానికి కూడా నీటి సరఫరా లేకుండా చేయడం దుర్మార్గం కాదా? దీనికి కూడా సమాధానం చెప్పమని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా! నేను అడిగిన ప్రధాన ప్రశ్నకు మంత్రిగారు ఇంతవరకు జవాబు చెప్పనే లేదు. బ్యారేజ్ నిర్మాణాన్ని మీరు చేపడుతున్నారా అని అడిగాను. బ్యారేజ్ కట్టక ముందే కాలువల త్రవ్వకానికి టెండర్లు పిలుస్తున్నారా అని అడిగాను. ముందు బ్యారేజ్ కడతారా? లేకపోతే కాలువలు త్రవ్వాక బ్యారేజ్ కడతారా? ప్రపంచంలో ఎక్కడా బ్యారేజ్ కట్టకముందే కాలువలు తవ్విన సంఘటనలు లేవు . ఇప్పుడు మీరు కడుతున్నారు. పోలవరంకు సంబంధించి బ్యారేజ్ నిర్మాణం చేయకముందే కాలువలు తవ్వుతున్నారు. ఆ విషయాలన్నీ ప్రజలకు తెలుసు. కాని ఈ ప్రాజెక్టు బ్యారేజ్ సంగతి ఏమిటో చెప్పలేదు. మంత్రిగారు చెప్పింది ఏమైనా అర్థమయిందా? Kindly enlighten me. బ్యారేజ్ సంగతి ఒకటి. రెండవది, ఈనాడు ఈయన ఏమంటున్నాడు? మూడు సంవత్సరాలు పట్టింది, మీకు ఆ ఆలోచనే రాలేదా అని. సార్, Government is a continu-

ous process. ఆ రోజు గోదావరి అథారిటీ ఒక దాన్ని క్రియేట్ చేసిన తర్వాత ఈ ప్రాణహిత సంగతి గురించి Institute of Engineers చెప్పేంత వరకు ఎవరికీ తెలియదు. Institute of Engineers ఇచ్చిన రిపోర్టు తర్వాతనే దానిపైన కొంత వరకు ముందుకు జరిగింది. మీ కోసమో, మా కోసమో క్రెడిట్ తీసుకోవడానికి మాట్లాడటం లేదు. డిటేయిల్డ్ రిపోర్టు రావడానికి మూడేళ్లు పట్టింది, అందుకే ఆలస్యమయిందని మంత్రిగారు చెపుతున్నారు. అయితే మరో ఆరేడు నెలల్లో ఎన్నికలు వస్తాయి కాబట్టి హడావుడిగా టెండర్లు పిలిచి, చేతిలో కాగితాలు పడేయడానికి మీరు చేస్తున్న కార్యక్రమం తప్ప వాస్తవానికి ఏమీ చేయడం లేదు. సార్ నేను ఒక క్వశ్చన్‌ను ఆయన్ని అడుగుతాను, ఏ డిటేయిల్డ్ రిపోర్టు తీసుకుని మీరు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పనులు కంప్లీట్ చేస్తున్నారు? ఎవరు మీకు డిటేయిల్డ్ రిపోర్టు సబ్మిట్ చేశారు? అది ఉంటే, ఆ రిపోర్టును సభ ముందు పెట్టండి. రాత్రింబగళ్లు ఫ్లడ్‌లైట్స్ పెట్టి పోతిరెడ్డి పనులు చేస్తారా మీరు. మంత్రిగారు చెప్పిన సమాధానం హౌజ్‌కు ఏమైన అర్థమయిందో కాలేదో నాకు తెలియదు. మీకు అర్థమయితే చెప్పండి. బ్యారేజ్ గురించి మంత్రిగారు ఏమన్నారు, టెక్నికాల్టీస్ చాలా ఉన్నాయి, డిటేయిల్స్‌లోకి వెళ్ళకుండా ఏదో చెపుతున్నారు తప్ప బ్యారేజ్ సంగతి, టెండర్ల సంగతి గురించి ఇంతవరకు ఆయన చెప్పలేకపోతున్నాడు...అసలు బ్యారేజ్ మీద డిటేయిల్స్ ఏమైనా వర్కవుట్ చేశారా? ఇంటర్ స్టేట్ ప్రాబ్లమ్ ఏమైనా ఉన్నదా? లేదని మీరు భావిస్తున్నారా? ఇదేది చెప్పకుండా ఎట్లా సార్? మీరైనా చెప్పండి మేము అడిగితేనేమో, మేము ఏదో రాజకీయం చేస్తున్నాం, గట్టిగా అరుస్తున్నాం అంటారు. వారేమో జవాబు చెప్పడానికి మమ్మల్ని ఇన్ని విధాలుగా కన్‌ఫ్యూజ్ చేసేసి, ఏదో రకంగా బయట పడదామని చూస్తున్నారు. ఒక సారి ఆలోచన చేయండి. ఒకవైపు బ్యారేజ్ లేకపాయే. రెండవ వైపు.. 513 కి. మీ. ఉన్న దానికి ఏదో మేము పనులు చేస్తున్నామని చెప్పుకోవడానికి, రూ. 200 కోట్లతో కాల్వలు తవ్వి, టెండర్లు పిలిచి,రేపు ఎలక్షన్స్ వస్తున్నాయని చెప్పి, ప్రతి రోజు న్యూస్‌పేపర్లో ఫుల్ పేజి ప్రకటనలిచ్చి ప్రచారం చేసుకుంటా ఉంటే, అసలు విషయాలు ప్రజలు తెలుసుకునే అవకాశం లేకుండా ఉంటే ఎట్లాగండీ?

నిజంగా మీరు వారు చెప్పిన దానితో శాటిస్‌ఫై అయ్యారా? నిజంగా ఈ హౌస్ శాటిస్‌ఫై అయిదా? జవాబు చెప్పేదానిపైన సభ్యులను "నువ్వు కూర్చో", ఇదేమిటి సార్, ముఖ్యమంత్రి ఇట్లాగే బెదిరిస్తారు. సభ్యులను కూర్చోమని అసభ్యంగా మంత్రులు మాట్లాడే పద్ధతి, కూర్చోమని బెదిరించి అడ్డగోలుగా మాట్లాడడం అది ఎంతవరకు సమంజసం? కనీసం జవాబు చెప్పకపోతిరి, సార్ డీటెయిల్డ్ రిపోర్టుకు కనీసం జవాబు చెప్పకపోతిరి. మేము జవాబు చెబితే, ఈయన ఏమంటాడు సార్? డీటెయిల్డ్ రిపోర్టు నిన్న కాక మొన్న వచ్చిందని చెబుతాడు సార్, వారం రోజుల క్రిందట వచ్చిందని మంత్రిగారు చెబుతున్నారు. ఆ రోజు మేము పాదయాత్ర చేస్తే, నీళ్లు వస్తున్నాయి, టెండర్లు పిలుస్తున్నాము, పనులు ప్రారంభం అవుతాయని రెండేండ్ల క్రితం చెప్పారు. నేను అడిగాను నీవు ఏ పోలవరానికిగాని, పోతిరెడ్డిపాడుకుగానీ ఎక్కడ డీటెయిల్డ్ రిపోర్టు తీసుకుని చేశావు? ఇప్పుడు రిపోర్టు అంటున్నాడు. ఇక్కడకు వచ్చేటప్పటికి ఏదో విధంగా తప్పుదారి పట్టించడానికి, ప్రచారం చేసుకోడానికి మోసం చేయడానికి, ఏదో మేము చేస్తున్నామని చెప్పి మభ్య పెట్టడానికి చేస్తున్న పని అని నేను చెబితే.

దానిపైన ఆయనను విమర్శిస్తున్నట్లుగా నేను ఆయనను తిడుతున్నట్లుగా చెబుతాడు సార్? నేను అడిగిన దానికి కరెక్టుగా సమాధానం చెప్పమనండి. బ్యారేజ్ లేకుండా ఏదో 15,20 కిలో మీటర్లు త్రవ్వి 530 కిలోమీటర్లు రావలసిన కాలువకు 20 కిలోమీటర్లు చేసి కంప్లీట్‌గా నీళ్లు వచ్చినట్లుగా ప్రచారం చేసుకోవడం ఇది సమజసమా? పోలవరం పరిస్థితి ఏమిటి? కాలువలు త్రవ్వారు, బ్యారేజ్ సంగతి దేవుడెరుగు. పోతిరెడ్డిపాడుకు కూడా ఏ విధంగా చేస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను.

స్పీకర్ సర్, ఈ ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో చెప్పడానికి ఇది నిదర్శనం . జరుగుతున్న ప్రాజెక్టులలో మోసపూరితమైన కార్యక్రమాలు ఒకవైపు చేస్తూ, రెండవ వైపు ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో చాలా కీలకమైన ప్రాజెక్టు, ఈ ప్రభుత్వం కావాలని ప్రచారం కోసం వాడుకోవడం తప్ప ప్రాజెక్టు పనులు చేసే చిత్త శుద్ధి ఏ మాత్రం ప్రదర్శించడంలేదు. పైగా మోసం చేస్తూ, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుకుని, పెద్ద పెద్ద ప్రకటనలు ఇస్తూ, ఈ ప్రాజెక్టు ఐపోతున్నట్లు, చేస్తున్నట్లు, పనులు స్టార్ట్ అయినట్లు ఈ విధమైన మోసపూరితమైన కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపడుతున్నది. మూడు సంవత్సరాల నుండి ఈ ప్రాజెక్టుపై నాన్చుడుధోరణితో ఉంది. పోతిరెడ్డిపాడు లాంటి ప్రాజెక్టులు, ఇదే తెలంగాణాను దుర్మార్గంగా మొత్తం ఎడారిగా మార్చే పనులు జోరుగా చేస్తున్నది. ఈనాడు చేపట్టిన ప్రాజెక్టులు రెండే రెండు తెలంగాణాలో జరుగుతున్నాయనుకుంటే ఎల్లంపల్లి పరిస్థితి మొత్తం కోట్ల రూపాయలు కొట్టివేయడానికి దానిని ఉపయోగించారు. దేవాదుల రోజుకు ఒక పైపు పగిలిపోతుంది, మోటర్లు మునిగిపోతాయి. ఈ విధంగా ప్రస్తుతం ఈ ప్రాంతానికి తీరని మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్‌పార్టీ వీరి నాయకత్వంలో, రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో తెలంగాణా ప్రాంతానికి ద్రోహం చేస్తూ, నీరున్న ప్రాజెక్టు, చేపట్టడానికి అన్ని అవకాశాలు ఉన్న ప్రాజెక్టు, కావాలని తొక్కిపెట్టి దుమ్ముగూడెం ద్వారా నీళ్లు మళ్లించుకుని పోవడానికి దుర్మార్గంగా చేస్తున్న మీ కుట్రకు వ్యతిరేకంగా మేము తీవ్రమైన నిరసన తెలియజేస్తున్నాము. ఈ ప్రభుత్వం ఏదయితే ప్రకటన చేస్తున్నదో, ఏదయితే ప్రచారం చేస్తున్నదో ఈ మోసపూర్తితమైన ప్రకటనలకు తీవ్రమైన నిరసన తెలియజేస్తున్నాము. రెండవది శ్రీరాంసాగర్ మనకున్న ఏకైక ప్రాజెక్టును ఎండిపోయే దిశకు తీసుకునిపోతూ, బాబ్లీని నిలిపివేయకుండా, ఇంకా పైన 12 ప్రాజెక్టులు కడుతున్నదానిని నిలుపుదల చేయకుండా, దుర్మార్గమైన విధంగా తెలంగాణాను ఎడారిగా మార్చిన చరిత్ర మీరు అంటగట్టుకోబోతున్నారు. దీనికి ఈ ప్రభుత్వం మోసపూరితమైన ప్రకటనలతో పూర్తిగా మోసం చేస్తున్నది. ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు కొట్టివేస్తూ, ఏ పెద్ద ప్రాజెక్టు చేపట్టకుండా దుర్మార్గంగా ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రవర్తనకు తీవ్రమైన మా నిరసన తిలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

# ఎల్లంపల్లి పై కాగ్ నివేదిక

28-3-2008

అధ్యక్షా, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ 15 రోజులు ఇక్కడ చర్చ జరిగింది. ఆ రోజు టెక్నికల్‌గా ఒక చిన్న మాట దొర్లించిన తరువాత, దాని కంటెంట్‌ను మార్చి, గొడవపెట్టుకొని బయట పడ్డారు. ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు. ఇది ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పైన కాగ్ రిపోర్ట్ ఇచ్చింది. మేము ఆ రోజు ఇచ్చిన ప్రతి డాక్యుమెంట్‌ను కన్‌ఫార్మ్ చేస్తూ డీటెయిల్డ్‌గా వారు జవాబు చెప్పారు. దానికి మీరు ఏ విధమైన జవాబు చెబుతారు? మీ మంత్రితో సహా అందరినీ లోకాయుక్త విచారించింది. విచారించి ఒక రిపోర్ట్‌ని కూడా తయారు చేసింది. ఆ రిపోర్ట్‌ని తెప్పించుకొని ఎందుకు హౌస్‌లో పెట్టరని అడుగుతున్నాను. నేను 100 పర్సెంట్ ఖచ్చితంగా చెబుతున్నాను. 356 కోట్ల రూపాయలని కాగ్ చెప్పింది. 400 కోట్ల రూపాయలు మిస్ యూజ్ అయిన విషయం వాస్తవం. దానికి మేము కట్టుబడి ఉంటాము. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఈరోజు ఒక విషయం చెప్పారు. ఆ రోజు నేను కూడా సెక్రటేరియేట్‌కి వెళ్లాను. మిమ్మల్ని ఫైల్ పెట్టమంటే, సంబంధించిన రికార్డ్స్ పెట్టకుండా, సంబంధం లేని రికార్డ్స్ పెట్టి చూసుకోండి అంటే ఎవరు చూస్తారు? కాన్‌స్టిట్యూషనల్ బాడీ అయిన CAG చెప్పింది. ఏ విధంగా మిస్ యూజ్ చేశారనే విషయాలను ప్రతి పేరాగ్రాఫ్‌లో చెప్పారు. లోకాయుక్త విచారణ జరిపింది. లోకాయుక్త రిపోర్ట్‌ను పెట్టమని చెప్పండి. పొరపాటు జరగలేదని లోకాయుక్త చెబితే, ఒక్క నిమిషం కూడా ఈ ప్రభుత్వం ఈ హౌస్‌లో ఉండడానికి వీలు లేదు. లోకాయుక్త రిపోర్ట్‌ను హౌస్‌లో పెట్టమనండి It is totally a legal body. లీగల్ బాడీ విచారణ చేసింది. మా కాగితాలు అంటే తప్పు అని చెప్పవచ్చు. మీరిచ్చిన కాగితాలపై వారు విచారణ చేశారు. మీరిచ్చిన దానిపై లీగల్ స్క్రూటినీ జరిగింది కదా! మీరిచ్చిన కాగితాలను బేస్ చేసుకొని, అధికారుల స్టేట్‌మెంట్స్‌ని బేస్‌చేసుకొని వాళ్లు జడ్జిమెంట్ ఇచ్చారు. ఆ జడ్జిమెంట్‌ను బయట పెట్టమనండి. ఈ ఒక విషయంపై ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి. లోకాయుక్త రిపోర్ట్‌ను ఈ హౌస్‌లో పెట్టమని చెప్పండి ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో మీరు తిన్నారు, తిన్నారు, తిన్నారు. మీరు తిన్నారని తిన్నారని నేను వందసార్లు అంటాను.

రోశయ్యగారు చెప్పినదానికి చిన్న క్లారిఫికేషన్ ఇవ్వదలుచుకున్నాను. లోకాయుక్త రిపోర్టు మాకు రాలేదు. అందులో ఏమున్నదో మాకు తెలియదు. హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. రెండునెలల క్రితం హైకోర్టు వారు దీనిని విత్‌డ్రా చుస్తూ forthwith whom ever is concerned లోకాయుక్త రిపోర్టు పంపించమన్నారు. రెండునెలలు అవుతోంది ఇప్పటివరకు మాకు అందలేదు. మేమందరం హౌస్ నుండి సస్పెండ్ అయిన తరువాత వారి దగ్గరకు వెళ్లాము. ఆ రోజు విచారణ చేసిన జడ్జిగారు రిటైర్ అయ్యారు గనక వారు జడ్జిమెంట్ సీల్డు కవర్‌లో ఇచ్చారు. ఇప్పుడు ఆనంద్‌రెడ్డి గారిని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అపాయింట్ చేశారు. ప్రతిపక్ష శాసనసభ్యుల అవస్థ ఏమిటనేది ప్రజలు తెలుసుకోవాలి. ఈయొక్క పీరియడ్‌ను వాళ్లు ఉపయోగించుకొని వాళ్ల అడ్వైజర్‌ను ఢిల్లీకి పంపించి సుప్రీంకోర్టు నుండి స్టే తీసుకువచ్చారు.

ఇక్కడ ఉన్నటువంటి అపోజిషన్ పార్టీ నుంచి ఎటువంటివి మాకు సబ్‌కమిటికి మాత్రము ఒక్కటి కూడా మీరు పంపకుండా ఆ యొక్క రికార్డ్సు అన్నీ అక్కడ స్టే చేశారు. ఇంత ట్యాక్ట్‌ఫుల్‌గా మీరు బయటకు రాకుండా ఈ విధంగా చేసి ఈనాడు మేము మాట్లాడితే పైగా మా మీద ఎదురుదాడి చేసి మేము ఏదో తప్పుడు కాగితాలు ఇచ్చి మేము ఏదో చేస్తునట్లుగా చెప్పడం, సిఏజి చెప్పడమే కాకుండా, లోకాయుక్త రిపోర్టు ఇవ్వమని చెప్పి నోరు నెత్తి కొట్టుకుంటిమి, మళ్లీ ఇప్పటికి మీరు చెప్పేటివి అన్ని తప్పుడు అని మాట్లాడడడం అంటే ఇది ఎంతవరకు సమంజసం? ఈ యొక్క అపోజిషన్ పార్టీ ఇంత కంటే ఏమి చేయాలనేది ఒకసారి మీరు చెప్పండి. ఇంకో విషయం మీరు చెబుతున్నారు. గతంలో ఏదో జరిగిపోయిందని చెబుతున్నారు. 4 సంవత్సరాలు అయినది. అనేక విధాలైన కమిటీలు మీరు వేసినారు. అనేక విధాలైన ఎంక్వైరీలు మీరు ఆర్డర్ వేసినారు. 4 సంవత్సరాలు అయినది. ఏమైనది అంటే ఈనాడు మీకు అధికారం వున్నది. ఒకవేళ అధికారంలో వున్నటువంటి వ్యక్తి ఎదుటివ్యక్తి పొరపాటు చేసినాడు అని చెప్పి ఒకవేళ మీరు నమ్మితే మీ ధర్మాన్నీ మీరు నిర్వహించాలి. ఖచ్చితంగా వ్యక్తులను శిక్షించాలి. ఆ యొక్క సర్వాధికారం మీ దగ్గర వున్నది. యంత్రాంగం మీ దగ్గర వున్నది. ఎవరిని వద్దు అని అనడంలేదు శిక్షించండి అంతే తప్ప మీ తప్పులు ఏమైనా బయటకు వచ్చినప్పుడు ఎదురుదాడి చేయడానికి ఉపయోగించుకొనే ప్రయత్నం అది మంచి పద్ధతి కాదు. మీకు చేతనైన పని మీరు చేయండి, మీకు అధికారం లేదా? యంత్రాంగం లేదా శిక్షించే సర్వాధికారాలు మీకు ఉన్నాయి. ప్రజలు మీకు అధికారం ఇచ్చినారు కదా మరి ఏ పని చేయుండా ఎక్కడైనా మీ అవినీతి బయటకు వచ్చినప్పుడల్లా ఎదురు దాడి చేయడానికి అది ఏమైందని ఇక్కడ ఉన్నటువంటి వ్యక్తి, ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి హైకోర్టు నుంచి కేసు ఎందుకు విత్‌డ్రా చేసుకున్నట్టు రాష్ట్ర ప్రజలకు చెప్పమనండి, హైకోర్టుకు చెప్పమనండి, ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిపైన కోర్టుకు ఎందుకు వెళ్లావు తరువాత ఎందుకు విత్‌డ్రా చేసుకున్నావు, వారిని చెప్పమనండి అది అంతా వదిలి పెట్టి ఏదో ఎదురు దాడి చేయడం మంచి పద్ధతి కాదు. చేసిన తప్పు ఒప్పుకుంటారా లేకపోతే ఖచ్చితంగా ఇప్పటికి ఇంకా లీగల్‌గా ఇంకొక 6 మాసాలు మేము ఏదో తప్పించుకున్నాము తరువాత ఎట్లా అయితే అట్లా అవుతుంది అని మీరు అనుకోవచ్చు . కాని జరిగిన పొరపాటు ఖచ్చితంగా బయటకు వస్తుంది. ఈ రాష్ట్రంలో, దేశంలో అన్ని వ్యవస్థలు చచ్చిపోలేదు. ఏదైనా

ఒక వ్యవస్థ మిమ్ములను దోషులుగా తప్పనిసరిగా శిక్షిస్తుందన్న సంగతి మర్చిపోవద్దు అని చెప్పదల్చుకున్నాను.

స్పీకర్ సార్, పెద్దలు రోశయ్యగారు సోమనాథచటర్జీగారి వ్యాఖ్యలు, వారు ఇచ్చిన ఇంటర్వ్యూ సారాంశం చెప్పారు. సందర్భం మనం ఇక్కడ ఒకసారి చూసుకుంటే, ఆంధ్ర జ్యోతిలో వచ్చిన ఒక ఆర్టికల్‌ను వారు రిఫర్ చేస్తూ, ఈనాడు హైకోర్టు జడ్జిగారు ఒక suo motu కేసులో ల్యాండ్ అలాంట్‌మెంట్స్ బై ది గవర్నమెంట్ గురించి...

Yes, as per this statement I am talking. ఒక పౌరుడు లేఖ రూపంలో హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లాడు. దాన్ని ఫిర్యాదుగా స్వీకరించిన హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసిందని చెప్పి పత్రికలో వచ్చింది.

Yes, they have taken it as a petition. Itself as a petition గా తీసుకున్నారు. దీని పైన జడ్జిగారు కొన్ని కామెంట్స్ చేశారు. దాన్ని పత్రిక వారు ప్రచురించారు. అయితే ఈ జడ్జిగారి యొక్క కామెంట్స్‌ను మీరు అబ్జెక్టు చేస్తూ మీరు ఇప్పుడు ఈ ప్రకటన చేశారు? లెజిస్లేటర్స్ యొక్క లిమిటేషన్స్ ఏమిటి, అదే విధంగా జ్యుడీషయరీ యొక్క లిమిటేషన్స్ ఏమిటి అని చెప్పదలచుకున్నారా? కొద్దిగా ఎన్‌లైటన్ చేస్తే, what is the limitation of the Judiciary? మూడు లక్షల కేసులు మీ దగ్గర పెండింగులో ఉన్నాయి, మేమైనా ఇంటర్‌ఫియర్ అయితే బాగుంటుందా అని చెప్పి మీరు సోమనాథ్ చటర్జీ గారు ఇచ్చిన ఇంటర్వ్యూ అంశాలను చెప్పారు. వారు ఏదో సందర్భోచితంగా చెప్పి ఉండొచ్చు. మాకు అర్థం కాక మిమ్మల్ని అడుగుతున్నాము రోశయ్యగారూ. You kindly elaborate me . మీరు దయచేసి హౌజ్‌కు ఎన్‌లైటన్ చేయండి. దానికి, దీనికి మీరు లింకప్ చేసి ఏదైనా చెపుతున్నారా? జడ్జిగారు చేసిన కామెంట్స్ తప్పు అని అంటున్నారా? ఇదే సమస్యపైన అపోజిషన్ పార్టీగా అనేక సందర్భాల్లో చెప్పాము.

# తెలంగాణా ప్రాంత సమస్యలు - అంశాలు

2004-2009 మధ్యకాలంలో రాష్ట్ర అసెంబ్లీని కుదిపేసిన అంశాలలో 'తెలంగాణ' ప్రధానమైనది. ఆంధ్రప్రదేశ్ అవతరణ చెందాక.. జరిగిన సంఘటనలు, ఒప్పందాల ఉల్లంఘనలు.. నదీజలాలు, ప్రాజెక్టుల నిర్మాణం, ఉద్యోగుల ప్రాంతీయత సమస్యలు, ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించాలన్న ప్రజల ఆకాంక్ష... మొదలైన అనేక అంశాలపై సుధీర్ఘంగా సాగిన ప్రసంగాలలో ముఖ్య మైనవి.

సమస్యలకు మూలం ప్రాంతీయ అసమానతలే

# తెలంగాణా ప్రాంత సమస్యలు

29-7-2004

అధ్యక్షా, తమరు ఛైర్‌లో లేరు, ఇంతకు ముందు టి.ఆర్.ఎస్. సభ్యులు సత్యనారాయణ రెడ్డిగారు మాట్లాడారు. తమరు అది విన్నారో లేదో నాకు తెలియదు, ఎంతో humiliate చేస్తూ మాట్లాడారు. పద్యాలు, పాటలు, భజనలు, హరికథలు, చెక్క భజనలు చేస్తూ వారు మాట్లాడారు. అప్పుడు మేము ఏమి అనలేదు, మనం మాట్లాడినపుడు దానికి జవాబు చెబుదాములే అని కామ్‌గా కూర్చున్నాం. పెద్దలు రోశయ్యగారు ఇక్కడే వున్నారు. ఒక్క మాట కూడా అనలేదు మేము వాళ్లు మాట్లాడినంత సేపూ. We allowed it. నేను, జనార్ధన్‌రెడ్డి అందరమూ ఇక్కడే వున్నాం. అపుడు కనీసం ఎవరైనా లేచి ఎందుకయ్యా ఆవిధంగా మాట్లాడుతున్నావని అంటారేమో అనుకుంటే ఎవ్వరూ అనలేదు. వాళ్లు పద్యాలు, భజనలు చేస్తూ మాట్లాడుతుంటే మేము కామ్‌గా వున్నాం. అధ్యక్షా, ఇపుడు నేను ఏమి తప్పు మాట్లాడాను? మీరు (టిఆర్ఎస్) ఈరోజు మంత్రివర్గంలో చేరారు. తెలంగాణా పేరుతో ఉద్యమాన్ని లేవనెత్తారు. తెలంగాణ ప్రాంతం యొక్క సమస్యలను అనేక విధాలైన వేదికల ముందుకు తీసుకొచ్చారు, వాటిని ఏవిధంగా పరిష్కారం చేస్తారో చెప్పాలని అంటున్నాను. దానికి మీరు అవలంభిస్తున్న మార్గాలేమిటి? ఆ మార్గాల ద్వారా పరిష్కారం చేయబోతున్నారా? Sir, I am not bothered about this TRS. My worry is about Telangana area.(అంతరాయం)

ఈ ప్రాంతానికి సంబంధించి efficient Ministers, important portfolios, efficient persons ను పెట్టండి. కనీసం ఆవిధంగా పెట్టకుండా ఏదో వీళ్ల ఏడుపు భరించలేక బలవంతంగా కొందరికి మంత్రి పదవులు ఇస్తే తెలంగాణాకు సంబంధించి ఏ ఒక్క విషయం పై

గట్టిగా మాట్లాడలేకపోతున్నారు. వాళ్ల మనసుకు కూడా తెలుసు వారి పరిస్థితి ఏమిటో. ఆ విధమైన వ్యక్తులకు ఇవ్వడం వల్ల ఫైనల్‌గా నష్టపోతున్నది తెలంగాణా ప్రాంతం. టిఆర్ఎస్ వాళ్లు ఇక్కడ అధికారంలో చేరారు, అదే విధంగా పరిగెత్తిపోయి ఢిల్లీలో అధికారంలో చేరారు. వీళ్లు ఢిల్లీలో చేసిన హడావుడి, ఇక్కడ చేసిన హడావుడి చూసిన తర్వాత మేము ఎక్స్‌పెక్ట్ చేసిందేమంటే తప్పకుండా ఇక తెలంగాణాకు ఎక్కువ నిధులు తెస్తారని, ఎక్కువ ప్రాజెక్టులు తెస్తారని, ప్రత్యేకమైన ఒక స్పెషల్ ప్యాకేజీ తెస్తారని అనుకున్నాం. కాని ఈరోజు కళ్లు మూసుకుని ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు. ఈ ప్రాంతంలోని ఏ ఒక్క ప్రాజెక్టు గురించి గాని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో లేకుంటే వీళ్లు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఆరోజు 610 జీ.ఓ. గురించి ఊరూరికి పోయి ప్రచారం చేశారు. మేము ప్రకాష్‌రెడ్డిగారి నాయకత్వంలో దీనిపై ఒక హౌజ్ కమిటీ వేశాం. అందులో వున్న కొన్ని లొసుగులను బయటకు తీసుకొచ్చారు, వాటిని సరిచేసి అమలు చేశాం, ఇంకా కొన్ని అమలు చేయాలి. మాకు తెలుసు, పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించిన విషయం ఆనాడు సుప్రీంకోర్టులో పెండింగులో వుంది. ఎంత మంది ఆఫీసర్స్ అన్నా (అంతరాయం) we over-ruled them and gave order for appointing them. Fresh recruitment లో అమలు చేశాం. సర్వీస్ కండిషనాలిటీస్ పాతవి సుప్రీంకోర్టులో పెండెన్సీలో ఉండడం వల్ల అవి ఆగిపోయాయి. ఆ పెండెన్సీ ఏమిటో మీరు ఆలోచన చేయండి. 610 జీ.ఓ ఇపుడు ఏమైందంటే, మా తెలంగాణా వచ్చిన తర్వాత చూసుకుందాం, ఇప్పుడెందుకని మాట్లాడుతున్నారు, ఇదండీ వీళ్ల బాధ్యత. మన తెలంగాణా వచ్చిన తర్వాత మన ప్రాజెక్టులను గురించి మాట్లాడుదామంటున్నారు. మొన్న రేసు కోర్సు విషయం గురించి మాట్లాడారు. రేస్ కోర్సు అంశం పోతే తెలంగాణాలోని పేదలకు ఒక్కొక్కరికి మూడు ఎకరాలు ఇస్తామన్నారు. రేసు కోర్సు పోయింది కదా, ఇక ఇవ్వండి. అమ్ముతామన్నారు కదా, మొత్తం అమ్మి ఇవ్వండి దానికి సంబంధించి మేము చేసిందీ లేదు, అక్వైర్ చేసిందీ లేదు, అసలు ప్రాజెక్టే రాలేదు, కేవలం అది కాగితాల మీద వుంటెనే అన్ని విధాలుగా మీరు చెప్పారు. ఢిల్లీకి వెళ్లి నిజాం నగలు తీసుకొచ్చి వాటిని అమ్మి ఆ డబ్బుతో కేవలం తెలంగాణాలోనే ప్రాజెక్టులు కడతామని ముఖ్యమంత్రిగారికి చెప్పండి. అవేమీ చెప్పకుండా తమాషా చేసుకుంటూ, రోజూ డిన్నర్లు, పార్టీలు చేసుకుంటున్నారు. రోజూ బిర్యానీ వంటకాలు తయారు చేసి, అవసరం వున్న వారిని పిలిచి దావత్తులు చేసుకోవడమే సరిపోతోంది మీకు. **అధ్యక్షా, తెలంగాణాలో ఒక విధానం వుంది. వెనకబడిన ఈ ప్రాంతంలో వుండే కొంత మంది పెత్తందార్లు ఎవరైతే అధికారంలో వుంటారో వాళ్లను పిలిపించి, వారికి బ్రహ్మాండమైన దావత్తులు ఇచ్చి, బిర్యానీలు తినబెట్టి, వారి మెప్పుపొంది, వాళ్ల ద్వారా అధికారాన్ని పొంది గ్రామాల మీద పడి దోచుకుతినే వాళ్లు.** ఈరోజు వీళ్లు కూడా అధికారంలో వున్న వాళ్ల చుట్టూ తిరుగుతూ, సోనియాగాంధీ గారిని ఒకదాన్ని పట్టుకుని, మేము ఏదో రకంగా సాధించుకొస్తామని మాట్లాడుతున్నారు. అధ్యక్షా, ఏదైనా ఉద్యమం తీయాలంటే ప్రజాస్వామ్యవాదులు తీయాలి, ప్రజాస్వామ్యం మీద నమ్మకం వున్న వాళ్లు తీయాలి, not autocrats. ఈరోజు మీరు ఏమి మాట్లాడుతున్నారు, ఎలా తెలంగాణాను తీసుకరాదలిచారు, తెలంగాణా సమస్యలను పరిష్కారం చేయడానికి మీకేమైన ఆలోచన వుంటే తెలియజేయండి. రోజూ ఒక మాట మాట్లాడుతున్నారు.

ఈ ప్రాంతంపై ఏమి ప్రేమవుంది, ఈ ప్రాంతానికి మీరు ఏమి చేయదలుచుకున్నారో స్పష్టంగా ఇంతవరకూ ఒక్కటి కూడా చెప్పలేదు. తెలంగాణా వచ్చిన తర్వాత మాట్లాడుకుందామని చెబుతున్నారే తప్ప 70 రోజులైంది ఈనాటి వరకు ఈ ప్రాంతానికి మీరు ఒక కొత్త పథకం గాని ఏదైనా తీసుకొచ్చారా? సోనియా గాంధీతో సెల్‌ఫోనులో మాట్లాడుతున్నానంటారు, సోనియా గాంధీ దీనిపై ఇప్పుడే చెబుతారని అంటారు, మీరేమైనా ఈ ప్రాంతానికి ఒక కొత్త విషయం తీసుకొచ్చారా? అని అడుగుతున్నాను. అధ్యక్షా, పొద్దున రామకృష్ణుడు గారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. He started his speech with one serious objection. You were in the Chair Sir. అదే మంటే, మీరు ఈ విధంగా సోనియాగాంధీని పొగుడుతున్నారు, అడ్వర్టయిజ్ చేస్తున్నారు, మావోతో, మహాత్మాగాంధీతో ఆమెను పోలుస్తున్నారు, ఏమిటిది అని ప్రశ్నించారు. అధ్యక్షా, వీళ్లు ఆమెను ఏకంగా శ్రీరామచంద్రుడితో పోల్చారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రిగారి విజ్ఞతకే వదలిపెడుతున్నాను. చరిత్ర తెలిసిన వాళ్లెవరూ కూడా ఆ విధంగా మాట్లాడరు. అధ్యక్షా, మానవ చరిత్రలో ఇద్దరు మహానుభావులను నేను చాలా రెస్పెక్ట్ చేస్తాను. The greatest personalities, I can say, one is Mao and another one is Mahatma Gandhi. These two persons though they never met each other, వాళ్ల ఒక్క పిలుపుతో కోట్లాది మంది ప్రజలు వారి బాటలో నడిచారు, ప్రపంచ చరిత్రను ప్రభావితం చేసిన మహానుభావులు సార్ వాళ్లు. సార్, నేను చైనాకు పోయినపుడు మావో విగ్రహం దగ్గరికి వెళ్లిచూశాను, చూడగానే ఆ క్షణంలో నేను ఎంతో పులకించిపోయాను. The way he contributed to the human kind తెలుసుకోండి. మహాత్మాగాంధీతో, మావోతో సోనియాగాంధీని మీరు పోల్చుకుంటున్నారు. కాని అసలు రహస్యం అది కాదు సార్. శ్రీరామచంద్రునితో పోల్చుకోవడం కాదు. చంద్రశేఖర్‌రావేమో సోనియా గాంధీతో మాట్లాడుతున్నాని అంటాడు, ఆయన లోపల వీళ్లు బయట. ముఖ్యమంత్రిగా వుండి ఈయన బయట కూర్చుంటే, నేను ఇప్పుడే సోనియాగాంధీతో మాట్లాడి బయటకు వస్తున్నానని ఆయన చెబుతారు. ఆయనకంటే ఎక్కువగా పొగడాలని తాపత్రయపడుతున్నారు. ఆయన ఎప్పుడూ వాళ్ల చుట్టూ చేరి ఏమి చేస్తున్నాడనే చిక్కులో పడి ఒకరి మీద ఒకరు పోటీ పడి చేస్తున్నారే గాని యాక్చ్యువల్‌గా మీరు ఈ రాష్ట్రానికి ఏమి చేయదలుచుకున్నారో చెప్పండి. ఈ వెనుకబడిన ప్రాంతానికి ఏమి చేయదలుచుకున్నారో ఒక స్పష్టత లేని నిస్సహాయులు, అసమర్థులు, రాజకీయ దివాలాకోరుతనం వున్న మీరు ఈరోజు మమ్ములను బెదిరిస్తున్నారా? మాగురించి మాట్లాడుతారా? ఈనాడు ఏదో చెబుతున్నారు, అలిపిరి సంఘటన జరిగిన తర్వాత ఏదో ద్రోహం చేయబోయామంటున్నారు. At that time, I was the Home Minister of the State. I knew what was my responsibility on that day. ఎప్పుడైతే నెంబర్ వన్ పొజిషన్‌లో వున్న వ్యక్తిపై దాడి జరిగిందో, it was my duty to inform to the State what was going on. It was my duty to inform to my colleagues what was going on. I had done my duty on that day. రాత్రి 8,9 గంటల ప్రాంతంలో మీటింగు పెట్టాను. ఒక్కసారిగా అందరిలో ఆందోళన మొదలైంది. మా నాయకునికి ఏమి జరిగింది, మా నాయకుడు ఎలా వున్నాడు అనే దానిపై సమాచారం తెప్పించుకుని మేమంతా ఆరోజు మాట్లాడుకున్నాం.

ఇమ్మీడియేట్‌గా we arrived by flight from Chennai and we have made several arrangements. ఆ రోజున స్పెషల్ డాక్టర్స్ అందరినీ పిలిపించి నా డ్యూటీ నేను చేశాను. ఏదో మనిషి బావిలో పడితే తాడు కోసం పరిగెత్తడంకన్నా, ఆ టైమ్‌లో ఒక సీనియర్ మినిస్టర్‌గా ఆ టైమ్‌లో చేయవలసిన డ్యూటీని రెస్పాన్సిబుల్‌గా డిశ్చార్జ్ చేశాను తప్ప ఇంకొకటి కాదు. అటువంటి దివాళాకోరుతనపు ఆలోచనలు మీకు వస్తాయి తప్ప మాకు రావు.

సరే, టి.ఆర్.ఎస్ యొక్క భవిష్యత్ ఏమిటో త్వరలోనే తెలుస్తుంది. నా రిక్వెస్టెల్లా 610 జీ.ఓ. పైన, కొంత exercise జరిగింది. My only request to this government is that many other departments have to be reviewed. ఇంకా కొన్ని డిపార్టుమెంట్లను రివ్యూ చేయవలసి ఉంది. కాబట్టి¼ again you constitute a House Committee on 610 G.O., so that they can go in depth. మొన్ననే ఇంటిరిమ్ రిపోర్టు చదివాను. ఇంకా కొన్ని ఇంప్లిమెంట్ కావాలి. ఇంకా కొన్ని డిపార్టుమెంట్స్ రివ్యూ జరగవలసి ఉంది. కాబట్టి ఇంకొక కమిటీని ఏర్పాటు చేసినట్లయితే, వాళ్లు చెపుతారు, తీసుకొని వస్తారు, మీరు ఇంప్లిమెంట్ చేయండి. మేము కూడా మా యొక్క అనుభవంతో దానిని ఏ విధంగా తీసుకొని రావాలో తీసుకొని వస్తామని తెలియచేస్తున్నాను. అదే విధంగా టిఆర్ఎస్ వాళ్లు చెపుతున్నారు అదిగో వచ్చేస్తున్నది, అదిగో దిగుతున్నది అనే మాట అంటున్నారు. అది వస్తుందో, పోతుందో నాలుగు రోజుల్లో మనకు తెలిసిపోతుంది. మనకు ఈనాడు కావలసిందల్లా అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పినట్లుగా మా రిక్వెస్టు ఏమిటంటే, మీరు టోటల్‌గా...(అంతరాయం)

మొత్తం ప్రాజెక్టులపైన మీరు రివ్యూ చేయండి. తరువాత మరో ముఖ్యమైన సెక్టార్ వచ్చేసి ప్రాజెక్టు. పవర్ ప్రాజెక్టు పైన, పవర్ సెక్టార్ గురించి మేము మొదట్లోనే చెప్పాము. ఈరోజు కూడా చెపుతున్నాను. **పవర్ సెక్టార్ చాలా ముఖ్యమైన సెక్టార్. దానిని మీరు ఈజీగా తీసుకుంటున్నారు. బడ్జెట్ కేటాయింపులు సరిగా చేయలేదు. మీరు మాఫీలు చేస్తున్నారు. దానికి సరిపడ ప్రొవిజన్ ఇవ్వడం లేదు.** ఈ సెక్టార్ కొలాప్స్ అయిపోతుంది. I would like to give one example. Punjab is the richest state in the country. అయితే వారు పవర్ సెక్టార్‌లో చేసిన పొరపాట్ల వల్ల ఈరోజు అక్కడ ప్రజలకు కరెంట్ ఇవ్వలేకపోతున్నారు. మొన్న నేను పంజాబ్‌లో చూశాను. అక్కడి ఎం.పి.లు ఇద్దరు ముగ్గురు ఇక్కడకు వచ్చారు, వాళ్లు చెపుతున్నారు. 8 గంటల నుండి 2 గంటల వరకే కరెంట్ ఇస్తున్నారు. షాపులకు పవర్ ఇచ్చే పరిస్థితి లేదు. ఆ విధంగా అక్కడ పవర్ సెక్టార్ కొలాప్స్ అయిపోతున్నది. అంతా గందరగోళంలో పడ్డారు. కాబట్టి మీరు కళ్లు తెరవకపోతే, ఇక్కడ కూడా అటువంటి Situation రాబోతున్నది. ఆల్‌రెడీ మన పవర్ సెక్టార్ ఎన్నో రకాల ఇబ్బందులతో ఉంది. ప్రతి సంవత్సరం 18 పర్సెంట్ గ్రోత్ రేట్ ఉన్న సెక్టార్ ఇది. 18 పర్సెంట్ మామూలు విషయం కాదు. You have to add 2000 MWs. దానికి డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌మిషన్ లైన్స్ కావాలి. ప్రొడక్షన్ కావాలి. గతంలో ఉన్న ప్రొడక్షన్‌కు అదనంగా కలిపితే తప్ప పరిస్థితి బాగుపడదు. అందుకు కనీసం 15, 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే తప్ప ఆ సెక్టార్ రివైవ్ కాదు. అడిషన్స్ కాకపోయినా ఉన్న దానిని సర్‌వైవ్ చేసే

పరిస్థితి లేదు. అటువంటి ప్రమాదం రాబోతున్నది కాబట్టి, in advance we are cautioning this government. దాని మీద మీరు దృష్టి కేంద్రీకరించడం లేదు. దయచేసి దాని మీద దృష్టి పెట్టండి. దానిని రక్షించండి. అందుకోసం ఈ పవర్ సెక్టార్‌ను మేము ఏ స్టేజ్‌లో ఉంచామో, ఆ స్టేజ్‌లో అయినా దానిని కంటిన్యూ చేయమని చెపుతున్నాము. మేము మీలాగా ఫ్రీగా ఇచ్చి ఉండలేకపోవచ్చు. మాకు ఉన్న బాధలు మాకు ఉన్నాయి, మాకు ఉన్న పాలసీలు మాకు ఉన్నాయి ఆ రోజున. అయితే ఈరోజు పరిస్థితి ఏమిటి? ఫ్రీగా కరెంట్ ఇస్తామంటున్నారు. మొన్న నేను మా మండలంలోని ఒక ఊరుకి వెళ్లితే రైతులు కరెంట్ లేక ఇబ్బంది పడి, ఎ.ఇ. దగ్గరకు వెళ్లి అయ్యా మా ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయింది, రిపేర్స్ చేయమంటే, ఫ్రీ కరెంట్ ఇట్లాగే ఉంటుంది, నువ్వు ఏమైనా రూపాయి అయినా కడుతున్నావా చేయడానికి అని సమాధానం చెప్పాడంట. ఆల్‌రెడీ స్టార్ట్ అయిపోయింది. మీరు తెలుసుకోవడం లేదు. కాబట్టి ఫ్రీగా కరెంట్ ఇస్తే ఇట్లాగే ఉంటుంది.

ఈనాడు మొత్తం ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద 40,50 వేల కోట్ల రూ.లు ఖర్చు పెట్టబోతున్నామని చెపుతున్నారు. దాని గురించి ఆలోచన చేయండి. 50 వేల కోట్ల రూ.లకు మీరు ఆల్‌రెడీ బిడ్డింగ్సు కొరకు ముందుకు పోతున్నారు. ప్రీ క్వాలిఫికేషన్ కోసం టెండర్లు పిలిచారు. ఆ విషయం గురించి అడిగితే లేదూ ఆ ఆలోచన చేయడం లేదంటున్నారు. మొన్న అసెంబ్లీలో దీని గురించి అడిగిన తరువాత చూస్తామన్నారు. మీరు చేస్తారనే నమ్మకం లేదు. ఈ అసెంబ్లీ అయిపోయాక ఎక్కడికి తీసుకొనిపోతారో నాకు అయితే అర్థం కావడం లేదు. పదిమంది కాంట్రాక్టర్లకు conditionalities will be like this అని చెప్పారు. ఇంకొక కాంట్రాక్టరు వచ్చి ఆల్‌రెడీ వర్క్ బిగిన్ చేశారు. ఆ విధమైన ఒక ప్రమాదం ఉంది.

ఆ విధంగా మనం తీసుకోవలసిన కేర్ మనం తీసుకోవాలి. ఈరోజు ఏ విధంగా అడ్మినిస్ట్రేషన్ జరుగుతున్నదో ఆలోచన చేయండి. ఈరోజు accountability పూర్తిగా పోయింది. మీరు ఈరోజు ఏదో మాట్లాడుతున్నారు బ్రహ్మాండంగా ఉందని. కాని accountability పోయింది. వీళ్ల ముఖ్యమంత్రి ఇప్పుడు రాజీవ్ పల్లె బాట తీసుకున్నా తీసుకోవచ్చు, ఎవరైనా ఏ కార్యక్రమం అయినా తీసుకోవచ్చు. అయితే మేము ఆనాడు నమ్మాము జన్మభూమి కార్యక్రమం ఒక ఉన్నతమైన కార్యక్రమం అని, జన్మభూమి కాన్సెప్ట్‌ను ప్రజల వద్దకు తీసుకుని వెళ్లాము. మేము ప్రజల వద్దకు వెళ్లాము. నేను అయిదు సంవత్సరాలు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా పనిచేశాను. అధికార యంత్రాంగం గ్రామాలకు ఒక్కసారి కూడ పోరు ఒక్కొక్క సందర్భంలో. ఎం.ఆర్.ఓ.లు, ఎం.డి.ఓ.లు ఏ విధంగా తిరుగుతారో మీకు తెలియనిది కాదు. కాబట్టి కనీసం జన్మభూమి పేరుతో అయినా మొత్తం యంత్రాంగం గ్రామాలకు పోయింది. సామాన్య ప్రజలు తమ కనీసం సౌకర్యాలను అడిగే హక్కు మా ప్రభుత్వం కల్పించింది. ఆ విధంగా కొన్ని పనులు జరిగాయి. పది అడిగితే, రెండు, మూడైనా అయి ఉండవచ్చు. కాని అడిగే హక్కు మాత్రం కల్పించబడింది. ఈనాడు పల్లె బాట అని పోతున్నారు. మీరు ఈ కార్యక్రమం కింద ఎంత మందితో ఇంటరాక్ట్ అవగల్గుతారు? Is it practically possible? మేము కూడా మంత్రులుగా చేశాము. మేము

ఒక జిల్లాకు వెళ్లినట్లయితే, మొత్తం జిల్లా యంత్రాంగం అక్కడే ఉంటుంది. మూడు రోజుల ముందు నుండి arrangements చేయాలి, పల్లెబాటలో మీరు అధికారుల్లో ఏ విధంగా జవాబుదారీతనం తీసుకొని వస్తారు అడ్మినిస్ట్రేషన్ విషయంలో, అది సాధ్యమయ్యేనా ? Is it practicable? మేము టెక్నాలజీ వాడాము. మీరు కూడా వాడండి. ఈ రోజు మనమందరం ఆలోచన చేయాలి. అదృష్టవశాత్తు మన ఎం.ఎల్.ఏ.లు అందరం ప్రభుత్వంలో ఒక మంచి దశలో ఉన్నాము. మానవ చరిత్రలో ఎవరికీ లేని అవకాశం మనకు ఉంది. Technology is providing opportunities to us. భారతదేశం వైపు మొట్టమొదటిసారిగా ప్రపంచం మన వైపు చూస్తున్నది. ఎన్నడూ గతంలో అలా చూడలేదు. ఈనాడు మన వైపు చూస్తున్నారు. ఈనాడు టెక్నాలజీ రంగంలో మన వాళ్లు ముందుకు వెళ్లిపోతున్నారు. ఆ టెక్నాలజీని వాడుకోండి. ఆ టెక్నాలజీతో మీరు పేదరికం తొలగించండి. దానికి అనేక అవకాశాలున్నాయి. ఆ విధమైన కార్యక్రమాలు తీసుకోవాలి తప్ప, మేము వీడియో కాన్ఫరెన్స్‌లు పెట్టము, మేము ఎవరితోనూ మాట్లాడం, మేము మా పాత పద్ధతుల్లోనే పోతాము, మేము పల్లె బాటలోనే పోతాము అనడం మంచిది కాదు. You use the latest technology. దాని కోసం కావలసిన రిపోర్టులు తెప్పించుకోండి. ఈనాడు cheapest technology మనకు అందుబాటులో ఉంది. దానిని సమస్యలు పరిష్కరించుకోవడానికి, జవాబుదారీతనం తీసుకొని రావడానికి, కరప్షన్ కంట్రోల్ చేయడానికి ఉపయోగించుకోండి. ఒకాయన అయితే పాపం పద్యాలు కూడా పాడి వినిపించాడు. (అంతరాయం) ఒకసారి సెక్రటేరియేట్ దగ్గరకు వెళ్లండి. సుల్తాన్ బజార్ కన్నా అధ్వానంగా ఉంది. ఏ ఛాంబర్ అయినా చూడండి అధ్యక్షా, ఎక్కడ చూసినా పైరవీలే. పేపర్లో పుంఖాను పుంఖలుగా వస్తున్నాయి. ఆ విధంగా అవినీతి విచ్చలవిడిగా ఉంది. వచ్చి రెండు నెలలు కూడా కాలేదు. కనుక ఇటువంటి వాటిని కంట్రోలు చేయాలని తెలియచేస్తున్నాను. అడ్వయిజర్స్‌ను మీరు పెట్టుకుంటున్నారు. అడ్వయిజర్స్ గురించి మనం చాలా చర్చ చేశాము. (అంతరాయం)నేను కొరుతున్నది ఒక్కటే, ఈ రాష్ట్రంలో మీరు ప్రతి ఒక్క విషయంలో తొందర పడుతున్నారు. మారటోరియం విషయంలో తొందర పడ్డారు. ముస్లిం రిజర్వేషన్ విషయంలో తొందర పడ్డారు. నేను ఆ రోజే గట్టిగా చెప్పాను ఇది నిలవదని. మీరు సరైన exercise లేకుండా తీసుకుని వస్తున్నారు, సమస్యలు వస్తాయని చెప్పాము. ఆ రకంగా అన్ని విషయాల్లోనూ hasty decisions తీసుకుంటున్నారు. ఇంతవరకూ చెప్పిన కార్యక్రమాలలో ఎక్సెప్ట్ పవర్ బిల్స్, విద్యుత్ బకాయిలు మాఫీ నిర్ణయం తప్ప ఏం కొత్త నిర్ణయం తీసుకున్నారు? ఆ రోజు మేము ముక్కు పిండి వసూలు చేస్తే బకాయిలు రూ.1300 కోట్లు ఉండేవా? ఆ విధంగా చూసీ చూడనట్లు ఉండేవాళ్లం. ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా జాగ్రత్త పడేవాళ్లం. ఈ రోజు మీరు ఆ ఒక్క పాజిటివ్ నిర్ణయం తప్ప మరో నిర్ణయం ఏదైనా చేశారా? ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితులలో ఖచ్చితంగా, మారటోరియం పెట్టి, రైతాంగాన్ని ఇబ్బంది పెట్టారు. ముస్లిముల రిజర్వేషను తీసుకువచ్చి, మేమెంత చెప్పినా వినకుండా కోర్టులో పడేశారు. దీనిని ఏమి చేయాలో తెలియని పరిస్థితి. హెల్ప్‌లైన్సు అన్నారు. అవి హెల్ప్‌లెస్ లైన్సు అయిపోయాయి. కొత్త పద్ధతిలో రోజుకు ఒక జీవో ఇస్తున్నారు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను ఇస్తున్నారు. దిక్కుతోచని దిశలో వేలాది కోట్ల

రూపాయలు అప్పులు తెచ్చి ప్రాజెక్టులు కడతామంటున్నారు. నీళ్లున్నాయా లేవా, పర్మిషన్సు ఉన్నాయా లేదా అనేది చూడకుండా అయోమయ పరిస్థితులలో ఈనాడు సాగునీటి మీద పోతున్నారు. తొందరపాటు నిర్ణయం వల్ల రాష్ట్రం నష్టపోతోంది. దయచేసి, ప్రతీదీ తొందరపాటుగా ఆలోచన చేయకండి. ప్రాబ్లెం వస్తే ఎక్స్‌పర్టులను పిలవండి. ఆల్‌పార్టీ మీటింగు పిలవండి. ఇదీ కాకుండా అదీ కాకుండా ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో వెనుకబాటుతనం వైపు నెట్టేస్తున్నారు. 5 సంవత్సరాల టైము ఉందంటున్నారు. ఒక్క మెతుకు ముట్టుకుంటే తెలుస్తుంది వీళ్ల ఆలోచనా ధోరణి. ఈ ఆలోచనలతో ముందుకుపోతే రాష్ట్రం నష్టపోతుంది. దయచేసి, నిధానంగా ఆలోచించి, ప్రజోపకరమైన పనులు చేపట్టండి.9 సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఈ రోజు అధికారం మీ చేతిలోకి వచ్చింది. రకరకాల పొత్తులు పెట్టుకున్నారు. రకరకాల హామీలు ఇచ్చారు. ఏదో రకంగా మోసం చేసి, అధికారంలోకి వచ్చారు. కనీసం ఇప్పుడైనా అధికారంలోకి వచ్చాక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సేవ్ చేసే విధంగా, మెచ్చుకునే విధంగా చరిత్రలో మిగిలిపోవాలి గానీ చరిత్ర హీనులుగా, అవగాహన లేని వ్యక్తులుగా మిగిలిపోయే పరిస్థితి బాగా లేదు. ఆ విధంగా ఉండవద్దని కోరుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

# 610 జీవో పైన

I want to clarify from my learned friend. అధ్యక్షా, 610 జీవో పైన ఇంటెరిమ్ రిపోర్టు ఇచ్చారు. వారు చెప్పినట్లు ఒకటి కాదు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరో రెండు మూడు డిపార్టుమెంట్సు క్లారిఫై చేశాము. పోలీసు డిపార్టుమెంట్‌లో there were two issues in police department. మేము కూడా చెప్పాము. Let him verify. Even though there was lot of resistance. I have implemented it in the new recruitment. ఆ విధంగా న్యూ రిక్రూట్‌మెంటు ఎలా చేశాము. Immediately, the day I received the report, I have convened a meeting with the senior officials. We have taken a decision on that day. తర్వాత వచ్చే బ్యాక్‌లాగ్స్ ఏవైతే ఉన్నాయో వాటిని, because a case was pending in the Supreme Court and because సర్వీసు మేటర్స్ ఇన్‌వాల్వ్ అయి ఉంటాయి కాబట్టి, I took a decision in the police department because it is a very important department. గందరగోళం అయిపోతుందని. ఇమ్మీడియెట్‌గా పర్స్యూ చేయమని సుప్రీం కోర్టులో లాయర్సుని పెట్టాము. అదే అడగదలచుకున్నాను. రీకానిస్టిట్యూట్ చేయమని చెబుతున్నాను. సుప్రీం కోర్టులో ఏం ప్రాసెస్ అవుతోంది, ఏం చర్య తీసుకోవాలి అనేది వర్కవుట్ చేశాను. ఇదే కాకుండా ఇతర డిపార్టుమెంట్సు ఇంకా రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది. ఏనాడూ మేము వెనక్కి పోలేదు. జడ్‌పి ఛైర్మన్‌గా I was the first person to open this issue. రంగారెడ్డి జిల్లాలో స్టార్టు చేశాము. అదే పద్ధతిలో కంటిన్యూ చేసి మీ పార్టీలో చేసిన అన్యాయాలను సరి చేసుకుంటూ వచ్చాము.

# తెలంగాణా ప్రత్యేక చర్చ

24-3-2005

స్పీకర్ సర్, ఈనాడు అతి కీలకమైన అంశం, ఈ రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో అనేక విధాలైన మలుపులు తిరుగుతున్న అతి కీలకాంశం పైన ఈనాడు మనం శాసనసభలో చర్చిస్తున్నాము. ఈనాడు సర్వీస్ మ్యాటర్స్, ఉద్యోగావకాశాలు, ఈనాడు వున్న సామాజిక పరిస్థితులలో సహజంగానే యువతలో అనేక విధాలైన ఆందోళనలు, అపోహలు, ఆశలు రేకెత్తించబడుతున్నాయి. ఈ అంశం మనం చర్చించుకునే టైమ్‌లో మనం రాజకీయాలకు అతీతంగా మానవతా దృక్పథంతో, న్యాయబద్దంగా, ఇది బలవంతులకు బలహీనులకు మధ్య పోటీగా కాకుండా సమాన దృక్పథంతో, సమాన న్యాయం చేయాలనే ఆలోచనా విధానంతో ఈ సభ ఆలోచన చేయాలని నేను అప్పీలు చేస్తున్నాను. ఈనాడు సర్వీస్ మ్యాటర్స్‌కు సంబంధించి అనేక ఉద్యమాలు వచ్చాయి. ఆంధ్ర రాష్ట్ర ఆవతరణ జరిగి 50 సంవత్సరాలు కావొస్తుంది. ఇప్పటికి ఒక ప్రాంతం, ఆ ప్రాంత వ్యక్తులు తమకు అన్యాయం జరగుతున్నదని గొంతెత్తి చెప్పి ఆందోళన చేయడం, ఏదో ఒక రకమైన కమిటీలు రావడం, మరలా కొంత కాలం అలా వుండిపోవడం, మరలా అన్యాయం జరుగుతోందని గళం విప్పడం, ఈ రకంగా జరుగుతూ వచ్చిన వెనుకటి చరిత్రకు మనం వెడితే ఈ విషయాలన్నీ తెలుస్తాయి. అధ్యక్షా తమరు గమనించండి, తెలంగాణా ప్రాంతంలో ఉద్యమాలు వస్తూనే వున్నాయి. ఎందుకు ఈ రకంగా వస్తున్నాయనేది రాజకీయంగా మనందరం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. మొదటి నుండి యిక్కడ ఒక రకమైన అన్‌రెస్ట్ కనబడుతూ వుంది. ప్రపంచ దృష్టిని ఆకర్షించిన తెలంగాణా సాయుధ పోరాటం ఈ పుడమి మీదనే వచ్చింది. భారతదేశమే కాకుండా యావత్ ప్రపంచం గుర్తించినట్టి తెలంగాణా సాయుధ పోరాటం, పేద ప్రజలు ఆనాటి అన్యాయానికి, అక్రమానికి, దుర్మార్గానికి వ్యతిరేకంగా

పోరాడిన ఉద్యమం ఈ గడ్డమీదనే జరిగింది అధ్యక్షా! స్వాతంత్ర్యానంతరం ఈ గడ్డమీద అనేక రకాల ఒడిదుడుకులు సంభవించిన తరువాత ఆనాడు యిదే తెలంగాణా ప్రజలు తెలుగు భాషను రక్షించుకోవడానికి, తమ సంస్కృతిని, సాంప్రదాయాలను రక్షించుకోవడానికి తమ ప్రాణాలను కూడా అడ్డుపెట్టి ఎందరో త్యాగధనులు త్యాగాలు చేసిన సందర్భాలను కూడా మనం చూశాము. ఆరోజుల్లో ఆంధ్ర మహాసభ ఉద్యమాలను నడిపి, భాషను రక్షించుకోవడం కోసం త్యాగాలు చేయడం జరిగింది. తెలుగు చదువుకోవడానికి అవకాశం లేని పరిస్థితుల్లో ఆ భాష పట్ల, సంస్కృతి పట్ల వారు పడిన తపన, యిబ్బందులు తమకు తెలియనివి కాదు. మేము అప్పట్లో చిన్న పిల్లలం. మీరు చూసి వుంటారు. మేము మా తల్లిదండ్రులు చెబుతూ వుంటే వినేవారము. వారు ఎన్నో యిబ్బందులు పడడం, ఎన్నో రకాల దోపిడీలకు గురి కావడం చూశాము. ఆ క్రమంలో వచ్చిన ఉద్యమాలు, ఆ తరువాత వచ్చిన ఉద్యమాలు దరిమిలా రాష్ట్రం ఏకంగా వుండాలని పెద్దలు నిర్ణయించారు. ఆనాడు సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. పెద్దమనుషుల ఒప్పందాలు చేసుకున్నారు. ఆ ఒప్పందంలో ఎన్నో విషయాలు ప్రస్తావనకు వచ్చాయి. ఒప్పందాల తరువాత అనేక రకాలైన పరిణామాలు సంభవించాయి. 1969లో ఒక ఉద్యమం వచ్చింది. కారణం ఆ ప్రాంతానికి ఎంప్లాయ్‌మెంటేషన్‌లో అన్యాయం జరిగిందని, ఆ ప్రాంత అభివృద్ధిలో అన్యాయం జరిగిందనేది. ఆనాడు విద్యార్థులు, ఉద్యోగులు చేపట్టిన ఉద్యమం చివరకు ఒక పెద్ద ఉద్యమంగా మారింది. ఆ సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి గారు 310 నంబర్ గల జీవోను యిష్యూ చేయించి, యిదే పద్ధతిలో ఆ రోజుల్లో ఏమి జరిగిందో వెరిఫై చేయండని జీవో నంబర్ 36 తెచ్చారు. నిజంగా ఎంతమంది లోకల్స్, నాన్‌లోకల్స్ వున్నారనేది వెరిఫై చేయండని చెప్పారు. **అప్పట్లో ముల్కీ వుంది. నేను చదువుకునే రోజుల్లో నాకు ముల్కీ సర్టిఫికేట్ వుంది. విద్యార్థులుగా మేము ముల్కీ సర్టిఫికేట్ తీసుకునేవారము. వాటిని విద్యాసంస్థలలో యిచ్చేవారము. ముల్కీని అతిక్రమించి ఈ ప్రాంతంలో ఉద్యోగాలు ఎవరు యిచ్చారో, అది ఎంతవరకు నిజమో జీవో 36 ద్వారా వైడ్‌గా డిస్కస్ చేయడం జరిగింది.** కానీ ఆ తరువాత మరలా వచ్చిన పరిణామాలు, ముల్కీ చెల్లుతుందా, లేదా అనేది హైకోర్టులో వేశారు. హైకోర్ట్ అప్‌హెల్డ్ చేసింది

సుప్రీంకోర్టుకు పోతే సుప్రీంకోర్టు కూడా అప్‌హెల్డ్ చేసింది. స్థానికులకు ప్రొటెక్షన్ వుండాలని చెప్పడం జరిగింది. కాన్‌స్టిట్యూషనల్‌గా వున్న వేలిడిటీ గురించి వారు చెప్పడం జరిగింది. ఆ తరువాత మరలా ఉద్యమం వచ్చింది. ఆ తరువాత మరలా అక్కడి నుండి ఉద్యమాలు, యిక్కడ నుండి ఉద్యమాలు వచ్చాయి. మధ్యలో ఆనాడున్న పెద్దలు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, ఆమెకున్న పర్సనాలిటీ, ఆమెకున్న రాజకీయ పలుకుబడితో అందరినీ కూర్చుండబెట్టి సమైక్య ఆంధ్రప్రదేశ్‌గా వుండాలని చెప్పడం జరిగింది. అన్యాయం జరిగిన దానికి ఆలోచన చేద్దామనే ధోరణితో మాట్లాడి సిక్స్ పాయింట్ ఫార్ములాను ఆమె తీసుకువచ్చారు. సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం మినిమం రిక్వయిర్‌మెంట్స్, కామనాలిటీస్ ఐడెంటిఫై చేశారు. సిక్స్ పాయింట్ ఫార్ములాకు అనుగుణంగా ఫార్ములా వుంటే సరిపోదు. కాన్‌స్టిట్యూషనల్ వేలిడిటీ కూడా తీసుకురావాలని అనుకొని దాన్ని రాజ్యాంగబద్ధంగా అమలుచేయడానికి 32వ రాజ్యాంగ

సవరణ చేశారు. ఆ విధంగా సర్వీస్ మ్యాటర్స్‌లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ యిచ్చారు. నేను అందులోకి పోవడంలేదు. సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం ఈ ప్రాంతంలో న్యాయం జరిగే విధంగా వెరిఫై అయిందా లేదా అనేది చూసినప్పుడు, 30 సంవత్సరాల తరువాత దాన్ని గురించి డిస్కస్ చేయడం సమంజసంగా వుండదు. ఆనాడున్న మహానుభావులు ఏ విధంగా ఆలోచన చేశారు? ఎట్లా ప్రొటెక్ట్ చేద్దామనుకున్నారు? వారి వారి యింటరెస్ట్‌లు ఏమిటి? ఏది ఏమయినప్పటికీ ఒక ఫార్ములా క్రిందికి తెచ్చారు. 1969 తరువాత వచ్చిన ఉద్యమం పోయింది. ఆ తరువాత వచ్చిన ఉద్యమం పోయింది. ఆ తరువాత పరిణామ క్రమంలో ఈ ఫార్ములా మూలంగా కొంత న్యాయం జరుగుతుందని ఆ రోజు ఆవిధంగా తెచ్చారు. మరలా అదే విధంగా కంటిన్యూ అవుతోంది. 1985లో యన్జీవోస్ తెలంగాణా ప్రాంతంలో సిక్స్ పాయింట్ ఫార్ములా అమలు చేయాలన్నారు, అదీ మూలపడింది. సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం ప్రెసిడెన్షియల్ ఆర్డర్ రావడం, కాన్స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ రావడం జరిగింది. ఇక్కడ అందరం ఆలోచన చేయవలసిన విషయం కాన్స్టిట్యూషన్ ఎమెండ్ కాబడిందనే అంశం. రాజ్యాంగం అనేది మనం నిర్మించుకున్న అతిపెద్ద వ్యవస్థ. ఆ వ్యవస్థలో దాన్ని పొందుపరచారు. అది సాధారణమైన గవర్నమెంట్ జీవో కాదు. రాజ్యాంగబద్ధంగా ఆనాడు హక్కు యివ్వడం జరిగింది. ఆ విధంగా వచ్చిన హక్కు తమకు చెందకుండా అన్యాయం జరుగుతోందని ఆనాడు మరొకవిధంగా గొడవ చేయడంతో, ఆనాడు పెద్దలు యన్.టి.రామారావుగారి నాయకత్వంలో ప్రభుత్వం ముగ్గురు ఆఫీసర్లను కమిటీగా వేసి, ఇందులోని నిజానిజాలను నిర్ధారణ చేయండని చెప్పడం జరిగింది. వారు నిర్ణయం చేయడం జరిగింది. తదనుగుణంగా 610 జీవో యిచ్చారు.

అధ్యక్షా, టోటల్‌గా ఒకసారి 610 జీవో చూస్తే, ఇది చాలా క్లియర్ కట్ జీవో ఎక్కడ కూడా absolutely no ambiguity. ఏ ఒక్క సెంటెన్స్ కూడా డౌట్ లేకుండా ఆనాడు జీవో ఇస్యూ చేశారు. ఆ జీవో లో ఇది ఈ విధంగా వుంటే బాగుంటుంది, ఆ విధంగా అమలు చేస్తే బాగుంటుంది అని అన్ని వివరాలతో ఆ జీవో లో పొందుపరచడం జరిగింది. కాని ఆ జీవో తీసిన తరువాత కూడా మళ్లీ ఆవే పరిస్థితులు కంటిన్యూ అయ్యాయి. దానిని ఖచ్చితంగా మూడు నెలలన్నా అమలు చేయాలనుకున్నారు. కాని రెండు మూడు డిపార్ట్‌మెంట్‌లలో మాత్రమే అది అమలు జరిగింది. ఆ తరువాత ఆ జీవో అక్కడే పడిపోయింది. ఆ తరువాత ఆ జీవో సంగతి చాలా మంది మరచిపోయారు. ఆ తరువాత మళ్లీ ఫ్రెష్‌గా 2000 సంవత్సరం ప్రాంతాలలో ఆ ప్రస్తావన రావడం, దానిని అమలు చేయాలని చెప్పి ఆనాటి మా ప్రభుత్వం కూడా జరగడం లేదనేకదా మనం ఆనాడు జీవో ఇచ్చాము. అందువల్ల ఆ జీవోను మేము ఖచ్చితంగా అమలు చేస్తామని ఓపెన్‌గా ఒప్పుకున్నాము. ఆ విధంగా మళ్లీ 610 జీవోను టోటల్‌గా అమలు జరపడానికి ప్రయత్నాలు జరిగాయి. దానిలో అంతర్భాగమే గిర్‌గ్లాని కమిషన్ రావడం, హౌస్ కమిటీ వేయడం, ఆ హౌస్ కమిటీ కూడా ఏ హౌస్ కమిటీ కూడా అంత ఫాస్ట్‌గా జరగలేదు. ఆ విధంగా 19 నెలల్లో 27 సిటింగ్స్ జరిపి హౌస్ కమిటీ కూడా కంప్లీట్‌గా అన్ని డిపార్ట్‌మెంట్లను పిలవడం, బహుశా నాకు తెలిసినంత వరకు చీఫ్ సెక్రటరీ కూడా ఒక హౌస్ కమిటీకి అటెండ్ అయ్యారంటే బహుశా that was the only House Committee అనుకుంటాను. ఆ విధంగా C.S. was

also called for the House Committee. ఆ విధంగా చాలా సీరియస్‌గా ఆనాటి హౌస్ కమిటి ఎక్సర్‌సైజెస్ అన్నీ కొంతవరకు చేసింది. చేసిన తరువాత ఆ విధమైన రిపోర్ట్స్ అన్నీ కూడా వచ్చాయి. అయితే ఈ రిపోర్ట్‌మీద, దాని టెక్నికాలిటీస్ మీద గౌరవ సభ్యులు వెంకట రెడ్డి గారు మాట్లాడారు. సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడారు. నా దగ్గర కూడా టోటల్ టెక్నికాలిటీస్ వున్నాయి. బికాజ్......నాకు తెలుసు అధ్యక్షా, అందులో ఏమేమి జరిగిందన్న విషయాలు చాలా వరకు తెలుసు. కాని నేను ఆ టెక్నికాలిటీస్‌కు వెళ్లడం లేదు. అందులోని విషయాలు ఇప్పుడే వారు చదివారు. లోకల్స్‌కి, నాన్ లోకల్స్‌కి ప్రాబ్లమ్స్ వున్నాయని అన్నారు. I do not want to go into the merits and de-merits. ఆ ఆర్గ్యుమెంట్‌లోకి నేను వెళ్లదలచుకోలేదు. ఇక్కడ మనందరం ఒక ఆలోచన చేయాలి. **40 శాతం వరకు వున్న ప్రజానీకంలో ఏదైతే మాకు ఉద్యోగావకాశాలు దొరకడం లేదని అన్‌రెస్ట్ వుందో దానిని మనం అర్థం చేసుకోవాలి. ఈ అన్‌రెస్ట్‌లో జెన్యునిటి ఎంతవరకు వుందనే యాంగిల్‌లో ఆలోచన చేయాలనేదే తప్ప దీనిలో టెక్నికాలిటీస్‌లోకి వెళ్లి మనం ఇంకొక కమిటీ వేసో,ఇంకొకిటి చేసో,నాలుగు రోజులు పోస్ట్‌పోన్ చేస్తే సరిపోతుందని అనుకోవడం ధర్మంగా వుండదు.** కాని దీనిపైన మనకు కావలసిందల్లా చిత్తశుద్ధి. Let us not go into the technicalities. మనం న్యాయబద్ధంగా, ధర్మ బద్ధంగా ఈ ప్రాంతంలో వున్న 40 శాతం ప్రజానీకానికి న్యాయం చేయాలి. ఆరోజు కూడా మా కేబినెట్‌లో డిస్కషన్ వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయుడు గారికి చాలా స్పష్టంగా చెప్పాను. మేమందరం కూడా యునామిస్‌గా అనుకున్నాము. మనకు ఇక్కడి వారికి అన్యాయం చేయాలని ఏ కోశానా లేదు. నేను క్లియర్ కట్‌గా చెబుతున్నాను. ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అనకుండా ఒక్క వుద్యోగం విషయంలో కూడా ఇతర ప్రాంతాల వారు ఇక్కడికి రాకూడదనో, ఇక్కడ పని చేస్తున్న ఇతర ప్రాంతాల వారు అక్కడికే పోవాలనో, ఆ ప్రాంతాల వారు ఇక్కడికి రాకూడదనో కోరుకోవడం లేదు. 1956 తరువాత ఇప్పటి వరకు 50 సంవత్సరాలలో తెలంగాణా కోసం మాట్లాడిన వ్యక్తులు, తెలంగాణాకు అన్యాయం జరిగిందని చెప్పిన వ్యక్తులు ఎవరు కూడా అయ్యా మీరు ఇక్కడి నుండి వెళ్లిపోండి, లేకపోతే ఇంకొక ప్రాంతానికి వెళ్లిపోండి. ఈ ప్రాంతం మాది. ఇక్కడ ఇంకొకరికి హక్కు లేదు. అని పోట్లాడిన పాపాన ఎవరూ పోలేదు.

మాకు రక్షణ కావాలి. మా బ్రతుకుతెరువు మాకు కావాలనే ధోరణిలో వచ్చిందే తప్ప మాకు వచ్చే అవకాశాలు మాకు 40 శాతం చాలు. మాకు 41 శాతం కావాలని కాని, లేక 45 శాతం కావాలని కాని లేక 50 శాతం కావాలని ఎన్నడూ చెప్పలేదు. కాబట్టి మా ప్రజానీకం వున్న 40 శాతం మేరకు రావలసిన ఉద్యోగావకాశాలు పూర్తిగా మా వారికే సరిపోతాయి. కాబట్టి ఏ రకంగా చేస్తారు? ఏ జీవో లు తీస్తారు? కాన్స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ చేస్తారా లేక ఈ శాసన సభ ఇంకా ఏదైనా ఆలోచన చేస్తుందా? ఇదంతా గ్రామాలలో వున్న సామాన్య ప్రజలకు అర్థం కానిభాష, కాబట్టి you do it yourself, but natural justice అనేది వుండాలి. కాని సహజసిద్ధమైన న్యాయంజరగాలనేదే ఇక్కడి ప్రాంత ప్రజల ఆందోళన. దానిని అర్థం చేసుకోవాలని నేను కోరుతున్నాను. కాని అటువంటి చర్యల గురించి మనం above political lines లో ఆలోచన చేస్తే సమస్యకు పరిష్కారం దొరకుతుంది. టెక్నికాలిటీస్ కు వెళితే మాత్రం సమస్యకు

పరిష్కారం జరగదు. ఇది వన్ పర్సెంటేజ్‌కు సంబంధించిన సమస్య. ఎన్నో ఉద్యోగాలిస్తున్నారు. అధ్యక్షా, not even one or two per cent ఉద్యోగాలు రావడం లేదు. కాని వన్ పర్సెంట్ ఉద్యోగాలకు సంబంధించిన సమస్య. చాలా మటుకు దీనికి అనేక విధాలైన ఇతర సమస్యలను దీనికి జోడించి మాట్లాడడం వల్ల ఈ చర్చ ఇంకొక పద్ధతిలో పోవడానికి ఆస్కారం ఏర్పడుతుంది. కాని, ఈ రియాలిటీస్ గుర్తుపెట్టుకోవాలి.

అధ్యక్షా, నేను 1988లో జెడ్.పి ఛైర్మన్‌గా చేసాను. అప్పుడు డి.ఎస్.సికి కూడా ఛైర్మన్‌గా జెడ్.పి ఛైర్మన్ ఉండేవారు. ఆ సమయంలో డి.ఎస్.పిలో ఒక ఉద్యోగం ఖాళీ అవుతుందనగానే నలుగురు అవుట్‌సైడర్స్‌లైన్‌లో ఉండేవారు. అదే విధంగా ఒకరు రిటైర్డ్ కాబోతున్నారనగానే అక్కడికి రావడానికి అవుట్‌సైడర్స్ రెడీగా కూర్చునే వారు. There was absolutely no recuitment in R.R. District. ఆ విధంగా అటువంటి పరిస్థితులలో ఆ రోజున పెద్దలు ఎన్.టి. రామారావు గారు దగ్గరకు వెళ్లి ఈ విధమైన సమస్య ఉందని చెప్పి ఈ జిల్లా వారికి ఉద్యోగాలు రావడం లేదని ఇక్కడికి అవుట్‌సైడర్స్ వచ్చి కూర్చుంటున్నారని, ఇటువంటి పరిస్థితులలో ఈ జిల్లా వారి పరిస్థితి ఏమిటని అడిగాను. వీరికేమో ఎస్.పి.ఎఫ్ పెట్టి కూర్చున్నారు కాబట్టి ఆర్.ఆర్ జిల్లా వాళ్లు ఇంకొక చోటుకు పోవడానికి వీలు లేదు. ఒకవేళ అక్కడికి పోయినా అక్కడ వీళ్లు నాన్‌లోకల్ అవుతారు. కాబట్టి దీనిపై మనం ఏమి చెయ్యాలని వారిని కోరితే ఎన్.టి.ఆర్ గారు క్లియర్ కట్‌గా no outsiders should come అని ఆర్డర్ ఇప్పించారు. ఖచ్చితంగా లోకల్ పీపుల్‌తోనే జరగాలి అక్కడే ఉద్యోగం ఇవ్వాలని ఈ విధమైన ఆర్డర్స్ ఇప్పించారు. ఆ విధంగా ప్రొటెక్ట్ చేసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. కాని ఆ తరువాత ఇంప్లిమెంటేషన్ మిషనరీలో చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ఈ సమస్యలన్నీ వస్తున్నాయని గుర్తుపెట్టుకోవాలి. I am not blaming any political party or any political personality. న్యాయంగా రాజకీయ నాయకులకున్న తపన ఈనాడు అధికార యంత్రాంగంలో కానరావడం లేదు. 1956 తరువాత వచ్చిన ఏ రిపోర్ట్ తీసుకున్నప్పటికీ ఆ ఉత్తర్వులు వయోలేషన్ జరిగినట్లు చాలా వరకు మనకు కనబడుతున్నాయి. కాని ఈ ప్రెసిడెన్షియల్ ఆర్డర్ కాన్స్టిట్యూషన్ అమెండ్‌మెంట్ చేసిన తరువాత దానిని వయొలేట్ చేసిన వ్యక్తుల మీద మనం యాక్షన్ ఎందుకు తీసుకోలేకపోయామన్న దాని పై నాకు కొంత బాధ ఉన్నది. కాని, దానిపైన మనం మాట్లాడకుండా ఇక్కడ మీరు తప్పు చేసారు, మీ ప్రభుత్వం తప్పు చేసింది అని మాట్లాడడం మంచిది కాదు. ప్రభుత్వాలు ఉత్తర్వులు ఇచ్చిన తరువాత దానిని అమలుపరచవలసింది ఇంప్లిమెంటేషన్ మిషినరీ. It is the duty of the Officer on the day. **ఏదైనా ఒక ఉత్తర్వును సమర్థవంతంగా అమలుపరచవలసిన అంశం అధికార యంత్రాంగం పై ఉంటుంది. కాని, ఈ విషయంలో స్వార్థం కోసం వారి యొక్క స్వంత నిర్ణయాలు తీసుకొని ఇంప్లిమెంటేషన్ మిషనరీ సక్రమంగా అమలు చెయ్యని కారణంగా ఇలాంటి సమస్యలు వస్తున్నాయి.**

ఇలాంటి వాటిని మనం సీరియస్‌గా తీసుకొని ఖచ్చితమైన, కఠినమైన చర్యలు తీసుకోకపోతే ఈ సమస్యలు కంటిన్యూ అవుతూనే ఉంటాయి. ఉత్తర్వులు సరిగ్గా అమలు చెయ్యని అధికారులను కనీసం ఒకరిద్దరిపైన అయినా చర్య తీసుకోవలసిన అవసరముంది. ప్రభుత్వ

ఉత్తర్వులను సక్రమంగా అమలు జరుపని అలాంటి అధికారులు ఒకరిద్దరిని డిస్మిస్ them from the service. అప్పుడు ఆటోమేటిక్‌గా వారు అన్ని కూడా సక్రమంగా చూసుకుంటారని తెలియజేసుకుంటున్నాను. లేకపోతే మనం ఇక్కడ కూర్చొని నువ్వు తప్పు చేశావు లేకపోతే వారు తప్పు చేశారు అని మనలో మనం తిట్టుకోవడం తప్ప జరిగే ప్రయోజనం ఏమి ఉండదు. afterall రాజకీయ నాయకులైన మనకు ఒక తపన వుంటుంది. మంచి పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఉంటుంది. అంతేకాని ఏ రాజకీయ నాయకుడు ఒక విలన్‌గా నిలిచిపోవాలని అనుకోరు. కాకపోతే ఇంప్లిమెంట్‌షన్ విషయానికొస్తే ఒక మంత్రి గాని, ముఖ్యమంత్రి గాని జి.ఒ.లు ఒచ్చిన తరువాత అవి ప్రతిరోజూ ఎంతవరకూ ఇంప్లిమెంట్ అవుతున్నాయని చూడడానికి అవకాశాలుండవు. ఆ విధమైన సిస్టం మన దగ్గర లేదు. కనుక ఎవరైతే అమలు చేసే యంత్రాంగం వుందో ఆ వ్యక్తులపైన బాధ్యత పెట్టవలసిన అవసరముంది. ఆ విధంగా పెడితే తప్ప సమస్యలు ఇదే విధంగా వస్తూ వుంటాయి. ఈరోజున 80:20 అంటున్నారు. 1988లో మేము డి.ఎస్.సిలో కూర్చునప్పుడు లోకల్ ఒకటే ఉండేది. There is no non local. It is open Compitition. Even reservationsలో కూడా అదే పద్ధతిని ఫాలో అవుతున్న విషయాన్ని గమనించి మేము ఈ విషయాన్ని మా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు దానిని సరిచెయ్యడం జరిగింది.

అధ్యక్షా, చాలా విచిత్రమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. వందల డిపార్టుమెంట్లు ఉన్నాయి, ఎవరేమి చేస్తున్నారో సరిగా మనకు తెలియడం లేదు. ఈ విధంగా అన్యాయం జరిగిందని ఎవరైనా ఏ రాజకీయ నాయకత్వం అయినా ముందుకు తీసుకొస్తే తప్ప దాని గురించి లోతుగా పోలేకపోతున్నాము. ఒకసారి ఒక డిపార్టుమెంటు వాళ్లు నాతో ఏమని ఆర్గ్యూ చేశారంటే - మేము బిసిలకు 25 శాతం రిజర్వేషన్ ఇస్తున్నాం, బిసి, ఎస్‌సి, ఎస్‌టి లందరికీ కలిపి మొత్తం 47 శాతం అని, బిసి లకు 25 శాతమే, అంటే you are reserving 43% to the O.Cs and 47% to the Weaker Sevtions. That kind of thing has taken place in the State, still it is taking place in the State, I can challenge it. చాలా డిపార్ట్‌మెంట్లలో ఇలాంటి interpreations ఇచ్చి రిజర్వేషన్ వరకే మీకని చెప్పారు. The same thing happened in this issue also. ఇప్పుడు ఏదో పద్ధతులలో 20 శాతం రిజర్వ్ చేయడమన్నది కాదు. It is open quota. మనకు ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వుంది, 610 జీఓ చాలా క్లియర్‌కట్‌గా వుంది. ఆ జీఓ లో నాన్ లోకల్స్ ఎక్సీడ్ కాకూడదని చెప్పడం జరిగింది. సపోజ్ లోకల్స్ లేకుంటే రిక్రూట్‌మెంట్ ఆపండి, టెక్నికాలిటీస్ లో గాని, మరొక కారణంగానో ఇబ్బందులుంటే ఆలోచన చేయమని చెప్పడం జరిగింది. అధ్యక్షా, మా జిల్లాలో బిఎడ్స్ దొరకరు. మా పరిస్థితి దారుణంగా వుంది, నేను 1988లో జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా వున్నపుడు ఎంటైర్ జిల్లాలో 60 హైస్కూల్స్ మాత్రమే వుండేవి. ఎంతోమంది మహానుభావులు, చరిత్ర పురుషులు మా దగ్గరి నుంచి రాజకీయాలలో వున్నారు గాని ఏమీ పట్టించుకోని పరిస్థితి. ఒక మండలానికి ఒకే హైస్కూలు ఉన్న పరిస్థితి వుండేది. ఎటువంటి వసతులు లేక ఘోరమైన విద్యా ప్రమాణాలున్న పరిస్థితి. మా పరిస్థితి ఎలా వుండేదంటే మాకు చదువు నేర్పేవాళ్లే లేకుండ పోయారు. నిజానికి నేను

చెబుతున్నాను, with true heart I am telling, కోస్టల్ ఏరియా నుంచి వచ్చిన మహానుభావులే మాకు చదువు నేర్పారు. నాకు తెలిసిన ఒక ఉపాధ్యాయుడు వున్నారు, ఆయనకు పాదాభివందనం చేయాలి. రెండు పూటల తిండి లేని ఉపాధ్యాయులు ఎక్కడి నుంచో కాకినాడ, గుంటూరు నుంచి ఇక్కడికి వచ్చి మాకు చదువులు నేర్పారు. ఇక్కడ వుండే మహానుభావులు మాకు చదువు నేర్పలేదు. ఆరోజు రాజకీయ నాయకత్వంలో వున్న పెద్దలు వీళ్లకు చదువు చెప్పాలని ఏనాడైనా మానవత్వంలో ఆలోచన చేశారా? అని అడుగుతున్నాను. అధ్యక్షా, ఈరోజు చాలా మంది చాలా విషయాలు మాట్లాడుతున్నారు. మనం కోస్టల్ ఏరియాకు వెళితే ఊరికి గాని, కొన్ని ఊర్లకు గాని కలిపి స్కూల్స్ వుండడం మనకు అక్కడక్కడ కనబడుతాయి. మెమోరియల్స్ కనబడుతుంటాయి, వాళ్ల పెద్దల పేర్లతో స్కూల్స్ పెట్టి అక్కడి ప్రజలకు చదువు నేర్పాలనే తపన అక్కడి రాజకీయ నాయకత్వానికి వుంది. ఇక్కడి రాజకీయ నాయకత్వానికి ఏమి రోగం అధ్యక్షా? చదువు నేర్పించాలని ఎవరైనా ఇక్కడి వాళ్లు ఆనాడు ఆలోచించారా? ఈ ప్రాంత ప్రజలు విద్యావంతులు కావాలని, ఈ ప్రాంతం సస్యశ్యామలంగా వుండాలని ఆలోచించారా? దీనికంతటికీ కీలకమైన, ప్రధానమైన కారణం ఏమంటే, తెలంగాణా రాజకీయ నాయకత్వానికి చిత్తశుద్ధి లోపించడం. భావదారిద్ర్యంలో వున్నారు. చాలా మంది మాట్లాడారు, అవతలి వాళ్లు అన్యాయం చేశారని. మరి నువ్వేమి చేశావు? ఇప్పుడున్న రాజకీయ నాయకత్వం ఏమి చేసిందో అడగదలుచుకున్నాను. వెనకబాటు తనానికి చాలా కారణాలున్నాయి. ఆ కారణాలను విశ్లేషణ చేయండి, విశ్లేషణ చేసి పరిష్కారం మార్గాలు కనుక్కోండి. వాళ్లు చేశారు, వీళ్లు చేశారని చెప్పడం న్యాయం కాదు. I am not going on that debate.

సార్, నేను తమ్మినేని వీరభద్రంగారికి, ఇక్కడ వున్న నాయకులందరికీ చెబుతున్నాను. నేను మనస్ఫూర్తిగా వాళ్లను (కమ్యూనిస్టులు) అభినందిస్తున్నాను. **ఆనాడు ప్రజల తరపున కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలే ఈమాత్రం తెలంగాణాలో రాజకీయ చైతన్యం రావడానికి కారణం.** ఈనాడు గొంతెత్తి పేద ప్రజల తరపున ఇంత మాత్రం మాట్లాడుతున్నారంటే that is because of your people only. నేను కూడా అంగీకరిస్తున్నాను. ఈనాడు కూడా చెబుతున్నాను. ఆ పేద ప్రజల తరపున వాళ్లు నిలబడ్డారు. ఆనాడున్న ఫ్యూడల్ వ్యవస్థ పై మీరు ప్రజల తరపున పోరాటాలు చేశారు. మీకు మాకు రాజకీయపరమైన సైద్ధాంతిక విభేదాలు ఉండవచ్చు, రాజకీయ సిద్ధాంతాల పట్ల ఏకాభిప్రాయం లేకపోవచ్చు. ఆనాడున్న పెత్తందారీ వ్యవస్థ మీద పోరాటాలు చేసిన మహానుభావులు, కమ్యూనిస్ట్ ఉద్యమాల నుంచి పుట్టుకొచ్చిన మహానుభావులు ఎంతో మంది వున్నారు. వాళ్లు ఆనాడు ప్రజల తరపున పని చేశారు, ఈనాడు కూడా చేస్తున్నారు, దాన్ని నేను డిస్ప్యూట్ చేయదలుచుకోలేదు. నేను అందరినీ జనరలైజ్ చేసి అనలేదు. అధికారంలో వున్న కొంతమంది వ్యక్తులు, అధికారం కోసం తపించిపోయి, స్వార్థ రాజకీయాలకు వెంపర్లాడి, అధికారంలోకి వచ్చిన వ్యక్తులు ఆనాడు సరైన విధంగా వ్యవహరించి వుంటే ఈనాడు ఈ పరిస్థితి వుండేది కాదు. 1969 లో 369 మంది ప్రజలు చనిపోయిన తర్వాతైనా సరైన ప్రొటెక్షన్ ఉండాలి కదా? 1969లో అనేక మంది అమాయకులు బలైపోయారు, we were in the schools, ఎప్పుడు ఇంటికి పోయేవాళ్లమే తెలిసేది కాదు. అంత అలజడి వచ్చింది, అంత గొప్ప ఉద్యమం వచ్చిన తర్వాత కూడా, అంత అన్యాయం జరిగిన తర్వాత కూడా మీరు పోయి అధికార పార్టీతో చేతులు కలిపి పదవులు పంచుకున్నారు. కనీసం జరుగుతున్నటువంటి

అన్యాయంపై, అదే విధంగా తెలంగాణా హక్కుల పూర్తి ప్రొటెక్షన్ గురించి ఆలోచన చేయాలి కదా? మళ్లీ ఈనాడు ఎందుకు ఈ చర్చ జరుగుతోంది? ఆనాడున్న వ్యక్తులు సరైన ప్రొటెక్షన్ ఇచ్చి వున్నట్లయితే ఈనాడు ఈ సమస్య వుండేది కాదు. ఆ కాంటెక్స్ట్ లో చెబుతున్నానే తప్ప మరొకటి కాదు. 610 జీ.ఓ. పై హౌస్ కమిటి రిపోర్టు వుంది, గిర్‌గ్లానీగారు రిపోర్టు కూడా ఇచ్చారు, గవర్నమెంటు నుంచి వేసిన ఆఫీసర్స్ కమిటీలు వున్నాయి, అలాగే ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్ వున్నాయి. ఇవన్నీ వున్నాయి కాబట్టి ఫర్‌దర్‌గా మనం దీన్ని ఇంకా కాంప్లికేట్ చేయకుండా ఖచ్చితంగా అమలు చేయాలి. నేను రిపోర్టులో కూడా చూశాను, మేము ఆఫీసర్స్‌తో కమిటీ వేస్తున్నామని చెబుతున్నారు. వారు కూర్చుని డిపార్టుమెంట్ల వారీగా డీటెయిల్డ్‌గా రెవ్యూ చేసి రికమెండేషన్స్‌తో ప్రభుత్వం దగ్గరకు రావాలని, వాటిని పరిశీలించడానికి ఒక కేబినెట్ సబ్‌కమిటీ వేస్తామని స్పష్టంగా చెప్పారు. ఆఫీసర్స్‌తో కమిటి వేస్తామని గిర్‌గ్లానీ కమిటీ రిపోర్టులో వ్రాశారు. మా అనుభవం ఏమంటే గతంలో పర్సనల్‌గా మేము కూడా అనేక సార్లు మాట్లాడాము, గౌరవ ముఖ్యమంత్రి (చంద్రబాబు నాయుడు)గారి దృష్టికి తీసుకెళ్లాం. ఆఫీసర్స్‌నుండి రెస్పాన్స్ సరిగా వుండదు, ఇన్ఫర్మేషన్ సరిగా వుండదు, అసలు అది ఒక సీరియస్ సమస్య క్రింద ట్రీట్ చేయరు, ఖచ్చితంగా ఈ విషయాలన్నింటినీ పరిశీలించాలనే ఆలోచన అధికారుల్లో వుండదు. Unless untill there is a political drive ఉంటే తప్ప వాళ్లు ముందుకెళ్లరు. ఒక స్టేజీలో స్వయానా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఆరోజు ఒక ప్రొఫార్మా తయారుచేసి గీసి చూపించారు. ఇన్ఫర్మేషన్ దొరకడానికి ఇబ్బంది అయ్యేది. We used to issue memos, warnings, ఆ విధంగా చేస్తే తప్ప ఆఫీసర్స్ నుంచి ఇన్ఫర్మేషన్ వచ్చేది కాదు. కాబట్టి ఈరోజు మళ్లీ ఆఫీసర్స్‌తో కమిటీ వేస్తామంటే, దాన్ని వాళ్లు ఐదారు సంవత్సరాలకు గాని తేల్చరు. కనుక there must be political will. ఇంతకు ముందున్న హౌస్ కమిటిలా కాకపోయినా ఈ విషయానికి సంబంధించి పొలిటికల్ పార్టీలన్నింటినీ ఇన్వాల్వ్ చేయండి. ఒక్కొక్క ప్రాంతానికి ఒకరినో, ముగ్గురినో తీసుకోండి, ఒకరినే పెట్టమని చెప్పడం లేదు. ఆయా ప్రాంతాలకు సంబంధించిన వారిని ఇద్దరిని ముగ్గురిని పెట్టండి. ఆ విధంగా పెట్టి డే టు డే బేసిస్ మీద ఒక టైమ్ బౌండ్ ప్రొగ్రాము పెట్టుకుని ఆ టైము లోపల దీన్ని కంప్లీట్ చేయాలి. జరిగిన అన్యాయాన్ని సరిజేసే పద్ధతిలో ముందుకు పోవాలి. దీనికి ఒక ఇంప్లిమెంటేషన్ కమిటీ వేసి దాన్ని కంప్లీట్ చేయాలని కోరుతున్నాను. ఆ దిశలో ముందుకు పోవాలి.

ఇంతకు ముందు కొంతమంది మాట్లాడారు, తెలంగాణాకు అన్యాయం జరిగిందని, వైస్‌ఛాన్స్‌లర్ పోస్టు ఇవ్వలేదని, అడ్వకేట్ జనరల్ పోస్టును ఇవ్వలేదని మాట్లాడారు. వెనుకటికి ఈ విధంగా జరిగేది. ఇది జరిగిన తర్వాత అదే ముఖ్యమంత్రిగారు తెలంగాణా నుంచి ఎవరైనా వుంటే చూడవయ్యా, వేసేద్దామంటారు. అడ్వకేట్ జనరల్ పోస్టు ఇచ్చినంత మాత్రాన, లేకపోతే వైస్ ఛాన్స్‌లర్ పోస్టు ఇచ్చినంత మాత్రాన ఈ ప్రాంత సమస్యలు పరిష్కారం కావు. ఆ పోస్టులన్నీ ఆటోమేటిక్ రావలసిందే, వస్తాయి, ఎందుకంటే పొలిటికల్ లీడర్‌షిప్ తీసుకోవలసిన నిర్ణయాలవన్నీ. కాని సామాన్య ప్రజల విషయం ఏమి చేస్తున్నారో? వారందరూ ఎదురుచూస్తున్నారు, యువకులందరూ కూడా ఎదురు చూస్తున్నారు, దీనికి ఒక పరిష్కారం దొరికితే మా ఊర్లో,

మాలో ఎవరికో ఒకరికి ఉద్యోగం దొరుకుతుంది అని ఎదురుచూస్తున్నారు. కాబట్టి బేసికల్‌గా ఈ విషయంపై కొంత లోతుగా పరిశీలన చేసి, టైమ్‌బౌండ్ ప్రోగ్రాము పెట్టుకుని, ఆ టైము లోపల కంప్లీట్ చేసుకునే విధంగా, పైనుంచి పొలిటికల్‌గా మానిటర్ చేయడానికి కమిటీని కానిస్టిట్యూట్ చేసి దీని ఇంప్లిమెంటేషన్ ఇమ్మీడియేట్‌గా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

హి ఈజ్ ఎ మినిస్టర్. గవర్నమెంట్ ఈజ్ ఆస్కింగ్ అజ్. సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన మంత్రిగారు. ఈరోజు నేను చాలా స్పష్టంగా రాజకీయ ఆలోచనలకు, పార్టీలకు, సంకుచిత ధోరణులకు మనం పోకుండా అబౌ పొలిటికల్ లైన్‌కు, ఈ సమస్యకు పరిష్కారం దొరకాలని నేను మాట్లాడాను. నేను రాజకీయం చేయదలచుకుంటే 1956 నుండి ఈరోజు వరకు ఇంకొక గంట టైమ్ ఇస్తే, ఎవరేమి చేశారు, ఏ విధంగా చేశారనేది చెబుతాను. ఇంక్లూడింగ్ ద గ్రేట్ పొలిటికల్ పార్టీ టిఆర్ఎస్ ఏ విధంగా యాక్ట్ చేస్తుంది? వీళ్ల నాయకుడు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. అసలు 610 జీఓ ఎందుకండీ? మనకు తెలంగాణానే వస్తుంది కదా. వాళ్లు అధికారంలోకి వచ్చి వన్ ఇయర్ అయింది. వారు బేసిక్‌గా ఎలా వచ్చారు? మాకు తెలంగాణాకు అన్యాయం జరుగుతుందనే ఒకే ఒక నినాదంతో వచ్చిన మహానుభావులు. ఇప్పుడు వారు ఎక్కడికి పోయారు? ఏమి చేశారు? వన్ ఇయర్ అవుతుంది. కనీసం బీహార్‌లో రూ. 6 వేల కోట్లు బ్యాక్‌వర్డ్ ఏరియాలలో

(అంతరాయం)

ఈరోజు ఛాలెంజ్ చేసి చెబుతాను. తొమ్మిది సంవత్సరాలలో ఏమి జరిగిందనేది చెబుతాను. మా హయాంలో అభివృద్ధి, న్యాయం, ధర్మం జరిగింది. ఆ రోజు మహానుభావుడు ఎన్.టి.రామారావుగారు చేశాడు. ఈరోజు తొమ్మిది సంవత్సరాలలో చంద్రబాబుగారి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు మేము చూపిస్తాము. ఏ ఏరియాలో చేశాము. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు అన్నీ ఈ ప్రాంతంలో బ్రహ్మాండంగా జరిగాయి. మా కున్న పిండి లోపల మేము ఎవరికి ఎక్కువ ఇచ్చామో నేను డిస్కస్ చేస్తాను. మీరు డిస్కషన్ పెట్టండి, నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఇదే నాయకులం కూర్చుంటాము (అంతరాయం) ఎవరు పెంచారు? Just now, my learned friend Akbaruddin Owaisi has mentioned about the functioning of Home Department during my tenure. It was the first department in the state, which implemented the recommendations of the sub committee and recruitments were made accordingly. In addition, the Home Department was the first department to clearly say that there is nothing meant for non-local. The entire 20% quota was recognized as open quota. I want to make this clear to every one present here. In respect of surplus employees, at that moment I wanted some more information and a Supreme Court case was also pending at that time. Further, the general elections to the Assembly were also preponed. For all these reasons, we could not be able to implement the recommendations in toto. I want to set the record straight.

# 610 జీవో చర్చ

**28-3-2005**

అధ్యక్షా, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం 14 (బి) లోపల కొన్ని ఎగ్జమ్షన్సు ఉన్నది వాస్తవం. ఎగ్జమ్షలో డైరెక్టరేట్‌లు, కమీషనరేట్‌లలో ఉన్నాయి. ఏదిఏమైనా పాలసీలు చేసినా చట్టాలు చేసినా అప్పటికి శాశ్వత పాలసీలు, శాశ్వత చట్టాలు వుండవు. కాలానుగుణంగా దానిని మార్చుకుంటారు. కాని spirit ఏమి అనేది ఆలోచనచేయాలి ఆ రోజు ఏమి అన్నారు, ఫ్రీజోన్ లోపల మీకు ఎగ్జమ్ష్ క్లాజ్ తీసుకొచ్చారు so that అందరికి కూడా దీంట్లో అవకాశం ఉండాలి అనేది. మన అనుభవం ఏమి చెబుతున్నది. ఈ యొక్క డైరక్టరేట్ లోపల ఈ ప్రాంత ప్రజానీకానికి 16 శాతం వచ్చాయి ఇంత కంటే ఎక్కువ రాలేదు అంటున్నారు. ఆ రోజు 52 మాత్రమే ఎగ్జమ్షన్సు ఉన్నాయి. ఈ రోజు 230 హెచ్ఒడిలు ఉన్నాయి. నేచురల్ జస్టిస్ ఏమి చెబుతున్నది ఇప్పుడు ఉన్నటువంటి జనాభాలో 40 శాతం దాకా అవకాశాలు ఉండాలి. That is natural justice. ఎవరైనా కోరుకొనేది అంతే కనుక ఆ విధమైన పరిస్థితి తీసుకురావడానికి మీరు ఏమైనా చొరవ తీసుకుంటారా? ఎప్పటి లోపల తీసుకుంటారు?

అధ్యక్షా, ఈ సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు వున్నారు. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిష్టరు గారు వున్నారు. ఎన్నో సంవత్సరాలు అనుభవం వున్న ఎంతో మంది సభ్యులు ఇక్కడ వున్నారు. నాకు ఒక క్లారిఫికేషన్ కావాలి. ఈ రోజున గవర్నమెంట్ ఎవరిది ఇది? ఇది ఒక సంకీర్ణ ప్రభుత్వం. తెలంగాణా రాష్ట్ర సమితి, కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా ఎన్నికల ముందు వాళ్లు ఎన్నికలలో కలసి నిలబడి గెలిచారు. గెలిచి గవర్నమెంట్‌ను ఫార్మ్ చేసుకున్నారు. గవర్నమెంట్‌ను ఫార్మ్ చేసుకున్న తరువాత వారి టిఆర్‌యస్ నాయకుడు కేంద్రంములోని ప్రభుత్వంలో చేరాడు. ఇక్కడ ఆరుగురు సభ్యులతో It is a Cabinet. ఇది అందరూ కలసి ఆరుగురు సభ్యులతో కలసి

వున్న క్యాబినెట్. క్యాబినెట్‌లో చర్చించుకొని, గవర్నమెంట్‌లో తీసుకోవలసిన డెసిషన్. ఇంప్లిమెంటేషన్ చేస్తారా, చేయకూడదా అనే విషయాన్ని అక్కడ డెసిషన్ తీసుకోవాలి. ఈనాడు క్యాబినేట్‌లో ఒక కమిటీని వేశారు. టిఆర్‌యస్., వారి పరిస్థితిని నేను వివరించదలచుకోలేదు. క్యాబినేట్‌లో సబ్ కమిటీ దేని కోసం అధ్యక్షా? ఆ సబ్ కమిటీలో ఈ యొక్క 610 జీవోను ఏమి చేయాలి? అదే విధంగా గిర్‌గ్లానీ కమిటీ రిపోర్టును ఏమి చేయాలి? క్యాబినెట్ సబ్ కమిటీ దేని కోసం? గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టు ఇంప్లిమెంటేషన్‌కు, దాని పరిణామములు ఏమిటి? 610 జీవో పరిణామములు ఏమిటి? ఇవన్నీ చూసుకోదానికి క్యాబినెట్ సబ్ కమిటీ. ఆ క్యాబినెట్ సబ్ కమిటీలో టిఆర్‌యస్ మంత్రి అక్కడ వున్నారు. అక్కడ హరీష్ రావు వున్నారో, ఎవరున్నారో నాకు తెలియదు గాని Minister is also a Member in the Cabinet Sub Committee. ఈ ఇంప్లిమెంటేషన్ యొక్క సమస్యలను చర్చించడానికి ఇక్కడ టిఆర్‌యస్ వారు దీని పైన ఒక నోటీసును 304 క్రింద ఇచ్చారు. ఇది ఏమిటి? ఒక అయోమయమైన పరిస్థితి కాకపోతే? క్యాబినెట్‌లో వుంటారు. వారు గవర్నమెంట్‌లోకి వచ్చి పదినెలు అవుతుంది. రిపోర్టు వచ్చిన తరువాత ఇంప్లిమెంట్ చేయాలనేది మీరు క్యాబినెట్‌లో కూర్చొని డెసిషన్ తీసుకొని దాని పైన ఒక నిర్ణయం తీసుకోవాలి. ఇక్కడేమో డిమాండ్ పెడతారు. ఇది విచిత్రమైన పరిస్థితి, అయోమయమైన పరిస్థితి కాకపోతే. మేము దేని కోసం పోరాడుతున్నాము. అసలు క్యాబినెట్‌లో వున్న వారందరూ ఎవరితో పోరాడుతున్నారు? మాతో పోరాడుతున్నారా? మేము ఇవాళ అపోజిషన్‌లో వున్నాము. ఎవరితోటి ఎవరిని డిమాండ్ చేస్తున్నారు? ఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు?

స్పీకర్ సార్, 1985లో 610 జీ.ఓ. ఇవ్వబడింది. మన రాష్ట్రం ఏర్పడి 49 సంవత్సరాలవుతోంది. ఎవరి కాలంలో ఎట్లా అయింది, ఏ పార్టీ వారు ఎట్లా చేసారు, ఏ పార్టీ వారు తెలంగాణా ప్రాంతానికి అన్యాయం చేసారు, ఎవరు న్యాయం చేసారనేది చరిత్ర గమనంలో అందరికీ తెలుసు. ఎప్పుడేమి జరిగింది, గతంలో ఏమి జరిగింది, ఆ రోజూ చెప్పాను, ఈరోజూ అదే మాటకు కట్టుబడి వున్నాము కాబట్టి అదే మాట చెబుతున్నాను.

మా తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత ఈ తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగిందా, న్యాయం జరిగిందా అనేది మీరు డిబేట్ పెడితే మేము ఖచ్చితంగా చెబుతాము. One minute. Let me tell one thing. He has accused us. ఆయన ఇష్టం వచ్చినట్లుగా తిట్టారు. ఇటువంటి నాయకుల వల్లనే ఈ ప్రాంతం మునిగిపోయింది. కాబట్టి అటువంటి వాటికి నేను రియాక్ట్ అయిపోయి, డీవియేట్ అయిపోయి, దీని నుంచి బయట పడాలనే ప్రయత్నం ఏదైతే జరుగుతోందో, దానికి మేము ఇంకా యాడ్ చేయకూడదనే ఉద్దేశ్యంతో, ఓపికతో కూర్చున్నాను.

మీరు ఒకవేళ డిబేటు పెడితే, ఎవరి టైమ్‌లో ఎంతెంత ఎలొకేషన్లున్నాయి, ఎంత అభివృద్ధి జరిగిందనేదానికి సంబంధించి మనకు డాటా వుంది, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ వుంది.

తెలంగాణాకు ఎవరి సమయంలో అన్యాయం జరిగింది, న్యాయం జరిగింది, ఎన్ని నిధులను ఇచ్చారనేది డిస్కస్ చేయడానికి సిద్ధంగా వున్నాము. ఇంప్లిమెంటేషన్‌కు వచ్చేసరికి, సర్వీస్ మేటర్స్ వచ్చేసరికి, ఆ రోజు మేము 610 మీద సభా సంఘం వేసాము, గిర్‌గ్లానీకమిషన్‌ను వేసాము. జరిగిన పొరపాట్లను సరి చేయడానికి మేము ప్రయత్నం చేసాము.

మీరు అధికారంలోకి వచ్చి 10 మాసాలైంది. ఈ విషయాల మీదనే మీరు అధికారంలోకి వచ్చారు. మీరు ఇంత వరకూ ఏమి చేసారో చెప్పండి, నేనుదాని మీద చెబుతాను.

సార్, వన్ సజెషన్ సార్. ఇక్కడ ముఖ్యంగా ఇంటర్ జోనల్ మరియు ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌ఫర్స్ విషయంలో మేం బ్యాన్ లిఫ్ట్ చేశామని వారు చెబుతున్నారు. అధ్యక్షా, అది చేయనిదే ఇది ఎట్లా సాధ్యమవుతుందని వారు చెప్పడం జరుగుతోంది. ఇలాంటి విషయాలలో చాలా జాగ్రత్తగా చేయాలని మా గత అనుభవాన్ని బట్టి చెబుతున్నాను. దయచేసి  మీరు వన్‌టైం ఇస్తారా అనే విషయాన్ని ఐడెంటిఫై చేసి ఈ ఎంప్లాయిస్‌కు సంబంధించి స్పెసిఫిక్ జీ.ఓ. ఇష్యూ చెయ్యాలి. మీరు బ్లాంక్‌గా ఓపెన్ చేస్తే మాత్రం మీ కంట్రోల్ లేకుండా చెయ్యడం వల్ల పది ఏళ్ల తరువాత మళ్లీ ఇటువంటి చర్చ వచ్చే ప్రమాదం ఉంటుంది. అటువంటి మెకానిజం గవర్నమెంటులో ఉండదు. కనుక ఎన్ని చెప్పినప్పటికీ ఎంత సిన్సియారిటీతో మనం చెయ్యదలచుకున్నా గవర్నమెంటులో స్వార్థంతో ఎవరికి అనుకూలంగా వారికి మార్చుకునే ప్రమాదం ఉంటుంది కనుక దీనిపై క్లోజ్ మానిటిరింగ్ అఫ్ ది ఎంటైర్ డెవలప్ మెంట్ కావాలి. లేదంటారా స్పెసిఫిక్‌గా వయోలేట్ చేయబడ్డ ఎంప్లాయిస్ ఎంత మంది ఉంటారో వెయ్యి కాని 500 కాని లేదా 100 కాని అలాంటి వాళ్ల కోసం స్పెసిఫిక్‌గా జీ.ఓ. ఇష్యూ చేసి ఆ విధంగా జోనల్ ట్రాన్స్‌ఫర్స్ చేసుకోవాలే తప్ప బ్లాంక్‌డ్ ఓపెన్‌గా మాత్రం మీరు దయచేసి చెయ్యకండి. దీని మూలంగా ప్రమాదం ఏర్పడుతుందని నేను వారికి సజెషన్ ఇస్తున్నాను.

తరువాత 1985లో మీరు మూడు నెలల్లోనో, నాలుగు నెలల్లోనో చేస్తామనే మాట చెప్పి చెయ్యలేదు కదా అనే మాట అన్నారు. అధ్యక్షా, దీనిలో అందరి లోపాలు ఉన్నాయి. పెద్దలు రోశయ్య గారిని అడుగుతున్నాను. 1989లో మళ్లీ మీరు అధికారంలోకి వచ్చారు. అప్పుడు ఫస్ట్ సి.యం. ఎవరున్నారు అధ్యక్షా? సాక్షాత్తు డా. చెన్నారెడ్డి గారు ఉన్నారు. ఆయన ఎవరు అధ్యక్షా? ఆయన ఆ ఉద్యమం నడిపిన వ్యక్తే! ఆ రోజు ఇవన్నీ లేవా, వారికి తెలియదా? నేను అప్పుడు జెడ్.పి ఛైర్మన్‌గా ఉన్నాను. ప్రస్తుతం నా దగ్గర ఆ వివరాలకు సంబంధించిన సమాచారం దొరకడం లేదు కాని నేను అవన్నీచెప్పి కొత్తగా కాంట్రవర్షియల్ చెయ్యదలచుకోలేదు. దానిని వారు రిలాక్స్ చేస్తూ జీ.ఓ లు ఇష్యూ చేశారు. గతంలో ఆ రోజు పెద్దలు ఎన్.టి.ఆర్. గారిని నేను రిక్వెస్ట్ చేసి ఈ జీ.ఓ ను ఇప్పిస్తూ బ్యాన్ పెడితే దానిని రిలాక్స్ చేస్తూ జీ.ఓస్ ఇష్యూ చేసిన విషయాన్ని అప్పుడు ఆయనకు (డా.మర్రిచెన్నారెడ్డి గారికి) చెప్పాను. దాంతో ఆ పెద్దాయన ఒప్పుకున్నారు. దీనిలో ఆయనను తప్పు పట్టను. కాని అలాంటివి మళ్లీ జరగకుండా

చూసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అన్ని విషయాలు తెలిసిన వ్యక్తులు కూడా అనేక విధాలుగా ఉండి ఈ విధంగా చేశారు. ఎందుకంటే, ఇది పెద్ద ఐరావతం. ఎన్నో డిపార్ట్‌మెంట్లు ఉంటాయి. ఎవరు ఏమి చేస్తారో తెలియని పరిస్థితి ఉంటుంది. ఎవరికి అనుకూలంగా ఉంటే వారికోసం ఆ విధంగా రిలాక్సేషన్స్ చేసే ప్రమాదం ఉంది. దీనిని కరెక్ట్‌గా మానిటర్ చెయ్యడానికి సాధ్యం కాదు. అందుకే మేము ఇంటర్ ట్రాన్స్‌ఫర్స్ కాని ఇంటర్ జోనల్ ట్రాన్స్‌ఫర్స్ కాని అన్ని కూడా కంపల్సరీగా మినిస్టర్స్ కాదు Compulsorily, it must go to the Chief Minister అని చెప్పి ఆవిధమైన కేర్ కూడా నేను తీసుకోవడం జరిగింది. కాని, ఈ కేర్ మీరు తీసుకోడానికి చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే, ఏదో మంచిచెయ్యబోయి రివర్స్‌గా మీకు డ్యామేజ్ చేసే ప్రమాదం ఉంటుంది కనుక దీనిని మాత్రం కేర్ తీసుకోవాలి. గతంలో ఉన్న మా అనుభవంతో ఈ సజెషన్ ఇస్తున్నాము.

అధ్యక్షా, మూడు రోజులుగా మనం దీనిపై సుదీర్ఘ చర్చ చేసాము. బయట చాలా మంది ఇక్కడ ఈ సమస్యకు ఏదో పరిష్కారమార్గం కొంతైనా ఈ హౌస్‌లో దొరకుతుందని ఆశతో చూస్తున్నారు. ఇది చాలా పొలిటికల్ ఇష్యూ క్రింద కన్వర్ట్ అయ్యింది. కనుక **ఈ మూడు రోజుల చర్చ తరువాత ఈ సభ నుండి కనీసం పరిష్కారానికి బిగిన్ అయినా అవుతుందనే సందేశం ఇవ్వకపోవడం మంచిది కాదు.** ఓవరాల్‌గా రిపోర్ట్ కొంతవరకూ మనకు వచ్చింది. కొన్ని డిపార్ట్‌మెంట్స్ నుండి సమాచారం మన దగ్గరకు వచ్చింది. సమగ్రంగా అందులో ఏమేమి జరిగాయో అవన్నీ విషయాలు మన దగ్గర ఉన్నాయి. ఇంప్లిమెంట్ చేయకూడదనే ఒపినీయన్ ఎవ్వరికి లేదు, ఇంప్లిమెంట్ చెయ్యాలని అందరూ ఉన్నారు కనుక మీరు బిగిన్ చెయ్యండి. టైం బౌండ్ ప్రోగ్రామ్ అన్నింటికీ మేము పెట్టజాలము, ఇంకా చాలా సమాచారం తెప్పించాలని మీరు ఏదైతే చెబుతున్నారో, సమాచారం అల్రెడీ వచ్చింది ఉంది, కొన్ని మనకున్నటువంటి వాటికి ఆ విధంగా మేము ఇమ్మీడియేట్‌గా మా దగ్గరకు అప్పుడు వచ్చినప్పుడు ఇంప్లిమెంటేషన్ స్టార్ట్ చేశాము. కొన్నింటిలో రావడానికి అవకాశం ఉన్నదానికి కొంత వెయిట్ చేశాము, సమాచారం తెప్పించుకోడానికి ప్రయత్నం చేసాము. ఇలా ఎక్సర్‌సైజ్ కొంతవరకూ జరిగింది. దీనికి ఏదో స్థాయిలో ఇమ్మీడియేట్‌గా దీనిపై చర్యలు మొదలుపెట్టాలని మా రిక్వెస్ట్. ఆ విధంగా మొదలుపెట్టాలని కోరుతున్నాము. ఒకరికి అన్యాయం జరగాలనో, ఇంకొకరికి న్యాయం జరగాలనో ఇది కాదు. ఎవరికీ కూడా అన్యాయం జరగకూడదు. అందరూ సమానమే అనేటువంటి ఆలోచనతో, దృక్పథంతో మనం ఉన్నప్పుడు ఆ కార్యక్రమం మొదలు పెట్టాలని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. అయితే, ఇక్కడ ఎటువంటి కాంట్రవర్సీస్ లేనటువంటి విధంగా ఉంది. ఇమ్మీడియేట్‌గా ఇంప్లిమెంటేషన్ చేసే సలహాలు ఉన్నాయి. మిత్రులు అక్బరుద్దీన్ గారు మనకు ఇప్పుడే చెప్పారు. చాలా మంది సలహాలున్నాయి. నేను వాటి జోలికి వెళ్లదలచుకోలేదు. ఎందుకంటే టైం ఎక్కువ లేదు. ఎటువంటి ఇబ్బంది లేకుండా పర్‌ఫెక్ట్ ఇంప్లిమెంటేషన్‌కు కావలసినటువంటి మెకానిజంని ఏర్పాటుచేసుకోడానికి, అటువంటి చర్యలు తీసుకోడానికి చాలా రికమండేషన్స్ ఇందులో ఉన్నాయి. వాటికైనా ఇమ్మీడియేట్‌గా ఇంప్లిమెంటేషన్ స్టార్ట్ చేస్తామనే ఎస్స్యూరెన్స్‌ని మీరు సభకు

ఇవ్వాలి. వీటి యొక్క ఇంప్లిమెంటేషన్ స్టార్ట్ చెయ్యాలి. అందరికీ న్యాయం జరిగేటట్లుగా మీరు ముందుకు పోవాలి. గౌరవ శాసనసభలో మూడు రోజుల చర్చ తరువాత కూడా ప్రభుత్వం ఎటువంటి టైం బౌండ్ ప్రోగ్రామ్ ఏదీ పెట్టకుండా ఏదో రకంగా మనం ఈ చర్చను ముగించామనే అభిప్రాయం కలుగజేస్తే మన అధికార యంత్రాంగం దీని పైన సమాచారం ఇచ్చే వాడు కూడా ఇవ్వడు. ఆ ఏముందిలే, ఇంక చర్చ అయిపోయింది కదా అనే ధోరణి మనకు కనబడుతుంది కనుక this House is very much serious about this subject- అనే సందేశం ఈ హౌస్ ద్వారా ఇప్పించాలని నేను మినిస్టర్ గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, వారు చెప్పినట్లుగా 3 ఇయర్స్ ఎప్పుడయ్యింది. హౌస్ కమిటీ రిపోర్ట్ ఇచ్చారు. ఫస్ట్ ప్రిలిమినరీగా ఇమ్మీడియేట్‌గా We never waited for Girglani to give his report. దాని పైన వచ్చింది ఎక్సైజ్‌లో కాని పోలీస్ డిపార్ట్‌మెంట్‌లలో గాని మిగతా డిపార్ట్‌మెంట్స్‌లో గాని already we started implementing that. దానికి కావలసి ఆల్ పార్టీ మీటింగ్ పెట్టాము, ఇమ్మీడియేట్‌గా దానికి సంబంధించిన ప్రాసెస్ స్టార్ట్ చేశాము. We never waited. అది క్లియర్‌గా నేను మినిస్టర్ గారికి చెప్పదలచుకున్నాను. కాకపోతే టోటల్ ఇన్ఫర్మేషన్ గేదర్ చెయ్యాలని, దానికోసం మేము ఆగాము. ఇప్పుడు టోటల్ ఇన్ఫర్మేషన్ వచ్చింది మీ దగ్గరకు, ఫైనల్ రిపోర్ట్ కూడా వచ్చింది., సలహాలు కూడా వచ్చాయి. కాంట్రవర్సీ లేనటువంటి సబ్జెక్ట్ మీ ముందర ఉంది. అవి ఇంప్లిమెంట్ చెయ్యడానికి ఏమిటి ఇబ్బంది? దాని కోసమని మాకు ఏదో చేస్తున్నట్లుగా it is not an issue between the Congress or T.D.P. or some political party. It is an issue of the State. It is an issue of unemployed youth of the State.

కనుక దయచేసి హ్యూమన్ యాంగిల్‌లో జస్టిఫైబుల్‌గా ఈ సభ నుంచి సందేశం ఇవ్వాలనే ఆవేదనతో చెబుతున్నాము తప్ప మరొకటి కాదు. దీని పైన ఒకరి మీద ఒకరు బ్లేమ్ చేసుకుని వెళ్లిపోదాము అనికాదు.

# 610 జీవో చర్చ

19-12-2005

స్పీకర్ సార్, ప్రధాన ప్రతిపక్షంగా మా యొక్క వర్షన్ మీ ద్వారా తెలియజెయ్యాలని చాలా సేపటి నుండి మేము ట్రై చేస్తున్నాము. అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈరోజు 610 జీఓ అమలు ఒక ప్రధానమైన రాజకీయ అంశంగా ఈ రాష్ట్రంలో చర్చకు వచ్చింది. ఒకసారి ఆలోచన చేసుకోవలసిన విషయమేమంటే ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ది జీ ఓ అనేది ప్రధానమైన అంశం. 1985-86లో ఇచ్చిన జీ.ఓను ఒకసారి ఆలోచిస్తే ఆనాడు ప్రభుత్వం చాలా ఆలోచన చేసిన తరువాతనే, ఆనాడు నిజంగా అన్యాయం జరిగిందని చెప్పి నిర్ధారణకు వచ్చిన తరువాతనే ఈ జీఓ 610ను ఇష్యూ చేయడం జరిగింది. తరువాత దాని అమలు విషయంలో కూడా దానికి సరియైన న్యాయం జరగలేదు. కాని మళ్లీ ఒకసారి ఎప్పుడైతే ఈ 610 జీఓ చర్చకు వచ్చిందో ఆ సమయంలో ఇదే హౌస్‌లో చాలా సుదీర్ఘమైన చర్చలు జరిగాయి. ఆ చర్చలు జరిగిన సందర్భంలో స్పష్టంగా ఆనాడు ప్రభుత్వంలో హౌస్ కమిటీ కావాలని చెప్పి డిమాండ్ వచ్చినప్పుడు ఇమ్మీడియట్‌గా థరోగా, డిపార్ట్‌మెంటుల వారీగా స్టడీ చేయడం కోసం ఒక సీనియర్ మోస్ట్ ఐఎఎస్ ఆఫీసర్‌తో ఒన్ మ్యాన్ కమిషన్‌ను కూడా వేశాము. హౌస్ కమిటీ రెగ్యులర్‌గా మీట్ అయ్యింది. The Chief Secretary of the State was also called before the House Committee. ఎప్పుడు కూడా సామాన్యంగా ఏ చీఫ్ సెక్రటరీ హౌస్ కమిటీ ముందుకు రాలేదు. ఆ విధంగా ఆ హౌస్ కమిటి చీఫ్ సెక్రటరీని పిలిచి విషయాలన్నీ రాబట్టడానికి ప్రయత్నాలు చేసింది. ఆ హౌస్ కమిటీ రిపోర్టులో ఈ విషయాలన్నీ ప్రొజెక్ట్ చేయడం జరిగింది. అదే విధంగా ఒన్ మ్యాన్ కమీషన్ రిపోర్టులో కూడా చాలా విషయాలు అన్నీ ఎలాబరేట్‌గా ఇవ్వడం జరిగింది. ఆరోజు మేము గవర్నమెంట్‌లో వున్నప్పుడు ఈ హౌస్ కమిటీ కానివ్వండి, ఒన్ మ్యాన్ కమిషన్ కానివ్వండి వాళ్లకు ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడానికి చాలా ఇబ్బందులు వచ్చాయి. ఎన్నో విధాలుగా మేము పిలిచి కచ్చితంగా ఇవ్వాలని వార్నింగ్స్ ఇవ్వవలసిన సందర్భాలు కూడా

అనేకం వచ్చాయి. మనకు ఆ విధంగా ఎంతో కష్టపడి తయారు చేసిన ఒన్ మ్యాన్ కమిషన్ రిపోర్టును ఇమ్మీడియట్‌గా ఇంప్లిమెంట్ చేయాలనుకున్న సందర్భంలోనే అప్పుడు ఎలక్షన్లు వచ్చాయి. ఆ విధంగా ఎలక్షన్లు వచ్చిన తరువాత ఇంప్లిమెంటేషన్ కాలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈనాడు ఏమి జరుగుతున్నదో మనందరమూ చూస్తున్నాము. ఇంప్లిమెంటేషన్ విషయాన్ని పక్కన పెట్టేసేసి కొత్తగా వయెలేషన్ స్టార్ట్ చేస్తున్నారు ఈ ప్రభుత్వంలో కనుక దీనిని ఏ విధంగా ఇంప్లిమెంట్ చేస్తారనే దానిపైన కనీసం ఈనాడు అబౌ పొలిటికల్ లైన్‌లో ఆలోచన చేయాలి. ఆనాడు కేవలం ఫస్ట్ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చింది హోమ్ డిపార్ట్‌మెంటే. ఇన్‌ఫర్మేషన్ వచ్చిన డిపార్ట్‌మెంట్ ఫస్ట్ వచ్చింది ఏదంటే It was the Home department to give the information first itself to the House Committee. ఆనాడు నేను రెగ్యులర్‌గా, కాన్‌స్టంట్‌గా మీటింగ్స్ పెట్టి రెగ్యులర్‌గా స్ట్రైవ్ చేసి పర్సనల్‌గా ఆఫీసర్లతో ఎన్నోసార్లు టెలిఫోన్లు చేసి మాట్లాడితే తప్ప ఆ రకంగా ఇన్‌ఫర్మేషన్ వచ్చేది కాదు. కనుక ఆనాడు ఆ విధంగా చేస్తేనే హౌస్ కమిటీకి ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. మీరు ఇంప్లిమెంట్ చేశారా అని చెప్పి కొంతమంది మాట్లాడారు. నా మీద కూడా కొన్ని విమర్శలు చేశారు. అధ్యక్షా, జీఓ ఫస్ట్ ఇంప్లిమెంట్ జరిగిందీ అంటే అది హోం డిపార్ట్‌మెంటులోనే. రిక్రూట్‌మెంట్స్ విషయంలో కూడా on the basis of 610 G.O. అని చెప్పి first department to issue the G.O. is Home Department అనే సంగతిని మరచిపోవద్దని నేను తెలియజేస్తున్నాను. ఆ తరువాత ఏ డిపార్ట్‌మెంట్లలో ఎక్కడెక్కడ ఏయే జిల్లాలలో ఎవరున్నారో అన్న వాటికి సంబంధించి థరోగా స్టాటిస్టిక్స్‌తో సహా ఈనాడు ఆ డిపార్ట్‌మెంటులో రెడీగా వున్నాయి. జానారెడ్డి గారి స్టేట్‌మెంట్ చూశాము నేను ఏ విధంగా ఇంప్లిమెంట్ జరిగిందో అని. సరే, ప్రయత్నం జరుగుతూ వుంది. చేస్తారని అనుకున్నాను. కాని ఇంప్లిమెంటేషన్ ఏ విధంగా చేస్తున్నారు? మనకు ఈచ్ డిపార్ట్‌మెంటులో ఈ రెకమెండేషన్స్‌ను ఈ విధంగా ఫాలో కావాలని చెప్పి ఇంతవరకు మీరు సమగ్రంగా ప్రయత్నం చేయలేదు. మంత్రుల కమిటీవేశారు. ఆఫీసర్ల కమిటీ మీట్ అవుతున్నది. But where is the result? రిజల్ట్ విషయానికి వస్తే ఏమిజరుగుతున్నది? మీటింగులు ఒక వైపు జరుగుతూ వుంటే వయొలేషన్‌పైన కొత్తగా జీఓలు ఇస్యూ చేస్తున్నారు. కనుక నేను ఒకే ఒక్క డిమాండ్ చేస్తున్నాను. ఇప్పటికైనా సరే ఇది ఏదో ఆఫీసర్స్ కమిటీలున్నాయనో లేక మంత్రులు కమిటీలున్నాయనో అంటే జరగదు. మా అనుభవాలు క్లియర్‌గా చెబుతున్నాను, దాని ప్రకారం జరిగే పని కాదు. మీరు చేసే ఏ అంశమైనా సర్వీసెస్ సెక్రటరీలాంటి వాళ్లు కాగితం కూడా చూడరు. కనీసం ఇప్పుడైనా సరే ఒక స్టాండింగ్ కమిటీని వేయండి. పొలిటికల్ లెవెల్‌లోనే ఇది ఇంప్లిమెంటు అవుతుంది కాబట్టి ఒక స్టాండింగ్ కమిటీని వేసి above political level లో ఆలోచన చేస్తే తప్ప ఇది ఇంప్లిమెంటు కాదు. కాబట్టి దీనికి సంబంధించి ఒక పొలిటికల్ డెసిషన్ ఉంటేనే ఇంప్లిమెంటవుతుంది. ఆ విధంగా చేయగలిగితేనే తప్ప ఇది ఇంప్లిమెంటు కాదు. ఆఫ్ట్రాల్ టోటల్‌గా ఇది ఎంప్లాయ్‌మెంట్‌కు సంబంధించిన సమస్య. ఈ ప్రశ్న వేసింది ఈ ప్రాంతంలో ఇతర ప్రాంతాల వారు ఉద్యోగాలు చేయకూడదనో, లేక అలాంటి వారిని ఇక్కడి నుండి పంపించాలనో కాదు. మా యొక్క కోరిక న్యాయంగా రావలసిన ఉద్యోగాలు రావాలనే కోరిక తప్ప మరొకటి కాదు. దీనికి పొలిటికల్ డెసిషన్ వుంటేనే వస్తుంది.

Political decision can take such a decision. ఆ విధంగా చేయగలిగితేనే, గట్టిగా మందలించగలిగితేనే ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకోగలుగుతాము తప్ప ఇది ఏదో మినిస్టర్స్ కమిటీతోనో లేక ఆఫీసర్స్ కమిటీతోనో ఏదో చేయగలుగుతామనేది భ్రమ. ఇది గతంలో కూడా నిరూపించబడింది. దాంతో ఏదో జరుగుతుందన్నది ఏమీ లేదు. ఎత్తుగడలు, మోసాలు పనికి రావు. ఎప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఈ ప్రాంతానికి అన్యాయం, మోసం జరిగాయి. మేము సిన్సియర్‌గా ఏమి చేశామన్నది ఖచ్చితంగా చెప్పగలుగుతాను. దానిని మీరు ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఇటువంటి పొలిటికల్ డెసిషన్ల విషయంలో మా పొరపాటు ఎన్నడూ లేదు. మీకు పొలిటికల్‌గా సిన్సియారిటీ ఉన్నట్లయితే మా డిమాండు మేరకు స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయండి, let the Committee meet from tomorrow itself. ఎక్కడెక్కడ న్యాయంగా ఏమి జరగాలో ఆ విషయాలన్నీ ఇంప్లిమెంటు చేయాలని మేము కోరుతున్నాం.

# 610 జీఓ అమలు చర్చ

19-12-2006

అధ్యక్షా, 610 జీవో పైన ముఖ్యంగా ఈ జీవోను అమలు చేసే విధానం గురించి అమలు ఏ విధంగా చేయాలనే దానిపైన బహుశా ఇది చర్చ కాదు. ఎందుకంటే ఈ సభలో ఉన్నటువంటి ఏ రాజకీయ పార్టీ కూడా ఈ 610 జీఓ గురించి ఎవరూ వ్యతిరేకించనట్లు కూడా ఇంత వరకూ చూడలేదు. 610 జీ.ఓ పై ఈ సభలో జరుగుతున్నంత చర్చ బహుశా ఏ సబ్జెక్టు పైనా జరగలేదు. చివరకు దాని యొక్క అమలు ఏ విధంగా జరిగింది అనేది కూడా ఒకసారి మనం ఆలోచన చేసుకుంటే ఈ 610 జిఓ పరిస్థితి ఏమిటి (ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం) తొందర పడవద్దు. నేను ఏం చేశానో చెబుతాను. మీరు అప్పుడే ఎందుకు తొందర పడతారు. మీరేంచేశారో చెబుతాను. ఎవరు ఏ విధంగా చేశారో చెబుతాను. ఎలక్షన్సు అప్పుడు మనం ఎలా మాట్లాడేము, తర్వాత మనం ఎలా మోసం చేస్తున్నాము అనేది చెబుతాను. అన్నీ మాట్లాడతాను. I want one clarification from the Chair. ఇక్కడ హౌసులో ఒకవేళ ఎవరైనా మాట్లాడదలచుకుంటే వారికి మైకు ఇవ్వండి. వారు అడిగిన ప్రతి దానికి కూడా నేను జవాబు ఇస్తానని చెబుతున్నాను. కాని మధ్య మధ్యలో ఈ విధంగా కేకలు వేస్తూ వుంటే బయట జనాలు అంతా చూస్తున్నారు. ఇది శాసన సభా? ఏమిటా అని కొంచెం ఆలోచన చేసుకోవాలి. సీరియస్ ఇష్యూలలో కూడా కనీసం ఇది చేయాలి. రాష్ట్రం కలిసి ఉండాలా విడిపోవాలా అనే దాకా పోయిందన్న ఒక సబ్జెక్టు పైన బయట కూడా చర్చ జరుగుతూ వుంటే అప్పుడు కూడా మీరు మేము లేవగానే కేకలు వేయడం మొదలుపెట్టి, ఏదో ఘన కార్యం చేస్తున్నామనుకుంటున్నారు. దీని పైన మీరు చెప్పండి. లేదా వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి ప్రయత్నం

చేస్తాను. ఒకవేళ సంబంధించి ఏమైనా ఉంటే, తప్పకుండా నివృత్తి చేస్తారా? వారికి మైకు ఇవ్వండి. అధ్యక్షా ఈ యొక్క 610 జీ.ఓ ఎన్నో సార్లు ఇక్కడ చర్చకు వచ్చింది. దానిపైన వాదోపవాదాలు జరిగాయి. ఆ తరువాత జరిగిన పరిణామాలు ఒకసారి క్రానలాజికల్‌గా మనం ఎనలైజ్ చేసినట్లయితే, 2000 సంవత్సరం వరకు కూడా 610 జీవో గురించి పెద్దగా ఎవరికి తెలియదు. ఇక్కడ ఉన్న ఎంప్లాయిస్ కొంతమంది ఈ ప్రాంతవాసులు ఇక్కడ జరుగుతున్నటువంటి అన్యాయం గురించి మాట్లాడుతున్న సందర్భంలో ముఖ్యంగా ఎంప్లాయిస్‌కు సంబంధించి మాకు చాలా అన్యాయం జరుగుతున్నది అని చెప్పారు. అది మెల్లగా రావడం అన్ని రాజకీయ పార్టీల దృష్టిని ఆకర్షించడం జరిగింది. ఆ తరువాత ప్రభుత్వ దృష్టికి రావడం ప్రభుత్వ దృష్టికి వచ్చిన తరువాత ఆ రోజు ప్రభుత్వంలో ఉన్న మేము ఏమి చేసినామో అది కూడా ఒకసారి మీరు ఎనలైజ్ చేయాలని చెప్పి నేను రిక్వెస్టు చేయదల్చుకున్నాను. మా దృష్టికిరాగానే వెంటనే దానిపైన వన్ మ్యాన్ కమీషన్ వేయడం జరిగింది. ఎందుకంటే... 610 GO is totally a complicated one. In this... అనేక సమస్యలు ఇన్‌వాల్వ్ అయినాయి. అందులో సిక్స్ పాయింట్ ఫార్ములా గురించి కాని ఆ తరువాత అనేక సర్వీస్ మ్యాటర్సు ఇన్‌వాల్వు కావడం మూలంగా దీనికి టెక్నికాలిటిస్ ఇన్‌వాల్వు అయి ఉన్నాయి. **పూర్తిగా సర్వీస్ మ్యాటర్సు ఒక వ్యక్తితో థరోగా స్టడీ చేయించవలసిన సద్దేశ్యంతోటి ఈనాడు వన్ మ్యాన్ కమీషన్ గిర్‌గ్లాని గారిని నియమించడం జరిగింది.** ఏ ప్రాంతానికి సంబంధం లేకుండా అన్‌బయాస్డ్‌గా ఉండాలి. అందరికి అన్యాయం జరిగేటట్లు కూడా ఉండకూడదు అనే ఉద్దేశ్యంతోటి గిర్‌గ్లాని గారితో ఈ యొక్క కమీషన్ వేయించడం జరిగింది. కమీషన్ వెంటనే తన యొక్క వర్కు స్టార్టుచేయడమే కాకుండా ఆ తరువాత మళ్లీ చర్చకు వచ్చింది. చాలా తీవ్రమైన ఆరోపణలు, ప్రత్యారోపణలు అవి అన్ని చేసుకోవడం ఈ విధంగా జరుగుతున్నటువంటి అన్యాయాన్ని మెల్లమెల్లగా అంతా పొలిటికలైజేషన్ కావడం ఇవి అన్నీ జరుగుతున్న సందర్భం లోపల హౌస్ కమిటి కావాలనే డిమాండ్ ఇదే హౌస్‌లో వచ్చింది. వెంటనే హౌస్ కమిటికి ఆ రోజు యాక్సెప్టు చేయడం కూడా జరిగింది. ఈ సభలో అన్ని రాజకీయ పార్టీలు నుంచి హౌస్‌లో మెంబర్సుగా వుండి బహుశ ఏ హౌస్ కమిటి చేయనంత ఫాస్ట్‌వర్కుతో నాకు తెలిసినంతవరకు ఏ హౌస్ కమిటి కూడా అంత ఫాస్టుగా వర్కు చేయలేదు. రెగ్యులర్‌గా సిటింగ్స్ జరిగాయి, హౌస్ కమిటి లోపల దీనికి ఏ పరిస్థితి వచ్చింది అంటే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి చీఫ్ సెక్రటరీ గారిని హస్ కమిటికి సమన్ చేసి ఎక్స్‌ప్లనేషన్స్ అడిగేంతవరకు కూడా హౌస్ కమిటి చాలా పగడ్బందీగా చేసింది. ఆ రోజుల్లో అన్నీ డిపార్టుమెంట్సు ఎనలైజ్ చేశారు. ఈచ్ డిపార్టుమెంటు ఏమి చర్యలు తీసుకోవాలో చెప్పారు. ఆ హౌస్ కమిటిలో కేసీఆర్ కూడా అందులో ఒక సభ్యుడుగా వుండి ప్రతి సందర్భంలో వారు సలహాలు ఇవ్వడం మిగతా సభ్యులు అందరు కూడా పగడ్బందీగా సలహాలు ఇచ్చుకుంటూ హౌస్ కమిటి రిపోర్టు కూడా సబ్మిట్ చేయడం జరిగింది. హౌస్ కమిటి రిపోర్టు వచ్చిన తరువాత అదే విధంగా గిర్‌గ్లాని గారు... he used to meet me also. ఆ రోజుల్లో మేము వారితో రెగ్యులర్‌గా డిస్కస్ చేసినప్పుడు మేము చాలా స్పష్టంగా వారికి చెప్పింది ఒక్కటే ఎవ్వరికి అన్యాయం జరగకుండా సరైన విధంగా మీ రికమెండేషన్స్ ఉండాలని మేము ఆశిస్తున్నామని చెప్పి వారికి చెబుతూ వుండే వాళ్లం తప్ప

ఇంకొకటి కాదు. వారు ధరో స్టడీ చేసి ఇంటీరియం రిపోర్టు ఒకటి ఇచ్చారు. ఆ రిపోర్టులోనే జోనలైజేషన్ పైన అపాయింట్‌మైన అనేక రకాలైన రికమెండేషన్సు ఇచ్చారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ, ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1985లో 610 జీఓ ఇచ్చారు. ఆ తరువాత కొంత ముందుకు జరిగింది. ఇంత లోపల ప్రభుత్వం మారింది. **1989 నుంచి 1994 వరకు వాళ్ల ప్రభుత్వం, అది ఎక్కడ ఉన్నదో వాళ్లకే తెలియాలి. ఈ రోజు మాట్లాడుతున్నారు 1989 నుంచి 1994 వరకు కనీసం 610 జీఓ ఒకటి ఉన్నదని చెప్పి మీ ప్రభుత్వంలో ఏమి చేశారో వాళ్లని ఒకసారి అడగాల్సిన అవసరం ఉన్నదని కూడా తెలియజేస్తున్నాను.** సాక్షాత్తూ ఈ యొక్క రాష్ట్రం విడిపోవాలని చెప్పి తెలంగాణా మూమెంట్ ఆ రోజు లీడ్ చేసిన డా. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాతనే 610 జీఓ పరిస్థితి ఏమిటో ఆ యొక్క సిక్స్ పాయింట్ ఫార్ములా పరిస్థితి ఏమిటో ఏ విధంగా ఇంప్లిమెంటేషన్ జరిగాయో ఈ యొక్క చరిత్ర మనకు సాక్ష్యం. ఆ రోజుల్లో నేను జిల్లా పరిషత్తు చైర్మన్. In 1988 I was the Zilla Parishad Chairman. నా జిల్లా లోపల మొత్తం అసలు ఒక్క ఉద్యోగం దొరికేది కాదు. పూర్తిగా నాన్‌లోకల్ రావడం, ఎవరైనా రిటైర్ అవుతున్నారు అంటే దానికి అడ్వాన్సుగా జీఓలు తెచ్చుకొనేవారు. రిటైర్డుకాగానే రావడం కూర్చోవడం ఏ ఒక్కరికి ఉద్యోగం దొరికేది కాదు. ఆనాడు ఎన్.టి.రామారావుగారి దగ్గరకు వెళ్లి ఈ విధంగా జరుగుతున్నది అనగానే ఆయన మా యొక్క జిల్లాలో స్పెసిఫిక్‌గా బ్యాన్ ఇంపోజ్ చేస్తూ అర్డర్స్ ఇవ్వడం జరిగింది. ఆ విధంగా నిష్పక్షపాతంగా ఆ రోజుల్లో పనిచేసిన ప్రభుత్వం మా ప్రభుత్వమే. ఆ తరువాత 1989 నుంచి 1994 వరకు అనేక రకాలైన డీవియేషన్స్ జరిగాయి. మనకు ఉన్న క్యాబినెట్ సబ్ కమిటీలో కాని అనేక సందర్భాలలో ఇవి అన్ని చర్చకు వచ్చాయి. ఆ తరువాత రిపోర్టు మా దృష్టికి వచ్చింది. ఆ రిపోర్టు ఇంప్లిమెంటేషన్ చేయడానికి చాలా అవస్థలు పడ్డాము. వాస్తవంగా ఏదో పెద్ద ఘనకార్యం చేసినాము అని కాదు. We never used to get proper cooperation from anyone. ఇవాళ చాలామంది హోం డిపార్టుమెంటు గురించి మాట్లాడుతున్నారు. అరటి పండు వలిచినట్లుగా ఏ వ్యక్తి ఎక్కడ పనిచేస్తున్నాడు, ఎన్ని రోజుల నుంచి పనిచేస్తున్నాడు అనే విషయాలను స్పష్టంగా వెంబడిపడి మేము తెప్పించగలిగాము. At one time I had even threatened them. ఒకవేళ మీరు ఇవ్వక పోయినట్లయితే జీతాలు ఆపివేయండని చెప్పి మెమోలు ఇవ్వవలసిన అవసరం ఏర్పడ్డది. ఆ విధంగా ఇస్తే తప్ప సమాచారం రాలేదు. పకడ్బందీగా ఆ రోజు సమాచారం హోం డిపార్టుమెంటు నుంచి తెప్పించినాము. Bharat Chandra, was the then Principal Secretary, Home Department. రాములుగారు డిజిపిగా ఉన్నారు. ముఖ్యంగా ఆ రోజు ఒకటే అనుకున్నాము. ఇది ప్రాంతీయ వాదంతో పోకుండా న్యాయంగా ఎవరికి అన్యాయం జరిగింది. దానిని సరిచేసి అన్యాయం జరగకుండా ఎట్లా చూడాలని దానిపైన దృష్టి కేంద్రీకరించినాము. మేము ప్రిపేర్ చేసిన రిపోర్టులో ఏ ఒక్క పొరపాటు ఉన్నా నేను తలవంచుకుంటాను. ఆ విధంగా రిపోర్టులు ప్రిపేర్ చేయించి ఆ తరువాత వెంటనే అపాయింట్‌మెంటు కావలసిన ఆర్డర్ స్టేట్ గవర్నమెంటులో మొదటి డిపార్టుమెంటు హోం డిపార్టుమెంటు ఇచ్చింది. ఆ విధంగా రిక్రూట్‌మెంటు కూడా ఆ యొక్క జోనలైజేషన్ క్లారిఫికేషన్

ఇస్తే తృణమో, ఫణమో హోం డిపార్టుమెంటు ఇంప్లిమెంటేషన్ స్టార్టు చేసింది. ఇతర డిపార్టుమెంట్సులో జరగవలసి వుంటే ఇంత లోపల ప్రభుత్వం మారింది. గిర్‌గ్లానిగారు ఫైనల్ రిపోర్టు ఇచ్చిన తరువాత ఏమి జరిగింది అన్నది ఈ 2 1/2 సంవత్సరాలుగా మీరు ఎక్స్‌ప్లెయిన్ చేయాలి. I am just requesting the Government. ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్, టీఆర్ఎస్, రెండు పార్టీలు కలసి 610 జీఓ తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయలేదని చెప్పాయి. 610 జీఓ మూలంగా చాలా అన్యాయం చేసినారని చెప్పారు. అదే కాంగ్రెస్ పార్టీ వారు ఇదే అసెంబ్లీలో గొంతెత్తి మాట్లాడినారు. వన్ మ్యాన్ కమీషన్ రిపోర్టు వచ్చింది. హౌస్ కమిటీ రిపోర్టులో ఎక్కడెక్కడ ఏ డిపార్టుమెంటులో ఏమి జరిగింది ఎక్కడ డీవియేషన్స్ అయినాయి మీ ముందట ఉన్నాయి . 2 1/2 సంవత్సరాలు పట్టింది. మళ్లీ ఇదే అసెంబ్లీలో ఇదే సబ్జెక్టుపైన చర్చ జరగాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి ఎందుకు వచ్చింది అన్నది ప్రభుత్వం జవాబు చెప్పాలని మేము కోరదల్చుకున్నాము. ఒకవైపు మీరు నాటకాలు ఆడుతున్నారు. మేము ఇంప్లింమెంటేషన్ చేస్తామని చెప్పినా ఆ తరువాత ఏ ఒక్క డిపార్టుమెంటులో కదలిక కూడా లేదని చెప్పి నేను ఈ సందర్భంలో చెప్పదల్చుకున్నాను. ఈనాడు అనేక రకాలుగా, విధాలుగా ముఖ్యమంత్రిగారు, మిగతా పెద్దలు కానీయండి ఈ రాష్ట్రం అంతా కలసి ఉండాలని రకరకాలుగా మీరు ఉపన్యాసాలు చెబుతున్నారు. ఇక్కడ అన్యాయం జరిగిందని చూడమని అన్ని రిపోర్టులలో కూడా ఉన్న తరువాత సర్వీస్‌లో అన్యాయం సరిచేస్తామని చెప్పిన మీరు దానికి చిత్తశుద్ధితో ఏమైనా కనీస ప్రయత్నం అయినా చేసినారా అనేది చెప్పాలని నేను కోరదల్చుకున్నాను. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజానీకానికి ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన ప్రజానీకానికి మొదట రాష్ట్రం ఏర్పాటు అయిన నుంచి కూడా ప్రొటెక్టివ్ టైమ్‌లో అంటే అదే రకమైన ప్రాంతానికి ప్రొటెక్టు చేయడానికి కావలసినటువంటి జీఓలు వచ్చాయి. కొంతమంది వాటిని అనేక రకాలైన ప్రొటక్షన్స్ వచ్చాయి తప్ప ఈ ప్రాంత వాసులు ఎప్పుడు కూడా ఇంకో ప్రాంతానికి అన్యాయం చేయాలని, ఇంకో ప్రాంతానికి ఉద్యోగాలు కావాలని కూడా ఎవరూ ఇక్కడ కోరుకోవడం లేదు. తక్కిన అవకాశాలు కూడా ఈ ప్రాంతానికి లేవు. ఇక్కడ మాకు రావలసిన న్యాయమైన ఉద్యోగాలు, న్యాయమైన నిధులు, న్యాయమైన ప్రాజెక్టులు, న్యాయంగా రావలసిన డ్యూ షేర్ రావటంలేదనేది ఈ ప్రాంత ప్రజల ఆందోళన, ఆవేదన. దానిని అర్థంచేసుకోకుండా తెలివితేటలు చూపించి టెక్నికాలిటీస్‌పైన పడి మసిపూసి మారేడుకాయచేస్తే ప్రజలు నమ్ముతారని అనుకోవటం పొరపాటు. జీ.ఓ **610 విషయం మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు మా దృష్టికిరాగానే డే టుడే బేసిస్‌లో మేమేమి చేశామో సభముందు పెట్టాలి. మీ వద్ద రికార్డ్స్ ఉన్నాయి. హౌస్ కమిటి, వన్‌మ్యాన్ కమిషన్ ఏమి చేశాయి, వాటిపైన ప్రభుత్వం ఏ విధంగా యాక్ట్ చేసిందో సభ ముందు పెట్టండి.** మీరు అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినది. ఏదైతే అన్యాయం జరిగిందని ప్రచారంచేసి ఓట్లు వేయించుకుని గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందో ప్రజలకు చెప్పాలి. నోట్‌లో ఏమి చెప్పారు, డ్యూ షేర్ అని చెప్పారు. What is the due share? What are you talking about the due share? Due share ఎవరు ఇవ్వాలి? Who will decide the due share? మీరు ఇప్పటికి కూడా ఆ విధంగా చెబుతున్నారు. ఇంప్లిమెంటేషన్ ఎక్కడెక్కడ పొరపాట్లు జరిగాయో వన్ మ్యాన్ కమిషన్

రిపోర్ట్‌లో మొత్తం ఉన్నప్పటికీ క్రొత్త తతంగం అంతాపెట్టి, కేబినెట్ సబ్‌కమిటీవేసి, ఆ కేబినెట్ సబ్‌కమిటి రిపోర్ట్ ఇస్తే అది కూడా ప్రక్కనపెట్టి మరలా ఆఫీసర్స్ కమిటీవేసి మరలా స్టడీచేయించి ఈ విధంగా కాలయాపనచేయటానికే మీరు ప్రయత్నం చేశారు తప్ప, ప్రయత్నం చేస్తున్నారు తప్ప దీనిని ఇంప్లిమెంట్‌చేసే చిత్తశుద్ధిగాని, సిన్సియారిటీగా మీకు లేనే లేదని మీ అందరికి తెలియజేస్తున్నాను. వన్ మ్యాన్ కమిషన్ రిపోర్ట్‌ను యాక్సెప్ట్ చేస్తున్నారు. కేబినెట్ యాక్సెప్ట్ చేసిందని చెప్పారు. అందులో one of the important recommendations is that శాసనసభ కమిటి ఒకటి వేయాలనే రికమండేషన్ ఉన్నది. ఇది ఇంప్లిమెంటేషన్ జరగదు, మా అనుభవంతో చెబుతున్నాము. మా ప్రభుత్వంలో కూడా మేము చాలా ఇబ్బందులుపడ్డాము. అన్ని ఇబ్బందులుపడినప్పటికి కూడా ఇంప్లిమెంటేషన్ ఇబ్బంది అయినది. పొలిటికల్ పార్టీస్‌తో ఒక కమిటి ఉన్నట్లయితే రాజకీయపార్టీలు ఎప్పటికప్పుడు జరుగుతున్న పరిణామాలను అంచనావేస్తారు, జరుగుతున్న పొరపాట్లను తప్పనిసరిగా పట్టుకుంటారు, ఆ పొరపాట్లు పునరావృతంకాకుండా ఇంప్లిమెంటేషన్ కోసం ప్రయత్నం చేస్తారు. కనుక అది వేయమని మేమెప్పుడో అడిగాము. మొన్న మేము అడిగితే జీఓ ఇచ్చామని చెబుతున్నారు. అది ఏ రూపంలో ఉన్నదో తెలియదు. అధ్యక్షా, I am requesting the Chair. మిమ్మల్ని అడ్రస్ చేశారు. ఈ హౌస్‌లో ఉన్న ఆల్ పార్టీస్‌తో కలిపి సూపర్‌విజన్ కోసం ఒక కమిటి వేయాలని రికమండేషన్స్‌లో చెప్పారు. కనుక don't delay this process. ఈ శాసనసభద్వారా తమకు న్యాయం జరగాలని ప్రజలందరూ మనల్ని ఇక్కడు పంపించారు. కనుక కనీసంచట్టసభలైనా యాక్ట్‌చేయాలి. మాకు ప్రభుత్వంపైన ఎలాగూ నమ్మకంలేదు. ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేయదు. ప్రభుత్వం ఏవో కుంటిసాకులు చెప్పి దీనిని పొడిగిస్తుంది. ప్రభుత్వానికి ఇంప్లిమెంట్ చేసే ఉద్దేశ్యం లేదు కనుక కనీసం ఆల్ పార్టీస్‌తో శాసనసభ కమిటి వేసినట్లయితే we will call them. We will summon the officers here. We will cooperate with them. We will guide them. ఆ విధంగా ప్రాపర్ ఇంప్లిమెంటేషన్ అయ్యేట్లు మేమందరం చొరవ తీసుకోవటానికి అవకాశం ఉంటుంది. ఇమ్మీడియెట్‌గా అది కాన్‌స్టిట్యూట్ చేయాలని చెయిర్‌ను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఆఫీసర్స్ కమిటి అంటున్నారు. సెక్రటరి, సర్వీసెస్‌గా ఎవరిని వేస్తారు? మా అనుభవంలో, ఎవరు ప్రభుత్వంలో ఉన్నప్పటికీ, పనిష్‌మెంట్ ఇవ్వదలచుకున్న వ్యక్తిని తీసుకెళ్లి సెక్రటరి, సర్వీసెస్‌గా వేస్తారు. ఆ సెక్రటరి, సర్వీసెస్ మనల్ని ఏవిధంగా ఇబ్బంది పెట్టాలో ఆలోచన చేస్తారు తప్ప సిన్సియర్‌గా ఇంప్లిమెంట్ చేయాలనే ఆలోచన వారికి ఉండదు. **మీరు సభా సంఘాన్ని అపాయింట్ చేయండి. సభా సంఘం ఇమ్మీడియెట్‌గా మీట్ అయ్యేట్లుగా తప్పనిసరిగా మేము చొరవ తీసుకుంటాము.** కలసికట్టుగా ముందుకు తీసుకుపోతామని మీకందరికీ తెలియచేస్తూ I am demanding the Government that గత రెండున్నర సంవత్సరాలుగా మీరు ఏవిధంగా చేశారు, మీవద్ద క్లియర్‌కట్ ప్రోగ్రామ్ ఏవిధంగా ఉన్నది, ఎట్లా ఇంప్లిమెంట్ చేద్దామని అనుకుంటున్నారు, ఉట్టి మాటలు చెప్పకుండా ఒక షెడ్యూల్డ్ ప్రోగ్రామ్ ఇచ్చి దానిని టైమ్‌బౌండ్ మేనర్‌లో ఇంప్లిమెంట్ చేయటానికి ఖచ్చితంగా చొరవ తీసుకోవాలని కోరుతూ ఏమి చర్యలు తీసుకుంటారో ఈ సభకు తెలియచేయాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

# ప్రత్యేక తెలంగాణా అంశం

**14-2-2008**

స్పీకర్ సార్, మొదటిగా మీకు ధన్యవాదాలు చెప్పాలి సార్. మా అభిప్రాయం ఇక్కడ తీసుకుంటున్నందుకు అదేవిధంగా అన్ని సందర్భాలలో, అన్ని సమస్యలకు సంబంధించి ఇదే విధంగా మా అందరి అభిప్రాయాలు తీసుకుంటే బాగుంటుంది. కాని, తెలంగాణ సమస్య వచ్చినప్పుడు మాత్రం కాంగ్రెస్ పార్టీకి ఇరుకున పడే సమస్య వచ్చినప్పుడు మాత్రం మా ఫ్లోర్ లీడర్ల యొక్క అభిప్రాయాలు తీసుకుంటున్నారు. చాలా ధన్యవాదాలు మీకు. స్పీకర్ సార్, టిఆర్‌యస్ పార్టీ ఈరోజు ఒక ప్రధానమైనటువంటి అంశం లేవనెత్తింది. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ, టిఆర్‌యస్ పార్టీతో పొత్తు పెట్టుకొని వున్నారు. ఎన్నికలలో గెలిచినారు. తెలంగాణ యిస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, టిఆర్‌యస్ పార్టీ కండువాలు వేసుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీతో సహా కండువాలు వేసుకున్నారని ఫోటోలు పట్టుకొని తిరుగుతున్నారు ఇక్కడ.. అందరికి చూపిస్తున్నారు. ప్రజలకు చూపెడుతూ వున్నారు. మనందరికి ఇక్కడ చూపెడుతూ వున్నారు. ఈ కండువాల సంగతి ఏమిటి? అప్పుడు టిఆర్‌యస్ పార్టీకి ప్రత్యేక తెలంగాణ ఇస్తామని చెప్పినటువంటి మాట కాంగ్రెస్ పార్టీ నాయకులు బుకాయిస్తూ మమ్ములను మోసం చేస్తున్నారు. లేదు మేము ఏమి చెప్పలేదు. వాళ్లే మోసపోయినారు. వాళ్లే మమ్ములను మోసం చేస్తున్నారని అంటున్నారు. వాళ్లు. ఈ ఇద్దరి మధ్య. ప్రజలు కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. వెనుక అసలు ఏమి జరిగింది? ఇద్దరి మధ్యలో ఏమి మాట్లాడుకున్నారు? ఏమి చెప్పుకున్నారు.

ఇమ్మీడియేట్‌గా ఎలక్షన్‌లు జరుగగానే హౌజ్‌లో gather అయిన తర్వాత తెలంగాణ

తీర్మానం గురించి టిఆర్‌యస్ పార్టీ సభ్యులు పట్టు పట్టినా ఆ రోజు ఒక రకంగా వుండేది. నాలుగు సంవత్సరాల దాక వారు మమ్ములను మభ్య పెడుతు వచ్చినారండి, ఇస్తామని అంటున్నారని వీళ్లు అంటున్నారు. వాళ్లు ఓపిక పట్టినారా? ఎవరికి వాళ్లు రాజకీయంగా ఎవరి అవకాశము కోసం వాళ్లు వెయిట్ చేస్తున్నారా? చేశారా? ఇది కూడా ప్రజానీకానికి తెలియాలి. కనుక మీరు వాళ్లకు అప్రాప్రియేట్ ఫోరం లోపల అప్రాప్రియేట్ పద్ధతి లోపల వాళ్ల స్టాండ్ ఏమో చెప్పమనండి. ఏమి వస్తాయని అన్నారు. ఏమి చేస్తాము అన్నారు. ఏమి జరుగుతుంది. ఈ విధమైనటువంటి తమాషా ఏదైతే చేస్తున్నారో, దీనిని అడ్డము పెట్టుకొని తెలంగాణకి తీరని ద్రోహం చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు దీనిని అన్యాయం చేస్తున్నారు. ఇది ఒక ప్రధానమైనటువంటి సమస్య. ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీని హౌజ్‌లోకి తీసుకొని వచ్చినారు. అయ్యా, మమ్ములను మోసము చేశారని, టిఆర్‌యస్ పార్టీ నాయకులు చెప్పుతున్నారు. కాంగ్రెస్ పార్టీ, టిఆర్‌యస్ పార్టీతో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు గురించి ఏమి చెప్పారు. ఆ విషయాలు పూర్తిగా ప్రజానీకానికి తెలియాలి. ఆ మోసం సంగతి కూడా తెలవాలి.

అధ్యక్షా, ఒక అంశాన్ని అపోజిషన్ పార్టీ వారు లేవనెత్తినపుడు, ఆ పార్టీకి చెందిన సభ్యులు సస్పెండ్ అయినపుడు, అధికార పార్టీ వారు ఎన్నోసార్లు వారు చెప్పదలచుకున్నది చెప్పుకుంటున్నారు, మాకు అభ్యంతరం లేదు. అయితే నేను ఒక విషయాన్ని గౌరవ స్పీకర్ గారికి విజ్ఞప్తి చేయదలచుకున్నాను. ఒక ప్రధానమైన అంశం మీద ముఖ్యమంత్రిగారు, వారు లేనప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తే, మా అందరి అభిప్రాయాలను వినడానికి మాకు అవకాశం ఇవ్వాలి. ఎందుకంటే, రాష్ట్ర విభజనకు సంబంధించిన ఒక ప్రధానమైన అంశం మీద వారు తీర్మానం కోరుతూ ఇక్కడ ఆందోళన చేస్తే, వారిని బయటకు పంపించారు. రాష్ట్ర విభజనకు సంబంధించిన ప్రధానమైన అంశం మీద ముఖ్యమంత్రి గారు ప్రస్తావన చేస్తే, మా అభిప్రాయాలు వినడానికి మీరు మాకు కూడా అవకాశం ఇవ్వాలి. దాని మీద ఆ సభ్యులు కూడా వారి అభిప్రాయాలు చెబితే బాగుండేది. కాని ఆ విధంగా కాకుండా వారికి అవకాశం ఇవ్వకుండా వారిని బయటకు పంపించేసి, దానిని సమర్థించుకునే ప్రయత్నం చేయడం చాలా దురదృష్టకరం. అందుచేత ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత మాకందరికీ కూడా అవకాశాలు ఇవ్వాలి.

# ప్రత్యేక తెలంగాణా తీర్మానం పై డిమాండ్

ఈ రోజు శాసనసభలో బిఏసిలో గాని, లేక ఎక్కడ కూడా బిజినెస్‌లో కూడా లేనటువంటి సబ్జెక్టు ఇది అనుకోకుండా శాసనసభలో ప్రస్తావనకు రావడం. సభా నాయకుడిగా వారికి అధికారం వుంది. ఏదైనా ఒక అంశంపైన మాట్లాడేటువంటి అధికారం వారికి వుంది, మీరు కూడా అనుమతించారు. అయితే ఇక్కడ అధ్యక్షా, 1.15 గంటల పాటు ముఖ్యమంత్రిగారు మాట్లాడారు ఒక అంశంపైన, ఆ సబ్జెక్టు కూడా చిన్న సబ్జెక్టు కాదు. చాలా ప్రధానమైన సబ్జెక్టు. రాష్ట్రంలో గత 7,8 సంవత్సరాలుగా, మరీ ముఖ్యంగా ఈ 3,4 సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రజల దృష్టంతా కూడా తెలంగాణా అంశము, రాష్ట్రంలో దాని చుట్టూ తిరుగుతున్న రాజకీయ పరిణామాల చుట్టూ తిరుగుతూ వుంది. మొదటిసారి ముఖ్యమంత్రి గారు శాసనసభలో మరి కాంగ్రెస్ పార్టీ విధానమా? లేకపోతే వారి సొంత విధానమా? సొంత ఆలోచనా? ఏదైతేనేమి ఈ రోజు కొన్ని విషయాలు ఇక్కడ ప్రస్తావనకు తీసుకువచ్చారు. అయితే కాంగ్రెస్‌లో అధ్యక్షా, జరిగిన పరిణామాలు అన్నీ కూడా వారు చాలా వివరంగా చెప్పుకుంటూ, వారు అపొజిషన్ లీడరుగా వున్నపుడు చేసిన కార్యక్రమాలు, అదేవిధంగా 1969 నుంచి, 1989 వరకు రాష్ట్రంలో జరిగిన ఉద్యమాల గురించి ప్రస్తావన తీసుకువచ్చారు. ఆవిధంగా తెలంగాణ అంశంపై అంతా కూడా చాలా కూలంకషంగా వారి అభిప్రాయాన్ని చెప్పడానికి ప్రయత్నం చేశారు. కాబట్టి దయచేసి మాకు కూడా కొంత సమయాన్ని కేటాయించాలి. అంతేగాని, మధ్యలో 5 నిమిషాలో, లేదా సగంలోనో మాట్లాడేసే విషయం కాదు. మేము కూడా ప్రధాన ప్రతిపక్షంలో వున్నాము, బాధ్యత గల వ్యక్తులము. కనుక, మా అభిప్రాయాలు కూడా ప్రజానీకానికి తెలియవలసిన అవసరం వుంది. కాబట్టి, దయచేసి మాకు కూడా కొంత సమయాన్ని కేటాయించాలని వినయపూర్వకంగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.

ఈరోజు ముఖ్యమంత్రి గారు తెలంగాణ సమస్యను ఏ స్థాయికి తీసుకువెళ్లారంటే భారత్, పాకిస్తాన్ యుద్ధము జరగుతుంది కాశ్మీరు సమస్య మీద. ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న కాశ్మీరు సమస్యతో తెలంగాణ సమస్యను పోల్చారు.

( అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం )

అక్కడ వున్నటువంటి కాశ్మీరీ ప్రజానీకం ప్రతిరోజు ఏవిధంగా ఇబ్బంది పడుతున్నారో, అక్కడ వున్నటువంటి వందలాది ప్రజానీకం ఏవిధంగా చనిపోతున్నారో, ఒక రావణ కాష్టంగా రెండు దేశాల మధ్య కొనసాగుతున్న కాశ్మీరు సమస్యతో దేశం మధ్యలో వున్న సమస్యతో తెలంగాణ ప్రజల జీవితాన్ని ముడిపెట్టి దానికీ, దీనికి పోల్చుకుంటూ వారిచ్చిన అభిప్రాయం ఆ విధంగా వుంది.

అధ్యక్షా, నేను ఇందులో కొద్దిగా ఆవేదన చెందడానికి కారణం ఏమిటంటే తెలంగాణా అంశం ఈ రోజుకు ఈ రోజు వచ్చిన అంశం కాదు. ఎప్పటినుండో ఈ అంశం ప్రస్తావనకు వస్తోంది. ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వ్యక్తి చాలా బాధ్యతతో యావత్ రాష్ట్రాన్ని అంతా కూడా సమదృష్టితో ముందుకు తీసుకువెళ్లవలసిన వారు కనుక, ఎందుకు ఈ సమస్య రైజ్ అవుతున్నదో, ఎందుకు ఈ సమస్య మూల కారణాలు ఏమిటో సరైన విశ్లేషణ చేయకుండా రాగ్ కంపారిజన్ చేస్తున్నారని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను తప్ప వారి ఉద్దేశం ఏమిటనేదాంట్లోకి నేను వెళ్లదలుచుకోలేదు.

( అంతరాయం )

అధ్యక్షా, ఈ రోజు ముఖ్యంగా తెలంగాణా అంశం గురించి ఒకసారి ఆలోచించండి. ముఖ్యమంత్రిగారు గంట పదిహేను నిముషాలు మాట్లాడినా మేము ఎక్కడా గొడవ చెయ్యలేదు. వారు ఏమి మాట్లాడినా విన్నాము అవసరమనుకున్న పాయింట్స్ రాసుకున్నాం. ఇప్పుడు ఈ సమస్య ఇక్కడ ఉన్న ఏ నలుగురికో సంబంధించిన సమస్య కాదు. బయట ఉన్నటువంటి వాతావరణాన్ని కూడా ఒక బాధ్యతగల సభ్యులుగా చూడగలగాలి. సమస్య వచ్చినప్పుడు ఏవిధంగా ప్రవర్తించామనేది చరిత్ర తన గురించి రాయబోతోంది కనుక దాని గురించి నేను చెప్పదలచుకున్నాను. ఈనాడు వారొక విషయం చెప్పారు– “మేము 1999లో అపోజిషన్‌లో ఉన్ననాడు సోనియా గాంధీ గారు హైదరాబాదు వచ్చినప్పుడు డా.జి. చిన్నారెడ్డి గారు మొదలగు శాసనసభ్యులందరు కూడా కలిసి నా దగ్గరకు రిప్రెజెంటేషన్ తీసుకు వచ్చారు. ఆ రిప్రెజెంటేషన్ తీసుకుని మేము సోనియాగాంధీ గారికి ఇచ్చాము. కానీ అందులో తెలంగాణా ప్రాంతంలో ఉన్న సమస్యల గురించి అనుకున్నాను గానీ ప్రత్యేక రాష్ట్రం గురించి ఉన్నదని నేను చూడలేదు” అని ముఖ్యమంత్రిగారు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారని నేను అర్థం చేసుకున్నాను. అదే విధంగా వారు ఇచ్చిన రీజన్ కూడా చూస్తే అప్పటివరకు తెలంగాణా ప్రాంతం అభివృద్ధి జరగలేదు కనుకనే తెలంగాణా సపరేట్ కావలని చెప్పి మా కాంగ్రెస్ శాసన సభ్యులు కోరుతున్నారు,

కనుక వారి డిమాండ్ కూడా సమంజసమనే నాకనిపించింది అని చెప్పినట్లుగా నాకనిపించింది. కాదు వేరే ఏదైనా ఉంది అంటే క్లారిఫై చెయ్యమనండి అధ్యక్షా. 1999లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది కనుక, అప్పుడు అభివృద్ధి అంటూ జరిగితే తెలంగాణా వాదం ఉండేది కాదు కనుక ఈ వాదన రావడానికి కారణం తెలుగుదేశం పరిపాలనే అని నాకు అనిపించింది అని వారన్నారు. 1969వ సంవత్సరంలో ఎవరు ప్రభుత్వంలో ఉన్నారు? తెలంగాణాలో యువకులు, రక్తపాతం చేసి కాల్పులు చేసి నానా భీభత్సం సృష్టించారు. అప్పుడు ఏ పార్టీ అధికారంలో ఉన్నది? అప్పటికి తెలుగుదేశం పార్టీ పుట్టనుకూడా పుట్టలేదు. తెలుగుదేశం పార్టీ 1983 లో అధికారంలోకి వచ్చింది. 1969లో ఉద్యమం ఎందుకు వచ్చింది? 1972లో జై ఆంధ్ర ఉద్యమం ఎవరి పరిపాలన ఉన్నప్పుడు వచ్చింది? జంటిల్‌మెన్ అగ్రిమెంట్ లో సంతకాలు పెట్టినప్పుడు ఉన్నటువంటి వ్యక్తి రాజశేఖర్ రెడ్డి గారు ఇక్కడే ఉన్నారు. ఆ విధమైనటువంటి అగ్రిమెంటు అమలు చెయ్యడానికి మీరెప్పుడైనా చొరవ చూపించారా? పోనీ ఆ అగ్రిమెంట్ బిగినింగ్‌లో మేమేమైనా అధికారంలోకి వచ్చామా? రాష్ట్రం ఫార్మేషన్ అప్పుడు ఎవరు అధికారంలోకి వచ్చారు? పెద్దమనుషుల ఒప్పందంలో ప్రతి అంశాన్ని ఉల్లంఘించిన మీ ప్రవర్తన, మీ యొక్క పరిపాలనా విధానం, మోసం, దగా తెలంగాణా ప్రజలు ఎప్పుడూ మర్చిపోలేరని నేను గుర్తుచేయదలచుకొన్నాను. ముఖ్యమంత్రిగారు తప్పుదోవ పట్టించి ఇదేదో తెలుగుదేశం పార్టీనో లేదా ఇంకేదో పార్టీల వల్ల ఈ ఉద్యమాలు వచ్చాయంటుంటే నేను తీవ్రమైన అభ్యంతరం తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్ననాడు ఇదే సమస్య వచ్చినప్పుడు అపోజిషన్ లీడర్‌గా శ్రీ వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఉన్నారు. ఆనాడు తెలంగాణా ప్రాంతంలో సామాజికంగా, ఆర్థికంగా వచ్చిన మార్పుకు ఎవరు బాధ్యులో మనం చర్చ పెడదాము అన్నాము, కానీ దానికి మీరు సిద్ధపడలేదు. ఈనాడు మీ యొక్క తప్పిదాలను, ఎత్తుగడలను ఒక్కొక్కరు ఒక్కో రకంగా మాట్లాడి ప్రజానీకాన్ని కన్‌ఫ్యూజ్ చేస్తూ, మీరు ఏదో విధంగా లబ్ధి పొందాలని చూస్తున్నారు. **ఈ 58 సంవత్సరాలలో మీ యొక్క పరిపాలనా విధానాలతో, మీరు చేసిన మోసాలతో తెలంగాణా ప్రజలు నలిగిపోయారని నేను మనవి చేస్తున్నాను.** అనేక విషయాలలో అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా మాట్లాడుతున్నారు. "58 సంవత్సరాలుగా తెలంగాణా ప్రజలను మోసం చేస్తున్నాము" అని వెంకటస్వామిగారు, సి.డబ్ల్యు.సి మెంబరు మరియు అపార రాజకీయ అనుభవం ఉన్నటువంటి వ్యక్తి చెప్పిన ఈ విషయం టి.వి.లలో వచ్చింది, వార్తా పత్రికలలో వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఈనాడు ఒకవిధంగా మాట్లాడతారు, రేపొక విధంగా మాట్లాడతారు, మధ్యలో ఇంకొక రకంగా మాట్లాడతారు. మొత్తం తెలంగాణా ప్రజానీకాన్ని, రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారు. తాము అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ వాళ్లు, టి.ఆర్.ఎస్. వాళ్లు కలిసి ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందాలు చాలా చిత్ర, విచిత్రమైనవి. ఒక వైపు ఫస్ట్ ఎస్.ఆర్.సి.ని రెస్పెక్ట్ చేస్తూ, తెలంగాణా తదితర రాష్ట్రాల ఏర్పాటు అవసరాన్ని గుర్తించి మేము రెండవ ఎస్.ఆర్.సి ని వేయదల్చుకున్నామనేటటువంటి తీరు, డ్రాఫ్టింగ్ చేసినటువంటి తీరు చాలా చిత్రమైనవి అధ్యక్షా. అందులో కూడా ఒకాయన చూశానంటారు, ఒకాయన చూడలేదంటారు. ఆ రోజు అర్జునుడిని ద్రోణాచార్యుడు నీ ఏకైక లక్ష్యం ఏమిటి అని

అడిగినట్లు రాజశేఖర రెడ్డిగారి ఏకైక లక్ష్యం ముఖ్యమంత్రి కావాలని. ఎందుకంటే ఆ రోజు రాజశేఖర రెడ్డిగారు చాలా స్పష్టంగా చెప్పారు నేను ముఖ్యమంత్రిని కాకపోతే రాజకీయం నుండి వెళ్లిపోతాను అని. కనుక వారు ముఖ్యమంత్రి కావాలనే తాపత్రయంతో ఎన్నో మోసాలు చెయ్యడానికి ఆ రోజు సిద్ధపడ్డారు.

అందులో అన్నిటికంటె అతి పెద్ద మోసం, తెలంగాణా ప్రజలకు చేసిన మోసం. ఆ విషయాన్ని కాదంటారా ఒకసారి అర్థం చేసుకోండి అని నేను చెప్పదలచుకున్నాను. ఈనాడు ఒకసారి మీరు ఆలోచన చేస్తే కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ అంటారు. రెండవ వైపు మేము ప్రణబ్‌ముఖర్జీ కమిటి వేసినాము. కమిటీ అందరి అభిప్రాయాలు తెలుసుకుంటూ వున్నది. ఈనాడు ప్రపంచంలో ఏదన్నా రాజకీయ పార్టీ, విచిత్రాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, ఒక రాజకీయ పార్టీ, అన్ని రాజకీయ పార్టీలకు ఉత్తరాలు రాస్తుంది, పిలిపించి తెలంగాణాపైన మీ అభిప్రాయం ఏమిటి చెప్పమంటుంది. అసలు మీ అభిప్రాయం ఏమిటో చెప్పకుండా మీ అభిప్రాయం గురించి అందులో ఏమాత్రం మెన్షన్ చేయకుండా అయ్యా మేము ఈ విధంగా చేయదల్చుకున్నాము, ప్రధాన రాజకీయ పార్టీ, ఎన్నికలప్పుడు ఒప్పుకున్న పార్టీ, ఒక విషయం అడుగుతున్నాను. ఈనాడు మీ శాసన సభ్యులు కాని ముఖ్యమంత్రిగారు కాని ప్రణబ్‌ముఖర్జీ కమిటి కాని, ఈరోజు టిఆర్ఎస్ వాళ్లు, వాళ్ల అధ్యక్షుడు నాకు తెలిసి ఒకటి కాదు రెండు కాదు ఎన్నికలప్పుడే కాదు ప్రతి సారి కూడా ఒక విషయం చాలా స్పష్టంగా చెబుతున్నారు. ఒకే విషయం ఏమంటే మా తెలంగాణా రాష్ట్ర సమితి ఏర్పడ్డదే తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయడానికి. ఈ రాష్ట్రాన్ని విడగొట్టడమే మా యొక్క ప్రధాన ధ్యేయం అని వాళ్లు స్పష్టంగా చెప్పినారు. మరి వాళ్లతో పొత్తు పెట్టుకొని వాళ్లతో అగ్రిమెంటులు చేసుకొని ఎన్నికల్లో నిలబడ్డటువంటి ఒక రాజకీయ పార్టీగా ఆనాడు మీకు తెలియదా వాళ్ల కండువాలు తీసుకొని మీ పార్టీ అధ్యక్షురాలి మెడలో వేసుకున్ననాడు, వాళ్ల కండువాలు తీసుకొని ఆనాడు పిసిసి అధ్యక్షులుగా వున్నటువంటి డి.శ్రీనివాస్‌గారు వేసుకున్నప్పుడు, ఎన్నికల్లో గెల్చినప్పుడు ఇవి అన్నీ జ్ఞప్తికి రాలేదా, ఈ విషయాలు తెలియదా? టిఆర్ఎస్ పార్టీ ఇంకో ఏదో పెద్ద మార్పు తీసుకొని వస్తానని చెప్పి ఆ రోజు చెప్పిందా? లేకపోతే టిఆర్ఎస్ పార్టీ మేము చాలా విధాలైనటువంటి ఆర్థిక సంస్కరణలు తేవడానికి మాకు ఓటు వేయమని చెప్పిందా? రాష్ట్రం విడకొట్టడానికి ఏర్పాటు చేయబడ్డ పార్టీ నాది, కనుక రాష్ట్రం విడకొట్టడమే నా ధ్యేయం కనుక నా పార్టీనే దాని కోసం పుట్టింది కనుక అని చెప్పిన పార్టీతో ఎన్నికల పొత్తు పెట్టుకున్న మీరు, 4 సంవత్సరాల తరువాత వాళ్లు ఎందుకు ఈ రోజు జై తెలంగాణా అని పోడియం దగ్గర నిలబడుతారు? ఆనాడు గెల్చిన తరువాతనే వెంటనే తీర్మానం పెట్టాలని మీరు ఇస్తామన్నారు కదా, ఎందుకు ఇవ్వలేదని వాళ్లు అడిగారు. వాళ్లు కేంద్ర మంత్రివర్గంలో చేరుతారు, ఇక్కడ రాష్ట్రంలో మంత్రులుగా తీసుకుంటారు. మీరు కలిసున్న రోజులు ఇద్దరు బాగానే చేస్తారు. మా వాళ్లు చెబుతున్నారు, ఈ రోజు ప్రేమికుల దినం అన్నట్లుగా, ఈ ప్రేమికుల దినం నాడు ఈ ప్రేమికులు ఏమేమి మాట్లాడుతున్నారో, ఆనాడు ఏమేమి మాట్లాడుకున్నారో, ఏమి అగ్రిమెంటులు చేసినారో, ఏవిధంగా రాష్ట్రాన్ని మోసం చేసినారో ప్రేమికులు ఇద్దరూ చెప్పాలి. ఒక ప్రేమికుడు ఇప్పుడే చెప్పినాడు, రెండవ ప్రేమికుడి యొక్క

మాటలను మేము వినదల్చుకున్నాము.

అధ్యక్షా, అధికారం కోసం ఆ రోజు ఆవేదన చెంది ఏదో రకంగా కుర్చీ గుంజుకోవాలని తాపత్రయంతో ఒకాయనేమో చూడకుండానే సంతకాలు పెడతారు. ఇంకోకాయన చూడకుండానే డ్రాఫ్టింగ్ చేస్తారు. ఆ విధమైనటువంటి అందరు కలసి ఆడినటువంటి దొంగ నాటకానికి తెరపడబోతుంది, ఎందుకంటే మళ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. **ఎన్నికలప్పుడు ప్రజల దగ్గరకు వెళ్లాలి. ప్రజల దగ్గరకు వెళ్లినప్పుడు పాత కథలు అన్నీ బయటకు వస్తాయి. ఈనాడు ఇవి రాకుండా వుండాలంటే మళ్లీ కొత్త నాటకానికి తెర తీసినారు.** ఈ కొత్త నాటకానికి తెరతీసిన దీంట్లో పాత్రధారి రాజశేఖర్ రెడ్డిగారు, ప్రణబ్‌ముఖర్జీగారు మరి సోనియాగాంధీగారు అయితే, అమ్మ చెప్పవే జగదాంబ చెప్పవే అని మీరు పోయినప్పుడల్లా శిఖండిలా ఊగుతారు. జగదాంబ చెప్పదు, అమ్మ మాట్లాడదు, ఆమె నోరు విప్పదు, ఆమె ఎందుకు మాట్లాడదో తెలియదు, ఏమి చెప్పిందో తెలియదు. బయటకు వచ్చిన వాళ్లు ఒక్క విషయం చెబుతారు. నాతో అమ్మచెప్పింది తెలంగాణా ఇస్తామని అని ఒకాయన చెబుతారు, అమ్మ అసలు చెప్పనే లేదు తెలంగాణా ముచ్చట చెప్పలేదని ఇంకోకాయన చెబుతారు. ఈ విధంగా జగన్నాటకం వుంది, మీరు ఆడిస్తూ ఈ ప్రజానీకాన్ని మోసం చేస్తున్న మీరు, ఈనాడు తెలంగాణా సమస్యను బజారు పాలుచేసి తెలంగాణా ప్రజానీకం జీవితాలతో ఆడుకుంటూ అక్కడ జరుగుతున్న అన్యాయాలపైన అక్రమాలపైన ఏమాత్రం శ్రద్ధ పెట్టకుండా అక్కడ ఉన్న పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నం అయినా చేయకుండా. (అంతరాయం)

ముఖ్యమంత్రిగారు అభివృద్ధి గురించి చెబుతున్నారు. తెలంగాణా బ్రహ్మాండమైన అభివృద్ధి సాధిస్తుందని చెబుతున్నారు. ఈనాడు చాలా స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. ఒకసారి మీరు చూడండి, మానవ చరిత్రలో ముఖ్యంగా ఇండస్ట్రీయలైజేషన్‌కు ముందు ముఖ్యంగా ప్రధానమైనటువంటి అంశాలు మానవుని జీవితంపై ఆధారపడి వున్నది, ఒకటి భూమి, రెండు నీరు, ఎక్కడైతే నీరు వున్నదో అక్కడ సెటిల్‌మెంట్సు వచ్చాయి. ఇది హిస్టారికల్‌గా వచ్చినటువంటిది. ఈ రెండు కూడా తెలంగాణా ప్రజలకు కాకుండా చేస్తున్నా చరిత్రలో మీరు చేసుకుంటూ ఒకవైపు మీరు పోతిరెడ్డిపాడు ఓపెన్ చేశారు. ఓపెన్ చేసి నికర జలాలు అని చెప్పి ఎవరో మధ్యప్రదేశ్ నుంచి నిపుణుడు చెప్పారని చెప్పారు. జనార్ధన్ రెడ్డిగారు అక్కడ కూర్చొని ప్రతిసారి ఏడ్చి, ఏడ్చి పోతిరెడ్డిపాడు గురించి మేము అందరం కూడా మాట్లాడుతూ వుంటే ఉన్న నీళ్లు అన్ని మాకు కాకుండా మరొక వైపు తరలిస్తారా. ఒకవైపు 16 లక్షల మంది మహబూబ్‌నగర్ జిల్లా నుంచి కార్మికులు వలసపోతున్నారు. రెండవ వైపు నుంచి ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న నల్గొండ జిల్లా ప్రజానీకం, కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాల ప్రాంతాలలో ఉన్న ప్రజానీకానికి ఏదో అంతా నీళ్లు వస్తున్నాయి, ఆ నీటిని మళ్లించుకోవడానికి పోతిరెడ్డిపాడు వద్ద రాత్రి, పగలు పని జరుగుతోంది. మాకు వచ్చే సరికి మాత్రం ఎల్లంపల్లి అక్కడే వుంటుంది. 400 కోట్ల రూపాయలు మాత్రం తినివేశారు. డబ్బులు కొట్టివేయదానికి తెలంగాణా ప్రాజెక్టుల పేరు రాస్తారు మీరు. వాళ్ల పరిస్థితి ఎట్లా వున్నది? రెండవ వైపు 12 టిఎంసిలతో చేపడుతున్న ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పరిస్థితి

ఎట్లా వున్నది? ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు కట్టాలని చెప్పి నేను పాదయాత్ర చేస్తావుంటే వీళ్లు అందరూ కూడా మా వెనుక శుద్ధియాత్ర చేశారు మహానుభావులు ఇంతవరకు అతి లేదు గతిలేదు. ఆ ప్రాజెక్టు గురించి మేము మాట్లాడితే దాని గురించి ఏమి చేపట్టడం లేదు. ఈ విధంగా మీరు మోసం చేసుకుంటూ ఉన్న కృష్ణ నీళ్లను ఎప్పటికైనా తెచ్చుకుందామని అనుకుంటే కృష్ణ నీళ్లను కూడా బేసిన్ మార్చడం, ఒక బేసిన్ నుంచి రెండవ బేసిన్‌కు మార్చడం అంటే మీకు ఎంత ధైర్యం ఉండాలి? ఈనాడు ఉన్న ఆయకట్టును ముంచి 5 జిల్లాలను సర్వనాశం చేస్తున్నటువంటి చరిత్ర ఒక వైపు మీకు వుంటే అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రిగారు మాట్లాడుతారు. రెండవ వైపు ఉన్నటువంటి తెలంగాణాలో ఏకైక ప్రాజెక్టు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు అది ఇప్పటికీ కొనసాగుతూవుంది. ఆ ప్రాజెక్టు పూర్తి కాక ముందే పైన బాబ్లీ ప్రాజెక్టు కడుతున్నారని చెప్పి ఉద్యమం లేవదీస్తే, ఇక్కడ అధికారంలో కాంగ్రెస్ పార్టీ వుంటుంది, ప్రక్కన కాంగ్రెస్ ప్రభుత్వం వుంటుంది, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వుంటుంది. కాని బాబ్లీ పనులు మాత్రం జోరుగా జరుగుతున్నాయి. ఇంకో 10 ప్రాజెక్టులు పూర్తి అయితే శ్రీరామ్‌సాగర్ ఎండిపోయిన తరువాత మీరు చేసిన ఘనకార్యం ఏమిటో, ఈ ప్రాంతానికి ఒరగబెట్టింది ఏమిటో ఒక్కసారి చెప్పాలని చెప్పదలచ్చుకున్నాను. అది సరిపోదు అన్నట్టుగా దుమ్ముగూడెం నుంచి గోదావరి నీళ్లను మరల్చుకుంటారట, తెలంగాణా ప్రాంతాంలో నీళ్లు ఇవ్వకుండా శాశ్వతమైన నదీ జలాలను మలుపుకుపోతూ నీటిని దోపిడి చేస్తున్నటువంటి రాజశేఖర్ రెడ్డిగారు ఈ ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తెలియచేస్తున్నాను. మొత్తం నీటిని దోపిడి చేస్తూ, మా ప్రాంతంలో భూములను ఆక్షన్ వేసి కనీసం పేద వాళ్లకు ఇళ్లు ఇవ్వకుండా, పేద వాళ్లకు ఇళ్ల పట్టాలు ఇవ్వకండా, ఉన్న అవసరాలకు వాటిని భద్రపర్చకుండా ఉన్న భూములను ఎడారిగా మార్చి వేసి (అంతరాయం)

అధ్యక్షా, మిత్రులు, మంత్రి రఘువీరారెడ్డిగారు ఒక విషయం ఒప్పుకున్నారు. మేము ఆడుతున్నది జగన్నాటకమని, నాటకం ఆడుతున్నామని, జగన్నాటక సూత్రధారులు ఎవరో కూడా వారు చెప్పారు. పెద్దలు రోశయ్యగారు ఇక్కడే ఉన్నారు. ఆ పక్కన జానారెడ్డిగారు ఉన్నారు. ఏదో వ్రాసుకుంటూ ఉన్నారు. మిగతా వాళ్లంతా కూడా ఉన్నారు. మహాభారతంలో యుద్ధ భూమిలో భీష్ముడు చనిపోయే ముందు అంపశయ్యపై పడుకున్న సమయంలో కృష్ణుడిని అడుగుతాడు... అయ్యా, నేను ఎంతో నిజాయితీ గల మనిషిని, ఎంతో పెద్ద వాడిని, తండ్రి మాట ఎన్నడూ ధిక్కరించక, వారి పట్ల గౌరవంతో వారికి ఇచ్చిన మాట ప్రకారం బ్రహ్మచారిగానే ఉన్న వ్యక్తిని, ఏనాడు తప్పు చేసి ఎరగని వ్యక్తిని, ఎంతో సమర్థతతో ఈ సామ్రాజ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన వ్యక్తిని, అటువంటి నాకు ఇదేమి చావు? నా పక్కనే ఉన్న శవాల్ని నక్కలు ఈడ్చుకొని పోతూ ఉంటే, ఆ శవాల్ని చూస్తూ నేను ఇక్కడ ఉండటం ఏమిటి? శక్తిమంతుడిని అయి ఉండి కూడా వారిని కాపాడలేకపోతున్నాను, అటువంటి కేకలు వింటూ నాకు ఈ చావు ఏమిటని కృష్ణుడిని ప్రశ్నించాడు. అప్పుడు కృష్ణుడు ఒక విషయం చెపుతాడు. " నువ్వు చాలా గొప్పవాడివి, చాలా బలవంతుడివి, ఎంత బలవంతుడివి అంటే నీ ముందు నిలబడి యుద్ధం చేసిన వాడెవడూ లేదు. అంతటి మహానుభావుడివి, అంతటి పరాక్రమవంతుడివి. మరి ఇంత

బలవంతుడివి అయిఉండి కూడా ఆనాడు మయసభలో నీ ముందే నీ మనవరాలు, కురు వంశపు ఆడపడుచు అయిన ద్రౌపతి వస్త్రాపహరణం జరుగుతుంటే, ఇంత బలం ఉండి కూడా, ఇది తప్పు అని చెప్పకుండా నువ్వు తల వంచుకుని కూర్చొన్నావు. అదే విధంగా పాండవుల్ని లక్క ఇంట్లో ఉంచి తగలబెడుతుంటే, అది తప్పు అని నువ్వు చెప్పలేకపోయావు. నీ ముందు దురోధ్యనుడు గాని, ఇంకోకరు ఎవరైనా కాని నిలబడి మాట్లాడగల్గుతారా? అంత బలవంతుడివై ఉండి కూడా నీ ధర్మాన్ని నువ్వు నెరవేర్చలేదు కాబట్టే, వారితో పాటు, అంతకంటే ఘోరమైన ఈ చావు నీకు వచ్చింది. ఇది నువ్వు చేసుకున్న పాపమే. దుర్మార్గులు చేసే పాపపు పనుల్ని ఆపగలిగే శక్తి ఉండి కూడా నువ్వు నిలుపుదల చేయలేదు కాబట్టే ఈ రోజు నీకీ శిక్ష" అని వివరణ ఇచ్చాడు.

ఈరోజు ముఖ్యమంత్రిగారు చాలా తెలివిగా మొత్తం నాటకం ఆడిస్తున్నారు. రకరకాల నాటకాలు ఆడుతున్నారు. అయన ఎన్ని చెప్పాడు? కొన్ని ఎగ్జాంపుల్స్ చెప్పాడు. ఒకవైపు కొంత మంది గ్రేటర్ రాయలసీమ అడుగుతున్నారని, ఇంకొంత మంది ఉత్తరాంధ్ర అడుగుతున్నారని, ఇంకొంత మంది ఇంకొకటి అడుగుతున్నారని, అన్నిటి కంటే విచిత్రమైనది ఐ..బి. రిపోర్టు వస్తున్నాయంట. ఆ విధంగా రకరకాల సమస్యలన్నింటిని తీసుకుని వచ్చి ఈనాడు అందరిచేత జగన్నాటకం ఆడిస్తుంటే, ఇక్కడ ఈ సభలో చాలా మంద్రి ప్రేక్షకులుగా ఉండి చూస్తున్న చాలా మందికి అటువంటి చావు తప్పదు. మీరు రేపు చూస్తారు కురుక్షేత్ర సంగ్రామం జరగబోతున్నది

అధ్యక్షా, నేనొక విషయం చెప్పదలచుకున్నాను. **ఈనాడు మోసం చేసిన ఏ ఒక్క వ్యక్తిని కూడా ప్రజలు వదిలిపెట్టలేదు. మీకు చేత కాకపోతే, నేను ఇది చేయనని చెప్పండి. కాని చేస్తానని చెప్పి మోసం చేసిన చరిత్ర మీకు ఉంది.** తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రెండుసార్లు అవకాశం ఇచ్చారు. అయ్యో, కాంగ్రెస్ పార్టీ మొత్తం చచ్చి ఉంది కదా, ఒకసారి అవకాశం ఇద్దామని 1989లో మీకు అవకాశం ఇచ్చారు. అయితే ఆ అయిదు సంవత్సరాల కాలంలో మీరు ఏ విధంగా ప్రవర్తించారో ప్రజలు తెలుసుకుని తిరిగి 1994లో వచ్చిన ఎన్నికల్లో తెలంగాణా ప్రాంతంలో మొత్తం మీ పార్టీని ఓడించారు. ఆనాటి ఫలితాలను మీరు ఒకసారి చూసినట్లయితే, తెలంగాణా ప్రాంతం నుండి మీరు, అదే విధంగా రెడ్యా నాయక్, హైదరాబాద్ సిటీలో ముగ్గురు తప్ప మొత్తం కాంగ్రెస్ పార్టీని తుడిచిపెట్టేశారు తెలంగాణా ప్రజలు. కాంగ్రెస్ పార్టీని మొత్తం చాప చుట్టి, బంగాళాఖాతంలో పడేశారు మీరు చేసినటువంటి దుర్మార్గపు పనులకు, రేపు మీ గతి ఏమి కాబోతున్నదో ఈ రాష్ట్రంలో రేపు తెలుస్తుంది. మీరేదో చాలా తెలివిగా మాట్లాడుతున్నామని అనుకుంటున్నారు.

అధ్యక్షా, ఈరోజు అభివృద్ధి గురించి వాళ్లు మాట్లాడుతున్నారు. మీ కడప జిల్లా పులివెందులలో మాత్రం మెడికల్ కాలేజ్‌ని, హాస్పిటల్‌ను బ్రహ్మాండంగా కట్టుకుంటారా ఇక్కడేమో, నిమ్స్‌కు సంబంధించి ఫౌండేషన్ వేసి వదలివేస్తారా. ఇక్కడ అనుమతి ఇచ్చిన యూనివర్సిటీలకు ఫౌండేషన్స్ వేస్తారు, కాని వాటికి అతీగతీ ఉండదు. పులివెందులలో మాత్రం రాత్రింబవళ్లు పని చేయిస్తుంటారు. రాత్రికి రాత్రి వందల కోట్ల రూపాయలు విడుదల చేసుకుంటూ పోతిరెడ్డిపాడు

దగ్గర రాత్రింబవళ్లు ఫ్లడ్‌లైట్లు పెట్టుకుని పనిచేయిస్తుంటారు. ఇక్కడ మాత్రం ప్రాజెక్టులు మొదలు పెట్టాకుండా అన్ని కమీషన్లు తీసుకుని (అంతరాయం)

ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చి శాశ్వతంగా ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిన ద్రోహిగా మిమ్మల్ని చరిత్ర ఎన్నటికీ మరచిపోదు రాజశేఖర్ రెడ్డిగారూ. తెలంగాణ ప్రజలతో మీరు ఆడుకుంటున్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఒక చరిత్ర ఉన్నది. యావత్ ప్రపంచాన్ని గడగడలాడించిన చరిత్ర తెలంగాణ గడ్డకు ఉందనే సంగతిని మీరు మరచిపోయి, ఈనాడు మీ ఇష్టానుసారంగా, పిచ్చోళ్లని, అవులాగాళ్లను చేసినట్లుగా చేసుకుంటూ ఒక్కొక్కరితో ఒక్కొక్క నాటకం ఆడించుకుంటూ (అంతరాయం)

ఒకవైపు వాళ్లతో పొత్తు పెట్టుకుంటూ, మరోవైపు వాళ్లల్లో వాళ్లకు చిచ్చుపెట్టి, వాళ్లతో వాళ్లను తన్నుకొనేటట్లు వాళ్లతో ఒక డ్రామా ఆడిస్తావు. రెండో వైపేమో, ఇక్కడ ఉన్న వాళ్లను ఒక్కొక్కర్ని లేపుకుంటూ, రకరకాల సమస్యలు సృష్టిస్తూ, అవినీతి, అక్రమ పరిపాలన సాగిస్తున్న నీకు తగిన విధంగా బుద్ధి చెపుతారు ఈ రాష్ట్ర ప్రజానీకం. మీరేదో అనుకుంటున్నారు. మేమే చాలా తెలివిగా పనిచేస్తున్నామని చెప్పి, శిశుపాలుడి తప్పులు లెక్కపెట్టినట్లుగా మీరు చేసే ప్రతి ఒక్క తప్పు లెక్క పెట్టడం జరుగతున్నది. తెలివిగా మాట్లాడుతున్నామని, తెలివిగా చేస్తున్నామని అనుకుంటూ మీరు చేస్తున్న అవినీతి ప్రవర్తనకు మీరు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. ఈ ప్రాంతాన్ని శాశ్వతంగా ఎడారిగా మార్చి మోసం చేస్తున్నందుకు మీకు తగిన శిక్ష పడక తప్పదు. మేము అనుకున్నాము అధ్యక్షా తెలంగాణా ఉద్యమం వచ్చిన తర్వాత అయినా కనీసం ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని. ఈ ప్రాంతానికి కొంతైనా న్యాయం జరుగుతుందని అనుకున్నాము. ప్రత్యేక నిధులు తెచ్చి, ఈ ప్రాంతానికి ఏదైనా సాయం చేస్తారనుకున్నాము. కాని శాశ్వతంగా ఈ ప్రాంతానికి చెందిన నీటిని, భుముల్ని అమ్ముకుంటూ, సర్వ నాశనం చేస్తూ ఎడారిగా మార్చడానికి మీరు కుట్రలు పన్నుతున్నారు. వీరిలో ఐకమత్యంలేదని చెప్పి, వీరిలో వీరికి తగాదాలు పెట్టించి పొట్టలు కొడుతున్న మీ దుర్మార్గపు ప్రవర్తనకు, దుష్టపాలనకు తగిన మూల్యం చెల్లించక తప్పదు రాజశేఖర్ రెడ్డిగారూ. తర్వాత మీ పరిస్థితి ఏమిటో చరిత్రే చెపుతుంది. మీ ఎమ్.ఎల్.ఏ.లే మీతో మాట్లాడటానికి ఇష్టపడరు. మిమ్మల్ని పిలవడానికి సిద్ధపడరు. తెలంగాణ ప్రజలు మిమ్మల్ని కాలు పెట్టనీయరనే విషయం చెప్పదలచుకున్నాను. ఆ విధంగా మీ మోసాలకు, మీ దురంహకారానికి చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందని తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు రాష్ట్ర ప్రజలందరూ ఈ నాటకాన్ని సుశితంగా పరిశీలిస్తున్నారు. మీరు చేస్తున్న మోసాలకు తగిన మూల్యం చెల్లిస్తారు. మొత్తం కోస్తా ప్రజానీకం, రాయలసీమ ప్రజానీకం ప్రతి ప్రాంతంలోను మీరు ఏ రకంగా నాటకం ఆడుతున్నారో చూస్తున్నారు. రాష్ట్రంలో మీరు చివరి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా మిగిలిపోతారు. కాంగ్రెస్‌పార్టీ మోసంలో పుట్టి, మోసంతో పెరిగి, మోసంతో కంటిన్యూ అవుతున్న పార్టీ అనేది అందరికీ తెలిసిందే. ఆ పార్టీని ప్రజలంతా ఏకమై భుస్థాపితం చేయడం జరుగుతుందనే విషయం గుర్తుపెట్టుకోవాలని తెలియజేస్తున్నాను.

# స్థానిక సంస్థలు - సమస్యలు

అధికార వికేంద్రీకరణ లేనిదే ప్రజాస్వామ్యం మనుగడ సాగించలేదు. స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు జరగడం, వాటికి అందవలసిన నిధులు, విధులు సక్రమంగా అందినప్పుడే అవి బలోపేతమై, రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుంది. పంచాయతీరాజ్ సంస్థలు, పురపాలక సంఘాలపై సాగిన ప్రసంగాలు ఇవి.

అభివృద్ధి ఫలాలు అందరికీ చేరాలంటే
అధికార వికేంద్రీకరణ అనివార్యం.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణ

21-3-2005

సార్, ఈ రోజు స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలకు ఈ పాటికే ఎన్నికలు జరగవలసి ఉంది. వాటి యొక్క కాలపరిమితి ఈ నెల 28వ తేదీతో ముగిసిపోతుందని, రాజ్యాంగ 74వ సవరణ ప్రకారం, వాటికి ఎన్నికలు ఖచ్చితంగా జరపాలని ముందుగానే తెలిసినప్పటికీ, ప్రభుత్వం ఇంతవరకు9 ఎన్నికలు నిర్వహించలేదు. పెట్టకపోడమే కాకుండా, ఈ రోజు Rapid assessment feed back of Towns అనే ఒక కొత్త సంస్థను క్రియేట్ చేసినట్లుగా మంత్రిగారు చెపుతున్నారు. పోలీసు డిపార్టుమెంట్‌లో Rapid Action Force అని చెప్పేసి ఉంటుంది. ఇక్కడ కూడా అదే విధంగా Rapid Assessement Force అని పెట్టారు.

ఏదైనా ఒక్కటే ర్యాపిడ్, అది ర్యాపిడే, ఇదీ ర్యాపిడే. ఈ కొత్త సంస్థను పెట్టి ఈ ప్రభుత్వం ఏమి చేయబోతున్నది? ఈ సంస్థను పెట్టి వాళ్లు మున్సిపాల్టీలన్నీ తిరిగేసి, ఎక్కడెక్కడ అయితే మిస్సింగు లింక్స్ ఉన్నాయో, వాటన్నింటికి నిధులు పెట్టి పనులు చేయించడమే దీని యొక్క ప్రధానోద్దేశ్యమని మినిస్టర్‌గారు చెపుతున్నారు. అధ్యక్షా, వారి జవాబులో ఇంకొకటి కూడా మెన్షన్ చేశారు. District Urban Development Authority అంట. నేను కొత్తగా వింటున్నాను. అదేమిటో వారు చెప్పాలి. నాకు తెలిసినంతవరకు, Hyderabad Urban Development Authority, Tirupathi Urban Development Authority అనేవి ఉన్నాయి. అయితే మున్సిపాల్టీలో District Urban Development Authority అని పెట్టి దానికి ఛైర్మన్/ కలెక్టరు అని పెట్టారు. అంటే దీని ద్వారా స్థానిక సంస్థల యొక్క అధికారాలను పూర్తిగా హరించడం కాదా? మీరు ఎన్నికలకు ముందు చాలా స్పష్టంగా చెప్పారు-మేము అధికారంలోకి

రాగానే స్థానిక సంస్థలకు అధికారాలు ఇస్తామని, దాని మీదే మొట్టమొదటి సంతకం పెడతామన్నారు. కాని ఈనాడు ఎన్నికలకు పోకుండా, పైగా అక్కడ ఒక సూపర్ అథారిటీని క్రియేట్ చేస్తున్నారు. గతంలో మేము పెట్టిన నోడల్ వ్యవస్థను ప్రతి అంశంలో విమర్శించిన వారు ఈనాడు అంతకంటే ఇంకా భయంకరంగా ఉండే విధంగా ఈ వ్యవస్థను క్రియేట్ చేసి, అన్నీ బైపాస్ చేసుకుంటూ, మీ ఇష్టానుసారం నడపడానికి చేసే ప్రయత్నం కాదా ఇది అని అడుగుతున్నాను. ఎందుకు ఈ విధంగా చేయవలసిన అవసరం ఏర్పడింది? ఈరోజు మున్సిపల్ కౌన్సిళ్లు, వాటికి ఛైర్మన్లు ఉండగా, మీరు ఎందుకు ఈ ర్యాపిడ్ ఫోర్స్ పెట్టవలసి వచ్చిందో వివరించవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మంత్రిగారు రాఫ్ట్ గురించి చెప్పారు. ఈ రోజు ఎలెక్టెడ్ బాడీస్ వున్నాయి. ఒక ప్రాంతంలో ఏవైనా ఖర్చు చేయాలన్నా, ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమం తీసుకున్నా తప్పకుండా కౌన్సిల్‌కు పెట్టాలి. ఆల్రెడీ కౌన్సిల్ వుంది. కౌన్సిలర్స్, ఛైర్మన్ వున్నారు. బాడీలో డిస్కషన్ అవుతుంది. ప్రజా అవసరాలను గురించి డిస్కస్ చేసిన తరువాత ఉన్న ఫండ్స్ ప్రకారం మంజూరు యిస్తారు. ఏ అధికారాలను వారికి యిస్తున్నారు? వారు ప్రత్యేకంగా చేసేది ఏమిటి? మునిసిపల్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ అధికారి అందరూ పార్ట్ అండ్ పార్సిల్ ఆఫ్ ది సిస్టమ్. కొత్తగా కలెక్టర్‌ను పెట్టినా, వారి ద్వారా వీరు నడిపించడం తప్ప మరొకటి కాదు. ఎన్నికలు పెట్టకపోవడానికి కారణం, మునిసిపల్ యాక్ట్‌లో, కార్పొరేషన్స్ యాక్ట్‌లో లోపాలు వున్నాయని అంటున్నారు. వీరు అధికారంలోకి వచ్చి పది నెలలైంది. దీని పైన చాలా డిబేట్ చేశారు. యాక్ట్ తేవడం ఎంతసేపు? సమగ్రమైన యాక్ట్ ఈ బడ్జెట్‌లో తేవలసివున్నది. ఇప్పటికి శాసనసభ మూడు సార్లు సమావేశమైంది. ఇన్నిసార్లు శాసనసభ జరిగినప్పుడు యాక్ట్ తేవచ్చు కదా. ఎన్నికలు పెట్టకుండా పోస్ట్‌పోన్ చేయాలనేది వారి అభిమతం. ఈ వ్యవస్థ ద్వారా ఎన్నికలు నిర్వహించకుండా వారే పెత్తనం చెలాయించాలనేది వారి దురుద్దేశం. ముఖ్యమంత్రిగారు నగర బాట కార్యక్రమానికి వెళ్లినప్పుడు రాఫ్ట్ వారు తమ నివేదికను వారి ముందు పెడతారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి తప్ప పరిపాలనా యంత్రాంగం లేదు. ముఖ్యమంత్రి నగరబాట కోసం మునిసిపాలిటీలు ఎదురు చూడాలా? అంతవరకు సమస్యలను పరిష్కరించుకోకుండా వారి ద్వారానే సమస్యలు తీరడం కోసం, అంతవరకు ప్రజలు వెయిట్ చేయాలా? ఇదెక్కడి అన్యాయం? ఇది పూర్తిగా సెంట్రలైజ్ చేయడమే, స్థానిక సంస్థల అధికారాలను కుదించడమే అవుతుంది. ఇది దుర్మార్గమైన ఆలోచన. ఇది స్థానిక సంస్థల అధికారాలలో తలదూర్చడమే అవుతుంది.

12-12-2005

# మార్గదర్శకాలు లేని 'ఇందిరమ్మ' పథకం

అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో చేపట్టబోయే పథకానికి ఎటువంటి గైడ్‌లైన్స్ లేవు. ప్రత్యేకంగా రాజకీయ దురుద్దేశ్యంతో కొన్ని గ్రామాలను విడగొట్టి మిగిలిన గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా వాటిని నిర్వీర్యంచేస్తూ తమకు ఇష్టమైన గ్రామాలను, తమ పార్టీకి సంబంధించిన గ్రామాలను సెలెక్ట్‌చేసుకుని అక్కడ మాత్రం తమ పార్టీ కార్యకర్తలకు లాభం కలిగించేందుకై రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్న కార్యక్రమమే ఇది. ఇప్పటికైనా లోకల్ బాడీస్‌కు నిధులు ఇవ్వాలి, గ్రామపంచాయితీలకు నిధులు ఇవ్వాలి. అన్ని గ్రామపంచాయితీలకు నిధులిచ్చి వాటిని బలోపేతం చేయవలసిన ప్రభుత్వం దానిని ప్రక్కకుపెట్టి పూర్తిగా సెంట్రలైజ్ చేయటానికి ప్రయత్నిసున్నది. It is not the decentralisation, it is the centralisation of powers. గ్రామాలను సెలెక్ట్‌చేసేవారు ఎమ్.ఎల్.ఎ.లు, మంత్రులు. ఈ విధానాన్ని మేము తీవ్రంగా నిరసిస్తున్నాము. ప్రభుత్వం ఎంత చెప్పినప్పటికీ విన్పించుకోకుండా మొండి వైఖరితో అన్‌డెమొక్రటిక్‌గా, స్థానికసంస్థల ప్రయోజనాలకు పూర్తి విరుద్ధంగా నిర్ణయాలను తీసుకుని రాజకీయలబ్ధి పొందాలనే దురాలోచనతో చూస్తున్నది కాబట్టి ఆ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

# స్థానిక సంస్థలకు అధికారాలు

24-3-2008

స్పీకర్ సార్, ఈ రోజు రాష్ట్రంలో 16,000 పైన వున్నటువంటి యంపిటిసీలు వాళ్లందరూ కూడా 'ఛలో అసెంబ్లీ ' కార్యక్రమము నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక వైపు స్థానిక సంస్థలకు అధికారాలు ఇస్తామని చెప్పి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అనేక విధాలుగా ఎన్నికలు ముందు, ఎన్నికల తర్వాత కూడా ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా హామీలు ఇచ్చింది. కానీ, ఈనాడు ఉన్న పరిస్థితులలో వాళ్లను ఎవ్వరూ పట్టించుకోవడం లేదు . ఉత్సవ విగ్రహాలుగా పూర్తిగా ఎలాంటి అధికారాలు గాని, విధులు లేవు, నిధులు లేకుండా ఉన్నారు. ఎన్నుకోబడిన ప్రజలు మా మౌలిక సమస్యలు పరిష్కరించడంలో మీరు ఏ మాత్రం కూడా, అసలు ఏమి పట్టించుకోవడం లేదని, వాళ్లపైన ఒత్తిడి తేవడం జరుగుతోంది. అధ్యక్షా, ఎందుకంటే మీకు బాగా తెలుసు. గ్రామములో స్థానికంగా సర్పంచులు, యంపిటిసీలు ప్రతి దానికి కూడా వీరే ప్రజలకు అందుబాటులో వుంటారు. అలాంటి వ్యక్తులకు ఈనాడు కనీస అధికారాలు లేవు. వాళ్ల ఫంక్షన్స్ మీద ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు. వాళ్లు 39 డిమాండ్స్ పైన ఇంతకు ముందు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లారు. దాని మీద ఏదో మీరు సమావేశాలు ఏర్పాటు చేశారు. కాని, అంతిమముగా ఎటువంటి ఫలితాలు లేవు. పైగా వాళ్లు ఎవరైనా ఉద్యమిస్తే , మొన్న ఏలూరులో వాళ్లను జైలులో పెట్టారు. మహిళలు అని కూడా చూడకుండా అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించినటువంటి వ్యక్తులు వున్నా తీసుకొని వెళ్లి వాళ్లను జైలులో పెట్టడం, వాళ్లకు ఏవిధంగా తాళిబొట్టు లేకుండా చేశారో అవన్నీ కూడా మనం చూశాము. కనుక ఖచ్చితంగా పంచాయితీరాజ్ వ్యవస్థలకు ఇస్తున్నటువంటి ఈ యొక్క స్థానిక

సంస్థలకు యిస్తున్న పవర్స్‌తో , ఈ యొక్క యంపిటిసి యొక్క బాధ్యతల పైన, వాళ్లకు వున్నటువంటి అధికారాల పైన కూడా స్పష్టమైన హామీ ప్రభుత్వం ఇవ్వాలి. అదే విధంగా వాళ్లకు కావాలిసినటువంటి నిధుల కేటాయింపులను కూడా వాళ్లకు చేయాలి. నిధులు కేటాయించడం లేదు. ఎక్కడ కూడా ఏ ఒక్క పని సరిగా జరగడం లేదు. స్థానికంగా గ్రామాలలో ఏపనులు జరగని కారణంగా, వీళ్లపై ఒత్తిడి కూడా పెరగడంతో ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడినటువంటి వాళ్లు అంత కూడా చులకన అయిపోతున్నారు. పలుచన అయిపోతున్నారు ఆ ఆందోళనతో, ఆ ఆవేదనతో ఈ రోజు వాళ్లు వచ్చినారు. కనుక హౌజ్‌లో పంచాయితీరాజ్‌శాఖ మంత్రిగారు అయితే లేరు. కనుక బాధ్యత గల మంత్రి గారు దీనిపైన వారికి హామీ ఇవ్వాలి. ఖచ్చితంగా వాళ్ల యొక్క విధులు, అదే విధంగా వాళ్లకు నిధులు, ఈ రెండింటిపైన వాళ్లకు హామీ ఇవ్వాలి. ఇంత వరకు బదలాయిస్తామన్న పవర్స్‌ను ఇంత వరకు పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించలేదు. వాళ్లకు ఏదో కాగితాలు మాత్రమే ఇస్తున్నారు. కాని, ఎక్కడ కూడా వాళ్లకు అధికారాల బదలాయింపు మాత్రం జరుగలేదు. అదే విధంగా వాళ్లకు నిధులు కూడా ఇవ్వని కారణంగా పనులు అన్ని కూడా ఆగిపోతున్నాయి. ప్రత్యేకంగా ఈనాడు యంపిటిసీల ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రియాక్టు కావాలని అస్యూరెన్స్ ఇవ్వాలని కోరుతున్నాము. వాళ్లకు అధికారాలు చెందేటట్లు చేయాలి. అదే విధంగా నిధులు కూడా మంజూరు చేయాలని,

మేము డిమాండ్ చేస్తున్నాము. దాని పైన respond కావాలని కూడా మేము ప్రభుత్వానికి రిక్వెస్టు చేస్తున్నాము. as a special case ఈ రోజు ఉద్యమాన్ని ఇంతమంది రాష్ట్రవ్యాప్తంగా వస్తున్నటువంటి యంపిటిసీల యొక్క ఉద్యమాన్ని, వాళ్లు చేపట్టినటువంటి డిమాండులను మీరు దృష్టిలో పెట్టుకొని ఈనాడు అన్ని పార్టీలకు సంబంధించినటువంటి వ్యక్తులు ఈ రోజు వస్తున్నారు, కనుక ప్రజా ప్రతినిధులుగా వాళ్లను ఒక ప్రత్యేకమైన గౌరవప్రదమైన హౌజ్‌లో మీరు గుర్తించైనా సరే, గవర్నమెంట్ రెస్పాండ్ కావాలని చెప్పి నేను డిమాండ్ చేస్తున్నాను.

# సమకాలీన ప్రజాసమస్యలు

సమకాలీనంగా ఎప్పటికప్పుడు ఎదురయ్యే ప్రజా సమస్యలు అనేకం. అకాల వర్షాలు, వరదలు, కరువు పరిస్థితులు, రైతాంగం ఆత్మహత్యలు, ప్రజారోగ్యం, శాంతి భద్రతల సమస్యలు.. ఇలా ఆయా సందర్భాల్లో ప్రజలకు ఎదురైన ఇబ్బందులను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితవర్గాలకు న్యాయం చేయడానికి చేసిన ప్రయత్నాల సందర్భంగా సాగిన ప్రసంగాలు.

ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వాల ప్రధానకర్తవ్యం.

# రాజకీయ హత్యలు

15-7-2004

అధ్యక్షా, జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమైన సంఘటన, ఈ లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ మీద, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో జరుగుతున్న పొలిటికల్ మర్డర్స్ మీద మరొకసారి సభ దృష్టికి తీసుకురావలసిన పరిస్థితి రావడం చాలా బాధాకరంగా వుంది. మొన్ననే, 3 రోజులు దీనిపైన చాలా చర్చ జరిగింది. ప్రజాస్వామ్యంలో, హౌజ్‌లో ఒక అపోజిషన్ పార్టీగా ఉన్న మా పార్టీ వర్కర్స్ మీద జరుగుతున్న దాడులలో మా గొంతు ఎంతవరకూ విప్పి చెప్పగలుగుతామో, మా లిమిటేషన్స్‌లో చెప్పే ప్రయత్నం చేసాము.

నేను వారిని వ్యక్తిగతంగా విమర్శించడం లేదు..

రోశయ్యగారూ... ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నారు. నేను తమ ద్వారా తెలియజేసేదేమంటే మేము ఎట్టి పరిస్థితిలోనూ రాజకీయం చేయదలచుకోలేదు. ప్రజలు ఉన్నారు. బయట ఇంకా వేదికలు ఉన్నాయి. ఖచ్చితంగా ఇది ఒకటే వేదిక కాదు. వీరు ఇదే విధంగా చేస్తే తప్పకుండా ప్రజల వద్దకు వెళ్లడం అవుతుంది. నేను ఒక్క అంశం కూడా రాజకీయం చేయదలచుకోలేదు.

మొదట చెప్పాను, ఇప్పుడూ చెపుతున్నాను. ఈ అంశమై ఏమాత్రం రాజకీయం చేయదలచుకోలేదు. మీరు అర్థం చేసుకోండి. నేను ఏదైనా రాంగ్‌గా మాట్లాడితే నేను కరెక్ట్ చేసుకొంటాను. నేను ఒకటే మెన్షన్ చేశాను. గత శాసనసభలో మేము వారిపై విమర్శలు చేశాము. మా విమర్శలు తప్పని ప్రూవ్ చేసుకోవడానికి ప్రజలు వారికి అవకాశం ఇచ్చారు. వారు ముఖ్యమంత్రి అయ్యారు. కాబట్టి ప్రూఫ్ చేసుకోండని చెప్పాను. ముఠా కక్షలు ఉన్నాయి. మర్డర్స్

జరుగుతున్నాయి. వాటిని ఖచ్చితంగా ఆపాలి. ప్రభుత్వం ఈ విషయంలో క్లియర్ కట్ సందేశం ఇవ్వాలి.

ఎన్నికల్లో మీరు గెలిచారు. వాస్తవం. ప్రభుత్వాన్ని మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేసుకొన్నారు. వాస్తవం. దానిని నడిపించండి. మీరిచ్చిన వాగ్దానాలను నెరవేర్చండి. మీ ప్రయత్నం మీరు చేయండి. మంచి పేరు తెచ్చుకోండనే అంటున్నాము. ఈ రోజు జరుగుతున్న సంఘటన.. There must be some end. మీరు ఏ మెసేజ్ ఇవ్వదలచుకొన్నారు?

అధ్యక్షా, ఎందుకంటే వారు మధ్యలో లేచి అడిగినందుకు నేను ఆ విషయాన్ని తెచ్చాను. అప్రోచ్ ఏమిటంటే మనం చేసే ప్రతి కార్యక్రమాల్లో కొన్ని అర్థం కావు. కాబట్టి ఔట్‌సైడ్ అవి ఏ విధంగా ఉన్నాయో, ఏ విధంగా దానిని ఫర్నిష్ చేస్తున్నామో గమనించాలి. ఒక విషయం వచ్చినపుడు బయట వారికి బాగా తెలుస్తాయి. గత శాసనసభలో రోశయ్య గారు సభలో లేరు. కానీ వారికి ప్రతి విషయమూ తెలుసు. రాజశేఖర్ రెడ్డిగారు మమ్మల్ని ఎంక్వయిరీ వేసుకుంటే వేసుకోండని ఎన్నిసార్లు ఇక్కడ అడగలేదు. అది వాస్తవం. ఎన్క్వైరీ అడిగినప్పుడల్లా, అడిగిన దానికల్లా, వేయడం సాధ్యమా? ఎవరు ఎక్కువ మాట్లాడితే వారికి వాళ్ల పేరు పెట్టి వారి మీద ఎంక్వైరీ వేస్తాం, మీ సంగతి తేలుస్తాం అనడం..... ఏమిటిది? ప్రతిపక్ష పార్టీకి కనీసం మాట్లాడేందుకు అవకాశం ఇవ్వరా? అవును ప్రతిసారీ బురదజల్లుతూ ఉంటే

ఎన్క్వైరీ వేసుకోండని అంటాము. నీవు అడిగావు కాబట్టి నీ పైన ఎన్క్వైరీ వేస్తాం అనడం ఏమిటి? వేసుకోండి. మాకు అభ్యంతరం లేదు. నేను మీ అప్రోచ్‌ని, మీ ఆలోచనా విధానాన్ని తెలియజేస్తున్నాను. అంతకంటే ఇంకేమీ లేదు. ఈ విషయంలో మాత్రం జరుగుతున్నటువంటి హత్యాకాండను మీరు ఆపవలసిన అవసరం ఉంది. దాని కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలేమిటి? అదే విధంగా ఇప్పటికి మాకు అనుమానం ఉంది. మా కార్యకర్తలనే కాకుండా ముఖ్య నాయకుల్ని కూడా ఏదో విధంగా ఎటాక్ చేసి వాళ్లను ఫిజికల్‌గా తొలగించాలనే కార్యక్రమం జరుగుతున్నది. అందులో అనుమానం లేదు. దానికి సరైన ఆధారాలు మాకు దొరుకుతున్నాయి. దానిపై ఏ విధమైన ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటారని మేము మిమ్మల్నీ అడగదలచుకున్నాము. అదే విధంగా మా లీడర్స్‌కు తగిన విధంగా ప్రొటెక్షన్ ఇవ్వవలసిన అవసరం ఉంది అని ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాము. We Will send the list. మీరు దానిని తెలుసుకొని, వెరిఫై చేసుకొని వారికి ఖచ్చితంగా ప్రొటెక్షన్ ఇవ్వాల్సిందిగా తెలియజేస్తున్నాను. అదే విధంగా మురళి పైన ఉన్నటువంటి కేసులపై ఇన్వెస్టిగేషన్స్ ఎక్కడ ఉన్నాయి? దానిని ఏమి చేస్తున్నారు? ముఖ్యమంత్రిగారు గానీ, హోంమంత్రి గారు గానీ అందరికీ యాక్సెసబిలిటీ ఉన్నటయితే ఈ విధంగా అతను ప్రవర్తిస్తూ ఉంటే ఆ వ్యక్తిని మీరు ఏ విధంగా కంట్రోలు చేస్తారు? శాసన సభలో ఈ విధంగా పూర్తిగా ఎలిమినేట్ చేసే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం? ఆ వ్యక్తిపై ఉన్న కేసులు ఏమయ్యాయి? వాటిని మీరు ఎక్కడికి తీసుకు వెడుతున్నారు? ఏ స్టేట్‌లో ఉన్నాయి? గౌరవ మంత్రిగారిని తెలుపవలసిందిగా కోరుతున్నాను.

# పరిటాల రవి సంతాప తీర్మానం

15-2-2005

అధ్యక్షా, ఈ రోజు సహచర శాసనసభ్యుడు మనందరికీ సన్నిహితుడుగా ఉన్నటువంటి మిత్రుడైన శ్రీ పరిటాల రవి గారు కిరాతకంగా చంపేయబడి, మన మధ్యలో లేకుండా ఉన్నారని తెలియజేస్తున్నాను. పరిటాల రవి గారు, ముఖ్యంగా అనంతపూర్ రాజకీయాలలో అతి కీలకమైనటువంటి వ్యక్తిగా ఎదిగారు. 1992లో అనాడు మా నాయకుడు ఎన్.టి. రామారావు పిలుపును అందుకొని తెలుగుదేశం పార్టీలో చేరి పది సంవత్సరాలు, అతి చిన్న పొలిటికల్ కెరీర్‌లోనే రాజకీయాలలో ప్రముఖమైన వ్యక్తిగా ఆ ప్రాంతంలో ఎదిగారు. వారు రాజకీయాలలోకి వచ్చేసరికి అనంతపురం జిల్లాలో జరిగినటువంటి ఆనాటి రాజకీయ వ్యవస్థ, ఆ రాజకీయ వ్యవస్థలో అణగారిన వర్గాలకు, అట్టడుగు వర్గాలకు నోరు లేకుండా అణచివేయబడుతున్న రోజులలో అతను రాజకీయాలలోకి వచ్చాడనే వాస్తవాన్ని గ్రహించవలసిందిగా కోరుతున్నాను. ఇద్దరు బి.సిలు అక్కడ నుండి పార్లమెంట్ సభ్యులయ్యారు. ఒక్కొక్కరు ఒక బోయ వ్యక్తులు అప్పుడు ఎలక్షన్స్ వచ్చినప్పుడు; ఖచ్చితంగా వారు గెలుస్తారని, ఏ మాత్రం భయపడకుండా, గట్టి నిర్ణయం తీసుకునేందుకు ఆయన ఎప్పుడూ ముందుకు వచ్చేవారు.

పార్టీలో కూడా చాలా గట్టిగా బలహీనవర్గాలకు ఎందుకు ఇవ్వకూడదనే విధంగా వాదించేవారు. స్పష్టంగా రాజకీయ ముఖచిత్రం పైన ఈనాడు బలహీనవర్గాలు రావడానికి ప్రధాన భూమికను పరిటాల రవి వహించారనేది వాస్తవము. అలాంటి వ్యక్తి లేకపోవడం మనకందరికి బాధగా వుంది. ఒక మంచి మిత్రుడిని కోల్పోయామని మేము ఈ సందర్భములో తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేస్తూ, మీరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

# రాజకీయ హత్యలు చర్చ

**23-2-2005**

అధ్యక్షా, ఈ రోజు మీరు అతి కీలకమైన అంశం అంటే ఒక సిట్టింగ్ ఎంఎల్ఏ పట్టపగలు హత్యచేయబడ్డారు. కనుక అంశం ప్రస్తావన చేస్తున్న సందర్భంలో నేను మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా హౌస్‌లో ఉండాలి. వారికి సంబంధించి చాలా ఉంది కనుక వారు ఉండాలని రిక్వెస్ట్ చేస్తున్నాను so that we can expect proper answer from him.

అధ్యక్షా, ఈ శాసనసభలో రాజకీయ హత్యల గురించి మాట్లాడడం మాకు కొంత బాధాకరంగా ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మనం సమావేశమైన ప్రతి సందర్భంలోనూ కూడా, ప్రతి శాసనసభ సమావేశంలో కూడా రాజకీయ హత్యలు ప్రస్తావనకు వస్తున్నాయి. ఇది మొదటిసారిగా మేము ప్రస్తావించడం లేదు. ప్రతి సమావేశంలో, ప్రతి సందర్భంలోనూ కూడా ఒక ప్రధాన ప్రతిపక్షమయిన మేము ఈ అంశాన్ని ఇక్కడ ప్రస్తావనకు తేవడం చాలా విచారకరం. దానిపైన సరైన విధంగా సరిదిద్దుకునే ప్రయత్నం ప్రభుత్వం చేయలేదనే విషయం నేను నిస్సందేహంగా చెప్పదలచుకున్నాను. ఎన్నికలు జరుగుతుంటాయి. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిరంతరాయంగా జరిగే ప్రక్రియ. ప్రజలు తమకు అనుకూలంగా ఉండే విధంగా ఎవరు అధికారంలో ఉంటే ప్రభుత్వం చేయగలుగుతారు అనే విధంగా వారు నిర్ణయిస్తారు. ఆ విధంగా ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. ప్రజాస్వామ్యంలో అనేక మార్పులు చోటు చేసుకుంటూ

ఉంటాయి. దురదృష్టకరం, ఈ దేశంలో ప్రజాస్వామ్యం ముసుగులో అనేక రకాలైన అవకతవకలు జరుగుతున్నాయి. పరిధి దాటి అనేక రకాలైన సంఘటనలు అనేక సందర్భాలలో జరుగుతూ ఉంటాయి. కనుక మేము అర్థం చేసుకుంటాము, చేసుకోగలుగుతాము. ఎన్నికల తరువాత ఏదో ఒకటి రెండు సంఘటనలు గ్రామాలలో గానీ, ఇతర ప్రాంతాలలో గానీ కోపోద్రిక్తత ఉన్న వ్యక్తులతో సంఘర్షణలు జరుగుతూ ఉంటాయి. ఆ విధంగా ఒకటి రెండు సంఘటనలు జరుగుతూ ఉంటాయి అంటే అర్థం చేసుకోగలుగుతాము. మీరు ఆలోచన చేయండి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ విధంగా ఒక పద్ధతి ప్రకారం మా యొక్క కార్యకర్తలను చంపుతూ వస్తున్నారు. ప్రతి శాసనసభ సమావేశంలోనూ మేము ఈ విషయాన్ని ప్రస్తావించుతూ వచ్చాము. చివరకు మొన్న జరిగిన శాసనసభలో మూడు రోజులు ఇదే అంశంపైన చర్చ జరిగింది. చాలాసార్లు సభ ఎడ్జర్న్ అయింది. మీరు ఇబ్బంది పడ్డారు, మేము ఇబ్బంది పడ్డాము. మా ఉద్దేశ్యం ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ఈ యొక్క దౌర్జన్యకాండను ఆపించాలనే ప్రయత్నం మేము చేశాము. కానీ ఏమి జరిగిందో ఒక సారి ఆలోచన చేయండి. మరి ఈనాడు సభలో ప్రస్తావన చేస్తున్నపుడు ప్రభుత్వాన్ని కోరాము. **రాజకీయ హత్యలు ఆపాలి. దానిమూలంగా ఒక రాజకీయపార్టీని పూర్తిగా తుడిచిపెట్టే విధంగా మనుషులను చంపితే పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతుంది అనేది మీ భ్రమ,** ఇది మంచి పద్ధతి కాదని మేము చెబుతూ వచ్చాము. ఏ విధంగా మా కార్యకర్తలు చంపుతూ వచ్చారో ఒకసారి ఆలోచన చేయండి. మేము మొదటినుండి చెబుతూ ఉన్నాకూడా ఈ ప్రభుత్వం స్పందించకుండా చివరగా ఒక శాసనసభ్యుడిని హత్య చేసేంతవరకు కూడా ఏ విధంగా పరిణామాలు దారితీశాయో ఒకసారి మీరు ఆలోచన చేయాలని కోరుతున్నాను. అనంతపూర్‌లో ఈ ప్రభుత్వం వచ్చి వారంరోజులు తిరగకుండానే హత్యలు మొదలయ్యాయి. ఎంత దారుణంగా హత్యలు చేయడం మొదలుపెట్టారో ఆలోచన చేయండి. మా కార్యకర్తలు ఎక్కడవున్నా, అక్కడ వున్న కార్యకర్తలంతా వారు అనేక రకాలుగా ఆందోళన చెందుతున్నారు. మా పార్టీలో చర్చ జరుగుతున్నపుడు ఎంత బాధాకరమైన విషయాలు చెబుతున్నారో, ఎన్ని విషయాలు మా దృష్టికి వచ్చాయో, రాష్ట్రంలో 46 మంది కార్యకర్తలను పొట్టనబెట్టుకున్నారు అంటే, ఎంత దౌర్భాగ్యకరమైన పరిస్థితో, ఏ విధమైన పరిస్థితిలో ఈనాడు ప్రభుత్వం ఉందో, శాంతిభద్రతలు ఏవిధంగా పరిరక్షించబడుతున్నాయనేదానికి ఇది నిదర్శనంగా చెబుతున్నాను. కార్యకర్తలు ఏమిచేశారు? నేను అడగదలచుకున్నాను, అవతల కాంగ్రెస్‌పార్టీ మిత్రులు ఉన్నారు, వారిని నేను అడగదలచుకున్నాను. ఒక రాజకీయ కార్యకర్త అనే వ్యక్తి ఎన్నికల్లో ఏదో ఒక పార్టీలో వారి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అదేవిధంగా మా కార్యకర్తలు కూడా మాపార్టీ తరపున నిలబడ్డారు. ఏదన్నా ఉంటే వాళ్లు ఎదుర్కొన్నారు, ఆనాడు ప్రచారం చేశారు.

అనంతపురంలో, ఈ ప్రభుత్వం వచ్చీ రాగానే హత్యలు ప్రారంభమయ్యాయి. ఎంత ఘోరంగా హత్యలు జరిగాయో ఆలోచించుకోండి. గొట్కూరు గ్రామంలో శ్రీనివాసులు అనే కార్యకర్త వుండేవాడు. అతను ఏమి పాపం చేసాడు? అతని ఇంటికి తరుముకుంటూ వెళ్లి, ఇంట్లోని వారందరూ చూస్తూ వుండగా, ఇంటికి తాళం పెట్టి, పైనుంచి కిరసనాయిలు పోసి మనిషిని రాక్షసంగా హత్య చేస్తే మేము ఇమ్మీడియట్‌గా మా పార్టీ తరపున డెలిగేషన్‌ను పంపించాము.

These are all normal practices. నార్మల్‌గా ఏ పొలిటికల్ పార్టీ అయినా చేస్తూ వుంటుంది. ఒక ఇన్‌సిడెంట్ జరిగినపుడు, వాస్తవాలను బయటకు తీసుకు రావడానికి ఒక నిజ నిర్ధారణ కమిటీని వేస్తూ వుంటుంది. Because that would bring some kind of pressure on the Government and would stop this kind of murders.

అధికారం వారి చేతిలో వుంది, మా చేతిలో అధికారం లేదు. మేము చెబితే ఎవరూ వినరు. వారి చేతిలో యంత్రాగం వుంది. ఈ రాష్ట్రంలో ఎక్కడైనా కాని శాంతి భద్రతలను పరిరక్షించవలసిన బాధ్యత ' గవర్నమెంట్ ఆఫ్ ది డే ' కు వుంటుంది కనుక ఇమ్మీడియట్‌గా చర్య తీసుకోవాలని చెప్పాము. హత్యలు వరుసగా జరిగాయి. నేను కేవలం రెండు మూడు మాత్రమే కోట్ చేస్తాను, మొత్తం 46 ఇన్‌సిడెంట్స్ కోట్ చేయడం లేదు. 46కు 46 చాలా దౌర్భాగ్యమైన ఇన్‌సిడెంట్స్. చాలా దుర్మార్గమైన సంఘటనలు.

అక్కడ ఒక మండలం ప్రెసిడెంట్ మళ్లీ మా పార్టీలో చేరారు. ఎలక్షన్స్‌కు ముందూ, తరువాత కూడా చాలా నార్మల్‌గా ఎంతో మంది అటూ, ఇటూ చేరుతూ వుంటారు. అంత మాత్రం చేతనే వారిపై కక్ష కట్టకూడదు. వసుంధరా దేవి, బద్రీనాథ్ అనే వారు మా పార్టీలో చేరారు, మా పార్టీకి సపోర్ట్ చేస్తున్నారని చెప్పి గౌరవ మంత్రి దివాకర్ రెడ్డిగారు ఒక రోజు ముందుగానే అక్కడకు వెళ్లి, ఆ ప్రాంతంలో మీరు ఏదో ఒకటి చేయాలని చెప్పినట్లుగా వార్తలు వచ్చాయి. తెల్లవారి వారి ఇంటి మీద పడి, వారి ఆస్తులను ధ్వంసం చేసి, వారి సినిమా హాలును ధ్వంసం చేసి ఎన్ని ఇబ్బందులు పెట్టారో ఒకసారి ఆలోచన చేయండి. వారు చేసిన పొరపాటు ఏమిటంటే, ఒక పొలిటికల్ పార్టీని సపోర్ట్ చేయడమేనా? మీకు తప్ప ఈ రాష్ట్రంలో ఇంకెవరికీ సపోర్ట్ ఇవ్వకూడదంటే, ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని అడుగుతున్నాను.

శ్రీనాథ గౌడ్ గారి తోటలను నరికి పడేసారు. వెనుకబడ్డ కులాలకు చెందిన వారిని 99 శాతం మందిని చంపేసారు. మొత్తం 47 హత్యలలో 46 హత్యలు వెనుకబడిన కులాలకు చెందిన వారివే. అతనికి రెండు పూటలా గడవడమే కష్టం. ఒక తోట పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకుంటూ వుంటే, ఆ తోటను నరికేసారు. వారు ఏడుస్తూ మా పార్టీ ఆఫీసుకు వచ్చారు. అతను మా పార్టీ ఆఫీసులోనే పడి వుంటాడు. నాకు తినడానికి తిండి లేకుండా చేసారని అంటే ఏదో కొంత అతనిని ఓదార్చి పంపిస్తే, దారి కాచి అతనిని పట్టుకుని చంపేసారు. వారు చేసే పనులు ఏమిటని అడుగుతున్నాను.

వీరాంజనేయులని మా యాదవ్ మిత్రుడు ఒకతను కడప జిల్లాలో ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న కార్యకర్త. ఎన్నికలపుడు దౌర్జన్యంగా రిగ్గింగ్ కార్యక్రమాలను మానుకోవాలని అడిగితే అతనిని దారి కాచి చంపివేయడం జరిగింది. ఈ విధమైన కార్యక్రమాలు చేస్తూ, వారు లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడుతున్నారు. ఆ చంపబడ్డవారు ఏమి పాపం చేసారు? ఆ జిల్లాలో ఎవరూ ఏమీ మాట్లాడకూడదా? మీకు ఎదురు తిరిగి నిలబడితే, మాట్లాడితే వారిని నరికేస్తారా? ఇవేనా మీరు చేసే పనులు? ఈ విధంగా దౌర్జన్యంగా, కిరాతకంగా చంపేస్తూ వుంటే మేము ప్రజాస్వామ్య వ్యవస్థలో వున్న మార్గాలను అన్నీ అన్వేషించాము.

మేము మా డెలిగేషన్‌ను పంపించాము. ఒక వైపు మా నిజనిర్ధారణ కమిటీ సభ్యులు తిరుగుతున్నారు, ఇంకొక వైపున వారు చావగొడుతునే వున్నారు. ఒక్కొక్క రోజున ముగ్గురేసి మందిని చంపివేసారు. ఏమిటండీ వారు చేసే పనులు; మాకున్న పరిస్థితులలో ఇదే శాసన సభలో మా గొంతును విప్పాము. అనేక రకాలుగా ఇబ్బంది పెట్టాము. మీ అటెన్షన్‌ను తీసుకురావడానికి ప్రయత్నం చేశాము. ఆ తరువాత మేము గవర్నరు గారిని కలసి రిప్రజెంటేషన్ ఇచ్చాము. రాష్ట్రపతి గారికి వినతి పత్రాన్ని ఇచ్చాము. ప్రధాన మంత్రి గారినీ, హోమ్ మంత్రి గారినీ కలసి చెప్పాము. అయినా అపారా? ఎక్కడ ఆగాయి? మీ దృష్టికి కూడా తీసుకువచ్చాము. ఒకవైపున రాష్ట్రపతి గారిని కలసి వారికి పిటిషన్ ఇస్తూంటే, అనంతపురంలో ముగ్గురిని చంపేసారు. ఈ విధంగా కార్యక్రమాలు చేస్తున్న సందర్భాలలో మేము అడగ కూడదా? మేము చేసిన పాపం ఏమిటి? వారు ఒక రాజకీయ పార్టీలో నిలబడితే వారిని నిలువునా గొంతులు కోస్తూ వుంటే మేము ఏమి చేయాలి? మాకున్న పరిష్కార మార్గమేమిటి? మేము చూస్తూ ఊరుకోవాలా? ఏ విధంగా ఈ సమస్యను పరిష్కారం చేయాలో ఆ విధంగా చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాము.

అధ్యక్షా, వారి దగ్గర సమాచారం వుంటే వారిని చెప్పమనండి. ఎందుకు అట్లా ఆరుస్తారు వారు? 9 నెలల్లో మొత్తం 46 మెంబర్స్‌ను చంపివేసిన సందర్భంలో, మా శాసన సభ్యుడు పరిటాల రవిగారు, మేమూ వెళ్లి అనంతపురంలో ఒక పబ్లిక్ మీటింగ్ పెట్టాము. అక్కడ వున్న ఎస్.పి గారిని కలసి విన్నవించుకున్నాము. ఈ హత్యలు ఆపండని చెప్పాము. అదే సందర్భంలో మేము చాలా స్పష్టంగా చెప్పాము.

మా యొక్క కార్యకర్తలతోపాటు, మా నాయకులకు ప్రాణ భయం ఉంది. వీరికి సరైన విధంగా రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మేము పదే పదే చెప్పాము. అయినా కూడా ఏ సంఘటన జరిగిందో ఒక్కసారి మీరు పరిశీలించండి. పరిటాల రవి గురించి మేము చెబుతూ వచ్చాము. వారికి ప్రాణ భయం ఉంది. చంపడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. చాలా ఘోరంగా చంపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాబట్టి శాసనసభ్యుడిగా రక్షణ కల్పించాలని అడిగాము. వీరు చేసింది ఏమిటి? ఉన్న గన్‌మెన్‌లు అందరూ ముసలివారు. ఏమాత్రం ఏమైనా జరిగినా వారు ఏమీ చేయజాలని గన్‌మెన్‌లను పెట్టారు. ఆ తరువాత అతని ఇంటి మీద దాడి చేశారు. ఇల్లు అంతా సోదా చేయించారు. అంటే క్లియర్ మెసేజ్, ఆవతలి వ్యక్తికి మెసేజ్ తెలియాలని, ఇంటి దగ్గర ఏమీ లేదు, మీరు ఎప్పుడైనా దాడి చేసుకోవచ్చునే విధంగా Prempt చేసుకునే విధంగా, పద్ధతి ప్రకారంగా చేసిన కార్యక్రమం. ఆ రోజు అతని ఇంటిలో పిస్టోల్ దొరికితే, దాని మీద రక్తపు మరకలని , మనుషులను చంపి అక్కడ పెట్టారని, దానిని ఫోరెన్సిక్ ల్యాబరేటరీకి పంపితే, వారు స్పష్టంగా అవి తుప్పు మరకలని చెప్పారు. అందుకు ఆ రోజు ఎంత సీన్ క్రియేట్ చేశారో. ఆ విధంగా అతన్ని Prempt చేయడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ, ఏదో రకంగా చంపడానికి చేసే ప్రయత్నంలో భాగంగానే ఆ రోజు సోదా చేయించారు. తరువాత క్లియర్‌కట్‌గా నా ప్రాణాలు ముప్పు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డితో ఉందని చాలా స్పష్టంగా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పారు. స్పష్టంగా వారు, వారి కుమారుడి పేరు

కూడా పరిటాల రవి చెప్పడం జరిగింది. నాకు జగన్‌మోహన్ రెడ్డి, రాజశేఖరరెడ్డిలతో ప్రాణ భయం ఉంది వీరు చంపడానికి కుట్ర చేస్తున్నారని చెబితే, వారు పరువు నష్టం దావా వేశారు. పులివెందులలో పరువు నష్టం దావా మీద కోర్టుకి వస్తే, కోర్టుకి రప్పించేటప్పుడే అతనిని చంపడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు. చంపడానికి చేసిన కుట్రలు ఏవి? టోటల్‌గా అతనిని అడుగడుగునా చెక్ చేసి ఎవరూ అతని వెంట రావడానికి లేకుండా చేసి ఆనాడే ప్రయత్నం చేశారు. ఆనాటి ప్రయత్నం ఏదో విధంగా సరిగా జరగలేదు కాబట్టి ఆయన బ్రతికిపోయారు తప్ప మరొకటి కాదు. ఆ విధంగా ప్రయత్నం చేసి పులివెందులకి పిలిపించి మర్డర్ చేయడానికి చేసిన ప్రయత్నమని స్పష్టంగా మీ ముందు పెట్టదలచాను. దానికి తగు విధంగా జవాబు చెప్పాలి. ఈ పరిణామాలన్నీ కూడ ఒక్కసారి విశ్లేషణ చేయాలి. ఒక శాసనసభ్యుడు ఇక్కడ శాసనసభలో బయట తనకు ప్రాణ భయం ఉందని చెబుతూ ఉన్నప్పటికీ, ఏ ప్రభుత్వమైనాసరే ఒక శాసనసభ్యుడనే ఉద్దేశ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సరైన విధంగా ప్రొటెక్షన్ ఇచ్చి కాపాడుకోవలసిన బాధ్యత ఉంది. వీరు చేసింది ఏమిటి?

ఒక విషయం తమ దృష్టికి తీసుకురాదలచాను. **ఒక సిట్టింగ్ శాసనసభ్యుడు పట్టపగలే రాష్ట్రంలో హత్య చేయబడ్డారు. ఆ హత్య చేయబడడంలో ఇక్కడున్న ముఖ్యమంత్రి హస్తం ఉందనేది ఇది ప్రధానమైన ఆరోపణ. అది వాస్తవం దాని పైన ఇంతకన్నా జవాబు చెప్పకుండా నేను వెళ్లిపోతాను, మీ ఇష్టం, తొందరగా క్లోస్ చేసుకోండి అనడం ఏమిటి?** ఒక మనిషి ప్రాణం తీసి, అతన్ని చంపివేస్తే, మేము ప్రాణం పోయిన వ్యక్తి గురించి మాట్లాడుతూ ఉంటే, నాకు టైమ్ లేదు, మీ ఇష్టం ఉంటే ఉండండి, నేను వెళ్లిపోతాను అనడం ఏమిటి? He is accountable to answer to this House.

అధ్యక్షా, I am also a senior member of this House. రూల్స్ తెలియక, రూల్స్ అతిక్రమించి మాట్లాడడం లేదు. ఆ ప్రయత్నం కూడా చేయలేదు. చేయను కూడా. ఉన్న వాస్తవాలు, జరిగిన వాస్తవాలు మేము అనుకొన్న వాస్తవాలన్ని మీ ముందు పెడుతున్నాము. రోశయ్య గారు ఇక్కడ ఉన్నారు. మా రిక్వెస్ట్ ఏమంటే it is not a normal murder. ఇప్పటి వరకు 46 హత్యలు జరిగాయి. ఆ హత్యలు జరిగిన ప్రతి సందర్భంలో ముఖ్యమంత్రి గారిని ఉండమని కోరలేదు. ఈరోజు స్పెసిఫిక్‌గా ఎందుకంటున్నామంటే, ఆయన సొంత కుమారుడు ఎఫ్.ఐ.ఆర్.లో ఉన్నారు. అతనిపైన ఎలిగేషన్ ఉంది. రాష్ట్ర ప్రజానీకం అంతా వారి సమాధానం కోసం ఎదురు చూస్తోంది. అందుకని వారిని రెక్వెస్ట్ చేస్తున్నాను. ఈ కథ ఇంతటితో సమాప్తం కావడం లేదు. మా ఆందోళన, భయం మంటే, వారి నాయకత్వంలో ఇంకెంత మందిని చంపుతారో అని మా పార్టీ వారిలో ఆందోళన ఉంది. అందుకనే జవాబు చెప్పాలని ఇన్‌సిస్ట్ చేస్తున్నాము.

స్పీకర్ సార్, ఈ ముఠా నాయకత్వం, ఈ ఫ్యాక్షనిజం మీద మిత్రులు నరసింహయ్యగారు, వెంకట రెడ్డి గారు చెప్పారు. ఫ్యాక్షన్ ముఠా నాయకత్వం అంతం కావాలని చెప్పారు. ఆ విధంగా మనసా వాచా కోరుతున్న వ్యక్తులం మేము. ఇంత దుర్మార్గమైనటువంటి ఫ్యాక్షన్ మూలంగా వాళ్ల దుర్మార్గపు పనుల మూలంగా అక్కడ ఉన్నటువంటి జనాలకు నోరు లేకుండా వాళ్ల ప్రాథమిక

హక్కులను కాలరాస్తూ ఆస్తి పాస్తులను సర్వ నాశనం చేస్తూ ఉన్నారు. ఈనాటికి కూడా అక్కడ వారికి నిజమైన స్వతంత్రం రాలేదు. ఇంకా చాలా ప్రాంతాలలో రాలేదు. ఒక్కొక్క గ్రామంలో పోతే ఓటు వేయడానికి కూడా హక్కు లేని వాతావరణాన్ని ముఠా నాయకులు సృష్టించారు. అలాంటి దుర్మార్గమైన సంస్కృతి పోవాలి. కనీసం పేద వర్గాలు మాట్లాడే హక్కు రావాలి. వాళ్లు మాట్లాడే విధంగా మెలిగే హక్కు రావాలని అనుకునే వ్యక్తులం మేము. అందుకోసం మేము మనసా వాచా ప్రయత్నం కూడా చేశాము. మేము నూటికి నూరు శాతం సక్సెస్ అయ్యామని చెప్పము. అయితే, అక్కడక్కడ ఉన్న కొన్ని పరిస్థితులలో దానిని సరి చేయడానికి మేము ప్రయత్నం చేశాము. దురదృష్టకరమైన పరిణామాలలో ఇప్పటికీ ఇంకా దానిని పెంచి పోషించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాటిని ఇంకా ప్రోత్సహించడానికి చేస్తున్న ప్రయత్నాలను ఎదుర్కోవాలని మేము అనుకుంటున్నాం. దయచేసి దానికి మీరు సహకరించాలని కోరుతున్నాము. మీమీద మేమేమి అనడం లేదు. మాకు కమ్యూనిస్టు పార్టీ మీద అపారమైన నమ్మకం, విశ్వాసం, గౌరవం ఉంది. పేదల పక్షాన నిలబడే వారన్న చరిత్ర ఉంది. అది వాస్తవం. కాని ఈనాడు అక్కడ పరిస్థితి ఏ విధంగా ఉందో ఒకసారి మీరు వెళ్లి చూడండి. 1989,94 సంవత్సరాల్లో జరిగిన పరిణామాల మీద మాతో బాటు మీరు కూడా వచ్చారు, ధర్నాలు చేశారు. అక్కడ అనంతపురంలో అటువంటి పరిస్థితులు జరిగాయి. కర్నూలు నుంచి ఒక మహిళ తన తండ్రిని బస్సులో ట్రీట్‌మెంట్‌కు తీసుకుపోతూ ఉంటే, ఆ తండ్రిని కిటికీకి కట్టివేసి, అతని ముందే ఆమెను రేప్ చేసిన చరిత్ర ఉన్నట్లు వంటి ఆ మహానాయకులు గురించి, ఈ రోజు మీరు సపోర్టు చేస్తారా అని నేను కమ్యూనిస్టు మిత్రులను అడుగుతున్నాను. ఆరోజు ఒక ఆఫీసరు భార్యను ఎత్తుకు పోయిన సందర్భంలో కూడా మీరున్నారు. రాష్ట్రం అంతా ఇది ఎంతో దుర్మార్గమని అని కోడై కూసింది. అటువంటి పరిస్థితులు ఆ రోజు అనంతపురంలో ఉన్నాయి. ఒకసారి మీరు నెమరు వేసుకోవాలని చెప్పి, మిత్రులను కోరుతున్నాను. అమ్మాయిలను కాలేజీలకు పంపించలేని పరిస్థితి, దౌర్భాగ్యం అనంతపురం జిల్లాలో ఉంది. ఆ రోజు ధర్నా చేస్తూవుంటే మీరు కూడా మాతో వచ్చారు. ధర్నాలు చేయలేదా? అక్కడ ధర్మవరంలో మహిళలు 6 గంటలు కొట్టిన తర్వాత తిరిగే పరిస్థితి లేదు. ఈ విషయమై మీరు ఆలోచించండి అని తెలియజేస్తున్నాను. ఆ దుర్మార్గాల పరిస్థితి మేము చెప్పడం ఎంత వరకు సమంజసమని నేను మిత్రులు నరసింహయ్యగారిని అడుగుతున్నాను. You ask your Party people. ఎన్ని దుర్మార్గాలు చేశారు. ఎన్ని మానభంగాలు చేశారు? ఏ విధంగా మానవ హక్కులను హరించి, రాక్షసుల్లాగా ప్రవర్తించారో వాళ్లనా మీరు సపోర్టు చేసేదని నేను అడగదలుచుకున్నాను.

నేను ఒక్క అన్ పార్లమెంటరీ పదాన్ని కూడా వాడలేదు. నేను వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడలేదు. సాఫీగా జరిగిన సంఘటనల గురించి చెబుతూ ఉంటే వాళ్లు ఏదో చాలా పెద్ద ఘనకార్యం చేసినట్లుగా మాట్లాడుతున్నారు. ఆ పది సార్లు చెబుతాను. మీ చరిత్రను తీయండి. మీ నాయకుల చరిత్రను తీయండి. ఇదే కమ్యూనిస్ట్ పార్టీ వారు ఏమి మాట్లాడారో, దివాకర్‌రెడ్డి గురించి, రాజశేఖర్‌రెడ్డి గురించి వారు ఏమి మాట్లాడారో రికార్డులతో సహా మీ ముందు పెడతాను. మీరు మమ్మల్ని మాట్లాడనీయండి. మమ్మల్ని మాట్లాడనీయకుండా చేయడం కోసం ఈ విధంగా చేయడం మంచిది కాదని చెబుతున్నాను.

అధ్యక్షా, నేను మీతో సహకరించి మాట్లాడుతూ వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రతి సందర్భంలో అడ్డుకుని వాళ్లు పెద్ద ఘనకార్యం చేసినట్టుగా, ఇక్కడ మనుషులను చంపి రాజకీయ హత్యలు చేస్తూనే వుంటే నేను చెప్పకూడదా? వాళ్లను రాసి ఇవ్వమని చెప్పండి మేము మాట్లాడుతాము. అయ్యా చాలా మంచి హత్యలు చేస్తున్నారు అని పొగడమంటరా? మీకు చాలా బ్రహ్మాండమైన చరిత్ర ఉన్నది, నేను కాదు అయ్యా అనేది మీ రాజశేఖరరెడ్డి గారి గురించి మీ దివాకరరెడ్డిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్.

అధ్యక్షా, నేను చెప్పదలచుకున్నాను, నేను కాదు వాళ్ల మంత్రి వర్గ సభ్యుడు చెప్పిన దానిని నేను రిపీట్ చేశాను. నేను కొత్త విషయాలు చెప్పలేదు, వాళ్లకి ఏదో అనగానే ఆయనకు ఏదో చాలా కోపానికి వస్తున్నాడు. అన్నది నేను కాదు మీ ఓన్, ఆయన మంత్రి వర్గ సభ్యులే, అన్ని దుర్గార్గాలు చేసింది, రాజశేఖర్‌రెడ్డిగారి గురించి దివాకర్‌రెడ్డిగారు మాట్లాడింది. మిగతా ఈ యొక్క సభలో మాట్లాడిన విషయాలు కూడా నేను చెబుతున్నాను. నేను కొత్తగా బిరుదు ఇవ్వడం లేదు ఆయనకు, ఆల్రెడీ ఉన్న చరిత్ర చెప్పదల్చుకున్నాను,

అధ్యక్షా, చెయిర్ పైన గౌరవం వున్నది. సభా సాంప్రదాయల పైన గౌరవం వున్నది. అందుకే మొట్టమొదట నుంచి సహకరిస్తూ వచ్చాము. ఈ యొక్క శాసన సభ ఇక్కడ మీట్ కాక ముందే రాష్ట్రంలో హత్య జరిగింది, చాలా గొడవలు జరిగాయి, బందులు జరిగాయి, అనేక విషయాలపై టెన్షన్లు వచ్చాయి. మేము శాసన సభ మొదటి రోజునే ప్రస్తావించవలసిన అంశం. కాని ఆ రోజు గవర్నర్‌గారి అడ్రస్ వున్నది. న్యాయంగా మా పార్టీలో మా దగ్గర ఆందోళన ఇంత చేశాము, గవర్నర్‌గారి దృష్టికి తీసుకొని వెళ్లాము. గవర్నర్‌గారి ప్రసంగాన్ని మనం ఖచ్చితంగా అడ్డుకోవాలనట్టు ఒక అభిప్రాయం ఉన్నా మేము వద్దు అన్నాము. సాంప్రదాయం ప్రకారంగానే మనం గౌరవం ఇవ్వాలి, వాళ్లు చేసినట్లుగా మనం చేయకూడదని చెప్పి మేము అంతా రెస్ట్రైన్డ్‌గా ఉన్నాము. రెండవ రోజున సంతాప తీర్మానం పెట్టడం, మనిషిని చంపి సంతాప సభ మీ రాజశేఖరరెడ్డిగారు పెడితే మేము కామ్‌గా బాధతో ఆ రోజు ఉన్నాము. మా పార్టీ యొక్క సభ్యుడికి సంతాప సభ జరుగుతున్నప్పుడు సభా గౌరవాన్ని ఉంచుదాము, వాళ్ల అదృష్టమో మా దురదృష్టమో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నా మనం ముఖ్యమంత్రి అనే పదవికి మనం గౌరవించాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. ఒక మనిషిని చంపినాడని చెప్పి ఆయన సొంత కొడుకు పేరు ఎఫ్‌ఐఆర్‌లో ఉన్నా మేము రెస్ట్రైన్డ్‌గా ఉన్నాము. ఈ సాంప్రదాయాలను మేము గౌరవిస్తున్నాము. ఇది కూడా ముందు దృష్టిలో పెట్టుకోకుండా ఏదో రకంగా మిమ్ములను, దీనిని అడ్డుకోవాలని బయటకు పోతే గొంతులు కోస్తావున్నారు. ఇక్కడ మాట్లాడకుండా ఏదో జరిగిపోతుందని గొంతులు నొక్కివేస్తూవుంటే ఇది ఎంతవరకు సమంజసం?

( అంతరాయం )

సర్, మీరు ఈ రోజు ఇంత దౌర్జన్యం చేస్తున్నారు. ఇది సబబా? మా పార్టీ శాసనసభ్యుడు పరిటాల రవిగారిని ఈ ప్రభుత్వం రాగానే ఒక పద్ధతి ప్రకారం ఎట్టి పరిస్థితుల్లో తుదముట్టించాలనే

ఉద్దేశ్యంతో హత్య చేయటం జరిగింది. చాలా మందిపైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆవిధంగా వారిపైన ఒక పద్ధతి ప్రకారం ప్లాన్‌చేశారు. ఒక అధికారిని, మీనాను పోస్ట్ చేస్తుంటే మేము ఇమ్మీడియెట్‌గా వద్దన్నాము. అతనికి గతంలో కొంత చరిత్ర ఉన్నది. ప్రభుత్వాలు ఉంటాయి. గవర్నమెంట్‌లో ఉన్నప్పుడు are you able to satisfy every one? ఛీఫ్ మినిష్టర్‌గారు, హోంమినిష్టర్‌గారు, మిగతా మినిష్టర్స్ ఉన్నారు. ప్రతి ఒక్కరినీ శాటిస్‌ఫై చేయగలమా? నాలుగు, అయిదు మంచి పోస్టింగ్స్ ఉంటాయి. నాకు అదే పోస్టింగ్ కావాలి, అక్కడే కావాలని చాలామందికి చాలారకాలైన ఆశలు ఉంటాయి. అందరికీ మనం చేయలేము. కొంత ఎఫిషియెన్సీనిబట్టి, Government of the day, ఆ రోజు ఆ వ్యక్తులను అక్కడ పోస్ట్ చేయటం కరెక్ట్ అనుకున్నప్పుడు మనం పోస్ట్ చేసుకుంటాము. ఆవిధంగా పోస్టింగ్ రానివారికి ప్రభుత్వం మాకు వ్యతిరేకమనో లేక మరో అభిప్రాయమో ఉంటుంది, మేజర్ అపోజిషన్ ఒక ఇష్యూ మీ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ వినకుండా పోస్ట్‌చేశారు. అతనికంటే గొప్ప వ్యక్తి మీకు లేరా? ఐ.జి. స్థాయి అధికారులు మీకు కరువయ్యారా? మీకు నిజంగా చిత్తశుద్ధి ఉన్నట్లయితే కాంట్రవర్సీలోకి ఎందుకు పోవాలనే ఆలోచన ఉండాలి కదా? కాంట్రవర్షియల్ పర్సన్‌ను ఎందుకు అక్కడ పోస్ట్ చేయాలనే ఆలోచన ఉండాలి కదా? తీసుకెళ్లి అక్కడ వేశారు. అక్కడనుండి ప్లాన్‌చేయటం మొదలుపెట్టారు. అతను వెళ్లిన ఫస్ట్ డే నుండి చేసిన ప్లాన్ పరిటాల రవి ఎక్కడ ఉంటారు, ఏవిధంగా ఉంటారు, అతనికి ఎవరు మిత్రులు, ఎవరు శత్రువులు ఆరాతీశారు. రక్షణ కల్పించవలసిన వ్యక్తులు చేసిన కార్యక్రమాలు ఈ విధంగా ఉంటాయా అనేది మీరు ఆలోచన చేయాలి. These are all planned murders. All of you people ప్లాన్‌చేసి ఏ విధంగా మర్డర్‌చేయాలి, అవకాశం కోసం వెయిట్‌చేస్తూ, పులివెందుల నుండి అబ్జర్వ్‌చేయటానికి, ఆ తరువాత అతని ఇంటిమీద దాడిచేయించి, ఆ ఇంటిలో ఏ ఆయుధాలు లేవనిచెప్పే ఒక మెసేజ్ పంపించటానికి ఆ విధంగా దాడి చేయించారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలన్నీ చెక్‌చేయటం ద్వారా ఇతని వద్ద ఏవీ లేవు, కనుక మీరు ఎప్పుడైనా దాడి చేయవచ్చుననే సందేశం ఇచ్చారు. **మీరు ఇచ్చిన గన్‌మెన్స్ ఎటువంటివారు? మనిషికి ప్రమాదం ఉన్నదని తెలిసినప్పటికీ గన్‌మెన్స్‌ను మార్చి ఏమాత్రం కూడా రెసిస్ట్‌చేయలేని వ్యక్తులను తీసుకువచ్చి ఆనాడు పెట్టించారు.** పద్ధతి ప్రకారం పార్టీ ఆఫీసులో మీటింగ్ జరుగుతోంది. ఒక రాజకీయ పార్టీ వందలాదిమందితో మీటింగ్ పెట్టుకున్నా ఆనాడు దాడిచేయాలంటే ఎవరికైనా ఎంత ధైర్యం కావాలి? అక్కడకు వచ్చిన ఎమ్.ఎల్.ఎ.లకు, మిగిలినవారికి రక్షణ ఉన్న గన్‌మెన్లు సుమారు 20 మంది దాకా ఉన్నచోట ఒక మనిషి వచ్చి సునాయాసంగా నలుగురు, అయిదుగురిని తీసుకువచ్చి కాల్చేసి హాయిగా నడుచుకుంటూ వెళ్లిపోయారు. వీరికి ఎంత ధైర్యం ఉండాలి? ఏ విధమైన సపోర్ట్‌లేనట్లయితే ఈ కార్యక్రమం ఎట్లా జరుగుతుందనేది ఆలోచనచేయాలి. ఆ తరువాత ఏ డ్రామా జరిగిందో మీరు ఆలోచన చేయాలి. మర్డర్ జరిగిన తరువాత ఎన్నో సంఘటనలను మనం చూశాము. ఇక్కడ ఉన్న శాసనసభ్యులకు కూడా తెలుసు. ఏదైనా ఒక మర్డర్ జరిగితే దోషులను పట్టుకోవటానికి ఇమ్మీడియెట్‌గా పోలీసులు చేయవలసిన కార్యక్రమం ఏమిటి? Immediately, they must cordon the entire area. అక్కడ ఒక ఇంపార్టెంట్ మీటింగ్ జరుగుతోంది. జిల్లా హెడ్‌క్వార్టర్‌లో ఒక ఇంపార్టెంట్ పొలిటికల్‌పార్టీ మీటింగ్ జరుగుతున్న

సందర్భంగా చాలామంది ముఖ్యమైన వ్యక్తులు అటెండ్ అవుతున్నప్పుడు పోలీసులు ఏమి చేస్తారు? They will take care of that area. ఆ ప్రాంతం జాగ్రత్తగా చూసుకుంటారు. ఆ ప్రాంతంలో ఎవరెవరు ఉన్నారో చూసుకుంటారు. కాని వారు ఆ రోజు ఏమి చేశారు? మర్డర్‌చేసి హాయిగా నడుచుకుంటూపోతుంటే మీవారు ఒక్కరైనా రెసిస్ట్‌చేసిన సందర్భం ఉన్నదా అని అడుగుతున్నాను. Is it the way? పోలీసులు ప్లాన్‌చేయకుండా, మీ వారి యొక్క కనుసన్నలలో నడవకుండా ఉన్నట్లయితే ఇదెట్లా సాధ్యమౌతుందని తెలియజేస్తున్నాను. ఇక ఆ తరువాత డ్రామాచూడాలి. మర్డర్ జరిగిన తరువాత ఎప్పుడైనా నేరస్తులను పట్టుకోవటానికి పోలీసులు నానా ఇబ్బందులు పడతారు. ఇక్కడ విచిత్రం ఏమిటోగాని ఒకరు వచ్చి నేను చంపాను, నా పేరు వ్రాసుకోండని అంటారు, ఇంకొకరు వచ్చి లేదు, నేను చంపాను అంటాడు, మరొకరైతే నేను బ్రహ్మాండంగా కళ్లల్లోకి చూస్తూ కళ్లల్లోనే కాల్చానని చెప్పి ఇంటర్వ్యూలు ఇస్తూ ఉంటారు. ఈ ప్రభుత్వంలో, టి.వి. 9 యొక్క ఇంటర్వ్యూలో కూడా...

మొద్దు శ్రీను అనే వ్యక్తి టి.వి. 9ను ఇంటర్వ్యూకు పిలుస్తారు. ఇంటర్వ్యూ ఇస్తారు. ఆ ఇంటర్వ్యూలో నేనే చంపాను, ఈవిధంగా చంపాను, కళ్లల్లోకి చూసుకుంటూ చంపాను అని చెప్పుకుంటూ ఇంకా ఇద్దరిని చంపుతాను, చంద్రబాబునాయుడుగారిని నక్సలైట్స్ చంపలేకపోయారుగాని నాకు అప్పచెబితే నేను సునాయాసంగా చంపేస్తానని మాట్లాడుతుంటే ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడకు పోతుంది? ఏమి జరుగుతుంది?

స్పీకర్ సర్, మైకులు విరగ్గొట్టారు చూడండి.

స్పీకర్ సర్, మీరూ చూస్తున్నారు కదా! కాంగ్రెస్ పార్టీ యొక్క సభ్యులు మైకులు విరగ్గొట్టి విసిరేస్తున్నారు. దానితో మా తలలు పగలగొడతారా? ఇదేనా పద్ధతి? మా సభ్యుడు చనిపోయాడని సభలో డిబేట్ పెడితే ఇక్కడ మాట్లాడ నివ్వకుండా మమ్మల్ని అడ్డుకుంటున్నారు. బయటనేమో గొంతులు కోస్తున్నారు. ఇక్కడేమో గొంతులు నొక్కేస్తున్నారు. ఇదేం పద్ధండి?

(కాంగ్రెస్ సభ్యుల నుద్దేశించి) నిన్న ఒక చిన్న వర్డ్ అన్నందుకు మొత్తం పది రోజులు సస్పెండ్ చేసి మమ్మల్ని బయటకు పంపించారు. ఇప్పుడేమో మా శాసనసభ్యుని హత్య గురించి మాట్లాడుతుంటే మైకులు పగల గొట్టి మా పై విసిరేసి మా తలలు పగలగొట్టాలని చూస్తున్నారు. వాళ్లు విసిరేసిన మైకు పొరపాటున పెద్దాయన చెంగారెడ్డి గారి తలకు తగిలింది. చూడండి, ఆయన తల పట్టుకు చూసుకుంటున్నారు. తలకు దెబ్బ తగిలి ఎంత బాధపడుతున్నారో చూడండి..దీనికి సిగ్గుపడాలి మీరంతా..

( అంతరాయం )

అధ్యక్షా, మా శాసనసభ్యుడిని చంపడానికి ఒక పద్ధతి ప్రకారం ప్రయత్నం చేశారు. మర్డర్ అయిన తరువాత కూడా జరిగిన పరిణామాలు ఒక్కసారి ఆలోచించండి. రఘువీరారెడ్డి గారు మా ప్రభుత్వం చాలా సిన్సియర్‌గా వుంది కాబట్టి ఈ విషయంలో మేము సీ.బీ.ఐ. ఎంక్వయిరీ వేసి కేసును వాళ్లకు హేండోవర్ చేశామని చెబుతున్నారు. కాని కేసును సీ.బీ.ఐ.కి ఇవ్వకముందు

ఏరేం చేశారు? ఒక ఇంపార్టెంట్ మరియు సెన్సేషనల్ మర్డర్ జరిగినప్పుడు చేయవలసిన కార్యక్రమాలేమిటో ఒక్కసారి ఆలోచించండి. ఈ కేసుకు సంబంధించి క్రిమినల్స్ బయటకు వచ్చి ఈ హత్యలు మేమే చేశామని చెబుతున్నారు. ఇంకొకరేమో నక్సలైట్లు చంద్రబాబు నాయుడుని చంపాలనుకుని చంపలేకపోయారు కాని ఆ పని మాకు అప్పజెప్పి ఉంటే మా తడాఖ చూపించి ఉండే వాళ్లమని, ఇంకా మరో ఇద్దరిని చంపి మేము పోలీసులకు లొంగిపోవాలనుకున్నామని టీ వీ ఛానల్స్‌కు ఇంటర్వ్యూలు ఇవ్వడం..ఇవన్నీ చూస్తే ఈ కేసులో ప్రభుత్వం ఏమి చేయ్యదలచుకుందో అర్థం అవుతుంది. ఈ కేసును సి.బి.ఐకి ఇవ్వక ముందు దోషులను పట్టుకోవడానికి ఏమైనా ప్రయత్నం చేశారా? అసలు ఎఫ్.ఐ.ఆర్‌లో పేర్లు నమోదు చేయబడి వున్న వ్యక్తులను కనీసం క్వశ్చన్ చేశారా అని అడుగుతున్నాను. He is challenging the whole system. It is not a small thing this story is not going to end here. ఈ వ్యవస్థను ఛాలెంజ్ చేస్తున్నారు. ఇది మొత్తం కూడా బాంబే మాఫియా గ్యాంగ్స్ వల్ల జరిగింది. ఇది ఇప్పుడే మొదలయ్యింది. ఇంకా ఎక్కువ అవుతుంది. ఈ మాఫియాను ఉపయోగించి వారి ఇష్టం వచ్చిన వారిని చంపడానికి ఈ బాంబే మాఫియాను వాడబోతున్నారు. ఇది ఆల్‌రెడీ స్టార్ట్ అయ్యింది. భవిష్యత్తులో ఇంకా జరగబోతుంది. ఈ కేసు ఇన్వెస్టిగేషన్‌లో జరిగిన పరిణామాలు, మీ బిహేవియర్ దోషులకు ఇన్‌డైరెక్ట్‌గా ప్రోత్సాహం కలిగించే విధంగా ఉన్నాయి. ఇది ఇన్‌డైరెక్ట్‌గా మీరు ఇచ్చే సందేశమా అని అడగదలచుకున్నాను. కేసును సి.బి.ఐ.కి అప్పచెప్పడానికి ముందు ఒక సిటింగ్ ఎమ్మెల్యే హత్య జరిగినప్పటికీ ఏ మాత్రం ఇన్‌వెస్టిగేషన్ చెయ్యకుండా సి.బి.ఐ.కి అప్పగించామని చేతులు కడుక్కునే ప్రయత్నం చేస్తున్నారు. ఒక సిట్టింగ్ ఎం.ఎల్.ఏ. హత్య జరిగి ఎంటైర్డ్ స్టేట్ అట్టుడికిపోతోంది సి.బి.ఐ.కి కేసును అప్పగించేంత వరకు ఎలాంటి ఇన్‌వెస్టిగేషన్ చెయ్యకుండా ఉండడమే కాకుండా ఈ కేసులో ఉన్న ఎవిడెన్సులను తొలగించడానికి ప్రయత్నం చేసారు. **మీ బిహేవియర్ చూస్తే కేసును ఇన్‌వెస్టిగేషన్ చెయ్యడానికి ఏ మాత్రం శ్రద్ధ చూపకుండా ఒక పద్ధతి ప్రకారం వ్యవహరించారు. ఇందులో దోషులు వాళ్లంతట వాళ్లే లొంగిపోవడం, వాళ్లను జైల్లలో పెట్టడం చూస్తుంటే ఇవన్నీ ఒక ప్లాన్‌తో చేసినట్లుగా కనబడుతున్నది.** ఈ రోజు మేము చాలా మంచి అడ్మినిస్ట్రేషన్ ఇస్తున్నామని, మంచి శాంతిభద్రతల పరిస్థితి నెలకొల్పుతున్నామని చెప్పడం ఎవరిని నమ్మించడానికి అని అడగదలచుకున్నాను. ఈ మొత్తం వ్యవహారాన్ని నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ చేయించవలసిన అవసరముందని కోరుతున్నాను. ఇందుకు సి.బి.ఐ ఎంక్వయిరీ ఏమాత్రం సరిపోదు. కాబట్టి ఒక సుప్రీంకోర్టు జడ్జితో ఎంక్వయిరీ చేయించాలి. ఒక నేతృత్వంలో ఉన్న ప్రభుత్వంలో ఈ కేసుకు ఏ మాత్రం న్యాయం జరగదు. ఎందుకంటే, ఇందులో పెద్ద వాళ్లు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు. ఒకరేమో ముఖ్యమంత్రిగారి కొడుకు. మరొకరు మంత్రి వర్గ సభ్యులు దివాకర్ రెడ్డిగారు. కాబట్టి ఒక నేతృత్వంలో ఉన్న ఈ ప్రభుత్వంలో ఈ కేసును మీరు సి.బి.ఐ.కి అప్పగించినంత మాత్రాన సరిపోదు. ఖచ్చితంగా దీనిని సుప్రీంకోర్టు జడ్జితో ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను. అదే విధంగా దివాకర్ రెడ్డి గారిని మంత్రివర్గం నుండి డిస్‌మిస్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ కేసులో ఐ.జి. మీనా యొక్క సహకారం అడుగడుగునా తీసుకుంటున్నారు కాబట్టి అతనిని ఇమ్మీడియేట్‌గా సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాను.

# చిట్టెం నర్సిరెడ్డి హత్యకు ఖండన

**28-9-2005**

అధ్యక్షా, పెద్దలు నర్సిరెడ్డిగారు ఆగష్టు 15వ తేది దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున దారుణంగా హత్య చేయబడడం మా అందరినీ చాలా దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన అజాతశత్రువు, అపార రాజకీయానుభవం ఉన్న వ్యక్తి. ఈ శాసనసభలోకి రాగానే మీ సీటు వైపు చూడగానే వారే కనపడేవారు. ఏదైనా విషయం వచ్చిన సందర్భాలలో అవసరమైతే చాలా గట్టిగా మందలించేవారు. అలాగే ఏదైనా సందర్భం వచ్చినప్పుడు గట్టిగా చెప్పేవారు. సభలో ప్రొసీడింగ్స్ చక్కగా జరగడానికి చాలా ప్రయత్నం చేసేవారు. వారు వయస్సు రీత్యా ఒక్కొక్కసారి గట్టిగా మాట్లాడినప్పుడు కూడా మేమందరం వారి పట్ల అపారమైన గౌరవంతో వ్యవహరించేవారము. ఆ విధంగా నర్సిరెడ్డి గారు అందరి యొక్క అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి. శాసనసభలో కూడా ఏదైనా డిబేట్ జరిగినప్పుడు, ఆ డిబేట్‌లో మంచిగా మాట్లాడినప్పుడు బయటికి వచ్చిన తరువాత చాలా బాగా మాట్లాడావని అప్రీషియేట్ చేసేవారు, సజెషన్స్ ఇచ్చేవారు. ఏదైనా పొరపాటుగా మాట్లాడినప్పుడు ఆ విధంగా నీవు మాట్లాడాల్సింది కాదని చెప్పేవారు. ఆ విధంగా వారెంతో ప్రజాస్వామ్యయుతంగా అందరినీ గౌరవించే మనస్తత్వం ఉన్న వ్యక్తి. అటువంటి చక్కని వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్న ఆయనను తీవ్రవాదులు పొట్టను పెట్టుకోవడం మనందరికీ దిగ్భ్రాంతిని కలుగజేసింది. అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ఈ విధమైన హింసకు తావులేదు. మన యొక్క భావాలను వ్యక్తం చేసుకోవడంలో ఒకరికి ఒకరికి మధ్య భేదాభిప్రాయాలు అనేకం ఉంటాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాసమస్యలు పరిష్కరించుకోవడానికి రకరకాలైన వ్యక్తులు, రకరకాలైన సంస్థలు తమకు అనుకూలమైన వివిధ రకాలైన పద్ధతులలో వెళ్తుంటారు. కాని అందరూ ఏకాభిప్రాయాలతో వెళ్లే సందర్భాలు ఉండవు. కనుక చాలా సందర్భాలలో బేధాభిప్రాయాలు వస్తూ ఉంటాయి. కాని అలాంటి సందర్భాలలో భౌతికంగా వ్యక్తులను లేకుండా చేయడం అనే పద్ధతి వల్ల కాని, సిద్ధాంతం వల్ల కాని ఎక్కడా సమస్యకు పరిష్కారం జరగదు. అది సమస్యను ఇంకా జటిలం చేస్తుంది.

కనుక ప్రజాస్వామ్యవ్యవస్థలో హింసకు తావు అన్నది లేదు. ఎటువైపైనా హింసకు తావు లేని ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్యయుతంగా సమస్యను పరిష్కరించుకోడానికి ప్రయత్నం చేయాలే తప్ప భౌతికంగా దాడులు చేస్తూ వ్యక్తులనే లేకుండా చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది అనేది చాలా తప్పు. సమస్యలున్నంత కాలం వ్యక్తులు, నాయకులు అందులోంచే పుట్టుకొస్తూ ఉంటారు. వారు ఏదో రూపంలో సమస్యకు పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తూనే ఉంటారు. అందులోనూ ప్రజాస్వామ్యంలో నాయకులకు కొదవ ఉండదు. అది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంటుంది. ఆ ప్రక్రియలో చాలా మంది వ్యక్తులు, నాయకులు తమ తమ పనులను కొనసాగిస్తూ ఉంటారు. ఆయా సందర్భాలలో చాలా అభిప్రాయాలను చెబుతూ ఉంటారు. అలాంటి పరిస్థితులలో అక్కడ వ్యక్తులను మాత్రం పూర్తిగా లేకుండా చేయడం అనే సిద్ధాంతం మంచిది కాదని నా అభిప్రాయము. అధ్యక్షా, **నర్సిరెడ్డి గారు తనకున్న అపార రాజకీయ అనుభవంతో ఈ రాష్ట్రానికి ఎంతో సేవ చేసారు. తన జిల్లాకు తన ప్రాంతవాసులకు సేవ చేసారు. వారిని అందరూ ఎంతో చక్కగా గౌరవించే స్థాయికి ఎదిగారు.** ఆ విధమైన వ్యక్తి లేకపోవడం బాధకలిగిస్తున్నది. వారికి, వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేసుకుంటూ వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలా మేలు చేయాలని ఆ భగవంతుడిని కోరుతున్నాను. పెద్దలు సత్యనారాయణ రావు గారు మాట్లాడుతూ మా నాయకుడు మాట్లాడిన దానికి ఇంకొక రకంగా అర్థం చేసుకున్నట్లు ఉంది. ముఖ్యమంత్రి గారు ప్రపోజల్ పెట్టారు. గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు మా నాయకుడు ఆ రోజులలో ఇమ్మీడియేట్‌గా ఒప్పుకోవడమే కాకుండా అందరి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేసారు. ఈ రోజు కూడా మా ఉద్దేశ్యమల్లా ఇతర రాజకీయ పార్టీలు అన్ని కూడా ఒప్పుకోకుండా అక్కడ ఎలక్షన్ జరిగే పరిస్థితి వస్తే కొన్ని సమస్యలు వస్తాయి. Afterall political systemలో పొలిటికల్ పార్టీలుగా మనం ఉన్నాము. కాబట్టి ఆ విధంగా జరగకుండా వారే చొరవ తీసుకొని అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడితే బాగుంటుందని వారు అభిప్రాయం తెలియజేసారు. మీ ప్రపోజల్‌కు మేము సిద్ధంగా ఉన్నాము. అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలు కూడా మీరు తీసుకొనడం అవసరము. ఆ విధంగా కాకుండా ఇతర రాజకీయ పార్టీల వారు ఎవరైనా నిలబడి ఎలక్షన్స్ జరపడం అనివార్యమైతే ఇబ్బందులు వస్తాయన్నది మా నాయకుడి ఉద్దేశ్యం. ఎందుకంటే ఎంతో మంది పొలిటికల్ వర్కర్స్ ఉంటారు, పొలిటికల్ పార్టీస్ ఉంటాయి, అందరి అభిప్రాయాలు తీసుకోకుంటే ఆ సమయంలో ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తాయనే భావం వ్యక్తం చేసారు తప్ప వారు పెద్ద మనిషిగా ఉండి ఇంకొక రకంగా వ్యాఖ్యానించే ప్రయత్నం చేయడం మంచిది కాదనేది నా అభిప్రాయం. అందరం హుందాతనంతో ఉన్నాము, సిస్టం పట్ల గౌరవంతో ఉన్నాము. We are not concerned about the individuals. వ్యవస్థ పట్ల ఆందోళన చెందుతున్నాము తప్ప ముఖ్యమంత్రి గారు చేసిన ప్రపోజల్‌ను యాక్సెప్ట్ చేయడానికి మేము కూడా సిద్ధంగా ఉన్నాము. ప్రజాస్వామ్యం పట్ల అపారమైన గౌరవంతో ప్రజాస్వామ్య వ్యవస్థను ముందుకు నడపాలనే విశ్వాసం ఉన్న పార్టీలుగా మీరు అందరి అభిప్రాయాలను తీసుకోవాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాను తప్ప ఇంకొకటి ని తెలియజేసుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

# పిజెఆర్‌కు సంతాప తీర్మానం

12-2-2008

అధ్యక్షా, శ్రీ పి.జనార్ధనరెడ్డిగారి మరణం నిజంగా అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. మన మధ్యలో వున్న వ్యక్తి, గత శాసనసభ సమావేశాలలో ఎదురుగా కూర్చుని ఉండి, చర్చలలో పాలుపంచుకున్న వ్యక్తి, ఈరోజు మన మధ్యలో లేకుండా, ఈ విధంగా సానుభూతి తెలియజేసే సందర్భం ఎవరూ వూహించలేరు. వారి హఠాన్మరణం జరిగిన రోజు మేము ఖమ్మంలో ఉన్నాము. జనార్థన్‌రెడ్డిగారిని హాస్పిటల్‌కు తీసుకుని పోయారని మెసేజ్ వచ్చింది. ఆయనది మాది కూడా పక్క పక్క నియోజకవర్గాలు. హాస్పిటల్‌కు తీసుకుని పోతే ఫరవాలేదు అనుకున్నాము. తరువాత వెంటనే వారు ఇంక లేరు అని తెలియగానే చాలా బాధ కలిగింది. ఒక ప్రజానాయకుడు ఏ విధంగా ఉండాలో వారు దానికి నిదర్శనం. వారిది నాది నియోజకవర్గాలు కలిసి ఉంటాయి. ఇంచుమించు సమస్యలు కూడా అదే పద్దతిలో ఉంటాయి. రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గం వారిది. తరువాత నాది. ఒక 25 వేల మంది వోటర్స్ తేడా మాత్రమే ఉంటుంది. సుమారు 8 లక్షలమంది పైన వోటర్స్ ఉన్న నియోజకవర్గాలుగా ఉండి రాష్ట్రం నలుమూలల నుండి వలస వచ్చిన వ్యక్తులతో లక్షలాదిమంది ఇంకా వస్తునే ఉంటారు. సహజంగా వచ్చిన వారు పేదవర్గాలుగా ఉంటారు. గ్రామీణ పరిస్థితులు మనకు తెలుసు. వారు ఉద్యోగాలు, వృత్తులు కోల్పోయి జీవనాధారం లేకుండా వస్తున్న పేదప్రజలు. ఇక్కడ కూలి నాలి దొరుకుతుందనే ఉద్దేశ్యంతో పెద్ద సంఖ్యలో హైదరాబాద్ చుట్టు ప్రక్కలకు వస్తుంటారు. ఆ విధంగా వచ్చిన వ్యక్తుల సమస్యలు చాలా ఉంటాయి. ఉండడానికి నివాస స్థలాలు ఉండవు. సక్రమంగా పరిచయాలు ఉండవు. ముందే పేదలు. ఆ పూటకు గడవని వాళ్లు. ఆ విధంగా వచ్చినవారిని అనేకరకాల హింసలకు స్థానికంగా గురి చేస్తుంటారు. చాలామంది ఎక్స్‌ప్లాయిటేషన్ చేస్తుంటారు. అలాంటి వారికి అండగా వుండి

పేదల బాధలు అర్థం చేసుకున్న వ్యక్తి జనార్ధన్‌రెడ్డిగారు. ఆ విధంగా ఎల్లవేళలా రాత్రింబవళ్లు వారి కష్టసుఖాలలో పాలుపంచుకున్న వ్యక్తి. నిరంతరం ప్రజల మధ్య ఉండే వ్యక్తి. చాలామంది ఆయన చాలా రఫ్‌గా ఉంటారని భావిస్తారు గానీ, వారు ఎంత ప్రజాస్వామికవాది అంటే అన్ కాంప్రమైజ్‌గా ఎన్నికలు వచ్చినప్పుడు ఎక్కడ కూడా వదిలి పెట్టకుండా తిరిగేవాడు. మునిసిపల్ ఎన్నికలు గానీ మరే ఎన్నికలు వచ్చినా వారి పార్టీ కోసం చాలా గట్టిగా ప్రయత్నం చేసేవారు. అదే పద్ధతిలో నేను వెళ్లినా కూడా, నేను ఎక్కడయినా గట్టిగా విమర్శించినా కూడా ఏం భాయిసాబ్ ఏమంటున్నారు అని ఒక్కనాడు కూడా అనలేదు. ఎందుకు ఈ విధంగా చెప్పినావని తను అనలేదు, నేను కూడా ఆ విధంగా ప్రస్తావించేవాడిని కాదు.

అంత గట్టిగా విమర్శలు చేసుకున్నా, ఎప్పుడు పలకరించినా ఎంతో ఆప్యాయంగా వుండేవారు తప్ప మరొక వుండేది కాదు. ప్రజా జీవితంలో వున్నపుడు ప్రజా సమస్యల పట్ల స్పందించేటపుడు ఎవరి పార్టీ విధానాలు వారివి అనే విధంగా ప్రజాస్వామ్యంలో వుండే వ్యక్తి జనార్ధన్ రెడ్డి గారు.

**ఆయన నిరంతరమూ ఉద్యమాల మధ్య వున్న వ్యక్తి. ఆ రోజున ఆయన సి.ఎల్.పి. లీడర్‌గా వున్నపుడు మీరు కూడా వున్నారు. సమస్యల మీద ఆయన ఎంతో అన్‌కాంప్రమైజ్డ్‌గా వుండే వారు. ఏమైనా ఒక అంశాన్ని లేవనెత్తారంటే, దాని మీద చాలా గట్టిగా తీవ్రమైన విమర్శలు చేసేవారు. ఆ విధంగా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా రాజకీయాలలో తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి.** ఒకసారి కుందన్‌బాగ్‌లో, నేను మంత్రిగా వున్నపుడు ఉదయం యోగా చేసుకుని బయటకు వచ్చి చల్లని గాలిలో నిలబడి వుంటే, ఆయన ఎదురుగా వచ్చి కృష్ణా వాటర్ గురించి ఏదో ఒకటి చేయాలని అన్నారు.

ఆ సంఘటనతో ఆయన మీద నాకు అపారమైన గౌరవం పెరిగింది. చాలా మంది చాలా కార్యక్రమాలు రాజకీయాల కోసం చేస్తారని అనుకుంటూ వుంటారు. ఆ కార్యక్రమంలో ఒకరినొకరు విమర్శించుకుంటూ వుంటాము. కానీ నీరు కావాలని ఆయన తపించేవారు. ఆ నీటి గురించి ఏదో ఒకటి చేయాలని అన్నారు, ముఖ్యమంత్రి గారికి నేను చెప్పాను, ఆయన అయిపోతుందని చెప్పారు. ఒక సమస్య పట్ల ఆయన స్పందించే తీరు చూస్తే, అది ఎండ్ అయ్యేంత వరకూ వదిలి పెట్టేవారు కాదు.

వారు ఎన్నికల సందర్భంలో కాని, లేక ఇతర సందర్భాలలో కాని, ఇతర పార్టీల వారి గురించి విమర్శలు చేసినపుడు వ్యక్తిగతమైన విమర్శలు చేసే వారు కాదు. సమస్యను సమస్యగా ఇక్కడ ఏ విధంగా ప్రెజెంట్ చేసే వారో, వారు బయట కూడా అదే విధంగా వుండేవారు. He is an example to all of us. కులాలు, మతాల గురించి వారు ఎత్తేవారు కాదు. పేద వర్గాల వారి సమస్యలను గురించి ప్రస్థావించే వారు తప్ప ఇంకొక రకంగా మాట్లాడే వారు కాదు. నిరంతరం పేద ప్రజల కోసం శ్రమించే నాయకుడిని మనం కోల్పోయాము. ఆయన అనేక సమస్యల మీద పోరాటాలు జరిపిన వ్యక్తి..

ఆయన ఎంతో సింపుల్‌గా మాట్లాడేవారు. ఆయన భాష ప్రజల భాష, తెలంగాణా యాస, భాష ఆ పద్ధతిలో మాట్లాడే వారు. ప్రజల మీద ఎంతో అభిమానంతో, ప్రేమతో వుండేవారు. ఏదైనా అన్యాయం జరిగితే ప్రశ్నించే తత్వం ఆయనది. నిలదీసే తత్వం. ఎంతటి పెద్దవారైనా సరే, గట్టిగా ప్రశ్నించే తత్వం. అది ప్రజాస్వామ్యంలో ఒక హక్కు. ఆ హక్కును ఎప్పుడూ ఆయన వదులుకోలేదు. అనేక సమస్యల మీద, పోతిరెడ్డిపాడు సమస్య మీద కాని, కృష్ణా వాటర్ సమస్య మీద కాని, ఏదైనా కాని, ఆయన చాలా గట్టిగా మాట్లాడే వారు. 610 జీఓ కమిటీకి సంబంధించి, ఆయన నా ప్రక్కన వుండేవారు. " వారు మనలను పిచ్చివాళ్లను చేసి గోల్ మాల్ చేస్తున్నారు, సమస్య పరిష్కారం కాదు, మనల్ని పిచ్చివాళ్లు అనుకుంటున్నారు అని చాలా గట్టిగా విమర్శలు చేస్తూ, విషయాన్ని అర్థం చేసుకునేంత వరకూ వదిలి పెట్టేవారు కాదు.

ఆ విధంగా పోరాడిన చాలా చక్కటి నాయకుడు. ఆయనలో ఎంత కామన్ సెన్స్ అంటే, పోతిరెడ్డిపాడు ఇష్యూ మీద మాట్లాడుతూ వుంటే, ఫ్లడ్ వాటర్, సర్‌ప్లస్ వాటర్ అంటారేమిటి? మనకున్నవి నికర జలాలు, వరద జలాలు అని చెప్పారు, ఒక రంగు దీనికీ, ఒక రంగు దానికీ వుంటుందా అని ప్రజలకు అర్థమయ్యే భాషలో మాట్లాడిన ఒక మంచి నాయకుడు ఆయన. పేద ప్రజలకోసం ఆయన జీవితాన్ని అంకితం ఇచ్చిన వ్యక్తి ఆయన. అటువంటి వ్యక్తిని మనం కోల్పోవడం చాలా బాధకరం. ఆయన మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతిని కలిగించాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

# సమాల్ కమీషన్

31-3-2008

అధ్యక్షా, ఒక మెంబరుగా తమరు అడ్వైజ్ అడుగుతున్నారు. మేము నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టాము. దాని మీద మా లీడర్‌గారు చాలా విషయాలు మాట్లాడుతున్నారు. వారి కుటుంబ సభ్యులకు సంబంధించినటువంటి సబ్జెక్టుపైన నోటీసు ఇవ్వాలని చెప్పి వెంకటరెడ్డిగారు చెప్పారు. ఒక ఇన్సిడెంటు కోట్ చేశాము. ఏ విధంగా నోటీసు ఇవ్వాలో మీరు చెప్పండి. గురుకుల ట్రస్టు దగ్గరకు మా పార్టీకి చెందిన ఎం.ఎల్.ఎ.లము పోయాము. ఆ చుట్టు ప్రక్కల ఎక్కడ కూడా ఇళ్లు లేవు. ఒక్క ఇల్లే కనిపిస్తుంది. ఇల్లు మొత్తం కంప్లీట్ అయిపోయింది, దాంట్లో కంపెనీ కూడా వున్నది అక్కడ. ఈ ఇల్లు మాత్రమే ఎట్లా కట్టుకున్నారు అంటే ఎవరికి పర్మిషన్ ఇవ్వడంలేదు, because it is a disputed land. ఇది మాత్రమే ఎట్లా కట్టుకున్నారు అంటే ఇది ముఖ్యమంత్రిగారు రాజశేఖర్ రెడ్డిగారి తమ్ముడిది అని చెప్పారు. ఆ విషయాన్ని మేము ఇక్కడ ప్రస్తావన తీసుకొని వస్తున్నాము, మేము నోటీసు ఇచ్చి ప్రస్తావనచేయాలా నాకు కనిపించినటువంటి సన్నివేశాన్ని, ఇదిగో మీ యొక్క తమ్ముడు కనుక మీరు ఎలా చేశారు అక్కడ, పోలీసులు అక్కడికి పోనిస్తలేరు, దగ్గరకు రానివ్వడంలేదు merely because CM's brother constructed the house here కనుక ఆ విధమైన సన్నివేశంలో మేము ఎవ్వరికి నోటీసు ఇవ్వాలి? ఆ విషయాన్ని ఇక్కడ ప్రస్తావన చేయకుండా మేము ఏ విధంగా మమ్ములను రిస్ట్రిక్టు చేస్తారు? పెద్దలు వారి అనుభవంతో మీరు చెబితే మేము కూడా నేర్చుకుంటాము.

అధ్యక్షా, సమాల్ నివేదిక మీద ప్రభుత్వ స్టాండ్ ఏమిటో మాకు చిన్న క్లారిఫికేషన్ కావాలి. ఒకవైపు సమాల్ నివేదిక మీద There is some confusion. He is almost an-

swering on behalf of the Government itself. మరలా ఒకవైపు ఆయన ఇచ్చిన రిపోర్టుతో మాకు సంబంధం లేదని, ఆయన ఆ రిపోర్టును ఆయన రిటైరైన తరువాత ఇచ్చారని చెబుతూ, మరొక వైపు ఆయన ముఖ్యమంత్రిగారి గురించి సపోర్ట్‌గా ఎపుడో, ఎక్కడో మెన్షన్ చేసిన పేరాగ్రాఫ్‌ను చదివి వినిపించడం, రెండో వైపు సమాల్ నివేదిక మీద చర్య తీసుకొంటాం అంటున్నారు. అల్టిమేట్‌గా మీరు సమాల్ నివేదిక మీద ఏమి చెబుతున్నారు? Almost all, he was a Vigilance Commissioner. వారు ఇచ్చిన రిపోర్టును కాదంటూ, వారు ఎక్కడో చెప్పిన పేరాగ్రాఫ్‌ను చదివి తరువాత, మాకు సంబంధం లేదంటారా? ఈ కన్ఫ్యూజన్ ఏమిటో, రోశయ్యగారైనా చెప్పాలి, లేదా ముఖ్యమంత్రిగారైనా చెప్పాలి. అల్టిమేట్‌గా సమాల్ నివేదికను పరిగణనలోకి తీసుకుంటున్నారా? తీసుకుంటే దానిపైన ఏమి చర్య తీసుకుంటారు? ఒక పదాన్ని మర్యాదపూర్వకంగా రాస్తే అది చదివి వినిపిస్తారా?

మేడం డిప్యూటీ స్పీకర్, సమాల్‌గారు మొదట ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రిలీజ్ చేసేటప్పుడు ఒక విషయం కూడా చెప్పారు. ఈ రిపోర్టు ఒకవేళ తప్పని మీరు భావించి నా మీద పరువు నష్టం కేసు ఎక్కడ వేసినా, ఏ కోర్టులో వేసినా నేను రావడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. దమ్ముంటే ప్రభుత్వాన్ని కోర్టుకు వెళ్లమని చెప్పారు. ఆయన ఏదో సందర్భంలో ఇచ్చిన రిపోర్టులోని ఒక పేరా మాత్రం ఇక్కడ చదవడం కాదు. గవర్నమెంట్ మొత్తం రిపోర్టును చదవాలి. అపోజిషన్ పార్టీగా నాకు కన్వీనియంట్‌గా ఉన్నది నేను చదివి వినిపించాను. నేను స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను. మీరు పూర్తి రిపోర్టును కన్సిడరేషన్‌లోకి తీసుకుంటున్నారా? లేదా? ఛీఫ్ సెక్రటరీకి మీరు సమాల్ రిపోర్టును పరిశీలించమని రిఫర్ చేశారు. దానిని పరిశీలనలోకి తీసుకున్నారా? ముఖ్యమంత్రి పేషీ గురించి స్టార్ట్ చేస్తే ప్రతి ఒక్కొక్కరినీ కడిగి వదలివేశారు. ఎవరెవరు ఏవిధంగా చేశారో, ఏవిధంగా మొత్తం లూటీ చేశారో స్పష్టంగా చెప్పారు. వాటిపైన ఏవిధంగా మీరు రియాక్ట్ అవుతారు? దానిని పరిగణనలోకి తీసుకున్నారా, లేదా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

మేడం, రోశయ్యగారు ఆర్థికమంత్రిగా చాలా అనుభవమున్న వ్యక్తి. సమాల్‌గారిని విజిలెన్స్ కమీషనర్‌గా ఎవరు నియమించారు? పనికిమాలిన, బజారులో తిరిగేవారిని తీసుకొచ్చి విజిలెన్స్ కమీషనర్‌గా పెట్టారా? ఎందుకు అటువంటి వ్యక్తిని మీరు నియమించారు? మీరు నియమించిన ఆయన one of the senior most officers. He is supposed to become the Chief Secretary. అలాంటి వ్యక్తిని గురించి మాట్లాడుతూ, బజార్లో ఎవరో సవాల్ చేస్తే నేను రెస్పాండ్ కావాలా అని అంటారా? మీరు అపాయింట్ చేసిన విజిలెన్స్ కమీషనర్ రిపోర్టు ఇస్తే బజార్లో వెళ్లేవారు ఇస్తారని అంటారా? హైకోర్టు జడ్జిగారిమీద ఇంతకు ముందు కామెంట్ చేశారు. హైకోర్టు జడ్జిమీద ఈ పెద్ద మనిషి కామెంట్ చేశారు. కాన్స్టిట్యూషనల్ అథారిటీస్ ఎవరినీ లెక్క చేయకుండా, మీకు అనుకూలంగా ఉన్నవారే మంచివారా? మీ తప్పులు ఎత్తిచూపితే పనికిమాలిన వారా? ఇదేం పద్ధతి?

అధ్యక్షా, రాజకీయాలలోకి వచ్చినపుడు ఎవరు, ఏమిటో తెలుసుకోవడానికి మంత్రిగారు ప్రపోజల్ ఇచ్చారు. It is a very good proposal. మనం ఒక రిజుల్యూషన్‌ను పాస్ చేద్దామని

మా పార్టీ తరపున కోరుతున్నాం. 294 మంది శాసనసభ్యులు రాజకీయాల్లోకి వచ్చిన తరువాత వారి ఆస్తిపాస్తులు, స్థితిగతులు తెలుసుకోవడానికి తేదీ ఖరారు చేస్తే దాని గురించి, from the date of entry into politics, అప్పటి నుంచి ఈరోజు వరకు ఎవరి ఆస్తులు ఏవిధంగా ఉన్నాయో, ఏ విధంగా పెరిగాయో సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ చేయిద్దాం. We will request the High Court, Let it treat as an extra ordinary sitting of the High Court judges. సిట్టింగ్ హైకోర్టు జడ్జితో థరోగా, పూర్తిగా, ఓపెన్‌గా ఎంక్వయిరీ చేయమని కోరుదాం. Let the people go and represent. Let the people complaint them. వారి ఆస్తులు ఏవిధంగా ఉన్నాయో, తదనంతరం ఏవిధంగా పెరిగాయో ఒక్కొక్క శాసన సభ్యునికి సంబంధించి యునానియస్‌గా తీర్మానించి హైకోర్టుకు పంపించి, ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేసి, ఇమ్మిడియేట్‌గా టేకప్ చేయాలని చేపుదాం. ప్రజా జీవితంలో ఇది చాలా అవసరం. కొందరి వలన ప్రజా జీవితంలో ఉన్నవారిని ప్రజలు చాలా చులకనభావంతో చూస్తున్నారు. రాజకీయ వ్యవస్థ భ్రష్టుబట్టి పోతున్నది. రాజకీయాలపైన, రాజకీయ నాయకులపైన ప్రజలకు పూర్తిగా విశ్వాసం సన్నగిల్లుతున్నది. ప్రజా జీవితంలో మంచి వ్యక్తులు రావడానికి కూడా భయపడుతున్న ఈ సమయంలో నరేందర్ రెడ్డిగారు మంచి సజెషన్ చేశారు. Kindly, let us accept it. Kindly let the Chair react. As an extra ordinary case....

సుప్రీం కోర్టు గానీ, హైకోర్టు గానీ ఒక మంచి సాంప్రదాయాన్ని ఆంధ్రప్రదేశ్‌లో మనం ప్రవేశపెడదాం. బయట ఉన్న వారి సంగతి తరువాత చూద్దాం. ముందు 294 మందిమి ఇక్కడ ఉన్నాం. అందరి ఆస్తులు వెంటనే ఒక్క సిట్టింగ్ జడ్జి కాదు, ముగ్గురు, నలుగురు సిట్టింగ్ జడ్జిలు కూర్చుని ఎన్నికల ముందే ఎవరి సంగతి ఏమిటని బహిరంగంగా విచారణ చేసి ప్రజలకు చెప్పేటట్లుగా అలాంటి కార్యక్రమం చేపట్టమని చెప్పి ప్రజానాయకత్వం పైన, ప్రజాస్వామ్యం పైన, విశ్వాసం కలుగ చేసే పద్ధతిలో అన్ని చర్యలు ఉండేటట్లుగా చర్య తీసుకోమని హైకోర్టుని అడుగుదాం. సిట్టింగ్ జడ్జితో ఎవరినో, రిటైరైన వారితో చేయించడం కాదు ప్రస్తుతం ఉన్న జడ్జితో, దానికి ఒప్పుకొని రెస్పాండ్ కావాలని కోరుతున్నాను.

# పేదల ఇళ్ల స్థలాలు

**9-12- 2005**

అధ్యక్షా, ల్యాండ్ అక్విజిషన్‌లో ప్రొవిజన్ లేదనేది తప్పు. ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్‌లో పబ్లిక్ పర్పస్ అనేది చాలా క్లియర్‌కట్‌గా ఉన్నది. డబ్బు ఉన్నట్లయితే పబ్లిక్ పర్పస్ క్రింద దానికి కావలసిన ఎలొకేషన్స్ చేయవచ్చు. అందుకొరకు ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్‌లో క్రొత్తగా ప్రొవిజన్స్ తీసుకురావలసిన అవసరం లేదు. డబ్బు ప్రొవైడ్‌చేస్తే ఇది చేయవచ్చునని తెలియచేస్తున్నాను.

స్పీకర్ సర్, ఈ ఇళ్ల స్థలాల సమస్య మా జిల్లాలో చాలా ప్రధానమైన సమస్య. కూలినాలి చేసుకుని పొట్టపోసుకునేవారు చాలామంది రాష్ట్రం నలుమూలలనుండి ఇక్కడకు వస్తున్నారు. గత పది సంవత్సరాల్లో మా జిల్లా డబుల్ అయినది. 15 లక్షల జనాభా ఉండే మా జిల్లాలో నేడు 40 లక్షల జనాభా ఉన్నారు. ప్రతి సంవత్సరం నలభైనుండి యాభై వేలమంది వచ్చి సెటిలవుతున్నారు. వారంతా చాలా పేదవారు. కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీస్‌లో కూలీనాలి చేసుకునేవారు పేదలు ఎక్కువమంది ఉన్నారు. ఇప్పటివరకు మీరు వేసిన కమిటి ఎన్నిసార్లు మీట్ అయినది? ఈ రెండు సంవత్సరాల కాలంలో ఎన్ని రెగ్యులరైజ్ చేశారు? పేదలు చాలామంది అప్లై చేసుకున్నారు. వారు చాలా కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు. ఇప్పటివరకు ఒక్క పట్టా కూడా ఇవ్వలేదు. తత్ఫలితంగా పేదవారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చాలా పెండింగ్‌లో ఉన్నాయి. ప్రతిదీ గవర్నమెంట్‌లోనే పెండింగ్‌లో ఉన్నదని చెబుతున్నారు. వాటన్నింటినీ ఒకసారి రివ్యూచేసి ఇమ్మీడియెట్‌గా క్లియర్‌చేయాలని కోరుతున్నాను.

# భూముల క్రమబద్ధీకరణ

20-12-2005

స్పీకర్ సార్, మినిస్టర్‌గారికి ఒక చిన్న సజెషన్. 1995 రేట్లను ఆధారంగా చేసుకొని రెగ్యులరైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఆ రోజున ఫిక్స్ చేయడమయింది. అయితే గత నాలుగైదు సంవత్సరాలుగా భూములు రేట్లు విపరీతంగా పెరిగిన మాట అందరికీ తెలిసిందే. అయితే మార్కెట్ వాల్యూ కొద్దిగా మాత్రమే పెంచారు, బహిరంగ మార్కెట్‌లో మాత్రం ధరలు బాగా పెరిగాయి. రేట్లను రివైజ్ చేయడానికి ప్రభుత్వానికి పూర్తిగా అధికారం ఉంది. కాబట్టి కొత్త రేట్ల ప్రకారం రెగ్యులరైజ్ చేయడానికి చర్యలు తీసుకుంటారా? అర్బన్ సీలింగ్ కానివ్వండి, ఏదైనా కానివ్వండి. గవర్నమెంట్‌కు అబ్సల్యూట్ పవర్స్ ఉన్నాయి. దానిని ఎవరూ కాదనరు, క్వశ్చన్ చెయ్యడానికి కూడా వీలు లేదు. ఉన్నటువంటి రేట్లను మార్చి, లేటెస్ట్ ప్రకారం రెగ్యులరైజ్ చేస్తారా లేదా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అధ్యక్షా, ఇది మా జిల్లాలో చాలా సీరియస్ ఇష్యూ. మినిస్టర్ గారు ఏమి చెబుతున్నారంటే, మేము రంగారెడ్డి జిల్లాకు, హైదరాబాద్ జిల్లాకు సంబంధించి ఇంత వరకూ ఏమీ పాలసీ తీసుకోలేదు కాబట్టి పాలసీ అయిన తరువాత ఏమీ చేయాలో ఆలోచన చేస్తామని చెబుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు కావస్తోంది. గుడిసెలలో పేద ప్రజలు చలికి చస్తున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు, మా ఇన్‌ఫర్మేషన్ ప్రకారంగా 5 లక్షల అప్లికేషన్లు వస్తే, కనీసం వాటిని ప్రాసెస్ కూడా చేయలేదు. ఆల్రెడీ ప్రాసెస్ కాబడిన అప్లికేషన్స్ ఉన్నాయి. పట్టాలు రెడీ చేసిన వాటిని నిలిపివేశారు. మీరు ఉద్యోగస్థులకు, ఎమ్.ఎల్.ఏ.లకు, ఎమ్.పి.లకు ఎవరికిపడితే వారికి రంగారెడ్డి జిల్లాలో స్థలాలు ఇస్తున్నారు. పేద వారు, బ్రతుకుదెరువు కోసం వచ్చిన వారు చాలా మంది ఉండడానికి ఇళ్లు లేక ఎంతో బాధపడుతున్నారు. పెండింగ్ ఇష్యూ రిజాల్వ్ చేయకుండా, ప్రాసెస్ చేయకుండా, ఆల్రెడీ ప్రాసెస్ చేసిన వాటికి పట్టాలు కూడా ఇవ్వడం లేదు. హౌసింగ్‌కి సంబంధించి కార్యక్రమాలను నిలుపుచేసినందుకు మా ప్రొటెస్టు తెలియజేస్తున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

# ల్యాండ్ ఎక్విజిషన్

31-8- 2006

Speaker Sir, I don't want to comment on your ruling even though I am greatly pained. నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఇప్పుడు జరుగుతున్న సమస్య టోటల్‌గా మా జిల్లాలో ఉన్న వేలాదిమంది రైతులకు సంబంధించిన సమస్య. వేలాది పేదవర్గాలకు సంబంధించింది కనుక నాకు ప్రభుత్వంతో జవాబు వచ్చి, నేను నిన్న చెప్పినట్లుగా వారికి న్యాయం కాదు, అన్యాయం జరగకుండా చూడడానికి వారు ప్రయత్నం చేస్తారని నేను ఆశిస్తున్నాను. My only request to you is please get the answer from the Government before adjouring the House. I don't want to take much of your time. I am thankful to you Sir. Yesterday you have given me sufficient time. నేను ఎలాబరేటెడ్‌గా చెప్పాలిన అవసరం నాకు ఏమాత్రం లేదు. But the thing is certain facts are there. I want to bring to your notice and the notice to the Government. I want a proper answer from them. అధ్యక్షా, మనకు ఈనాడు ల్యాండ్ అక్విజిషన్, ల్యాండ్ ఎలాట్‌మెంట్ ఒకసారి చూస్తే డెవలప్‌మెంట్‌కు మనకున్న ప్రభుత్వం దగ్గర ఉన్న ప్రధానమైన ఎసెట్ కనుక దానిని ప్రాపర్‌గా యూజ్ చేసుకోవాలి. నేను నిన్న ఎక్స్‌ప్లెయిన్ చేసినట్లుగా ల్యాండ్ అక్విజిషన్ కంపల్సరీ ..కానిస్టిట్యూషనల్‌గా ఆస్థిహక్కు హరించే హక్కు ఎవరికీ లేదు. కేవలం స్టేట్‌కు మాత్రమే ఆ పవర్ ఉంది కంపల్సరీ అనుకుంటే తప్ప ఎంక్వయిర్ చేయడానికి వీలులేదు అని యాక్ట్‌లో స్పష్టంగా ఉంది. దానికి గైడ్‌లైన్స్ ఫ్రేం చేశారు. నిన్న కూడా మినిస్టరుగారు ఇచ్చిన జవాబులో గైడ్‌లైన్స్ ఏమి మెన్షన్ చేశారో ఆ ప్రొసీజర్ మెన్షన్ చేశారు తప్ప సమస్య గురించి జవాబులో చెప్పలేకపోయారు. కంపల్సరీ అక్విజిషన్ చేసేటప్పుడు ల్యాండ్ ఎలొకేషన్ చేసేప్పుడు హైదరాబాద్ సిటీ ఈ మాత్రం డెవలప్ కావడానికి ప్రధానకారణం సెంట్రల్ గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆ

రోజు నుండి కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు ఈ సంస్థలు హైదరాబాద్ రావడానికి, ఐడిపిఎల్,ఎన్ఎఫ్సి, డిఆర్డిఎల్, డిఎంఆర్ఎల్, బిహెచ్ఇఎల్ రావడానికి ఆనాడు ఉన్న సరౌండింగ్ ఎలొకేషన్ ల్యాండ్ బేస్ చేసుకుని డెవలప్మెంట్ మా జిల్లాలో ఇంత వచ్చింది కనుక, హైదరాబాద్ ఈ మాత్రమైనా అభివృద్ధి చెందింది. We must be very careful. ఇది చూచినపుడు, కాంట్రవర్సీ జరుగుతున్నపుడు ప్రభుత్వంలో ఏ విధంగా చేస్తే బాగుంటుంది అనేది, I have studied one Chinese model. ఎక్సలెంట్ మోడల్ ఉంది. మేము కొంత ఇన్స్టిట్యూషన్స్ రావాలని ఎలొకేషన్ చేసి ఉండవచ్చు, మీరు కూడా రావాలని మంచి ఉద్దేశ్యంతో చేసి ఉండవచ్చు. అది వేరే విషయం. అల్టిమేట్గా మన సార్వభౌమాధికారాన్ని భూములపై పూర్తిగా వదులుకోకుండా ఉండడానికి వారు అడాప్ట్ చేసుక్ను ఒక మంచి విధానాన్ని మీరు స్టడీ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. వారు ప్రభుత్వం ల్యాండ్ ఎలొకేషన్ చేసేప్పుడు లీజ్కు 50, 60 సంవత్సరాలు చేసినపుడు, మన జనరేషన్కు కాకపోయినా వచ్చే జనరేషన్కు రైట్ అనేది ఉండే విధంగా వారు ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా 60 సంవత్సరాల లీజ్ మన దగ్గర చేసుకోవచ్చు, ఇప్పుడు చాలా ఎంఎన్సిలు వస్తున్నాయి. మనకంటే పదిరెట్లు ఎక్కువ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న దేశం చైనా. ఇనీషియల్గా భూమిని మనం హ్యాండ్ ఓవర్ చేసిన, తరువాత భూమి స్కృటినీని కనుక్కున్న తరువాత దానిని ప్రాపర్గా యుటిలైజ్ చేయడానికి లీజు సిస్టంను ఇంట్రడ్యూస్ చేశారు. అది చాలా మంచి ఫలితాలను అక్కడ ఇస్తున్నది. కాబట్టి దానిని గురించి ఆలోచించమని కోరుతున్నాను. ఎందుకంటే ఒక్కొక్కరికీ 5, వందలు, 4 వందలు, 3 వందలు ఇస్తున్నారు. **ఒక స్టేజి దాటిన తరువాత టెక్నాలజీలో మార్పులు, ఆర్థికంగా, సామాజికంగా వస్తున్న మార్పుల వలన ఎస్టేట్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యమైనదిగా అవుతుంది.** ఈ మాత్రం అయినా ల్యాండ్ ఎవైలబుల్ ఉంది కనుక ఎలాట్ చేస్తున్నాము, దానిని బేస్ చేసుకుని మళ్లీ నేషనల్, ఇతర సంస్థలు రావడానికి కారణం హైదరాబాద్ సరౌండింగ్ ఏరియాలలో ఉన్న గవర్నమెంట్ ల్యాండ్స్, మన స్టేట్కు ఎక్వైయిర్ చేయగలిగే కెపాసిటీ ఉంది కనుక you were able to regulate the whole thing. Kindly go through the Chinese model. You can adopt the best model in the country అని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. APIIC is an institution created by the State to regulate the industrial development. దీనిని ఒక పద్ధతిప్రకారం ఇండస్ట్రీస్ రావడానికి హౌసెస్ ఎలొకేట్ చేయడానికి దీనిని ఎస్టాబ్లిష్ చేశాము. ప్రధానంగా వాళ్లు ఏమి చేస్తారు అంటే, గవర్నమెంట్ ల్యాండ్స్ ఉంటే we will allot to them. In turn APIIC allots to the units. అదేవిధంగా ఎక్కడయితే సరిపోదో, అక్కడ ల్యాండ్ ఎక్విజిషన్ చేసుకునే పవర్ రెగ్యులేటెడ్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కోసం వీళ్లకు పవర్స్ ఉన్నాయి. ఎపిఐఐసి వారు 5577 ఎకరాలు సరౌండింగ్ ఏరియాలలో తీసుకుంటున్నామని కొన్ని నోటీసులు ఇచ్చారు. కొన్ని నిన్ననే చూశాను, జవాబులో చూశాను, 22 వేల ఎకరాలు మొత్తం స్టేట్వైడ్గా తీసుకుంటున్నామని ఇచ్చారు. గన్నవరం ఏరియాలో అనేక రకాలుగా చాలా చీప్గా తీసుకుంటున్నాము అని చెప్పారు. హైదరాబాద్లో 5577 ఎకరాలు తీసుకుంటున్నారు, 15 వందల ఎకరాలకు నోటీసు ఇచ్చారు. ల్యాప్స్ అయిందని జవాబులో చెబుతున్నారు. ఎందుకు లాంప్స్ అయింది? ల్యాండ్ ఎక్విజిషన్ చేసేప్పుడు యాక్ట్

చాలా క్లియర్‌గా ఉంది. చాలా ప్రమాదకరమైన ప్రొవిజన్స్ ఉన్నాయి because it will become a very big burden on the State. నేను చూశాను, నేను రెవిన్యూ మినిస్టరుగా ఉండగా, ల్యాండ్ ఎక్విజిషన్ కేసులు, ఏలేరుస్కాం ఎట్లా రెగ్యులేట్ చేయాలి అని చూచినపుడు, ప్రతి ఒక్క కేసులోను wherever we went to the Court atlmost 100 సార్లు, 200 సార్లు కాంపెన్సేషన్ ఇవ్వాలని లాంగ్ లిటిగేషన్ తరువాత కోర్టులు తీర్పు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత విపరీతమైన బర్డెన్ స్టేట్ మీద పడుతుంది. కాబట్టి నెగోషియేషన్ రూట్ పెంచుకుందాము, ఈ రెండు సంవత్సరాల కాలంలో ఈ రూట్‌లో ఎంతవరకు వెళ్లారో నాకు తెలియదు, నాకు సమాచారం లేదు. నెగొషియేషన్ రూట్లో పోకపోతే మనం ఎలొకేషన్ చేస్తున్న ల్యాండ్స్, కోర్టు లిటిగేషన్‌కు పోయినపుడు కాంపెన్సేషన్ ఈజీగా ఉండదు. స్టేట్‌కు అబ్జల్యూట్ పవర్స్ వున్నాయి, ఇమ్మీడియట్‌గా మీరు కోర్టుకు వెళతారు, ఎక్విజిషన్ చేస్తారు, ఎవరికి కావాలో వారికి ఇస్తారు. కాంపెన్సేషన్ దగ్గర కోర్టుకు వెళ్లిన తరువాత కోర్టు ఇచ్చిన అవార్డులు ఎంత భయంకరంగా ఉంటాయో, ఖచ్చితంగా మనం ఇబ్బందులు పాలవుతాము, మన అనుభవం కాదు, కావాలంటే రెవిన్యూ మినిస్టరుగారిని రికార్డులు చూడమనండి. కన్సెంట్ ముందు ఏవిధంగా ఉంది, తరువాత ఏ విధంగా ఉంది చూడండి. కన్సెంట్ అవార్డు ఏవిధంగా వస్తుంది. మీరు మీ ఇష్టానుసారంగా తీసుకుని ఎక్కడకూడా లేకుండా ఫిక్సేషన్ చేస్తున్నారు. ఒకవైపు పక్కన రూ. 1 కోటి 50 లక్షలు పోతున్న ల్యాండ్‌కు రూ. 5 లక్షలు, రూ. 3 లక్షలు ఇస్తామని అంటున్నారు. ఇచ్చి అంతవరకు వూరుకుంటున్నారా ఆక్షన్ పెడుతున్నారు అక్కడ వచ్చి రూ. 14 కోట్లు, రూ. 15 కోట్లు ఆక్షన్‌లో పోతుంది. దీనిని కోర్టులు ఏవిధంగా తీసుకోబోతున్నాయి, న్యాయం ఏ పక్షాన నిలబడుతుంది? You are not going to judge it. You are forced to follow what our Courts say. దీనిపై హెవీ బర్డెన్ రాబోతుంది కనుక ఒక పాలసీ దీనిపై క్లియర్‌కట్‌గా మీకు ఉన్నట్లు కనిపించడం లేదు. Whatever you may feel, you must have a policy on it. క్లియర్‌గా ఒక పాలసీ ఉండాలి. ఆ పాలసీ లేదు. ఇష్టానుసారంగా ఎవరికిబడితే వారికి ఇస్తున్నారు, ఆ తరువాత విత్‌డ్రా చేసుకుంటున్నారు. ఐ విల్ గివ్ మేడ్చల్ దగ్గర అత్వెల్లిలో ఒక బయో టెక్నాలజీ పార్క్ ఇండస్ట్రీ ఉంది, దాని ఎక్స్‌పాన్షన్‌కు ల్యాండ్ కావాలి. రైతుల దగ్గరకు పోతే వాళ్లు రూ. 40,50 లక్షలు అడిగారు. ఇక్కడి ప్రివైలింగ్ రేటు అంత ఉందని చెప్పారు. ఇమీడియట్‌గా అతను ఎపిఐఐసి దగ్గరకు వచ్చి వాళ్లు ఇవ్వడం లేదు, ఇక్కడ టెక్నాలజీ పార్కులు పెడతాము కాబట్టి అందరికీ ఇవ్వండి అని అక్కడ వున్న ఏరియాలలో అక్విజిషన్ నోటీసు ఇప్పించి, వాళ్లకు రూ. 2,3 లక్షలు ఇస్తామని ప్రయత్నించారు. ఈ విధంగా పవర్స్ యూజ్ చేయడం మొదలు పెడితే ఎంతవరకు సమంజసమో ఆలోచించండి. తరువాత వాళ్లు గొడవ చేశారు, మొత్తం ఉద్యమం అయిన తరువాత వెనక్కు అయ్యారు. తరువాత వాళ్లు ప్రపోజల్ డ్రాప్ చేసుకున్నారు. ఏ రకంగా కార్యక్రమాలు చేస్తే ఎంతవరకు సమంజసం అవుతుంది? మీరు ఇనీషియల్ డెవలప్‌మెంట్‌కు గానీ ఎవరు కోరితే వాళ్లకు పవర్స్ ఉన్నాయని ఇష్టానుసారంగా నోటీసులు ఇవ్వడం, అక్కడ ఏదో బేరసారాలు కుదుర్చుకుని నోటీసులు విల్‌డ్రా చేసుకోవడం, ఈ విధంగా 7 కేసులలో విత్‌డ్రా చేసుకున్నారు, ఒకటి గుండ్ల పోచంపల్లిలో చేశారు, అత్వెల్లిలో విత్‌డ్రా చేశాము, తుర్కయాంజల్‌లో చేశాము,

నాదర్‌గుల్‌లో చేశాము, మంకాల లో చేశాము, బొంగులూరులో చేశారు, ఆదిబట్లలో చేశారు. మొత్తం 15 వందల ఎకరాలలో చేశారు.

అధ్యక్షా, యాక్ట్‌లో క్లియర్‌కట్‌గా వుంది. ల్యాండ్ అక్విజిషన్‌కు ముందరే క్లియర్‌గా నోటీసులు కూడా ఇవ్వాలి. ఏ పర్పస్ కోసం ల్యాండ్ అక్వైర్ చేస్తున్నారో అది కూడా క్లియర్‌గా చెప్పాలి. After notification, if at all the government changes its mind - మీరు ఏ పర్పస్ కోసమైతే ల్యాండ్ అక్వైర్ చేసారో, ఆ పర్పస్‌ను తరువాత ఛేంజ్ చేసినా కూడా చెల్లదు. Again you have to issue fresh notification. కాని మీరేమి చేస్తున్నారు? ఫ్యూచర్ రిక్వైర్‌మెంట్ కోసం చేస్తున్నామంటున్నారు. How can you determine the future requirement? మీరు ఒక ఇండస్ట్రీ పెట్టదలచుకుంటే, ఆ విషయం చెప్పకుండా, మీరు ఏమి చేయదలచుకున్నారో చెప్పకుండా ల్యాండ్ ఎట్లా అక్వైర్ చేస్తారు? మీరు ల్యాండ్ ఎందుకు అక్వైర్ చేసారో తెలియదు, ఎందుకు నోటీసులు ఇచ్చారో తెలియదు. ఎందుకు విత్‌డ్రా చేసుకుంటున్నారో తెలియకుండా వ్యవహారాలు చేయడం మంచి పద్ధతి కాదు. ఇది పూర్తిగా అవినీతి అక్రమాలకు తావు ఇస్తున్నట్లుగా వున్న కార్యక్రమం తప్ప మరొకటి కాదు. మా దగ్గర వట్టినాగుల పల్లి, గోపన్నపల్లి ప్రాంతాలలో మొదట్లో 439 ఎకరాలకు నోటీసులు ఇచ్చారు. ఆ తరువాత జీవో 111 క్రిందకు వస్తుంది, అది క్యాచ్‌మెంట్ ఏరియా క్రిందకు వస్తుందని లేటర్ స్టేజ్‌లో మా నోటీస్‌కు వచ్చిందని చెప్పి విత్‌డ్రా చేసుకున్నారు. విత్‌డ్రా చేసుకున్న తరువాత కొంతమంది పెద్దలు వెళ్లి ఆ ల్యాండ్‌ను కొనేసారు. కొనుక్కున్న తరువాత జీవో 111 నుంచి ఎగ్జెంప్షన్స్ కోసం ప్రయత్నం మొదలు పెట్టారు. దానిని కూడా క్లారిఫై చేయాలి.

ఈ విధంగా ఎన్ని ఎగ్జెంప్షన్స్ ఇచ్చారు? ఇంకా ఎన్ని ఎగ్జెంప్షన్స్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు? ఈ హౌజ్ అయిపోయిన తరువాత మీరు ఇంకా ఎన్ని ఎగ్జెంప్షన్స్ ఇవ్వబోతున్నారు? ఈ విషయాలన్నీ చెప్పాలి. మీరు మొత్తం అలైన్‌మెంట్ మార్చిన తరువాత, నోటీసులు ఇచ్చిన తరువాత ల్యాండ్ ట్రాన్‌జాక్షన్స్ ఎవరికోసం మారాయి? మీరు ఒరిజినల్‌గా ఇచ్చిన భూముల సర్వే నంబర్స్ ఈ రోజు ఎవరి చేతుల్లో వున్నాయి? మరి రిజిస్ట్రేషన్స్ చేసుకున్న వారి పరిస్థితి ఏమిటి? ఆ తరువాత జరిగిన డెవలప్‌మెంట్స్ సంగతి ఏమిటి? అవన్నీ కూడా ఈ ప్రభుత్వం ఎక్స్‌ప్లెయిన్ చేయాలి. You are losing the Land Acquisition Act. కరప్షన్ కోసం, మీ వారికి మీరు ఫేవర్ చేసుకోడానికి, గ్యాంగ్‌స్టర్స్ కొంత మందితో ఈ విధంగా కార్యక్రమాలను చేయడం జరుగుతోందనేది నా ఎలిగేషన్. With all proof, we can show it to you.

అసలు ల్యాండ్స్ ఎందుకు ఇస్తున్నారు, ఎందుకు మారుస్తున్నారు అనే వాటికి అన్నిటికీ సమాధానం చెప్పాలి. ఫైనల్‌గా నేను కొన్ని డిమాండ్స్ చేయబోతున్నాను. మీరు వున్న ల్యాండ్స్‌కు ఆక్షన్స్ పెడుతున్నారు. మేము ఆ రోజులలో అనుకున్నది, ఎక్కడైతే కాపాడజాలమో, అటువంటి భూములకు ఆక్షన్ పెట్టాలి, మిగతా భూములను ఇన్‌స్టిట్యూషన్స్‌కు, ఇంకా మిగిలిన వాటికీ ఇవ్వాలని అనుకున్నాము. నా నియోజకవర్గంలో 3 మునిసిపాలిటిలు వున్నాయి. ఇక్కడ మనకు కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా, ఇష్టం వచ్చినట్లుగా సెటిల్‌మెంట్స్ వచ్చాయి. అక్కడ

మినిమమ్ నీడ్స్‌కు కూడా స్థలాలు లేదు. దానిపైన కొన్ని విధాలుగా అక్కడ వున్న కొద్ది ల్యాండ్స్‌ను ఆయా ప్రాంతాలలోని మునిసిపాలిటీలకు హాండోవర్ చేసాము. ల్యాండ్ వేల్యూ విపరీతంగా పెరిగిపోతోంది.

నా నియోజక వర్గంలో 50,000 మంది జనాభా వున్న గ్రామ పంచాయతీ ఒకటుంది. కరీంనగర్, శ్రీకాకుళం, వరంగల్లు, ప్రకాశం మొదలైన జిల్లాల నుంచి బ్రతుకు తెరువు కోసం అక్కడకు వచ్చిన జనాభా వున్నారు. వారి కోసం మేము ధర్నా చేసాము. 25000 మందికి పట్టాలు కూడా ఇచ్చారు. మీరు అనవచ్చు, అందులో చాలా వరకూ బోగస్ వున్నాయని. మీము ఇచ్చింది మీకు నచ్చకపోతే మీరు వెరిఫై చేయండి, అందులో బోగస్ వుంటే తొలగించండి. ఆ తరువాత ఫిజికల్‌గా పేదవారు ఎవరైతే గుడిసెలలో వున్నారో, వారికి ఇవ్వండి. అదేమీ చేయకుండా వున్న ల్యాండ్స్ అన్నీ అమ్మేసి, వారిని అక్కడ నుంచి బలవంతంగా తొలగించడం ఎంతవరకూ సమజసంగా వుందో ప్రభుత్వం ఆలోచించలని కోరుతున్నాను.

ఖచ్చితంగా పేదవారికి, పబ్లిక్ పర్పస్‌కు, ఇన్‌స్టిట్యూషన్ల పర్పస్‌కు మీరు కంప్లీట్‌గా రిజర్వ్ చేసిన తరువాతనే అదర్ ఇష్యూస్‌లోకి వెళ్లాలి తప్ప మరొక విధంగా చేయకూడదని మీ దృష్టికి తీసుకువస్తూ, అంతవరకూ ల్యాండ్ అక్విజిషన్ నిలుపుదల చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఈరోజు రింగ్ రోడ్‌లో భూములు కోల్పోయిన వారి పరిస్థితి ఏ విధంగా వుందో ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. ఒక అన్నగారికి 2 ఎకరాల భూమి వుంటే, మొత్తం భూమి రింగ్ రోడ్డులో పోయింది. ఆయనగారి తమ్ముడు ల్యాండ్ దానికి ప్రక్కనే వుంది కాని అది పోలేదు. భూమి కోల్పోయిన అన్న గారికి ల్యాండ్ కాంపెన్సేషన్ రూ. 5 లక్షలో, రూ. 10 లక్షలో ఇస్తామని అంటున్నారు కాని ఇంకా తేలలేదు. ఆ ప్రక్కనే వున్న తమ్ముడు ల్యాండ్ రూ. 50 లక్షలు, రూ. 60 లక్షలు మేరకు విలువ పెరిగింది. సరౌండింగ్ ఏరియాలో వున్న వారు బాగు పడుతున్నారు, స్పెసిఫిక్‌గా రింగ్ రోడ్‌లో భూములు కోల్పోయిన వారికి 3 లక్షలు, 4 లక్షలు ఇస్తామంటే ఎట్లా? ఎ.పి.ఐ.ఐ.సి.లో ల్యాండ్ కోల్పోయిన వారికి కూడా 3 లక్షలు, 4 లక్షలు ఇస్తామంటే ఎట్లా? వారి పరిస్థితి ఏమిటి?

గవర్నమెంట్ ల్యాండ్ మనకు హైదరాబాదులో అవైలబుల్‌గా వున్నాయి. కాబట్టి ల్యాండ్ టు ల్యాండ్ ప్రకారం, ఒక ఎకరం కోల్పోయిన వారికి వేరొక చోట ఒక ఎకరం ఇవ్వండి. ఆ విధంగా మీరు ల్యాండ్ టు ల్యాండ్ ఇస్తే, ఒక్క పైసా కూడా నష్ట పరిహారం ఇవ్వనక్కర లేదు. జిల్లాలో భూములు కోల్పోయిన వారిని నేను ఒప్పిస్తాను. భూములు కోల్పోయిన వారు నష్టపోకుండా చూడాలని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. రింగ్ రోడ్ మొత్తానికి 300 ఫీట్లు సరిపోతుందని నేను ఖచ్చితంగా చెప్పగలను. మీరు ఎక్స్‌పర్ట్‌లతో కూర్చుని ఆలోచించిన తరువాతనే నిర్ణయం తీసుకోండి. The railway line is nothing but a foolish idea. అది ఏ మాత్రమూ ఆలోచన లేని ఐడియా. దానిని విత్‌డ్రా చేసుకుంటే మీకు 25 శాతం ల్యాండ్ అవసరం లేకుండా పోతుంది. మీరు రైతులను ఇబ్బంది పెట్టనక్కర లేదు. దానిపైన ఇమ్మీడియట్‌గా ఆలోచన చేయండి. అదే విధంగా అలైన్‌మెంట్స్ అన్నీ మార్చారు, అందుకు కారణాలు ఏమిటో చెప్పాలి. అసలు ఒరిజినల్‌గా

వున్న రింగ్ రోడ్‌ను మీరు ఎందుకు ముందుకు తీసుకొచ్చారు?

దానికి ఒపీనియన్స్ ఎట్లా వచ్చాయి? ఆ విధంగా మార్చడానికి మీరు ఏ ఎక్స్‌పర్ట్‌లతో కమిటీని వేసారు? వాటికి సంబంధించిన రికార్డులను మీ ముందర పెట్టమనండి. ఆల్ పార్టీ మీటింగ్ పెట్టమనండి, అందులో మొత్తం రికార్డులు చూపించమనండి. అదే విధంగా ఈ భూములు ఎవరెవరి చేతులు మారిందీ వాటికి సంబంధించిన అన్ని వివరాలనూ రిజిస్ట్రార్ ఆఫీస్ నుంచి తెప్పించండి. తెప్పించుకున్న సమాచారాన్ని అన్ని రాజకీయ పార్టీలకూ అందజేయాలని డిమాండ్ చేస్తున్నాను.

ఇక అసైన్డ్ ల్యాండ్స్. పేదవారికిచ్చిన అసైన్డ్ ల్యాండ్స్‌ను కంప్లీట్‌గా తీసుకుని పోతున్నారు. మా దగ్గర " ఫాబ్ సిటీ " వస్తోంది. అక్కడ చెన్నాయ్‌గూడా వద్ద ఒక టెంపుల్ వుంది. అక్కడ 800 ఎకరాలను ప్రభుత్వం వారు తీసేసుకున్నారు. లోపలకు వెళ్లడానికి కూడా భయపడేటంత అడవి. పేద వారు వ్యవసాయం చేసుకునే వారు. అక్కడకు పోలీసులు వచ్చి ఏమీ చెప్పకుండా అక్కడున్న వారిని తరిమివేసి భూమిని హాండోవర్ చేసుకోవడం మొదలు పెట్టారు. అక్కడ వున్న అసైన్డ్ ల్యాండ్స్‌లో పేదవారికి కొందరికి పట్టాలు ఇచ్చాము, పట్టాలు లేకుండా వ్యవసాయం చేసుకుంటున్న వారు కూడా చాలా మంది వున్నారు. మేము కొందరికి అపెరల్ పార్క్ దగ్గర ల్యాండ్స్‌కు సంబంధించి కాంపెన్సేషన్ ఇప్పించాము, కొందరికి ఎయిర్‌పోర్ట్ దగ్గర ల్యాండ్స్‌కు సంబంధించి కాంపెన్సేషన్ ఇప్పించాము. కొంతమందికి బయోటెక్నాలజీ పార్క్ దగ్గర ల్యాండ్స్‌కు ఇప్పించాము.

కాబట్టి మీరు ఆ పేద ప్రజలను ఏమి చేయదలచుకున్నారు? వారి పరిస్థితి ఏమిటి? **పట్టాలు లేకుండా వున్న భూమిని, రింగ్ రోడ్డులో కోల్పోయిన వారి పరిస్థితి ఏమిటి, ఎ.పి.ఐ.ఐ.సి.లో భూములు కోల్పోయిన వారి పరిస్థితి ఏమిటి? వారికి నష్ట పరిహారం ఏవిధంగా ఇవ్వబోతున్నారు?** ఆ రోజున మేము 50 శాతం ఇస్తామని ఒప్పించాము, మీరు కూడా అదే విధంగా ఇవ్వాలి. అవైలబుల్ ల్యాండ్ వుంటే, ల్యాండ్ టు ల్యాండ్ ఇస్తే బాగుంటుందని కూడా గవర్నమెంట్‌కు సూచిస్తున్నాను.

అధ్యక్షా, నేను గవర్నమెంట్‌ను రిక్వెస్ట్ చేసేది మీరు డెవలప్ చేస్తే, ఆ డెవలప్‌మెంట్ ఫలితాలు పేద వారికి అందేలా చర్యలు తీసుకోండి. ఎక్కడా వాటర్ అవైలబుల్‌గా లేక పేద రైతులు గడ్డి, పాలు అమ్ముకుంటున్న పరిస్థితులలో వారికి ఇప్పుడు కాస్త ఆశలు చిగురిస్తున్న దశలో గొడ్డలి పెట్టులాగా వారి భూములను బలవంతంగా తీసుకుని బయలకు పంపించివేయకుండా వారికి నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతున్నాను. జరిగిన అవకతవకలు అన్నిటికి సంబంధించిన సమాచారాన్ని మా ముందర పెట్టాలని, అన్ని పొరపాట్లనూ సరి చేయాలని కోరుతున్నాను. అదే విధంగా మీ వద్ద ఏమైనా టెక్నికల్ ఒపీనియన్స్ వుంటే వాటిని సభ ముందర పెట్టాలని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మేడం స్పీకర్, పార్టీ వేసిన అఫిడివెట్‌లో కోర్టులో జరిగిన అఫిడవిట్ మీరు వినదలచుకుంటే మాకు టైం ఇవ్వండి. But this is not fair. ఎందుకంటే కొన్ని కాంట్రవర్సీ అవుతున్నాయి టైం సరిపోవడం లేదని నేను ఊరుకున్నాను. ఎన్ని విధాలుగా వీరు ఫేవర్ చేయడం, ఎక్కడెక్కడ ఎవరు మార్చారు? ఎవరెవరు దీనిలో ఉన్నారు? ఎవరు ఎంత ల్యాండు కొన్నారు? ఎవరు దీని వెనుక ఉన్నారు? వ్యక్తుల పేర్లతో సహా ఉన్న అఫిడవిట్ నా దగ్గర ఒకటి ఉంది. The appeal has been dismissed. We will also read it out. ఏ విధంగా ఒక సంస్థను పట్టుకుని మీరు వాళ్లు వేసిన అఫిడవిట్ కౌంటరుకు వెళ్ల వలసిన అఫిడవిట్ అని పేరు చెప్పకుండా మీరు వాళ్లు వేసిన దానిని ఈ విధంగా చదవడం..... మాకు మీరు అవకాశం ఇవ్వండి. మేము కూడా రీడౌట్ చేస్తాము. ఎన్ని నేరాలు చేశారో, ఏ విధంగా ఫేవర్ చేశారో ఇది ఏ విధంగా తీసుకు వెళ్లారో, ఇందులో జరిగిన అవకతవకలు, అవినీతి, అక్రమాలు అన్నీ..

# బలహీన వర్గాల ఇళ్ళ నిర్మాణం

6-11- 2007

అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న . ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం దీని గురించి చాలా ప్రచారం చేస్తూ ఉంది. ఈనాడు ఈ హౌసింగ్ స్కీమ్‌ను చేయాలని చాలా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నది. యుద్ధ ప్రాతిపదికన మేము లక్షలాది ఇళ్లు కట్టిస్తామని ప్రతి రోజూ చెబుతున్నారు. సరే, అయితే ఈ విధంగా చేయడం ఎంతవరకురకు సమంజం? డిపార్ట్‌మెంటల్‌గా ఏ విధంగా ఫెసిలిటీస్ కల్పించగలదన్న ఆలోచన లేనటువంటి పరిస్థితిలో వారు ముందుకు పోతున్నారు. తర్వాత దాని గురించి డిస్కషను చేస్తాము. ఈ రోజు మంత్రి గారు తమ జవాబులో వి.డి.సి. ప్రోగ్రాం అని చెప్పారు. అంటే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో ఇంతవరకూ ఏ ప్రభుత్వమూ చేయని విధంగా ఈ స్కీమ్‌ను ప్రకటించింది. ఆ స్కీం చూస్తే నిజంగా ఆశ్చర్యం వేస్తుంది. వారు అందులో చెప్పింది ఎవరైనా పన్నులు కట్టే వారుంటే, లేక పోతే ఇంకో విధంగా వారు ఇళ్లు కట్టేటువంటివి, లేదా ఏదైనా పద్ధతిలో కార్యక్రమాలు చేయడంలో అవినీతి చేసి ఉంటే, లేదా దొంగతనం చేసి ఉంటే వాటిని మేము తప్పు చేశాము, లేదా దొంగతనం చేశామని, మోసం చేశామని వాలంటరీగా వారికి వారు ముందుకు వచ్చి ప్రభుత్వం ముందు ఒప్పుకుంటే, ప్రభుత్వం అలాంటి వారిని క్షమిస్తుందట. వారికి శిక్ష మాఫీ చేస్తామని చెబుతున్నారు. ఇలాంటిది ఈ రాష్ట్రంలోనే కాదు, దేశ చరిత్రలోనే ఎక్కడా లేదు. ఇంతటి ఘనకార్యం చేసిన ప్రభుత్వం ఈ ప్రభుత్వమే. ఇలాంటి దొంగతనాలు, అవకతవకలను చేసిన వారు మాఫీ చేస్తాం అంటున్నారు. ఈ విధంగా చేయడం వల్ల ప్రజలలో దొంగతనాలు, లూటీలు, మోసాలు ఏవైనా సరే మనం

చేయవచ్చు తప్పు లేదు అన్నట్లుగా సందేశం వస్తోంది. వారు తాము తప్పు చేసినట్లుగా ప్రభుత్వం ముందు ఒప్పుకుంటే వారు మాఫీ చేస్తారన్న విధంగా ప్రజలలో ఆలోచన వస్తోంది. **ఒక చెడుకు ఆలంబనగా మేముంటాము అనే విధంగా, ఆ పద్ధతిలో ఈ ప్రభుత్వం ఒక జీవో జారీ చేసింది . ఆ జీవో ప్రకారం ఎవరైనా సరే ఏ విధమైన ఫ్రాడ్ అయినా చేయవచ్చు, చేసినా ఫర్వాలేదు అనుకుంటున్నారు.** ఫ్రాడ్ చేసినా ఒప్పుకుంటే వారికి తప్పు లేదు అనుకుంటున్నారు.

ఆ విధంగా ఫ్రాడ్ చేసినవి, మార్గదర్శక సూత్రాల ప్రకారం ఎగ్జిక్యూషన్ చేయనివి మొత్తం 89,438 కేసులు ఉన్నట్లుగా ప్రభుత్వం ముందుకు వచ్చాయని మంత్రి గారు అంటున్నారు. కానీ అలాంటి కేసుల్లో 20 శాతం కూడా ప్రభుత్వం ముందుకు రాలేదు. తాము తప్పు చేసినట్లుగా ఒప్పుకున్నటువంటివి కేసులు నిజంగా 20 శాతం కూడా రాలేదు. ఆ మాట నేను ఖచ్చితంగా చెబుతాను. నా వద్ద ఫిగర్సు కూడా ఉన్నాయి . అలాగే, క్యాటగారికల్‌గా మంజూరు రద్దు చేయడానికి సంబంధించినవి, చెల్లించిన పైకాన్ని వసూలు చేయడానికి చర్యలు తీసుకోవడంలో కూడా 30 శాతం కేసులలో కూడా అవకతవకలను క్రమబద్ధం చేయడం జరగలేదని నేను మనవి చేస్తున్నాను. అర్హులైన వారికి మంజూరు చేయలేదని కూడా నేను ఖచ్చితంగా చెప్పగలను. ఈ విధంగా మోసం చేసే వారికి ఇవ్వడం ద్వారాను, అర్హులకు ఇవ్వక పోవడం మూలంగాను అనేక విధాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ విషయమై మంత్రిగారు స్పష్టంగా చెప్పాల్సిందిగా తమ ద్వారా కోరుతున్నాను. వారికున్న సమాచారం ప్రకారం ఈ విధంగా ఎగ్జిక్యూట్ చేయడంలో ఏఏ ప్రాంతాలలో ఎవరికి ఇచ్చారో వారు తెలియజేయాలని కోరుతున్నాను.

అలాగే , ప్లింత్ ఏరియా ఉండాల్సిన దానికన్నా ఎక్కువగా ఉండటం, రెండు కంటే ఎక్కువ ఇళ్లను కలిపి ఒకటిగా చేయడం వంటి అవకతవకలను, డీవియేషన్సును గుర్తించిన కేసులు ఎన్ని ఉన్నాయో, డిస్క్లోజ్ చేసిన వారు ఎంతమంది ఉన్నారో ఆ సంఖ్యను మంత్రి గారు మాకు తెలియజేయాలి. ఈ విధంగా అవకతవకలు కలిగి ఉన్నా కూడా, ఆ వ్యక్తులు ప్రభుత్వం ముందు వాటిని ఒప్పుకుంటే ప్రభుత్వం మాఫీ చేస్తుందన్న ధైర్యాన్ని ప్రజలలో ఈ జీవో ద్వారా ప్రభుత్వం వారు కలుగజేస్తున్నారు. అంటే ఆ విధంగా వారు అవినీతిని ప్రోత్సహిస్తున్నారు. అటువంటి సమాచారం ప్రభుత్వానికి తెలుపుతూ ఎంతమంది ముందుకు వచ్చారు? అలాంటి వారిపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది? తెలియజేయాలి.

నిజానికి ప్రభుత్వం ఇలాంటి అవకతవకలకు పాల్పడిన పెద్ద వారిని వదలివేసి చిన్న చిన్న ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నది. ఈ విధంగా ఎంతమంది క్రిమినల్స్‌ను ప్రభుత్వం గుర్తించింది? అలాంటి వారిపై ఏ విధమైన చర్యలు తీసుకుంది? ప్రభుత్వ ఖజానాకు మోసం తెచ్చిన వారిపై ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందో మంత్రి గారు స్పష్టంగా చెప్పాలి.

నాకు తెలిసి కొన్ని చోట్ల సిమెంటు గోదాములు ప్రభుత్వం వారు ఇచ్చారు. నాలుగే నాలుగు ఇళ్లు ఉన్న వాళ్లు తమ ఇళ్లను సిమెంటు గోదాములుగా ఇచ్చారు. ఒక వ్యక్తి నాలుగు పేర్లమీద ఇళ్లను ఏర్పరచుకుని, ఇందిరమ్మ పథకం నిమిత్తం సిమెంటు గోదాముల కోసం దానిని ఇవ్వడం

జనరిగింది. మా జిల్లాలో 10 సంవత్సరాల క్రితం కట్టుకున్న ఇంటిని ఈ రోజు చూపుతున్నారు. ఆ విధంగా ప్రజా ధనాన్ని అక్రమంగా చూపుతున్నారు. ఈ విధంగా కొన్ని వందల ఇళ్లు కలెక్షన్సు లేకుండా కట్టినవి ఉన్నాయి. అంజిరెడ్డి తదితరులు ఆ విధంగా చేశారు. మంత్రి గారు ఈ విషయమై స్పష్టంగా అసలు ఫస్ట్ రికవరీ ఎంతో చెప్పండి. అమౌంటు రికవరీలో డిస్క్లోజర్సు మీ రివ్యూలో ఎన్ని ఉన్నాయో తెలియజేయండి. మంత్రి గారు రూ. 142 కోట్లు అని చెబుతున్నారు. వారు చెప్పింది ఏమాత్రం సరికాదు. వారు చెప్పిన దానికి నాలుగింతలు జరిగిందని మా ఆరోపణ. ఆ విషయం మంత్రి గారిని చెప్పవలసిందిగా మేం డిమాండు చేస్తున్నాము.

స్పీకర్ సార్, మంత్రిగారు మాట్లాడుతూ ఇది పొలిటికల్ కాదని చెబుతున్నారు. ఈ గృహ నిర్మాణ కార్యక్రమం అనేది మీరు కొత్తగా కనుక్కున్నది కాదు. స్వర్గీయ పెద్దలు ఎన్.టి. రామారావు గారు స్టార్ట్ చేశారు. ఆ రోజు నుండి మా ప్రభుత్వ కాలంలో ముప్పై ఎనిమిది లక్షల ఇళ్లు కట్టించింది వాస్తవం కాదా? ఆ ముప్పై ఎనిమిది లక్షల ఇళ్లు పచ్చరంగు వేసుకోమనో, లేక మా గుర్తు వేసుకోమనో చెప్పలేదు. ఈరోజు కాంగ్రెస్ గుర్తు వేసుకుంటే తప్ప బిల్లు ఇవ్వమని చెబుతున్నారు. ఇందిరాగాంధి ఫోటోలు పెట్టుకోవాలని అంటున్నారు. ఇందిరాగాంధి ఫోటోలు ఎందుకండి, పేదల కోసం కృషి చేసిన అంబేద్కర్ వంటి మహానుభావుల ఫోటోలు పెట్టుకోమనండి. ఇందిరా గాంధి ఫోటోలో, మీ ఫోటోలో లేక మీ పార్టీ రంగులో వేసుకుంటునే బిల్లులు ఇస్తామని ఏ రకంగా మాట్లాడుతున్నారు?

# హైదరాబాద్ పొల్యూషన్‌పై

10-3- 2005

స్పీకర్ సర్, పొల్యూషన్‌పై హైదరాబాద్ మరియు సరౌండింగ్ ఏరియాస్‌లో రెండు విషయాల్లో ఇబ్బంది ఉన్నది. మిత్రులు అక్బరుద్దీన్‌గారు చెప్పినట్లు ఇండస్ట్రియల్ పొల్యూషన్ విపరీతంగా ఉన్నది. మా నియోజకవర్గ సరౌండింగ్ ఏరియాస్‌లో అయితే రాత్రి పది, పదకొండు గంటల తరువాత గాలిలోకి వదిలిపెట్టే రసాయనిక పదార్థం మూలంగా టోటల్‌గా ఆ ఏరియాస్ అంతటిలో చాలా స్మెల్ రావటం, ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడటం కంటిన్యూవస్‌గా జరుగుతున్న వ్యవహారం. ఎప్పుడైనా గొడవచేస్తే, లోకల్ రెసిస్టెన్స్ వస్తే నాలుగైదు రోజులు అపుతారు. తరువాత మరలా కంటిన్యూ అవుతుంది. హైదరాబాద్‌లో సౌండ్ పొల్యూషన్ విపరీతంగా పెరిగిపోతోంది. దానిపైన కూడా ప్రభుత్వం ఆలోచించాలి. ఆల్రెడీ సుప్రీంకోర్టు యొక్క ఆదేశాలు కూడా ఉన్నప్పటికీ ఇక్కడ మనం సరిగా రెస్పాండ్ కావటం లేదు. సౌండ్ పొల్యూషన్ విషయానికొస్తే వెహికిల్స్‌నుండి వచ్చే సౌండ్‌తోపాటు మందిరాలపైన పెట్టే మైక్స్ వల్ల కూడా విపరీతంగా సౌండ్ వస్తోంది. దానివల్ల ఈ ప్రాబ్లమ్ ఇంకా ఎక్కువగా పెరిగిపోతోంది. దీనిపై ఏదైనా స్పెసిఫిక్‌గా యాక్షన్‌ప్లాన్ ప్రిపేర్‌చేశారా? హైదరాబాద్ సిటి సరౌండింగ్ ఏరియాస్‌లో ఈ పరిస్థితి రోజురోజుకు పెరిగిపోతోంది. దీనిపై స్పెసిఫిక్‌గా ఏదైనా ప్రోగ్రామ్ తీసుకోబోతున్నారా? ఏవైనా ఏరియాస్ ఐడెంటిపై చేశారా? ఈ ముప్పును ఏ విధంగా తప్పించాలని ప్రభుత్వం భావిస్తోంది? దీనిపై సబ్‌కమిటి గతంలో ఉన్నది. దీనిని పరిశీలించి కార్యాచరణ ప్రణాళికను సిద్ధంచేసి అమలుచేయాలి.

స్పీకర్ గారూ, అనేక సందర్భాలలో ఈ సభలో ఏదైనా జరిగినప్పుడు తమరు సలహాలిస్తుంటారు, మందలిస్తుంటారు. మేము అడిగిన క్వశ్చన్ ఏమిటండీ? మంత్రి గారు ఏమి

జవాబు చెబుతున్నారండీ? మేము సౌండ్ పొల్యూషన్ గురించి అడిగితే ఈ సభలోనే సౌండ్ పొల్యూషన్ వుంటే మనం కంట్రోల్ చేయలేకపోతున్నాము. ఔట్‌సైడ్ పొల్యూషన్‌ను ఏ విధంగా కంట్రోల్ చేస్తామనే మాట చెబుతున్నారు. You have to pull this kind of answer sir. మేమడిగిన క్వశ్చన్‌కు తగిన సమాధానంతో మంత్రి గారు ప్రిపేర్డ్‌గా లేకపోతే జవాబు లేదని చెప్పాలి.

అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌లో చాలా క్వశ్చన్స్ వస్తాయి. రిలేటెడ్‌గా అడుగుతుంటాము. కొన్ని అన్ రిలేటెడ్‌గా కూడా అడుగుతుంటాము. టైం లోపల మినిస్టర్స్ అనే వాళ్లు In case specificగా ఉంటే ఫరవాలేదు. స్పెసిఫిక్‌గా మా దగ్గర లేదు, మీరు సౌండ్ పొల్యూషన్ గురించి అడిగారు కాబట్టి మా దగ్గర సమాచారం లేదు కాబట్టి తెప్పించుకుంటామనవచ్చు లేదంటే ఇంకొక రకంగా ఉంటే ఏదైనా చెప్పుకోవచ్చు. మీరు అన్నట్లు ఏదైనా హాస్యాస్పదంగా ఉంటే ఏదైనా ఒక వర్డ్ చెప్పవచ్చు. మేము అడిగినటువంటి క్వశ్చన్‌ను అండర్‌మైన్ చేసారని మేము అబ్జక్షన్ చేసాము. సి.యం గారు చెప్పిన విషయం మంత్రి గారు చెప్పి ఉంటే మాకు అభ్యంతరం ఉండేది కాదు. అసలు ఆయనే వాళ్ల మంత్రులకు ఈ విధంగా కాదని చెప్పుకునేది వదిలిపెట్టి మమ్మల్ని మందలించడం ఏమిటి? మీరు ఏమి అడుగుతున్నారు, నువ్వు కూడా మంత్రి పదవి చేసావు అంటున్నారు. అసలు ఇర్రెస్పాన్సిబుల్ మినిస్టర్స్‌ని పెట్టుకొని ఆయన సఫర్ అవుతూ (అంతరాయం)

# డీ లిమిటేషన్‌పై చర్చ

14-3-2005

అధ్యక్షా, మున్సిపాలిటీలను ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అయోమయంలో పడేస్తున్నారు. రావలసినటువంటి గ్రాంట్స్ సరిగ్గా రిలీజ్ కావడం లేదు. ఎపిఎస్‌పి ప్రాజెక్టు టోటల్‌గా గ్రాంట్. ఏపిఎస్‌పి ప్రాజెక్టులో రివాల్వింగ్ ఫండ్ క్రింద కొంత డబ్బు మనం పెట్టుకున్నాము. అక్కడ వర్క్స్ చెయ్యగానే ఇమ్మీడియేట్‌గా స్టేట్ గవర్నమెంట్ డబ్బు ఖర్చు పెట్టాలి. తరువాత మనం రీయింబర్స్‌మెంట్ చేసుకుంటాము. 80, 90 కోట్ల రూపాయల వర్క్స్ జరుగుతున్నాయి రాష్ట్రంలో, కాని వీళ్లు డబ్బు రిలీజ్ చెయ్యడం లేదు. దాని మూలంగా వర్క్స్ అన్నీ ఆగిపోయాయి. ప్రపంచ బ్యాంక్ ఎయిడ్ క్రింద వర్క్స్ చేసుకోమన్నారు. వాళ్లు వర్క్స్ చేసుకున్నారు కాని వీళ్లు డబ్బు రిలీజ్ చెయ్యలేదు. ఈ విధంగా ఫండ్స్ లేకుండా ఇబ్బంది పడుతున్నారు. 74 అమెండ్‌మెంట్ క్లాజ్ 234 ప్రకారం ఎట్టి పరిస్థితులలో కూడా 5 ఇయర్స్‌లో కంపల్సరీగా మున్సిపాలిటీలకు ఎలక్షన్స్ పెట్టాలి. డ్యూ డేట్ కూడా వీళ్లకి తెలుసు. అలాంటి సందర్భంలో దానికి కావలసిన ఏర్పాట్లు చేసుకొని ఎన్నికలు పెట్టవలసిన బాధ్యత స్టేట్ ఎలక్షన్ కమీషన్‌కు ఉంది. దానికి వీళ్లు సహకరించాలి. ఇంతవరకు డీలిమిటేషన్ ప్రకారం జరగలేదు, రిజర్వేషన్స్ ఫైనలైజ్ చెయ్యలేదు, బిసిల యొక్క జనాభాను కనుక్కున్న పాపాన వాళ్లు పోలేదు. ఇది కావాలని డెలిబిరేట్‌గా ఎలక్షన్ పెట్టకూడదనే దురుద్దేశంతో దీనిని పోస్ట్ పోన్ చేస్తున్నారు. డ్యూ డేట్ తెలిసి కూడా ఎందుకు చెయ్యలేదని మంత్రి గారిని అడుగుతున్నాను. ఒక వేళ డ్యూ డేట్ తెలియకుండా ఉంటే అది వేరే విషయం. టర్మ్ కంప్లీట్ అవుతున్నప్పుడు ప్రిపరేటరీ వర్క్ అంతా కంప్లీట్ చేసుకొని by the time నెక్స్ట్ బాడీ కోసం ఎలక్షన్ పెట్టవలసిన బాధ్యత కూడా మీకు ఉండాలి. ఇంతవరకు దీంట్లో రోజుకొక స్టేట్‌మెంట్ ఇచ్చుకుంటూ కన్‌ఫ్యూజ్ చేసుకుంటూ... దానిపై ఎలాంటి చర్య తీసుకోకుండా మొత్తం కాన్స్‌టిట్యూషనల్ అమెండ్‌మెంట్‌నే నిర్వీర్యం చేసే పరిస్థితికి తీసుకొస్తున్నారు. ఇమ్మీడియేట్‌గా ఎలక్షన్ పెట్టాలి, దీనికి మీరు బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉంది. డేట్ కూడా ప్రకటించాలని కోరుతున్నాను.

# హైదరాబాద్ మెట్రో

17-3-2005

స్పీకర్ సర్, గత ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టు ఫైనలైజేషను కోసం సబ్ కమిటీ వేశారు. నేను ఛైర్మన్‌గా ఉన్నాను. డిటెయిల్స్ వర్కవుట్ చేసి, శ్రీధరన్ గారిని ఢిల్లీ మెట్రో నుంచి పిలిపించి ఫాస్టుగా ఎప్పుడూ జరగనంత వేగంగా ట్రాఫిక్ మీద సర్వే చేయించడం జరిగింది. హైదరాబాద్ ట్రాఫిక్ చాలా పెరిగిపోతోంది. దీనికి తప్పనిసరిగా మెట్రో ట్రెయిన్ ఉంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతో డీటెయిల్డు సర్వే చేయించడం, శ్రీధరన్ గారు సర్వే చేయడమే కాకుండా ప్రాజెక్టు ఎగ్జిక్యూషన్‌కి కూడా కావలసిన డ్రిల్లింగ్, సాయిల్ కండిషన్సు కూడా చూసి వున్నారని మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అన్నీ కంప్లీట్ అయిపోయాయి. కనుక ఎగ్జిక్యూషన్ చేయడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బడ్జెటులో పెట్టారు. గత ప్రభుత్వం కూడా కొంత ఫైనాన్సు చేస్తామని ఒప్పుకున్నారు. అంతే కాకుండా కొంత ఎక్స్‌టర్నల్ ఎయిడ్ జపాన్ ఏజెన్సీస్, మిగతా ఏజెన్సీస్ కూడా ఈ ప్రాజెక్టు కోసం ముందుకు వచ్చారు. దీనిని ఫాస్టుగా గ్రౌండ్ చేయడానికి హైదరాబాదులో ఫీజిబిలిటీ ఉంది. కాకపోతే, 2 రూట్సు చెప్పారు. మియాపూర్ నుంచి వనస్థలిపురం వరకు, సికిందరాబాదు నుంచి ఫలక్‌నామా అనుకుంటే టన్నెల్ వేయాలి. ఫీజిబిలిటీ వర్కవుట్ చేయడానికి అక్కడ డిలే అయితే, ఈ ప్రాజెక్టు మాత్రం తీసుకోడానికి ప్రిపరేషను జరిగింది. న్యూ ఏర్‌పోర్టును కనెక్టు చేస్తూ, సర్వే చేయమని చెప్పాము. అది కూడా ఆల్‌మోస్ట్ ఒక స్టేజికి వచ్చింది. సెంట్రల్ గవర్నమెంటు కూడా దాదాపు రూ. 6వేల కోట్లు ఈ హైదరాబాద్ సిటీకి పెట్టారు. ఈ సిటీని కూడా ఇన్‌క్లూడ్ చేశారు. శ్రీధరన్ గారి రిపోర్టులు అన్నీ కూడా ఉన్నాయి. కనుక మీరు దీనిని గ్రౌండ్ చేయడానికి గౌ. ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని రివ్యూ చేసి, వెంటబడితే గాని

కాదని మనవి చేస్తున్నాను. లేకపోతే ఆ డబ్బు బెంగుళూరుకు డైవర్టు చేస్తారు. కనుక దయచేసి, ఎప్పటిలోగా దీనిని గ్రౌండ్ చేస్తారు? ఫీజిబిలిటీ రిపోర్టులున్నాయి. కావాలంటే దీని వల్ల బెనిఫిట్ ఉన్న సిటీ మరియు రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలను పిలిపించండి. టోటల్ రిపోర్టులు ఉన్నాయి. ఎక్కడ స్టేషన్లు రావాలి, ఎంత ట్రాఫిక్ వస్తుంది అనేవి కంప్లీట్ రిపోర్టులు ఉన్నాయి. దీనిని గ్రౌండ్ చేయడానికి ఎప్పటిలోగా తీసుకుంటారు?

స్పీకర్ సర్, ఇది చాలా ఇంపార్టెంట్ ప్రాజెక్ట్. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడే వున్నారు, మంత్రిగారూ ఇక్కడే వున్నారు. మీరు ఆఫీసర్స్ కమిటీని వేసామని చెప్పారు. వారిని రెగ్యులర్‌గా మానిటర్ చేయకపోతే ఇందులో చాలా మినిస్ట్రీస్ వుంటాయి కాబట్టి దీనిని సరిగ్గా కోఆర్డినేట్ చేయకపోతే 5 ఏళ్లయినా ఇట్లానే వుంటుంది కాని, ఫైనల్‌గా ఏమీ జరగదు. గతంలో మా ప్రభుత్వం వున్నపుడు మేము డే టు డే పద్ధతిలో మానిటర్ చేసాము కాబట్టే ఇంత ఫాస్ట్‌గా ప్రాజక్ట్ ప్రిపరేషన్ జరిగింది. గతంలో ఏ గవర్నమెంట్ హయాంలోనూ అంత తొందరగా జరగలేదు. I am really proud of it.

అంత ఫాస్ట్‌గా సర్వేలు జరిగాయి. జనార్ధనరెడ్డి గారు చెప్పినట్లుగా ఎక్కడా పెద్దగా డిమాలిషన్స్ లేవు. వారు తప్పుదోవ పట్టిస్తున్నారు. కావాలంటే రిపోర్ట్ పెట్టించమనండి. అందరూ సిటీ శాసనసభ్యులం కూర్చుని మాట్లాడదాము. మరి హైదరాబాదు గురించి తెలియకుండానే మేము రిపోర్ట్స్ ప్రిపేర్ చేయించామా? హైదరాబాదు సిటీలో ఎటువంటి ప్రాబ్లమ్స్ వున్నాయో, ఎక్కడ ఏ బిల్డింగ్స్‌కు ఫౌండేషన్స్ ఏ విధంగా వున్నాయో, అవన్నీ థరోగా స్టడీ చేయించిన తరువాతనే, ఎటువంటి హర్డిల్స్ లేవని తేలిన తరువాతనే ప్రాజక్ట్ ప్రిపేర్ అయింది. Sridharan has got a lot of experience in it.

మీకు వున్న రేటింగ్స్‌లో వారు ఏమేమి ప్రాజెక్టులు ఎట్లా చేస్తారనే సందేహాలుంటే, మీరు కాంపిటీటివ్ బిడ్డింగ్‌కు పొండి. కాని మన దేశంలో ఎక్స్‌పర్టయిజ్ వుంది, ఆల్‌రెడీ ఎగ్జిక్యూట్ చేసారు. ఢిల్లీ మెట్రో రెయిల్ వారు స్టార్ట్ చేసారు, వారికి డెడ్ లైన్ కూడా ఇచ్చారు. అదే పద్ధతిలో చేయడానికి మన దగ్గర కూడా అవకాశం వుంది. కాబట్టి Put a deadline for it.

ఇక ఆఫీసర్స్ కమిటీ వేసామని అంటున్నారు. ఆఫీసర్స్‌కు ఇగో ప్రాబ్లమ్స్ ఎక్కువ. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ చెబితే రైల్వే వారు అంగీకరించరు, వారు చెబితే ఇంకొక డిపార్ట్‌మెంట్ వారు ఒప్పుకోరు. ఈ విషయాలకు సంబంధించి బాగా అనుభవం గల వొక ఆఫీసర్ వుండేవారు. He was co-ordinating. You call him. You make him a member in this. ఆయనను మళ్లీ రైల్వేవారు డెప్యుటేషన్ మీద తీసుకునిపోయారు. అందువల్ల ఆఫీసర్లు ఇంటరెస్ట్ బాగా వర్క్ చేస్తే తప్ప ఈ ప్రాజక్ట్ సకాలంలో పూర్తి కాదు కాబట్టి డెడ్ లైన్ పెట్టండి, టైమ్ బౌండ్ షెడ్యూల్ పెట్టండి, ఆ విధంగా అయితేనే పని జరుగుతుంది.

26-7-2004

# నగర పారిశుద్ధ్యం

స్పీకర్ గారు, హైదరాబాద్ సరౌండింగ్ ఏరియాలలో 10 మున్సిపాలిటీలు వున్నాయి. వీటికి డ్రైనేజీ సమస్య వుంది. దానికి ఒక సమగ్రమైన ప్రణాళిక చేయించాము. కొంత డబ్బు కూడా ఖర్చు పెట్టడం జరిగింది. మంత్రిగారిని మేము కోరేదేమిటంటే ఆ పది మున్సిపాలిటీలలోని డ్రైనేజి వ్యవస్థ మీద వారు కూడా తగిన విధంగా నిధులు ఈ సంవత్సరం కూడా కంటిన్యూ చెయ్యాలని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. సరౌండింగ్ ఏరియాలలో వున్న పది మున్సిపాలిటీలు చాలా వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఆ మున్సిపాలిటీలలో ఇప్పుడు వర్క్స్ జరిగాయి. వాటిని కంప్లీట్ చేయడానికి ఫండ్స్‌ను కంటిన్యూ చెయ్యాలని, కంప్లీట్ చెయ్యడానికి మీరింకా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని నేను మినిష్టరు గారిని కోరుతున్నాను.

ఇది చాలా జెన్యూన్ ప్రాబ్లం. కొన్ని వేల మందికి సంబంధించిన సమస్య. దీనిని టోటల్‌గా సర్వే చేశాం. అడ్మినిస్ట్రేషన్ పరంగా చూస్తే, ఇది రిక్రియేషన్ జోన్‌లోకి వచ్చింది. ఈ విషయమై గవర్నమెంట్ డెసిషన్ తీసుకొంటే సరిపోతుంది. ఈ విధంగా చాలా సందర్భాలలో డెసిషన్ తీసుకున్నారు. అలాగే, 515 జీ.ఓను చేయమని గఫూర్ గారు అన్నారు. అండర్ వాట్ జీ.ఓ అన్న సమస్య వచ్చింది. ప్రెజెంట్ జీ.ఓ. ను ఈ సమయం వరకు అని నిర్ణయించాలి. ఆ విధంగా వారికి ఒక టైం ఇస్తే బాగుంటుంది.

రిక్రియేషన్ జోన్ అయితే తేలిపోతుంది. దాని గురించి మీకు ఇవ్వడానికి ఇబ్బంది ఉండదు. అడ్మినిస్ట్రేషన్ చేయాలి. దీని మీద చాలా వర్కౌట్ చేయడం జరిగింది. ఇది జెన్యూన్

కాబట్టి, గవర్నమెంట్ రెకమెండ్ చేసింది. ఈ విషయాన్ని దయచేసి సింపతిటిక్‌గా చూసి, కొంత సమయం ఇచ్చి, టైం ఎక్స్‌టెన్డ్ చేసి చేయాలని, అప్పుడే సమస్య పరిష్కారం అవుతుందని తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారు హౌస్‌లో ఉన్నారు. ఒక గంట నుంచీ ఈ ప్రశ్న మీద డిబేట్ చేస్తున్నాము. దీనికి సంబంధించినంత వరకు గౌరవ మంత్రిగారు కూడా చెప్పారు. ఒక్కసారి ఆలోచించాలి. అక్కడ ఒక మంచి టూరిజం పాలసీ క్రింద గత ప్రభుత్వం రాష్ట్రంలో అదొక కోర్ ఏరియాగా ఐడింటిఫై చేసింది. కోర్ ఏరియాగా ఈ ప్రభుత్వ బడ్జెట్ స్పీచ్‌లో కూడా ఐడింటిఫై చేశారు. అయా రాష్ట్రాలలో ప్రభుత్వాలు టూరిజంను ఇంపార్టెంట్ ఏరియా క్రింద ఐడింటిఫై చేశారు. మేము కూడా అదే పద్ధతిలో భావించాము. ఐమ్యాక్స్ రావాలని అడ్వర్టయిజ్ చేసి ఇచ్చాము. రీసెంట్‌గా కూడా ఐమ్యాక్స్ కార్పొరేషన్ నుంచి ఒక ఎనౌన్స్‌మెంట్ వచ్చింది. ఎంటైర్ వరల్డ్‌లో హైదరాబాద్ ఈజ్ ది బెస్ట్ అని వారు కూడా సర్టిఫై చేశారు. అనుకున్న డబ్బు కంటే ఎక్కువ పెట్టారు. ఇంపార్టెంట్ సెంటర్ మనకు వచ్చింది. మంత్రిగారిని అడుగుతున్నాను. ఐమ్యాక్స్‌కే కాదు, మల్టీ కాంప్లెక్స్‌లకు కూడా మెట్రోపాలిటన్ సిటీ ఈ విధంగా ఎక్కడయినా కండిషన్స్ పెట్టారా? లేదా? ఇన్వెస్టిమెంట్స్, రావలసిన లేటెస్ట్ టెక్నాలజీని ఇన్‌వైట్ చెయ్యాలి. మనం పాలసీ మేకర్స్‌ము. లావాదేవీలలో తప్పు ఉంటే ఎంక్వయిరీ వెయ్యండి. గవర్నమెంట్ మీ చేతిలో ఉంది. అభ్యంతరం పెట్టము. Sir, every time this kind of debate that is going on in this House is misleading. రేపయినా మీరు కొన్ని డెసిషన్స్ తీసుకుంటారు. ప్రభుత్వం అన్న తరువాత కొన్ని డెసిషన్స్ తీసుకోవలసి వస్తుంది. ఆ విధంగా కొన్ని డెసిషన్స్ ఆనాడు గల ప్రభుత్వం తీసుకుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నారు. ప్రభుత్వం ఉంది. అనేక నిర్ణయాలు తీసుకున్నాము. నిజంగా పొరపాటు ఉంటే సరిచెయ్యండి. పొరపాటు ఉంటే తప్పకుండా బాధ్యుల మీద యాక్షన్ తీసుకోండి. వద్దనము. కానీ అనవసరంగా పొలిటిసైజ్ చేసి బురద జల్లుతాము, కడుక్కోండి అనేలా ఈ పద్ధతిలో అనడం బాగా లేదు. అందుకే నేను ఎలిగేషన్స్, కౌంటర్ ఎలిగేషన్స్‌లోకి పోను. చాలా అన్ పార్లమెంటరీ టాక్స్ జరిగాయి. అనవసర విషయాలు, పర్సనల్ ఎలిగేషన్స్ చాలా వచ్చాయి. Let us go back to the real issue. ఐ మ్యాక్స్ మనకు వచ్చింది. దానిలో పొరపాటు చేసి ఉంటే మీ చేతిలో గవర్నమెంట్ ఉంది. ఎట్లా చేస్తారో చెయ్యండి. బాధ్యులను శిక్షించండి. But this kind of debate మాత్రం నిజంగా చాలా బాధాకరమైనది.... As a former Minister and also as a citizen of the State, I am feeling ashamed as to what is going on in this House.

# భూ సేకరణ, కాందిశీకుల భూములు

30-8-2006

అధ్యక్షా, ముందు మీకు ధన్యవాదాలు. ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. మా జిల్లా జనం అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ డిబేట్ జరిగి, సమస్యను సభ దృష్టికి తీసుకొచ్చి వారికి అన్యాయం జరగకుండా న్యాయమైన పద్ధతిలో సమస్యను పరిష్కరించాలని మా అభిప్రాయం. వేలాది మంది మనవైపు చూస్తున్నారు. కనుక సరైన విధంగా ప్రభుత్వం స్పందిస్తుందని, సమస్యకు పరిష్కార మార్గాన్ని కనుగొనడానికి ప్రయత్నం చేస్తుందని నేను భావిస్తున్నాను. మనకు అనేక విధాలైన సమస్యలు వచ్చాయి, అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కాని ఇప్పుడు ప్రజానీకం అంతా చాలా ఆందోళనకు గురవుతున్నారు, ఎప్పుడు ఏమి జరుగుతుందో అని భయపడుతున్నారు. ఇది వాస్తవం. మేము జనం దగ్గరకు వెళ్లినప్పుడు చూసాము. వాళ్లు వ్యక్తం చేసిన విషయాలను మీ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాము, లేకపోనివి తీసుకొచ్చి రాజకీయం చెయ్యాలని మా ఉద్దేశ్యం కాదు. ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తున్నాము. ప్రభుత్వం దీనిపై ఆలోచించి, పరిష్కరించాలని మీ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను.

అధ్యక్షా, ముఖ్యంగా **అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి. ప్రధానంగా రోడ్లు వెయ్యడం, పరిశ్రమలు రావడం ఇవన్నీ జరగాలి. ఎవరు ప్రభుత్వంలో ఉన్నా ఇవన్నీ చెయ్యాలి. అవి చేస్తేనే, ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి.** రోడ్లు వెయ్యడానికి కంపల్సరీగా భూమి ఉండాలి. భూమి పైనే రోడ్లు వెయ్యాలి కాని ఇంకెక్కడో వేసే పరిస్థితి లేదు. భూమికి అక్విజిషన్ తీసుకోడానికి ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ మన కాన్స్టిట్యూషన్ లోపల మనం ఇచ్చినటువంటి సార్వభౌమాధికారం స్టేట్‌కి ఉంది. గవర్నమెంట్ ప్రాపర్టీని ఎక్వైర్ చెయ్యగలుగుతుంది. ఎంత పెద్ద కోటీశ్వరుడైన

ల్యాండ్‌ని కొనగలుగుతాడు తప్ప ల్యాండ్‌ని ఎక్వైర్ చెయ్యడం ప్రభుత్వం వల్లే అవుతుంది. ఇది అర్థం చేసుకోవాలి. ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్‌లో స్పష్టమైన విధాన రూపకల్పన చెయ్యడం జరిగింది. మంత్రి గారు కొంత జవాబు చెప్పారు. ఎంత బాధ్యతతో ఈ జవాబు ఇచ్చారో అర్థం అవుతుంది. రింగ్‌రోడ్ అక్విజిషన్ ఏవిధంగా జరిగింది, ఇండ్రస్ట్రియల్ అక్విజిషన్ పైన మేము నోటీసు ఇచ్చాము. ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ ఏమి చెబుతుంది, ఏవిధంగా కాంపెన్సేషన్ ఇస్తారో చెప్పారు తప్ప ఎంత మందికి నోటీసు ఇచ్చారు, ఎంత అక్వైర్ చెయ్యదలచుకున్నారు, ఏ పర్పస్‌కి అక్వైర్ చెయ్యదలచుకున్నారో చెప్పలేదు. కొన్ని డ్రాప్ చేశారు, ఎందుకు డ్రాప్ చేశారో చెప్పలేదు. అదే విధంగా అలైన్‌మెంట్స్ వచ్చాయి. ఇవన్నీ చెబితే దానిపై చర్చ జరగడానికి ఈజీగా ఉండేది. అవేవి జవాబులో పొందుపరచలేదు. అసలు సబ్జెక్ట్‌లోకి పోలేదు. వాళ్ల దగ్గరున్న సమాచారం ఈ పద్ధతిలో ఉండడం సరైనది కాదు. అధ్యక్షా, ఫస్ట్ ఆఫ్ ఆల్ రోడ్డు వెయ్యాలనే ప్రతిపాదన తీసుకుంటే హైదరాబాద్ నగరం ఏ విధంగా పెరిగిపోతోందో మనకు తెలుసు. భారతదేశానికి సెంట్రల్ ప్లేస్ హైదరాబాద్. ఇక్కడికి చాలా ట్రాన్సిట్స్‌లో వస్తుంటాయి. ముంబై, చెన్నై, కలకత్తా లాగ సముద్ర తీర ప్రాంతాన ఉన్న పట్టణం కాదు. హైదరాబాద్ సెంట్రల్లీ లొకేటెడ్ ఏరియా. పదమూడు ఎంట్రీ పాయింట్స్ ఉన్నాయి. ముంబై నుండి వచ్చేటువంటివి విజయవాడ వెళ్లాలన్నా, బెంగుళూరు నుండి కలకత్తా పోవాలన్నా సిటీలోనుండి వెళ్లాలి. ట్రాఫిక్ సమస్యను తగ్గించాలనే ఉద్దేశ్యంతో రింగ్ రోడ్ యొక్క కాన్సెప్ట్ అప్పుడు తీసుకురావడం జరిగింది. ఇన్నర్ రింగ్ రోడ్ ఆరోజు వేసుకున్నాము. Inner ring road is also a part of the Hyderabad city. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఎక్స్‌పాన్‌షన్ అవుతున్న సిటీ కనుక ఇంకొక రింగ్ రోడ్ అవసరమని ప్రతిపాదన రావడం జరిగింది. ఆ ప్రతిపాదనకు అనుగుణంగా రింగ్ రోడ్‌కు సైంటిఫిక్ స్టడీ చేయించాము. టోటల్‌గా వెహికులర్ ట్రాఫిక్ ఎంత ఉంది, రాబోయే పదిహేను, ఇరవై సంవత్సరాలలో ట్రాఫిక్ ఏవిధంగా పెరుగుతుంది, ఎక్కడెక్కడ కనెక్టీవిటీ అవసరం ఉంది, 20 ఇయర్స్ లోపల హైదరాబాద్ పరిస్థితి ఏమిటని థరోగా లొకాలిటీ వారీగా, ఏరియా వారీగా స్టడీ చేయించాము. స్టడీ చేసిన తరువాత రింగ్‌రోడ్ ప్రపోజల్ తీసుకొని రావడం జరిగింది. అవుటర్ రింగ్‌రోడ్ ఎక్కడ ఉండాలి, ఏమిటి అనే విషయాన్ని స్పష్టంగా మెన్షన్ చెయ్యడం జరిగింది. ఆరోజు ఎటువంటి అబ్జెక్షన్ లేదు. Neither in the Press, nor from the Opposition Parties. ఆ రోడ్డుకు సంబంధించిన అలైన్‌మెంట్ మీద ఎవరికీ ఎటువంటి గొడవ లేదు. అలైన్‌మెంట్ ఎక్కడ వస్తుందని మార్కింగ్ జరిగింది.

ఈ లోపు ప్రభుత్వం మారింది. ప్రభుత్వం మారిన తరువాత అలైన్‌మెంట్ మార్పులు తీసుకొచ్చారు. అప్పుడు ప్రపోజ్ చేసిన వెడల్పు మూడు వందల అడుగులు ఉంటే సరిపోతుందని అనుకున్నాం. ఆ రోజులలో హుడా గానీ, ఆర్ అండ్ బీ డిపార్టుమెంటు గాని రోడ్డు ప్రపోజల్స్ వచ్చినప్పుడు రైల్వే ట్రాక్ కూడా ఉండాలని ఆర్గ్యుమెంట్ చేశారు. ఈ రోజు రైల్వే ట్రాక్ కూడా పెట్టారు. మేము ఆ రోజు చాలా స్పష్టంగా అడిగాము. దానికి జవాబు చెప్పలేక అల్టిమేట్‌గా డ్రాప్ చేసుకున్నారు. మనము ఇప్పుడు చర్చిస్తున్నది రింగు రోడ్డు కానీ హైవే కూడా కాదు. 8 లేన్ల ట్రాక్ మనం వేస్తున్నప్పుడు అదే రింగ్ రోడ్డు ప్రక్కన రైల్వే ట్రాక్ ఎందుకు అవసరమని

అంటే సరైన జవాబు చెప్పలేకపోయారు. రోడ్డు ప్రక్క అదే అలైన్‌మెంట్‌లో రింగు రోడ్డు లోపల ట్రాక్ వెళ్లడం కోసం ఇంకా అదనంగా భూమి తీసుకోవలసి వస్తుంది. అలా అదనంగా తీసుకోవడానికి సుమారు 25 శాతం అదనంగా తీసుకోవలసి వస్తుంది. అలా కాకుండా మొదట అనుకున్న ప్రకారం తీసుకుంటే ఇలా అదనంగా తీసుకొనే అవసరం తగ్గిపోతుంది కాబట్టి దీని గురించి ఆలోచించాలని వారిని కోరుతున్నాను. You consult experts as to whether railway line is required all along this ring road. అది కూడా మీరు ఆలోచించాలని వారిని కోరుతున్నాను. అదే విధంగా రింగ్ రోడ్డు పరిస్థితి చూస్తే ఇంతకు ముందు మేము అనుకున్న దానికంటే కొన్ని చోట్ల పది కిలోమీటర్ల లోపలకు రింగు రోడ్డు వస్తుంది. కండ్లకోయ దగ్గర హైదరాబాద్ నగరానికి మరీ దగ్గరకు తీసుకొచ్చారు. అదే విధంగా సమాంతరంగా 120 అడుగుల రోడ్డు ఘట్‌కేసర్ వరకు ప్యారలల్‌గా పోతుంది. నేను ఈ విషయం అధికారులతో కూడా చెప్పాను. I do not know as to why you are proposing that road nearby that area. మేం చెప్పినా వారు పట్టించుకోలేదు. ఆ విధంగా కొన్ని ప్రాంతాలలో ప్యారలల్‌గా రోడ్ నెట్‌వర్క్ పోతుంది, అది కూడా కొన్ని చోట్ల ఒకటిన్నర కిలోమీటర్ల లోపే ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్డు వెడల్పు మూడు వందల అడుగుల నుంచి 500 అడుగులకు పెంచారు. Though I am not an expert in it, నాకున్న అనుభవంతో, కామన్‌సెన్స్‌తో అడుగుతున్నాను 300 అడుగుల నుంచి 500 అడుగుల కంటే ఎక్కువ లేదు. మరి ఈనాడు హైదరాబాదు చుట్టుప్రక్కల తీసుకొస్తున్న రోడ్డును 500 అడుగులకు ఎక్స్‌పాన్షన్ పెట్టారు. ఎక్స్‌ప్రెస్ హైవే అటు నాలుగు, ఇటు నాలుగు లేన్లు, వాటితోబాటు రెండు వైపులా సర్వీసు రోడ్లు పెట్టారు. ఈ సర్వీస్ రోడ్లే కాకుండా వాహనాలకు ఏదైనా ప్రాబ్లమ్ వచ్చినట్లయితే ప్రక్కన పెట్టడానికి 15 ఫీట్లతో ప్రక్కన టోచన్ చేసుకోవడానికి ఒక రోడ్డు ప్రపోజ్ జేశారు. మొత్తం పది లేన్లు అయింది. కొంత మంది గ్రామస్థులు నా భూమి రోడ్డు ప్రక్కనే ఉంది అని అమాయకంగా అనుకుంటున్నారు కానీ కనెక్టివిటీ లేదు. ఒక చోట రోడ్డు ఎక్కితే 15,20 కిలోమీటర్లు వెళితేగానీ దిగడానికి వీలులేదు. Compusorily, you have to go to some other junction. దిగడానికిగానీ, ప్రక్కకు తిరగడానికి వీలు లేదు. ఈ పది లేన్లు కాకుండా గ్రామస్థులు ఈ రోడ్డు మీదకు రాకుండా చేయాలని చెప్పి, గ్రామస్థులు ఎక్స్‌ప్రెస్ హైవే ఎక్కగూడదని రోడ్లకు రెండు వైపులా ముప్పై అడుగులతో రెండు వైపులా ఒక్కొక్కవైపు రెండు లేన్లతో రోడ్డును ప్రపోజ్ చేశారు. This is how they are bringing it. దీనికి మధ్యలో డివైడర్స్ మొత్తం కలిపి ప్లాన్ చేశారని నాకు తెలిసినంతవరకు నేను చెబుతున్నాను. దీని ప్రకారం మొత్తం పద్నాలుగు లేన్లు ప్రపోజ్ చేశారు. బహుశా ముఖ్యమంత్రిగారు నవ్వుతున్నారు. అలా కాదని అనుకంటే నాకు తెలియదనుకుంటే ఎక్స్‌ప్లైన్ చేయండి. మొత్తంగా పద్నాలుగు లేన్లు ప్రపోజ్ చేశారు. బహుళా ఎంత మంది మంత్రులు చూశారో, లేదో తెలియదు. దీనితోబాటు రింగు రోడ్డు ప్రక్కన రైల్వే ట్రాక్ పెట్టారు. మొత్తం మీద ఈ రోడ్డు ఏమైనా బెంగుళూరుకు వేశారా, ఢిల్లీకి వేశారా, కలకత్తాకు వేశారా? ఇదంతా హైదరాబాదు చుట్టూ తిరగడానికి మాత్రమే. వాస్తవంగా ఈ రింగ్ రోడ్డు కాన్సెప్ట్ ఏమిటి? రింగ్ రోడ్డు కాన్సెప్ట్ హైదరాబాదు నగరం దాటి వెళ్లవలసిన వాహనాలు నగరంలోకి రాకుండా వాహనాలు

బయటినుంచే వెళ్లాలి. ముంబై నుండి విజయవాడ వెళ్లాలంటే సిటీలోకి ప్రవేశించకుండా బయటినుంచే వారు వెళ్లడానికి అవకాశం ఉంటుంది. అక్కడే రిపేర్ సెంటర్లు, మెయింటెనెన్స్ సెంటర్సు పెట్టుకుంటారు. వాహనాలు అక్కడే ఉంటాయి. బయటి నుంచే అవి వెళ్లాలి.

ఎక్స్‌ప్రెస్ హైవే పేరుతో రైల్వే ట్రాక్‌లు వేయడం మరొకటి. మీరు పూర్తిగా ట్రాఫిక్ గురించి స్టడీ చేశారా? You are not going to allow two wheelers. మన వాహనాల సంఖ్యలో క్రితం సారి సర్వే చేసినప్పుడు ఉంది. అది ఇప్పుడు సుమారు యాభై శాతానికి పైగా ఉన్నాయి. అలాగే ఈ హైవేలో ఆటోలను అనుమతించరు. ఇక బస్సులు ఎవరు ఎక్కాలి. ఒక జంక్షన్ నుంచి మరొక జంక్షన్‌కు వెళ్లాలంటే దగ్గర దగ్గర ఇరవై కిలోమీటర్లు ఉంటుంది. ఇక శంషాబాదు నుంచి సిటీకి రావాలంటే శంషాబాదు దగ్గర బస్ ఎక్కితే అప్పా దగ్గర దిగాలి. మధ్యలో హిమాయత్‌సాగర్ దగ్గర దిగడానికి లేదు. మీరు ఎలా ప్రపోజ్ చేశారో తెలియదు గానీ 25,30 అడుగుల ఎత్తున మట్టి కట్ట వస్తుంది. You are almost building a China wall. అటు వైపున్న గ్రామాలకు బస్సులు వెళ్లాలంటే ఇంత ఎత్తు ఉండాలని ఇంత ఎత్తు లేపుతున్నారు. హైదరాబాదు నగరం చుట్టూ చైనా గోడలాగా కట్టేస్తున్నారు. ఒకసారి మీరు చూడండి గాలి మోటార్లో పోతున్నట్లు చెబుతున్నారు. You talk with technical people and explain to me. కాబట్టి ఆ విధమైన ఖర్చు మొదటి, రెండవ దశలలో కిలోమీటరుకు ఇరవై ఐదు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారని, దాని గురించి ఆలోచించమని కోరుతున్నాను. మీ పర్పస్ ఏమిటి, దానికి తగినట్లుగా చేసుకోవాలి తప్ప బృహత్తరమైన పథకాన్ని తీసుకొచ్చినట్లు చెబితే ఎలా? ఇప్పుడు ఆరు వేల ఎకరాలకు అక్విజిషన్ పెట్టారు. మీరు నష్టపరిహారం ఎంత ఇస్తున్నారు అనేది తర్వాత మాట్లాడుదాం. కానీ అల్టిమేట్‌గా హైదరాబాదు చుట్టుప్రక్కలనున్న ఎకరాల భూమి కోట్ల రూపాయలు పైగా పలుకుతోంది. ఈనాడు మనం ఈ రోడ్డు కోసం ప్రతి కిలోమీటరుకు ఇరవై ఐదు నుంచి ముప్పై కోట్ల రూపాయలు, అలాగే భూమి ధరతో కలుపుకుంటే కిలోమీటరుకు 50 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు పెడుతున్నారు. మా వాదన ఏమంటే ఆ రోడ్డులో ట్రాఫిక్ చూడాలి. క్యాచ్‌మెంట్ చూడాలి కదా. కనుక రోడ్లను యూజ్‌చేసుకోవడానికి క్యాచ్‌మెంట్‌ను కూడా చూస్తాం. ఏ ప్రాంతం నుంచి వచ్చే వాహనాలు ఎక్కడి వరకు రావాలి. ఆ రోడ్డు యుటిలిటీ ఏమిటి? ఆ రోడ్డుకాక ఇంకెన్ని రోడ్లు ఉన్నాయి. ఈ రేడియల్ రోడ్లన్నీ కనెక్ట్ చేసి ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో ఉన్న రింగ్ రోడ్ యొక్క కంజెషన్ తగ్గించడానికి ప్లాన్ చేయాలి తప్ప వాడు తొడ కోసుకుంటే నేను మెడ కోసుకుంటాను అన్నట్లు చేయకూడదు.

ఇక మా జిల్లా నుంచి రోజుకు రెండు, రెండున్నర లక్షల మంది హైదరాబాదు సిటీకి బ్రతుకుదెరువు కోసం వస్తుంటారు. రోజూ కూరగాయలు, పాలు తెస్తుంటారు. వారికి వేరే జీవనాధారం లేదు. ఎందుకంటే తొమ్మిది శాతం మాత్రమే ఇరిగేషన్ ఏరియా ఉంది. హైదరాబాదు మాత్రమే మా జిల్లాకు మేజర్ సోర్స్. ఇప్పుడు మా జిల్లాకు బస్సులన్నీ బందవుతున్నాయి. రెండు రోజులకొకసారి మేము ఆర్టీసీ డిపో మేనేజర్లతో కొట్లాడాల్సి వస్తోంది. వారేమో రోడ్లన్నీ పాడయ్యాయి, సంవత్సరం, సంవత్సరన్నర నుంచి రోడ్లు గండ్లు పడి భయంకరమైన స్థితిలో

ఉన్నాయి. రోడ్లు బాగుచేయడానికి ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వడం లేదని అధికారులు, ఇంజనీర్లు చెబుతున్నారు. కానీ రింగ్‌రోడ్డుకోసం కిలోమీటరుకు ఇరవై అయిదు, ముప్పై కోట్ల రూపాయలతో ప్రపోజల్ పెట్టారు.

కాబట్టి దాని టెక్నికాలిటీస్ ఎక్స్‌ప్లేన్ చేయాలి. అవసరం ఏమున్నదని చెప్పాలి. దురదృష్టం ఏమంటే, ఒక పెద్ద ప్రాజెక్ట్, కాంట్రావర్సీ ప్రాజెక్ట్ అయినప్పుడు డెమొక్రసీలో ఎలక్టెడ్ గవర్నమెంట్ కాబట్టి చేయాలి. కనీసం ప్రజా ప్రతినిధులను పిలిపించి అక్కడున్న ప్రజలను పిలిపించి ఏమిటి, ఏవిధంగా చేయాలని తెలుసుకోలేదు. ఇంతవరకూ ఒక్క మీటింగ్ కూడా పెట్టలేదు. పొన్నాల లక్ష్మయ్యగారిని అడిగాము. ఈ విధంగా జరుగుతోంది కనీసం ఒక్కసారి మీటింగ్‌కి పిలవండి, అభిప్రాయాలు చెబుతాము, దాని ప్రకారంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాము. ఎందుకంటే మాకు డిడిఆర్‌సిలో ఈ విషయాలు మాట్లాడే అవకాశం ఉండదు. ఇక్కడా మాట్లాడే అవకాశం ఉండదు. ప్రజల, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు సేకరించాలి. రోజూ పేపర్లలో వస్తోంది దానిని పట్టించుకోరు. మేము తలచుకున్నది చేస్తామంటే ఎలా సాధ్యమవుతుంది. డెమొక్రసీలో ఇదెలా సాధ్యపడుతుంది? రోడ్డు ప్రపోజ్ చేసిన తరువాత ఎన్ని సార్లు మార్చారో ఒక్కసారి ఆలోచించాలి. ఇప్పుడున్న రోడ్డు 500 అడుగులతో దగ్గరకి మార్చి దానిని అరౌండ్‌గా తీసుకున్నారు. క్రైటీరియా ఏమిటి? మొదట తీసుకున్న అలైన్‌మెంట్‌ని మార్చి రెండవ అలైన్‌మెంట్ చేయడానికి ఏమి క్రైటీరియా పాటించారు. ఏ కమిటి వేశారు, ఏ ఎక్స్‌పర్ట్స్ అడ్వైజ్ తీసుకున్నారు. ఏమి స్టడీ చేశారు, ఎందుకు మార్చారో జవాబులో చెప్పాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. టోటల్‌గా ఒక ఇమేజనరి మ్యాప్ తీసుకొని దాని ప్రకారంగా పెన్సిల్, పెన్‌తో గీసారు. ఫీల్డ్ సర్వే చేశారా? చేస్తే ఎవరు చేశారు, ఎక్కడ చేశారు, చెప్పలేదు. ఫిల్డ్ సర్వే చేయలేదు. కావలసిన ఎక్స్‌పర్ట్ సర్వే చేయలేదు. ఊరికే ఆఫీస్‌లో కూర్చొని మ్యాపింగ్ తయారుచేశారు. తరువాత యం.ఆర్.ఓ.తో మొత్తం కలెక్ట్‌చేశారు. సర్వే నంబర్ ప్రకారంగా ఎక్కడ గీత గీసారో దానిప్రకారంగా అందరికి నోటీసులు ఇచ్చారు. ఈరోజుకు 5,000 ఎకరాలలో రిక్వైర్‌మెంట్ ఉంటే 20,000 ఎకరాలలో లిటిగేషన్ ఉంది. ఈ రోజుకీ సర్వే నంబర్‌లో ఏ పార్ట్ పోతుందో వారి అధికారులు చెప్పలేకపోతున్నారు. ఒక్కో సర్వే నంబర్‌లో 4,5,10 ఎకరాల వరకూ ఉంటుంది. ఊరికే నోటీస్ ఇచ్చారు. ల్యాండ్ అక్వైర్ చేస్తున్నామన్నారు. దానిలో పెద్ద కుంభకోణం ఉంది. ఒక్కసారి సర్వే నంబర్ నోటీఫై చేసిన తరువాత అమ్ముదామంటే ఎవరూ కొనరు. డెవలప్ చేయడానికి ఏమీ ఉండదు. ఒక సంవత్సరం నుండి అలాగే ఉంది. ఆ విధంగా డిఫరెన్స్ ఫేజెస్‌లో ఉంది ఎన్నో సార్లు మార్చారు. 115 సార్లు మార్చారు. ఒకటి, రెండు సార్లు కాదు. అధికారులంతా కలిసి రకరకాలుగా మార్చారు. అధికారులను తీసుకువచ్చారు. ఒక్కో దగ్గర ఇళ్లు పోతున్నాయి. కొన్ని గ్రామాలు దీని కిందకు పోతున్నాయి. దీనికి సంబంధించి సైంటిఫిక్ రీజన్స్ వివరించవలసిందిగా కోరుతున్నాను. కండ్ల కోయ విషయం చూస్తే, అది హైకోర్ట్‌కి పోయింది. దానిని ఎందుకు మార్చారు? ఎవరిని రక్షించడానికి మార్చారు? కండ్లకోయ నుండి మునిరాబాద్‌కి ఏ విధంగా మార్చారో మంత్రిగారు జవాబులో చెప్పాలని తమ ద్వారా వారిని కోరుతున్నాను. మొదట ఎందుకు ఇచ్చారు. ఆ తరువాత ఎందుకు మార్చారు. మొదట ఇచ్చిన సర్వే నంబర్స్ ఏమిటి? ఆ తరువాత

ఇచ్చిన సర్వే నంబర్స్ ఎలా మరాయి. అది పూర్తి సమాచారం ఇవ్వాలని కోరుతున్నాను. అక్కడున్న వ్యక్తులను మార్చడానికి మొత్తం ఆ ఊరంతా కూడా మొత్తుకున్నారు. ఎందుకు మార్చుతున్నారంటే కూడా చెప్పలేదు. అసలు రోడ్ ఇంజనీరింగ్ అనేది ఉంటుంది. ఎన్ని కర్వ్ ఉండాలి, ఎన్ని బెండ్స్ ఉండాలి, ఏ స్పీడ్ లోపల ఏ టర్నింగ్‌లో ఉండాలనేది ఉంటుంది. వారు, మేము రోడ్ ఇంజనీరింగ్ చదవలేదు. కావలసిన ఎక్స్‌పర్ట్స్ ఒపీనియన్‌తో అలైన్‌మెంట్ ఉండాలి తప్ప ఇష్టం వచ్చిన దగ్గర మార్చడానికి కాదు. ప్రత్యేకంగా అలైన్‌మెంట్ ఇస్తే ఆ తరువాత మార్చడానికి కారణం ఏమిటనేది వివరించాలని కోరుతున్నాను. 115 సార్లు మార్చడానికి కారణాలు ఏమిటి? ప్రతిసారి మార్పుకు రికార్డ్ ఉండాలి. ప్రతీది రికార్డ్ చేయాలి. ఇది ప్రైవేట్ ఎఫైర్ కాదు . ( అంతరాయం)

రోడ్డు వద్దనీ, రోడ్డు వేయరాదని చెప్పడం లేదు. ఇక్కడ జరిగిన అవకతవకల గురించి చెబుతున్నాము. అభివృద్ధి కార్యక్రమాలను అడ్డం పెట్టుకొని అవకతవకలు చేశారు. ఎక్కడెక్కడ చేశారనేది చెబుతున్నాను. దానికిగాను జవాబు చెప్పమంటున్నాను. టెక్నికల్‌గా వీరు చేస్తున్న పని వల్ల ఎవరినీ కన్విన్స్ చేయలేకపోతున్నారు. దాని గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఏదో రకంగా అనవసరమైన విషయం చెప్పను. ఎప్పుడైనా అనవసరంగా కూడా నేను ఇక్కడ ఆర్గ్యూ చేయను. ఏదైనా ఆర్గ్యూ చేస్తే మైక్ కట్ చేయండి, కూర్చుంటాను. మన హౌజ్ ఎలా జరుగుతుందనేది బయట ప్రపంచానికంతా తెలుసు. ఇది మేజర్ ఇష్యూ. పరిష్కారం కావాలనే ప్రజలు చూస్తున్నారు. అందుకుగాను పరిష్కారం కావాలని కోరుతున్నాను. ఉప్పరపల్లి వద్ద పేదవారికి పట్టాలు ఇచ్చారు. ఈనాడు దానిని రింగ్ రోడ్‌లో తీసివేస్తున్నారు. ఒకరిని రక్షించడానికిగాను, ఎక్కడి నుండో తీసుకువచ్చి వారికిచ్చినదంతా తీసివేస్తున్నారు. దానికిగల కారణం ఏమి చెబుతున్నారంటే ఒక దగ్గర సరస్సు వస్తుంది కాబట్టి ఆ కుంటను రక్షించడానికి ఇంకో దగ్గర రోడ్డు మార్చామని కోర్ట్‌లో చెప్పారు. కోర్ట్‌లోనూ, బయట జరిగిన వ్యవహారాలు చెబుతున్నాను. ఒక కుంట వచ్చింది దానిని ఏమి చేస్తారంటే, కుంట మార్చాడానికి ఓవర్ బ్రిడ్జ్ వేస్తామంటున్నారు. ముఖ్యమంత్రిగారు వీరికి బ్లాంక్ చెక్ ఇచ్చారా అని తమ ద్వారా అడుగుతున్నాను. ఎంత ధర అయినా కానివ్వండి, ఎన్ని బ్రిడ్జలయినా వేయండని చెప్పారా? ఒక దగ్గర వీరు చెప్పిన మాటలను నిలబెట్టడానికి ఇంకో దగ్గర ఓవర్‌బ్రిడ్జ్ వేస్తాము, ఫ్లైఓవర్ వేస్తామంటున్నారు. అక్కడ రైల్వే ట్రాక్ ఉంది. దాని ప్రక్కనున్న కుంట ఏమి చేస్తారంటే ఓవర్ బ్రిడ్జ్ వేస్తామంటున్నారు. ఈ విధంగా పొంతన లేకుండా ఇష్టం వచ్చినట్లు కొన్ని ప్రదేశాల్లో, కొంత మందికి ఫేవర్ చేయడానికి, వారి ఆర్గ్యుమెంట్‌ని బిల్డప్ చేసుకోవడానికి చెప్పే కారణాలు తప్ప మరొకటి కాదు. ఇది ప్రాపర్‌గా లేదు. ఒకసారి కోకాపేట దగ్గర సర్వే నం. 143,149,145,118,119,120 అక్విజిషన్‌కి ఇచ్చారు. ఆ లెటర్ గురించి చెబుతాను. అదే విధంగా ఈ జంక్షన్స్ దగ్గర మార్చారు. ఇవి ఎందుకు మార్చారనేదానికి క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను ఎన్ని సార్లు ఎన్ని విధాలుగా ఎన్ని టర్నింగ్స్ తీసుకున్నారు, ఎక్కడెక్కడ మార్చుకుంటూ వచ్చారు, మార్చినప్పుడు జరిగిన ట్రాన్జాక్షన్స్ ఏమిటి? మొదట్లో వీరిచ్చిన దాని ప్రకారంగా ఏ సర్వే నంబర్స్, ఓనర్స్ ఎవరు, మారిన తరువాత సర్వే నంబర్స్ మొదలైన వివరాలివ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే

మొన్న టి.వీలో కూడా చూశాను. నానక్‌రామ్‌గూడలో 87/1 సుధాకర్ నాయుడు అనే సినిమా యాక్టర్ క్లియర్‌గా చెబుతున్నారు. దానిని ఒప్పుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. డాక్యుమెంట్‌తో సహా చెబుతున్నారాయన. ఒరిజినల్ అలైన్‌మెంట్‌లో నా దగ్గర లేదు. తరువాత రోడ్డు మార్చారు. నా ఇల్లు అందువల్ల పోతోంది. మార్చక ముందు హుడా అధికారి మా ఇంటికి వచ్చారు. తిరిగారని చెప్పారు. జూనియర్ ఆఫీసర్స్ 20 సంవత్సరాల నుండి వారు ఒకరొకరు తిష్టవేసుకొని కూర్చున్నారు. మేము కూడా చూస్తున్నాము. వారెవర్నీ ట్రాన్స్‌ఫర్ చేయడానికి వీలు లేదు. వారిష్టానుసారంగా ఉన్నారు. వారంతా మహారాజులు.

వారిని ట్రాన్స్‌ఫర్ చేయడానికి లేదు. అక్కడ వారు ఏది చేస్తే అది నడవవలసిందే. అమ్మితే సరి లేకపోతే అలైన్‌మెంట్ పెడతాము. రికార్డెడ్‌గా చెబుతున్నాము. అతను నా దగ్గర అప్పుడు ఆయన మాట్లాడింది రికార్డెడ్‌గా ఉందని చెబుతున్నారు. నన్ను అమ్మమంటే నేను అమ్మనందుకు ఇలా చేస్తున్నారు. అంటే రోడ్డు వస్తే నాకు బాగుంటుందని క్లియర్‌గా ఉంటుందని చెప్పాడు. అమ్మి రిజిస్ట్రేషన్ చేస్తే ఆ టెక్నికాలిటీస్ మార్చారు. మ్యాపింగ్స్ నా దగ్గర ఉన్నాయి. మ్యాప్స్ ఎక్కడెక్కడ వచ్చాయో కూడా చూపిస్తాను. నాలుగైదుసార్లు అలైన్‌మెంట్లు ఒక్కొక్క జంక్షన్ను దగ్గర మారుతున్నాయి. మా జిల్లా అంతా గందరగోళంగా మారుతున్న. ఇక్కడ మారుతుందని, అక్కడ మారుతుందని అంటున్నారు. అల్టిమేట్‌గా ఎక్కడ వస్తుంది? ఇన్నిసార్లు మీ ఇష్టానుసారం చేస్తుంటే, ఇలా మారుస్తుంటే ఎలా? హుడాలో జరుగుతున్న తంతు అంత కూడా మీరు డిఫెండ్ చేస్తున్నారు. వారు స్ట్రెయిట్‌గా చేశారు, మాకు సంబంధం లేదు అంటున్నారు. వీళ్లు కొన్ని చోట్ల కొన్ని జాగాలలో ఒక చైను తీసుకువచ్చి కొలిచి రోడ్డు ఇక్కడి నుండి అక్కడికి పోతుందని అంటున్నారు. వీళ్లు ఐదు పది ఇవ్వగానే పోతలేదు అంటారు. ఆ రోడ్డు అలాగే ఉంటుంది. ఆ ఊరిలో మార్చాము, ఈ ఊరిలో మార్చాము. వీళ్లు, వాళ్లు కలవడం, కలవగానే వాళ్ల పేర్ల మీద రిజిస్ట్రేషన్ను చేయిస్తారు. పైసలు లేకుండా రిజిస్ట్రేషన్ను చేసుకున్నారు. మొన్నటి వరకు రైతాంగం వ్యవసాయం చేసుకున్నారు. రెండు మూడు ఎకరాలున్న వాళ్లు చాలామంది ఉన్నారు. వారికి డబ్బు ఉండదు. ఒకవైపు లక్షలు వస్తున్నాయని ఆశ. ఏమి లేదంటే ఎవరో పేరు మీద రిజిస్ట్రేషన్ చేసేసెయ్. ఇలా ఎన్నో జరిగాయి. ఎన్నో చేశారు. ఎక్కడెక్కడో చేస్తున్నారు అని అంటున్నారు. హుడా ఆ విధమైన కరప్షన్‌కు సెంటర్‌గా తయారైంది. ఈ విధంగా ఉన్న వారు బిజీగా 24 గంటలూ వాళ్లు అదే పనిలో ఉన్నారు. వారితో రిజిస్ట్రేషన్ను, వీరితో డబ్బులు తీసుకోవడం ద్వారా ప్రజలలో ఒక భయాన్ని క్రియేట్ చేశారు. ఆ రోడ్డు ఏమి వస్తుందో, ఎటు వస్తుందో కాని ఈ రోజు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ల్యాండ్ టు ల్యాండ్ ఇవ్వండి. కాంపెన్సేషన్ సరిగా ఇవ్వడం లేదు. ల్యాండ్ పోతుందని ఇలా చేస్తున్నారు. వాళ్లు మరల కొనుక్కొనే పరిస్థితిలో లేరు. ఆ రోజు ఉన్న ధరలు వేరు. ఈ రోజు ఉన్న ధరలు విపరీతంగా పెరిగాయి. వాళ్లకు పది లక్షలు ఇస్తే తప్ప ప్లాటు కొనుక్కోవడానికి వీలు లేదు. ప్రక్కకు అదే ఏరియాలో ల్యాండ్ ఇవ్వాలి కదా. మొదటి నుండి ఉన్న ప్లేసులో తాను ఉండాలనుకుంటాడు. మీరు ఇచ్చే డబ్బులతో ప్లాటు కూడా కొనుక్కునే పరిస్థితి లేదు. ఆ విధంగా ల్యాండ్ రేట్లు పెరిగాయి. రైతాంగానికి ఐదు లక్షలు ఇచ్చారు. నాలుగువందల ఎకరాలు రు. 443 కోట్లు ఇచ్చారు. ఫేజ్-1లో పుప్పాలగూడా, కోకాపేట

ప్రాంతం అంతా రు.5 లక్షల వరకు ఇచ్చారు. రైతాంగం దగ్గరకు వచ్చి మీరు ఫిక్స్ చేసి నాలుగైదు లక్షలు ఇస్తారు అదే రోడ్డులో. ఇదే హుడా ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ గురించి ఏమి చెబుతుంది? You must give fair price క్లియర్‌కట్‌గా రైతుకు ముప్పై శాతం ఎక్సెస్ ఇవ్వాలి. ఒకవైపు రు.5 లక్షలు ఇచ్చి ఆఫ్‌సెట్ ప్రైస్ ఎంతో ఫిక్స్ చేశారు. అదే హుడా ఒక చేత్తో రు.5 లక్షలు ఇస్తారు. అదే డిపార్ట్‌మెంట్ ఇంకో చేత్తో రు.4.5 కోట్లు ఆఫ్‌సెట్ ప్రైస్ ఫిక్స్ చేశారు. రు.14 కోట్లు వస్తే రైతాంగానికి రు.5 లక్షలు అంటే వాళ్లు ఏమి కొనుక్కోవాలి? మా దగ్గర రంగారెడ్డి జిల్లాలో చాలా పైసలు వస్తున్నాయి. కొన్ని ఏరియాలలో మెజారిటీ ఆఫ్ ది పీపుల్ సోషియో ఎకనామిక్ స్టడీ మా దగ్గర చేయించాము. వాళ్లు చేయించిన దగ్గర నలభై, యాభై వేల రూపాలయకు అమ్ముకొన్న వారు ఈరోజు వారి పిల్లలు పెద్దగయ్యాక స్థలం కొందామంటే ప్లాటుకు సరిపోను పైసలు లేవు. వీరికి ఆ విధమైన పరిస్థితి ఉంటే వారికి సెటిల్‌మెంట్ చేసే బాధ్యత లేదా? ఏదైనా డెవలప్‌మెంట్ వస్తే ఎన్నో ఏళ్ల నుండి ఉన్న పేదవారు బాగుపడాలా? లేక ఇంకొకరుబాగుపడాలా? రోడ్లు పెద్దగా వేస్తే, మనం చేస్తున్న పని అందరికీ బెనిఫిట్ కావాలి. పేదవారిని తీసుకువెళ్లి బయటపడవేసి వాళ్లకు కనీసం ఉన్న ఇల్లు పోతే ఎలా? శంషాబాద్ జంక్షన్‌లో ఒక్కొక్క ఇంటికి రు.100 పర్ స్క్వేర్ యార్డ్ ఇస్తామన్నారు. ఇక్కడే ఉన్నారు మంత్రిగారిని చెప్పమనండి. ఇప్పుడు అక్కడ రు.10 లేక 15 వేలకు తక్కువ లేదు. ఇళ్లు పోయాయి. కొంతమంది ప్లాట్సు కొనుక్కున్నారు. వారికి రు.50లు ఇస్తామంటున్నారు. ప్లాట్సు రేటు కట్టించమంటున్నారు. మా పీరియడ్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు, అపేరల్ పార్క్ కొరకు పదివేల ఎకరాలు తీసుకున్నాము. అక్కడ ఇటువంటి గొడవలు వచ్చాయా? అప్పుడు ఎందుకు గొడవలు రాలేదు? ఇప్పుడెందుకు గొడవలు వస్తున్నాయి. మేము, అందరిని కూర్చొపెట్టి మాట్లాడి, పరిష్కరించి లక్షరూపాయలు మార్కెట్ వాల్యూ ఉంటే రు. 4 లక్షల వరకు పేమెంట్ చేశాము. ఎస్‌సి, ఎస్‌టి వారికి భూములు పోతే పహాణీల కాలమ్‌లో, ఉంటే పట్టా లేకున్నా మేము వారికి డబ్బులు ఇప్పించాము. జి.ఒ.లు ఇచ్చాము. మీ దగ్గర కాపీస్ ఉన్నాయి. చూడమని చెబుతున్నాను. ఈరోజు మీరు అలా చేస్తున్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు ఇచ్చినవన్నీ గవర్నమెంట్ ల్యాండ్స్. వాటిని ఈనాడు కబ్జాదారులకు బెనిఫిట్ కలిగే విధంగా చేస్తున్నారు తప్ప, ఇళ్లు పోగొట్టుకుంటున్న వారికి ఒక్క రూపాయి కాంపెన్సేషన్ ఇవ్వడం లేదు. వారి పరిస్థితి ఏమిటి? దాని గురించి జవాబు చెప్పాలి.

తుక్కుగూడాలో మా తాతలు తండ్రులు నుండి అక్కడే ఉన్నాము. మాకు భూములున్నాయి. మీ దగ్గర గవర్నమెంట్ ఉంది, మీరు తెప్పించి చూసుకోండి. గవర్నమెంట్ నుండి చూసుకోండి. I was born in that village. It is my land. It is my own land. కాకపోతే ఇలా చేస్తున్నారు. అది మీ కర్మ, మా కర్మ కాదు. మీ ఆలోచనా విధానంలో లోపం ఉంటే మీరు సరిచేసుకోండి. మీకు తప్ప ఎవరికీ ఉపయోగాలు ఉండకూడదు. మీకు ఉంటే ఆ విధమైన పరిస్థితికి నేను ఏమి జవాబు చెప్పలేను. Yes I got land. నాకు ఉన్నాయి. నాకు తప్పనిసరిగా ఉన్నాయి.

( అంతరాయం )

మీ ఆలోచనా విధానం సరైంది కాదు. ఈ రోజు ఏమి కొత్తగా వచ్చింది కాదు. మేము

ఎప్పటి నుండో సఫర్ అయ్యాము. నా హిస్టరీ మీరు తీసి చెప్పదలచుకుంటే ఈ రోజు జవాబు చెప్పజాలరు. ఏమి ఉండకూడదా? Are we not the citizens of this country.. ఈ రాష్ట్రంలో మేము పౌరులము కాదా? మాకు ఆస్తులు ఉండకూడదా? భూములు ఉండకూడదా? ఏమి ఉండకూడదా? ఎందుకు ఉండకూడదు? చెప్పమనండి. రామకృష్ణా రెడ్డిని చెప్పమనండి. ఈ రాష్ట్రంలో మేము పౌరులము కాదా? చెప్పమనండి. ఏమి అనుకుంటున్నారు? ఏమి చేసి సంపాదించామండి?( అంతరాయం )

స్పీకర్ సర్, మా దగ్గర జరుగుతున్న ప్రధానమైన అంశం ఇది. ఈ అంశంలో ఏదో రకంగా చర్చకు వచ్చేక న్యాయం జరుగుతుందని, న్యాయం కాదు, అన్యాయం జరగకుండా ఉంటుందని, న్యాయం జరగడానికి అక్కడేం లేదు. because you are taking their land ప్రజలందరూ చూస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ మధ్య కాలంలో ఒకే అంశం మీద ఇంత యాజిటేషను ఎప్పుడూ చేయలేదు. ఇటువంటి ప్రధానమైన అంశం చర్చిస్తూ వుంటే మీరు వ్యక్తిగతమైన విమర్శలు వెనకవైపు కూర్చుని ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అందువల్లనే గాని, నేను ఎవరినీ హర్ట్ చేయాలని కాదు, ఇబ్బంది పెట్టాలనీ కాదు. **నా లైఫ్‌లో నాకు అనుభవాలు ఉన్నాయి. ఆ అనుభవంతో మాట్లాడుతున్నాను. మాకూ ఆవేదన ఉంది. మేము మనుషులం కామా? మీ ఇష్టానుసారం మాట్లాడితే, మేము కూడా ఎవరికీ తల వంచి బ్రతకలేదు. ఇక ముందు తలవంచి బ్రతకం.** మీరేదో బెదిరిస్తే, we are not going to yield. జీవితంలో లేదు. చచ్చేంతవరకూ లేదు. డిగ్నిఫైడ్ గానే బ్రతుకుతాము.

స్పీకర్ సర్, మేము డిబేట్ చాలా ఫెయిర్‌గా జరగాలని బిగినింగ్‌లోనే చెప్పాము దీనికి పరిష్కారం దొరకాలి. అన్ని రాజకీయ పార్టీలూ యాజిటేట్ చేయడమే కాకుండా ప్రజలు విపరీతమైన ఆందోళనలో వున్నారు. ఏ ఊరికి వెళ్లినా వారు చాలా ఆందోళనలోనే వున్నారు. ఆయన మైకులో అన్నారు. నేను హోమ్ మినిస్టర్‌గా వున్నప్పుడు అన్నారు. నేనంటున్నాను, గవర్నమెంట్ వారి చేతిలో వుంది, వారు వెరిఫై చేసుకోవచ్చు. నేను 10 సంవత్సరాలు అధికారంలో వున్నాను. మేము నైతికంగా కట్టుబడి, మా పద్ధతిలో రాజకీయాలు చేసుకుంటున్నాము, ఒక దైవ కార్యంగా చేసుకునే వ్యక్తులం. నేను ఛాలెంజ్ చేస్తున్నాను.

నేను 5 సంవత్సరాలు రంగారెడ్డి జిల్లా చైర్మన్‌గా వున్నాను, 9 సంవత్సరాల పాటు మినిస్టర్‌గా చేసాను. 10,000 ఆర్డర్స్‌కు పైనే నేను సైన్ చేసి వుంటాను. నేను డీల్ చేసిన డిపార్ట్‌మెంట్స్ అన్నీ ఇప్పుడు మీ చేతిలో వున్నాయి. నేను చేసినవన్నీ కంప్యూటరైజ్ చేసాము, కంప్యూటర్‌లో వున్నాయి. ఎక్కడైనా, ఏదైనా ఒక చిన్న పొరపాటు జరిగి వుంటే, వ్యక్తిగతంగా ఫేవర్ చేసి వుంటే, అవినీతి అక్రమాలు చేసి వుంటే, ఒక్క కేసైనా ప్రూవ్ చేస్తే, నేను శాసనసభ్యత్వానికే కాదు, శాశ్వతంగా రాజకీయాల నుంచే వెళ్లిపోతాను. మీ దగ్గర రికార్డులు వున్నాయి. ఒక్క చిన్న పొరపాటు చేసినా తల వంచుకుంటాను.

మేము రాజకీయాలలో వుండకూడదా? ముఖ్యమంత్రిగారు ఒక్క మాట వినాలి. ఆయన

2000, 3000 అంటున్నారు. మా ఆస్తులకు సంబంధించిన వివరాలు మీకు ఇచ్చాము. కావాలంటే ఒక సెషన్ పెట్టండి, ఎవరికి ఏ ఆస్థులు వున్నాయో, ఎంత మేరకు వున్నాయో, ఏవిధంగా సంపాదించుకున్నారో, ఎట్లా వచ్చాయో అన్నీ తెలుస్తాయి. ప్రజలకు సంబంధించిన ఇష్యూస్‌ను ఇక్కడ మాట్లాడితే మమ్మల్ని ఈవిధంగా సైడ్ ట్రాక్‌లోకి తీసుకెళ్లి, లేనిపోని ఎలిగేషన్స్ పెట్టి, బురద చల్లడం మంచి పద్ధతి కాదు. మేము ఇక్కడ ప్రజా సమస్యలను ప్రస్థావించకూడదా? In what way Ramakrishna Reddy garu is concerned?

ఆయనకూ నాకూ ఏమి సంబంధం? అనవసరమైన విషయాలను ఆయన ఇక్కడ మాట్లాడవలసిన అవసరమేమిటి? Yes, I was born in a social community which was deprived opportunities in the country. తరతరాలుగా అణగతొక్కబడిన జాతుల నుంచి వచ్చిన వాడిని. మాకు కడుపు మంట ఎందుకు వుండకూడదు? మాకూ వుంటుంది. చిన్నతనంలో మంచి బట్టలు కట్టుకుని స్కూల్‌కు వెళితే చూసిన వాళ్లకు కళ్లు మండిపోయేవి. అప్పటి నుంచీ ఎదురవుతున్న అవమానాలను మేము చచ్చే వరకూ భరించాలా? మాకు ఆస్థులు వుండకూడదా? మేము వ్యాపారాలు చేసుకోకూడదా? నా గురించి వారు మాట్లాడేదేమిటి?

You ask him to control himself. వారి ఉద్దేశ్యం ఏమిటో, ఎందుకు ఇట్లా మాట్లాడుతున్నారో చెప్పండి. (ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

అధ్యక్షా, అదే విధంగా హుదాతోపాటుగా ఎ.పి.ఐ.ఐ.సి. కూడా ల్యాండ్ అక్విజిషన్ చేసిన సందర్భంలో (ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

స్పీకర్ సర్, మిమ్మల్ని ఇబ్బంది పెట్టాలని నా ఉద్దేశ్యం కాదు. డిబేట్ చాలా ఫెయిర్‌గా జరగాలని నా ఉద్దేశ్యం. ఈరోజు మేము మాట్లాడిన విషయాలు, వారు మాట్లాడిన విషయాలూ రికార్డులలో వున్నాయి. అన్‌పార్లమెంటరీగా ఏమైనా వుంటే తొలగించండి. ఎవరినీ ఇబ్బంది పెట్టాలనేది నా ఇంటెన్షన్ కాదు. డిబేట్‌లో వారు కావాలని పర్సనల్ విషయాలను తీసుకొచ్చి పెట్టారు. ఒకవైపు ప్రజలు చస్తున్నారు. వారి సమస్యలను గురించి పట్టించుకోకుండా ఇక్కడ పేర్లు పెట్టి నీది ఎంత, నాది ఎంత అనే విషయాలు తెచ్చారు. (ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

అధ్యక్షా మరొక ఏజన్సీ ఎపిఐఐసి 5500 ఎకరాలు ఎక్విజిషన్ చేశారు. అయ్యా, నువ్వు రెడ్డి రాజువు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిని నేను. మా జీవితమంతా మీకు సలాములు కొట్టి వచ్చాము రామకృష్ణా రెడ్డిగారూ. హౌస్ నుండి పంపించినా సరే, నా మీద చేసిన ఫాల్స్ ఎలిగేషన్‌కు నేను జవాబు చెప్పను. అధ్యక్షా, నేను ఖచ్చితంగా చెప్పదలచుకున్నాను. Even if you send me from this House, I am prepared for that. సోషల్‌గా మమ్మల్ని ఏమి అన్నా నేను వొదిలిపెట్టే పరిస్థితి లేదు. ఎట్టి పరిస్థితుల్లో, నా బొందిలో ప్రాణం వున్నంతసేపు మీకు తలవంచి బ్రతుకుతాము అనుకోవడం పొరబాటు. అది జరిగేపని కాదు.

14-3- 2007

# నగరంలో నీటి సమస్య

అధ్యక్షా, ఇది అత్యంత ప్రాధాన్యతతో తీసుకున్న పథకం. ఎందుకంటే మనిషికి త్రాగడానికి నీళ్లు లేనప్పుడు అది పూర్తిగా జీవన్మరణ సమస్య అవుతుంది. రంగారెడ్డి, నల్గొండ జిల్లాలలో, ముఖ్యంగా ఇబ్రహీంపట్నం వంటి చోట చాలా ప్రయత్నాలు, ప్రయోగాలు కూడా చేశాము. పర్మనెంటు సోర్సు ఆఫ్ వాటర్ వచ్చాక సమస్య పరిష్కారానికి కొంత అవకాశం దొరికింది. ఈ రోజు హైదరాబాదుకు డ్రింకింగ్ వాటర్ వచ్చి, పైపు లైను ఒకటి ఎస్ఎల్‌బిసి నుంచి తీసుకునే ఒక కార్యక్రమం వచ్చాక అంతో ఇంతో ఈ ప్రాంతంలో ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి అవకాశం దొరికింది. కాని దురదృష్టం ఏమిటంటే ఈ ప్రభుత్వం వచ్చి 3 ఏళ్లు అయింది. కృష్ణా వాటర్ హైదరాబాదుకు వచ్చి మూడున్నర సంవత్సరాలు అయింది. అదే సమయంలో సైమల్‌టేనియస్‌గా ఈ వర్కు కూడా జరగాలని ఆ ప్రాజెక్టులో ఇన్‌కార్పొరేట్ చేయించాము. ఆ ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్‌లో, ముఖ్యంగా హైదరాబాదుకు డ్రింకింగ్ వాటర్ తెచ్చే కమిటీలో నేనున్నాను. కంపల్సరీగా హైదరాబాదుకు వచ్చేటప్పుడు ఎన్‌రూటెడ్ విలేజెస్ అన్నిటికీ రావాలని, వాటి లెంగ్త్, ఎంత వాటర్ కావాలి, ఫైనాన్సు డీటెయిల్డ్‌గా వర్కవుట్ చేసి ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చి 3 ఏళ్లయింది. గౌ.ముఖ్యమంత్రి గారు వెళ్లారు. కొత్తలో ఫౌండేషన్ కూడా వేశారు. అప్పటికే అది శాంక్షనింగ్ స్కీము. 6 నెలల్లో ఇస్తామన్నారు. 3 సంవత్సరాలయింది. ఆ విలేజెస్‌కు వాటర్ రాలేదు. ఇది అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవలసినది అయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యధోరణితో చేయలేక పోతున్నారు. దీనిపైన ఇమీడియట్‌గా యాక్షను తీసుకోవాలి. గతంలో సోర్సు లేదు. ఇప్పుడు ఉంది. హైదరాబాదుకు వాటర్ సెకండ్ స్టేజ్ పైపు లైను రెడీ అయింది. అయినా ఈ గ్రామాలకు నీళ్లు పోవడం ఏమిటి? ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న ప్రజలకు పైపు లైన్ ఇవ్వమన్నారు. ఈ గ్రామాలలో నీటిని త్రాగితే చాలా ప్రమాదకరమైన పరిస్థితులు వస్తాయని అందరూ చెబుతున్నారు. సోర్సు లేకపోతే అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు సోర్సు వచ్చాక, డిస్ట్రిబ్యూటరీ లైన్సు వేయడానికి ఎంత టైం తీసుకుంటారు? దీనిపైన మినిస్టరు గారు చెప్పాలి.

2వ జవాబులో ఒక విషయం చెప్పారు. అదనపు 45 టిఎమ్‌సిల నీటిని

వినియోగించుకుంటూ, నల్గొండ జిల్లాలోని 4.50 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టు ప్రాంతంలోని గ్రామాలకు త్రాగునీరు, సాగునీరు సౌకర్యాలను కల్పించడం కోసం శ్రీశైలం ఎడమగట్టు కాలువ విస్తరణ చేసే కొత్త ప్రతిపాదనను రూపొందించడమైంది. నీటి కేటాయింపుల కోసం నీటి అవసరాన్ని కొత్త కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ సమక్షంలోకి తీసుకురావడం అయింది - అన్నారు. అంటే అదనంగా 45 టిఎమ్‌సిల నీటిని ఎస్‌ఎల్‌బిసి ద్వారా ఇస్తామని మంత్రి గారు చెబుతున్నారు. నాకు ఒక విషయం క్లారిఫై చేయాలి. ఇప్పుడు మీరిస్తున్న సొరంగ మార్గం ద్వారా తీసుకునే నీటిని 30 టిఎమ్‌సిల కోసం ప్లాన్ చేశారు. అది కూడా 90 రోజులకు. కాని అదే పోతిరెడ్డిపాడు వచ్చేసరికి 30 రోజులకు ప్లాన్ చేశారు. అది ఫ్లడ్ వాటర్ మీద ఉందని. ఇదేమో 90 రోజులకు. అది 30 టిఎమ్‌సి. 45 టిఎంసిలకు ప్రతిపాదనలు కృష్ణా ట్రిబ్యునల్ ముందు పెడతామని చెబుతున్నారు. కాని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయాలి. ఫ్లోరోసిస్ సమస్య ఉన్న ప్రజలకోసం అంటే డెఫినెట్‌గా ట్రిబ్యునల్ ఎలాట్ చేస్తుంది. కాని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయకుండా 30 టిఎమ్‌సి చేసుకుంటూ 45 టిఎమ్‌సిలకు ఎలొకేషన్ అంటే ఎట్లా సాధ్యమవుతుంది? కనీసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి మీరు ఏ ప్రతిపాదనలు పెడుతున్నారు? ఏమి చర్యలు తీసుకుంటున్నారు? లేకపోతే వట్టిగా పేపరు మీదే చూపెడుతున్నారా?

స్పీకర్ సర్. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడే వున్నారు. నా రిక్వెస్ట్ ఏమిటంటే ఎలొకేషన్ ఆఫ్ వాటర్ 200 అడిగాము, 200 ఇస్తారో, 300 ఇస్తారో మేము అడిగాము. ఏది చేస్తారు అది తరువాత విషయం. ఆల్‌రెడీ ఎగ్జిక్యూట్ అవుతున్న ప్రాజెక్టులు సరిగా జరగడం లేదు. ఇప్పటికి మూడు సంవత్సరాలు అవుతున్నది. అక్కడ పైప్‌లైన్లు వేయడంలేదు. తమరు ఒకసారి రివ్యూ చేయండి. అర్థం అవుతుంది. మేము అడిగింది ఫ్లోరోసిస్ గురించయితే ఆయన ఎలొకేషన్ గురించి చెబుతున్నారు.

# జి.హెచ్.ఎం.సి. పని తీరు

20-7- 2007

ఇది చాలా ముఖ్యమమైన ప్రశ్న అధ్యక్షా! గ్రేటర్ హైదరాబాద్ చేశామని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నది. మేము ఆ రోజే చెప్పాం ఇంత పెద్ద గ్రేటర్ హైదరాబాద్ క్రియేట్ చేస్తే, పరిపాలనాపరంగా చాలా సమస్యలు వస్తాయని, కావాలంటే రంగారెడ్డి జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలను కొన్నింటిని కార్పొరేషన్స్‌గా డివైడ్ చేయండి అని చెప్పిన తర్వాత, గవర్నమెంట్ చేసింది. చేసిన తర్వాత ఫాలో అప్ యాక్షన్ ఏమి తీసుకున్నారు? హైదరాబాద్ చుట్టు పక్కల ఉన్న మున్సిపాలిటీలు గతంలో ఒక సిస్టమేటిక్‌గా పని చేసేవి, వాటి ఆర్థిక పరిస్థితి మెరుగుపరుస్తూ, అక్కడ కొన్ని డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ జరుగుతున్న సందర్భంలో ఈ రోజు మీరు వాటన్నింటిని మెర్జ్ చేసేశారు. చేసిన తర్వాత సంబంధిత ఎం.ఎల్.ఏ.లతో ఒక్క మీటింగ్ కూడా పెట్టలేదు. వారి ఇష్టానుసారం అడ్మినిస్ట్రేటివ్ యూనిట్స్ అన్నింటిని మార్చేశారు. ఇప్పుడే మంత్రిగారు చదివారు. ఒక మున్సిపాలిటీకి 65 కోట్ల రూ.లు, ఇంకొక మున్సిపాలిటీకి 2 కోట్ల రూ.లు, ఇంకొక మున్సిపాలిటీకి రూ.13 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ అంతటికి ఒకే ఒక స్పెషలాఫీసరును పెట్టారు. ఆయన మొత్తం సిటీ తిరుగుతుంటారు. ఆయన దగ్గరకు ఎవరు వెళ్లగల్గుతారు? కాంప్రిహెన్సివ్ డెవలప్‌మెంట్ ప్లాన్ అంటూ ఒకటి ఉండాలనా? ఒక పద్దతి ఉండాలనా? ఏ పద్ధతిలో మీరు ఫండ్స్ ఇస్తున్నారు? ఉన్న ఫండ్స్ అన్నీ పుల్లప్ చేసేయడం, మొత్తం ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టడం. దాంతో డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ బాగా కుంటుపడ్డాయి. గతంలో మేము ఢిల్లీ నుండి శ్రీధరన్ అనే అధికారిని పిలిచి మెట్రో వర్క్స్ స్టార్ట్ చేయించాలని ఇనీషియేట్ తీసుకున్నాము . దానికి ఇంతవరకు అతీగతీ లేదు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి అతీగతి లేదు. మూసీ ప్రక్షాళనకు మేము నిధులు మంజూరు చేశామని ప్రభుత్వం చెప్పుకుంటున్నది. మా పీరియడ్‌లో వాజ్‌పేయి గారితో శంకుస్థాపన చేయించి, వర్క్స్ స్టార్ట్ చేయిస్తే, దానికీ ఇంతవరకు అతీగతి లేదు . మొన్న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏవో కొన్ని

ఫండ్స్ ఇస్తే, దాన్ని ఏదో మీరు ఇచ్చినట్లుగా చెప్పుకుంటున్నారు. ఒక వైపు ట్రాఫిక్ సమస్య, మరొక వైపు ఇతర సమస్యలు ఉన్నాయి, గ్రేటర్ హైదరాబాద్ చేసిన తర్వాత మొత్తం కన్‌ఫ్యూజ్ చేసేశారు. అంతకు ముందు శివారు మున్సిపాలిటీలకు చెందిన కమీషనర్లు మా అందరికీ అందుబాటులో ఉండేవారు. వారికి కొన్ని పవర్స్ ఉండేవి. వాటన్నంటిని తీసేశారు. ఓన్లీ సింగిల్ మ్యాన్ షో అయిపోయింది. ఇంత పెద్ద ఏరియాలో ఒక్క ఆఫీసర్ ఎంతవరకు తిరగగల్గుతాడు? సరైన ప్లానింగు లేదు. There is no coordination among the Officers. మొత్తం పరిపాలనను గాలికి వదిలివేశారు. పేరుకు మాత్రం గ్రేటర్ హైదరాబాద్ అని గొప్పగా చెప్పుకుంటున్నారు. కాని వాస్తవానికి మీరు ఏ మాత్రం పనులు చేయడం లేదు. నేను మంత్రిగారిని అడగదలచుకున్నాను. మీరు ఎప్పటిలోగా టోటల్‌గా దీనికి సంబంధించిన అధికారులను పోస్టు చేస్తారు? మీరు ప్లానింగ్ డిపార్టుమెంట్‌ను ఎప్పటిలోగా స్ట్రెంథెన్ చేస్తారు? ఇప్పుడు ఎలాగూ ఎలక్టెడ్ బాడీస్ లేవు. ఉన్న ఒక్క హుడాకు ఒకే ఒక ఛైర్మన్. దానికి ఇంతవరకు పాలకవర్గం వేయలేదు. కాంప్రిహెన్సివ్ ప్లానింగు లేదు. ఎం.ఎల్.ఏ.లతో ఇంతవరకు ఒక్క మీటింగు కూడా పెట్టలేదు. హుడా వాళ్లు పెట్టరు. మెట్రో వాటర్ వర్క్స్ వాళ్లు కూడా పెట్టరు. ఎలెక్టెడ్ బాడీస్ లేవు. రోడ్స్, డ్రైనేజి లేక వాటర్ రాక ఇబ్బందులు పడుతూ వుంటే ఇష్టానుసారం గ్రేటర్ హైదరాబాదు పేరుతో ప్రభుత్వం చేస్తూ ఉంది. Let him specifically tell.

ప్రొటెస్టు రిజిస్టరు కాలేదు సార్. అన్నీ టెక్నికాలిటీస్‌తోనే నడిపిస్తున్నారా?

(తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులందరూ లేచి అవకాశం కొరకు డిమాండు చేయసాగారు.)

హౌస్‌లో ప్రొటెస్ట్ చేసుకునే అవకాశం కూడా లేదా?

అపోజిషన్ పార్టీగా మా అభిప్రాయం చెప్పాలా వద్దా?

స్పీకర్ సర్, ఛైర్ అంటే మాకు అత్యంత గౌరవం ఉంది. మేము ఈ రోజు కొత్తగా రాజకీయాలలోకి, ఈ హౌస్‌లోకి వచ్చినవాళ్లం కాము. వాళ్లకు ఉన్న అనుభవం మాకు కూడా ఉంది. మాకు కూడా ప్రొసీజర్స్ ఏమిటి, ఎవరు ఏమిటి? ఏ విధానం ఏమిటి? ఎక్కడ ఫంక్షన్ చేయాలి? We Know very Well. ఎవరితో చెప్పించుకునే ఖర్మ మాకు పట్టలేదు. అధికారంలో వున్నవాళ్లకు అన్ని అధికారాలు చేతుల్లో ఉంటాయి కనుక అపోజిషన్ పార్టీగా పీపుల్స్ వాయిస్‌ను వినిపించాల్సిన బాధ్యత మాకు ఉంటుంది.

సార్, దయచేసి ఒకసారి మీరు అర్థం చేసుకోండి, ప్రజలు అర్థం చేసుకోవాలని చేతులెత్తి నమస్కారం చేస్తున్నాను. మాకు మైక్ ఇస్తే, మేము అయిదు నిముషాలు మాట్లాడగానే మీరు మొదలుపెడతారు. మాకు ఇక మైక్ దొరకదు. బంద్ అయిపోతుంది.

మాట్లాడేప్పుడు ఒక్క నిముషం కూడా మైక్ చూడరు. ఈ విధంగా ఉంటే మా పరిస్థితి

ఏమిటండీ? మెయిన్ అపోజిషన్‌గా మాకు వచ్చే కోటా రెండు ప్రశ్నలు. ఈ రోజు నేను ఏమి తప్పు చేశాను? గ్రేటర్ హైదరాబాద్‌కు సంబంధించిన వ్యవహారం వచ్చింది. నా స్వంత కానిస్టిట్యుయెన్సీలో మూడు మునిసిపాలిటీలు ఉన్నాయి. అక్కడ పని జరగడంలేదు.

స్పీకర్ సర్, ఈ రోజు మాకు ఉన్న పరిస్థితులలో, టైం లిమిటేషన్‌లో మేము ప్రశ్న అడిగితే వారు కొంత జవాబు చెప్పారు. ఒకవేళ శాటిస్‌ఫ్యాక్టరీగా జవాబు వస్తే నేను ప్రొటెస్ట్ ఎందుకు చేస్తాను? సార్, మంత్రిగారి జవాబులోనే చెప్పారు ఒక మునిసిపాలిటీకి రూ. 65 కోట్లు ఇచ్చారు. మరొక మునిసిపాలిటీకి రూ. 1 కోటి మాత్రమే ఇచ్చారు. ఆయనే చెప్పారు. నా నియోజకవర్గంలో అధికారులు వారి ఇష్టానుసారంగా చేస్తున్నారు. ఈ విషయాలు చెప్పకూడదా? మీకు నమస్కారం చేసి చెబుతున్నాము. డెమొక్రసీ ఫంక్షన్ చేయాలంటే ప్రజల పక్షాన ఉండే ప్రతి పక్షం తప్పక పోరాటం చేస్తుంది. ప్రభుత్వాన్ని ప్రొటెక్ట్ చేసే పద్ధతిలో స్పీకరు పనిచేస్తున్నారు అనేది రాజకీయ చరిత్రలో చెడ్డపేరు వస్తుంది. దయచేసి అట్లా ఉండవద్దని మీ శ్రేయోభిలాషిగా చెబుతున్నాను. I don't Want to mention more than that. స్పీకర్ పైన గౌరవం ఉన్న వ్యక్తిగా ఒక విషయం చెబుతున్నాను. మా ప్రొటెస్ట్, గ్రేటర్ హైదరాబాద్ విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు ప్రాపర్‌గా తీసుకోవడంలేదు . గతంలో ఉన్న అడ్మినిస్ట్రేషన్‌ను కొలాప్స్ చేశారు. అది నడవలేదు. నిధులు ఇవ్వడంలేదు. ఏ ఒక్క పని సక్రమంగా జరగడంలేదు. అధికార యంత్రాంగం ఎలెక్టెడ్ పర్సన్స్‌ను ఎవరినయినా పిలిచి ఒక్క విషయం కూడా చెప్పలేదు. ఇంతవరకు ఒక్క మీటింగ్ కూడా పెట్టలేదు. కార్పొరేషన్ మీటింగ్ లేదు. మునిసిపల్ మీటింగ్ లేదు. హుడా మీటింగ్ కూడా లేదు.వారి ఇష్టానుసారంగా అధికారులు పనిచేస్తున్నారు తప్ప వర్క్స్ జరగడంలేదు. అస్తవ్యస్థంగా ఉంది. దీనికి తీవ్ర నిరసన తెలుపుతూ సభ నుండి వాకౌట్ చేస్తున్నాము.

(అధికారం పక్షం నుండి అభ్యంతరం)

# హెచ్.ఎం.డి.ఏ. పరిధి విస్తరణ

**26-3-2008**

అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు ఉద్దేశ్యాల గురించి చాలా వివరంగా వివరించారు. హైదరాబాదు మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఇప్పుడు క్రియేట్ చేస్తున్నారు. బహుశా దేశంలో విస్తీర్ణపరంగా చూస్తే ఇది చాలా పెద్దది. ఇంతకు ముందు మంత్రిగారు కూడా ఈ విషయాన్ని చెప్పారు. సుమారు ఆరు వేల చదరపు కిలోమీటర్ల పైగా విస్తీర్ణంతో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అయిదు జిల్లాలకు చెందిన 38 మండలాలను, హైదరాబాదు నగర కార్పొరేషన్‌ను కలుపుకొని, హైదరాబాదు చుట్టుపక్కల ఉన్న మున్సిపాలిటీలను కలుపుకొని పెద్ద అథారిటీగా క్రియేట్ చేస్తున్నారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికోసం ఈ విధంగా ఏర్పాటుచేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. వారు చెప్పినట్లు చాలా పద్ధతి ప్రకారం అభివృద్ధి జరిగితే చాలా సంతోషం. గత అనుభవాలను కూడా ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటే బాగుంటుంది.

ఇప్పటికే హైదరాబాదు నగర పరిస్థితి చాల దారుణంగా ఉంది. ఇప్పుడున్న పరిమితమైన ప్రదేశంలోనే ఉన్న హుడా ఏ విధంగానూ పద్ధతి ప్రకారం ప్రణాళికకు అనుగుణంగా అభివృద్ధి చేయలేకపోయారు. అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను, అనుమతులు లేకుండా వేస్తున్న లేఔట్లను కూడా ఏవిధంగా నియంత్రించలేకపోయిందో మనందరికీ తెలుసు. ఆ అనుభవం మనకు ఉంది, ఇప్పుడు కూడా చూస్తున్నాం. అయినా హైదరాబాదుతో సహా, నగరం చుట్టుపక్కల ఉన్న 5 జిల్లాలోని ముప్పై ఎనిమిది మండలాలను దీని పరిధిలోకి తెస్తున్నారు. ఇది సామన్యమైన విషయం కాదు. ఊరికే చట్టం తీసుకొచ్చి, గీత గీసుకుని రేపటినుంచి ఈ ప్రాంతాలన్నీ హైదరాబాదు మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోకి వస్తున్నాయని చెప్పి, చేతులు దులుపుకుంటే జరగబోయే పరిణామాలు ఏవిధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించాలి. చుట్టుపక్కల గ్రామాల

సర్పంచులు, మున్సిపాలిటీలలోని ఛైర్మన్లు, మండలాల ఛైర్మన్లు వారు అభివృద్ధిలో ఇక మా బాధ్యత లేదు, అంతా హైదరాబాదు మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ. మమ్మల్ని ఏమీ చేయనివ్వడంలేదని చెబుతారు.

ఇందులో రెండు ప్రధానమైన అంశాలు ఉన్నాయి. ఈ అథారిటీ పరిధిలోకి నల్గొండ జిల్లాలోని భువనగిరి నుంచి మొదలుపెట్టి అటువైపు మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి వరకు తీసుకొస్తున్నారు. అటువైపు ఆమనగల్లు నుంచి, మెదక్ జిల్లా, రంగారెడ్డి జిల్లా మొత్తం తీసుకొచ్చి అథారిటీలో కలుపుతున్నారు. దానికి తగినట్లుగా మీరు స్టాఫ్ ప్యాటర్న్ పెంచబోతున్నారా? మీరు ఆఫీసర్లకు అధికార విధులను అప్పచెప్పినపుడు వారికి కావలసిన మౌలిక సదుపాయాలు మీరు కల్పించారా? ఇప్పుడున్న అన్ని అథారిటీలను మూసివేస్తున్నారు. హైదరాబాదు ఎయిర్‌పోర్టు అథారిటీ, బుద్ధపూర్ణిమ డెవలప్‌మెంట్ అథారిటీ, కులీకుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ అన్ని రద్దవుతాయి. అన్నింటినీ కలిపి సింగిల్ అథారిటీగా చేస్తున్నప్పుడు దానికి తగినట్లుగా సిబ్బందిని పెంచడానికి మీరు ప్రణాళికలు తయారుచేశారా?

మహబూబ్‌నగర్ జిల్లాలోని అమనగల్లు, కొత్తూరు నుంచి ఇంటిప్లాన్‌ల ఆమోదం కోసం హైదరాబాదు చుట్టూ ప్రజలు తిరుగుతారా? లేకపోతే వారికిష్టం వచ్చినట్లు కట్టుకుంటూ పోతే, తరువాత రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం చేస్తారా? ఇప్పటికే హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఉంది. అయినా ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు రోడ్లు వేసుకుంటున్నారు, ఇండ్లు కట్టుకుంటున్నారు. చనిపోయిన మాజీ సర్పంచ్‌ల సంతకాలతో ప్లాన్ అప్రూవల్ పొందుతూ బ్రహ్మాండంగా పనులు చేసుకుంటున్నారు. అయినా వాటిని రెగ్యులరైజ్ చేసే దిక్కు లేదు. ఆ విధంగా మీ పరిపాలనలో కూడా జరిగాయి. కొత్త అథారిటీకి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసి, దానిని రెగ్యులేట్ చేయలేకపోతున్నారు. ఈ అథారిటీ పరిధిని 5 జిల్లాలకు విస్తరించిన తరువాత, సరైన ప్లానింగ్, సిబ్బందికి శిక్షణ , అథారిటీ ప్రాంతంలో కావాలసిన తాగునీరు, మురుగునీటి సదుపాయాల కొరకు సౌకర్యాలు, రోడ్లు గురించి ప్లానింగ్ చాలా అవసరముంది.

ఈ అథారిటీలో ప్రభుత్వ ముఖ్యకార్యదర్శులను సభ్యులుగా వేశారు గానీ ఇవన్నీ చేయగలుగుతారా అని మంత్రిగారిని నేను ప్రశ్నిస్తున్నాను. దానికి తగినట్లుగా అధికారులు, సిబ్బంది ఏవిధంగా ఉండాలో, ఏ పద్ధతిలో ఎవరు చేయాలనే సమగ్రమైన ప్లానింగ్ తయారుచేశారా? చేస్తే సభకు తెలియజేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ చట్టం తీసుకొచ్చినందువలన మండలాలలో, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల గురించి స్థానిక ప్రజా ప్రతినిధులను ఏమి అడిగినా సమాధానం చెప్పేవారు లేకుండా వారి అధికారాలన్నీ హరించి మొత్తం అధికారాలన్నింటినీ మీరు కేంద్రీకరించిన తరువాత రేపు ఏమి జరిగినా మీరు ఏమి చేస్తారు? ఇప్పటికే సరైన టౌన్ ప్లానింగ్ లేక హైదరాబాదు రోడ్లు ఎంత అధ్వాన్నంగా దెబ్బతింటున్నాయో చూస్తున్నాం. రోడ్ల లింకేజీ సక్రమంగా లేదు.కానీ ఇది చాలా ముఖ్యమైన అంశం కావున దానిపైన మంత్రిగారు

ఆలోచన చేసే బాగుంటుంది.

ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ ప్రస్తుత హైదరాబాదు నగర జనాభా సుమారు 67 లక్షలు ఉందని, 2021 నాటికి నగర జనాభా కోటీ ముప్పై ఐదు లక్షలు కావచ్చునని అంటున్నారు. మీరు ఒక అథారిటీని క్రియేట్ చేస్తున్నామన్నారు. అలా అథారిటీ క్రియేట్ చేసినంత మాత్రాన, ఒక స్కెచ్ గీసి మ్యాప్ తయారుచేస్తే, అయా మండలాలు మా పరిధిలోకి వచ్చాయిని చెప్పి, చట్టం తీసుకరావడం కాదు. దానికి అనుగుణంగా మీరు ఏమి ప్రణాళికలు తయారుచేశారు? ట్రాఫిక్ నియంత్రణకు మీకు ఉన్న యంత్రాగం ఏమిటి? ఆ యంత్రాంగానికి ప్లానింగ్ విషయంలో అంచనాలున్నాయా? ఉంటే వివరించవలసిందిగా కోరుతున్నాను. మీరు ప్రవేశపెట్టిన బిల్లులో కొంతమంది అధికారులు సభ్యులుగా ఉంటారని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాదు నగరంలో ప్రజలు ట్రాఫిక్ సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. దానికి కారణం సరైన ప్రణాళికలు లేకపోవడమే.

**ఇతర మెట్రోపాలిటన్ నగరాలలో రోడ్లతో హైదరాబాదు రోడ్లను పోల్చి చూస్తే చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. ఇక్కడ సరైన ప్లానింగ్ లేదు. నగరంలోని ట్రాఫిక్ సమస్యలను నివారించడంకోసం నగర పోలీసు కమీషనర్‌ను, లేకపోతే సంబంధిత ట్రాఫిక్ అడిషనల్ సీపీని కూడ ఈ కమిటీలో సభ్యులుగా నియమిస్తే బాగుండేది.** రైల్వేస్‌కు సంబంధించినవారిని, టెలికాం రంగానికి సంబంధించిన చాలా మందిని సభ్యులను నియమించారు కానీ, ట్రాఫిక్‌కు సంబంధించిన అధికారులను నియమించలేదు. దానితోపాటు ట్రాఫిక్ సమస్యలపై అనుభవమున్న నిపుణులను కూడా సభ్యులుగా నియమించే విషయం ఆలోచించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరతున్నాను. మ్యాన్‌పవర్ ప్లానింగ్‌కు సంబంధించి ఏమి చేశారో మంత్రిగారు వివరించాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, పెద్దలు వారంటే గౌరవంతో నేను ఏమంటలేను. కాని, మీరు అందరూ ఎన్నుకోబడ్డారు, కనుక మిమ్ములను సంప్రదిస్తాం. సభలో ఈ బిల్లును పాసు చేయాల్సింది. కాబట్టి, ఈ బిల్లు పెట్టారు. లేకపోతే ఈ మహానుభావులు ఈ బిల్లును కూడా పెట్టే వారు కాదు. చట్టసభ కనుక ఈ బిల్లు తెచ్చినారు తప్ప మరేమీ లేదు. ఈ బిల్లు పాసు కావాలని మంత్రిగారు మీరు తొందర పడవద్దు. ఈ బిల్లులో అనేక అంశాలు వున్నాయి. సగం తెలంగాణను మొత్తం దీనిలో తీసుకొని వస్తున్నారు. 54 మండలాలు, 38 రూరల్ మండలాలతో కలుపుకుంటే, 5 జిల్లాలను కూడా ఈ పరిధిలోకి తీసుకొని వస్తున్నారు. మీరు అనేక మండలాలలో వున్నటువంటి ప్రజానీకానికి రేపు ఏ పర్మిషన్ కావాలన్న, ఏ సమస్య వచ్చిన, మీరు మొత్తం సెంట్రలైజ్ చేస్తున్నారు. ప్రాపర్ ఆలోచన చేయడం లేదు. మీరు హడావుడిగా, తొందరపడి, ఏదో రకంగా 5 జిల్లాలను కలిపి ఈ యొక్క గ్రేటర్ హైదరాబాద్‌గా చేయాలనే ఉద్దేశంతో చేస్తున్నామని చెప్పారు. కాని ఉద్దేశాలు వేరే వున్నాయి. బిల్లును ఇక్కడ తీసుకొని వచ్చి హైదరాబాద్‌ను ఇంకా పెద్ద హైదరాబాద్‌ను చేశామని చెప్పి, మొత్తం 5 జిల్లాలను తీసుకొని వచ్చే ప్రయత్నం మీరు చేస్తున్నారు. నిన్న ఒక

ప్రొవిజన్‌ను హౌజ్‌లో పెట్టారు. మంత్రి గారు కూడా దీనిని చదివారో, లేదో, నాకు తెలియదు. The from and manner of amending Metropolitan Development Authority Bill, without handing over Government land to the Metropolitan Authority. Do you want to hand over the entire land to the Metropolitan Authority? దీనిని మీరు కారిఫై చేయండి. మెట్రోపాలిటన్ అథారిటీ అంటే మీరు 5 జిల్లాలలో వున్న ల్యాండ్స్ మొత్తం మెట్రో పాలిటన్ అథారిటీకి అప్పజెప్పేందుకు, మీరు ఉద్దేశంగా పెట్టుకున్నారు. హైదరాబాదులో వున్నటువంటి హుడా భూమిని అమ్మడానికి మీరు చూస్తున్నారు. ఈ 5 జిల్లాలలో వున్నటువంటి పొలాలను అన్నింటిని కూడా గవర్నమెంట్ ల్యాండ్‌ను మీరు రేపు తీసుకొని పోతున్నారు. ఈ యొక్క ముసుగులో వున్నటువంటి గవర్నమెంట్ ల్యాండ్, గ్రామపంచాయితీలో వున్నటువంటి ల్యాండ్స్‌ను మొత్తం మీరు రేపు ట్రాన్స్‌ఫర్ చేస్తారు. మీరు చేస్తారా, చేయరా అనేది చెప్పండి. మీరు ఈ ప్రొవిజన్‌ను ఎందుకు పెట్టుకున్నారు? మీరు ఈప్రొవిజన్ ఎందుకు పెట్టుకున్నారో చెప్పండి.

ఈ ఐదు జిల్లాలో మీరు ఒకటి పెట్టుకున్నారు. ఎక్విజషన్ ఆఫ్ (అంతరాయం) మెట్రోపాలిటన్ అథారిటీ అవసరం ఉంది అంటే, ఈ అథారిటీ యొక్క జ్యూరిస్‌డిక్షన్‌లో ఏ ల్యాండ్‌నైనా ఎక్వైర్ చేసి ప్రొవిజన్స్ అన్నీ ఇందులో పెట్టి, మేము మంచి ఉద్దేశ్యంతోనే చేస్తున్నాం అంటే సరిపోతుందా? **ఈ నగరాన్ని మహా నగరంగా తీర్చిదిద్దుతున్నాం అంటే మహానగరం అయిపోతుందా? ఎక్కడో ఉన్నటువంటి వికారాబాద్, కొత్తూరు, సంగారెడ్డిని తీసుకు వచ్చి మొత్తము ఐదు జిల్లాలలో ఉన్న ఏరియాను అంతా తీసుకు వచ్చి, మీరు అథారిటీని క్రియేట్ చేసి ఎలా అభివృద్ధి పరుస్తున్నారో, మీ ప్లానింగ్ ఏమిటో చెప్పాలి.** మీకు ఒక ప్లానింగ్, ఒక పద్ధతి లేకుండా హడావుడిగా కావాలని చేస్తున్న రాజకీయ నిర్ణయమే తప్ప ఇది నగర అభివృద్ధికి చేస్తున్న నిర్ణయం కాదు. ఇప్పుడు ఉన్న హుడా పరిధిలోనే సక్రమంగా ప్లానింగ్ జరగడం లేదు. తెలంగాణాలో ఉన్న ఐదు జిల్లాలను ఒకే పరిధిలోకి తీసుకువచ్చి మీరు ఏమి ప్లానింగ్ చేయదలచుకున్నారు? కనుక మీరు దయచేసి పట్టుదలకు పోకుండా అతి కీలకమైన నిర్ణయం తీసుకున్నప్పుడు మేము అక్కడ ఎమ్ఎల్ఏ లుగా ఉన్నాం. శాసనసభ్యులతో కనీసం ఒక్కసారైన మీరు మీటింగ్ పెట్టారా? ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకొనే ప్రయత్నం అయినా మీరు చేశారా? మీరు ఎవరినీ అడుగకుండా మొత్తానికి ఒక మ్యాప్‌ను తీసుకొని మ్యాప్‌లో ఉన్న మండలాలను తీసుకువచ్చి దీని క్రింద పెట్టి, దానికి అపారమైన పవర్స్ ఇచ్చుకుంటూ ఈ విధంగా మీరు చేయడం ఎంతవరకు సమంజసం? కనుక దీనిని సెలక్ట్ కమిటీకి పంపించండి. ఆదరా బాదరాగా పంపించవద్దు. కావాలంటే టైమ్ బౌండ్ పెట్టండి. స్పీకర్ గారు మీరు టైమ్‌ను నిర్ణయించండి. నాలుగు లేక ఐదు మీటింగులు పెట్టిన తర్వాత నిర్ణయం తీసుకోండి. మీరు ఏదీ చేయకుండా ఇష్టానుసారంగా కొద్దిమంది ఆఫీసర్లను కుర్చోపెట్టుకొని ఏమైనా చేసి ఐదు జిల్లాలను ఇందులోకి తీసుకురండి అంటే వారు మ్యాప్‌లో పెన్సిల్‌తో గీసేసి ఉన్న మండలాలన్నింటిని ఇందులోకి లాగేస్తారు. పవర్స్ అన్నీ ఈ అథారిటీకి ఇస్తున్నారు. ముఖ్యమంత్రిని తీసుకువచ్చి చైర్మన్ చేస్తున్నారు. ఇది ఎంతవరకు

సమంజసం. కనుక దీనిని ఖచ్చితంగా సెలక్ట్ కమిటీకి పంపమని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

Chairman sir, with due respects to the Chair, I want to remind you - ఇది చట్ట సభ. ఇక్కడ మనమున్నది చట్టాలు చేయడానికి. ఒక వివాదాస్పద బిల్లు చర్చకు వచ్చినపుడు మొత్తం ప్రతిపక్షం అంతా దాన్ని సెలక్టు కమిటీకి పంపాలని డిమాండ్ చేస్తున్న సందర్భంలో మినిష్టర్‌గార్ని సెలక్టు కమిటీకి పంపుతారా లేదా అని రెండు, మూడు సార్లు స్పీకర్ అడిగి, నేను పెట్టను అన్న తర్వాత కూడా తిరిగి అపోజిషన్ పార్టీల అభిప్రాయాలు తీసుకున్న సాంప్రదాయాలు ఉన్నాయి ఈ చట్ట సభలో. మాకు తెలిసో, తెలియకనో, ఏదో రకంగా చదివేసి, పాస్ చేసుకుని వెళ్ళిపోదామనుకుంటే, we will go out. మాకు మెజార్టీ ఉంది, మీకు ఇష్టం వచ్చింది చేసుకోండని అనుకుంటే, మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి (అంతరాయం)

ఏమిటండీ, డెమక్రటిక్ ప్రిన్సిపుల్ కూడా మీరు పాటించకపోతే ఎలా? కనీసం ప్రజాస్వామిక పద్ధతుల్ని కూడా పాటించకపోతే ఎట్లా? అసలే ప్రజాస్వామ్యం సగం ఖూనీ చేయబడుతున్నది ఈ హౌజ్‌లో మీరు చేస్తున్న ప్రవర్తన వల్ల, ఆ ఛైర్ చేస్తున్న ప్రవర్తన మూలంగా. ఇంత ముఖ్యమైన బిల్లుపైన మేము ఆందోళన వెలిబుచ్చి, దానికి మంత్రిగారి నుండి సరైన సమాధానం కూడా రాబట్టకుండా మీరు ఏదో రకంగా క్లాజులు చదివేసి, బిల్లు పాస్ చేసేసుకుంటాము, మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండనే పద్ధతిలో మీరు ప్రవర్తించడం మాకు చాలా బాధాకరంగా ఉంది అధ్యక్షా. మా అభిప్రాయాన్ని కూడా గౌరవించకపోతే ఎలా? కనీసం మా ప్రొటెస్టు చెప్పేందుకు గాని, మేము ఏమి చేయాలో కూడా చెప్పకుండానే, మెజార్టీ ఉంటే చేసేయడమేనా? ఇక అపోజిషన్ ఎందుకండీ? సభ్యులు దీని సరిగా చదివి ఉండదు. దానికి సంబంధించిన వ్యక్తులు లేరు. **ఇటువంటి బిల్లు వచ్చినపుడు దీనికి సంబంధించిన శాసనసభ్యులతోనైనా మాట్లాడాలి కదా! మాట్లాడడలేదు. వాళ్లతో ఇంతవరకు ఒక్క మీటింగు కూడా నిర్వహించలేదు. ఈ ప్రభుత్వం వచ్చి నాలుగేళ్లు అయింది. హుడా ఉంది. హుడా పరిధిలో నా నియోజవర్గమంతా వస్తుంది. అదే విధంగా కిషన్‌రెడ్డిగారి నియోజకవర్గం వస్తుంది. మా అందరితో ఒక్క మీటింగు అయినా పిలిచారా?** నాలుగేళ్లు అయిపోతున్నది. ఈ ముఖ్యమంత్రిగారు తను అనుచరుడు ఒక్కడిని హుడాకు ఛైర్మన్‌గా చేసి వదిలిపెట్టేశారు తప్ప, మిగతా సభ్యుల్ని ఎవర్నీ వేయలేదు. నాలుగేళ్ల నుండి సభ్యుల్ని ఎవర్నీ వేయకుండా హుడాను మొత్తం నిర్వీర్యం చేసేశారు. వాళ్ల ఇష్టానుసారం చేస్తారు. అక్కడ ఏమి చేస్తున్నారో తెలియదు. ఈవిధంగా ప్రస్తుతం ఉన్న బోర్డు పరిస్థితి ఇలా ఉంటే, ఇప్పుడు మొత్తం 54 మండలాల్ని తీసుకుని వచ్చి ఇందులో పడేస్తున్నారు. అయిదు జిల్లాలను తీసుకుని వస్తున్నారు. జిల్లాలలో అడ్మినిస్ట్రేషన్ లేకుండా చేస్తున్నారు. అటువంటి సందర్భంలో బిల్లును సెలక్టు కమిటీకి పంపండయ్యా ! కావాలంటే కొంతసేపు కూర్చొని ఆలోచన చేద్దాం. మంచి సజేషన్స్ ఇస్తామని చెపితే కూడా, మీకు పవర్స్ ఉన్నాయి కదా అని, మెజార్టీ ఉంది కదా అని మీ ఇష్టానుసారం బిల్లును పాస్ చేసుకుని పోతామంటే, ఇక ఇక్కడ అపోజిషన్ ఎందుకండీ? అటువంటప్పుడు మా అభిప్రాయాలు ఎందుకు తెలియచేయాలి? ఎందుకు బిల్లుల్ని సభ ముందుకు తీసుకుని

వస్తున్నారు? ఇది పూర్తిగా అప్రజాస్వామిక పద్ధతిలో పోతున్నది. This is not the way of conducting the proceedings in the House.

కనుక దయచేసి నేను మినిస్టర్‌గాని రిక్వెస్టు చేస్తున్నాను. He is a senior most Minister. దయచేసి పట్టుదలకు పోకండి. సెలక్టు కమిటీకి పంపండి. పది మీటింగులు అవసరం లేదు, రెండు మీటింగులు పెట్టండి. ఆ మీటింగుల్లో సజెషన్స్ తీసుకోండి. We can again come back to the House. మళ్లీ హౌజ్‌కు వద్దాము. పంతాలకు, పట్టుదలకు పోవద్దండీ! దానిపైన ఆలోచన చేయండి. ఈ విధమైన చర్యల వల్లే రీజనల్ ఫీలింగ్స్ వస్తున్నాయి మళ్లీ మేము నోరెత్తితే, ఇక్కడ మళ్లీ కంట్రావర్సీ అవుతుంది, కాబట్టి దయచేసి మీరు ఈబిల్లును సెలక్టు కమిటీకి పంపండి. తెలంగాణ ఏరియాలో ఉన్న అయిదు జిల్లాల్ని నాశనం చేయడానికి చేస్తున్న ప్రయత్నమే ఈ బిల్లు. ఇటువంటి బిల్లును మీరు పాస్ చేయవద్దు, ప్రాపర్‌గా ప్లాన్ చేయండి. డెవలప్‌మెంట్ మీ యొక్క ఉద్దేశ్యం అయితే, దీనికి చాలా అమెండ్‌మెంట్స్ అవసరం ఉంది. కాబట్టి సెలక్టు కమీటీకి పంపించాలని నేను మళ్లీ ఒకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. పంతాలకు మీరు పోవద్దు. Sir, we want division. We don't want to be party. There are precedents where protest was registered at the time of passing the Bill.

# పత్రికా స్వేచ్ఛ

**13-11-2007**

మేడమ్ స్పీకర్ గారూ, రాష్ట్రంలో ప్రతి రోజూ అనేక విధాలైన నేరాలు జరుగుతూ ఉంటాయి. పోలీసులు రోజూ వేలాది కేసులను పెడుతూ ఉంటారు. ఈ శాసన సభలో ప్రత్యేకంగా ఇటువంటి చర్చ వచ్చిందంటే ఎందుకు వచ్చిందో, ఏ పరిస్థితిలో వచ్చిందో వివరించకుండా, మనం ఏదో ఇద్దరిపైన కేసులు పెట్టిన సందర్భంలో ఇక్కడ చర్చ చేయము. రఘువీరారెడ్డిగారు బాధ్యత గల మంత్రిగారు. వీరు ఎవరి గురించి మాట్లాడుతున్నారో, ఎందుకు మాట్లాడుతున్నారో, దాని యొక్క ఇంపార్టెన్స్ ఏమిటో తెలుసుకోవాలి. ఆయనను నేను రిక్వెస్టు చేస్తున్నాను. లేకపోతే 420, 445 లేదా ఇంకేవో రెండు సెక్షన్సు మీదో మాట్లాడటం కోసం కాదు మేము ఇక్కడ నిలబడింది.

ఈనాడు టోటల్‌గా ఒక డెమోక్రసీలో, ఒక ప్రజాస్వామ్య దేశంలో మనం ఉన్నాము. ఎందుకంటే ఈ రోజు ఇక్కడ మీ ప్రవర్తన, మీ ధోరణి ఎలా ఉందంటే, మీరంతా ఏదో మహారాజులు అనుకుంటున్నట్లుంది "మేం ఎన్నుకోబడ్డాము, మాచేతిలో రాజ్యం ఉంది, మేం ఏం చేసినా నడుస్తుంది. మేము ఏమి చేసినా మీరు వినాల్సిందే, లేదంటారా తీసుకుపోయి జైల్లో పెడతాం అనే పద్ధతిలో ఉన్నారు? ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, ప్రజాస్వామ్య ధర్మకర్తలుగా పని" చేయవలసిన మీరు మహారాజులు అనుకుంటున్నట్లుగా ఉంది. మీరు మహారాజులు కాదయ్యా, కాస్త భూమ్మీద నిలబడండి. మీరు ప్రజాస్వామ్య దేశంలో ఉన్నారు. మీరు రాజరికపు వ్యవస్థలో లేరని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. I want to remind you not only in this particular action ఈ ఒక్క ప్రత్యేకమైన రెండు కేసుల మీదనే కాదు. మీ ధోరణిని, ప్రవర్తనను, మీ స్టైల్‌ను, మీ మెన్షనింగ్‌ని చూస్తే పూర్తిగా ఓ నియంతృత్వ ధోరణితో మీరు పోతున్నట్లుంది.

అది మంచిది కాదని చెప్పడానికే ఈ ప్రయత్నం . పత్రికల వారు ఏం చేస్తారు?

పత్రికలలో అనేక విషయాలు వస్తాయి. ప్రభుత్వంలో ఉన్న వారు ఈనాడు ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు, ఈనాడు ప్రజల జీవితాలకు సంబంధించి అనేక నిర్ణయాలు రాజ్యాంగపరంగా చేయవలసిన బాధ్యత కలిగి ఉన్నారు. మీ ప్రభుత్వానికి ఆ బాధ్యత ఉంది. నేను లేదు, కాదు అనడం లేదు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం కూడా మంచి నిర్ణయం తీసుకోవాలి. మీరే సర్వంగా ప్రభుత్వ నిర్ణయాలు మీ ఇష్టానుసారంగా చేయడానికి వీలు లేదు. కనుక అక్కడ మీ నిర్ణయాలు మంచివా, చెడ్డవా అన్నదానిని మీరు చూసుకోవాలి. మీరు తీసుకున్న నిర్ణయాల ఫలితంగా ఏమి జరుగుతున్నదో ఏమిటో, ఆ నిర్ణయాలను తెలియజేసే బాధ్యత పత్రికలపై ఉంది.

అది ఒకవేళ వాళ్లకు తెలిసినటువంటి సమాచారం తప్పు అయినట్లయితే మీరు దానికి వివరణ ఇచ్చుకొనే అవకాశం వుంది. అదే విధంగా అనేక వేదికలున్నాయి, అనేక రకమైనటువంటి వెసులుబాటులు మనకందరికీ ఇవ్వబడ్డాయి. అది వదిలి నా చేతులలో అధికారం వుంది అనే ఉద్దేశ్యంతో వాళ్లను అరెస్ట్ చేయించి, జైళ్లలో పెట్టించి, సెక్షన్స్ పెట్టి భవిష్యత్తులో ఇంకెవరైనా ఇటువంటి కార్యక్రమం చేసినట్లయితే ఖబడ్దార్ అనే పద్ధతిలో వాళ్లను బెదిరించడానికి చేస్తున్న కార్యక్రమమే తప్ప ఇంకొకటి కాదు. పక్కన వున్న పాకిస్థాన్‌లో జరుగుతున్న కార్యక్రమం ఏమిటో, అదే విధంగా అక్కడి ముషారఫ్‌లాగా మేము కూడా ప్రవర్తిస్తామంటే కుదరదని మేము ఇక్కడ చెప్పదలచుకున్నాము. ఈనాడు you are accountable to this House, you are accountable to the people of this country as well as the state. ఆ విధంగా మీరు హౌస్‌లో వస్తే మీరు అకౌంటబుల్ కాదు. ఇక్కడకు వస్తే మమ్ములను బెదిరించి అపోజిషన్ పార్టీ నోరు మూయడానికి ప్రయత్నం చేస్తారు. బయటకు వస్తే పత్రికలను బెదిరిస్తారు. అదే విధంగా మీకు ఎదురు నిలబడి ఎవరూ మాట్లాడడానికి వీలులేదు. ఈ విధమైన నియంతృత్వంతో, వ్యవహారంతో మీ ప్రభుత్వం పరిపాలన కొనసాగుతుంది. ఇది మంచిది కాదు. ఇది వినాశనానికి దారి తీస్తుంది తప్ప ఇది మీకు మంచిది కాదని చెప్పదలచుకున్నాము. ఈనాడు మీరు ఇద్దరిని తీసుకువచ్చి అరెస్ట్ చేశారు. సస్పెన్షన్ మీద కేసులు పెట్టారు.

మేడం స్పీకర్ గారూ, ప్రభుత్వం చాలా పెద్ద యంత్రాంగం . ప్రభుత్వంలో చేస్తున్న నిర్ణయాలు ఏమైనా అమలవుతున్నాయా అని చూడడానికి అనేక రకాలైనవి ఈ దేశంలో అందుబాటులో వున్నాయి. అందులో ప్రధానమైనవి పత్రికలు. పత్రికలలో ఒకవేళ వాళ్లు తప్పు రాశారంటే మీరు ఖండించండి.వాళ్లు తప్పు రాస్తే మీరు తప్పని ఖండించండి. అల్టిమేట్‌గా వాళ్లేమీ, మేమేమి ఖూనీలు చేయలేదు, మర్డర్లు చేయలేదు, దొంగతనాలు చేయలేదు. మీరైతే మీయొక్క హౌసింగ్ స్కీంలో వాలంటరీ డిస్‌క్లోజర్ స్కీం ఒకటి మీరు పెట్టారు.

ఏ చట్ట ప్రకారంతో పెట్టారని నేను అడిగాను. ఈరోజు అదే విషయమై హైకోర్టు అడిగింది. ఇవాళ ప్రభుత్వాన్ని హైకోర్టు నిలదీసింది. ఏ చట్ట ప్రకారంగా దొంగతనం చేసిన

వ్యక్తిని నేనేదో అంటే ఆయనేదో పేదవాళ్లు దొంగతనం చేశారని మంత్రి తప్పుదారి పట్టించారు. ఈ రోజు అదే విషయమై హైకోర్టు అడిగింది . తప్పు చేసినటువంటి వ్యక్తులను ఏ విధంగా చేస్తారు? అదే పద్ధతిలో ఏ విధంగా తప్పులు జరుగుతున్నాయో వాళ్లకు సమాచారం ఇచ్చిన వ్యక్తులు వాళ్లు తప్పుడు వ్యక్తులని మీరు ప్రకటనలు చేయండి. అంతేగాని వాళ్ల మీద కేసులు పెట్టి, వాళ్లను జైళ్లలో పెట్టడం అనేది ఎంతవరకూ సమంజసమో ఒకసారి ఆలోచన చేయాలి. 420 కేసులు గానీ ఎటువంటి సెక్షన్‌లు పెట్టారండీ వాళ్లపైన. ఈ విధమైన సెక్షన్‌లు పెట్టి మీరు ఏమి సందేశాలు ఇస్తున్నారంటే మాకు ఎగనెస్ట్‌గా రాసిన వాళ్ల మీద కేసులు పెట్టబడతాయి, ఇంకెవరూ రాయడానికి వీలులేదనే పద్ధతిలో. మీరు ఈ విధమైన విధానాన్ని అవలంభించడం మంచిది కాదని చెప్పదలకుకున్నాను. కనుక వాళ్లపై అన్‌కండిషనల్‌గా ప్రభుత్వం కేసులు విత్‌డ్రా చేయాలి. అన్‌కండిషనల్‌గా వాళ్లను ఇమ్మిడియట్‌గా రిలీజ్ చేయాలి. ఈ విధమైనటువంటి చర్యలకు, కక్ష సాధింపు చర్యలకు, సమాచారాన్ని పూర్తిగా గొంతు నొక్కే చర్యలకు పాల్పడమని చెప్పి ప్రభుత్వం అస్యూరెన్స్ ఇవ్వాలి. ఆ విధంగా తక్షణమే చెప్పాలని చెప్పి మేము డిమాండ్ చేస్తున్నాము.

మేడం స్పీకర్ గారూ, హైకోర్టు వారు ఈ రోజున ఏ చట్ట ప్రకారంగా మీరు వాలంటరీ డిస్‌క్లోజర్ స్కీం ఇచ్చారో తెలియజేయండని చెప్పింది వాస్తవమా , కాదా? వాలంటరీ డిస్‌క్లోజర్ స్కీంకు చట్టంలో ఏ ప్రొవిజన్ అయినా ఏదైనా వుందా? మీ ప్రభుత్వ ప్రకారంగా మీ ఇష్టానుసారంగా మీరు తీసుకోడానికి ఎవరు అనే పద్ధతిలో హైకోర్టు మిమ్ములను అడిగిందా లేదా? మంత్రిగారికి ఒకవేళ తెలుసుంటే అడగమనండి. నేను పత్రికలు చదివి, పత్రికలలో వచ్చిన వార్తలనే నేను అడిగాను.( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

అది నువ్వు అక్కడికి వెళ్లి జవాబు చెప్పుకోవయ్యా, హైకోర్టుకు వెళ్లి చెప్పండి. నాకు తెలిసింది మీకు చెప్పాను. నేను ఐదు రోజుల క్రితం ఇదే హౌస్‌లో చెప్పాను. నాకూ కొంతవరకు నాలెడ్జ్ చట్టమునకు సంబంధించింది వుంది గనుక ఏ చట్ట ప్రకారంగా చేశారో నాకు అర్థం కాలేదని చెప్పానే. అదే విషయం హైకోర్టు చెప్పిందనే విషయాన్ని మీ ముందుకు తీసుకువచ్చాను.

ఆ విషయంలో మీరు హైకోర్టుకు ఏవిధంగా చెప్పుకుంటారో చెప్పుకోండి. పత్రికలపై సొంత అభిప్రాయాలు, వ్యక్తిగత అభిప్రాయాలు కలిగి ఉండే స్వేచ్ఛ ఉన్నది. ఈ సభలో ముఖ్యమంత్రితో సహా మంత్రులంతా మీ మీ అభిప్రాయాలు చెప్పుకున్నారు, కాదని, లేదని నేను అనను. మీ అభిప్రాయాలు తప్పని, కరెక్ట్ కాదని నేను చెప్పను. వ్యక్తిగత అభిప్రాయాలను గౌరవించాల్సిందే . ఒకవేళ ఏదైనా ఒక వార్తా ప్రసార సాధనాల్లో ఎవరిపైన అయినా వచ్చిన సందర్భంలో అది తప్పుడు సమాచారమని , ఈ వార్త తప్పని చెప్పే అధికారం, స్వేచ్ఛ మీకు ఉన్నది. **ప్రజాస్వామ్య దేశంలో పత్రికల్లో వచ్చింది తప్పని, వారిమీద కేసులు పెట్టడం మొదలుపెడితే మీరు ఎంత మందిని జైలులో పెడతారు? ఇది ప్రజాస్వామ్యమా? లేక నియంతృత్వమా? ఎవరు మాట్లాడితే వారిని జైల్లో పెట్టడం, అన్ని సెక్షన్లు కలిపి కేసులు పెట్టడానికి అవకాశముంటుంది.**

మీరు ఇంతకు ముందు చెప్పినట్లుగా పాత్రికేయుల సమావేశంలో మాట్లాడిన ప్రతివారి

మీద డెఫమేషన్ కేసులు వేయవచ్చు. మీరు అలా ఎంత మంది మీద కేసులు పెడతారు. ఈ విధంగా ఇంతకు ముందు ప్రభుత్వం కూడా కేసులు పెడితే మీరు ఇక్కడకు వచ్చేవారా? ప్రజాస్వామ్యంలో మనం ఉన్నామని నేను మీకు గుర్తుచేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ఉన్న మీకు ఓపిక ఉండాలి, ఓర్పు ఉండాలి. మీరు మీ ఇష్టానుసారం చేస్తామంటే ప్రజాస్వామ్యంలో కదురదు. మీరు మూడు సంవత్సరాల క్రితం వరకు ఇక్కడ కూర్చున్నప్పుడు మీరు ఏ విధంగా ఉండేవారు? మూడు సంవత్సరాల క్రితం ప్రజలు మీకు అధికారం ఇచ్చినందుకు మీరు నేను నా పద్ధతిలో సర్వాధికారుడనని మీరు వ్యవహరించడం బాగాలేదు. ఈ విషయాన్ని మేం ఇక్కడ చెప్పడమే కాదు, ప్రజలంతా కోడై కూస్తున్నారు. ఆ విషయంలో మీరు సత్ ప్రవర్తనతో, ప్రజాస్వామ్య పద్ధతిలో ఉండమని నేను చెబుతున్నాను. ఆ విధమైన సందేశం మీరు ఇవ్వాలి. మీరు భయపెట్టి దారిలోకి తెచ్చుకోవాలనే దానిలో భాగంగా పత్రికా విలేకరుల మీద కేసులు పెట్టారు. ఆ విధంగా కేసులు పెడితే ఒక్క వార్త రాదు. గతంలో మీ పార్టీ నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధీగారు పత్రికలపైన, పత్రికా స్వేచ్ఛ పైన అప్పుడు పెట్టిన కట్టుబాట్ల మూలంగా she paid a heavy price for it . దానికి చాలా పెద్ద మూల్యం చెల్లించారు. మీరు కూడా నియంతృత్వ ధోరణితో ఉంటే అది తప్పని చెబుతున్నాను. మీరు మీ ఇష్టం అనుకుంటే అది మీ ఖర్మ.

# ఎన్నికైన సందర్భంగా స్పీకర్‌కు అభినందన..!

**1-6-2004**

అధ్యక్షా, ఈరోజు నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ పన్నెండవ శాసనసభలో ఒక చక్కని, విద్యావంతులైన మిమ్ములను శాసనసభ సభాపతిగా అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పెద్దలు రోశయ్యగారు మా నాయకుని వద్దకు వచ్చి ఈ విధంగా అనుకుంటున్నామని తెలియజేయగానే నిజంగా మేము చాలా సంతోషపడ్డాం. మీలాంటి వ్యక్తి శాసనసభ సభాపతి కావడం వల్ల ఈ సభ యొక్క హుందాతనం పెరుగుతుందని, దీంట్లో ఎటువంటి అనుమానం లేదని మేము భావిస్తున్నాం. గత పది సంవత్సరాలుగా, రెండు టెర్మ్‌ల నుంచి ఇదే సభలో మంత్రిగా ఉండే అవకాశం నాకు వచ్చింది. అప్పుడు మీరు ప్రతిపక్షంలో ఉన్నారు. మీరు ఏ సబ్జెక్ట్ మీద మాట్లాడినా దాని మీద పరిపూర్ణమైన అవగాహనతో మాట్లాడేవారు. మీరు మాట్లాడుతున్న ప్రతి సందర్భంలో కూడా మేము వాటిని తప్పనిసరిగా నోట్ చేసుకునేవాళ్లం. చాలా మంది సభ్యులు చాలా రకాలుగా మాట్లాడేవారు. అప్పుడు మేము వాళ్ల వైపు చూసేవాళ్లం తప్ప ఏమీ చేసే పరిస్థితి ఉండేది కాదు. ఆ సందర్భంలో మీరు మాకు చురకలంటించినా, ఎవ్వరినీ నొప్పించకుండా చాలా చక్కగా ప్రొసీడింగ్స్‌లో పాలుపంచుకున్నారు. అలాంటి అనుభవం మీకుంది. రెండు టెర్మ్‌లు మీరు కూడా ప్రతిపక్షంలో ఉన్నారు. ఎప్పుడైనా హౌస్‌లో ప్రతిపక్షమెప్పుడూ స్పీకర్ వైపే చూస్తుంటుంది, మాకు న్యాయం చేయాలని, సరైన అవకాశాలు ఇవ్వాలని కోరుతుంటారు. ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించడానికి తగిన అవకాశాలివ్వాలని మీవైపు చూస్తుంటాం. ఈరోజు ఇక్కడ జరుగుతున్న ప్రతి సందర్భాన్ని యావత్ ప్రజానీకం గమనిస్తుంటారు. మనల్నందరినీ ఆదర్శంగా తీసుకుంటారు. స్థానిక సంస్థల సమావేశాలలో గాని, మిగతా సమావేశాలలో గాని వాళ్లందరూ ఈ సభను, ఇక్కడున్న మనల్ని ఎగ్జాంపుల్‌గా తీసుకుంటారు. ఇక్కడ మీరు స్పీకర్‌గా నిర్వర్తించిన బాధ్యతలు, సభ్యులుగా మేము ప్రవర్తించిన తీరు ఖచ్చితంగా వాళ్ల మీద అధిక ప్రభావాన్ని చూపిస్తుంది. కాబట్టి అందరికీ ఆదర్శంగా ఉండేలా వ్యవహరించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు పెద్దలు సిహెచ్. రాజేశ్వరరావు గారు చెప్పినట్లు మీకు చాలా ఇబ్బందులుంటాయి. మిమ్ములను అందరూ పొగుడుతుంటారు, కాని ప్రతి ఒక్కరిని శాటిస్‌ఫై చేయడం మీకు సాధ్యం కాదు. మంచి పేరు

తెచ్చుకోవాలని మీరు ప్రయత్నిస్తుంటారు, అందుకు మా వైపు నుంచి అన్ని విధాలుగా సహకరిస్తాం. మాకున్న అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పీరియన్స్‌తో ఎక్కడైనా ఏవైనా లోటుపాట్లుంటే వాటిని ప్రస్తావించడానికి ప్రయత్నం చేస్తాం. ఆ రోజుల్లో మన శాసన కర్తలు, రాజ్యాంగ నిర్మాతలు శాసనసభకు చాలా ముఖ్యమైన స్థానాన్ని, ప్రాధాన్యాన్ని ఇచ్చారు. మొత్తం అడ్మినిస్ట్రేషన్ అంతా కూడా ఈ శాసనసభకు జవాబుదారీగా ఉండాలన్నది వాళ్ల ఉద్దేశ్యం. కాని కాలక్రమేణా, అధికార పక్షం వారు అడ్మినిస్ట్రేషన్ చేస్తారు, వాళ్లు అడ్మినిస్ట్రేషన్ చేస్తారు కాబట్టి విమర్శించడమే ప్రతిపక్షం యొక్క ప్రధాన కర్తవ్యమనుకుంటూ అదే పాత్రను పోషిస్తూ, దాన్నే సాంప్రదాయంగా పాటించుకుంటూ వెళ్లడం జరుగుతోంది. కాని ఈ శాసన సభకు అధికార యంత్రాంగమంతా జవాబుదారీగా ఉండేలా చూడాలని ఈ సందర్భంగా మిమ్ములను కోరుతున్నాను. Even you have to review శాసనసభ కమిటీలు ఏవిధంగా ఉన్నాయి, నిజానికి అవి ప్రాపర్‌గా ఫంక్షన్ చేస్తున్నాయా లేదా అనే విషయాన్ని మీరొకసారి రెవ్యూ చేయాలి. ఏ ఉద్దేశ్యంతో వాటిని ఏర్పాటు చేసుకున్నామో ఆ ఉద్దేశ్యాన్ని నెరవేరస్తున్నాయా లేదా అనే విషయంపై తగు రెవ్యూ చేయాలని కోరుతున్నాను. ఏదేమైనా సరే, ఈ శాసనసభకు యావత్ పరిపాలనా యంత్రాంగమంతా జవాబుదారీగా ఉండేలా మీరు బాగా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. మంత్రులుగా చాలా మంది పని చేశారు, నేను కూడా మంత్రిగా పని చేశాను. ఏదైనా సమాచారం కోసం అధికారుల మీద ఆధారపడడం మంత్రులకు సహజమే. అయితే కొంతమంది అధికారులు వాస్తవ సమాచారాన్ని ఇవ్వడం లేదు. మరికొంతమంది అధికారులైతే అవసరమైన సమాచారాన్ని సేకరించడానికి కూడా సమయాన్ని కేటాయించరు. కాబట్టి యంత్రాంగంచే పని చేయించడానికి ఈ శాసనసభలో డిబేట్స్ లోతుగా, హుందాగా జరిగేలా చూడాలి. అప్పుడే అధికార యంత్రాంగం మీద బాధ్యత పెరిగి వారు కాస్త జాగ్రత్తగా పని చేస్తారని నా ఉద్దేశ్యం. ప్రతిపక్ష పార్టీగా మేము మీకు అన్ని విధాలుగా సభలో సహకరిస్తాం. ఈరోజు కొన్ని పరిస్థితుల్లో సంఖ్యాపరంగా మేము 47 మంది సభ్యులం మాత్రమే ఉండవచ్చు. అయినప్పటికీ ఈరోజు గురుతరమైన బాధ్యత మామీద వుంది, ఆ బాధ్యతను మేము తప్పకుండా నిర్వహిస్తామని తెలియజేస్తున్నాను. లోపభూయిష్టమైన ఎన్నికల విధానంతో, సిస్టంతో ఆ కొద్ది పర్సేంటేజ్ ఓట్లు అటూ ఇటూ మారిపోయాయి. ఆనాడు మీ విషయంలోనైనా, ఈరోజు మా విషయంలోనైనా కేవలం సంఖ్యలు మారిపోయాయి తప్ప మరొకటి కాదు. మొన్న జరిగిన ఎన్నికల సరళిని మనం ఒకసారి పరిశీలిస్తే, 37 శాతం ఓట్లు మాకొచ్చాయి. 38 శాతం అవతలి వాళ్లకొచ్చాయి. మిత్ర పక్షాలను పక్కనబెడితే, narrow percentage తో ఎన్నికలలో మార్పులు చేర్పులు కనబడుతున్నాయి. పెద్దలు ఎంచుకున్న ఈ డెమోక్రటిక్ సిస్టంలో సంఖ్యలో ఉన్న వ్యత్యాసం ఈ మేరకు కనబడుతోంది. అత్యధిక ప్రజానీకం ఈరోజు శాసనసభలో జరుగుతున్న ప్రొసీడింగ్స్ పై దృష్టి పెడతారు కాబట్టి వారి సమస్యలను ప్రతిబింబించే విధంగా చర్చలు జరగాలన్నది నా ఉద్దేశ్యం. ప్రభుత్వం చేపట్టే మంచి కార్యక్రమాలకు మేము అన్నివిధాల సహకరిస్తాం, తగిన విధంగా సూచనలు ఇస్తాం. అదే విధంగా పొరపాట్లుంటే వాటిని ప్రస్తావించడానికి ప్రయత్నం చేస్తాం. ఆ సందర్భంలో మీరు మమ్ములను ఒక దృష్టిలో చూడాలని కోరుతున్నాను. You have to look towards left not right అని తెలియజేస్తూ, హుందాతనంతో ఒక మంచి స్పీకర్‌గా, భవిష్యత్తులో ఆదర్శప్రాయమైన వ్యక్తిగా ఆ స్పీకర్ పదవిలో మీరు రాణిస్తారని, రాణించాలని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

# శాసనమండలి పునరుద్ధరణ

**8-7-2004**

అధ్యక్షా, ఈ రోజూ, శాసన మండలిని పునరుద్ధరించే అత్యంత కీలకమైన రిజొల్యూషన్‌ని సభలో ప్రవేశపెట్టడం జరిగింది. ఏదైనా ఒక సంస్థని సృష్టించే ముందు, ఆ సంస్థ యొక్క ప్రాధాన్యత ఏమిటి? సంస్థ మూలంగా జరిగే ప్రజాసేవ ఏమిటి? ప్రజలకు ఎంత ప్రయోజనకరంగా ఉంటుందన్న అంశాలపై ఆలోచించాలి. దీని విషయమై రాజ్యాంగ సభలో చాలా డిబేట్ జరిగింది. ఆ రోజు కౌన్సిల్ అవసరమేమిటి? రాజ్యసభ అవసరం ఏమిటి, అని చాలా చర్చ జరిగింది. రాష్ట్రస్థాయిలో ప్రజలచే ఓటింగ్ ద్వారా ఎన్నిక కాబడిన శాసనసభ్యులను శాసనసభకు పంపిస్తున్నారు. కాబట్టి, ఇటువంటి ఇంకో సభ అవసరం లేదనే సందర్భంలో, చాలామంది పెద్దలు శాసనసభకు వదిలివేయండి, శాసనసభ కౌన్సిల్ కావాలంటే, ఏర్పాటు చేసుకోవడానికి, ఆ రోజు, చట్టం చేసుకోడానికి వీలుగా కాన్‌స్టిట్యూషన్‌లో పెట్టడానికి అంగీకరించడం జరిగింది. కాన్‌స్టిట్యూషన్ వచ్చిన తరువాత, 8 రాష్ట్రాల్లో మాత్రమే కౌన్సిల్‌కి ఆమోదం తెలిపారు. నేడు 5 రాష్ట్రాల్లోనే కౌన్సిల్ ఉంది. మిగతా చోట్ల లేదు. దాని మూలంగా మనం ఆలోచించాలి. ప్రపంచంలో అనేక ప్రజాస్వామ్య దేశాల్లోనూ, మన కేంద్రంలో రెండు సభలు ఉంటున్నాయి. కానీ, రాష్ట్ర స్థాయిలో ఇటువంటి ఏర్పాటుకి ఎవరూ ఇష్టపడలేదు. అటువంటి దానిని మన వారు ఆలోచించడం సబబుగా లేదు. దేశంలోని ఇతర రాష్ట్రాలు కౌన్సిల్ కావాలని తీర్మానం చేయడం లేదు కదా! కాబట్టి, ఇది పూర్తిగా రాజకీయ పునరావాసం కోసమే చేసుకొంటున్నారని మా నిశ్చితమైన అభిప్రాయం. ఈ రోజు రూ. 20 కోట్ల ప్రజా ధనం ఖర్చు చేయబోతున్నారు. చట్ట సభల్లో బిల్స్ దాదాపుగా నాలుగైదు నెలల పెండింగ్ పడే అవకాశం ఉంటుంది. ఈ కౌన్సిల్ వల్ల క్రొత్తగా ఒరిగేది ఏమీ లేదు. రాజశేఖరరెడ్డి గారి బర్త్‌డే గిఫ్ట్‌గా దీన్ని అభివర్ణిస్తున్నారు. ఇంత పెద్ద కాస్ట్‌లీ గిఫ్ట్ ఎందుకు ఇస్తారు. పేదవారు ఉన్నారు. వారికి

సంబంధించిన అనేక సమస్యలు ఉన్నాయి. సంవత్సరానికి రూ. 20 కోట్ల భారం పడే కాస్ట్‌లీ గిఫ్ట్ రాష్ట్ర ప్రజలకు ఎందుకు ఇస్తున్నారని అడుగుతున్నాను. నిజంగా బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వాలని అనుకొంటే, రూ. 225ల చొప్పున పెన్షన్ ఇస్తామని ప్రజలకు అనేక విషయాలు చెప్పారు. వాటిని అమలు చేయండి. అప్పుడు మిమ్మల్ని పేదలు గుర్తించుకొంటారు. మీరు రాజకీయంగా, మీ కార్యకర్తల పునరావాసం కోసం, ఎన్నికల సమయంలో టికెట్‌రానివారు గొడవపడి ఇబ్బంది పెడతారన్న ఉద్దేశ్యంతో వారిని శాంతింపజేయడానికి, ఈ కౌన్సిల్ పునరుద్ధరణ కార్యక్రమం చేస్తామని ప్రకటించారే తప్ప, ఈ కౌన్సిల్ పునరుద్ధరణ వల్ల ఒరిగేది ఏమీ లేదు. రఘువీరారెడ్డి గారు చాలా విషయాలు చెప్పారు. నేను వాటిల్లోకి వెళ్లడం లేదు. ఈ కౌన్సిల్ కాస్ట్‌లీ ఎఫైర్. దీని వల్ల ఒరిగేది ఏమీ లేదు. ఈ కౌన్సిల్ ఏర్పాటు ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. దీన్ని రాజశేఖర్‌రెడ్డిగారికి బర్త్‌డే గిఫ్ట్‌గా ఇచ్చి, ప్రజలపై, ట్యాక్స్ పేయర్స్‌పై బర్డెన్ వేయకండి. ఈ విషయమై ఆలోచించండి. కావాలంటే మరో నాలుగు రోజులు ఆలోచించండి. మా లీడర్ మంచి సజెషన్స్ ఇచ్చారు. వాటి విషయమై ఆలోచించి again you come back to the House అని తెలియజేస్తున్నాను.

# ఆర్.టి.సి. పరిరక్షణ

8-10-2005

స్పీకర్ సార్, మనందరకూ తెలుసు. మొత్తం దేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఒక ప్రతిష్ఠాత్మకంగా నడపబడుతున్న ప్రభుత్వరంగ సంస్థ ఆర్టీసీ. అంత చక్కని సంస్థని, గత ఎన్నికలలో చూశాము, దీనిని పూర్తిగా ప్రైవెటైజ్ చేస్తామని, ఆస్తులన్నిటినీ అమ్ముతామని రకరకాల దుష్ప్రచారాలు చేశారు. అనేక రకాలుగా ఆదుకుంటామని ప్రామిస్‌లు చేశారు. గతంలో మేము రీయంబర్సుమెంటుకు రూ. 100 కోట్లతో స్టార్టు చేశాము ఆ ప్రాసెస్‌ను. క్యాబినెట్ కమిటీ వేసినపుడు మా వద్ద చర్చ జరిగి, కొన్ని నిర్ణయాలు తీసుకుని షార్టు టెర్మ్, లాంగ్ టెర్మ్ కింద వేసుకోవడం జరిగింది. బడ్జెటులో రూ. 100 కోట్లు ఇవ్వడం మొదలు పెట్టాము. మేము రిక్వెస్టు చేసేది, ఈ ప్రభుత్వానికి ఆర్టీసీని పరిరక్షించవలసిన బాధ్యత ఉంది. ఆక్యుపెన్సీ పెరగనంత వరకూ సమస్యలు వస్తాయి. అనేక రాయితీలు ఇస్తున్నాము. మనం అన్నీ ఈక్వల్‌గా చూడకపోయినట్లయితే ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నా, నష్టాలు వస్తాయి. రీయింబర్సు చేయాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఎంత చేస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ప్రైవేటు ఆపరేటర్లు మీద రెస్ట్రిక్షన్ పెట్టాల్సిన అవసరం ఉంది. టాక్సేషనులో కన్సెషన్సు ఇవ్వాలి. ఇతర రాష్ట్రాలలోలాగా అర్బన్ ఏరియాలు, రూరల్ ఏరియాలకు సంబంధించి టాక్సు రేషనలైజ్ చేయాల్సిన అవసరం ఉంది. ఈ సంస్థను పరిరక్షించాలి.

సార్, మేము ప్రొటెస్ట్ చేస్తాము. స్పీకర్ సార్, క్వశ్చన్ అవర్‌లో మాకు మైకు ఇచ్చారు. మేము అపోజిషన్ పార్టీగా మా బాధ్యతను నిర్వర్తిస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను పరిరక్షించడానికి మా ప్రభుత్వం వున్నపుడు, మా ముఖ్యమంత్రి గారు నన్ను ఛైర్సన్‌గా

ఒక సబ్ కమిటీని వేసారు. ఈ రకమైన కొన్ని చర్యలు తీసుకున్నాము, అందులో కొన్ని లాంగ్ టెర్మ్‌వి వున్నాయి, కొన్ని షార్ట్‌టెర్మ్‌వి వున్నాయి అని చెప్పాము. గవర్నమెంట్ అంటే కంటిన్యుయస్ ప్రాసెస్. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సమస్యలను పరిష్కరించమని కోరాము.

సార్, వీరు అపోజిషన్‌లో వున్నపుడు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను మేము ప్రైవేటైజ్ చేయబోతున్నామని, మేము ఆ సంస్థను పరిరక్షిస్తామని ఊరూ, వాడా తిరిగి తిరిగి ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారు. మరి అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు ఏమి చర్యలు తీసుకున్నారని అడిగితే అది తప్పా? దానికి చెప్పాల్సిన జవాబు చెప్పకుండా ఒదిలిపెట్టి, రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం వారికి మంచిదా? అధ్యక్షా, మీరు కూడా చూస్తున్నారు. సాధ్యమైనంత వరకూ రిస్ట్రైయన్డ్‌గా వుండి, సమాధానాలు రాబట్టడానికి ప్రయత్నాలు చేస్తూ వుంటే మంత్రి గారు ఆవిధంగా రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం తగునా?

వారికే కాని మాకు మాటలు రావా? మేము మాట్లాడలేమా లేక మూగవారమా? మాకు అనుభవం లేదా లేక మాకు సబ్జక్ట్ లేదా? ఒక తిట్టు తిడితే ఇంకొక తిట్టు రాక మాట్లాడక ఊరుకుంటున్నామా? ఈ విధంగా బిహేవ్ చేయడం వారికి తగదు. సార్, తమరు కూడా చూడాలి. మీరు ఇమ్మీడియట్‌గా వారికి మైకు ఇస్తున్నారు. మైకు ఇచ్చిన తరువాత వారు ఏ విధంగా మాట్లాడుతున్నారో చూసి, when they are going into the records, you can warn them. మీరు మమ్మల్నీ అనేక సార్లు వార్న్ చేసారు. వార్న్ చేయడమే కాదు, మమ్మల్నీ రకరకాలైన పదాలను ఉపయోగించి మాట్లాడారు. వారు మా గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన దానికి మేము మా తీవ్రమైన నిరసనను తెలియజేస్తున్నాము.

రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థను పరిరక్షించమనండి. it is a public undertaking. వారు వచ్చి ఏమి చేస్తున్నారంటే, మేము రాష్ట్ర రోడ్డు రావాణా సంస్థను విడగొట్టదలచుకున్నామని వారి మంత్రులే రకరకాలైన ఎక్స్‌పెరిమెంట్స్ చేయదలచుకున్నామని చెబుతున్నారు. మొత్తం కార్మిక లోకం ఆందోళనగా వుంది. రాత్రింబగళ్లు కష్టపడి సంస్థను కాపాడుకుంటున్న కార్మికులలో నెలకొనివున్న ఆందోళనను తొలగించవలసిన అవసరం వుంది. వారు స్ట్రయికు నోటీసు ఇచ్చారు. శాసనసభను వేదికగా చేసుకుని, దానిని పాసిఫై చేసి సభను ముందుకు నడిపించడానికి ప్రయత్నించాలే తప్ప అడిగిన వారి మీద ఎదురు దాడికి దిగి, మీ నోరు మూయిస్తాననే పద్ధతిలో మాట్లాడడం ఈ ముఖ్యమంత్రి గారికీ, మంత్రులకూ తగదని చెబుతూ, దీనిని తీవ్రంగా నిరసిస్తూ మేము కూర్చుంటున్నాము.

# మైనార్టీలకు అందని పథకాలు

**9-12-2005**

రాజీవ్ గృహకల్ప, ఇందిరా గృహకల్ప, ఈ రకంగా ఎక్కడ చూసినా ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ గార్ల పేర్లే తప్ప మరేమీ కనబడదు. పథకాల పేర్లలో కన్‌ఫ్యూజన్ వుంది. అనేక రకాల పథకాలు పెట్టామని చెబుతున్నారు. రాష్ట్రంలో 82 లక్షలమంది ముస్లిమ్స్ వున్నట్లుగా జనాభా లెక్కలు చెబుతున్నాయి. అందులో ఒక శాతం ముస్లిమ్స్‌కి కూడా, అంటే 80వేల మందికి కూడా మీరు చెబుతున్న స్కీమ్స్ వల్ల లబ్ధి కలుగలేదు. లెక్కలు కావాలంటే చెప్పండి. ఈనాడు మా పార్టీ గురించి మాట్లాడతారు. మేము కాంగ్రెస్ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లో సపోర్ట్ చేయము. చేసే పరిస్థితి వుండదు. దేశంలో, రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేసిన పార్టీకి సపోర్ట్ చేసే ప్రసక్తే లేదు. కనుక మేము కేంద్రంలో ఆనాడున్న బిజెపికి బైటి నుండి సపోర్ట్ చేశాము. వారు మైనారిటీ వ్యతిరేక కార్యక్రమాలు చేసినా, మైనారిటీ వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నా మేము నిలబడి ఎదిరించాము, ఆపాము అధ్యక్షా. ఆ విధంగా సెక్యులరిజంను కాపాడినాము, కట్టుబడి వున్నాము. 1993-94లో వారు ఒక్కనాడైనా మైనారిటీస్ గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. వారి ఓట్లు మాత్రం తీసుకున్నారు. ఎప్పుడు చూసినా మత కలహాలు, కర్ఫ్యూలతో నిండిన చరిత్ర వున్న మీరా మైనారిటీస్‌ను గురించి ఈనాడు మాట్లాడేది? ఈనాడు వారు చేస్తున్నది ఓట్ల రాజకీయం. మేము వారిని స్ట్రెయిట్‌గా పది ప్రశ్నలు అడుగుతున్నాము. వారిని సూటిగా సమాధానం చెప్పమనండి. తమ ద్వారా గౌరవ మంత్రిగారికి కూడా ఆ పది ప్రశ్నలు పంపించాము. రాజకీయ ఉపన్యాసాలు ఎక్కువగా జరుగుతున్నందున యిన్ రైటింగ్ యిస్తే అయినా జవాబు యిస్తారని తమ ద్వారా మంత్రిగారికి పంపాము. కానీ వారు ఏ ఒక్క ప్రశ్నకు జవాబు యివ్వలేదు. మా టైమ్‌లో మైనారిటీస్ బడ్జెట్ రూ. 60 కోట్ల 49 లక్షలు. మీరు వచ్చిన తరువాత బడ్జెట్ తగ్గించారు.

మేనిఫెస్టో మీద మంత్రిగారు బ్రహ్మాండంగా బొమ్మ వేసుకున్నారు. ప్రతి జిల్లాలో ఐటిఐ పెడతామన్నారు. ఇప్పటికి ఎన్ని పెట్టారంటే దానికి జవాబు లేదు. లోన్స్ విషయం చూసినట్లయితే గ్రౌండింగ్ అయి 250 మంది యువకులకు మాత్రమే లోన్స్ యిచ్చారు. 250 మంది యువకులకు లోన్స్ యిచ్చి నిరుద్యోగ సమస్య తీరిందంటూ మైనారిటీస్ మీద ప్రేమ ఒలకబోస్తూ, సమస్యలు తీర్చుతామని అంటున్నారు. మేము వక్ఫ్ ఆస్థుల పరిరక్షణకు పకడ్బందీ అయిన చర్యలు తీసుకున్నాము. మీరు వచ్చిన తరువాత ఎన్ని ఆస్థులను అమ్ముతున్నారు? కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ ఆస్థులను అమ్ముతున్నారు. రూ. 20 కోట్ల విలువైన ఆస్తులను రూ. 5 వేలకు, రూ. 4 వేలకు లీజుకు యిస్తున్నారు. ఆ విధంగా చేస్తూ వక్ఫ్ ఆస్తులను ఎట్లా కాపాడగలరని అడిగాము. ఇప్పటికి నాలుగు వారాలయింది రిజర్వేషన్స్‌కి సంబంధించి హైకోర్టు అబ్జర్వేషన్ వచ్చి. కోర్టు మరొక మూడు వారాలు గడువు పెంచిందని అన్నారు. మేము ప్రతిసారి చెబుతూ వచ్చాము. లీగల్‌గా డ్రాఫ్టింగ్ సరిగా చేయడం లేదు. తెలియక కాదు, తెలిసే కావాలని డెలిబరేట్ గా చేస్తున్నారు. ఇది రావాలనే చిత్తశుద్ధి లేదు. అడ్వకేట్ ఆర్గ్యుమెంట్స్ కూడా కోర్టులో సరిగా లేవు. ఇమ్మీడియేట్‌గా సుప్రీంకోర్టులో వేయడానికి చర్యలు తీసుకోవాలి. హైకోర్టును గడవు యివ్వండని అడుగుతున్నారు. ఇంతవరకు సుప్రీంకోర్టుకు తీసుకుపోవడానికి సిన్సియర్‌గా ఎఫర్ట్ చేయలేదని తమ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఇన్ని మోసాలను చేస్తూ వారిని ఓటర్స్ క్రింద మార్చి ఓట్లు వేయించుకునే ప్రయత్నం చేస్తూ మా పైన ఎదురుదాడి చేయడం చాలా ఘోరం. ఇది టోటల్‌గా ప్రభుత్వం ఈ రకంగా మాట్లాడడం పద్ధతి కాదు. ఈ సమస్యలకు కారకులు మీరు. ఈ సమస్యలను ఏవిధంగా పరిష్కరిస్తారో జవాబు చెప్పాలి.

## ఎం.పి.హెచ్.ఎస్. డేటా

15-12-2005

అధ్యక్షా, మేము అపోజిషన్‌లో వున్నాము. మాకు అవకాశం యివ్వండి. గవర్నమెంట్ అనేది పెద్ద యంత్రాంగం అధ్యక్షా, వివిధ పొలిటికల్ పార్టీస్ అనేక సమస్యలకు సంబంధించిన విషయాలను హౌస్‌లోనే చర్చించే అవకాశం వుంటుంది. రాజకీయ వేదికలు సపరేట్‌గా వుంటాయి. చివరకు రూల్స్, రెగ్యులేషన్స్ కూడా సపరేట్‌గా వుంటాయి. ఇన్ని ప్రశ్నలు వస్తూ వుంటే, మాకు రెండు ప్రశ్నలు వస్తాయి.

మిగతావి అంతా కూడా as per rules తమరు ఎలా చేస్తున్నారు. 304 నిబంధన కానీ, 74 నిబంధన కానీ అన్నీ కూడా. 10 రోజులు, 15 రోజులు హౌస్ కూర్చున్నా కూడా వివిధ కారణాల వల్ల 1,2 సబ్జెక్టుల కంటే మనం చేయలేకపోతున్నాము. కనుక మా రిక్వెస్ట్ ఏమంటే మేము అడిగిన ప్రశ్నలు ఏవో దానిని మొత్తం పొలిటికల్ డిబేట్ క్రింద కాకుండా దానికి సంబంధించిన సబ్జెక్ట్ మ్యేటర్ straight forward గా prepared గా వచ్చి ప్రభుత్వ పరంగా జవాబు ఇచ్చినప్పుడు మాకు ఇబ్బంది లేదు. కానీ దురదృష్టం ఏమంటే ఈ హౌస్‌లో మేము ఏది అడిగినా మీరు 9 సంవత్సరాల కాలంలో ఏమి చేశారు అని చెప్పి అది మొదలుకు వెళుతున్నారు. దానిపైన డిబేట్ పెట్టకుండా, దానిపైన డిస్కషన్ పెట్టకుండా అసలు మీరు వచ్చి 20 నెలలు అవుతోంది. ఈ 20 నెలల నుంచీ మీరు ఏమి చేశారో చెప్పాలి. ఇవన్నీ అప్పుడు మీరు కూడా చెప్పారు కదా? మీరు అపోజిషన్‌లో ఉన్నప్పుడు మమ్ములను విమర్శించారు. ప్రజలు నమ్మారు. మీకు అధికారం ఇచ్చారు. పరిపాలన చేయమని చెప్పారు. మీరు పరిపాలనలోకి వచ్చి 20 నెలలు అవుతోంది. మేము ఇది చేశాము అని మీరు చెప్పగలిగితే బాగుంటుంది.

మా రిక్వెస్ట్ ఏమంటే మనం ఏదో స్కోరింగ్‌లా కాకుండా, అల్టిమేట్‌గా మేము ఏదో

దానిని తప్పు దోవ పట్టించే విధంగా కాకుండా అడిగిన ప్రశ్నకు సబ్జెక్టుకు జవాబు చెప్పినప్పుడు ఇటువంటి సమస్యలు రావు. మా మటుకు తప్పనిసరిగా సహకరిస్తాము. మేము అనేక విధాలుగా సహకరిస్తున్నాము. అదే విధంగా సహకరిస్తాము.

స్పీకర్ సర్ నేను ఒకటే అడుగుతున్నాను. వారు మునిసిపల్ ఎలక్షన్లలో రిజర్వేషన్లకు సంబంధించి అదంతా కూడా ఎమ్.పి.హెచ్.ఎస్. డేటా అని చెబుతున్నారు. ఎమ్.పి.హెచ్.ఎస్. డేటా అంటే ఎక్కడిది అధ్యక్షా? మీ మునిసిపాలిటీకు చెందిన బిల్ కలెక్టర్లు ఇంటింటికి వెళ్లి చేశామని చెప్పి ఆఫీసులోనే కూర్చొని రౌండాఫ్ చేశారు. దీనికి మేము ప్రూఫ్స్‌తో సహా ఇస్తాము. ఆ విధమైన పద్ధతులలో కలెక్ట్ చేసిన డేటా వల్ల బీసీల జనాభా తక్కువగా వుందని మీలో కూడా కొందరు ఒప్పుకున్నారు. ఆ తరువాత మళ్లీ ఒప్పుకోలేదు. ఈ విధంగా మీరు హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. ఈవిధంగా హౌస్‌ను మిస్‌లీడ్ చేయడం మంచి పద్ధతి కాదని నేను చెప్పదలచుకున్నాను. రెండవది మీరు సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌ను కోట్ చేస్తున్నారు. అది ఎప్పుడు వచ్చింది? అధ్యక్షా? ఆ జడ్జిమెంట్ స్పిరిట్ ఏది అధ్యక్షా? Are you going to implement the entire thing? ఇలాంటి జడ్జిమెంట్ వచ్చిన తరువాత అలాంటి జీ.ఓ. లు ప్రభుత్వం ఏమైనా ఇస్యూ చేసిందా, అనే విషయాన్ని ఈ హౌస్‌కు తెలియజేయాలని నేను గౌరవమంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

## తెలుగుకు ప్రాచీన భాష హోదా కల్పన

**22-2-2006**

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈరోజు ఒక వైపు సంతోషంగా ఉంది. ఎందుకంటే చాలా రోజుల తరువాత మనం ఒక ప్రాచీన భాషగా తెలుగును గుర్తించాము. ఈ శాసనసభలో తీర్మానం పెట్టాము. మరొకవైపు బాధగా కూడా వుంది. ఎందుకంటే ఒక భాషను ప్రాచీన భాషగా గుర్తించడానికి సంబంధించినటువంటి చారిత్రక ఆధారాలున్నప్పటికీ, వాటిని జాగ్రత్తగా పరిశీలించి కేంద్రం గుర్తించలేదు. ఎవరూ ఈ భాషను గురించి రికమండ్ చేయవలసిన అవసరం లేదు అధ్యక్షా. ఏదయినా రాజకీయ ఒత్తిడి వుంటే తప్ప కనీసం భాషలను కూడా ప్రాచీనమా, కాదా అని నిర్ధారించే పరిస్థితి కేంద్రంలో లేదు అనే వాస్తవం గుర్తించిన తరువాతే ఈనాడు ఈ తీర్మానం పెట్టవలసిన పరిస్థితి ఏర్పడిందని నేను అనుకుంటున్నాను. అధ్యక్షా, ఈమధ్యకాలంలో తెలుగు విశ్వవిద్యాలయం కులపతి గారు అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించినప్పుడు ఆయన చాలా విషయాలు ప్రస్థావించారు అధ్యక్షా. తమిళ భాషను ప్రాచీన భాషగా గుర్తించడానికి అక్కడున్న అన్ని పార్టీల వారు రాజకీయాలకు అతీతంగా ఏ విధమైన ఒత్తిడి తెచ్చారో వారు వివరించారు. మనం ఆ పని చేయలేకపోయినాము. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ తెలుగు భాషను ప్రాచీన భాషగా యిన్ని సంవత్సరాలుగా పరిరక్షించుకుంటూ వచ్చాము. ఆనాటి రాజకీయ వ్యవస్థలో, వారి ప్రోత్సాహం లేకుండా భాష అనేది వికసించదు. ఈనాడు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను యిచ్చి తెలుగు భాషను పరిరక్షించడానికి ప్రయత్నం చేయకపోతే అనేక యిబ్బందులు ఏర్పడతాయి. ముందుగా మన శాసనసభ్యులం, శాసనకర్తలం ఆలోచించవలసింది ఈ భాషకు మనం ఎంత ప్రాధాన్యం

యిస్తున్నామనేది. ముందుగా మనం ప్రాధాన్యత యిచ్చి, ఆ తరువాత కేంద్రంపై ఒత్తిడి చేయడానికి అవకాశం వుంటుందేమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇంకా ఆలస్యం చేయకుండా రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా, తెలుగును ప్రాచీన భాషగా గుర్తించడానికి కృషి చేయాలని నా అభిప్రాయం తెలియజేస్తున్నాను. అంతే కాకుండా అన్ని పాఠశాలల్లో ఈనాడు విద్యాభ్యాసం రెండు రకాలుగా జరుగుతోంది. కొంతమంది పూర్తిగా ఆంగ్ల భాషలోను, మరికొందరు పూర్తిగా తెలుగు భాషలోను చదువుకోవడం జరుగుతోంది. ఆంగ్లమాధ్యమం బాధాకరం.

కాబట్టి ప్రభుత్వపరంగా తీర్మానం తీసుకుని, ఖచ్చితంగా తెలుగును సెకండ్ లాంగ్వేజ్‌గా అన్ని పాఠశాలల్లో కంపల్సరీగా తెలుగు నేర్పే విధంగా చర్య తీసుకున్నట్లయితే, మన యొక్క సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడబడతాయి. ఎందుకంటే, అవే ఒక జాతికి గుర్తింపునిచ్చేవి. ప్రస్తుతం ప్రపంచీకరణ పేరుతో ఆధునిక పరికరాలు, టి.వి.లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అందుబాటులోకి వచ్చిన తరువాత భాషే అంతరించిపోతున్నది. కాబట్టి ప్రస్తుత సమయంలో భాషను నిలబెట్టుకోవడమే చాలా కష్టంగా ఉంది. అటువంటి పరిస్థితులు భవిష్యత్తులో రాబోతున్నాయి. కాబట్టి ఈ విషయమై మన ప్రభుత్వం కూడా గట్టి చర్యలు తీసుకుంటే తప్ప తెలుగు భాష నిలబడదు అనే అభిప్రాయం వ్యక్తం చేస్తూ, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం, అక్కడ కేంద్రం కూడా తెలుగుభాషను ప్రాచీన భాషగా గుర్తింపు ఇచ్చే విధంగా ఒత్తిడి తీసుకుని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

# విద్యుత్ కోతలు ఇబ్బందులు

**24-2-2006**

స్పీకర్ సార్, నిన్న చాలా మంది గౌరవ సభ్యులు ఈ ఎలక్ట్రిసిటీ వల్ల కలుగుతున్న ఇబ్బందుల గురించి మాట్లాడారు. మినిష్టర్‌గారి రిప్లైలో మేము ఎక్స్‌పెక్ట్ చేశాం, తప్పనిసరిగా కొంత కన్సిడరేషన్ వస్తుందని. ఎందుకంటే మనం శాసనసభా సమావేశాలలో వున్నాం ఇపుడు. గ్రౌండ్ రియాలిటీ వాళ్లకు తెలియదని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే ప్రభుత్వ యంత్రాంగం వుంది, ప్రజాప్రతినిధులున్నారు. నిన్న మాట్లాడిన ప్రతి ఒక్క సభ్యుడు కూడా పార్టీలకు అతీతంగా రిక్వెస్ట్ చేశారు. గ్రామాలలో పరిస్థితి దారుణంగా వుంది. ఈసారి వర్షాలు బాగానే పడ్డాయి, భూగర్భ జలాలు కూడా పెరగడంతో రైతులు మోటార్లు పెట్టి పంటలు వేసుకున్నారు. ఈ రోజు వీళ్లు ఇస్తున్న ఏడు గంటలు కూడా రెండు దఫాలుగా ఇస్తున్నారు, దాని మూలంగా చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

ముఖ్యమంత్రిగారుకాని ప్రభుత్వం కాని, వరి వేయకూడదని ప్రచారం చేశారు. అయినప్పటికీ కొంతమంది వరి వేశారు. కొన్ని ప్రాంతాలలో వరి వేయలేదు. ఆరుతడి పంటలు మిర్చి, మొక్కజొన్న వేసినప్పుడు రాత్రిపూట నీరు పెట్టాలంటే రైతులు చాలా ఆందోళన పడుతున్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రతిగ్రామంలో ప్రతిఒక్కరు కరెంటు మాకు రెండు గంటలు పెంచిపించండి, ఎలాగోలా బయటపడతామని కోరడం జరిగింది. దయచేసి ప్రభుత్వం పూర్తిగా ఇవ్వజాలమనే ఆలోచన చేయవద్దు. శ్రీశైలంలో 854 అడుగులకు దించవద్దని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చినట్లు మాకు తెలుస్తున్నది. మా దగ్గర ఉన్న వాటర్‌ను ప్రాపర్‌గా యుటిలైజ్ చేస్తే, సాగర్‌లో కూడా ప్రిజర్వ్ చేసుకోవచ్చు. అది సముద్రంలోకి విడుదలవ్వవలసిన పని లేదు. 854 అడుగుల కంటే దించి

నాడిన సందర్భాలున్నాయి. మే నెల వరకు వాడుకోవడం కోసం నిలుపుదల చేశామని అన్నారు. మార్చి ఎండింగ్ వరకు మెయింటెయిన్ చేయండి. డిమాండ్ ఈ విధంగా వస్తుందని తెలిసి కూడా కంటింజెన్సీ ప్లానింగ్ వరకు మెయింటెయిన్ చేయండి. డిమాండ్ ఈ విధంగా వస్తుందని తెలిసి కూడా కంటింజెన్సీ ప్లానింగ్ చేయలేదు. పన్నెండు గంటలు, తొమ్మిది గంటలు కరెంటు ఇస్తామన్నారు. ఇప్పుడు 7 గంటలకు మించి ఇవ్వమని అంటున్నారు. మాకు లెక్కలు తెలియక కాదు. మీకు లెక్కలు తెలియక కాదు. గంటకు 1600 మిలియన్ యూనిట్లు కరెంటు ఉత్పత్తి అవుతుంది. రెండు గంటలు తగ్గిస్తే, మీరు ఇస్తున్న రూ. 829 కోట్లు మిగులుతాయి. మీరు రు. 400 కోట్లు మాత్రమే ఫ్రీ కరెంట్ ఇస్తున్నారు. పంటలు వేసుకునే టైమ్‌లో అయినా మీరు కరెంటు ఇవ్వాలని కోరుతున్నాను. మినిష్టరు గారికి వారిని లెక్క చెప్పమని అనండి. ఈ రోజు మీరు ఎన్ని కేసులు పెట్టారు? మేము పెట్టలేదని అన్నారు. ఒకసారి జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తి చెప్పాడు. సెంట్రల్ జైలులో 25 శాతం మంది కరెంటు కేసుల వారున్నారు. నేను వెరిఫై చేయలేదు. ఎన్ని కేసులున్నాయో మీరు వెరిఫై చేసి చెప్పండి. మేము కరెంటు బాకీలు ముక్కుపిండి వసూలు చేసినట్లయితే రూ. 1200 కోట్లు ఎలా ఉంటాయి. మేము మూడు, నాలుగు సంవత్సరాలు సరిగా వసూలు చేయలేదు. కాబట్టి రూ. 1200 కోట్లు మిగిలిపోయాయి. తరువాత మాఫీ చేయడం జరిగింది. లేదంటే రూ. 400 కోట్లని కదా డిమాండ్. టూ స్పెల్స్‌లో ఇవ్వడం వల్ల ఒక మడి పారుతుంది. మరల ఆన్ చేసినప్పుడు మరల అదే మడి పారుతుంది. రెండవ మడికి సరిగా నీరు పారడం లేదు. ప్రభుత్వం ఖచ్చితంగా తొమ్మిది గంటల కరెంటును కంటిన్యూగా రెండు నెలలు ఇస్తే బాగుంటుంది.

అధ్యక్షా, మా సభ్యుల ఉద్దేశ్యం మిమ్మల్ని ఇబ్బంది పెట్టాలని కాదు. ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. మంత్రి గారు మాట్లాడినప్పుడు, నాకు అవకాశం ఇస్తారనుకొన్నాను. కానీ ఇక్కడ ఉన్న పరిస్థితుల్లో అది జరగలేదు. మేము కరెంటు విషయంలో రెండు, మూడు డిమాండ్స్ చేశాము. 9గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్ రైతులకు ఇవ్వమని కోరాము.

# వరదల ముంపు

21-8-2006

స్పీకర్ సర్, ఇది చాలా ఇంపార్టెంట్ డిబేట్ రాష్ట్రంలో గత ఇరవై సంవత్సరాలుగా అనగా 1986 తరువాత చాలా పెద్ద ఎత్తున రాష్ట్రం మొత్తం మీద అటు కృష్ణా, ఇటు గోదావరి నదుల వరదల మూలంగా చాలా ప్రాంతాలు ముంపునకు గురైన తరువాత ప్రజానీకానికి అనేక రకాలైన బాధలు, ఇబ్బందులు, సమస్యలు వచ్చిన సందర్భంలో శాసనసభలో చర్చించి వాటికి ఏదైనా పరిష్కారం మార్గాలను కనుగొనడానికి జరుగుతున్న చర్చ ఇది. మేము ప్రతిపక్షంలో ఉన్నాము. మాకు ఉన్న అనుభవంతో మా దృష్టికి వచ్చిన విషయాలను సభ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేశాం. తప్పనిసరిగా విమర్శించే హక్కు మాకు ప్రతిపక్షంగా ఉంది కనుక విమర్శించాము. జవాబు వారు చెప్పుకోవచ్చు. కాదు ఈ విధంగా మంచి పనిచేశామని చెప్పుకోండి. మంత్రిగారు ఒక వైపు తుపాను వస్తుందని తెలిసి, వచ్చిన తరువాత కూడా విదేశాలకు అనగా ఆస్ట్రేలియాకు వెళ్లి వచ్చారు. ఇప్పుడు సభలో కూర్చొని మాట్లాడుతున్నారు. ఇక్కడ బ్రహ్మాండంగా ఏర్పాట్లు జరిగాయని, బ్రహ్మాండంగా చేశామని, అసలు మీకు బుద్ధి లేదు, అసలు ముష్టి మూడు వందల కోట్లు అంటున్నారు. వీరికి ఎన్ని వందల కోట్లు అయినా ముష్టి లెక్కన కన్పిస్తున్నాయి. ముష్టి మూడు వందల కోట్లు. మీరు అసలు బుద్ధి లేకుండా పనిచేస్తున్నారు అని మాట్లాడినప్పుడు మీరు మందలించాలి. అధ్యక్షా. You must protect not only our interests. మా ఇంటరెస్ట్, మమ్ముల్ని కాదు. సభా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత. ఎంత పెద్దవ్యక్తి అయినా సరే మందలించవలసిన బాధ్యత మీకు ఉంది. మేము అది గుర్తు చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి

ఈ సభలో ఉంది. అందులో సభానాయకుడిగా ముఖ్యమంత్రిగారైనా వారిని మందలించాలి. అది వదిలిపెట్టేసి మంత్రిగా తన బాధ్యతలను సరిగా నిర్వహించజాలనుటువంటి వ్యక్తి, ఆస్ట్రేలియాలో పందుకొన్నటువంటి వ్యక్తి, ఈవేళ ఇంత జరుగుతూ ఉంటే, ఇక్కడ కూర్చొని, మేమేదైనా సజెషన్స్ ఇస్తే మీరు తీసుకోండి. లేదంటే మీరు disagree అవుతారు. ఎవరైనా అలా చేస్తారు. లేదా మీరు బ్రహ్మాండంగా చేసి ఉంటే చెప్పుకోడానికి మీరు అవకాశం ఇస్తూనే ఉన్నారు. అది వదిలిపెట్టి ఎదురు దాడి చేయడం ఏమిటండీ? వారు ప్రతిపక్షనాయకునిగా ఊరురూ వెళ్లి వచ్చారు. వారికున్న అనుభవం వారు చెబుతున్నారు. మాకు ఉన్న అనుభవం మేము చెబుతున్నాం. ప్రసార సాధనాలు కానివ్వండి, పత్రికలు కానివ్వండి, ఎవరైనా కానివ్వండి. మీరు పత్రికలు చదువరు. ప్రసార సాధనాలనైతే అవి మావి కావని విమర్శిస్తున్నారు. ప్రతిపక్షాలనైతే మాకు బుద్ధి లేదని మాట్లాడుతున్నారు. ఇంక ఎవరు చెప్పాలండీ వీరికి. ఎవరు చెబితే మీరు జవాబు చెబుతారు? ఈ విధంగా మాట్లాడడం చాలా పొరపాటు. ఆయన అపాలజీ చెప్పాలి. ఆయనకు సంస్కారం ఉన్నట్లయితే ఆ మాటను వెనక్కి తీసుకోవాలి. ఈవిధంగా కించపరిచే విధంగా మాట్లాడిన దానికి ఆయన ఖచ్చితంగా క్షమాపణ చెప్పాలి.

# విద్యా కమిటీలు

19-12-2006

అధ్యక్షా, ఇది ఒక ఇంపార్టెంట్ బిల్లు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు చెప్పడానికి చెప్పి విద్యా కమిటీలను ఏర్పాటు చేయడాన్ని మేము వెల్‌కమ్ చేస్తున్నాము. విద్యా ప్రమాణాలు పెంచే దిశలో ఉండాలి తప్ప ఇక్కడ చాలా స్పెసిఫిక్‌గా మంత్రిగారు చెప్పారు. ఉద్దేశ్యాలు, కారణాలలో చాలా స్పష్టంగా మా దగ్గర 499 కోట్ల రూపాయలు సర్వశిక్షా అభియాన్ డబ్బులు ఉన్నాయి. ఆ డబ్బు సంవత్సరం లోపల ఖర్చు పెట్టాలి కనుక విద్యాకమిటీల అవసరం వున్నది అనేది ఉద్దేశాలలోనే చాలా క్లియర్‌కట్‌గా వాళ్ల ఆబ్జక్టులో ఉన్నది. దీనిని స్పెషల్‌గా బిల్లులోనే పెట్టారు. నార్మల్‌గా బిల్లులో అటువంటి ఉద్దేశ్యాలు రాయకూడదు. ఎందుకంటే ఓవర్‌ఆల్‌గా కమిటీస్ వేసేటప్పుడు మీరు కమిటీల మూలంగా ప్రమాణాలు ఏ విధంగా పెంచుకోవాలి, ఎన్‌రోల్‌మెంటు ఏవిధంగా పెంచాలని అక్కడ వచ్చిన ఫెసిలిటీస్ పెంచడానికి విద్యా కమిటిలు ఉండాలి తప్ప. మేము డబ్బు రిలీజ్ చేయబోతున్నాము ఆ డబ్బు ఖర్చు పెట్టే పరిస్థితులలో మేము లేము కనుక మేము హ్యాండ్ ఓవర్ చేస్తున్నాము. సంవత్సరంలో ఖర్చు పెట్టడానికి ఈ కమిటీలు వేస్తున్నామని మీరు స్పెషల్‌గా ఆబ్జెక్టులోనే పెట్టారు. మేము ఆబ్జక్షన్ చేస్తున్నాము. కనుక ఈ రోజు కోరుకునేది తప్పనిసరిగా కమిటీలు ఉండాలి. ఇంపార్షియల్‌గా ఉండాలని చెప్పి మేము ఎలక్షన్స్ పెట్టినాము. ఎలక్షన్స్ లోపల కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి. రిఫార్మ్స్ అనేది మనకు ఉన్నటువంటి అనుభవంతో ఇంకా ఫర్దర్‌గా ఇంప్రూవ్‌మెంటు పద్ధతిలో రిఫార్మ్స్ ఉండాలి తప్ప ఇంకా రిఫార్మ్స్ అనేది ఒక అబ్జక్షన్ పెట్టుకొని మన వాళ్లకి పనులు ఇప్పించాలని మనం ఏదన్నా అన్ని రకాలుగా

చేజిక్కించుకోవాలనే పద్ధతిలో ఉండకూడదు. ఒక్క జిల్లా లోపల ఎన్ని స్కూల్సు ఉంటాయో by virtue of their election ఈ రోజు పూర్తిగా కమిటీలు వేస్తున్నారు. ఇక్కడ డిఇఓలకు ఇచ్చినారు. ఒకవైపేమో ఏమో ఎన్నికైన సర్పంచి అక్కడ ఉన్నారు. మీరు ఎన్నికల ముందు ప్రతిసారీ ఏమి చెప్పినారు. ఈ యొక్క హౌస్ లోపల సర్పంచి ఎన్నికల్లో గెల్చిన బాడీస్‌కు గ్రామ కమిటీలకు మనం అన్నీ వాళ్లకు ఇవ్వాలని చెప్పినారు. ఇవాళేమో నామినేటెడ్ నలుగురు మెంబర్సుతో వేస్తున్నారు. అది ఎవరు వేయాలండీ, డిఇఓ వేయాలి. డిఇఓలు జిల్లా హెడ్ క్వార్టర్సులో కూర్చొని అక్కడ వ్యక్తులకు ఒక్క జిల్లాలోపల వేలకొలది స్కూల్సు ఉన్నాయి. ఇవాళ వెయ్యి, రెండు వేల స్కూల్స్ ఎట్లా ఐడింటిఫై చేస్తారు అండీ. ఈవేళ ఏవిధంగా సాధ్యమవుతుంది. ఈవిధంగా క్వాలిటేటివ్ అయిన పర్సన్స్ ఎక్కడ వేస్తారండి. కనుక మీరు పాస్ చేసేటప్పుడు మేము కూడా రిక్వెస్టు చేశాము. ఒక క్రైటేరియా పెట్టండి. మెరిట్ స్టూడెంట్స్ పేరు మీద వేస్తామనా? ఆ పద్ధతి ఉన్నట్లు అయితే మీకు డిస్‌క్రిమినేషన్ ఉండదు. లేకపోతే ఎవరెవరి పేర్లో రాసి ఇస్తారు, ఆ పేర్ల ప్రకారం చేస్తారు. ఎప్పుడు డబ్బు వస్తుందా ఎప్పుడు ఏ విధంగా నాణ్యత లేకుండా ఇష్టానుసారంగా వచ్చిన డబ్బు తినేసే కార్యక్రమం అవుతాయి తప్ప దీని మూలంగా విద్యాలయాలు కాని అక్కడ ఉన్న పరిసరాలు బాగుపడతాయి అని మేము అనుకోవడం లేదు. కనుక మేము రిక్వెస్టు చేశాము, మంత్రిగారు మీరు కనీసం ఒకసారి ఆలోచన చేయండి లేదా అక్కడ ఉన్నటువంటి ఎంపిటిసిని మిగతా ఎలక్టెడ్ మెంబర్సు బై వర్చ్యూ ఆఫ్ దెయిర్ ఎలక్షన్సు ఇందులో మెంబర్సుగా పెట్టి వాళ్లతో పనిచేయించమనండని చెప్పాము. కాని ఆవిధంగా కాకుండా మేము ఖచ్చితంగా నామినేషన్సు వేస్తాము, నలుగురు సభ్యులను కన్సిడర్ చేయమని చెప్పినా మొండిగా బిల్లు పాస్ చేసుకోవడానికి కృషి చేస్తున్న ప్రయత్నానికి వ్యతిరేకంగా నిరసిస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

# పొల్యూషన్ సమస్య

15-2-2007

స్పీకర్ సార్, తమరికి కూడా తెలుసు. హైదరాబాద్ నగరంలో 15, 20 సంవత్సరాల క్రితం ఎంతో బాగుండేది. ఇపుడు వెహికల్ పొల్యూషన్ కూడా విపరీతంగా పెరిగిపోతోంది. ఏ డిపార్టుమెంట్ కూడా ప్రాపర్‌గా దీనిని రెగ్యులేట్ చేయడం లేదని నా అభిప్రాయం. ఎవరికి కంప్లెయింట్ చేయాలో తెలియని పరిస్థితి సిటిజన్స్‌కు వుంది. ఒక్క వెహికల్స్‌కు సంబంధించిన శబ్దాలే కాదు అధ్యక్షా, ఏవైనా మత పరమైన పండుగలు వచ్చిన సందర్భాలలో విపరీతంగా రాత్రనక, పొద్దనక మైకులు పెట్టినందువలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాటి పైన కూడా రెగ్యులేషన్ సరిగా లేదని చెబుతున్నాను. పోలీసులెవరైనా కంప్లెయింట్ చేస్తే తప్ప వెళ్లరు. మైకులను పెద్దయెత్తున పెట్టడం, బారాత్‌లు పెట్టి రాత్రి పూట పన్నెండు, ఒంటి గంట వరకూ కొడుతుంటారు. దీనితో చిన్న పిల్లలు, వృద్ధులు చాలా ఇబ్బందులు పాలౌవుతున్నారు. దీనికి సంబంధించి సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కూడా వుంది. సుప్రీంకోర్టు డైరెక్షన్స్ కూడా వున్నాయి. కాబట్టి దీనికి సంబంధించి ఫర్మ్‌గా యాక్షన్ తీసుకోవాలని చెప్పి కోరుతున్నాను. కాని మన దగ్గర అటువంటి చర్యలు తీసుకున్నట్లుగా తెలియడం లేదు గనుక నేను చెప్పేదేమిటంటే ఇమ్మీడియట్‌గా ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలి. ఇటువంటి సమస్యలు ఎదురైనప్పుడు పౌరులు ఎవరికి కంప్లెయింట్ చేయాలి, కంప్లెయింట్ చేస్తే ఎవరు చర్యలు తీసుకుంటారు అనేది స్పష్టంగా తెలియజేయాలని తమరి ద్వారా మినిష్టరు గారిని కోరుతున్నాను.

# ప్రజా పంపిణీ వ్యవస్థ తీరు తెన్నులు

21-8-2006

స్పీకర్ సర్, ఈ ప్రభుత్వం వచ్చేక ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం చేశారు. సంబంధిత మంత్రిగారు సభలో లేనేలేరు. ఆయనకు అడిషనల్ పోర్టుఫోలియో అన్నారు. ఎన్నికల కోసం. ఆయనకు రెండవ పోర్టుఫోలియో ఇచ్చారు.( అంతరాయం ) ఒకటి అర్థం చేసుకోవాలి. ఒకవైపు ప్రజాపంపిణీవ్యవస్థ భ్రష్టు పట్టిపోయింది. ఈ రోజు ఏ రేషన్ దుకాణానికి పోయినా కిరోసిన్ ఇవ్వడం లేదు. కిరోసిన్ ఎక్కడిస్తున్నారో ఆలోచించి చెప్పండి. మునిసిపాలిటీలలో, గ్రామాలలో ఇవ్వడం లేదు. హైదరాబాదులో 18లీటర్ల నుంచి 10కి చేశారు. గ్రామాలలో 5 నుంచి 3కి చేశారు. 3లీటర్లు అయినా సక్రమంగా రాదు. ఎక్కడో అమ్ముకుంటున్నారని అంటే అడిగిన పాపాన పోవడం లేదు. ఏమైనా అడిగితే, రాష్ట్రానికి కోటా తగ్గిందని చెబుతారు. నిన్న కిషన్‌రెడ్డిగారు చెప్పినట్లు, తమిళనాడువారు కొట్లాడి కోటా ఎక్కువ తెచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం వాళ్లే కేంద్రంలో అధికారంలో ఉన్నా తెచ్చుకోవడం చేతకాక ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ఈరోజు పంజాబ్ బియ్యం ముక్కిపోయినవి ఇస్తున్నారు. కొత్తగా రేషన్ కార్డులు 39లక్షలు ఇచ్చామంటున్నారు. కోటా ఎంత పెంచారు? గతంలో ఇచ్చినవి నా వద్ద ఫిగర్సు ఉన్నాయి. 2005లో ఇప్పటికి ఇచ్చిన దానిలో 24 వేలు కోటా మాత్రమే పెంచారు. 24 వేల మెట్రిక్ టన్నులు పెంచి, ఏ విధంగా 39 లక్షల కార్డులకు ఇస్తారు? ఇదే నిదర్శనం. కోటా ఎంత పెంచారో అది చెప్పండి. ఎక్కడా చక్కెర ఇవ్వడం లేదు. బియ్యం ఎక్కడో అమ్ముకుంటున్నారు. గ్యాస్ కొరకు పోతే కార్డు తీసుకురమ్మంటున్నారు. ప్రజలు నానా ఇబ్బందులూ పడుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చేక ప్రజాపంపిణీ వ్యవస్థని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ఈనాడు బ్లాక్ మార్కెట్ చేస్తూవుంటే, పంజాబ్ బియ్యం ముక్కిపోయినవి ఇస్తూ, మంచివి బయట అమ్ముకుంటూ వుంటే పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఈనాడు పోయి వేరిఫై చేయమనండి, రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా? వీటన్నిటి మీద సరైన సమాధానం ఇవ్వకుండా కప్పదాటు రాజకీయ ఉపన్యాసం ఇస్తున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కనీసం ప్రయత్నించకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నందుకు వ్యతిరేకంగా మేము సభ నుంచి వాకవుట్ చేస్తున్నాము.

# ఫైరింగ్ రేంజి ఏర్పాటు వివాదం

24-3-2007

స్పీకర్ సార్, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న, నాకు ఒక రెండు నిముషాల సమయం ఇవ్వాలని కోరుతున్నాను. ప్రస్తుతం వున్న ఫీల్డ్ ఫైరింగ్ రేంజి నా నియోజకవర్గంలోని షామీర్‌పేటలో వుంది. చాలా సంవత్సరాల క్రితం పెట్టిన ఫీల్డ్ ఫైరింగ్ రేంజి అది. అది జనావాసాల మధ్య వుంది గనుక దాన్ని అక్కడి నుంచి షిఫ్ట్ చేయాలని చాలా రోజుల నుంచి ఆందోళన,ఒత్తిడి వుంది. దానికి సంబంధించిన నోటిఫికేషన్ చెల్లుబాటు వచ్చే సంవత్సరానికి అయిపోతుంది కాబట్టి it is compulsory on their part to shift the field firing range from Shameerpet. షామీర్‌పేట నుంచి ఫీల్డ్ ఫైరింగ్ రేంజిను మార్చాలనే ఒత్తిళ్లు రావడంతో రంగారెడ్డి మరియు నల్గొండ జిల్లాల మధ్యలో వున్న రాచకొండ ఏరియాలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజిని పెట్టాలనే ప్రతిపాదన 1980 లో వచ్చింది. కానీ ఇప్పటికే హైదరాబాదుకు దగ్గరగా వున్న ఫైరింగ్ రేంజిను మార్చడానికి ఇన్ని సంవత్సరాలు పట్టింది. మళ్లీ దాన్ని తీసుకొచ్చి హైదరాబాదు ప్రక్కనే పెట్టడం సమంజసం కాదని ఆ రోజు నుంచి ప్రజలు ఆందోళనలు చేస్తూ, చాలా ఉద్యమాలు కూడా చేశారు. ఆ రోజు నేను జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా వున్నపుడు కూడా ఈ విషయానికి సంబంధించి చాలా గొడవలు అయ్యాయి. మేమందరమూ కూడా పార్టిసిపేట్ అయ్యాం. ఫైనల్‌గా దాన్ని ప్రభుత్వంతో ప్రక్కన పెట్టించాం. అదే విధంగా నేను రెవెన్యూ మినిష్టర్‌గా వున్నపుడు ఒకసారి ఆర్మీ ఆఫీసర్స్ నాదగ్గరకు వస్తే నేను చాలా స్పష్టంగా చెప్పాను. వారికి. You better identify some other area, ఎక్కడా కూడా ఎవ్వరికీ ఇబ్బంది లేని ప్రాంతాలలో పెట్టుకోవాలే తప్ప, 30, 40 ఊర్లను తీసేసి అక్కడ ఫీల్డ్ ఫైరింగ్ రేంజిని పెట్టుకుంటామంటే అది సాధ్యమయ్యే పని కాదు, you can go to Rajasthan, అక్కడ ఎడారి ప్రాంతాలున్నాయి, అక్కడ పెట్టుకోండి మీ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్, దాన్ని హైదరాబాదు ప్రక్కన పెడతామంటే It is not acceptable to the Government అని చెప్పి ప్రక్కన పెట్టాం. వాళ్లు మళ్లీ లాస్ట్ ఇయర్ నుంచి దీనిపై ఇనీషియేషన్ తీసుకున్నారు. మేము అక్కడే పెడతామంటూ బిడిఎల్ వాళ్లు వచ్చి ప్రభుత్వాన్ని కలిసినట్లు, దానికి ప్రభుత్వం కూడా ముందుకు వెళుతున్నట్లుగా మాకు సమాచారం వుంది. దీని ఫలితంగా 60 తండాలు, 22

గ్రామాలు పోతాయి. ముకునూరు, దండు మైలారం, తిప్పాయిగూడెం, చిట్టాపురం, ఆరుట్ల తదితర పెద్ద పెద్ద గ్రామాలున్నాయి అక్కడ. అదే విధంగా నల్గొండ జిల్లాలో నారాయణ్‌పూర్, శిలాపురం, వాయిల్‌పల్లి, జనగాం వంటి పెద్ద పెద్ద గ్రామాలన్నింటినీ పూర్తిగా ఖాళీ చేయిస్తారట. మంత్రిగారేమో అక్కడి ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుంటామని చెబుతున్నారు, ఇంకేమి భద్రత, ప్రజలందరినీ అక్కడి నుంచి తోసేసిన తర్వాత. అక్కడ వున్న గ్రామాలన్నింటినీ పూర్తిగా ఖాళీ చేయిస్తారట ఫైరింగ్ రేంజి పెట్టడానికి. ఆ ప్రాంతంలో చాలా మంది బంజారాస్ వున్నారు, లంబాడీ సోదరులు తరతరాల నుంచి ఆ గుట్టల మీద నివశిస్తున్నారు, అక్కడ బ్రహ్మాండంగా గ్రౌండ్ వాటర్ వుంది. ప్రభుత్వం వారికి ఐటిసిలో బోర్లు కూడా వేయించింది. చాలా చక్కగా వాళ్లు అక్కడ వ్యవసాయం చేసుకుంటున్నారు. అటువంటి ప్రాంతంలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజి పెడుతుంటే అది పరిశీలనలో వుంది, అక్కడి ప్రజల భద్రత సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుంటామంటే, ఇంకేమి సంక్షేమం, అక్కడి నుంచి తీసేసిన తర్వాత. గౌరవ ముఖ్యమంత్రిగారు దయచేసి ఆలోచన చేయాలి. ఈ ప్రాంతం ఔటర్ రింగ్ రోడ్డుకు పన్నెండు కిలోమీటర్ల దూరంలో వుంది, హైదరాబాదు నుంచి ఆ ప్రాంతం 35 కిలోమీటర్లుంది. అటువంటి ప్రాంతంలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజిని తీసుకొచ్చి పెడతామంటే అది ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. స్టేట్‌గవర్నమెంటు దీన్ని ఖచ్చితంగా refuse చేయాలి. నల్లమల ఏరియాను సెలెక్టు చేస్తే అక్కడి అడవుల్లో పులులు వున్నాయని అటవీ శాఖ వారు అభ్యంతరం తెలిపినట్లు తెలిసింది. రాచకొండ ప్రాంతంలో దీన్ని పెడితే లక్షమంది ప్రజలు డిస్‌ప్లేస్ అవుతారు, దీనికి మీరు సహకరిస్తున్నారు. వెంటనే దీన్ని స్టాప్ చేయాలి. **ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ ఫైరింగ్ రేంజి రావడానికి వీలులేదు. దీనికి మీరు సహకరిస్తున్నారు. వెంటనే దీన్ని స్టాప్ చేయాలి. ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ ఫైరింగ్ రేంజి రావడానికి వీలులేదు. ప్రభుత్వం ఏమాత్రం దీనికి స్కోప్ ఇవ్వకూడదు.** ఎందుకంటే వాళ్లు సర్వే మొదలుపెట్టారు, ఎట్టిపరిస్థితుల్లో ప్రభుత్వం అవకాశం ఇవ్వకూడదని కోరుతున్నాను. దీనికి మినిస్టర్‌గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. స్పీకర్ సార్, మినిస్టర్ గారు most irresponsible గా జవాబు చెబుతున్నారు. రాష్ట్ర ప్రజల వెనకాల నిలబడి ఇది సాధ్యం కాదని చెప్పి ఇప్పటికే ఇనీషియేషన్ తీసుకొని వుండాల్సింది, ఆ విధంగా తీసుకోకుండా దాన్ని వదలేసి, ఇంకా పరిశీలిస్తున్నాం అంటున్నారు, పరిశీలిస్తామంటే ఎలా? ఇప్పటికే షామీర్‌పేటలో వున్న ఫైరింగ్ రేంజ్ వల్ల చాలా సఫర్ అయ్యాం, చాలా మంది చనిపోయారు కూడా. ఇప్పుడు మళ్లీ రాచకొండలో పెడతామంటే కనీసం అక్కడ పశువులను మేపడానికి వెళ్లే అవకాశం కూడా లేకుండా పోతుంది ఆ ప్రాంత ప్రజలకు. ఇన్ని సంవత్సరాలు అక్కడ సఫర్ అయ్యాం, మళ్లీ ఇప్పుడు ఇక్కడ పెడతామంటే ఒప్పుకోం, దాన్ని ఆపుచేయాలి. అసలు మీరు దానికి కాన్‌సెంట్ ఇవ్వకూడదు. దీని మీద ఎటువంటి కరెస్పాండెన్స్‌కాదు, blatant గా చెప్పాలి it is not possible అని. అది వదిలేసి పరిశీలిస్తున్నామంటే ఎలా? అక్కడ వాళ్లు సర్వేలు చేస్తుంటే, దానికి మీ అధికారులు సహకరిస్తుంటే, గ్రామాలకు గ్రామాలను ఖాళీ చేయించే పరిస్థితి వస్తే అనేక ఇబ్బందులు ఏర్పడుతాయి. I am telling you, ఎట్టి పరిస్థితుల్లో దీనికి మేము అంగీకరించం, ఎంత ఘోరం జరిగినా మేము మాత్రం దీన్ని వదలిపెట్టే పరిస్థితే లేదు. అక్కడ ఫీల్డ్ ఫైరింగ్ రేంజిని తీసుకొచ్చి మమ్ములను ఇబ్బంది పెట్టకండని మినిస్టర్‌గారిని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిపై జవాబు చెప్పాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిపై ఇనీషియేషన్ తీసుకోవాలి. దీన్ని తప్పకుండా ఆపాలి.

Let them go to Rajasthan. అక్కడ ఎడారి వుంది, అక్కడ ఫైరింగ్ రేంజిని పెట్టుకోమనండి. దాన్ని తీసుకొచ్చి హైదరాబాదు దగ్గర 30 వేల ఎకరాలలో పెడతామంటే ఎలా? ట్యాంక్ ఫైరింగ్ చేస్తారు, ఎన్ని కిలోమీటర్లు కొడతారు వాళ్లు? **హైదరాబాదుకు 35 కిలోమీటర్ల దూరంలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజి తీసుకొచ్చి పెడుతుంటే, ఇంకా దాన్ని పరిశీలిస్తున్నాం, ప్రజల బాగోగులను చూస్తున్నామంటే ఎలా? ఏమి బాగోగులు పట్టించుకుంటారు మీరు అక్కడి ప్రజలను బయటకు వెళ్లగొట్టిన తర్వాత? కావున ఎట్టి పరిస్థితుల్లో దీన్ని ఖచ్చితంగా ఆపాలని కోరుతున్నాను.**
స్పీకర్ సర్, నల్గొండ జిల్లా, రంగారెడ్డి జిల్లాలలో రాచకొండ ఫీల్డ్‌ఫైరింగ్ రేంజ్ కోసం ల్యాండ్ అడిగిన విషయానికి సంబంధించి మంత్రిగారు సమాధానమిస్తూ రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రాథమిక దశలో ఉందన్నారు. ప్రాథమిక దశ అంటే ఏమిటధ్యక్షా? ప్రిలిమినరీగా వారు కావాలని అడిగిన తరువాత, వాళ్లు సర్వే కూడా చేసిన తరువాత మీరు మళ్లీ ఫైనల్ నోటిఫికేషన్ ఇస్తారు. అసలు అది అక్కడ ఉండడానికే వీలులేదని మేం కోరుతుంటే ప్రజల తరపున నిలబడవలసిన రాష్ట్ర ప్రభుత్వంగా మీరు లేదండీ, మేం దీనిని ఖచ్చితంగా అపోజ్ చేస్తున్నాం, we are going to refuse it అని రాష్ట్ర ప్రభుత్వం కాదంటే వారెట్లా పెడతారండీ? కనుక మేం రెఫ్యూజ్ చేస్తున్నామని ఖచ్చితంగా చెప్పాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని, మేం కేంద్రానికి ఇదే రాయదలచుకున్నామని, రాస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌ను ఇక్కడ పెట్టే ప్రసక్తి లేదని అస్యూరెన్స్ ఇవ్వకుండా ప్రభుత్వం ఇంకా ప్రాథమిక దశలో ఉందంటే, తరువాత ఏమి చేస్తారండీ? ఆ తరువాత ఫైనల్ నోటిఫికేషన్ ఇస్తారు ఇప్పుడు సర్వే చేస్తున్నారు. రేపు ఖాళీ చేయమంటారు, మళ్లీ పోలీసులను తీసుకెళ్లి ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తారు. This is what is going to happen. స్పీకర్ సార్, ఇది చాలా ముఖ్యమైన విషయం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకసారి ఆలోచన చేయాలి. ఆల్‌రెడీ వారు ఒక ప్రపోజల్ ఇచ్చారు. ఈ ప్రపోజల్ ప్రకారం ఎన్ని గ్రామాలు పోతాయి? ఎన్ని తాండాలు పోతాయి? ఎంత ఏరియా అఫెక్ట్ కాబోతున్నది అనేది ఆల్‌రెడీ ఐడెంటిఫై అయింది. ఇప్పుడు జరుగుతున్నదల్లా వారు ఆల్రెడీ అక్కడ సర్వే కూడా మొదలుపెట్టారు. ఈ విధంగా జరుగుతున్నది అక్కడ. కాని మీరు ఇంకా మినిమం రిహాబిలిటేషన్ అయ్యే ఏరియాస్‌కి మారుస్తామన్నప్పుడు దానిని ఇమ్మీడియట్‌గా డ్రాప్ చేసుకుంటున్నామనే విషయాన్ని వారికి వెంటనే చెప్పాలి. అదర్‌వైజ్ వారు వేరొకటి చూసుకుంటారు. కాని అది స్టేజ్ దాటిపోయిన తరువాత మనం మాట్లాడినా మాకు అదే కావాలని వాళ్లు మొండిపట్టు పడితే మనకు ఇబ్బందులు ఎదురవుతాయి. కనుక కేంద్ర ప్రభుత్వం వారితో ఖచ్చితంగా ఈ విషయం చెప్పాల్సిన అవసరమున్నది. ఏదైతే మీరు ఆల్రెడీ ఐడెంటిఫై చేశామని చెబుతున్నారో అది ఈ రోజు కాదు అధ్యక్షా, 20 సంవత్సరాల నుంచి నడుస్తున్నది. ఈ విషయాన్ని ఇప్పుడే ఖచ్చితంగా చెప్పకపోతే టైం దాటిపోయిన తరువాత నెక్స్ట్ ఇయర్ నుంచి వాళ్లు ఖచ్చితంగా షిఫ్ట్ చేయాలి కాబట్టి వారు చాలా స్పీడప్ చేస్తున్నారు. మీరు ఏమాత్రం ఆలస్యం చేసినా మనకు ఆ స్థలం కావాలన్నప్పుడు పరిస్థితులు ఇబ్బందికరంగా మారిపోతాయి. కనుక రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ మాకు అంగీకారం కాదనే మాట చెప్పాలి. You go and identify some other area అని వారికి స్పష్టంగా చెబితే తప్ప వారు ఇంకొకచోట ఐడెంటిఫై చేయరు. కనుక మీరు ఎందుకు స్కోప్ ఇస్తారు?

# బాసరలో ఐఐటీకై డిమాండ్

28-3-2007

స్పీకర్ సార్, ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. సమస్య లేని దానిని ఏ విధంగా సమస్య క్రింద ప్రభుత్వం మారుస్తుంది అనడానికి ఇది ఒక ఎగ్జాంపుల్. సమస్య లేని దానిని సమస్య క్రింద మారుస్తున్నారు. యునానిమస్‌గా రెండు సార్లు తీర్మానం చేసాము. ఓబిసిల రిజర్వేషన్ సమస్య వచ్చి, సీట్లు పెంచడంలో అంతర్భాగంగానే మూడు ఐ.ఐ.టీ.లు దేశవ్యాప్తంగా ఇస్తున్నారు. ఆవిధంగా మనకు కూడా ఇచ్చారు. బాసరలో ఎస్టాబ్లిష్ చెయ్యడానికి అన్ని మౌలిక సదుపాయాలు అక్కడ ఉన్నాయి. రైల్వే లైన్, వాటర్ సప్లై, పవర్ కనెక్షన్, రోడ్ కనెక్షన్, కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. నాందేడ్‌లో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అండర్ కన్స్‌ట్రక్షన్‌లో ఉంది. ఇవన్నీ ఉన్నా కూడా అక్కడ ఎస్టాబ్లిష్ చేస్తామని చెప్పడం లేదు. హైదరాబాద్ పక్కన పెడతాము అన్న తరువాత సమస్య స్టార్ట్ అయ్యింది. మెదక్‌లో పెడతాము అని చెప్పి ప్రకటన చేసిన తరువాత, ఎప్పుడైతే రెండు జిల్లాలలో పెద్ద ఉద్యమం వచ్చిందో అప్పుడు కమిటీ గురించి మాట్లాడి, కమిటీ వేసారు. నిర్ణయం తీసుకున్న తరువాత ఏర్పాటు చెయ్యబడింది ఆ కమిటీ. ఆ కమిటీ వేసిన తరువాతైనా ఊరుకున్నారా? మళ్లీ గణతంత్ర దినోత్సవం నాడు ముఖ్యమంత్రిగారు, మెదక్‌లో ఐ.ఐ.టి వస్తుందని చెప్పారు. కమిటీ ఎస్టాబ్లిష్ అయిన తరువాత, కమిటీ ఇన్‌స్పెక్షన్ చెయ్యకముందే, ముఖ్యమంత్రి గారు గణతంత్రదినోత్సవం నాడు ఆవిధంగా ప్రకటన చేసిన తరువాత కమిటీ ఏం రిపోర్ట్ ఇస్తుంది? ఆల్‌రెడీ ప్రభుత్వం మేడప్ చేసుకుంది. డిసైడ్ చేసుకున్న తరువాత కమిటీ దీనికి ఎగైనెస్ట్‌గా రిపోర్ట్ ఇస్తుందని చెప్పుకోవడం అసాధ్యమైన పని అని నేను అనుకుంటున్నాను. ఈ హౌస్‌కు పవిత్రత ఉంది. స్పీకర్‌గారూ, తమరు చెప్పండి. మీరు ఆ జిల్లా వాసులే! మీకు ఆ సమస్య గురించి తెలియదా? ఈ హౌస్‌లో రెండుసార్లు తీర్మానం చేసిన తరువాత ఈ తీర్మానానికి, వాళ్లు భాగస్వాములు అయిన తరువాత, కొత్త సమస్య తీసుకొచ్చి, తెలంగాణా జిల్లాల మధ్య తగాదా పెట్టే కార్యక్రమం కాకపోతే ఏమిటిది? ఇది ఏర్పాటు చెయ్యమని మెదక్ వాళ్లు అడిగారా? కొత్త సమస్యను తీసుకొచ్చి పెడుతున్నారు. ఖచ్చితంగా, ఐ.ఐ.టీ.ని బాసరలోనే ఏర్పాటు చెయ్యాలి. వెనకబడ్డ ప్రాంతంలో ఈ ఇన్‌స్టిట్యూట్ రావడం చాలా అవసరం. దయచేసి, ఇంకా సమస్యలలో పెట్టకుండా, మంత్రిగారు అక్కడ ఏర్పాటు చేస్తామని సభలో హామి ఇవ్వాలని, ముఖ్యమంత్రి గారు వచ్చి చెప్పాలని కోరుతున్నారు!

# అక్రమ మైనింగ్

23-7-2007

అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్. ఈ రోజు జరిగిన సంఘటన మొత్తం మైన్ పైన గానీ, భూమి పైన గానీ, ప్రభుత్వ ఆస్తుల పైన ప్రభుత్వానికి సర్వాధికారాలూ ఉన్నప్పుడు ఆ ఆస్తులను పోయి చూసేటువంటి అధికారం శాసన సభ్యులకు లేదా? మీరు క్లారిఫై చేయండి . శాసన సభ్యులు అక్కడకు వెళ్లి చూడటానికి వీలు లేదా? that is the cause of action. అక్కడికి వెళితే కొడుతున్నారు. తర్వాత వార్నింగ్ ఇచ్చారు. ఏ సెక్షన్ పెట్టారు? already హోం మినిష్టరు గారు నిన్న టివిలో చెప్పారు. ఇంక కొత్త విషయం ఇందులో ఏమీ లేదు. శాసనసభ్యులకు ప్రభుత్వ ఆస్తులను ఎవరైనా కబ్జా చేసినపుడు వెళ్లి చూసేందుకు హక్కు లేదా? ప్రభుత్వ ఆస్తుల విలువ 2 వేల కోట్ల రూపాయలు. ఆ ఆస్తి కొల్లగొట్టి తింటున్నారు. ఇంకో రూ.500 కోట్ల సంపద ఉంది. దానిని మేము వెళ్లి చూడడానికి హక్కు ఉందా లేదా? సంపద కొల్లగొడుతున్నారు కాబట్టి అక్కడకు మావాళ్లు వెళ్లి చూడాలని అనుకున్నారు. మా వాళ్లు అక్కడకు పోయి ఏమిచేశారు? ఎంత మంది పోయారు? లక్షలాది మందిని కొట్టడానికి పోయారా? వాళ్లు చూడటానికి పోయారు. అక్కడ ఉన్న దేవాలయాన్ని కూలగొడుతున్నారు. ఇల్లీగల్ మైనింగ్ చేస్తున్నారు. కనీసం ఎంటర్ కాకుండానే బార్డర్‌లోనే వారిని నిలిపివేసి బలవంతంగా వాన్స్‌లో ఎక్కించుకుని కొట్టి, పోలీసు స్టేషన్‌లో పడవేయవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఎందుకు వచ్చింది. ఎందుకు వారు ఆ విధంగా చేశారు? వారు ఎంతవరకు వెళ్లారంటే, ఇదివరకు ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. జనార్ధన రెడ్డి అనే మైనింగ్ ఓనర్ " అపోజిషన్ లీడరును రమ్మని చెప్పండి, తెలుగుదేశం వాళ్లు వచ్చారా ? నేను ఏదో ఈ రోజు వాళ్లను వదలి పెడుతున్నాను. లేక పోతే వాళ్లను చావగొడతాను" అన్నట్లు మాట్లాడాడు, రమ్మని చెప్పండి, రాళ్లతో కొడతానన్న విధంగా మాట్లాడారు. ఎంత పొగరు, ఎంత

కండకావరంతో ఈ విధంగా కోటానుకోట్ల రూపాయల సంపద మొత్తానికి సంబంధించి ఇల్లీగల్ మైనింగ్ చేస్తూ మొత్తం ఖజానాను వారు దోపిడీ చేస్తున్నారు. ఈనాడు శాసనసభ్యులము మేము పోయి అక్కడ జరుగుతున్న విధానాన్ని చూసి వస్తామంటే ఈ విధంగా జరిగింది. ఇదేదో ముఖ్యమంత్రి గారి ఆస్తి, ఇంకొకరి ఆస్తి కాదు. ఎవరి జాగీరూ కాదు. ఇది పూర్తిగా ప్రజల ఆస్తి. ప్రజల సొమ్ము. ప్రజా ప్రతినిధులకు మాకు అక్కడకు పోయి చూసే హక్కు ఉంది. మేము పోయి వాస్తవాలు ఏమిటో చూసి చట్ట సభలో చర్చ పెడతాము అంటే, కనీసం అక్కడికి పోనీయకుండా అడ్డు తగిలి, కొట్టి, పోలీసు స్టేషన్‌లో పెట్టి, ఇక్కడకు వచ్చి చర్చ పెట్టారు. మీరు చర్చ పెట్టకుండా, పోలీసులు ఏవిధంగా చేశారో దాని మీదనా మనం ఈనాడు చర్చ పెట్టుకోవడం అన్నది? పోలీసులు ఏమన్నారో, ఏం చెప్పారో నిన్ననే మన హోంమంత్రి గారు టివిలో చెప్పారు. కేసులు పెట్టారు అన్నారు. ఆక్చ్యువల్‌గా దానికి కారణం ఏమిటి ? రూట్‌కాజ్ ఏమిటి? ఈ విషయాలు తెలియాలి. ఈనాడు ప్రభుత్వ భూముల్లో మైనింగ్ చేసుకుంటూ ముఖ్యమంత్రిగారి బంధువర్గం అంతా కలసి రాష్ట్రాన్ని దోపిడీ చేస్తూ ఉంటే, ఈ వాస్తవాలను మేము మీ ముందు పెట్టడానికి ప్రయత్నాలు చేస్తూ వుంటే, ఆ వాస్తవాలను బయటకు రానీయకుండా చేస్తున్నారని, వాటిని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తే, ప్రతిపక్ష శాసనసభ్యులం అయిన మేము అక్కడికి కనీసం వెళ్లడానికి కూడా మాకు హక్కు అవకాశం లేదన్నట్లుగా చేస్తున్నారు. ఆ విధంగా మేం చూసి వచ్చేందుకు మీరు పర్మిషన్ ఇవ్వాలి కదా? అక్కడ 800 ఎకరాల భూమి దేవాలయానికి చెందింది ఉంది. ప్రభుత్వ భూములు అసైన్డ్ భూములు కొని వాటికి కూడా అక్కడ గేట్లు పెడుతున్నారు. కనీసం చూడటానికి మాకు అవకాశం ఉందా లేదా? రాష్ట్రం మొత్తం వీళ్ల జాగీరా? రాష్ట్రానికి ఎక్కడికి అక్కడ హద్దులు పెడతారా? ఎవరూ కూడా కదల కూడదు? మేము ఏది చేస్తే అదే జరగాలి అంటారు పెద్దలు రోశయ్యగారు. ఇప్పుడే విన్నాం వారు ఎంత అన్యాయంగా మాట్లాడుతున్నారో? వారు ఆ విధంగా మాట్లాడటం ఎంత వరకు సమంజసం? మేం ప్రజల తరపున మాట్లాడాం, ప్రజల సమస్యలను ఇక్కడ ప్రస్తావించేందుకు ప్రయత్నం చేస్తే అలా రోశయ్య గారు మాట్లాడటం ఆయన వయస్సుకు, ఆయన అనుభవానికి ఒక శాసనసభ వ్యవహారాల మంత్రిగా మాట్లాడవలసిన పద్ధతా సార్?

అపోజిషన్ లీడర్‌గా మాకు మీరు మైకు ఇవ్వరు. సస్పెండ్ చేస్తూ ఉంటే అక్కడ ఉన్న స్పీకరుగా కనీసం మీరు ఏమీ అనలేదు. అపోజిషన్ లీడరును సస్పెండ్ చేయడం తప్పని చెప్పి ఎన్ని సందర్భాలలో ఎంతో మంది స్పీకర్లు చెప్పారు. మీరంటారో అనరో అది మీ విజ్ఞతకే వదలి పెడతాము. కనీసం ఎందుకు సస్పెండ్ చేస్తున్నారని అడిగేందుకు కనీసం ఒక్క నిమిషం మైకు ఇస్తే మా ఆవేదన చెప్పుకునేందుకు అవకాశం ఉండేది. అవకాశం లేకుండా మీరు మా గొంతు నొక్కేశారు. బయటకు పోతే లాఠీచార్జ్ చేసి, పోలీసు స్టేషన్లో పెడతారా? మాట్లాడనీయరా? ఈ రాష్ట్రం మొత్తం పోలీసు రాజ్యంగా, మీ ఇష్టానుసారంగా తయారైంది. వాళ్ల జాగీరులా, మేం పాలన చేస్తామని, దోపిడి చేస్తాం దొంగతనం చేస్తాం ఎవరూ ఏం మాట్లాడటానికి వీలు లేదనే పద్ధతిలో ప్రభుత్వ వ్యవహారశైలి ఉంది. దాని పైన చర్చ పెట్టండి. ఏదో ఈ నాడు మొత్తం వెళ్లమని మీరు చెప్పండి. అక్కడకు వెళదాము. ఈ రోజు అసెంబ్లీ అయిన పోయిన తర్వాత. మధ్యాహ్నాం రెండు గంటలయిన ఫర్వాలేదు. పోయి చూసి వద్దాము. మేము అన్నదానిలో వాస్తవం

ఉందా లేదా? ఇల్లీగల్ మైనింగ్ జరుగుతోందా లేదా? ఈ 3 సంవత్సరాల కాలములో రూ. 2వేల కోట్లు ఖచ్చితంగా తినేస్తున్నారు. మేం ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము.వారు ఈ విధంగా ఇల్లీగల్ మైనింగ్ చేస్తూ, మొత్తం దోపిడీ చేసున్నారు, వాళ్ల దోపిడీ బండారం బయట పెడతామని మేము గట్టిగా చెబుతున్నాము. (Mr. Speaker Kindly allow us and please direct the Government) అందరం పోయి గవర్నమెంటు ఆస్తిని చూద్దాము. కొంత భాగం లీజుకు ఇచ్చారు. మీరు ఏమైనా చేయవచ్చు. పబ్లిక్ ఆస్తి , దానిని చూసే అవకాశం మా శాసనసభ్యులకు ఇస్తారా ఇవ్వరా? దయచేసి అక్కడ జరుగుతున్న దానిని పరిశీలించిన తర్వాత అక్కడ జరుగుతున్నది న్యాయమో కాదో అప్పుడు మనం ఈ శాసనసభలో చర్చ పెడదాము.

# డిప్యూటీ స్పీకర్‌కు అభినందన

25-7-2007

అధ్యక్షా, చాలా సంతోషం. ఈ రోజు ఒక అనుభవం ఉన్న వ్యక్తిగా మీరు డిప్యూటీ స్పీకరుగా రావడం మా అందరికీ సంతోషం కలుగుతుంది. 12వ శాసనసభలో కనీసం ఇప్పుడైనా డిప్యూటీ స్పీకరుగా రావడం ప్రత్యేకంగా ఆనందంగా ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రికార్డు సృష్టిస్తారని అనుకున్నాను. ఇప్పటికి నాలుగవ సంవత్సరం నడుస్తోంది. ఇప్పుడయినా డిప్యూటీ స్పీకరుగారు రావడం ప్రత్యేకంగా ఆనందంగా ఉంది. ఇప్పుడయినా డిప్యూటి స్పీకరు రావడం స్పీకరు గారికి కొంచెం వెసులుబాటుగా ఉంటుంది. కొంత రిలీఫ్ ఉంటుంది. ఈ రోజు ముఖ్యంగా తమరు జడ్‌పి ఛైర్‌పర్సన్‌గా అనుభవంతో రాజకీయాలలోకి వచ్చిన వ్యక్తి. బహుశా ఈ హౌస్‌లో జడ్‌పి చైర్మన్‌గా చేసినవారు నాకు తెలిసి ఎవరూ కనిపించడంలేదు. నేను జడ్‌పి చైర్మన్‌గా 88 లో చేశాను. ఆ విధంగా అనుభవం ఉన్నవారు ఉండడం నాలుగు సార్లు శాసనసభకు రావడమే కాకుండా రెండుసార్లు మంత్రిగా చేసే అవకాశం మీకు కలిగింది. నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నాను. మీకు తెలియంది కాదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర చాలా సున్నితమైనదిగా ఉంటుంది. సభలో ప్రజా సమస్యలు ప్రస్తావనకు వచ్చినపుడు వాటికి సరైన అవకాశం ఇవ్వడమే కాకుండా సరైన విధంగా చెప్పలేకున్నా వారిని ప్రోత్సహించే విధంగా తమరు ఉండాలని మిమ్ములను కోరుతున్నాను. ఎక్కువ ప్రజా సమస్యలు ఇక్కడ చర్చకు రావాలి. వాటికి సరైన జవాబు ప్రభుత్వం నుండి ఇప్పించే విషయంలో మీరు సఫలీకృతమై సక్సెస్‌ఫుల్ డిప్యూటీ స్పీకరుగా ఉండాలని, బలహీనవర్గాల నుండి వచ్చిన మీరు ప్రత్యేకంగా బలహీనవర్గాలకు సంబంధించి సబ్జక్టు వచ్చినపుడు ఎక్కువ సమయం ఇచ్చి ప్రజల సమస్యలు, వాళ్లు పడుతున్న బాధలకు ఇక్కడ పరిష్కార మార్గం దొరికే వరకు, మాకు సహకరిస్తారని కోరుకుంటున్నాము.

ఈరోజు మంచి అనుభవం ఉన్న వ్యక్తి రాజకీయాలలోనే కాకుండా, చాలా రంగాలలో అపారమైన అనుభం ఉంది. కనుక మీ అనుభవాన్ని ఈ శాసనసభలో చక్కగా వివరించడానికి ఉపయోగపడుతుందని ఆశిస్తూ, మీ యొక్క ఎన్నిక తెలుగుదేశం పార్టీ తరపున మాకు ఎంతో సంతోషంగా ఉంది. మాకందరికీ చక్కగా అవకాశం ఇచ్చి మమ్ములను అందరినీ ప్రోత్సహించి ఒక మంచి శాసనకర్తలుగా, సభ్యులుగా ముందుకు నడవడానికి సహకరిస్తారని మేము ఇన్ని రోజుల నుండి పడుతున్న బాధకు కొంత పూరట మీ ద్వారా దొరకాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

# వివిధ ప్రజా సమస్యలు - చర్చ

26-7-2007

మేడం డెప్యూటి స్పీకర్ గారు. డిబేట్ సందర్భంగా ఒక ప్రధానమైన అంశానికి సంబంధించి మాకు సమాచారం వచ్చింది . ఈ రోజే వచ్చింది . ఈ సమాచారం ప్రకారం, గవర్నమెంట్ అఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ వాళ్లు స్టేట్ గవర్నమెంటు అగమేఘాల మీద, 18 నాడు అంటే మొన్న శుక్రవారం నాడు ఒక లెటర్ పంపించారు. మీరెందుకు అప్పుడు చెయ్యలేదని ఫైనాన్స్ మినిస్టర్ గారు అడిగారు. 2002లో వచ్చింది రెన్యువల్ కోసం కాదు. It was only a transfer . Today it is renewal. 18వ తేదీన, రెన్యువల్‌కు, మాకు ఇక అభ్యంతరం లేదని మినిస్ట్రీ నుండి ఇక్కడికి వచ్చింది. 19 నాడు గవర్నమెంట్‌లో మూవ్ చేసారు. ఈరోజు రెన్యువల్ చెయ్యబోతున్నారు. రెన్యువల్ ఒకసారి చేస్తే, next 10 years వరకూ మనం ఏమి చేయ్యజాలము. కనుక, ఫైనాన్స్ మినిస్టర్ గారు ! మేము యాభై వేల కోట్ల రూపాయలు అంటున్నాము. దానికి సంబంధించి, 2000 లో కాదు, 2002లో అది. కంపల్సరీగా మీరు చెయ్యవలసిందే దానికి ఆప్షన్ లేదని అన్నారు. కనుక రెన్యువల్ రెఫ్యూజ్ చెయ్యవచ్చు. రెన్యువల్ ఇమ్మీడియేట్‌గా ఆపెయ్యవచ్చు. మీరు గ్లోబల్ టెండర్ పిలవండి. ఎన్ని వేల కోట్ల రూపాయలు వస్తుందో చూడండి. ఆ వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు తీసుకెళ్లమని చెప్పడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. ఏ విధంగా ఒక్క రోజులోనే కాగితాలు నడుస్తున్నాయో దీనివల్ల తెలుసుకోవచ్చు. మాకు ఫ్యాక్స్‌లో వస్తే తీసుకొని వచ్చాము. ఈరోజు రెన్యువల్ చేయవద్దు, ప్రభుత్వం హ్యాండోవర్ చేసుకోకుండా, మనకు అధికారం వున్నది. రెన్యువల్ రిపీట్ చేసుకోడానికి. హ్యాండోవర్ చేసుకొని గ్లోబల్ టెండర్లు పిలవండి. ఐరన్‌ఓర్ వర్క్‌లో మీకు వచ్చిన డబ్బును ప్రభుత్వ ఖజానాకు తీసుకోండి. పేదలకు ఇచ్చిన భూములను అమ్మి ఖజానా నింపుకోకండి,

ఇది హాయిగా ఒకే ఒక దాంట్లో ఖజానాకు వేల కోట్ల రూపాయలు వస్తాయని చెబుతున్నారు. వారు సలహా అడిగారు. ఒక సలహా ఇచ్చినాము. ఖచ్చితంగా రెన్యువల్ చేయవద్దు అని మాత్రం మరొకసారి డిమాండ్ చేస్తున్నాము.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ గారూ, ముఖ్యంగా ఈ సమావేశాలలో ఒకే ఒక్క అంశం భూసమస్యపై చర్చ జరుగుతోంది. మధ్యలో కొన్ని అంశాలు అటు ఇటు వచ్చినా ఓవరాల్‌గా మొదటి రోజు నుంచి ఈ రోజు వరకు. రేపు ఆఖరి రోజు. ఒకే ఒక్క అంశం మీద చర్చ జరుగుతోంది. బయట కూడా ఈ భూసమస్యపై ఉద్యమాలు నడుస్తున్నాయి. రెండు ప్రధానమైన రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు ఇద్దరు ఈ రోజు నిరవవధిక నిరాహార దీక్షలో వున్నారు. కనుక ఖచ్చితంగా ప్రభుత్వం ఈ చర్చ సందర్భంలో కొంతవరకు ఆలోచన చేసి కొన్ని విషయాలకు సంబంధించైనా సరే ప్రకటన చేస్తుందని మేము ఊహించాం. కాని ఆ ముగ్గురు మంత్రుల ఉపన్యాసాలు విన్న తర్వాత, ప్రతిరోజు చెప్పే విషయాలే చెప్పారే తప్ప భూసమస్యకు సంబంధిచి మేము స్పెసిఫిక్‌గా అడిగిన వాటికి ఒక్క దానికి కూడా వారి నుంచి మాకు సమాధానం రాలేదు. ఇక్కడ ఒక అలవాటైపోయింది. ఏదైనా అడిగితే మీరేమి చేశారంటూ ఎదురుదాడి చేసే పద్ధతిలో పోతున్నారే తప్ప సమస్యను పరిష్కరించాలని గానీ , అపోజిషన్ పార్టీలు అడిగారు కదా దానిపై ఆలోచన చేయాలనే స్పృహతో ఈ ప్రభుత్వం పని చేయడం లేదనే దానికి ఇది నిదర్శనమని మేము చెప్పదలుచుకున్నాం. ఈ రోజు వీళ్లు ఏదో రకంగా ఉపన్యాసం చేస్తారని మేము చాలా స్పెసిఫిక్‌గా డిమాండ్స్ అడిగాం, కానీ ఒక్క డిమాండుకు కూడా మాకు సమాధానం రాలేదు. వాళ్లు ఇచ్చిన స్టేట్‌మెంట్ కూడా చదివాను, అందులో కూడా సమాచారం ఇవ్వలేదు. కనీసం వారు మాట్లాడేటప్పుడు ఐనా ఏదైనా చెబుతారని అనుకున్నాం, మమ్ములను విమర్శించడానికే సమయం కేటాయించుకున్నారు తప్ప, ఒక ప్రధాన ప్రతిపక్షం అడిగిన దానికి సమాధానం చెప్పడానికి వాళ్లు ప్రయత్నం చేయలేదు. పీఓటి గురించి అడిగాను. స్పెసిఫిక్‌గా రైటింగులో చెప్పాం. ఈరోజు మీరు ఈ ఎమెండుమెంట్ తీసుకొచ్చిన తర్వాత మీరు ఏదైనా ల్యాండ్ ఐడెంటిఫై చేశారా? 5.15 లక్షల ఎకరాలు రమారమి రావచ్చని మీరంటున్నారు. దీంట్లో ఎన్ని నోటీసులు ఇచ్చారని నేను స్పెసిఫిక్‌గా అడిగాను. అప్పుడు కూడా చెప్పాను దీనికి ఆన్సర్ కావాలని. ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎంతమంది నుంచి మీరు మళ్లీ అసైన్‌మెంట్ ల్యాండ్స్ రెజ్యూమ్ చేశారు? ఆవిధంగా రెజ్యూమ్ చేసిన ల్యాండును ఏమి చేశారు? వాటిని ప్రిజర్వ్ చేశారా, లేక ఎలాట్‌మెంట్ చేశారా? మరొకసారి వాళ్లకి ఇవ్వడానికి అవకాశం వుంది కాబట్టి ఎంతమందికి ఇచ్చారు? దీంట్లో ఒక డేంజరస్ క్లాజు పెట్టారు. **రాష్ట్రంలో గత 40,50 సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వాలు పేద వర్గాల వారికి రాష్ట్ర వ్యాప్తంగా భూములు ఇవ్వడం జరిగింది. ఇందులో అమెండ్‌మెంటు తెచ్చి ఒక క్లాజు పెట్టారు. ఒక ఏరియాను నోటిఫై చేస్తే, ఆ నోటిఫైడ్ ఏరియాలో ల్యాండును రెజ్యూమ్ చేయవచ్చు. మళ్లీ రీ అసైన్ చేయడానికి వీలులేదు.** అంటే ప్రభుత్వం భూమిని తీసుకోవచ్చు, ఇతరులకు ఇవ్వవలసిన అవసరం లేకుండా ఒక పవర్‌ను పెట్టుకున్నారు. ఆ విధమైన పవర్‌తో మీరు ఎన్ని మండలాలలో నోటిఫై చేశారు? ఒక్క కడప జిల్లాలోనే 23 నుంచి 26 మండలాలలో చేసినట్లు నాకు ఒక సమాచారం వుంది. వాటిని నోటిఫై చేసినతర్వాత

అక్కడ వున్న ప్రభుత్వ స్థలాలు కూడా తీసేసుకుని, మీ ఇష్టానుసారంగా పరిశ్రమలకో, ఇంకొక దానికో, రకరకాల పేరుతో ఎవరికి పడితే వారికి ఎలాట్ చేయడానికి, ఇన్‌క్లూడింగ్ హౌసింగ్ ప్రోగ్రామ్స్ అని, టౌన్‌షిప్స్ అని and other public purposes అని వేగ్‌గా పెట్టుకున్నారు. ఈ విధంగా ఎంత నోటిఫై చేశారు, ఎంత మందికి నోటీసులు ఇచ్చారో చెప్పాలని అడిగాం. మంత్రిగారు దానికి కూడా జవాబు చెప్పలేదు. కనీసం ఈ రోజైనా చెప్పాలని కోరుతున్నాం. ఈరోజు మీరు ఏఏ ఇండస్ట్రీస్‌కు ఎలాట్ చేశారు? ఇంతవరకు ఎపిఐఐసికి ఎంత ల్యాండ్ ఎలాట్ చేశారు, ఎపిఐఐసి ఎంత ల్యాండును ఆక్షన్‌కు పెట్టింది, ఎపిఐఐసి in turn ఎవరెవరికి ఎలాట్ చేసింది? చెప్పాలని చాలా స్పెసిఫిక్‌గా అడిగాం, దానికి కూడా జవాబు రాలేదు. స్పెషల్ ఎకనామిక్ జోన్లకు రాష్ట్రంలో ఎంత ల్యాండ్ అక్విజిషన్ జరిగింది? ఎంత వరకు ఎలాట్‌మెంట్లు జరిగాయో స్పెసిఫిక్‌గా ప్రభుత్వం ఒక స్టేటుమెంటు ఇవ్వవచ్చు కదా? 40 లక్షల మంది పేదలు అప్లై చేసుకున్నారని మేము చెప్పాం, కానీ మూడు, నాలుగు లక్షల మంది మాత్రమే అప్లై చేసుకున్నారని గృహనిర్మాణశాఖామంత్రి చెప్పారు. దగ్గర దగ్గరగా 40 లక్షల మంది వేరియస్ స్టేజెస్‌లో, వేరియస్ టైములో హౌస్ సైట్స్ పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు రికార్డుల్లో వుంది. దాని కోసం మీరు ఏమి ఆలోచన చేశారు? మీరు రూ. 5వేల కోట్లంటున్నారు, మీ కసలు ఈ ఆలోచన ఏమైనా వచ్చిందా? అంటున్నారు. అసలు మీరు ఖర్చు పెట్టింది రూ. 70, 80 కోట్లే కదా, ఈ రూ. 70,80 కోట్లతో మీరు ల్యాండ్ అక్వైర్ చేయడమే గాకుండా గవర్నమెంటు ల్యాండ్స్ కూడా వున్నాయి, ఎంత మందికి ఇచ్చారంటే. దానికి జవాబు లేదు. మా సరౌండింగ్ ఏరియాలో జనరల్ బ్యాన్ పెట్టారు. ఆ విధంగా జనరల్ బ్యాన్ పెట్టి ప్రతి ఇష్యూలో ప్రతి సారీ గవర్నమెంటు రిలాక్సేషన్ పవర్స్ పెట్టుకుంది. ఆ విధంగా రిలాక్స్ చేస్తూ 1.36 లక్షల మందికి మొత్తం రంగారెడ్డి జిల్లాలో పట్టాలు ఇచ్చాం. ఆ విధంగా రిలాక్స్ చేస్తూ every time you can give, కానీ మీరు వచ్చిన తర్వాత మూడు సంవత్సరాల కాలంలో మూడైనా పట్టాలు ఇచ్చారా? ఏమి కార్యక్రమాలు చేయదలుచుకున్నారు? ఇప్పుడు కొన్ని కడుతున్నామని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారుగానీ, మంత్రులుగానీ వెళ్లి చూడండి. ఇళ్లు ఎవరికి ఇస్తున్నామో చూడండి వెళ్లి . పేద వర్గాల వారికి ఇద్దరు, ముగ్గురు పిల్లలుంటారు. ఆటో రిక్షాల వాళ్లు, తాపీ మేస్త్రీల లాంటి పేదవాళ్లు ఎక్కువగా వుంటారు. వారికి కనీసం సొంత ప్లాటు ఇచ్చినట్లయితే వాళ్ల పరికరాలు పెట్టుకుని, ఆ సరౌండింగులో పని చేసుకుంటూ వుంటారు. మనం కట్టేదీ ఒకే ఒక రూము. Only one single room, అది కూడా నాలుగు ఫ్లోర్స్. మూడు, నాలుగు ఫ్లోర్స్ నీళ్ల బిందెలు పట్టుకుని వాళ్లు పైకి, కిందకు దిగుతూ ఉండాలా? వాళ్లు, వాళ్ల పిల్లలు కలిసి ఒకే రూములో ఏవిధంగా ఉంటారో ఆలోచన చేశారా? మేము రిక్వెస్ట్ చేశాం, అయ్యా 1+1 కట్టమంటే లేదు, నాలుగు ఫ్లోర్స్ కడతామంటున్నారు. ఇంతవరకు ఎవరికీ ఎలాట్ చేయలేదు. అన్ ప్రాక్టికల్‌గా దయచేసి ఉండకండి. practical and implementable suggessions వున్నాయి, వాటిని ఆలోచించమని కోరితే , మా జిల్లాలో ఇంతవరకు చేయలేదు. పేదవారికి ఏదో తిండి ఎక్కువైందనో, ఏదో రాజకీయ పార్టీలు పిలుస్తున్నాయనే భ్రమలో వున్నారు, అది చాలా పొరపాటు. you will pay heavy price for that. మీరు దీనికి రాజకీయంగా చాలా పెద్ద మూల్యం చెల్లించవలసి వస్తుంది.

ఇంతవరకు ఉభయ కమ్యూనిస్టులే పోయాయి. ఏరియాలో వున్న పేద ప్రజలకు గనుక ఇళ్ల పట్టాలు ఇచ్చే విషయం పరిష్కారం చేయకపోతే we will enter into the houses of your ministers along with the people. ఇది రేపు law and order problem కాబోతోంది. రేపు హైదరాబాదు సిటీలో మీరు చూడబోతున్నారు. ఇంకా మేము ఆశతో వున్నాం, ఏదో ఒక విధంగా పరిష్కారం అవుతుందని . మనం కూడా ఒక బాధ్యత గల వ్యక్తులం, గనుక దీని విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని మేము ఖచ్చితంగా చెప్పుకుంటూ వచ్చాం. నిన్న కూడా అనేక మంది నాదగ్గరకు వస్తే చెప్పాను, లేదు ఈ రోజు ముఖ్యమంత్రిగారో, మంత్రిగారో ఏదో ప్రకటన చేస్తారు, న్యాయం జరుగుతుంది, మీకు ప్రాబ్లం వుండదు, ప్రశాంతంగా వుండమని చెబుతున్నాను. ఓపిక నశించిన రోజు చాలా పెద్ద గొడవ జరుగుతుంది.

ఓపిక నశించేంతగా ప్రవర్తించొద్దు. ప్రాక్టికల్‌గా ఆలోచించి, సమస్యలను పరిష్కరించండి. అదే విధంగా భూపంపిణీ గురించి చెప్పారు. దేశంలో అత్యంత ఉన్నతమైన వ్యక్తి ప్రధానమంత్రి. ప్రధానమంత్రి గారిని పిలిపించి వారి చేతుల మీదుగా పట్టాలు ఇప్పించారు. 29.7.05 నాడు మెదక్ జిల్లాలో ప్రధానమంత్రి గారి చేతుల మీదుగా పట్టాలు తయారు చేయించి ఇచ్చి, ఈనాడు వారికి పొజిషన్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. **దేశానికి ప్రధానమంత్రి గారిని పిలిపించి, ఫంక్షన్ పెట్టి వారి ద్వారా దళితులకు పట్టాలు ఇప్పించారు. అవి ఫ్రేమ్స్ కట్టుకుంటారా. ఏమి చేస్తారో తెలియదు. మీ పంపిణీ ఏ విధంగా ఉందో, ఒకసారి మీరు గవర్నమెంట్‌కు పంపించమని స్పీకర్ ద్వారా పట్టాలు పంపిస్తున్నాను.**

అదే విధంగా, హౌసింగ్ గురించి, భూభారతి గురించి ఒకసారి రెవెన్యూ మంత్రి చెప్పారు. ఒకసారి తమరు రెవ్యూ చెయ్యండి. సర్వే మీద మీరు చొరవ తీసుకోలేదని అన్నారు. మేమున్నప్పుడు మూడు ప్రాంతాలలో పైలెట్ ప్రాజెక్ట్స్ చేయించాము. భూభారతి డిఫెక్టివ్‌గా జరుగుతుంది, రిజల్యూషన్ టెన్ థౌజెండ్ తీసుకుంటున్నారని తెలిసింది. దాని మూలంగా ప్రాబ్లమ్స్ వస్తాయి, క్లారిటీ ఉండదు. ముప్పై మూడు కోట్ల రూపాయలు అనవసరంగా వేస్ట్ అయ్యే ప్రమాదం ఉంటుంది. కనుక, సర్వే విషయంలో టెక్నికల్‌గా, కరెక్ట్‌గా అడ్వైజెస్ తీసుకొని చేయవలసిన అవసరం ఉంది. ప్రాపర్‌గా చెయ్యాలని నేను సజెషన్ ఇవ్వదలచుకున్నాను. అదే విధంగా అన్ రిజిస్టర్ సేల్ డీడ్స్ గురించి అగ్రీ అయ్యామని చెప్పారు. మంచిది. కాని, బీకేర్ ఫుల్. స్టాంప్స్‌లో మనకు 4500 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. దీని మూలంగా పండోరా బాక్స్ ఓపెన్ కానివ్వకుండా చూడండి. కరెక్ట్‌గా అడ్మినిస్ట్రేషన్ పెట్టకపోతే, దానిని అడ్డం పెట్టుకొని స్టాంప్ డ్యూటీ ఎగగొట్టడానికి ప్రయత్నం చెయ్యొచ్చు. కాబట్టి అడ్మినిస్ట్రేటీవ్ సైడ్ నుండి కొన్ని సెటప్ చేసి ఆర్డర్స్ ఇచ్చుకుంటే బాగుంటుందని నా సజెషన్. హౌసింగ్ మినిస్టర్ గారు, హౌసింగ్ గురించి చాలా విషయాలు చెప్పారు. హౌసింగ్ బ్రహ్మాండంగా జరుగుతుంది చెప్పారు. ఎన్ని లోటుపాట్లున్నాయో, ఏ విధంగా ఇవ్వదలచుకున్నారో, ఏ విధంగా కట్టుకున్న ఇళ్లకిస్తున్నారో, మూడు మూడు ఇళ్లకి ఇస్తున్నారని ఈ విధంగా చాలా విషయాలు మా వాళ్లు చెప్పారు. దేశంలోనే కొత్త స్కీమ్‌ను ఏ రాష్ట్రం పెట్టలేదు, ఈ ప్రభుత్వానికి కొత్త ఆలోచన వచ్చిందని అన్నారు. మనం

బ్లాక్ మనీ గురించి విన్నాము. పొరపాటు చేసిన వారికి, క్రైం చేసిన వారికి వాలంటరీ డిస్క్లోజర్ అని మంత్రిగారు పెట్టారు. వాలంటరీ డిస్క్లోజర్ ప్రకారం, ఎవరు ఏ తప్పు చేసిన ప్రభుత్వం క్షమిస్తుంది. రేపు మర్డర్స్ చేసిన వారికి, దొంగతనాలు చేసిన వారికి, జేబుదొంగలకు మిగతా అందరికీ ఏదైనా డిస్క్లోజర్ పెడతారా? ప్రభుత్వం అవినీతిపరులెందరికి డిస్క్లోజర్ పెట్టదలుచుకున్నారు? అవినీతి చేసిన ప్రతి ఒక్కరూ వచ్చి డిస్క్లోజ్ చేసినట్లయితే ఏ చర్యలు ఉండవని చెప్పదలకుకున్నారా? ఇది కోర్ట్ అఫ్ లా లో నిలబడుతుందా? ఈ విధంగా క్రైం చేసి. పొరపాట్లు చేసి ,దొంగతనం చేసి, వాళ్లు వీళ్లు పంచుకుంట., వాళ్లు డిస్క్లోజ్ చేస్తే మాఫీ చేస్తారంట . ప్రపంచంలో ఏ దేశంలోనైనా ఇలాంటివి జరిగినట్లు నాకు తెలియదు. కొత్త స్కీమ్ని పెట్టి, కొత్త ఆలోచనలతో పోతున్న ప్రభుత్వం ఏమి చెయ్యబోతుందో దీని మూలంగా తెలియజేస్తున్నారు. ఏమి చేసినా నడుస్తుందనడానికి ఇది ఒక నిదర్శనం. కనుక వాలంటరీ డిస్క్లోజర్ మీద ఫర్దర్గా క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

# ఎరువుల లభ్యత సమస్య

16-2-2008

స్పీకర్ సర్, మా సభ్యులు చాలా స్పష్టంగా ఎరువులు దొరకకుండా రైతాంగం చాలా ఇబ్బందులు పడుతున్నారని, అదనంగా డబ్బిచ్చి కొందామన్నా ఎరువులు వేరే రాష్ట్రాలకు తరలిపోతున్నాయని, పేరుకు మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో లక్షల టన్నుల ఎరువులు దొరుకుతున్నాయని చెబుతున్నారు కాని రైతాంగానికి మాత్రం అవసరమైన ఎరువులు దొరకడం లేదని చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఏదో ఒక జిల్లాలోనో, ఒక ప్రాంతంలోనో ఎరువుల సప్లై లేకపోవడం వల్ల దొరకడం లేదంటే అర్థం చేసుకోవచ్చు కాని యూనిఫామ్‌గా అన్ని ప్రాంతాలలో ఇదే పరిస్థితి వుందని రాష్ట్రవ్యాప్తంగా వార్తాపత్రికలలో వచ్చింది. రైతాంగం ఆందోళన చెందుతున్నా ఎవరూ సరిగా పట్టించుకోలేవడం లేదు. భవిష్యత్తులో కొంటాం, బఫర్ స్టాక్ పెడతాం అని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్ల రైతాంగం ఇబ్బంది పడకుండా తగిన ఏర్పాట్లు చేస్తామన్న హామీ ఇవ్వడం లేదు. ఇవ్వడమే కాదు దానిని ఆచరణలో కూడా పెట్టాలి. మీరు హామీలు ఎన్నో ఇస్తారు. కాని వాటిని ఆచరణలో పెట్టడం లేదు. అయితే మీరు సప్లై ఎక్కువ పెట్టాం అని తప్పుదారి పట్టించే పద్ధతుల్లో మాట్లాడుతున్నారు. కాని వాస్తవాలు ఇంకొకరకంగా వున్నాయి. రైతులకు సరియైన ఎరువులు టైమ్‌లో కావాలి. ఏ టైంలో అవసరమైన ఎరువులు ఆ టైంలో అవసరమైన మేరకు ఇవ్వకుంటే దాని ఉపయోగమే వుండదు. కనుక ఆ విధమైన చర్యలు చేపట్టాలని మంత్రి గారిని డిమాండ్ చేశాము. దానిపై మంత్రి గారిని సమాధానం చెప్పమనండి. వారు సరియైన జవాబు చెబితే మేము కూర్చుంటాము. మా దగ్గర జవాబు లేదు మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి అంటే మేము మా ప్రొటెస్ట్ రిజిస్టర్ చేస్తాము. Let him first react.

దురదృష్టం అధ్యక్షా, మా ప్రొటెస్ట్ రిజిస్టర్ చేయవలసివస్తోంది. అధ్యక్షా, ఒక విషయాన్ని మంత్రి గారిని అడగదలచుకున్నాను. మా తొమ్మిది సంవత్సరాల పాలనలో ఎప్పుడూ అడ్వాన్స్ ప్లానింగ్ అంటూ జరిగేది. ఎక్కడెక్కడ అవసరాలు ఏవిధంగా వున్నాయో దానికి తగ్గట్టుగా ఎరువుల ఫ్యాక్టరీల నుండి (అంతరాయం) చెప్పాలి సర్, అసలు వీళ్లు ఎంత అసమర్థతతో పని చేస్తున్నారో చెప్పాల్సిన అవసరమున్నది. రైతాంగానికి అవసరమైన ఎరువుల సరఫరా గురించి పట్టించుకోవడం లేదు. ఎరువుల షార్టేజ్ వున్నా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అవి బ్లాక్ మార్కెట్‌లోకి తరలిపోతున్నా వారు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈనాడు ఎరువుల ఫ్యాక్టరీ వాళ్లు, డీలర్లు కుమ్మక్కై కృత్రిమమైన షార్టేజ్‌ను క్రియేట్ చేసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ మన దగ్గర రైతాంగానికి దొరకకుండా చేస్తున్నారు. ఎవరైనా పోయి అడిగితే అవసరం లేని వాటిని టైఅప్ చేసి వాటిని కూడా తీసుకోవాలన్న పద్ధతుల్లో మాట్లాడుతున్నారు. ఏ మాత్రం వాటిపైన రాష్ట్ర ప్రభుత్వానికి నియంత్రణ లేదు. ఈనాడు కేంద్రప్రభుత్వంకాని, రాష్ట్రప్రభుత్వంకాని నిస్సహాయంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రైతాంగం ఇబ్బందులు పడుతున్నారు.

ఇప్పటికైనా సమగ్రమైన, సరియైన ప్రణాళిక లేకుండా ఏదో గాలి మాటలు మాట్లాడే పద్ధతుల్లో చేస్తున్నారు. 1989లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు ఎరువుల షార్టేజ్ ఏర్పడింది. అప్పుడు అడిగితే లాఠీచార్జ్ చేయించారు. ఇవ్వాళ మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గత మూడేళ్లలోనూ ఇదే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ప్రత్యేకంగా ఈ సంవత్సరం మరింత ఇబ్బంది ఏర్పడింది. ఎరువుల ఫ్యాక్టరీలు, డీలర్లు కుమ్మక్కై రైతాంగానికి ఇబ్బందులు కలిగిస్తూ వుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిపై నియంత్రణ చేసేందుకు ఎలాంటి ప్రణాళికలు లేకుండా నిస్సహాయతను, నిర్లక్ష్యాన్ని చూపిస్తున్నందుకు మేము నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

# రోడ్ల నిర్మాణం

29-2-2008

స్పీకరు గారు రాష్ట్రంలో ఈ రోజు ఏ రోడ్డుకు వెళ్లినా అధ్యక్షా, ఆర్ అండ్ బి పరిస్థితి ఎంత దారుణంగా వున్నదంటే, గత నాలుగు సంవత్సరాల కాలం నుంచి ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లను ఏ మాత్రం కూడా పట్టించుకోవడం లేదు. On Record కూడా ఇక్కడ చెప్పారు. హాలీడే అని అప్పుడు వున్న మంత్రి గారు మా శాఖకు హాలీడే ప్రకటించామని చెప్పారు. అంత దారుణంగా కనీసం ఏ రోడ్డు పైన పోయినా మనకు ఈనాడు ఒక్క దానికి కూడా రిపేర్ సక్రమంగా లేదు. కొత్తగా కూడా రోడ్లు వేయలేదు. అదే విధంగా ఈనాడు సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ తేవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అవుతున్నది. అదే విధంగా జాతీయ రహదారులను కూడా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. మేము వేసిన రోడ్లకు మట్టి వేసే దిక్కు కూడా లేకపోయింది. పరిస్థితి ఇంత దారుణంగా తయారు అయింది. కనీసం ఈనాడు బడ్జెటు కేటాయింపులు వున్నాయి. ఈ బడ్జెటులో కేటాయింపులైనా సక్రమంగా ఖర్చు చేస్తారా? ఈ రోజు రోడ్లను చాలా బాగా చేస్తామని చెప్పారు. కనీసం జీవన్‌రెడ్డి గారు మీ డిపార్టుమెంట్‌కు వచ్చిన కేటాయింపులతో, మీరు సంతృప్తి చెందారా? వచ్చిన కేటాయింపులతో ఆర్ అండ్ బి మంత్రిగా మీరు గుండె మీద చేయి వేసుకొని చెప్పండి. Are you satisfied with the allegation made by your Department? మీకు సరైనటువంటి ఎలొకేషన్స్ లేవు. రోడ్స్‌కు పూర్తిగా హాలీడే ప్రకటిస్తున్నారు. ఇప్పుడు ఆర్థికాభివృద్ధి సాధించాలని అంటాము. మీకు ట్రాన్స్‌పోర్టుకు సరైన పరిస్థితి లేకుండా కనెక్టివిటి సరిగా లేకుండా వున్నటువంటి వాటిని కనీసం మెన్‌టెనెన్స్ కూడా లేకపోయినట్లైతే చాలా దారుణంగా వుంటుంది, అందుకే రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలసీ పెట్టారు. రోడ్డులను మానివేసి ఏర్‌పోర్టు

కదుతారంటూ. ఎందుకంటే ముఖ్యమంత్రి గారికి గాలిలో తిరగడం అలవాటు అయిపోయింది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి హెలికాప్టర్ నుండి ఆయన దిగడం లేదు. ఎప్పుడైన రోడ్డు మీద ప్రయాణం చేస్తే, రోడ్ల సంగతి తెలుస్తుంది. విపరీతమైన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. జంక్షన్ సిగ్నల్స్ లేవు. డివైడర్స్ లేవు. ఇక్కడ మెయిన్‌టెనెన్స్ లేదు. ఈ విధంగా పరిస్థితి దారుణంగా తయారైనా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. కనుక ఈ సంవత్సరం అలొకేషన్ ఎంత? ఏ రోడ్లను ఏవిధంగా తీసుకుంటారు?

My good friend Jeevan Reddy garu may be a good Lawyer but, his case is very bad. ఈరోజు ఆయన పూర్తిగా ఏదో రకంగా కన్విన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు తప్ప, వాస్తవాల్ని వారు అంగీకరించడం లేదు. ఫీల్డు లెవల్‌లో వాస్తవాలు ఇంకొక రకంగా ఉన్నాయి. ఈనాడు కేంద్ర ప్రభుత్వం నుండి నేషనల్ హైవేస్‌కు సంబంధించినంత వరకు నిధులు తేవడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమవుతున్నది. ఒకవైపేమో పెట్రోలు మీద సెస్ వేసి వేల కోట్ల రూపాయలు వసూలు చేసుకుని అక్కడ పెట్టుకుంటున్నారు. అక్కడ ఉన్న మంత్రివర్యులేమో డబ్బులన్నింటిని తమిళనాడుకు తీసుకుపోతున్నారు. మన మంత్రులు కాని, ఇక్కడ నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇంత మంది ఎం.పి.లను గెలిపిస్తే, ఆ మహానుభావులు ఏమి చేస్తున్నారో ఏమో తెలియదు. **కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో మన నేషనల్ హైవేస్‌ను పట్టించుకోవడం లేదు. పైగా బి.ఓ.టి. పద్ధతిలో మనకు ఇస్తారు, ఫుల్ గ్రాంటుపైన చేసుకునే పనుల్ని తమిళనాడుకు ఇచ్చేస్తారు. అనేక సందర్భాల్లో ఇదే శాసనసభలో చర్చకు వచ్చినా ప్రభుత్వం మాత్రం ఇంతవరకు ఏమి చేయలేకపోతున్నది.** అదే విధంగా ఈనాడు ఎన్నో రోడ్లు, ఒక్క రోడ్డు కాదు, ఆర్ అండ్ బి రోడ్లు ఏ విధంగా చూసినా దారుణంగా ఉంది. ఈ రోజుకి ఈ రోజు అయినవి కాదు. నాలుగు సంవత్సరాల నుండి పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. నిర్లక్ష్యం చేయడం వల్ల నిధులు కేటాయింపు చేయక పోవడం మూలంగా, ఏదో కాంట్రాక్టర్ల మీద నెపం వేసి, ధరలు పెరిగిపోయాయి అని కొన్ని రోజులు, కంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదని చెప్పి కొన్ని రోజులు ఈ విధంగా రోడ్లన్నింటిని సర్వ నాశనం చేశారు. విపరీతంగా రోడ్ యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. మంత్రిగారు అంటున్నారు. నాణ్యత గల రోడ్లు వేయడం వల్లనే వాహనాల స్పీడ్ పెరిగి, యాక్సిడెంట్లు జరుగుతున్నాయని అంటున్నారు.

రోడ్ల నిర్మాణంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. బ్రహ్మాండంగా వేశామని చెప్పుకుంటున్నారు కదా! ఏ రోడ్డు ఉందో చూపించండి. కేవలం పులివెందుల నుండి కడప వెళ్లే రోడ్డు మాత్రం బ్రహ్మాండంగా వేసుకున్నారు. ఆరు లేన్ల రోడ్లు, నాలుగు లేన్ల రోడ్లు, రింగ్ రోడ్డులు అన్నీ బ్రహ్మాండంగా వేసుకున్నారు. సార్, నేను ముందే చెప్పాను. ఆ రోజు చెప్పాను, ఈ రోజు చెపుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఈరోజు రోడ్డు మీద ప్రయాణం చేస్తే తెలుస్తుంది సార్. హెలికాప్టర్‌లో రోజూ తిరుగుతుంటే ఏమి తెలుస్తుంది? దేనికి కూడా నిధులు సరిగా కేటాయించడం లేదు. పనులు జరగడం లేదు. దాని ఫలితంగా ఈనాడు రోడ్లన్నీ సర్వనాశనం అయ్యాయి. ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం ధోరణికి వ్యతిరేకంగా మేము సభ నుండి వాకౌట్ చేస్తున్నాము.

# టిఆర్ఎస్ సభ్యుల రాజీనామాలు

4-3-2008

స్పీకర్ సార్, ఉదయం మన మధ్య ఉన్నటువంటి 16 మంది సభ్యులు ఎందుకు రాజీనామా చెయ్యవలసి వచ్చిందో వివరించారు, తమరు కూడా అంగీకరించి వారికి కొంత సమయం ఇచ్చారు. పార్లమెంటరీ డెమొక్రసీలో we are all affected people. 16 మంది శాసనసభ్యులు ఈ చట్టసభ నుండి తమ పదవులను త్యాగం చేసి వెళ్లిపోయిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ from the day one తెలంగాణా ప్రజానీకాన్ని ఏ విధంగా మోసం చేస్తోందో చెప్పారు.

టి.ఆర్.ఎస్. సభ్యులు మాట్లాడేటప్పుడే గౌరవ ముఖ్యమంత్రిగారు "లేదు నేనేమీ మోసం చెయ్యలేదు" అని చెప్పి ఉంటే మాకేమీ అభ్యంతరం ఉండేది కాదు. సభ్యులు బయటకు వెళ్లిపోయిన తరువాత మాట్లాడటమనే చెడ్డ సాంప్రదాయం మనం పెట్టవద్దు. దయచేసి స్పీకర్ సార్ తమరు ఆలోచన చెయ్యండి. Here the issue is that certain personal allegations have been made. It definitely affects the honour and dignity of the members. There are rules and provisions and we are going by that.

ఈరోజు రాష్ట్ర శాసనసభలో మన మధ్యన ఉన్న మనలాంటి శాసనసభ్యులు 16 మంది రాజీనామా చేసి వెళ్లారు. సరే, వారు అంతా మాట్లాడారు. అనేక విషయాలు ఇక్కడ ప్రస్తావనకు తీసుకువచ్చారు. బాధతో వారి అనుభవాలు ఈ సభ ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రజానీకానికి చెప్పుకునే ప్రయత్నం చేశారు. ఆ విధంగా చేసి రాజీనామా పత్రాలను ఇక్కడ సమర్పించుకుని వెళ్లిపోయారు. మనది ప్రజాస్వామిక దేశం. ప్రజాస్వామ్యంలో ఒక ప్రాంతానికి ప్రజల తరపున ప్రాతినిధ్యం

వహించే వ్యక్తులుగా ఇక్కడకు వచ్చి నేను ఆ ప్రజానీకానికి న్యాయం చేయలేకపోతున్నాను అనే బాధతో రాజీనామాలు ఇచ్చిన వ్యక్తులు వారి, అభిప్రాయాలను వ్యక్తం చేసారు. అప్పుడు స్పీకర్‌గారు చెయిర్‌లో ఉన్నప్పుడు రిక్వెస్ట్ చేశాము. ఈ విషయం ఇంతటితోనే ఆపండి, ఫర్‌దర్‌గా వద్దు, ముందుకు తీసుకువెళ్లవద్దని, వారికి మంచో, చెడో వారు బాధలో ఉన్నారు. శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి ప్రజాస్వామ వ్యవస్థలో ప్రతినిధులుగా వచ్చిన వ్యక్తులు, ఈ సభ మీద కూడా నమ్మకం లేక, మేము మోసానికి గురయ్యాము, మేము మోసం చేయబడ్డాము కాబట్టి ఈ సభలో ఉండదలచుకోలేదని చెప్పి శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి వెళ్లిన తరువాత గౌరవంగా ఒక సాంప్రదాయంగానూ, సహజంగా ఇటువంటి పరిస్థితిలో అనవసరమయిన ఇతర కామెంట్స్ చేయకుండా ఇక్కడితో ముగించమని మేము చెప్పాము. ఎందుకో స్పీకర్‌గారు మంత్రులకు మాట్లాడే అవకాశం ఇస్తామన్నారు. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ కాబట్టి వారికి ఈ అవకాశం ఇస్తామన్నారు. కానీ శాసనసభ జరుగుతున్న తీరు నన్ను ఎంతో మన:స్తాపానికి గురిచేసింది. ఈనాడు వారు మాట్లాడినంత వరకూ ఎప్పుడూ ఒక్క మాట కూడా చిన్నారెడ్డిగారి పేరు తీయలేదు. నేను విన్నంతవరకూ చిన్నారెడ్డిగారు పేరు తీయలేదు. కానీ వారికి ఎక్స్‌ప్లనేషన్‌కి అవకాశం ఇచ్చారు. జీవన్‌రెడ్డిగారు పేరు, మరొక ఇద్దరు మంత్రుల పేర్ల గురించి వారు చెప్పారు. చిన్నారెడ్డిగారిని వ్యక్తిగతంగా ఏమీ అనలేదు. అసలయితే న్యాయంగా చిన్నారెడ్డిగారి గురించి చాలా విషయాలు చెప్పవలసి ఉండింది. ఏ విధంగా ప్రవర్తించారు, ఎన్నికల ముందు వారి పాత్ర, తరువాత వారు మట్లాడుతున్న తీరుతెన్నుల గురించి చెప్పాలి. ఇది తెలంగాణా ప్రాంతానికి సంబంధించింది. దురదృష్టం మా తీరు ఇది. తెలంగాణా ప్రజలకు సంబంధించి ఏ విధంగా రకరకాల విధానాలతో 50 సంవత్సరాల చరిత్ర ఇంతవరకూ కొనసాగుతోంది. ఆ చరిత్రలో ఇది మరొక పుట. శాసనసభలో జరుగుతున్న వ్యవహరిస్తున్న తప్పు తప్ప మరొకటి కాదు. చాలా జరుగుతోంది. దానిలో ఇంకో అంకం ఈ రోజు జరుగుతున్న తతంగం తప్ప మరొకటి కాదు. ఈ రోజు వారుచెబుతున్నారు. మిత్రులు ఎక్స్‌ప్లనేషన్ చేయడానికి ప్రయత్నం చేశారు. పిసిసి అధ్యక్షుడిగా వారు ఉంటే బాగుండేది. పిసిసి అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గారు ఉన్నారు. ముఖ్యమంత్రిగారు అందరూ ఇక్కడ ఉన్నారు. వారంతా ఇంతకుముందు బాధ పడుతూ మేము మోసగించబడ్డాము. మమ్ములను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. మాతో పొత్తు పెట్టుకొని తెలంగాణా ఇస్తామని అదే విధంగా మొదటి ఎస్‌ఆర్‌సిని గౌరవిస్తామన్నారు. రెండవ ఎస్‌ఆర్‌సి వేస్తామన్నారు. రకరకాల అభిప్రాయాలు కలుగచేసి మనోభావాలను అర్థం చేసుకొని ముందుకు నడుస్తామన్నారు. లోపల బయట ఏమి జరిగిందో చాలా విషయాలు ప్రస్తావనకు తీసుకువచ్చారు. ఇంకొక విషయం చెప్పారు. మొత్తం కాంగ్రెస్‌పార్టీ ఈ రాష్ట్రంలో నిస్తేజంగా, నిస్సహాయంగా పడి ఉంటే, జీవచ్ఛవంలాగా పడి ఉంటే, కాంగ్రెస్ పార్టీకి మేము ఆక్సిజన్‌లాగా అయ్యి వారిని నిలబెట్టాము అని వారు చెప్పింది నేను చెబుతున్నా. కావాలంటే రికార్డ్ వారిని చూసుకోమనండి. ఒక్క మాట కూడా నాది కాదు. వారు లేరు కాబట్టి వారు చెప్పింది నేను చెబుతున్నాను. వారు చెప్పలేరు కాబట్టి నేను ఈ విషయాలు చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీ చేతుల్లో చావుదెబ్బలు తిని కాంగ్రెస్ పార్టీ లేవకుండా పడి ఉన్నప్పుడు మేము ఆక్సిజన్‌లా అయ్యి లేపామని వారు చెప్పారు.

ఆ రోజు కాంగ్రెస్‌వారు అధికారంలోకి రాకముందు మాకు అనేక విధాలుగా వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత తీరని అన్యాయం చేస్తున్నారు. వాగ్దానాలు మరచిపోయారు. తీరని అన్యాయం చేసి అభివృద్ధిని ఒక్క కడప జిల్లాకే పరిమితం చేశారు. అభివృద్ధి అంతా కడప జిల్లాకే చేశారని ఒక లిస్ట్‌ని వారు చదివారు.

బహుశా ముఖ్యమంత్రిగారు విన్నారో లేదో నాకు తెలియదు. ఇక్కడ భూములమ్మి పులివెందులలో ఖర్చు పెడుతున్నారన్న విషయాన్ని ప్రస్తావించారు. మీరు దానికి జవాబు చెప్పివుంటే సంతోషించేవాళ్లం. అది పక్కన పెట్టి ఈనాడు చిన్నారెడ్డి గారు ఉపన్యాసమిస్తున్నారు. మిగతా మిత్రులు కూడా అనాడు హోం మినిష్టర్‌గా వుండి 610 జీవో గురించి ఏమి చేశావని నన్ను ప్రశ్నించారు. మీరు ఇవ్వాళ మంత్రి గారండీ (అంతరాయం) You can just ask your own chairman of the committee. ఆ కమిటీ ఛైర్మన్‌గారు ఇప్పుడున్నారో లేదో! వారినే అడగండి. ఎంటైర్ ఆంధ్రప్రదేశ్ వున్న డిపార్ట్‌మెంట్ల నుండి ఆ రోజు ఇన్‌ఫర్మేషన్ తెప్పించాము. నూటికి నూరు శాతం చాలా డెప్త్‌గా మనిషి లెవెల్‌కు పోయి స్టడీ చేసిన ఏకైక డిపార్ట్‌మెంటు హోం డిపార్ట్‌మెంటు. ఆ విధంగా రిపోర్టు తెప్పించి ఇచ్చిన చరిత్ర మాకున్నది మిస్టర్ చిన్నారెడ్డి గారూ! మేం మీలాగా తప్పుడుగా రెండు విధాలుగా గంట గంటకీ ఒక తీరుగా మాట్లాడలేదు. ఇదే ముఖ్యమంత్రిని ఆ రోజు సైమన్ రెడ్డీ గో బ్యాక్ అని చెప్పిన చరిత్ర మీకున్నదండీ! మీరా ఈ రోజు మాట్లాడుతున్నది? **తెలంగాణాలో అభివృద్ధి సాగుతున్నదా? ఒకవైపు ఇక్కడున్న నీళ్లను పోతిరెడ్డిపాడు నుంచి ఎత్తుకుపోతుంటే నోరెత్తజాలని నీలాంటి వాళ్లు ఈనాడు అభివృద్ధి జరుగుతున్నదని మాట్లాడడానికి మీకు మనసు ఎలా ఒప్పింది? ఈ విధంగా మాట్లాడి మీరు ఎట్లా ఆత్మవంచన చేసుకుంటున్నారో ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకోండి** చిన్నారెడ్డి గారూ! ఒకవైపు గోదావరి నీళ్లను మలుపుకోనిపోయి ఈ ప్రాంతాన్ని శాశ్వతంగా ఎడారిగా మార్చడానికి రాజశేఖరరెడ్డి గారు ప్రయత్నం చేస్తుంటే పదవికోసం ఆశపడి ఈనాడు నువ్వు మేం అన్యాయం చేశామని మాట్లాడతావా? ఈ ప్రాంతపు భూములమ్మి, నీళ్లు తీసుకుపోయి, ఈ ప్రాంతాన్ని ఎడారిగా తయారు చేయడానికి ప్రయత్నం చేస్తావుంటే తెలంగాణా అభివృద్ధి జరుగుతున్నదని మాట్లాడతారా? ఈ నాలుగు సంవత్సరాల కాలంలో మీరు ఏముద్ధరించినారయ్యా? ఇవ్వాళ 610 జీవో పై మీరేం చేశారు? ఆటలాడుకున్నారు. రోజుకొక తమాషా చేసుకుంటూ మీరేం చేశారని అడుగుతున్నావు. ఆ కమిటీలో సభ్యులుగా వుండి మేం సిగ్గుపడుతున్నాము. మేమేమీ చేయలేదని మీరు చెప్పిన మాటలు ప్రజలు నమ్మారు. కాబట్టే మేం ఓడిపోయామయ్యా! ప్రజలు మమ్మల్ని ఓడించి మిమ్మల్ని గెలిపిస్తే మరి ఈ నాలుగేళ్లలో ఏమి చేశారు? ఉన్న నీళ్లను ఎత్తుకుపోవడానికి, ఉన్న భూములను అమ్ముకోవడానికి ప్రయత్నం చేశారు. ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చడానికి ప్రయత్నం చేశారు. 610 జీవోను అమలు చేయడానికి చర్యలు తీసుకున్నామని, తెలంగాణా అభివృద్ధికి అనేక రకాలుగా న్యాయం చేసామని ఈనాడు గొప్పగా చెప్పుకుంటున్నారు. ( కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎ. దివాకర్ రావు గారిచే అంతరాయం )
చెప్తానయ్యా, మా పార్టీ స్టాండ్ ఏమిటో కూడా చెబుతాను,మీపార్టీ ఒక దుర్మార్గమైన పార్టీ. మోసపూర్తిమైన పార్టీ. ఇదొక డ్రామా కంపెనీ పార్టీగా మారింది.

మేడమ్ స్పీకర్ గారూ, తెలుగుదేశం పార్టీ నాకు రాజకీయ జీవితమిచ్చిన తల్లి లాంటిది. నాకు రాజకీయ జీవితమిచ్చిన తల్లి లాంటి పార్టీ సమస్యల్లో వుందని చెప్పి నా చేతులూ, కాళ్లూ కట్టేసుకొని మీరు చేస్తున్న తమాషాలను భరిస్తున్నాను. ఈనాడు మీ యొక్క పాపాలు చాలా మితిమీరిపోతున్నాయి. ఈ విషయాన్ని మరచిపోవద్దు. అదే పరిస్థితి వచ్చిననాడు కాలికి గజ్జె కట్టుకొని ఊరూరా తిరిగితే రేపు 14వ తారీఖు నాడు సోనియాగాంధీ కాలు పెట్టడానికి ఏవిధంగా భయపడుతున్నదో రేపు ఇదే కాంగ్రెస్ పార్టీకి చెందిన మీ ముఖ్యమంత్రి ఏ ప్రదేశంలో కాలుపెడతాడో అది కూడా మేం చూస్తాము. రేపు తెలంగాణా ప్రజానీకం ఏం చేస్తుందో, తెలంగాణా ప్రజానీకానికి ఏవిధంగా కాంగ్రెస్పార్టీ ద్రోహం చేస్తున్నదో, కాంగ్రెస్ పార్టీ పుట్టిన నాటి నుంచి ఇంతవరకు తెలంగాణా ప్రజానీకానికి ఏవిధంగా ద్రోహంచేసుకుంటూ వస్తున్నదో చెప్పి మిమ్మల్ని దోషులుగా నిలబెడతాము. ఈ శాసనసభలో కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని ఏ శాసనసభ్యుడైనా కాలు పెడితే మేం శాశ్వతంగా ఈ ప్రదేశం నుంచి, పూర్తిగా రాజకీయాల నుంచి బైటికి వెళ్లిపోతాము. రేపు మహాసంగ్రామం జరుగుతుంది. ఎవరెక్కడికి పోతారో మీరే చూస్తారు. ఆ సంగ్రామంలో ద్రోహుల సంగతిని తెలంగాణా ప్రజానీకం ఏ విధంగా తేల్చబోతున్నారో మీరే చూస్తారు. ఏదో ఆ 16 మంది మోసం చేసి వుండవచ్చు. వాళ్ల పరిస్థితి ఏమిటో వారికి ఒక ఆలోచన లేదు. ఒక ప్లాన్లేదు. ఒక పద్ధతి లేదు. స్వార్థంతో మీ మాటలు నమ్మి మీ జోలెలో పడివుండవచ్చు. తెలంగాణా పౌరుషం ఏమిటో ఇంతవరకు మీరు ఇంకా చూడలేదు. రేపు ఆ రుచి ఏమిటో చూస్తారు. తెలంగాణా ప్రజల అగ్నిలో మీరందరూ మాడి మసైపోతారు. ఈ విషయాన్ని మరచిపోవద్దని నేను ఒక హెచ్చరిక చేస్తున్నాను. అవహేళన చేస్తున్నారు. నగుబాట్ల క్రింద చేస్తున్నారు. పూర్తిగా పిచ్చివాళ్లనుకుంటున్నారు. దిక్కులేనివాళ్లనుకుంటున్నారు.ఆ సంగతేందో, ఈ పౌరుషమేంటో, ఇక్కడి చరిత్ర సంగతేందో ఒక్కసారి పేద జనం, అట్టడుగు జనం కళ్లు తెరిచిన్నాడు ఇలాంటి రాజశేఖరరెడ్డి గారు, కాంగ్రెస్పార్టీ, మీ సోనియా గాంధీ మసైపోతారన్న విషయాన్ని గుర్తు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

అధ్యక్షా, వారు ఛాలెంజ్ చేసి మాట్లాడుతున్నారు. మాకు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్గారూ, రెడ్డిగారు ఒక అనుభవం గల వ్యక్తి. సరే వాళ్లు అనలైజ్ చేసుకుంటూ చెపుతున్నారు. నా మీద కనుక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పెట్టి ఉంటే, వాళ్లు గెలిచి ఉండే వారంట. నేను కొత్తగా ఎన్నికల్లో నిలబడలేదు. జిల్లా పరిషత్ ఛైర్మన్గా ఎన్నికల్లో నేను మొట్టమొదటిసారిగా 1994 సం.లో పోటీ చేసి 55 వేల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించాను. ఆ తర్వాత రాష్ట్రంలో ఎవరూ గెలవని విధంగా 75 వేల ఓట్ల అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీద గెలిచాను. మొన్న కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉండి ఉంటే, లక్షపైన ఓట్లతో గెలిచి ఉండేవాడిని. మొన్న లోకల్ బాడీస్ ఎన్నికలు జరిగాయి కదా! నా నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో అయిదు జెడ్పిటిసి స్థానాలు గెలిచామయ్యా!.. ఇవ్వాళ మిత్రుడు జీవన్రెడ్డిగారు ఉన్నారు. ఛాలెంజ్ చేద్దాం బ్రదర్. మేము తెలంగాణ ప్రాంతం నుండి పది మంది శాసనసభ్యులం గెలిచాము. తెలుగుదేశం పార్టీ తరపున. We will tender resignations now itself. మీ దగ్గర ఉన్న మీ

ఎమ్.ఎల్.ఏ.ల చేత కూడా రిజైన్ చేయించండి. ఎన్నికలకు పోదాం. మళ్లీ జనరల్ ఎలక్షన్లకు ముందే ఎంత మంది మళ్లీ ఈ హౌజ్‌లో ఎంటర్ అవుతారో చూద్దాం. నేను కట్టుబడి ఉన్నాను. మీరు చేయండి 40 మంది ఉన్నారో, 50 మంది ఉన్నారో. లేకపోతే, వారిలో నుండి మీరు పది మంది శాసనసభ్యుల్ని choose చేసుకోండి. నీ పది మందిని నువ్వు ఎంచుకో, నా పది మందిని నేను ఎంచుకుంటా. పది మందికి పది మందే సరిపోతారు. పది మందిలో ఒక్కడైనా తిరిగి ఎన్నికైతే, నేను మళ్లీ ఈ హౌజ్‌లోకి రాను. రాజకీయాల నుండి వెళ్లిపోతాను అని ఛాలెంజ్ చేస్తున్నాను. You accept it. నువ్వు నన్నంటున్నావా ఈవేళ. దిక్కు దివాణాం లేకుండా పోతారు మీరంతా. ఓ.కే. ఇప్పుడే రిజైన్ చేద్దాం. ఇప్పుడే ప్రజల ముందుకు పోదాం. ఒక్కడంటే ఒక్కడు గెలిచినా మళ్లీ ఈ హౌజ్‌కు రాను. లేదూ, you choose your ten members మేం మాత్రం పది మందిని రిజైన్ చేస్తాము, మేము పది మందిమి రిజైన్ చేస్తాము. బై ఎలక్షన్స్ పెట్టండి.

# శంషాబాద్ డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్‌టిఆర్ పేరు

14-3-2008

మొట్టమొదటగా నేను స్పీకర్‌గారికి ఒక విషయం చెప్పదలచాను. Iam also a responsible Member in this House. I am also an experienced responsible Member in the House. I know my limitations and I know my responsibilities. ఈ రోజు ఎయిర్‌పోర్ట్ అథారిటి శంషాబాద్ ఇనాగ్యురేషన్‌కు రావడం చాలా సంతోషం. శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రావడానికి ఇక్కడ ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వంలో ఉన్నప్పుడే అనేక విధాలుగా కృషి చేసాము. దానికి మాకు సంతోషంగా ఉంది. టైమ్‌కి దానిని పూర్తి చేయడం ఇంకా సంతోషంగా ఉంది. ముఖ్యంగా తమరి దృష్టికి, అదే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచినది ఏమంటే, కొన్ని సాంప్రదాయాలు ప్రభుత్వంలో కొనసాగుతూ ఉంటాయి. కాని కొన్ని సాంప్రదాయాలకు మాత్రం ఎవరయినా కూడా గౌరవం ఇస్తాము. వాటిని కొనసాగిస్తాము. అవి కొనసాగుతూ ఉంటాయి. గతంలో మేము కూడా చేసాము. అప్పుడు మమ్ములను కాంగ్రెస్ పార్టీ వారు అడగలేదు. ఇంతకుముందు ముఖ్యమంత్రులుగా పని చేసిన బ్రహ్మానందరెడ్డి, సంజీవరెడ్డి, జలగం వెంగళరావు, పెద్దలు బూర్గుల రామకృష్ణారావు, డా. చెన్నారెడ్డి వారి విగ్రహాలను ఏర్పాటు చేసి అనేక విధాలయిన స్మారకాలను ప్రకటించాము. ఈరోజు అడిగేదేమంటే, ఆల్రెడీ బేగంపేటలో డొమెస్టిక్ టర్మినల్‌కి ఎన్.టి.ఆర్. గారి పేరు ఉంది. ఇంటర్నేషనల్ టర్మినల్‌కి రాజీవ్‌గాంధీగారి పేరు ఉంది. అదే పద్ధతిలో శంషాబాద్‌లోని ఇంటర్నేషనల్ టర్నినల్‌కి రాజీవ్‌గాంధీ పేరు, డొమెస్టిక్ టర్మినల్‌కి ఎన్‌టిఆర్ పేరు కొనసాగించవలసిందిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాము.

అయినా ఇంతవరకు దానిపై ఎలాంటి రెస్పాన్స్ లేదు అధ్యక్షా, మేము

ప్రజాస్వామ్యయుతంగా, ప్రజాస్వామిక పద్ధతులలో నిరసన తెలుపుతుంటే రాత్రి మూడు గంటల నుండి ఆ చుట్టపక్కల నాలుగు మండలాలలోని మా కార్యకర్తలను ఎంతో క్రూరంగా తరిమి తరిమి ఇళ్లకు వెళ్లి అరెస్ట్ చేస్తున్నారు. ఈ విషయంలో పోలీసులు ఎంతో క్రూరత్వం చూపుతున్నారు. ఎంత అన్యాయమండీ?... ఇది ఎంత నిరంకుశ ప్రభుత్వమండీ? అధ్యక్షా, మేం రోజూ నిల్చుంటూ, కూర్చుంటూ గుంజీలు తీస్తున్నాం. ఒక్కరోజు మూడుసార్లు నిలుచుని, కూర్చుంటున్నందుకు మిత్రులు శశిధర్‌రెడ్డిగారు విసుగు చెందుతున్నారు. రోశయ్యగారు చాలా అనుభవజ్ఞులు. వారికి అపారమైన అనుభవముంది. ఆ అనుభవాన్ని వారు మా మీద ప్రదర్శింపజేసి వారికున్న తెలివితో అసలు విషయాన్ని ఏ విధంగా పక్కదారి పట్టిస్తున్నారో చూడండి. నేను వారిని అతి తెలివితో ప్రదర్శిస్తున్నారని అనలేదు. అతి తెలివి అనలేదు. వారంటే మాకు అపారమైన గౌరవముంది. అధ్యక్షా, రోశయ్యగారు మాట్లాడుతూ ఇప్పటికే బేగంపేటలో ఉన్న ఎయిర్‌పోర్టు అలానే కొనసాగుతుంది, అక్కడున్న డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుకు ఉన్న ఎన్టీ రామారావుగారి పేరు అలాగే కొనసాగుతుంది కాబట్టి దానిని మేం మార్చలేదని మంత్రిగారు చెబుతున్నారు. కానీ బేగంపేట ఎయిర్‌పోర్టు భూమి ఉంటుంది, బిల్డింగులు ఉంటాయి కానీ విమానాల రాకపోకలు జరగవు. మరి అటువంటి అప్పుడు అక్కడ టెర్మినల్ ఎందుకో మంత్రిగారు దయచేసి చెప్పాలని కోరుతున్నాను. ప్రభుత్వమనేది కంటిన్యుయస్ ప్రాసెస్ అని నేను మొదటి నుంచి చెబుతున్నాను. అధికారంలో ప్రస్తుతం మీరు ఉండవచ్చు, మేం ప్రతిపక్షంలో ఉండవచ్చు. రేపు మేం అధికారంలో ఉండవచ్చు, మీరు ప్రతిపక్షంలో ఉండవచ్చు. **రాజకీయాలలో నిరంతరం అనేక మార్పులు ఉంటాయి కానీ మనకు కొన్ని సాంప్రదాయాలున్నాయి. ఆ సాంప్రదాయాలను మనం కొనసాగించాలి.** రాష్ట్రంలోగానీ, దేశంలోగానీ ఏదైనా ఒకదానికి పెద్దల పేర్లు పెట్టినపుడు తరువాత మార్చిన సందర్భాలు లేవని నాకు తెలుసు. ఈ సాంప్రదాయాన్ని మీరు అగౌరవపరుస్తున్నారు. ఇప్పటికి అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాదుకు మార్చినట్లే అవుతుంది. కొత్త విమానాశ్రయానికి రాజీవ్‌గాంధీగారి పేరు మాత్రమే పెట్టారు. కానీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్టీ రామారావుగారి పేరు పెట్టడంలో ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఇది ఖచ్చితంగా తెలుగువారిని అవమానపరిచే విధంగా మీరు వ్యవహరిస్తూ తప్పు చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఈనాడు రాజీవ్‌గాంధీ గారికి, మీకు పేర్లు తక్కువ లేవు. ఇంతకు ముందే ఒక ఎయిర్‌పోర్టుకు వారి పేరున్నది. అనేక రకాలైన పేర్లు పెట్టారు. లేస్తే పేర్లు, కూర్చుంటే పేర్లు అన్నిటికీ రాజీవ్‌గాంధీ పేరు, ఇందిరాగాంధీ పేర్లు పెట్టుకొంటున్నారు. సార్, ఇక్కడ తెలుగు వాళ్లు పుట్టారు. మీరు చూడండి, మేడమ్ డిప్యూటీ స్పీకర్, మీరు బాంబేలో తీసుకోండి, చెన్నైలో తీసుకోండి అన్నాదురై గారి పేరున్నది, బిజూ పట్నాయక్ గారి పేరున్నది, కామరాజ్ నాడార్ గారి పేరున్నది, ఈ విధంగా అనేక రకాలైన పేర్లు ఎక్కడ ఏ రాష్ట్రానికి సంబంధించిన వారికి వారి పెద్దల పేర్లు అక్కడ పెట్టుకొన్నారు. ఆ విధంగా ఇక్కడ ఒక సాంప్రదాయం ఉన్నది. ఇప్పుడు ఉన్నదాన్ని తొలగించి ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదు. మీరు టెక్నికల్‌గా మాట్లాడి దీన్ని చాలా తెలివిగా పక్కదారి పట్టించే ప్రయత్నం దయచేసి చేయవద్దు. ప్రభుత్వం ఖచ్చితంగా దీని మీద మేము అడిగిన విధంగా పేరు పెడతామని మాకు హామీ ఇవ్వాలి. మేము

కొత్తగా పేర్లు పెట్టమని అడగడం లేదు. ఉన్న పేరునే కొనసాగించమని కోరుతున్నాము. దయచేసి దాన్ని కొనసాగించేలా హామీ ఇవ్వాలని కోరుతున్నాము. మేము ఒక చిన్న ధర్నా పెట్టుకొందామని అనుకుంటే, ప్రజల దృష్టిని ఆకర్షించడానికే కదా, ప్రతిపక్ష పార్టీ ధర్నాలు చేసేది, దాన్ని కూడా మీరు చేయనీయక పోతే ఎలా? ఇందిరమ్మ రాజ్యం అని అంటే చీకటి రాజ్యమా? రాత్రిపూట ఎమర్జెన్సీలో అరెస్టు చేశారు. రాత్రంతా మా వర్కర్లందరినీ అరెస్టు చేస్తూనే ఉన్నారు. ఇప్పటికీ ఇంకా అరెస్టు చేస్తునే ఉన్నారు. ఈ విధంగా కనీసం ప్రజాస్వామ్యయుతంగా మేము మా నిరసన తెలియజేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేకపోతే ఇది ఏ విధంగా సమంజసమో రోశయ్య గారు చెప్పాలి. టెక్నికల్‌గా మాట్లాడి, ఆయనకున్న తెలివితేటలు ప్రదర్శించకుండా మీరు ఖచ్చితంగా ఎన్.టి.రామారావు గారి పేరును డొమెస్టిక్ టెర్మినల్‌కు కొనసాగిస్తామనే హామీని ఇవ్వాలి. లేకపోతే, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అనే పేరును పెట్టండి. నాకు తెలిసి అదే విధంగా అగ్రిమెంటులో ఉన్నది. ఇంటర్నేషనల్ టెర్మినల్‌కు రాజీవ్‌గాంధీ గారి పేరు పెట్టండి, డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్.టి.రామారావు గారి పేరును అదే విధంగా కొనసాగించండి. అది ఒక పద్ధతిగా ఉంటుంది. అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుంది. ఎవరికీ ఇబ్బందికరమైన పరిస్థితి ఉండదు. కనుక దీన్ని అనవసరంగా ఒక సమస్యగా మార్చవద్దని, దీన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. మేడమ్, డిప్యూటీ స్పీకర్, ఒకవేళ డొమెస్టిక్ ఎయిర్‌పోర్టు బేగంపేటలోనే ఉంటే దానికి ఎన్.టి.రామారావు టెర్మినల్ అనే పేరును కొనసాగిస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ మీరు ఎయిర్‌పోర్టు మొత్తాన్ని శంషాబాద్‌కు తరలించారు. షిఫ్టు మీరు చేయలేదు, మేమే చేశాము. మేము ఒప్పుకొంటున్నాము. అక్కడ ఎయిర్‌పోర్టు కావాలని ఎయిర్‌పోర్టును అక్కడకు తరలించాము. ఆ ఎయిర్‌పోర్టు షిఫ్టు చేసినప్పుడు పేర్లు యధాతథంగా ఉండనీయండి. నేను రాజీవ్‌గాంధీ గారి పేరును తొలగించండి అని మేము చెప్పడం లేదు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అన్న పేరు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు పెట్టి రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ టెర్నినల్, ఎన్.టి.రామారావు డొమెస్టిక్ టెర్నినల్‌ను కొనసాగించడంలో మీకున్న ఇబ్బంది ఏమిటో నాకర్థం కావడం లేదు. బేగంపేటలో ఉన్న ఎయిర్‌పోర్టు యధాతథంగా శంషాబాద్‌కు షిఫ్టు అయింది. అక్కడ కొత్త బిల్డింగు కట్టుకున్నాము. కానీ ఎయిర్‌పోర్టు యధాతథంగా షిఫ్టు చేయబడ్డది. యాక్టివిటీ మొత్తం అక్కడకు షిఫ్టు చేయబడ్డది. చెన్నైలో చూస్తే అక్కడ ఎయిర్‌పోర్టుకి కామరాజ్ నాడార్ పేరున్నది, అన్నాదురై పేరు మీదనే ఉన్నది, ఇంటర్నేషనల్, డొమెస్టిక్ రెండూ కూడా వేరు, వేరు టెర్మినల్స్‌కి వేరు, వేరు పేర్లున్నాయి. దీంట్లో బాధ ఏమిటో నాకు అర్థం కావడం లేదు. యధాతథంగా షిఫ్టు చేసిన ఎయిర్‌పోర్టుకి పేర్లు కూడా యధాతథంగా ఉంచడంలో మీకు ఇబ్బంది ఏమిటో నాకు అర్థం కావడం లేదు.

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఉన్న వ్యక్తి కాబట్టి వారి పేరు తొలగించాలనే దురుద్దేశం మీకు ఉంటే చెప్పండి. అదే విషయాన్ని మేము ప్రజలకు చెప్పుకొంటాము. మేము ఖచ్చితంగా చెబుతున్నాము, ఈరోజు మీరు ఏ దుస్సాంప్రదాయాన్ని మీరు కొనసాగిస్తున్నారో రేపు ప్రభుత్వం మారగానే, ఖచ్చితంగా పేరు మారుస్తాము. మళ్లీ ఎన్.టి.రామారావు గారి పేరు పెడతాము. I want to go on record also. ఖచ్చితంగా మేము ఆ పని చేస్తాం. మీరు ఏ విధంగా

హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు, రాజీవ్‌గాంధీ పేరు పెట్టారు? అంతకుముందే ఉన్న బిల్డింగును రెనోవేషన్ చేసేటప్పుడు మీరు రాజీవ్‌గాంధీ పేరు పెడితే తప్పులేదు. మేము ఎన్.టి.రామారావు టెర్మినల్ పెడితే అది తప్పంటారా? ఏమిటి మీరు మాట్లాడే పద్ధతి? బేగంపేట ఎయిర్‌పోర్టు నిజాం సర్కారు పాలనలో పెట్టినది. దానికి హైదరాబాదు ఎయిర్‌పోర్టుగా పేరు ఉన్నప్పుడు టెర్మినల్ పేరు రాజీవ్‌గాంధీ పేరు పెట్టారు. దానికి మేము అభ్యంతరం పెట్టలేదే అప్పుడు? అదే విధంగా మేము ఎయిర్‌పోర్టులో డొమెస్టిక్ టెర్మినల్‌కు పేరును సూచిస్తూ, మేము చెబితే వినే ప్రభుత్వం కేంద్రంలో ఉన్నప్పుడు మేము రిక్వెస్ట్ చేసుకున్నాము. ఆ విధంగా అక్కడ ఎన్.టి.ఆర్ గారి పేరును డొమెస్టిక్ టెర్మినల్‌గా పెట్టాము, దాన్ని కొనసాగించమని మేము కోరుతున్నాం. కాబట్టి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు హైదరాబాద్ ఎయిర్‌పోర్టని, అలాగే డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్.టి.ఆర్. టెర్మినల్ అని, ఇంటర్నేషనల్ టెర్మినల్‌కు రాజీవ్‌గాంధీ టెర్మినల్ అని ఏ విధంగా ప్రస్తుతం ఉన్నదో, దాన్నే కొనసాగించమని మాత్రం మేము కోరుతున్నామే తప్ప కొత్త సాంప్రదాయం మేము కోరడం లేదు. కొత్తగా మిమ్మల్ని మేము రిక్వెస్ట్ చేయడం లేదు. మిమ్మల్ని కొత్తగా తీసుకు వచ్చి పెట్టమని కోరడం లేదు. మేడమ్ స్పీకర్ గారూ.. ఎంతసేపూ మినిష్టరు గారు లేని ఎయిర్‌పోర్టుకు ఉన్న పేర్లను కంటిన్యూ చేస్తామంటారు. అక్కడ ఎయిర్‌పోర్టు లేదు. ఈ నెల 15వ తేదీ రాత్రి తరువాత ఒక్క ఫ్లైట్ అక్కడ దిగదు. అక్కడ దిగేదెవరు అంటే మనుషులు తిరుగుతారు, పశువులు గడ్డి మేసుకుంటూ తిరుగుతాయే తప్ప అక్కడ ఏముంటుందండీ ఎయిర్‌పోర్టు? దానికి ఎట్లాగండీ రోశయ్య గారూ ఈ విధంగా చెప్పడం. అక్కడ 15వ తేదీ అర్ధరాత్రి నుంచి ఫ్లైట్‌లు దిగడం లేదు. ఆ ఆర్డర్ కూడా అందులోనే వుంది ఒక్కసారి చూడండి. ఆ యొక్క commercial activity is going to close totally. ఏదైనా ఎమర్జెన్సీ వచ్చినపుడో, భూకంపమొచ్చినపుడో, లేకపోతే ఇంకేమైనా వచ్చినపుడో ఎమర్జెన్సీలో మాత్రం అప్పుడు ఫ్లైట్స్ దిగుతాయని ఎమర్జెన్సీ కోసం ఆ ఎయిర్‌పోర్టు ఆవిధంగా వుంచుతామంటున్నారు గాని, మరి వుంచుతారో మహానుభావులు మళ్లా దానికేమన్నా చేసి మళ్లీ అన్నీ ఆక్షన్ పెడుతున్నారు, మరి దానికెప్పుడు టెండరు పెడతారో అది దేవునికే తెలుసుగాని, ఇప్పుడు మాత్రం అది as it is గా వుంటుందని చెప్పి మీరొక ప్రకటన ఇచ్చారు, ఎందుకంటే ఎంప్లాయిస్ అక్కడ గొడవపెట్టి ధర్నా చేస్తున్నారు కాబట్టి వాళ్లకు ఒక అష్యూరెన్స్ ఇచ్చినట్లుగా ఈ రోజు పేపర్లో చూసాను. కనుక ఈ రోజున ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు గాని, డొమెస్టిక్ ఎయిర్‌పోర్టు గాని లేదిక. 15 అర్ధరాత్రి నుంచి ఫ్లైట్లు అక్కడ దిగవు, సర్వీసులు ఏమాత్రం కొనసాగవు. అలాంటి దానికి మాత్రం మేము కంటిన్యూ చేస్తామంటే, పోనీ రాజీవ్ గాంధీది అక్కడే వున్నది, ఎన్.టి.రామారావు గారిది అక్కడే వున్నది, మరి రాజీవ్ గాంధీ గారిది ఒక్కరిది మాత్రమే ఎందుకు తెస్తారండి? ఆయనది కూడా అక్కడే పెట్టమనండి. అందుకే మేం చెప్పాం, పి.వి.నర్సింహారావు గారి పేరు పెట్టండి, ఇంటర్నేషనల్‌కువారి పేరు పెట్టమని చెప్పాం. అదేవిధంగా అధ్యక్షా, ఇదంతా కూడా వివాదానికి ఏదో కావాలని, మీరేదో మాట్లాడాలని కాదండి.ఇప్పుడు మాకేమో ఆర్డర్ లేదంటారు. మీరు కూడా ఎన్నోసార్లు ఫ్లైట్లు దిగి వుంటారు. ఫ్లైట్‌లో అనౌన్స్ చేస్తారు కదా we are landing at NT Rama Rao Terminal అని. వాళ్లెందుకు అనౌన్స్ చేస్తారండీ? ఏ ఆర్డర్ లేకుండా, ఏ కాగితం లేకుండా, ఎవరూ చెప్పకుండా వాళ్లెందుకు ఆవిధంగా చెబుతారండి?

# భూముల కేటాయింపుల్లో ఎపిఐఐసి పాత్ర

25-3-2008

స్పీకర్ గారు, రెండు విషయాలు ఆలోచన చెయ్యాలి. ఒకటి స్టేట్‌మెంట్. ఒకే డిపార్టుమెంటుకు సంబంధించిన వ్యవహారం కాదు గనక రెవెన్యూ మినిస్టరు గారు ఇస్తారో, అగ్రికల్చర్ మినిస్టర్‌గారు ఇస్తారో జరిగినటువంటి డామేజి మీద డిటైల్డ్‌గా రిపోర్టు కావాలి. రెండవది ప్రభుత్వమేమో వర్షాలు పడడం దైవకృప, మా యొక్క అనుగ్రహం, దీని మూలంగా చాలా సంతోషంగా ఉంది అని చెప్పి ఆల్రెడీ ప్రకటనలు ఇచ్చి ఉన్నారు. అక్కడేమో రైతులందరూ ఏడుస్తున్నారు. నిన్న మా నియోజకవర్గంలో స్లమ్స్‌లోకి నీళ్లు వచ్చి చాలా ఇబ్బంది పడుతున్నారు.

Agriculture as well as the entire డామేజీలకు సంబంధించిన పర్టిక్యులర్స్ ఇవ్వాలని కోరుతున్నాను. గతంలో కూడా ఇలాంటి ప్రకటనలు చేసి తరవాత ఏమీ పట్టించుకోలేదు. గతంలో జరిగిన పంట నష్టానికి వారేమి చేశారు? ఏచర్యలు తీసుకున్నారు? ఇప్పుడు జరిగిన నష్టానికి భవిష్యత్‌లో ఏ విధంగా సహాయం చేయబోతున్నారు. అనే విషయాలు చెప్పడానికి డిటైల్డ్‌గా చెబితే బాగుంటుంది. ఏదో మొక్కుబడిగా చెబితే దానికి వాల్యూ ఉండదు. అక్కడ గ్రౌండ్‌లో జరిగిన సిట్చుయేషన్‌కు సంబంధించి సూచనలు చెయడానికి మాకు కూడా అవకాశమివ్వాలి.

స్పీకర్ సర్, మంత్రిగారికి , ఎపిఐఐసికి , సిసిఎల్ఎ నుండి లెటరు రెకమండ్ చేస్తూ, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు వచ్చిన లెటరు ఇక్కడ వుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక మంచి పథకం ప్రకారంగా ముందు ఎపిఐఐసిని పిక్చర్‌లోకి తెస్తారు . గవర్నమెంట్ ల్యాండ్ ఎపిఐఐసికి ఇస్తారు. ఏమంటే అది కూడా ప్రభుత్వ సంస్థ అంటారు. ఎపిఐఐసికి వెళ్లి లోపల ఎవరికో ధారాదత్తం చేస్తారు. ఒక సిస్టమ్యాటిక్‌గా రూటవుట్ చేసుకోడానికి ఎపిఐఐసి పిక్చరులోకి వస్తుంది. అది కూడా ఎపిఐఐసి ఎడ్వాన్స్ పొసెషన్ ఇవ్వాలని ఈ కాగితంలో ఇచ్చారు. నేను మంత్రిగారిని ఒకటే అడుగుతున్నాను. మాకు ఏమీ సంబంధం లేదు . మర్చంట్ ప్లాంటు పెట్టుకోవచ్చు అని చెబుతున్నారు. ల్యాండ్ ఏ విధంగా కేటాయింపు చేస్తారు ? Let them purchase in the open market. ప్రభుత్వభూమి ఎక్కడవున్నా, పవర్‌ప్లాంటు పెట్టుకోడానికి సరిపోతుందా లేదా అనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే మీరు గ్లోబల్ టెండర్లు పిలిచి నా దగ్గర

12 వందల ఎకరాల ల్యాండ్ ఉంది. ఎవరన్నా ముందుకు వచ్చి హయ్యెస్ట్ రేటు ఇస్తే అది ప్రాసెస్ చేసి దానిపై ఎలొకేట్ చేస్తామని ప్రపోజ్ చేయాలి. అసలు పవర్ ప్రొడ్యూస్ కాని తరువాత, ప్రాజెక్టులకు కానీ, ఇన్ని ఎకరాల భూమి అవసరం ఉంటుందా? 12 వందల ఎంవి ప్రాజెక్టు కట్టడానికి ఎన్ని ఎకరాలు అవసరం ఉంటుంది? ఏమి చేస్తారంటే అవసరం 100 ఎకరాలుంటే, 500 ఎకరాలకు కంపెల్ చేస్తారు. 12 వందల ఎకరాలు 12 వందల ఎంవికి అవసరం ఉంటుందా ? మీరు సైంటిఫిక్‌గా క్యాలిక్యులేట్ చేశారా ? భూమి ఉన్నదని అడిగినవాడికి ఏదో పద్ధతిలో వందల వేల ఎకరాలు కేటాయింపు చేస్తున్నారు. ఇంటరెస్టెడ్ పార్టీలకు భూమి ఎలొకేట్ చేసేప్పుడు మీరుగానీ, జెన్‌కో గానీ, ఎన్‌టిపిసి గానీ చేసుకోడానికి అనువైన ప్రదేశం ఉండగా మీరు ఎపిఐఐసిని ముసుగులోకి తెచ్చి , దానికి ఏ ప్రొసీజర్ ఉండదు, వారు అప్లయి చేసుకున్నారు అంటారు . ఎలాట్ చేస్తారు. ఈ ఎలొకేషన్ ఏ ప్రాజెక్టుకు ఎంత అనేది ప్రభుత్వం వద్ద సైంటిఫిక్ విధానం ఉందా ? చెప్పాలని కోరుతున్నాను.

స్పీకర్ సర్ , స్పెసిఫిక్‌గా మంత్రిగారిని ఒక ప్రశ్న అడిగాము. మీరు కూడా చాలా వివరంగా స్పందించారు. ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌లో పవర్‌ప్లాంటు పెట్టుకోదలచుకుంటే ల్యాండ్ రిక్వయిర్‌మెంట్ ఒక్కొక్క యూనిట్‌కు ఇంత అని ఏమన్నా ఉందా ? 1000 ఎంవి పెట్టుకోవాలంటే ఇంత ల్యాండ్ అవసరం అని you are giving Governmemt land to them. 12 వందల ఎకరాలు ఇస్తున్నారు. స్పీకర్ సర్, మీరే చూస్తున్నారు. ఈ హౌస్‌లో రెండు విధాలుగా జవాబు చెబుతున్నారు. ఒకవైపు ప్రపోజల్ లేదని అంటారు. రెండవవైపు ఎపిఐఐసి 12 వందల ఎకరాలు కేటాయింపు చేయడానికి కాగితాలు స్పీడ్‌గా నడుస్తున్నాయి. పేపర్లో రావడంతో ఆగింది. ఎపిఐఐసిని ముసుగులోకి తెస్తున్నారు. They are not directly alloting this land to the company డైరెక్ట్‌గా ఇవ్వకుండా ఎపిఐఐసి వారు ఎలాట్ చేస్తారు . వారు ఇచ్చే ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నారు. ఏదీ జరగడంలేదంటే ఎట్లా . ఇక్కడ మా దగ్గర కాగితాలు ఉన్నాయి. ఆ విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పవర్ ప్లాంటుకు 12 వందల ఎకరాలు ఎలిజిబిలిటీ ఉంది, పవర్‌ప్లాంటు పెట్టుకోడానికి అవకాశం ఉందని మీరు భావించితే గ్లోబల్ టెండర్లు పిలవవచ్చు కదా? వీరు ఒక్కరే ఉన్నారా ? మంత్రిగారు మరి ఎవరి పేరు తీయవద్దని చెబుతున్నారు మాకు పర్టిక్యులర్ ప్రాజెక్టు మంత్రిగారికి సంబంధించిందని మాకున్న సమాచారం. మంత్రిగారిదా కాదా అనేది మీరు చెప్పండి, చెప్పకపోతే మాకు పరవాలేదు. ఈ రోజు ఉన్న పరిస్థితిలో ఎలాంటి కాంపిటీటర్స్ లేకుండా దొడ్డిదారిన ఎపిఐఐసిని పిక్చరులోకి తీసుకుని వచ్చి 12 వందల ఎకరాలు కేటాయింపు చేస్తున్నారు. మీరు ఎన్‌టిపిసిని గానీ, జెన్‌కోను గానీ అడిగారా ? ఎందుకంటే పోర్టుకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ల్యాండ్, రేపు మనకు కావాలంటే దొరకదు. పోర్ట్ రాగానే వెంటనే ఒక వ్యక్తిని పిక్చరులోకి తెచ్చి 12 వందల ఎకరాలు కేటాయించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై సరైన సమాధానం ఇవ్వకుండా , ఉన్నదనీ , లేదనీ మాకు సంబంధం లేదనీ రకరకాలుగా ఎపిఐఐసికి వస్తుంది నాకు ఎందుకు వేశారనీ ఈ విధంగా తప్పుడు సమాచారం, కన్‌ఫ్యూజ్ చేసేవిధంగా మంత్రిగారు సమాచారం ఇస్తున్నందుకు మా తీవ్రమైన నిరసన తెలియజేస్తున్నాను.

# ఐడిపిఎల్ కార్మికులకు ఇండ్ల పట్టాల కేటాయింపు

28-3-2008

స్పీకర్ సార్ ఈ ఐడిపియల్ గురించి మనకందరకూ తెలుసు, ఇది చాలా ప్రతిష్ఠాత్మకమైనటువంటి ఔషధాలకు సంబంధించి ఫ్యాక్టరీ, హైదరాబాదులో మొన్నటి వరకు కొనసాగుతూ వచ్చింది. దానిని రివైవ్ చెయ్యడానికి మేము చాలా ప్రయత్నం చేశాము మరియు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను రిక్వెస్ట్ చేయడం జరిగింది . కానీ వివిధ కారణాలవల్ల వారు సరైన పద్ధతిలో స్పందించని కాదణంగా చాలా యూనిట్లు మూత పడ్డాయి . 1961 వ సంవత్సరంలోనే దానికి 891 ఎకరాలు ఇవ్వడం జరిగింది. నా నియోజకవర్గం చాలా వరకు ఇందులోకి వస్తుంది. చాలా మంది కార్మికులు ఈ రోజు విఆర్ఎస్ తీసుకొని వెళ్లిపోయారు. కొంతమంది క్వార్టర్స్‌లో ఉన్నారు కూడా. 174 మంది ఇప్పటికీ ఉన్నారు. మిగతా కొన్ని క్వార్టర్స్ ఖాళీగా ఉన్నాయి. అక్కడ ఉన్న అందరూ నానా ఇబ్బందులు, బాధలు పడుతున్నారు. ప్రభుత్వం APllC ని హాండోవర్ చేసుకున్నామని చెపుతోంది. కానీ ఇంకా అక్కడ కాంట్రావర్సీ జరుగుతోంది? lDPL వారు కొందరు కోర్టుకు వెళ్లి APllCని తీసుకోకుండా అడ్డుకుంటున్నారు. in between కార్మికులను క్వార్టర్స్‌ను ఖాళీ చేసి వెళ్లిపొమ్మని చెబుతున్నారు. పదివేల కోట్ల రూపాయలకు సంబంధించిన ఆస్తులు నగరం నడిబొడ్డున ఉన్నాయి. కొన్ని వేలమంది కార్మికులు చాలా దయనీయ పరిస్థితిలో ఉన్నారు. కనీసం ఆ స్థలాలను వారికి ఇండ్ల పట్టాలుగా ఇవ్వడానికి మీరు ఏమైనా ప్రయత్నం చేస్తారా? లేదా ఇది కూడా తీసేసుకుని అమ్మేస్తారా? APllC పరిస్థితి ఏమిటి? Plan if action ఏమైనా ఉందా? ఎందుకోసం మీరు హాండోవర్ చేసుకున్నారా? దీని మీరు ఫర్దర్‌గా ఏం చెయ్యబోతున్నారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం ఈ విషయంలో ఉల్లంఘున క్రింద ఉన్నది ఏ రకంగా తీసుకొనే

ప్రయత్నం చేసిందిదానికి చాలా అడ్వాన్సు అయినారు. ఇక్కడ మా ఇంటరెస్టల్లా కార్మికులకు సంబంధించినది. ఈ రోజు మంత్రిగారు ఏమంటున్నారు, మేము ఇంతవరకు తీసుకోలేదు ఎపిఐఐసి మాత్రమే దీనికి కాపలాకాయడానికి ఇచ్చామని చెబుతున్నారు. వాస్తవంగా అక్కడ జరుగుతుంది ఏమిటంటే వర్కర్సును మీరు వెళ్లిపోండి లేకపోతే అరెస్టు చేస్తామని గొడవపెడుతున్నారు. అందులో ఒక స్కూలు వున్నది, ఆ స్కూలు ఏమి అవుతుంది, స్కూలు పరిస్థితి ఏమి కావాలి? క్వార్టర్సులో ఉన్న కార్మికుల పరిస్థితి ఏమి కావాలి, ఆల్రెడి కొన్ని క్వార్టర్సులో ఉన్నారు . మా డిమాండ్ అల్లా **ఇన్ని సంవత్సరాలు పనిచేసినటువంటి కార్మికులు పెద్ద కోటీశ్వర్లు, లక్షాధికార్లు కాదు, ఒక్కొక్కరు అయితే బిక్షం ఎత్తుకుంటున్నారు. అంత దయనీయమైన పరిస్థితిలో ఉన్నారు. వాళ్లను మధ్యలో విఆర్ఎస్ ఇచ్చి బలవంతంగా పంపించారు. చాలా బాధపడుతున్నారు.** అందులో 30, 40 సంవత్సరాలు పనిచేసిన కార్మికులు, మీరు 890 ఎకరాలు తీసుకుంటున్నారు, వాళ్లు తలదాచుకోడానికి స్థలం ఇవ్వాలని చెప్పి మేము డిమాండ్ చేస్తున్నాము. 174 మంది క్వార్టర్సులో ఉన్నారు, వాళ్లకి విఆర్ఎస్ ఇచ్చేటప్పుడు రెండు లక్షల రూపాయలు కట్ చేసుకున్నారు. మీరు క్వార్టర్సులో ఉన్నారని చెప్పి 2 లక్షల రూపాయలు తీసుకున్నారు. ఇవాళ ఏమి చెబుతున్నారు అంటే ఆల్రెడీ రెండు లక్షల రూపాయలు రెంట్‌లో ఎడ్జస్టుమెంటు అయిపోయినాయి మీరు వెళ్లి పొమ్మని చెబుతున్నారు. ఇది చాలా అన్యాయంగా వుంది. మంత్రిగారు జవాబు అంతా చెప్పి సబ్‌జ్యూడిషియస్ అవుతుంది కనుక నేను ఏమి ప్రామిస్ చేయను అని అనకుండా మీరు కార్మికుల యొక్క ఇంటరెస్టు ప్రొటెక్టు చేయాలి. ఇప్పుడు 890 ఎకరాలు మామూలు విషయం కాదు. నగరం నడిబొడ్డులో వుంది. అందులో పనిచేసిన కార్మికులకు కనీసం ప్లాట్ కట్టిస్తారా కనీసం 200, 150 గజాలు ఏదోరకంగా వాళ్లు తలదాచుకొనడానికైనా సరే వాళ్లకి ఖచ్చితంగా ఇస్తామని అంతవరకు ఫర్దర్‌గా మేము ఏలాంటి చర్య తీసుకోమని మంత్రిగారు హామీ ఇవ్వాలని చెప్పి నేను రిక్వెస్టు చేస్తున్నాను.

అధ్యక్షా, నేను మంత్రిగారిని అడిగేది, వీళ్లకి దేశం అంతా యూనిట్స్ ఉన్నాయి. ఇక్కడ మాత్రం యూనిట్ క్లోజ్ చేస్తామంటే మేము చాలా అడ్డుపడి ఆరోజు స్పెషల్ ప్యాకేజి క్రింద రివైవ్ చేయాడానికి చాలా ప్రయత్నం కూడా చేశాము. కాని ఇప్పటికి ఈ ప్రభుత్వం తల్చుకుంటే గట్టిగా కొట్లాడితే ఖచ్చితంగా రివైవ్ అవడానికి ఇప్పటికి చాన్సు ఉన్నది. కాని దానిని వదిలి పెట్టివేసినారు. ఈ భూమి మీద కూడా కన్నువేశారు. ఎట్లాగయినా సరే భూమిని రెజ్యూమ్ చేసేసుకుని మరల అమ్మివేసుకోవాలని వీళ్ల యొక్క ప్రయత్నంగా స్పష్టంగా మాకు కనిపిస్తుంది. కనుక ఫస్టు ఆఫ్ ఆల్ మీరు రిపైవ్ చేయండి. ఇన్ కేస్ రివైవల్ లోపల కేంద్ర ప్రభుత్వం నుంచి ఏదైనా ప్రాబ్లమ్ వచ్చినట్లయితే కనీసం అందులో పనిచేసే కార్మికులకు ఇళ్ల స్థలాలు అయినా ఇస్తారా? ఖచ్చితంగా ఇస్తారా అనేది ఎష్యూరెన్సు మంత్రిగారు ఇవ్వాలని లేదా తరువాత అది అయింది, ఇది అయింది అంటారు. ఇంతలోపల చాలామటుకు వీళ్లు అడ్వాన్సు అయినారు. ఇవాళ పోలీసులను పంపించి ఖాళీ చేయాలి. చేయకపోతే మిమ్ములను అందరిని జైల్లో పెడతామని వాళ్లను బెదిరిస్తున్నారు. ఫర్దర్‌గా మూవ్ కాకూడదని ఉన్న వాళ్లను క్వార్టర్లో ఉండడానికి అనుమతించాలి. ఖచ్చితంగా వాళ్లకి ప్లాట్ ఇస్తామని అష్యూరెన్సు ఇవ్వాలని ఆ తరువాత మేము

కూడా చూస్తాము . ఖచ్చితంగా కార్మికులను తీసుకొనిపోతాము అక్కడ కూర్చొంటాము. ఎంత చేసిన బలవంతంగా అయినా సరే తీసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. కనుక కార్మికులకు అందులో ఖచ్చితంగా ఇళ్ల స్థలాలు దాని కోసం తగిన విధంగా చర్య తీసుకోవాలని మంత్రిగారికి తెలియచేస్తున్నాను. లేదా అది రివైవ్ ఆఫ్‌ద ఫ్యాక్టరీ దాని కోసం మీరు ప్రయత్నం చేయండి ఎట్టి పరిస్థితులలోను వారికి ఇవ్వండని చెప్పి కోరుతున్నాను .

అధ్యక్షా , మా ఆందోళన కార్మికులు ముఖ్యమంత్రి గారిని కలవడానికి వచ్చారు. మాకు క్వార్టర్సు ఉన్నాయి సర్ అంటే నథింగ్ డూయింగ్ మీరు ఖాళీ చేయండి అని అన్నారండి. మీరు ఈ విధంగా ఇక్కడ మాట్లాడుతారు, మేము కార్మికుల గురించి సానుభూతితో ఉన్నామని అసలు మీకు విషయం తెలియక మాట్లాడుతున్నారా లేకపోతే తప్పుదారి పట్టిస్తున్నారా? ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి వాళ్లు పిటిషన్ ఇచ్చి సర్ 2 లక్షల రూపాయలు కట్ చేశారు మేము ఉంటామని అంటే నథింగ్ డూయింగ్, ఖాళీ చేయండని చెప్పి అక్కడ చెబుతున్నప్పుడు వాళ్లని బయటకు పంపించే ప్రయత్నం అక్కడ జరుగుతా వున్నది. మంత్రిగారిని నేను ఒక క్వొశ్చన్ అడుగుతున్నాను. సరౌండింగ్ ఏరియాలోపల చాలా ఫ్యాక్టరీస్ ఉన్నాయి. చాలా ప్రయివేటు వ్యక్తులకు కూడా ఇదే పద్ధతిలో కొన్ని వేల కేటాయింపులు చేశారు. మీరు చేశారు, మేముచేశాము, ప్రభుత్వం అనేది కేటాయింపులు చేసింది. ఒక వేళ వాళ్లు అనుకున్న పర్పస్ కాకుండా వేరే పర్పస్‌కు వాటిని వాడినట్లయితే ఆ విధంగా వాటియొక్క సమాచారం మీ దగ్గర ఎన్ని ఫ్యాక్టరీస్ ఉన్నాయని అనేది ఉన్నదా? ఐడిపిఎల్‌ని రెజ్యూమ్ చేసుకున్నట్లుగా మీరు అన్నిటిని రెజ్యూమ్ చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? అటువంటి లిస్టు ఏమైనా వుంటే శాసన సభ ముందు పెట్టవలసిందిగా నేను కోరుతున్నాను.